Telugu Classics Popular Edition Series

ఆంధ్రమహాభారతము

ద్రోణ పర్వము

(తిక్కన ప్రణీతము)

పరిష్కర్త

శ్రీ భండవల్లి లక్ష్మీరంజనం



294.5923
THI

ప్రచురణ:

సాహిత్య అకాడమి

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10260

Telugu Classics Popular Edition Series

శ్రీ

ఆంధ్రమహాభారతము

ద్రోణ పర్వము

(తిక్కన ప్రణీతము)

పరిష్కర్త:

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం



NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No
10260

ప్రచురణ:

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - హైదరాబాదు - 4

ప్రథమ ముద్రణ
సాధారణ 1971
ప్రతులు 5000

294.5923
THI

వెల రూ. 3-00



ముద్రణ :
వి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కం.,
సికింద్రాబాదు.

~~0004~~

~~AOUA102B115~~

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు శ్రీ యం. ఆర్. అప్పారావు గారు చేసిన సూచన ననుసరించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి తెలుగు భాషలో ప్రాచీన సాహిత్యము అందరికి అందుబాటులో నుండునట్లుగా ముద్రించి ప్రకటింపవలె నని నిశ్చయించినది. తెలుగుభాషలోని పూర్వ గ్రంథసముదాయము ఈనాడు పాఠకునకు సక్రమముగా సరసమైన ధరకు లభ్య మగుటలేదు. ఈ లోటును తీర్చి ప్రాచీన గ్రంథ సంచయమును విడి విడిగా ప్రకటించుటకు సాహిత్య అకాడమి ఒక ప్రణాళికను సిద్ధము చేసి నది. ఈ ప్రణాళిక ప్రకారము యీ కార్యక్రమము మూడు తరగతులుగా విభజించబడినది. మొదటిది ప్రాచీన ప్రబంధాల ప్రకటన; రెండవది మహా భారతము ప్రచురణ; మూడవది హరివంశము, భాస్కరరామాయణము, బసవపురాణము, భోజరాజీయములను సంగ్రహించి ప్రకటించుట. పై ప్రణాళిక ప్రకారము ప్రచురింపబడు ప్రతిగ్రంథములో గ్రంథకర్తను గూర్చి, గ్రంథప్రాశస్త్యమునుగూర్చి వివరించు సుమారు 40 పేజీల పీఠికను చేర్చవలె నని నిశ్చయించబడినది.

ఈ కార్యక్రమములో ప్రాచీన ప్రబంధాల ప్రకటనము పూర్తి యైనది. సంక్షిప్త గ్రంథ ప్రచురణ కార్యక్రమములో బసవపురాణ, భాస్కరరామాయణ, హరివంశ, భోజరాజీయములు ప్రచురింపబడినవి. ప్రస్తుతము ఆంధ్రమహాభారత ప్రకటనము చేపట్టబడినది. ప్రసిద్ధులైన విద్వాంసులచే మహాభారత సంపుటముల పరిష్కారము నిర్వహింపబడు చున్నది.

ఆంధ్రమహాభారత సంపుటములలో ఏడవదైన ద్రోణపర్వమును పరిష్కరించి, పీఠిక వెలయించి మాకందజేసిన శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం గారికి అకాడమి పక్షాన కృతజ్ఞులు.

బడిన గ్రంథసంపుటాల ప్రాతప్రతులను సిద్ధముచేసి ముద్రించుటకు అవసరమైన డబ్బును పూర్తిగా అకాడమికి యిచ్చుటకు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వాగ్దానము గావించి అందులో చాలమట్టుకు డబ్బును విడుదలకూడ చేసినవి. అందుకు అకాడమి పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు. సాధ్యమైనంత త్వరలో మహాభారత సంపుటముల నన్నింటిని సిద్ధము చేసి, ఆంధ్రపాఠకలోకానికి అందజేయుట జరుగగలదని విశ్వసించుచున్నాను.

హైదరాబాదు,
12-11-71

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

విషయసూచిక

ఉపోద్ఘాతము

సంఖ్య		పుట
1.	కథాసంగ్రహము	3
2.	కర్ణుడు యుద్ధమునకై భీష్ముని యనుజ్ఞను పొందుట	4
3.	ద్రోణుడు వర మిచ్చుట	4
4.	ద్రోణుని ప్రథమదివస యుద్ధము	5
5.	ద్రోణుని మూడవ నాటి యుద్ధము	7
6.	ద్రోణుని నాల్గవనాటి యుద్ధము	8
7.	ద్రోణుని కడపటిదినము యుద్ధము	10
8.	ద్రోణపర్వము ఉపకథలు	12
9.	అకంపనుని వృత్తాంతము	12
10.	మృత్యుదేవత ఆవిర్భావము	13
11.	సువర్ణష్ఠివి కథ	14
12.	షోడశరాజు వృత్తాంతము	14
13.	భూరిశ్రవుని వృత్తాంతము	15
14.	వృద్ధక్షత్రుని వృత్తాంతము	15
15.	అభేద్య కవచము	16
16.	మహేశ్వర ప్రభావము	17
17.	పాత్రపోషణము(అ) ద్రోణాచార్యులు	19
18.	కర్ణుడు	21
19.	సుయోధనుడు	23
20.	యుధిష్ఠిరుడు	24
21.	అర్జునుడు	27
22.	శ్రీకృష్ణుడు	27
23.	భారతయుద్ధ తంత్రము	30
24.	వ్యూహములు	31

15. ద్రోణుని వ్యూహములు 32
28. ద్రోణపర్వము-సారస్వతాలోకము 34
27. భ•షాప్రయోగము 36

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త ము

ద్రోణపర్వము - ప్రథమాశ్వాసము

1. సంజయుఁడు యుద్ధభూమికిఁపోయి మరలివచ్చి యందలివృత్తాంతము ధృతరాష్ట్రునితోఁ జెప్పుట 43
2. ద్రోణాచార్యులకు సర్వసేనాపత్యంబు నిర్ణయించుట 51
3. ద్రోణాచార్యునిమరణంబు విని ధృతరాష్ట్రుండు పరితపించుట 55
4. అర్జునుండు ధర్మరాజుతో ద్రోణుని ప్రతిజ్ఞకు వెఱవకుండునట్లు చెప్పుట 61
5. ద్రోణుఁడు పాండవసైన్యంబుపై రేఁగి దివ్యాస్త్రంబుల శక్తి సూపుట 65
6. భీమసేనశల్యుల గదాయుద్ధము 72
7. ద్రోణాచార్యులు ధర్మరాజుతో యుద్ధంబు సేయుట 75
8. ద్రోణాచార్యుల రెండవనాటి యుద్ధము 78
9 అర్జునుఁడు ధర్మజుచే ననుజ్ఞాతుం డై సంశప్తకులపైఁ బోవుట 80
10. సంశప్తకు లందఱు నొక్కపెట్ట యర్జునురథంబుపైఁ బడుట 85
11. ద్రోణాచార్య చేత సత్యజిత్తు సచ్చుట 89
12. ద్రోణాచార్యచేత సూర్యదత్తుఁడు సచ్చుట 90
13 భగదత్తుఁడు సుప్రతీకముఁ బఱపి పాండవసైన్యంబులం గలంచుట 95
14. అర్జునుఁడు భగదత్తునిదెస రథంబు దోలు మని కృష్ణునితోఁ జెప్పుట 98
15. భగదత్తుండు సుప్రతీకంబుతోడ నర్జునునిచేఁ జచ్చుట 102
16. కర్ణార్జునుల యుద్ధము 106

ద్రోణపర్వము - ద్వితీయాశ్వాసము

1. ద్రోణుని మూఁడవనాఁటి యుద్ధము 110
2. అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించుకొని చొచ్చుట 113

3. దుర్యోధనప్రభృతిమహారథికు లందఱు నొక్కుమ్మడి నభిమన్యుని పైఁ గవియుట 116
4. దుశ్శాసనుఁ డభిమన్యుతోడం బోరి పాఱిపోవుట 119
5. పద్మవ్యూహంబు సొచ్చుపాండవులకు సైంధవుం డడ్డపడుట 121
6 వృషసేనుం డభిమన్యుం దాఁకి మూర్ఛితుం డగుట 124
7. దుర్యోధనపుత్రుం డగులక్ష్మణకుమారుం డభిమన్యునిచేఁ జచ్చుట 127
8. కర్ణుడు మొదలగు యోధులు వంచనచే నభిమన్యుని విరథుఁ జేయుట 131
9. అభిమన్యుదుశ్శాసనసుతు లిరువురుఁ జచ్చుట 133
10. అభిమన్యునిమరణమునకు ధర్మరాజు దుఃఖించుట 137
11. నారదుఁ డకంపనునకు మృత్యుదేవతా ప్రభావం బెఱింగించుట 140
12. వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మరాజునకు సువర్ణష్ఠీవిచరిత్రంబు నెప్పుట 146
13. షోడశరాజ చరిత్రము 148
14. అర్జునుండు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమిత్తంబులం గని కృష్ణునితోఁ జెప్పుట 157
15. అర్జునుఁడు ధర్మరాజు నభిమన్యుండు సచ్చినవిధంబు నడుగుట 160
16. ధర్మరా జర్జునుని కభిమన్యుండు సచ్చిన విధంబు చెప్పుట 164
17 అర్జునుని ప్రతిజ్ఞ విని సైంధవుఁడు భయపడి దుర్యోధనునితోఁ జెప్పుకొనుట 167
18. అర్జునుఁడు కృష్ణునితోఁ దన ప్రతిజ్ఞావిషయంబులు చెప్పుట 171
19 శ్రీకృష్ణుండు పుత్రశోకాతుర యైనసుభద్ర నూఱడించుట 173
20. శ్రీకృష్ణుండు దారుకతో నర్జును ప్రతిజ్ఞావిషయంబులైనవాక్యంబులం గొన్ని చెప్పుట 178
21. కృష్ణార్జునులు స్వప్నమందుఁ గైలాసంబునకుఁ బోవుట 181

ద్రోణపర్వము - తృతీయాశ్వాసము

1. అర్జునుడు నిజస్వప్నవృత్తాంతంబు ధర్మజాదులతోఁ జెప్పుట 186
2. అర్జునుడు సాత్యకిని ధర్మరాజు రక్షణంబునకు నియోగించుట 189
3 ద్రోణుని నాలవనాటిఁ యుద్ధము 192

4. అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుఁడై మొగ్గరంబు సొచ్చుట 197
5. అర్జునుఁడు ద్రోణాచార్యుల నతిక్రమించి కురుసైన్యంబు సొచ్చుట 199
6. అర్జునుఁడు శ్రుతాయుధప్రముఖ మహారథికులం జంపుడు 201
7. దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట 205
8. ధృష్టద్యుమ్నద్రోణాచార్యుల యుద్ధము 208
9. విందానువిందు లర్జునచేత మృతిఁబొందుట 211
10. అర్జునుఁడు దివ్యాస్త్రముల ధరఁబగిల్చి కొల నుత్సాదించుట 214
11. కవచధారణంబున దుర్యోధనుం డర్జునతోఁ దలపడుట 217
12. దుర్యోధనుఁ డర్జునుందలపడి యధిక్షేపించుట 219
13. వృషసేనుండు లోనగు నెనమండ్రురథికు లొక్కపెట్టున యర్జునుపైఁ గవియుట 223
14. ధర్మరాజు ద్రోణునితో యుద్ధముసేసి యోడిపోవుట 227
15. అలంబుసుండు ఘటోత్కచునితో యుద్ధంబు సేసి చచ్చుట 231
16. ధర్మరాజు సాత్యకి నర్జునునకుఁ దోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట 234
17. సాత్యకి ధర్మరాజు వేఁడినచొప్పున నర్జునుకడకుఁ బోవ సమ్మతించుట 238

ద్రోణపర్వము - చతుర్థాశ్వాసము

1. సాత్యకి మొగ్గరంబు సొరందొడంగుట 241
2. జలసంధుం డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట 246
3. సుదర్శనుఁ డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట 250
4. దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి పాఱిపోవుట 254
5 దుశ్శాసనుండు సాత్యకితో యుద్ధంబు సేసి యోడుట 257
6 ధర్మరాజు భీముని నర్జునునకు దోడ్పడఁ బుచ్చుట 261
7. భీముఁడు ద్రోణాదిరథికుల నతిక్రమించి యర్జునుఁ జేరఁబోవుట 264
8. దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట 266
9. భీమసేనుచేత శత్రుంజయాదికురుకుమారులు చచ్చుట 275

10. కర్ణుఁడు భీమసేను నవమానించి నీచోక్తులు పలుకుట 278
11. భూరిశ్రవుండు సాత్యకితో యుద్ధంబు చేసి మడియుట 281
12. సంజయుఁడు ధృతరాష్ట్రునకు సాత్యకిపరాభవకారణంబు చెప్పుట 285
13. కర్ణుడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడిపోవుట 287
14. కృష్ణార్జునుల ద్వంద్వయుద్ధము 290
15. అర్జునుఁడు సైంధవునితలఁ దునుముట 293

ద్రోణపర్వము-పంచమాశ్వాసము

1. కృష్ణార్జునులు సల్లాపంబు లొనరించుచు ధర్మజునకడ కరుగుచుండుట 298
2. సైంధవుని సంహరించి కృష్ణార్జునులు వచ్చి
ధర్మజునకు నమస్కరించుట 300
3. ద్రోణుఁడు పాంచాలురఁ జంపక కవచంబు విడువ నని
ప్రతిజ్ఞ సేయుట 303
4. భీమసేనుఁడు దుర్మదదుష్కర్ణులం జంపుట 308
5. అంజనపర్వం డశ్వత్థామతో యుద్ధంబు సేసి చచ్చుట 310
6. భీమసేనునిచేత బాహ్లికుఁడు సచ్చుట 313
7. కృపాచార్యుండు గర్ణునుపాలభించుట 315
8. సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట 320
9. పాండవ కౌరవ వీరుల ద్వంద్వయుద్ధము 324
10. కర్ణుఁడు సహదేవుని వింటికోపునం బొడుచుచు నవమానించుట 326
11. కర్ణదుర్యోధనులు దురాలోచన సేసి సాత్యకిం దలపడుట 330
12. అలంబుసుఁడు ఘటోత్కచునిచేతఁ జచ్చుట 334
13. అలాయుధాసురుండు ఘటోత్కచునితో యుద్ధంబుసేసి చచ్చుట 336
14. కర్ణుఁ డింద్రదత్తం బైనశక్తిచేత ఘటోత్కచునిం జంపుట 340
15. కృష్ణుండు ఘటోత్కచుండు పడఁ దాను సంతసించుటకు నిమిత్తం
బర్జునుతోఁ జెప్పుట 342
16. విరాటద్రుపదులు ద్రోణునిచేతఁ జచ్చుట 350

17. ద్రోణార్జునుల ద్వంద్వయుద్ధము 352
18. ధర్మజుఁడు ద్రోణునితో నశ్వత్థామ సచ్చె నని యేనుఁగు నెపంబునఁ జెప్పుట 356
19. ధృష్టద్యుమ్నుఁడు మృతుం డై నద్రోణునికంఠంబు దునుముట 358
20. అశ్వత్థామపూన్కివలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట 361
21. ద్రోణుపరిభవంబునకుఁ గోపించి సాత్యకి ధృష్టద్యుమ్ను నాజ్ఞాపించుట 365
22. నారాయణాస్త్రపీడితుం డగుభీముఁ గృష్ణార్జునులు రథంబు డిగ్గఁ జేయుట 369
23. అశ్వత్థామకు వ్యాసుఁడు గృష్ణార్జునులమహిమ చెప్పుట 373
24. వేదవ్యాసమునీంద్రుఁ డర్జునునకుఁ బరమేశ్వరుమహిమ చెప్పుట 376

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రోణపర్వము

ఉపోద్ఘాతము

ఆంధ్ర మహాభారతము విరాటపర్వమునుండి స్వర్గారోహణపర్వము వరకు గల విస్తృత గ్రంథభాగమును కవిబ్రహ్మ తిక్కనసోమయాజి రచించుట సర్వజన విదితము. ఈ మహాకవి జీవిత విశేషములను గూర్చియు కాలమును గూర్చియు పూర్వపర్వపీఠికలను చూడదగును. ద్రోణపర్వవిశేషములు మాత్రము ఇప్పుడు చర్చింపబడుచున్నవి.

మహాభారతమునందు ద్రోణపర్వమునకు సముచితప్రాధాన్యము కలదు. సంస్కృతభారతమున ద్రోణపర్వప్రాశస్త్య మిట్లు చెప్పబడినది.

'సంగ్రహాధ్యాయ బీజోవై పౌలోమాస్తీకమూలవాక్
సంభవస్కంధవిస్తారః సభారణ్య విటంకవాక్
అరణీపర్వరూపాఢ్యో విరాటోద్యోగ సారవాక్
భీష్మపర్వమహాశాఖో ద్రోణపర్వ పలాశవాక్' 1-1-88-89.

పలాశవాక్ అనునది ద్రోణపర్వమునకు వేయబడిన విశేషణము. పలాశము అనగా (1) పచ్చనిది (2) క్రూరమైనది-నిర్ఘృణమైనది (3) ఒక రాక్షసుడు (4) కింశుకము (5) పత్రము, రేకు మున్నగు అర్థములను ఆప్టే నిఘంటువు ఇచ్చుచున్నది. ద్రోణపర్వమునకు ఈ విశేషణ మెంతయు తగియున్నది. ద్రోణపర్వమునందు విస్తారముగా వీరుల నాశము జరిగినది. ఉభయపక్షయోధులును క్రౌర్యావిష్టులై జయముగొనుటకై పోరాడిరి కావున ఈ పర్వము క్రౌర్యభూయిష్ఠ మనుట యుక్తమే. ఇందు రాక్షసులైన అలంబుస ఘటోత్కచులు పెచ్చుగా విజృంభించి మరణము నొందిరి. కౌరవపాండవవాహినులు అపారముగా మడిసి రక్తనదులు ప్రవహించుటచే ఈ పర్వము కింశుకమువంటి దనుటయు చారుభీషణముగా ఉన్నది. ద్రోణా

చార్యుడు సేనానిగా ఉన్నప్పుడు విస్తారముగా జననాశమైనట్లు వ్యాసమహర్షి వివరించెను.

"ద్రోణపర్వం తత శ్చిత్రం బహువృత్తాంత ముచ్యతే
సప్తమం శారతేపర్వ మహదేత దుదాహృతమ్
యత్రతే పృథివీపాలాః ప్రాయశో నిధనంగతాః" 1-2-254.

పర్వసంగ్రహాధ్యాయమునందు నన్నయభట్టారకుడు దీని నిట్లు వర్ణించెను.

క. 'విన నేడగు పర్వము మే
లనఁగా ద్రోణాభిషేక మాదిగఁ గల య
య్యేనిమిది పర్వములను న
త్యనుపమమై ద్రోణపర్వ మమరుఁ సభలన్' 1-1-48.

గ్రంథ విస్తృతినిబట్టి చూచినను ద్రోణపర్వమునకు మహాభారతములో ప్రాధాన్యమే యున్నది. ఈ క్రింది శ్లోక పద్య పట్టిక పైయంశమును నిరూపించును.

	మూలభారత శ్లోక సంఖ్య	నన్నయ రచ్చిన శ్లోక సంఖ్య	ఆంధ్రమహాభారత పద్య సంఖ్య
• ఆదిపర్వము	8884	9984	1990
ఆరణ్యపర్వము	11664	13664	2894
ద్రోణపర్వము	8909	10919	1860
శాంతిపర్వము	14732	14525	3093
అనుశాసనికము	8000	12000	2148

ద్రోణపర్వమునందు ఎనిమిది ఉపపర్వములని నన్నయపరిగణనము. అవి యేవన: ద్రోణాభిషేకము, సంశప్తకవధ, అభిమన్యువధ, ప్రతిజ్ఞాపర్వము, జయద్రథవధ, ఘటోత్కచవధ, ద్రోణవధ. నారాయణాస్త్ర ప్రయోగము. పర్వసంగ్రహాధ్యానమునందు నన్నయ మరికొన్ని అంశములను పేర్కొనెను. మూల భారతమునందు పర్వసంగ్రహపర్వమున ద్రోణపర్వ సందర్భమున పెద్ద వివరము లీయబడినవి. నన్నయ వీనిని విడిగా లెక్కింపకున్నను కథా

నిర్వహణమునందు తిక్కనసోమయాజి ఈ వివరముల నన్నిటిని పాటించెను. సూచనప్రాయముగ ఇచ్చిన శ్లోకసంఖ్యనుబట్టి చూచినచో నన్నయ చేబట్ట దలచిన మూలభారతప్రతియందు కొన్ని ఇతర ప్రతులందుకన్న అత్యధిక శ్లోకసంఖ్య కాన్పించుచున్నది. ఆంధ్ర మహాకవుల పద్యసంఖ్యను బట్టి చూచినచో వారు ముఖ్యకథలను విడువకుండగనే గ్రంథ బాహుళ్యమును తగ్గించి సంగ్రహపరచిరనుటతెల్లము. ఇట్లు గ్రహస్వీకరణముచే పునరుక్తులను, నీరసవిషయములను త్యజించి ఆంధ్ర మహాభారతమును రసనిర్భరముగా చేసి రని విమర్శకులందరును అంగీకరించియున్నారు. భూరికాయముకన్న శూరకాయము మిన్నకదా.

కథా సంగ్రహము

భీష్ముడు యుద్ధమునందు కూలుట విని ఆంబికేయుడు మిక్కిలి శోకించి తన కుమారుల విజయమునందు ఆశయుడుగక సంగ్రామవార్తలు తెలిసికొనివచ్చుటకై సంజయుని యుద్ధభూమికి పంపెను. ఒకనాటి నిశా సమయమునందు సూతనందనుడు హస్తినాపురికివచ్చి వృద్ధరాజును సందర్శించి ఆచార్యుడు ద్రోణుడు రణనిహతు డయ్యె నను పిడుగువంటి వార్త వినిపించెను. ధృతరాష్ట్రుడు దిగ్భ్రాంతిచెంది మూర్ఛపోయి తేరుకొని పలువిధముల కుంభసంభవుని మృతికై వాపోయెను. తన కుమారుల కింక ఎక్కడి జయమని నిస్పృహచెందెను. యదాగ్రహపర్వమునందు ద్రోణునిగూర్చి వైచిత్ర వీర్య డిట్లు శోకించెను.

"యదా గ్రహమ్ ద్రోణ మాచార్య మేకమ్
ధృష్టద్యుమ్నో నాశ్యతిక్రమ్య ధర్మం
రథోపస్థేప్రాయగతం విశస్తమ్
తదా నాశంసే విజయాయ సంజయ" 1-1-201.

'ఓ సంజయా! ద్రోణాచార్యుడు ఒంటిరి కాగా ధృష్టద్యుమ్నుడు ధర్మము నతిక్రమించి రథమునందు ఉపవిష్టుడును ప్రాయోపమేళము చెందిన వాడును అగు ఆచార్యుని సంహరించె నని ఎప్పుడు వింటినో అప్పుడే నేను విజయాశను వదలుకొంటిని సుమా!'

అతిలోకపరాక్రమనిధియైన చాపాచార్య డెట్లు అస్తమించెనో గదా యని పరిపరివిధముల నాంబికేయుడు తలపోసి అనంతర యుద్ధవార్తలు తెలుపు మని సంజయుని కోరెను. అంత నాతడు శాంతనవుడు శరతల్పగతు డైన తరువాతి వృత్తాంతము నిట్లు వివరించెను.

కర్ణుడు యుద్ధమునకై భీష్ముని యనుజ్ఞను పొందుట.

గాంగేయుని పది దినముల యుద్ధమునందును సమరావనికి కర్ణుడు దూరముగా నుండెను. కురువృద్ధుడు కర్ణుని అర్ధరథునిగా నిర్ణయించుటచే కోపగించి రాధేయు డట్లు చేసెను. దేవతలకుకూడ అజేయుడైన దేవవ్రతుడు రణమునందు వ్రాలుట విని కర్ణుడు దుఃఖము పట్టజాలక ఆ మహానుభావుని సందర్శించి ఆయనను అతివేలముగ స్తుతించి తనకు సంగ్రామ ప్రవేశమునకై అనుమతి నీయవలసిన దని ప్రార్థించెను. భీష్ముడును ఆతనికి సముచితోప దేశము చేసి యుద్ధము నకు పోవ మన్నించెను. కర్ణుడు రణరంగమును ప్రవే శించగనే కౌరవ వీరలోకమంతయు ఉత్సాహ సంభరితమై శంఖారావములు కావించెను. దుర్యోధను డాతనిని సమీపించి సేనాపతిత్వమునం దాతనిని అభి షిక్తుని జేయు కోరిక సూచించెను ఉచితజ్ఞు డగు రాధేయుడు దానిని వారించి ద్రోణాచార్యుని సైన్యాధ్యక్షునిగా వరింపుమని ఉపదేశించెను. ఆతని వాద మిది.

సీ. 'ఒక్కరు, గైకొన్న మత్సరగ్రస్తబుద్ధి
నన్యులు విపరీతులై కలంగకయుండు
వాఁడు గావలయు నెవ్వరును ద్రోణుఁ
తే. డనినఁ గాదన రాతండ యర్హుఁడు...' 7-1-62.

సుయోధను డంత రాజలోకపరివృతుడై కుంభసంభవుని పాలికి జని యాతనిని ప్రార్థించి సేనాపట్టబంధము కావించెను.

ద్రోణుడు వరమిచ్చుట

సేనాపతిత్వమును స్వీకరించి ఆచార్యుడు సంతుష్టుడై రారాజున కొక వరము ఈయదలచి కోరుకొమ్మనెను. దుర్యోధనుడు కర్ణాది మిత్రులతో మంతనముచేసి యుధిష్ఠిరుని జీవగ్రాహముగా పట్టి తనకు ఒప్పింపుమని

కోరెను. ఆచార్యుడు ఆశ్చర్యపడెను. ధర్మరాజును సంహరింపు మనక ప్రాణములతో పట్టుకొనుటను ఏల కోరెదవు. ఆతనిని జయించి అర్ధరాజ్యమీయ దలచితివా యని ప్రశ్నించెను. కురురా జిట్లు చెప్పెను. ''మనము యుధిష్ఠిరుని సంహరించినచో క్రోధోద్ధిప్తుడై అర్జునుడు కౌరవులనందరును రణాంగణమునకు బలిచేయును. ఒకవేళ మనము ఎట్లో పాండవుల నందరను జయించినను శ్రీకృష్ణుడు చక్రము ధరించి కురుసేననంతను నిర్మూలించి రాజ్యమును కుంతికైనను ఇచ్చును. ధర్మరాజును ప్రాణములతో పట్టుకొని తిరిగి జూదమాడించి అడవులకు పంపించుట నా యభిప్రాయము'' అని తెల్పెను. ధర్మపక్షపాతియైన ద్రోణుడు ఈ కుటిలచింతనమునకు రోసి తన వరమునుండి ఎట్లో తప్పించుకోగొరెను. అర్జునుడు సమీపమున లేకున్నచో, యుధిష్ఠిరుడు రణాంగణమునుండి పారిపోకున్నచో వానిని పట్టియిత్తు నని దుర్యోధనుని ఊరడించెను. ఐదు దినముల ఘోరాహవమునందు ఇట్టి యవకాశము కలుగలేదు. పాండవాగ్రజుడు పట్టువడలేదు.

ద్రోణుని ప్రథమదివస యుద్ధము

ద్రోణుని మొదటిదినము యుద్ధమున కౌరవులు శకటవ్యూహమును, పాండవులు క్రౌంచవ్యూహమును పన్నిరి. అతిరథోత్తముడగు భారద్వాజుడు పాండవుల సేనను నేలకు గోలకుతెచ్చెను. యుధిష్ఠిరుడు విజృంభించి కౌరవ సైన్యములను పలాయితములు చేసెను. ఇదే సమయమని కుంభసంభవుడు పాండుని పెద్ద కొడుకును పట్టుకొనుటకు భయంకరముగా యత్నించెను. ధర్మరాజు పట్టువడె పట్టువడె నని పాండవ బలములో హాహాకారములు లేచెను. ఇంతలో పార్థుడు ఎచ్చటినుండియో తరిమివచ్చి ప్రచండలీలగా గురుని మార్కొని కౌరవులను చెల్లాచెదరు చేసెను. సూర్యాస్తమయము ఆసన్నమగుటచే ఇరువాగులవారును సైన్యముల నుపసంహరించిరి.

రెండవనాడు యుద్ధ మారంభించుటకుముందే అర్జునుని దూరముగా గొనిపోయి రణనిమగ్ననిచేయు యత్నము కావింపవలె నని ద్రోణుడు రారాజునకు సూచించెను. అట్లయినచో యుధిష్ఠిరుని పట్టుకొనుట సుకరమగు నని యాతడు చెప్పెను. సంశప్తకులనువారు మత్సరగ్రస్తమైన యోధగణము. వారు ఫల్గునునితో ఎడతెగని సంగ్రామము చేయుదుమని శపథములు

పలికి ఆ మహావీరుని యుద్ధమునకు ఆహ్వానించిరి. ధర్మరాజ రక్షణకై ఏర్పాట్లు చేసి ఆతడు వెడలిపోయెను. ఆనాడు కౌరవులు గరుడవ్యూహము గను, పాండవులు మండలార్ధవ్యూహముగను మోహరించిరి. యుధిష్ఠిరుడు ధృష్టద్యుమ్నుని ఇట్లు హెచ్చరించెను.

క. 'నేఁడీ బ్రాహ్మణుచేతం
బోఁడిమి సెడి యేను జిక్కిపోవకయుండన్
వేఁడిమి మెఱయు శరంబుల
వాఁడిమి సొంపెల్ల జూపవలయుం జుమ్మీ !' 7-1-232.

ద్రోణుడు దూదితిట్టపై గవియు అగ్నివలె పాంచాల పాండవ సైన్యములను కసిమసగెను. పాండవు లోడి పారుచున్నా రని దుర్యోధనుడు జయము తమకు సిద్ధించినట్లే సంతసమందెను. యుద్ధరీతిని బాగుగా ఎరిగిన కర్ణుడు దుర్యోధనుని హెచ్చరించి, పాండవు లింతతో తిరోగమనము చెందరు, ద్రోణుని కాపాడవలెనని నిష్కర్షగా పలికెను. ఇంతలో ప్రాగ్జ్యోతిషపతియు యుద్ధదుర్మదుడును అగు భగవదత్తుడు ఇంద్రదత్తమైన మహాగజము నెక్కి పాండవ సైన్యమును నిర్దయగా రూపుమాపుచుండెను. ఆ దుష్టగజము శాకునకు ధర్మతనయుని సైన్యములు బీభత్సము నొందెను. ఈ లోపున అర్జునుడు సంశప్తకులనుండి విడివడివచ్చి సుప్రతీకముతోపాటు భగదత్తుని వధించెను. భగదత్తుని సంహారముచే కౌరవ సైన్యములు వెరగుపడి వెను దీయుట చూచి పాండవసైన్యములు ద్రోణునిపై విజృంభించి యాతనిని బట్టుటకు ఉద్యమించెను. కాని ఎన్నికుందేళ్ళు సింహమును నిర్జింపజాలును? ద్రోణుని పరాక్రమముముందర వారు లేళ్ళగుంపువలె పరుగెత్తిరి. అప్పటికి సంధ్యాసమయమగుటచే రెండు వీడులవారును తమతమ సైన్యముల నుప సంహరించిరి. ద్రోణుని ప్రతిజ్ఞాభంగమును, అర్జునుని పరాక్రమమును తలచు కొనుచు కౌరవ స్కంధావారము చిన్నబోయెను మరునాటి యుదయ మున సంగ్రామమునకు వెడలునప్పుడు కురురాజు ఆచార్యునితో తన విషా దము నిట్లు ప్రకటించెను. 'ధర్మరాజును పట్టియిత్తు నని ప్రతిజ్ఞచేసి ఆతడు సమీపించినప్పుడు పట్టుకొనక జారవిడుచుచున్నావు. లోకులు నిన్ను పరిహ సింపరా. నీయట్టి గుణశ్రేష్ఠుడు మాటయిచ్చి తప్పవచ్చునా" అనెను. పార్థు డడ్డమైనచోట యుధిష్ఠిరుని పట్టుట సాధ్యముకా దనియు, ఈ దిన

మెచ్చినను ధర్మరాజగ్రహణము చేయుదు ననియు గురుడు సమాధాన మిచ్చెను.

ద్రోణుని మూడవనాటి యుద్ధము

అంత సంశప్తకులు కిరీటిని ఆహవమునకై యాహ్వానింపగా ఆతడు వారి నెదుర్కొనబోయెను. ఆచార్యుడీనాడు పద్మవ్యూహ మమర్చెను. దీనినె చక్రవ్యూహమనియు అందురు. పద్మవ్యూహమును భేదించుట అర్జునుడుకాక మిగిలిన పాండవసోదరు లెరుగరు. పిన్నవాడగు అభిమన్యుడు ఆ మొగ్గరమును ప్రవేశించుట మాత్రమే నేర్చెనుగాని బయలువెడలుట యెరుగడు అయినను చక్రవ్యూహమును భేదించి నీవు కొంచెము మార్గము చేసినచో మేమందరమును నీ వెనువెంట చొచ్చుకొనివత్తు మని యుధిష్ఠిరుడు అభిమన్యుకుమారుని ప్రోత్సహించెను. తండ్రుల ప్రతిష్ఠను కాపాడుటకును తనపరాక్రమమును ప్రదర్శించుటకును సుభద్రానందనుడు పద్మవ్యూహమును చీల్చి మహార్ణవమును ప్రవేశించు మకరరాజువలె అందు చొచ్చెను. పాండవ పాంచాలురు ఆతనివెంట నేగి కౌరవ వ్యూహమును భేదించుటకు యత్నించు చుండగా సింధురాజు అడ్డుపడి వారి ప్రయత్నమును వ్యర్థము కావించెను.

పద్మవ్యూహమును ప్రవేశించిన అభిమన్యుడు చాల ప్రొద్దు ఏకాకియై అచ్చటి మహావీరులతో పోరిపోరి అలసిపోయెను. అప్పటికిని ఆ యువకుడు లొంగకుండుట చూచి ఆచార్యుని సూచనపై కర్ణుడు మోసమున అభిమన్యుని విల్లు ద్రుంచెను. నిరాయుధుడైన యా బాలవీరుడు దుశ్శాసనుని కుమారునితో గదా యుద్ధము చేయుచు రణాంగణమున కూలెను. కౌరవులు హర్ష శంఖారావములు చేసిరి. పాండవులు దుఃఖమగ్నులై కన్నీరు విడుచుచు విడుదలకు నడచిరి.

సంశప్తకులను వేటాడి అర్జునుడు శిబిరమునకు వచ్చి తన ప్రియపుత్రుని మరణవార్త విని అతికరుణముగ దుఃఖించెను అభిమన్యునకు లోడ్పాటు అందకుండ జేసిన సింధురాజును మరునాడు సూర్యుడస్తమించులోపల సంహరింతుననియు అట్లు చేయలేనిచో తా నగ్నిప్రవేశము చేయుదు ననియు అర్జునుడు భయంకరముగ ప్రతిజ్ఞ చేసెను. శ్రీకృష్ణుడు కూడ పార్థుని ప్రతిజ్ఞను తలచుకొని వెరగుపడెను. కుంభసంభవుడు కర్ణుడు మున్నగు మహా

రథులు కాపాడగా జయద్రథుని సంహరించుట అసాధారణ కార్యమని దేవకీనందనుడు భయపడెను, కృష్ణార్జునులారాత్రి మహేశుని ధ్యానించి పాశుపతాస్త్రప్రయోగమును సంస్మరించిరి. అర్జునుని ప్రతిజ్ఞ కారవస్కంధావారమున వ్యాపించగా సింధురాజు తన ప్రాణమునకు వెరచి ఎచ్చటికైన పారిపోవదలచెను. దుర్యోధను డాతనిని వెంటగొని ఆచార్యుని సందర్శించి వానిని కాపాడుటకై ప్రార్థించెను. భారద్వాజు డాతనిని ప్రోత్సాహపరచి అర్జునునకు దుర్భేద్యమైన వ్యూహము పన్ని నిన్ను కాపాడుదును. వెరవకు మని చెప్పి మరియు ఇట్లనెను.

క. 'శ్రుతు లభ్యసించి తతుల
క్రతువులు సేసితి కులంబు రక్షించితి నీ
వితరులక్రియ మృత్యుభయా
న్వితుఁడవు గాఁదగునె మేదినీవర యింకన్.'

క. 'యాదవ కౌరవ పాండవు
లాదిగఁ గల యఖిలనృపులు నవ్యయవృత్తిన్
మేదిని నిలుతురె క్రమమునఁ
బోదురుగా కెల్ల జనులు బోవు తెరువునన్.' 7-2-297-8.

ద్రోణుని నాల్గవనాటి యుద్ధము

మరునా డుదయమున చాపాచార్యుడు దేవతలు మెచ్చు మహావ్యూహమును పన్నెను. ద్వాదశగవ్యూతి (రెండు క్రోసులు) దీర్ఘంబును పంచగవ్యూతి విస్తృతంబునుగా శకటవ్యూహ మేర్పరచి, దానిలో గర్భవ్యూహముగా పద్మవ్యూహము కావించెను. భూరిశ్రవుడు, అశ్వత్థామమున్నగు మహారథులకు పెద్దసైన్య మిచ్చి వారు ప్రధానసైన్యమునకు మూడు యోజనముల దూరమున సింధురాజు నుంచుకొని కాపాడవలెనని యాదేశించెను. శకటవ్యూహమును సైంధవుడున్న సైన్యమును కలుపుచు సూచీవ్యూహమును ఏర్పరచెను. తాను ఉద్దండకోదండము ధరించి దండధరునివలె సేనాముఖమున నిలిచెను. పాండవసైన్యములును అరిభయంకరముగ కౌరవుల వంకనడచెను. సింధురాజును పథించుటకై బయలుదేరుచు అర్జునుడు ధర్మరాజ రక్షణమునకై సాత్యకిని నియోగించెను. అట్లు పోవుచున్న పార్థుని

కుంభసంభవుడు నిలువరించి నన్నుజయించక ఎట్లుపోగలవని నవ్వుచుపలికెను. శ్రీకృష్ణు డర్జునునకు ఒక ఉపాయము చెప్పెను. 'ఈ వృద్ధవీరునితో నీవు సమరమునకు దిగినచో ప్రొద్దంతయు ఇచ్చటనే పోవును. ఈయనను ప్రదక్షిణము చేయుచు తప్పించుకొని పొమ్ము" అనెను. అర్జును డట్లుచేసి ఆ మహా యోధునిబారి గడిచిపోయెను. శకటవ్యూహము ప్రవేశించిన పార్థుని నెవ్వరును ఆపలేకపోయిరి. ఎందరో కౌరవ యోధులు సంహరింపబడిరి.

కౌరవ వాహినులను ఒంటరిగా ప్రవేశించిన తమ్ముని విషయమై ఆరాటముచెందు పాండుని యగ్రనందనుడు పార్థసహాయమునకై సాత్యకిని పంపెను. మరికొంత తడవునకు వారిద్దరికిని బాసటయగుటకై భీముని బలవంతముచేసి పంపెను. ఆ ముగ్గురు మహారథులును కురుసేనను నేలకు గోలకు తెచ్చుచుండిరి. తన బలములు సంహరింపబడుచుండుటయు భీమార్జున సాత్యకులు నిర్నిరోధముగ సింధురాజున్నయెడకు సాగిపోవుచుండుటయు చూచి సుయోధనుడు ఆర్తుడై కుంభసంభవునివద్దకు పరుగెత్తి ఆతడు పాండవ పక్షపాతి యని నిందించెను. ఆచార్యుడు కటకటపడి ఇట్లు సమాధాన మిచ్చెను 'పాండవులను జయించుట సాధ్యము కాదని నేను ముందే చెప్పితిని. వారితో నీవు జూదమాడి వైరము తెచ్చికొంటివి. యుద్ధమునందు సవ్యసాచి తీవ్రనారాచములను ప్రయోగించును కాని అడ్డసాకులువైడు. నీవును నీ తమ్ములును పాండవులతో పోరుడు. నేను పాంచాలురను అరికట్టెదను" అనెను. చేయునదిలేక రారాజు అర్జునాదులవంక పరుగెత్తును. రణమునందు అలసియున్న సాత్యకిని నధించుటకు ఉద్యుక్తుడైన భూరిశ్రవుని బాహువును అర్జునుడు శ్రీకృష్ణ ప్రేరితుడై బాణప్రయోగముచే ఖండించెను. సాత్యకి ఛిన్నభుజుడైన యా మహావీరుని శిరసు త్రుంచెను.

ఆనాడు ప్రొద్దు చాల వ్రాలెను. సైంధవుడు హతుడు కాలేదు. సవ్యసాచి వానిని చేరకుండ కౌరవవీరులు తుములయుద్ధము చేయుచుండిరి. అంత శ్రీకృష్ణు డొకఉపాయమును పన్నెను. చక్రముచే మాయాతిమిరమును కల్పించెను. సూర్యుడస్తమించెననియు, ఫల్గునుని ప్రతిజ్ఞ వమ్మయ్యెననియు, ఆత డగ్నిప్రవేశము చేయుననియు తలచి రారాజు సైన్యములు ఉత్సాహముతో శంఖారావములు భేరీనినాదమునును చేయుచుండిరి. జయద్రథుడును ఈ కోలాహలమున జాగ్రతవీడి తలయెత్తి పశ్చిమాభిముఖముగ చూచు

చుండెను. అంత శ్రీకృష్ణుడు సంజ్ఞచేయగా దివ్యాస్త్రము సంధించి సవ్యసాచి సింధురాజు శిగమును ఖండించెను. మాయచీకట్లు తొలగిపోయెను. కౌరవ బలార్ణవమున హాహాకారతరంగములు చెలరేగెను. మహా యోధులందరును నిర్విణ్ణులై కాందిశీకులైరి. ద్రోణుడు కలగుండువడిన చమువులను ఎట్లో నిలువరించి వెనగుచుండెను.

నాల్గవనాటి సాయంతనమున ఇరుపక్షములవారును సంగ్రామము ఆపక ఘోరముగా పోరజొచ్చిరి. రాత్రియయ్యెను. చీకట్లు దట్టమై గాఢాంధకారము క్రమ్మెను. పిశాచావిష్టులవలె రెండుపీడులవారును అన్యోన్యసంహారము చేయుచుండిరి. చీకటిని తొలగించుటకై కురురాజు దివిటీలవారిని దివ్వెలుపట్ట ఆజ్ఞాపించెను. పాండవులును అట్లే చేసిరి. ఆ మసక వెలుతురునందే ఇరువాగులవారును భయంకర రణమొనర్చిరి. రక్తనదులు వెల్లువలై పారెను. రాత్రి ప్రొద్దుపోయిన కొలదిని సైనికులు అలసిపోయి నిద్రావశమున తమవారిని కామే పొడుచుచుండిరి. దయాస్వభావుడైన అర్జును డొక విరామమును ప్రకటించెను. చంద్రోదయ మగువరకును ఉభయపక్షములును విశ్రాంతి గైకొనవలె ననియు. వెన్నెల పొడువగనే మరల యుద్ధ మారంభింపవచ్చు ననియు ఏర్పాటు కావించెను. నిద్రచేతను దాహముచేతను వివశులై దీనులైన కౌరవసైనికులు కూడ పార్థుని దయాళుత్వమును ప్రశంసించిరి. కొంతసేపటికి నెల పొడువనే పొడిచెను. తిరిగి యుద్ధ మారంభించిరి, భీముని కుమారుడగు ఘటోత్కచుని మాయాయుద్ధము కౌరవులకు సహింపరాని దయ్యెను. ఇంద్రదత్తమైన శక్తిని ఆ రాక్షసునిపై ప్రయోగించి తమ్ము సర్వనాశమునుండి కాపాడుకొమ్మని కౌరవులు కర్ణునిపై ఒత్తిడిచేసిరి. అమోఘమైన ఆ మహాయుధమును అర్జునునిపై ప్రయోగించి వానిని సంహరించుటకై రాధేయుడు దానిని ఆకట్టుకొనియుంచెను. ఘటోత్కచుని ప్రమాదమును తప్పించుకొనుటకై విధిలేక కర్ణుడు ఆ శక్తిని రాక్షసునిపై వదలి వానిని వధించెను. అది పాండవులకు తీరని నష్టమయ్యెను.

ద్రోణుని కడపటిదినము యుద్ధము

కురుక్షేత్ర సంగ్రామము పదునేనవదినము ప్రవేశింపగా అరుణగభస్తి బింబముతోచెను. కాలోచితకృత్యములు తీర్చి ఇరువంకలవారును మరల

భీకరరణమున ముడివడిరి. ద్రోణాచార్యుని ఉద్ధతికి తాళలేక పాండవ బలములు లేళ్ళగుంపువలె పరువిడజొచ్చెను. తీవ్రాస్త్రములు ప్రయోగించి ధనురాచార్యుడు వీరుల శిరస్సులను తామరపూవులవలె త్రుంచెను. విరాట ద్రుపదు లాతనిచే మరణము నొందిరి. కోపించి యర్జునుడు గురువర్యునితో భీషణసమరము సాగించెను. కాని వారిలో ఒకరును గెలువరైరి. మాయోపాయమున దప్ప భార్వద్వాజుని రణాంగణమున గెల్చుట దేవతలకైనను అలవికాదని శ్రీకృష్ణుడు నిర్ణయించెను. అశ్వత్థామ యుద్ధనిహతుడయ్యెనని ప్రకటించినచో ద్రోణుడు సమరము చాలించు నని ఆతడు పాండవులకు చెప్పెను. వెంటనే భీముడు గురుని మ్రోలకరిగి అశ్వత్థామ చచ్చె నని పలికెను. ద్రోణుడు ఆ దుర్వార్త విని యొడలు జల్లు మన అడలెను. ఐనను యుధిష్ఠిరునివలన వినువరకును ఈ మాట నమ్మసనెను. మోసముచే గురుని వధించుట తగ దని అర్జునుడు గాఢముగా పలికెను. ధర్మరాజు కూడ దానికి ఒడబడకుండెను. శ్రీకృష్ణుడును భీమాదులును ఒత్తిచెప్పి ధర్మతనయుని అధర్మ వచనమునకు ఒప్పించిరి. "అశ్వత్థామా హతః" అని బిగ్గరగను "కుంజరః" అని మెల్లగను ఆతనిచే పలికించిరి. ద్రోణుడు దుఃఖాక్రాంతుడై అస్త్ర సన్న్యాసమును చేయ నిశ్చయించెను. మహర్షులు ఆతనికి ప్రత్యక్షమై బ్రాహ్మణుడ వైన నీవు జనసంహారము చేయుట తగదని ఉద్బోధించిరి. అంత నా మహనీయుడు

'సంగరంబునఁ దన్వినని శాంతిఁబొందిన
చిత్తంబుతోఁ దమ సేనదిక్కు
గనుఁగొని పెలుచ నో కర్ణ ! యోకృప ! యోసు
యోధన ! పోర న న్నొత్తి యెపుడుఁ
జెప్పుడు రేను నాచే నయినంతయుఁ
జేసితి నింక నిశ్శింతవృత్తి
సుగతికిఁ జనఁగోరి తగ నుజ్జగించెద
బాణాసనంబును బాణములును
దెలివి గలిగి మనుం డని పలికి—' 7-5-32.

రథముపై యోగసంభృత నిష్ఠతో కూర్చుండెను. ఇంతలో ధృష్టద్యుమ్నుడు ఖడ్గపాణియై ఆ యతిరథోత్తమునిపై విజృంభించి ధర్మజ పార్థా

దులు వలదు, కూడ దని ఉద్ఘోషించుచున్నను విరమింపక ద్రోణుని శిరోజ
ములు పట్టి ఆ వృద్ధబ్రాహ్మణవీరునికంఠము త్రుంచెను, ఉభయసైన్యము
లందును ఆ దుష్కృత్యమునకై హాహాకారములు చెలరేగెను. పాండవపక్షము
నందును అభిప్రాయభేదములు చెలరేగెను. అర్జునుడును సాత్యకియు ద్రోణ
వధను గర్హించిరి. భీమసేనాదులు కొందరు దానిని సమర్థించిరి. శ్రీకృష్ణుడు
సర్దిచెప్పెను. జనకుని మరణవార్త విని అశ్వత్థామ ఎంతయో వగచెను.
సర్వజనసంభావనీయుడైన ఆచార్యుని ఒక్కడు కేశములు పట్టి వధించుట
అశ్వత్థామకు ఆగ్రహావేశము కలిగించెను. పాండవసంహారమునకై ఆతడు
నారాయణాస్త్రమును ప్రయోగించెను. శ్రీకృష్ణుని ఉపదేశము మేరకు
యోధులందరును రథములు దిగి ఆయుధములు పడవైచి ఆ మహాస్త్ర
జ్వాలలనుండి ప్రాణములు కాపాడుకొనిరి. వ్యాసమహర్షి ఏతెంచి కృష్ణార్జు
నులు అజేయు లని చెప్పి గురునందనుని శాంతింపజేసెను. పరమేశ్వరుడు
అర్జునుని రథము ముందట శూలపాణియై నిలిచి ఆతనిని రక్షించుచుండ
మానవుల కాతడు జయింపరానివా డని పారాశర్యుడు నిరూపించెను. ద్రోణ
సంహారముతో కౌరవయోధు లందరును నిర్విణ్ణులై కన్నీరు ఓడ్చుచు శిబి
రములకు వెడలిపోయిరి.

ద్రోణపర్వము - ఉపకథలు

ద్రోణపర్వము ప్రధానకథయందు తిక్కనసోమయాజి ఎట్టి మార్పు
లును చేయలేదు. అట్లు మార్చుట కవకాశమును లేదు. ఈ పర్వతమునందు
ఉపాఖ్యానములు అంతగా లేవు. అందు ముఖ్యమైనవి ద్వితీయాశ్వాసము
నందలి అకంపన వృత్తాంతము, షోడశరాజ చరిత్రము మున్నగునవి. ఆయా
సందర్భములలో సమస్యలుగా తోచినవానికి సమాధానముగా వెలుపడిన
చిన్న వృత్తాంతములును గలవు. భూరిశ్రవుని వృత్తాంతము, వృద్ధక్షత్రుని
వృత్తాంతము ఇట్టివి. శివమహత్వమును ప్రశంసించుటయు ఈ పర్వమునందు
కలదు. దీనిని అవాంతర కథనముగా పరిగణింపవచ్చును.

(అ) అకంపనుని వృత్తాంతము

అభిమన్యుని మరణమునకై దుఃఖించుచున్న ధర్మరాజువద్దకు వేద
వ్యాసుడు వచ్చి సముచిత ప్రసంగములచే ఆతని దుఃఖమును ఉపశమింప

జేయుటకు యత్నించుచు ఈ యితిహాసమును తెల్పెను. అకంపనుడను మహా రాజు యుద్ధమునందు శత్రువులకు దొరకిపోయెను. ఈ లోపులో శూరుడగు వాని కుమారుడు, హరియనువాడు శత్రువులతో పోరాడి వారిని నిర్జించి తండ్రిని విడిపించెను. రిపుసమూహములను తరుముచు పోయి హరి వారిచే సంహరింపబడెను. జయము సిద్ధించియు పరాక్రమశాలియైన కుమారుడు గతించుటకు అకంపనుడు చాల విహ్వలపడుచుండ నారదమహాముని ఆతనికడ కేతెంచి మృత్యువు ఎట్టివారికిని అపరిహార్య మనియు వీరమరణము చెందిన నందనునికై వగచుట తగదనియు బోధించుచు మృత్యుదేవత వృత్తాంతము వినిపించెను.

(ఆ) మృత్యుదేవత ఆవిర్భావము

ప్రజాపతి లోకములను సృజింప నవి సంహారము లేకపోవుటచే అపార ముగ పెరిగిపోవుచుండెను. భూభారము అధిక మయ్యెను. జీవరాసుల నెట్లు తగ్గింపవలెనో ఎరుగక ప్రజాపతి కోపావిష్టుడు కాగా ఆతని శరీరమునుండి జ్వాలలు వెడలి లోకము లన్నిటిని కాల్పదొడగెను. భువనహితార్థముగా ఈశ్వరుడు బ్రహ్మదేవునికడకు అరిగి చరాచర భూతములన్నిటిని ఒక్కమీరే చంపనేల. ఉచితసంహారవిధానము ఆలోచింపు మని విన్నవించెను. శతానందు డును దాని కంగీకరించెను. అప్పుడు బ్రహ్మశరీరమునుండి నల్లని యవ యవములును రక్తముఖమును గలుగు ఒక స్త్రీ జన్మించెను. అమె యే మృత్యుదేవత.భూతసంహారము చేయు మని బ్రహ్మదేవు డామెను నియో గించెను. ఆమెయు అట్టి క్రూరకార్యమునకు ఒడబడక తా నట్టి పాపము చేయలే ననెను. ఎట్టకేలకు పరమేష్ఠి ఆమెను ఒప్పించెను. రాగద్వేషములు లేక భూతసంహారమును క్రమముగా చేయపలె నని శాసించెను. మృత్యువునకు జీవసంహారదోషము కలుగకుండుటకై శరీరములు రోగనులచే వికృతిపొందు నట్లు అనుగ్రహించెను. ఇది మృత్యుదేవత ధర్మనిర్వహణ ప్రకారము దీనిని విని అకంపనమహారాజు మృత్యువు అపరిహార్య మని తెలిసికొని శోకమును విడిచెను.

(ఙ) సువర్ణష్ఠీవి కథ

అభిమన్యుని గూర్చి ఇంకను శోకించుచున్న యుధిష్ఠిరునకు వేదవ్యాస మునీంద్రుడు సువర్ణష్ఠివి యను రాజకుమారుని వృత్తాంతము తెల్పెను. సృంజయుడను మహారాజు పెక్కు క్రతువులు చేసియు సంతానరహితుడై యుండెను. నారదమహాముని ఆతనికి మిత్రము. ఆయన ప్రసాదముచే సృంజయునకు ఒక బాలుడు కలిగెను. వాని సర్వవిసర్గములును సువర్ణ మయముగ ఉండెను కావున ఆ బాలునకు సువర్ణష్ఠివి యని పేరిడిరి. అట్లు లభించిన బంగారముతో సృంజయుడు పెక్కు దానధర్మము లాచరించు చుండెను. ఆ యద్భుతబాలకుని చంపి సువర్ణమంతయు అపహరించు దురా శతో దొంగలు వానిని కొనిపోయి సంహరించి శరీరమంతయు గాలించి జల్లించి చూచిరి. కాని ఆ ప్రుచ్ఛుల కేమియు లభింపలేదు. సృంజయుడు దుర్వారపుత్రశోకానలమున వేగుచుండెను. దయాళుడగు నారదమహర్షి తిరిగి ఏతెంచి తన మిత్రుని దుఃఖమును చల్లార్చుటకై పూర్వపు మహా రాజుల చరిత్రలు వర్ణించెను. అంతలంతలు మహానుభావులును భూమిపై శాశ్వతముగ జీవింపలేకపోయిరి. ఈ బాలునికై ఇంత వగచుట తగదని నారదమహాముని వివేకము కలిగించెను

(ఞ) షోడశరాజ వృత్తాంతము

దీనిలో మహిమాన్వితులైన పదునారుగురు పూర్వమహారాజుల చరిత్రలు సంగ్రహముగా బోధింపబడినవి. ఇవన్నియు సీసపద్యములు. అందు మరుత్తుడు, సుహోత్రుడు, అంగమహారాజు, భరతచక్రవర్తి, దశరథరాముడు, భగీరథుడు, దిలీపుడు, మాంధాత, యయాతి, అంబరీషుడు, శశిబిందుడు, గయుడు, రంతిదేవుడు, భరతుడు, పృథుచక్రవర్తి, పరశురాముడు అను వారు కలరు. శాంతిపర్వమునందు ఈ కథలే ఈ పద్యములలోనే పునరా వృత్తములైనవి. పరశురాముడు క్షత్రియుడు కాకుండుటచే కాబోలు ఆతని స్థానమున శాంతిపర్వమున సగరచక్రవర్తి వృత్తాంతమును చేర్చుట జరిగినది. వీరందరును దిగంతవిశ్రాంతకీర్తులు. వారును కాలాధీనులై చని యుండ సువర్ణష్ఠివి ఎక్కడ. శూరుడయ్యును సుభద్రానందను డెచ్చట అను నీతిని పారాశర్యుడు బోధించెను.

భూరిశ్రవుని వృత్తాంతము

శంతనమహారాజు తమ్ముడు బాహ్లికుడు. ఆయన కుమారుడు సోమదత్తుడు. వాని తనయుడైన భూరిశ్రవుడు మహావీరుడు. వీరందరును మహాభారతయుద్ధమున వీరస్వర్గమును అలంకరించినవారే. సైంధవవధపర్వమున భూరిశ్రవుడు సాత్యకిచే దుర్మరణము నొందెను. ద్రోణాచార్యుడు, కర్ణుడు మున్నగు మహాయోధులకు సమానుడగు సాత్యకి భూరిశ్రవున కెట్లు చిక్కె నని ధృతరాష్ట్రుడు సంజయుని అడిగెను. సంజయు డిట్లు చెప్పెను. యయాతికుమారుడైన యదునివంశమున వసుదేవుడు పుట్టి రూపగుణంబుల ప్రసిద్ధుడై యుండెను. దేవకుడను రాజు తన కూతురు దేవకికి స్వయంవరము ప్రకటించెను. రాజులందరును వచ్చిరి. వసుదేవపక్షపాతియు యాదవాన్వయ సంభూతుడును అగు శినియను వీరుడు రాజలోకమునంతను ఓడించి దేవకిని గొనిపోవుచుండ బాహ్లికనందనుడైన సోమదత్తు డొక్కడే శినియాదవుని అడ్డుకొనెను. అప్పుడు జరిగిన ద్వంద్వయుద్ధములో శినివీరుడు సోమదత్తుని క్రిందపడవైచి చంపకకాలితో తన్ని విడిచిపెట్టెను. ఆ యవమానమును భరింపలేక సోమదత్తుడు అడవికేగి హరునిగూర్చి చిరకాలము తపము చేసెను. అప్పటికి శినియు ఆతని కుమారుడును లోకాంతర మేగిరి. మహేశ్వరుడు సోమదత్తుని తపమునకు మెచ్చి వరము కోరుమనగా శిని లేనందున ఆతని మనుమని యుద్ధమునందు పడవైచి తన్నగల కుమారుని ఇమ్మని సోమదత్తుడు వేడెను. ఆ కుమారుడే భూరిశ్రవుడు. ఈశ్వర వర ప్రభావముచే శైనేయుని తాత్కాలికముగ ఓడించి తన్నెను.

వృద్ధక్షత్రుని వృత్తాంతము

ఈతడు సైంధవుని జనకుడు. తవస్సంపన్నుడు. సింధుదేశాధీశుడు. సంతానకర తపోవిశేషంబున జయద్రథుని కుమారునిగా పడసెను. ఒక్కనాడు అశరీరవాణి జయద్రథుడు యుద్ధమునందు ఏమరుపాటున నుండ తల దునుమబడు నని పలికెను, ఎవ్వడు సైంధవుని తల భూమిమీద పడవేయునో వాని శిరస్సు వేయి శకలములగుగాక యని తపోబలముచే వృద్ధక్షత్రుడు శాపవాక్యము నిచ్చెను. అర్జునుడు మహాభారతయుద్ధమునందు జయద్రథుని సంహరించుటచే వాని తల భూమిమీద పడినచో వృద్ధక్షత్రుని శాప

వాక్యమునకు గురియై శిరస్సు వేయిప్రక్కలు కావలసియుండెను. ఈ ప్రమాదమును తప్పించుటకై శ్రీకృష్ణుడు ఒక యుపాయము చెప్పెను. పాశుపతాస్త్ర సహాయమున సింధురాజు శిరస్సును భూమిమీద పడకుండ ఆకాశమునకే గొనిపోయి, శమంతపంచకక్షేత్ర సమీపమున తపస్సు చేయు చున్న వృద్ధక్షత్రుని తొడమీద పడవేయనలెనని తెలిపెను అర్జునుడట్లు చేసెను. వృద్ధక్షత్రుడును హఠాత్సంభవముగ తన తొడమీదపడిన శిరస్సును క్రిందికి క్రోసివైచెను. ఆతని శాప మాతనికే వర్తించి యా వృద్ధమౌని తల పలిగి మరణించెను. పార్థుని యస్త్రలాఘవమునకు కౌరవులు వెరగందిరి. దివ్యులును ఆశ్చర్యపడిరి.

అభిమన్యు సహాయమునకై పద్మవ్యూహము జొచ్చుచున్న భీమాది మహావీరులను జయద్రథు డొక్కడు ఎట్లు అడ్డుకొనగలిగెను? ఆతని కంతటి బలపరాక్రమము లెట్లు వచ్చినవి అని యాంబికేయుడు సంజయుని అడిగెను. ఆతడిట్లు సమాధానము చెప్పెను. అరణ్యమునం దున్నప్పుడు ద్రౌపదిని హరించి సైంధవుడు పాండవులచే పట్టుపట్టుబడి యవమానింపబడెను. వాడు ఈశ్వరునిగూర్చి ఘోరతపము ఒనరించెను. హరుడు ప్రత్యక్షమై వరము కోరు మనగా పాండవులను నిరోధింపగల శక్తిని వేడెను. అర్జునుడు తక్క ఇతర పాండవసోదరుల నందరను ఒకనాడు నివారింపగల శక్తిని మహేశ్వరుడు సింధురాజునకు అనుగ్రహించెను. ఆ వరప్రభావముచే అభిమన్యుయుద్ధఘట్ట మున పాండవసోదరులు పద్మవ్యూహము చొరకుండ జయద్రథుడు అడ్డుకొన గల్గెను. మహాభారతమునందు అపరిష్కృతములైన సమస్యలుగా కనబడిన వానికి సమాధానముగ ఇట్టి కథలను సూతపౌరాణికుడు మున్నగువారు కల్పించియుందు రని తోచును.

అభేద్య కవచము

జయద్రథ వధపర్వమునందు ఒక సందర్భమున ద్రోణుడు దుర్భేద్య కవచము నొక దానిని అభిమంత్రించి సుయోధనున కిచ్చి దీనిని ధరించి నీవు పాండవులను ఎదుర్కొన్నచో వారి యస్త్రములు నిన్నేమియు చేయజాల వనిబోధించిపంపెను. తనసైన్యము నురుమాడబడుచుండుట జూచి దుర్యోధ నుడు కుంభసంభవుని వద్దకు పోయి జయద్రథుని రక్షింతు నని మాట యిచ్చి,

ఆప్పు డుపేక్షించుచున్నా వని నిందించెను. ఆచార్యు డా మాటలకు వేదన పడియు శాంతివహించి వైన చెప్పిన అభేద్యకవచము నాతని కిచ్చి దీని ప్రాపున అర్జును నెదుర్కొను మని పంచెను. ఈకవచమును దేవసంరక్షణార్థముగా అజుడు దేవేంద్రున కిచ్చెను. అతడు దానిని అంగిరసునకు, అంగిరసుండు బృహస్పతికి, బృహస్పతి యగ్నివేశ్యునకు, అగ్నివేశ్యుడు ద్రోణునకు ఇచ్చిరి. అని ద్రోణుడు తెల్పి కవచధారణ విధానము చెప్పి సుయోధనుని పంపెను. వాడును దానిని ధరించి యర్జును నెదుర్కొనెను. కవచ ప్రభావముచే అప్రతిహతశక్తి గల సవ్యసాచిబాణములు కూడ రాజు నేమియు చేయలేకపోయెను. ఇది యేమొకో యని శ్రీకృష్ణుడును ఆశ్చర్యపడెను. ఈకవచరహస్యమును అర్జును డెరుగును. తీవ్రబాణములచే దానిని తుత్తునియలు చేయుటకు పూనుకొనెను. వెడగగు దుర్యోధనుడు ఆకవచము వ్యర్థ మని తలచి దానిని విడిచి మరియొక కంకటము ధరించెను.

మహేశ్వర ప్రభావము

మహాభారతము శ్రీకృష్ణుని మాహాత్మ్యమును ప్రపంచించు ఇతిహాసము. ఐనను దీనియందు ఎడనెడ హరుని మాహాత్మ్యమును విస్తరించు ఘట్టములు కలవు. ద్రోణపర్వమునందిట్టి సన్నివేశము లొకటి రెండు కలవు. రుద్రుడు యుద్ధాధిదేవత. మహాయోద్ధ. త్రిపురాసుర సంహారము చేసిన నెఱిజోదు. వీరుల కాయన ఉపాస్యదైవము. అర్జునుడు, అశ్వత్థామ - వీరు ఈశ్వరుని ప్రసాదము పడసిన వీరులు. సైంధవుని వధించుటకు ప్రతిజ్ఞ చేసిన నాటి రాత్రి కృష్ణార్జునులు హరుని యనుగ్రహము వడయుటకై తలపోసిరి. శ్రీకృష్ణుని గంధపుష్పాక్షతలతో అర్జును డర్చించెను. ఆతనికి ఆ రాత్రి స్వప్నము వచ్చెను. స్వప్నమునందు కృష్ణార్జునులు కైలాసమున కరిగి శంకరుని సందర్శించిరి. వానింతకు ముందు చేసిన పూజాకలాపము అర్జునునకు శంకరుని మేనియందు కన్పించెను. ఆదివ్యమూర్తుల కభేదమును పార్థుడు గ్రహించెను. శివుని యనుగ్రహమునకు వారు పాత్రులైరి. పాశుపత మహాస్త్ర ప్రయోగోపసంహారములను అర్జునుడు తిరిగి తెలిసికొనెను. వరుని యాశీస్సు లంది వారు మరలిరి.

ద్రోణవధానంతరము అశ్వత్థామ పాండవ పాంచాలురను విధ్వంస మొనర్చుటకు నారాయణాస్త్రము మున్నగు దివ్యాస్త్రములు ప్రయో

గించియు కృతకృత్యుడు కాకపోయెను. అప్పుడు వేదవ్యాసమునీంద్రుడు అశ్వత్థామకు సందర్శన మిచ్చి నరనారాయణుల మహత్వము నుపదేశించెను. ఆదిదేవుడైన విష్ణుడు హరుని గూర్చి తపస్సు చేసి ఆయన ప్రత్యక్షము కాగా అతివేలముగా స్తుతించెను. శంకరుడు విష్ణువునకు శస్త్రాస్త్రములతో నీకు చావు నొప్పులు లేకుండుగాక అని యనుగ్రహించెను. అట్టి నరనారాణులను జయించుట అశ్వత్థామకు అలవికాని కృత్య మని పారాశర్యుడు వచించెను.

ఇంతేకాక శివారాధానయందు అశ్వత్థామకును కృష్ణార్జునులకును గల తారతమ్యమును ఆ మహర్షి యిట్లు వివరించెను. గురునందనుడు మృత్తి కాకృతియందు శివు నారాధించెను. నరనారాయణులు హరుని లింగా రూఢుని గావించి ఆరాధించిరి. 'లింగంబునం బూజించుట ఆర్చయం దారా ధించుటకంటె ప్రశస్తము' అని కృష్ణద్వైపాయనుడు నిర్ణయించెను. ఇదే సందర్భమున వ్యాసమర్షి అర్జునునకు దర్శన మీయగా ఆ మహావీరు డాత నితో ఇట్లనెను "స్వామీ! నేను యుద్ధము చేయునపుడు అగ్నిరూపుడగు ఒక మహాపురుషుడు భూమిని పాదము లంటకుండ నామందర కూల పాణియై నడచుచు శత్రువీరులను తానే సంహరించుచుండ, నేను తరు వాత శరములు ప్రయోగించునట్లు భాసించును. ఆ దివ్యపురుషు డెవరు" అని యడిగెను. ఆ మౌనివర్యుడు సవ్యసాచి సందేహము నిట్లు పాపెను. ఆ దివ్యపురుషుడు భక్తప్రియుడైన శంకరుడు. ఆదిమధనుర్ధరుడైన

- యాతడు నీ కొరకై శత్రుసంహారము చేయుచుండ నీవు నిమిత్తమాత్రు డవు. నీవు ధన్యుడవు.

"నీలగళుండు శంకరుఁడు నిత్యుఁడు సత్యసురూపుఁ డుజ్జ్వల
కాలమహానలప్రళయకప్రచురామృతవృష్టి విస్ఫుర
ద్భాలమృగాంకశేఖరుఁడు దైత్యకులప్రవిదారణక్రియా
లోలపరశ్వధుండు సకలుం డమలుండు ప్రియుండు శాంతికిన్" 7-5-428.

గీత యందు భగవంతుడు చెప్పిన భావమే ఇచ్చట సాత్యవతేయుడు సూచించెను.

కాలోస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తు మిహ ప్రవృత్తః

ఋతే పిత్వాం నభవిష్యంతి సర్వే
యేవ స్థితాః ప్రత్యనీకేషు యోధాః
తస్మాత్ త్వ ముత్తిష్ఠ యశోలభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం ప్రవృద్ధం
మయైవేతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" విశ్వరూప సందర్శనయోగము.

శివకేశవాభేదమే మహాభారతసందేశ మైనట్లు తిక్కన సోమయాజి నిపుణముగ గ్రహించి హరిహరనాథ స్వరూపమును కల్పించుకొనె నని భావింపవచ్చును.

పాత్ర పోషణము

(అ) ద్రోణాచార్యుడు

కౌరవపక్షమునందలి లోకోత్తరవీరులలో గంగానందనుని తరు వాత చెప్పదగిన మహనీయుడు కుంభసంభవుడు. రథాతిరథ మహారథ సంఖ్యాన ఘట్టమున కురువృద్ధు డగు భీష్ము డీ యాచార్యుని ఉద్వేలముగా ప్రశంసించెను.

అతిరథోత్తముఁడు ద్రోణాచార్యుఁ డందలి యిందలి విలుకాండ్ర కెల్ల గురువు, ఈయన జన్మవృత్తాంతము ఆదిపర్వమునందే చెప్పబడినది (1-5-193). ఈయన తండ్రి భరద్వాజు డను మహర్షి గంగాద్వారమున తపస్సు చేయుచుండెను. అప్సరస ఘృతాచియం దీతడు జన్మించినట్లు కాన్పిం చును. పృషతుడను పాంచాలరాజుకుమారుడు ద్రోణునకు సతీర్థ్యుడై భరద్వాజాశ్రమమునందే పెరిగెను. తండ్రిమరణానంతరము ద్రుపదుడు పాంచాలపతి యయ్యెను. ద్రోణుడు ధనుర్విద్యా పరిశ్రమమునందే ఇంకను కాలము గడపెను. అగ్నివేశ్యు డను మహాముని వలన ధనుర్విద్యాపార గుడై ఆగ్నేయాస్త్రము మొదలుగా దివ్యబాణములు అభ్యసించెను. తండ్రి నియోగమున కృపాచార్యుని చెల్లెలు కృపి యను నామెను పెండ్లియాడి అశ్వత్థామను పడసెను. నిర్ధనుడైన ద్రోణుడు తన పిల్లవానికి పాలకొరకై గోవు నైన ఈయకుండునా అను నాసతో బాల్యసఖుడైన ద్రుపదుని

పట్టణమునకు పోయి అభ్యర్థించెను. వేదపారులకును మూర్ధాభిషిక్తు లైన క్షత్రియులకును మైత్రి యేమని పరిహసించి ద్రుపదు డాతనిని తృణీకరించి పంపివేసెను. ఇచ్చట మనము బాల్యసఖు డైన కుచేలుని యెడ శ్రీకృష్ణుని ప్రశంసనీయమైన వర్తనమును స్మరింపవలెను. నాటినుండియు ద్రోణుడు ద్రుపదునిమీదను పాంచాలదేశముమీదను దీర్ఘక్రోధమును వహించెను. తరువాత ఈ యాచార్యుడు హస్తినాపురమునకు వచ్చి కురుపాండవ కుమారులకు అస్త్రవిద్యాగురువుగా నియమితు డయ్యెను. కృపభీష్ములు కాక భారతవీరు లందరును ఈయన శిష్యులే యని చెప్పుటచేతనే ఈ యాచార్యుని మహత్వము తెల్లమగుచున్నది. అందును అర్జును డీయనప్రియతమ శిష్యుడు.

ధనుర్వేదమునందు మహాసాగరమువంటి ద్రోణుడు ఐదుదినములు సేనానాయకుడై కౌరవసైన్యములను నడిపెను. దేవాసురులకును అజేయు డైన ఈ మహానీయుడు కూడ పాండవులను గెలువ లేకుండుట సమకాలికులకును మనకును గూడ ఆశ్చర్యజనకమే. అధర్మపక్షు మెంత బలీయమైనను ధర్మము జయింపక తప్పదు అను శాశ్వతసత్యమే దానికి సమాధానము. భారద్వాజుడు రణమునం దస్తమించె నచి విని ధృతరాష్ట్రు డిట్లు విలపించెను.

మేరు వొఅగుట యినుఁ డిలమీఁదఁ బడుట
యబ్ధి యింకుట గాదె ధైర్యమునఁ బేర్చి
ప్రభ వెలింగి గభీరత రాశికెక్కి
యెందుఁ బొగడొందె నాచార్యు ఁడిట్టు లగుట.

విల్లు వట్టెడువారెల్ల వెరవు గఱచి
పోవ నెల వైనద్రోణుని భుజము నిలువ
రించి పాంచాలనందునుఁ బంచి పార్థుఁ
డిట్లు సేయించెఁ గా కొరుఁ డేల చాలు. 7-1-84

ద్రోణునియందు బ్రాహ్మణ్యముతో పాటు కర్కశక్షాత్ర మున్నది. ఆయన జీవితాంతము పాంచాలురను క్షమింప లేదు. ఆసన్నపరిసమాప్తి యయ్యు పాంచాలురను సంహరింపక కత్తళము వీడ నని శపథము చేసి

ద్రుపదుని సంహరించియే తీరెను. ద్రోణుని శిష్యవాత్సల్యము అపారము. అర్జున పక్షపాతము ఆయన ముఖ్యలక్షణము. తన కుమారునకు గూడ నేర్పు టకు సమ్మతింపని దివ్యాస్త్రములను ఆచార్యుడు ఇంద్రనందనునకు శిక్షించెను. పార్థుడు సత్వస్వభావు డగుటయే దీనికి కారణము. సాత్త్వికవృత్తి గల వారికి గాని భయంకరాస్త్రములు ప్రసాదింప కూడదని ఆయన చేసికొన్న నియమము కడు ప్రశంసనీయముగా ఉన్నది. కౌరవపక్షముయెడ వృత్తి ధర్మముచే విశ్వాస మున్నను బాధలకు గురి అయిరని పాండవులయెడ ఆయనకు మార్దవము కలదు. గురుభీష్మ లిద్దరును ఇట్టి ద్వైధీభావమునకు లోనయిన మహావీరులే. అట్లు కాకున్నచో ఆసురప్రకృతు లని యుగ యుగములు వారు నిందకు గురియై యుందురు. సైంధవవధానంతరము దుర్యోధనుడు పాండవ పక్షపాతి యని ద్రోణుని నిందింపగా ఆవిప్రవర్యుడు ఆత్మవిమర్శనపూర్వకముగా ఇట్లు పలికెను.

• "అన్నివిధంబులం బఱిచి యైనను నక్కటికంబు లేక వా
రి న్నెఱిమాలి కానలఁ జరింపఁగఁ బంచినఁ బోయివచ్చి య
య్యన్నయుఁ దమ్ములుం దమకు నయ్య సగం బిల వేఁడి కానకి
ట్లున్నను వారి మార్కొనుట కోర్చితి నే నొక బ్రాహ్మణుండనే". 7-5-32

ఆచార్యుని పుత్రప్రేమ నిరుపమాన మైనది అశ్వత్థామ హతుడయ్యె నని విని యస్త్రసన్యాసము చేసి అసువుల విడెను. స్త్రీపర్వము నందు గాంధారీ • దేవి ఈయనను గూర్చి ఇట్లు శోకించినది.

" అపగతశరవిద్య యయ్యె నవని కటకటా". 11-2-125.

కర్ణుడు

ఈ పర్వము నందు కర్ణుడు తన మిత్రుడైన సుయోధనునకు యోగ్య మైన ఆలోచనములనే చెప్పుచు వచ్చుట గమనింప దగినది. అర్జునునియెడ మత్సరగ్రస్తుడై నను రాధేయుడు ఉదాత్తప్రకృతికి వెలిగాడు. శాంతనవుడు శరతల్పగతు డయ్యె నని విని నంతనే కర్ణుడు పూర్వకోపమును విడిచి ఆ మహాయోధుని సందర్శించుటకు పోయెను. భీష్మునిపరాక్రమాదికమును ఆయన శమదమాదిగుణములను నిశ్శంకముగ ప్రశంసించి సంగ్రామమున ప్రవే

శించుటకు అనుజ్ఞ వేడెను. గాంగేయుడును ప్రీతితో కర్ణుని ఆశీర్వదించి కౌరవులకు తోడ్పడ పొమ్మనెను. రాజు లందరును కర్ణునిపై పెద్ద ఆశలు పెట్టుకొని ఆతని రాకకై ఎదురుచూచుచుండిరి. అట్లు కౌరవ స్కంధావార మును చేరిన రాధేయుని హర్షించి సేనాపతిత్వమును సుయోధనుడు ఆతని కీయదలచెను. కాని కర్ణుడే యది వారించి ద్రోణాచార్యుని సైన్యా ధ్యక్షునిగా చేసికొను మని ఉద్బోధించెను. ఇక్కడ కర్ణునినిస్స్వార్థము, ఉచితజ్ఞత చక్కగా వ్యక్తమగుచున్నది.

వంచనచే అభిమన్యుని విల్లు త్రుంచి ఆ యువవీరుని మరణమునకు మార్గము కల్పించుటయే కర్ణుని దోషము. దీనికై యలిగి అర్జునుడు కర్ణసుతు డైన వృషసేనుని తిన్నని యుద్ధమునందు సంహరించెను. అర్జునునకు కాసట యగుటకు పోవు భీముని అతికష్టము మీద ఓడించి అవమానించుటయు, ఇంద్రదత్తమైన శక్తిచే ఘటోత్కచుని కూల్చుటయు ఈ పర్వమున కర్ణుడు చేసిన విశేషకార్యములు. సింధురాజురక్షణమునందు పాల్గొనియు కర్ణుడు అర్జును ప్రయత్నమును నిరోధింపలేక పోయెను. సంగ్రామనీతియందు రాధేయుడు దుర్యోధనునికన్న వాస్తవ పరిజ్ఞానము కలవాడుగా కనిపిం చును. సైంధవవధానంతరము రారాజు విషణ్ణుడై కర్ణునిపాలికి పోయి ఇట్లు వాపోయెను. "శత్రువులకు దుర్భేద్య మగు మోహరమును అట్లు పన్నించియు గురుడు అర్జునుని లోనికి విడిచెను. ఆయనను నమ్మి సింధు రాజును కోల్పోయితిమి. ఇంక ద్రోణుని గొని మనము యుద్ధము చేయుట తగునా?" అనెను. దీనికి కర్ణు డిచ్చిన సమాధానము మిక్కిలి సమీచీనమై, యుద్ధతంత్రజ్ఞతను ప్రదర్శించుచున్నది.

"అన విని కర్ణుఁ డిట్లనియె నగ్గురు దూఱఁగ నేల యాతఁ డో
పినటులు పోరుఁగాక నరు బీరములావును నెక్కుడైన వా
ని నుడుప వచ్చునే విధియు నేర్చు విషం బిడి యిల్లు గాల్చి కా
ననమున కేఁగఁ జేసి యొక నాళముఁ గంటిమె గొంతిసంతతిన్. 7-5-48

సైంధవుని దైవమే తెగటార్చెను. ఆతనికై విచారించుచు మనస్సును చికాకుపరచుకొన నేల. శక్తి యున్నంతవరకు పెనగినచో విధి యెట్లుం డునో అట్లు కాగలదు" అని యూరడించెను.

సుయోధనుడు

గాంధారి పెద్దకొడుకు గొప్ప స్వాభిమానము కలవా డగుటచే ప్రశం సార్హు డైనను స్వశక్తి యెరుగని ఉద్యమమును తలపెట్టుకొనుటచే దురభి మాని యగుచున్నాడు. దురభిమానముచే పరాజయమును దుఃఖమును అనుభవింపవలసిన వాడయ్యెను. కర్ణుని శక్తిసామర్థ్యములం దాతనికి అంధవిశ్వాసము. భీష్మద్రోణులు పాండవపక్షపాతు లని వారిపై అవిశ్వా సము. సైంధవవధానంతరయుద్ధమున అశ్వత్థామతో ఆత డిట్లు నిష్ఠురము లాడెను.

"గురుఁడు పాండవులకుఁ గూర్చు నీవును దాని
నెఱిఁగి బవరమున నుపేక్ష సేయు
దిది మదీయభాగ్యహీనత గాక నీ
వేచితేని నెవ్వ రెదురు సెపుమ". 7-5-120.

దీనికి అశ్వత్థామ కొంచెము కోపముతోను విచారముతోను ఇట్లు సమాధానము చెప్పెను. "మా తండ్రికిని నాకును పాండవులు ప్రేమస్థాన మగుట నిజమే. ఐనను యుద్ధరంగమున ఇట్టి ప్రీతిని పాటింతుమా. పెక్కు రణములందు శరీరము దాపక పోరుచున్న మమ్ము చూచియు నీవు నమ్మవు. మమ్మేకాదు నీవు ఎవ్వరిని నమ్మవు. నమ్మకున్న నేమి. మా బలము కొలది పోరియే తీరుదుము. పాండవులబలము మిక్కిలిదైన ఏమి చేయుదుము. విధి యెట్లున్నదో అట్లు కాగలదు". భీష్ముడు చెప్పినను, ద్రోణుడు చెప్పినను, ఇదియే సమాధానము. రారాజుశంకాన్వితచిత్తవృత్తియు అంతియె. తన సైన్యమునకు పోరుభరమైనప్పుడెల్ల దుర్యోధనుడు ఆచార్యునికడకు పరువెత్తి యాతనిని పాండవపక్షపాతి వని నిందించుచుండును. ఆయనయు ఒకప్పుడు మృదువుగను, ఒకప్పుడు తీక్ష్ణముగను బదులు చెప్పుచుండును. కురురాజు గదాయుద్ధనిపుణుడును భుజబలశాలియు కావచ్చును గాని సైన్యములను సమీకరించుట, మోహరము లేర్పరచుట, అవి యెట్టిస్థితియందును విశ్లథ ములు గాకుండ నడిపించుకొనివచ్చుట ఆతనికి అలవికాని పని యని పించును. ద్రోణు డీసంగరవిద్యయందు సాటిలేని మేటి. అర్జునుడు సైంధ వునివంకకు అడ్డమాకలు లేక విజృంభించుట చూచి రారాజు ద్రోణునికడకు

పోయి ఆయనను విమర్శించెను. అంతట వ్యూహ తంత్రజ్ఞు డగు ఆచార్య డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

"సేనాముఖంబు వీడి యే నర్జును వెనుకం బోయినం బాండవబలంబు లురలందోఁతెంచు మన యొడ్డు గలంగిన సైంధవుం గాచు టరిది యట్లుం గాక రాజమధ్యంబున ధర్మరాజుం బట్టెద నని యాడిన నాకు నప్పని యే మఱందగునే యతనిన వేచి నిలిచెద". 7-3-114.

గాంధారేయుడు మాట పొందిక గలవాడు. ద్రోణుని సైన్యాధ్యక్షునిగ చేయు మని కర్ణు డిచ్చిన యుపదేశము ప్రకారము ఆచార్యుని కడకు పోయి ఇట్లు సవినయముగ పలికెను.

" ప్రాయముకల్మి నొక్కటన భవ్యధృతిన్ మహనీయశీలతన్
సాయకసంపదన్ పటుభుజావిభవంబునఁ గార్యతంత్రశి
క్షాయుతబుద్ధి వృద్ధుఁడవు గావె ధరాసురవర్య మున్ను గాం
గేయుఁడు మాకు నెల్ల నెఱిఁగింపఁడె నీదుమహానుభావమున్". 7-1-64

ఒక్కసమయమున అశ్వత్థామయు కర్ణుడును పరస్పరరోషములతో కలియబడుచుండ రారాజు అడ్డము పోయి వారి నిట్లు కలక దేర్చెను.

"గురుఁడును నీవును మద్రే
శ్వరుఁడును గర్ణుండు గృపుఁడు సౌబలుఁడు ననున్
ధర యేలింపఁగ నున్నా
రరు మీకుం దగునె సంగరములోఁ గలఁగన్ 7-5-111.

కురువృద్ధుల నుపయోగింప దలచెనే కాని వారు చెప్పుహితవాక్య ములు పాటింప కుండుటయే దుర్యోధనుని దైవోపహత మైన నీతి.

యుధిష్ఠిరుడు

పాండునియగ్రనందనుడు యుద్ధమునందు ధర్మమునం దంత పొడవరి కాడు. దుర్యోధనునివలె కాక ఆతడు తన బలదౌర్బల్యములను చక్కగా ఎరుగును. పాండవ సైన్యము చిన్నదైనను దానియం దొక ఏకచిత్తత నెల

కొని యుండుటచే తుదివిజయము వారిదే ఆయెను. కౌరవ సైన్యము అపారమయ్యును దానియందు అపశ్రుతులు చాల వినవచ్చును. కావున వారు పరాజయ మొందక తప్పలేదు. చాపాచార్యుడు తన్ను పట్టుకొనుటకు ప్రతిజ్ఞ చేయగనే ధర్మజుడు అర్జునుని హెచ్చరించెను. తనను విడిచి దూరముగా పెనగవల దని సూచించెను. మొదటినాటియుద్ధము సాయంతనమునకు ఆచార్యుని యుద్ధతికి పాండవబలములు తాళ లేక పోయెను. "ధర్మజుడు పట్టువడె, పట్టువడె" అని యాక్రోశములు చెలగెను.ఇంతలో అర్జును డెచ్చటి నుండియో ప్రచండవేగమున వచ్చి గురుని నిలువరించి అగ్రజుని తప్పించెను. ఆర్జునుని రణమునకు దూరముగా తీసికొని పోగలిగినచో ధర్మజుని పట్టుట సులభ మని ద్రోణుడు తెల్పగా రెండవనాటియుద్ధమున సంశప్తకులు పార్థుని సంగరమునకు ఆహ్వానించిరి. అప్పు డర్జునుడు పాంచాలవీరుడగు సత్యజిత్తును అన్నగారి రక్షణకై నియోగించి, "ఇతడు రణరంగమున నుండగా ఎట్టి ప్రమాదమును నీకు రాదు.ఈతడు కూలినచో సమరాంగణము నుండి తొలగి చనవలెను" అని ఆయనకు విజ్ఞప్తి చేసి సంశప్తకులతో పోరుటకై వెడలెను.

రెండవనాటి యుద్ధమున ద్రోణుడు ధర్మరాజును పట్టుకొనుటకై తీవ్రయత్నము చేసెను. ధర్మజరక్షణమునకు నియోగింప బడిన సత్యజిత్తు పౌరుషము నెరవుచు ఆచార్యునిచే ప్రాణములు కొల్పోయెను. ఇంక రణాంగణమున నిలుచుట క్షేమము కాదని పాండవాగ్రజుడు రథము తోలుకొని పారిపోయెను. ద్రోణు డాతని వెంబడించి తరుముచు పెక్కు పాంచాలవీరుల సంహరించెను. కౌంతేయబలములు పారిపోవుట చూచి దుర్యోధనుడు గర్వముతో నవ్వుచు "పాండవబలము లింక మొన కట్టవు" అని కర్ణునితో పలికెను. సమరవిధానమును రాజాజు కంటె బాగుగా ఎరిగిన కర్ణుడు అతని వారించుచు ఇట్లనెను. "పాండవులు ఉద్దామబలాఢ్యులు అదికాక వారు నీచే పడిన అవమానములను ఇంతలో మరతురా.వా రోడిరని ప్రమత్తులమై యుండ జనదు" అని హెచ్చరించెను. చూచుచుండగనే కౌంతేయ వాహినులు నిలద్రొక్కుకొని ఆచార్యునిపై ఎదురు కోత్తల చేసిరి. ఇప్పుడు కథ యడ్డము తిరిగి నట్లయ్యెను. కుంభసంభవుని కాచుకొనుటకై కౌరవచమూపతులు తలమునకలుగా పోరవలసి వచ్చెను.సంశప్తకులను నురుమాడి

ఫల్గునుడు పిడుగువలె వచ్చిపడెను. అప్పటికి సంధ్యాసమయము కావచ్చెను. రెండువీడులవారును సేనలను ఉపసంహరించిరి.

ద్రోణుని మూడవనాటి యుద్ధమున తిరిగి సంశప్తకులు అర్జునుని సంగరమునకై దూరముగా కొనిపోయిరి. ఆచార్యుడు పన్నిన పద్మవ్యూహమున అభిమన్యుడు మరణింపగా ధర్మరా జెంతయు దుఃఖించెను. అర్జునుని సైంధవవధప్రతిజ్ఞతో కౌరవులు ఆత్మరక్షాపరులై యుండవలసినవారైరి. ధర్మజగ్రహణప్రయత్నము వెనుకపట్టినట్లే యనిపించెను. యుధిష్ఠిరునకు తన తమ్ములపై అపారమైన వాత్సల్యమనుట సువిదితము. తన రక్షణమునకై ఉంచబడిన సాత్యకిని, భీముని క్రమముగా అర్జునసహాయార్థమై పంపి శేషించిన వీరులతోనే ఎట్లో ద్రోణాచార్యునితో పెనగెను.

ధర్మనందనుని శుభ్రకీర్తికి కొంచెము కళంకము నాపాదించినది ద్రోణుని యెడ ఆతని యసత్యభాషణము. అశ్వత్థామ హతు డయ్యె నని పలుకు మని శ్రీకృష్ణుడు భీముడు మున్నగువా రాయనను తరిమి యొత్తిడి చేసిరి. వాసుదేవు డిట్లు చెప్పెను.

"మము నీతని కొప్పింపక
సముచితముగఁ గాచుకొనుమ సత్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ
సమయంబున నతని కొడుకు సచ్చెన యనుమీ. 7-5-310

ఉపాయాంతరము లేక ధర్మాత్ముడగు ధర్మజుడు దాని కొడబడెను. అశ్వత్థామా హతః కుంజరః అని మొదట బిగ్గరగను. తరువాత మెల్లగను ప్రకటించెను. గురునిచావువిషయమై పాండవసోదరులలోనే తీవ్రమైన అభిప్రాయభేదము చెలరేగెను. అర్జునుడు ధర్మరాజును మొగమోడక విమర్శించెను. భీమధృష్టద్యుమ్నులు ద్రోణవధను గాఢముగా సమర్థించిరి. ఆచార్యుని విషయమై పాండవాగ్రజునకు గల యభిప్రాయ మీ క్రింది పద్యమున తేటబడుచున్నది.

"ఆసభఁ బాంచాలి గాసిసేయఁగ నుపే
క్షకుఁ డయి చూచే బెక్కండ్రఁ గూర్చి

కొని బాలు నభిమన్యుఁ గూల్చె నించుకవడి
యాగిన నర్జునుఁ డగ్నిఁ బొంచు
ననువగ మనల నాతనికిఁ దోడ్పడఁ బోవ
నీ కాఁగె నమ్మెయి నిట్టిధర్మ
పరుఁడైన కలశసంభవు తోడ సరివచ్చు టుచితంచె. 7-5-379

ధర్మసభలకును సమరాంగణమునకును చాల వ్యత్యాసము కలదు. శ్రీకృష్ణునివంటి మహానుభావుని కంటె ధర్మసూక్ష్మములు అధికముగా ఎరుగువా రెవరు. యుధిష్ఠిరుడు వాసుదేవుని మతమునే నమ్మెను. ఆతడు తన తమ్ములను గాచుకొనుటకై పెద్దకాలమునుండియు ఇడుమల పడుచునే యుండెను.

అర్జునుడు

అతిలోకవీరు లగు భీష్మద్రోణులను మార్కొని నిలువగలవాడు పాండవపక్షమున అర్జునుడొక్కడే. ఈతని శిష్యుడైన సాత్యకి సమర్థుడైనను ఆమహాయోధులకు సమాధానము చెప్పలేడు. అర్జునునిప్రకృతియందలి ముఖ్యలక్షణములు ఆతని వీరత్వము, సాత్వికస్వభావము. శుద్ధవీరు డగుటచే పార్థునకు వంచనకాని ఛలముగాని కిట్టవు. ద్రోణపర్వమునందు దీనికి ఉదాహరణములు కలవు. ప్రాగ్జ్యోతిషపతి యగు భగదత్తుడు సుప్రతీకమను మదపు టేనుగు నెక్కి పాండవబలములను నేలకు గోలకు తెచ్చుచుండెను. వానిని వారించుటకై వచ్చిన అర్జునునిమీద వాడు అమోఘమగు వైష్ణవాస్త్రమును గజాంకుశమందు అభిమంత్రించి ప్రయోగించెను. ఆప్రమాదము నెరిగి శ్రీకృష్ణుడు ఆభయంకర సాధనమును తనవక్షస్థలము మీద గ్రహించి పార్థుని కాపాడెను. యుద్ధము చేయనని ప్రతిజ్ఞచేసిన శ్రీకృష్ణుడు తన్ను కాపాడుటకైనను ప్రతిజ్ఞాభంగము సేయుట సవ్యసాచికి ఇష్టము లేక మనోవ్యథ నందెను. తనపరాక్రమము చులుకన చేయబడినట్లు భావించెను. శ్రీకృష్ణుడాతనిని ఎట్లో అనునయించెను.

జయద్రథవధ సందర్భమున కూడ శ్రీకృష్ణుడు డర్జునునకు తోడ్పడు చర్య గైకొనెను. ఆతడు మాయాతిమిరమును కల్పించుటచేత సైంధవుని

వధించుట అర్జునునకు సుకరమయ్యెను. ఇదియు తన పరాక్రమమునకు మచ్చయే అని కిరీటి ఖేదపడెను.

"ప్రతిజ్ఞాభంగం బయ్యెనని కయ్యంబు కడంక దక్కి విచ్చలవిడి
నొండొరుల మెచ్చుచుఁ బొంగి చెలంగుదు రప్పుడు నీపూన్కి దీర్చు
కొమ్మని పలికినం పరాక్రమంబు సవ్యాజం బయ్యెనని మనోవ్యథం జెందు
సవ్యసాచిం గనుంగొని." 7.4-314

అర్జునుని కారుణ్యబుద్ధి ద్రోణుని నాల్గవనాటి రాత్రి యుద్ధమున కాన్పించును. సైనికులందరును దాహముచేతను నిద్రచేతను అత్యంతము అలసిపోయిరని గుర్తించి చంద్రోదయము వరకు సంగరము నిలుపు చేయించెను. దీనులగు నాసైనికులు పార్థుని యుదారబుద్ధిని మనసార ప్రశంసించిరి. ఆచార్యపురుషులయం దాతని భక్తిమార్దవములు స్తుత్యములు. జయద్రథుడు సంహరింపబడిన యనంతరము కౌరవసేనలు కలగుండువడి పారిపోవుచుండ అశ్వత్థామయు కృపాచార్యుడు వానిని నిలువరించుచు అర్జునుని తాకిరి. ఆమహావీరుడు కుపితుడు గాకయు వారిని బాణములతో కప్పగా వృద్ధుడగు కృపాచార్యుడు రక్తచ్యుతివలన మూర్ఛవచ్చి రథముపై సొలెను. శారద్వతుండు తనయమ్మల మూర్ఛిల్లుట గాంచి సవ్యసాచి వగచెను (7-5-6). అధర్మయుద్ధము పార్థునకు కిట్టదు. సాత్యకిని కాపాడుటకై భూరిశ్రవుడు తనతో యుద్ధము చేయకున్నను అతని భుజమును ఖండింపవలసి వచ్చినందులకు అర్జునుడు చింతిల్లుచు ఇట్లనెను.

"ఈ క్షత్రధర్మంబు కీడునఁ గటకటా మ
హోత్మ నీయట్టివాని కిట్లధికపీడ
సేయవలసె నాప్రతిన చర్చింపు మెల్ల
పనులకును మూల మాసుయోధనుడ చూవె. 7-4-271

అర్జునుని గురుభక్తియు, గురున కాతనియందుగల వాత్సల్యమును అపురూపములు. పదునేనవదినము సంగ్రామము మహాఘోరమై ప్రవర్తిల్లుచుండెను. మధ్యాహ్న మయ్యెను. ఆచార్యునివిజృంభణము దుస్సహ

మయ్యెను. అప్పుడు ధర్మతనయభీమసేనమాద్రీసుతు లిట్లు తమలో అనుకొనిరి.

"ద్రోణుడీనాడు మనలం దీర్చును. ఎవ్వరికిని నిలువరింప నలవిగాదు. నరుండును ధర్మపరుండై యూరకున్నవాడు దెగువకుంజొరండు"అనుచుం దలంకిరి. 7-5-304.

ద్రోణాచార్యుని కూల్చినవిధమును అర్జునుడు తీవ్రముగా విమర్శించెను. కాని యది యట్లు కావలసి యుండెను.

శ్రీకృష్ణుడు

మహానుభావుడగు శ్రీకృష్ణుని చర్యల ధర్మాధర్మములు విమర్శించుట ఏరులకు వంకలు తీర్పయత్నించుట వంటిది. కురుపాండవయుద్ధమునందు శ్రీకృష్ణున కెట్టి స్వార్థమును లేదు. ధర్మము జయించవలెనను ఆయనజీవిత మంతయు దాని కొక పరమోదాహరణము. సంగ్రామము కాకుండ ఆత డెంతయో పొరలె ననుట ఎల్లరును ఒప్పుకొనవలసిన యంశము.ధర్మాత్ముడగు యుధిష్ఠిరుడు భూమికి ఏలిక కావలెనని శ్రీకృష్ణుని నిశ్చయము. ఈవిషయము దుర్యోధనునకు తెలియును. "ధర్మరాజును ప్రాణములతో పట్టితెమ్మని ఏల కోరితివి. ఆతనిని జయించి అర్ధరాజ్య మీయ దలచితివా"అని ద్రోణుము అడుగగా ఈ దుష్టచిత్తుడగు రారా జిట్లనెను మనము పాండవులనందరను జయింపగల్గినను శ్రీకృష్ణుడు చక్రముపట్టి కౌరవులను సంహరించి రాజ్యము కుంతికైన నిచ్చునుగాని యూరకుండడు.కావున ధర్మరాజుచే తిరిగి జూదమాడించి అడవికి పంపుదును" అనిపలికెను. ఇట్టి దుర్వృత్తిగల కౌరవులు జయించినచో ధర్మహానియు లోకసంక్షోభమును ఏర్పడును గనుక వారి నెట్లైనను దుష్టసర్వములను వలె మట్టుపెట్టుట తప్పని కార్యము. దుష్టశిక్షణము శిష్టరక్షణము ముఖ్యోపాన మైనప్పుడు దానిని చేసియే తీరవలెనని ధర్మతత్త్వవేదియగు వాసుదేవుని నిర్ణయము. కావుననే ఆతడు కౌరవుల దుర్బలస్థానములను కనిపెట్టి తప్పనిసరియైనప్పుడు పాండవులకు వానిని తెల్పి అధర్మపరుల వినాశనమునకు మార్గము సుకరమొనర్చెను. ద్రౌపదివంటి ఉత్తమకుటుంబిని

మోహాంధుడై అపహరించుకొని పోవుటకు యత్నించిన సింధురాజును వంచన చేతనైనను వధింపకున్నచో దుష్టులయాగడములకు లోకము ఏమి కావలెను. ఇట్టి సార్వకాలికమైన ధర్మమును రక్షించుటకు బద్ధకంకణుడైన శ్రీకృష్ణునకు ఎడనెడ అధర్మమువలె ప్రతిభాసించు కార్యములను తప్పనిసరి యయ్యెను. కాని యవి స్వార్థప్రేరితములు కాకుండుటచే ధర్మములే యగుచున్నవి. ధృతరాష్ట్రుడుకూడ శ్రీకృష్ణుని మహత్వమును గుర్తించెను.

"యదువంశంబున లోకరక్షణపరుండై పుట్టి ప్రవేవల్లె ను
న్మద బాల్యంబు నటించి కంసముఖ నానాదైత్యులం ద్రుంచి బ
ల్లిదుఁ డాయింద్రుని పారిజాత మిలకున్ లీలాగతిం దెచ్చి శి
ష్టదయాళుత్వము పూనియున్న హరినిష్ఠంజెంది రప్పాండవుల్" 7-1-97.

భారతయుద్ధ ప్రశంతము

కురుక్షేత్ర సంగ్రామము దానియందుపాల్గొన్న మహావీరులు, అసంఖ్యాక చతురంగబలములచేతనేకాక దానియందు ప్రదర్శింపబడిన యుద్ధతంత్ర కౌశలముచేత ప్రాధాన్యము వహించుచున్నది.అది ప్రుక్కడిమూకల దొమ్మి యుద్ధము కాదు. సుశిక్షితులైన సేనాపతులు రణమునకు అభ్యస్తములైన సైన్యములను నడిపించుట ఇందు కాన్పించును. ఆ సైన్యములను సమీకరించు పద్ధతులును శాస్త్రీయములై యున్నవి. ప్రాచీన భారతీయుల సంగ్రామ శాస్త్రవిజ్ఞానము మహాభారతయుద్ధమునందు ప్రదర్శింపబడినంత నిశితముగా రామాయణము నందును ప్రతిబింబించలేదు. సైన్యమునందు రథగజతురగ పదాతులను నాలుగు విభాగము లుండెను. ఈ కాలమున రథములకు అధిక ప్రాముఖ్య ముండెను వీరులస్థానమును తారతమ్యమును నిర్ణయించుటకు రథము మానముగా నుండెను. భారతవీరులు సమరథులు, అర్ధరథులు,మహా రథులు, అతిరథులు-ఈవిధముగా పరిగణింపబడుచుండిరి. భీష్ముడు కర్ణుడు అర్ధ రథుడని నిర్ణయించుటచేతనే అతడు కుపితుడై గాంగేయుడు సేనాధ్యక్షుడుగా ఉన్న పదినములును సంగ్రామమునకు దూరముగా నుండెను.గజబలము లకు గొప్పస్థానమే యుండెను. ద్రోణపర్వమునందు ప్రాగ్జ్యోతిషాధిపతియైన భగదత్తుడు తనయేనుగును పాండవసేనపై పరపి అచ్చట కావించిన బీభత్సము అనల్పమైనది. భగదత్తుడు మదగజముతోగూడ అర్జునునిచే చంపబడెను.గాంధా

ఒపతియైన శకుని కారవుల ఆశ్వికసేనకు నాయకుడుగా కన్పించును.పాండవ సేనయందు మాద్రేయులు అశ్వబలమును నడుపువారుగా ఉన్నారు. పదాతులు సైన్యమునకు గుండెకాయ అనవచ్చును. వీరు యుద్ధము చేయుటయే కాక సైన్యమునకు ముందుపోయి బాటలు ఏర్పరచుట, ఆయుధములను మోయుట, స్కంధావారము లేర్పరుచుట, క్షతగాత్రులను సురక్షితస్థానము లకు గొనిపోవుట, దివిటీలు వేయుట మొదలగు అనుబంధకార్యములను కూడ చేయుచుండిరి. ఆయుధములు, శరశరాసనములు మొదలగు పరికరములను యుద్ధభూమికి లాగుకొనిపోవుటకు ఎడ్లబండ్లను ఉపయోగించు చుండిరి. యుద్ధసాధనములలో ధనుర్బాణములు అగ్రగణ్యములుగా ఉండెను. యుద్ధ శాస్త్రమునకు ధనుర్వేద మని పేరువచ్చుట కిదియేకారణము. ప్రసిద్ధవీరుల ధనుస్సులకు, శంఖములకు, వేర్వేరు పేర్లు ఈయబడినవి. వారికి వేర్వేరు ధ్వజములును గలవు.

వ్యూహములు

మహాభారతకాలపు సంగ్రామ పద్ధతిలో సైనికరక్షణయేకాక రణాంగణమునందు సైన్యముల ఉచితవిన్యాసము నిపుణతతో పాటింపబడు చుండెను. బలమును చక్కగా అమర్చి తక్కువసైన్యములతో ఎక్కువ యుద్ధశక్తిని కలిగించి శత్రునిర్మూలనము చేయుటయే సుక్షితయుద్ధవిధానము. దీనినే వ్యూహమందురు. వ్యూహ మనగా బలవిన్యాసము. "వ్యూహస్తు బలవిన్యాసః" అని చెప్పినారు. వ్యూహము అనగా విశేషముగా అలోచించి చేయు సైన్యరచన అనియు కొందరు నిర్వచించిరి. ఏలన విజ్ఞుడైన సేనాపతి తన చమువులను ఏరీతిలో కూర్చినచో శత్రువుమీద తక్కువసైన్యవ్యూహముతో ఎక్కువ యుద్ధశక్తిని జనియింప చేయగలుగునో దానిని చక్కగా ఆలోచించి చేయవలెను. తొందరపాటుచే ఆత్మవినాశన మగును. కావున విశేషముగా ఊహించి చేయు రచనావిధానము వ్యూహ మనుట యుక్తముగానే ఉన్నది.

యుద్ధమునకై చేయు సైన్యవిన్యాసమును ప్రాచీనులు నాలుగు తెరగులుగా విభజించిరి. అవి దండము, భోగము, మండలము, అసంహతము అని నాలుగు పేళ్ళ పిలువబడును. దండ మనగా సైన్యమును అడ్డముగా

తీర్చుట. భోగమనగా సైన్యాంగములను ఒకదాని వెనుక ఒకటి నిలువబెట్టుట. మండల మనగా అన్నిమూలలనుండియు రక్షణ కలుగునట్లు రచించుట. అసంహత మనగా సైన్యశ్రేణులను వేర్వేరు స్థానములలో మోహరింజేయుట. వ్యూహమునే మోహరము, మొగ్గరము, ఒడ్డనము అనియు పిలుతురు. ఈ వ్యూహములు సాధారణముగా కొన్ని విశిష్టవస్తువుల యొక్కయు కొన్నిపశుపక్ష్యాదుల యొక్కయు నామములతో వ్యవహరించిరి. ఆయాపశుపక్ష్యాదులు తమలో కలిహించు కొనునప్పుడు అవలంబించు సన్నద్ధాకారములను బట్టియు, వానివానివిశిష్టస్వభావములను బట్టియు ఏర్పాటుచేసియుండు రని భావింపవలెను. గరుడవ్యూహము, శ్యేనవ్యూహము, పద్మవ్యూహము, శృంగాటకవ్యూహము, అచల, శకట, మున్నగువ్యూహములును వినవచ్చుచుండును. వాటిపేర్లను బట్టియే వాటిధర్మములను మనము కొంత ఊహింపగలము. వీనిలో కొన్ని విక్రమ వ్యూహములనియు, కొన్ని సంరక్షక వ్యూహము లనియు గమనింపవచ్చును.

ద్రోణుని వ్యూహములు

ధనుర్వేదాచార్యుడగు ద్రోణుడు గొప్పయుద్ధశాస్త్రవేత్తయనుట నిరాక్షేపము. సంగ్రామసిద్ధాంతమునే కాక దానిని రణాంగణమునందు ప్రయోగించుటయు అత డెరిగినంతగా కురుపాండవసేనానులు మరియెవ్వరును ఎరుగరు. ఆయన వ్యూహములు నిబిడములై భయంకరములై రాజులను సైన్యములను అపారముగా బలికొన్నవి. ఆత డింతటి మేటిసంగ్రామకుడయ్యును, కౌరవులకు విజయము కలుగకుండుట విధివిధాన మని ధృతరాష్ట్రుడు వాపోయెను. అది ధర్మముయొక్క అప్రతిహతబల మని శ్రీకృష్ణుడు వాక్రుచ్చెను.

యుద్ధమునందు సాధించుటకై సైనికులకు సులభముగా అర్థముకాగల ఒక నిర్దిష్టలక్ష్య ముండవలెను. దాని కొరకై ఎల్లవారును యత్నించుచు తమతమ పరాక్రమములను మెరయింతురు. ఈ రహస్యమును గుర్తించియే కాబోలు ద్రోణుడు సేనాపతిత్వమును స్వీకరించుట తోడనే "ధర్మరాజును ప్రాణములతో పట్టుకొనుట" అను మహత్తరలక్ష్యమును తన చమూపతుల ముందుంచెను. ఆయనసేనాపతిత్వమునందు మూడు దినములు ఈలక్ష్యసాధనతో వినియోగింపబడెను. ద్రోణుని మొదటిదినము యుద్ధము

నందు పాండవసేనాని యగు ధృష్టద్యుమ్నుడు క్రౌంచవ్యూహమును పన్నెను. దీనికి ప్రతిగా ఆచార్యుడు శకటవ్యూహము తీర్చెను. ''అందు వల పట సింధురాజకళింగపతి సంగతుండైన వికర్ణుండును నతనికి బాసటయై చటులహయబహుళంబగు బలంబులతో సొబలుండును, డాపటఁ గృతవర్మవి వింశతిచిత్రసేనాసమేతుండై దుశ్శాసనుండును నతనికిఁ బ్రాపై తత్పార్శ్వం బునఁ గాంభోజశకయవన మహేశ్వరులును నడుమం ద్రిగర్త మద్రశిబి శూరసే నాధీశపరివృతుండును గుంభసంభవపురస్సరుండునై కురువిభుండును, నాముం దట నంగజనపద చతురంగప్రధాన సేనాసముదీర్ణుండై కర్ణుండును నిలిచిరి. ఈవర్ణనమును బట్టియే అది యెంత నిబిడబంధముకలవ్యూహరచనయో తెల్ల మగుచున్నది. ఆనాడు ధర్మరాజు పట్టుబడునంతవరకును వచ్చెను. రెండవ నాడు అర్జునుని సంగ్రామమునకు దూరముగా తీసికొనిపోవుటకు ఏర్పాటు గావించి ద్రోణుడు గరుడవ్యూహమును పన్నెను. గరుడము విహంగమ జాతిలో కెల్ల దుర్ధర్షకరమైనది. గరుడుని వజ్రకఠోరమైనచంచువు నుండి రక్షణమునకై కాబోలు ధర్మరాజాదులు మండలార్ధ వ్యూహము తీర్చుకొనిరి. గురునిధాటికి నిలువలేక యుధిష్ఠిరుడు సంగ్రామరంగమునుండి అపయానము చేసెను.

మూడవదినమున రణరంగమునకు నడుచుముందర దుర్యోధనుడు ద్రోణాచార్యుని ధర్మరాజగ్రహణమునకై తీవ్రముగా ప్రోత్సహించెను. అట్లు రాజలోకము సమక్షమున వరమిచ్చి యుధిష్ఠిరుడు చేజిక్కుచుండగా పట్టు కొనక ఆరాజును జారవిడుచుచున్నా వని గాంధారేయుడు గురువర్యుని అధి క్షేపించెను. ద్రోణుడు మనస్సులో నొచ్చుకొనియు కటకటంబడక పద్మ వ్యూహమను దుర్భేద్యవిన్యాసమును సమకూర్చెను. దీనియందు చిక్కు కొని అభిమన్యుడుమరణించెను. రారాజు కొంతసంతోషించెను. దీనిభయంకర పరిణామమే సైంధవవధ. చతుర్థదివసమున ఆచార్యుడు కావించిన సైన్య వ్యవస్థ దేవాసురులకు ఆశ్చర్యము కలిగించెను. విస్తృతపటముపై చిత్ర లేఖనము చేయుశిల్పివలె ఆయనవిశాలరంగముపై సైన్యము మోహరించెను. ఇరువదినాలుగుక్రోసుల దీర్ఘమును పదిక్రోసుల విస్తృతమును అగుశకట వ్యూహము పన్నించి దానిలో గర్భవ్యూహముగ పద్మవ్యూహము కావించెను.

ప్రధానవ్యూహమునకు మూడు యోజనముల దూరమున వెనుకభాగము నందు బహుళసేనాపరివృత్తుడై సింధురాజు నిలుచునట్లు చేసెను. ఇచ్చట నుండి ముఖ్యసైన్యముతో కలుపుటకై సూచీవ్యూహము పన్నించెను. ఇట్టి మహోవ్యూహమును తప్పించుకొని శ్రీకృష్ణసారథికమైన యర్జునరథము పరుగెత్తెను. సూర్య డస్తమించకముందు సింధురాజు రణనిహతు డయ్యెను. కేవల మనుష్యప్రయత్నమే సర్వమును తీర్పజాలినచో ద్రోణాచార్యునివంటి సాంయుగీనుని ప్రతిభకు వక్రములేకుండెను. కాని మానవవ్యాపారములందు విధివిధానమును త్రోసిపుచ్చుట వివేకము కాదని మహాభారత సంగ్రామము సాక్ష్య మిచ్చుచున్నది.

ద్రోణపర్వము-సారస్వతాలోకము

ద్రోణపర్వమునందలి ఇతివృత్తమును బహుధావివేచింపనైనది. ఇందలి రసావస్థానమును గూర్చి సంగ్రహముగ ముచ్చటింపవచ్చును. భారతము నందలి ప్రధానరసము శాంత మని పెద్దలు చెప్పుచున్నారు. ధర్మజ కార్య నాయకము, శ్రీకృష్ణతటస్థనాయకమునగు మహాభారతము శాంతపర్యవసాన మగుట యుక్తముగనేఉన్నది. విధి బలీయము, ధర్మము అజేయము అనిఎంద రెంతగా చెప్పినను పెడచెవిని పెట్టి సుయోధనుడు పురుషప్రయత్నమునే నమ్మి తనను, వంశమును, సామ్రాజ్యమును కోల్పోయెను. ఇది యంతయు సహృదయపాఠకునందు నిర్వేదమును కలిగించి శమమును రేకెత్తించును. కావున మహాభారతము శాంతరసప్రధాన మగుట సమీచీనముగ ఉన్నది. ద్రోణపర్వారంభమునందే కృతపడిన గాంగేయునికై కర్ణుడు శోకించుటయు, ద్రోణసంహారము విని ధృతరాష్ట్రుడు శోకించుటయు తటిస్థించును. కర్ణు డిట్టి నిర్వేదమునే వ్యక్తీకరించెను.

"దమమును సత్యముం దపము దానము శీలము నస్త్రవీర్యశౌ
ర్యములును భీష్మునంద కల వట్టిమహాత్ముఁడు పోర నీల్గె నిం
క మనకు నేటిబాహుబలగర్వము లెక్కడి సేన లక్కటా
సమసెనె కారవేశ్వరుని సంపద యంచు విషణ్ణమూర్తియై." 7-1-28

ద్రోణనిగూర్చి శోకించుచు వృద్ధరాజు ఇట్లు పలికెను.

"హీనాత్మఁ, డైనఁ ధృష్టద్యుమ్మఁ డతనిఁ జంపె
నట్టె యచ్చెరు విది దైవ మగ్గలించు పౌరుషముకంటె" 7-1-80

ద్రోణుడు జయద్రథదుర్యోధనులకు వీరమరణమునకు వెరవవల దనియే యుద్బోధించును.

యుద్ధసందర్భ మగుటచే ఈపర్వమునందు వీరము, కరుణము, భయానకము, బీభత్సము, అద్భుతము ఎడనెడ ప్రత్యక్ష మగుచునే యుండును. ఉత్సాహము ప్రతివీరుని యందును పెల్లుబుకును. ఆందును కడు వృద్ధుడగు ద్రోణాచార్యుని యందును ఉత్సాహ మనూనముగా నుండుట ఆశ్చర్యజనకముగా నుండును. సేనాపతివి కమ్మని దుర్యోధనుడు ప్రార్థింపగా ఆబ్రాహ్మణ వీరుడు భాషించిన భాషణములు ఉత్సాహోదంచితము లైయున్నవి (7-1-73, 74). భీమాదుల సంగరౌత్సుక్యము చెప్పబనియే లేదు. భయానకరసము మదగజాటోపము నందు స్ఫురించును. భగదత్తుని సుప్రతీకగజ వర్ణనము ఒక ఉదాహరణము కాగలదు (7-1-317).యుద్ధభూమిని బీభత్స మెల్లెడల తాండవించుచునే యుండును. దుశ్శాసనునితో అర్జునునికైన భయంకర సన్నివేశ వర్ణనము చదువనగును (7-3-51). రణసంరంభమున ఎన్నియో అద్భుతఘట్టములును తారసిల్లును. సవ్యసాచి సైంధవుని శిరమును బాణములతో ఆకాశవీధిని సంచరింప జేయుచు సుదూరము కొనిపోయి సింధురాజు తండ్రి యుత్సంగమున పడవైచిన సన్నివేశము అద్భుతరసమునకు ఆలవాలము (7-5-322).

అభిమన్యువధ వృత్తాంతము కరుణరసమునకు నిర్భరోదాహరణము. యువకుడును వీరావతంసమును అగు అభిమన్యు దుర్మరణము తల్లితండ్రులకును సన్నిహిత బంధువులకును అతిశయదుఃఖకారణ మగుట సహజము. తిక్కనసోమయాజి ఈ ఘట్టమును భావబంధురముగ ప్రవాసినాడు. ఆయన యవలంబించినరీతులు "హా యను ధర్మరాజతనయా యను"వంటి పద్యరచన తరువాతి కవులకు శోకవర్ణనాసందర్భమున నొరవడి యయ్యెను. తల్లి సుభద్ర

కూరిమి నందనునికై పొగిలిన విధము మిక్కిలి కరుణముగను సహజముగను ఉన్నది.

"మేను మృదుశయ్యసగము నా మేనిమీద
సగముగాఁ జేర్చుకొని ముద్దు మిగుల నిద్ర
సేయునట్టి నీ విప్పుడు చెనఁటి నేలఁ
దనువు వొందుట కోర్చితే తండ్రి చెపుమ. 7-2-334.
ఈలోక మెల్లఁ బాడిల్లును బోలెనై
యున్నది నీవు లేకునికిఁజేసి." 7-2-337.

ద్రోణుని మరణవార్త విన్న యుశ్వత్థామ దుఃఖమును నిబిడమైనదే. కాని యది యాతని స్వభావమును మెత్తపరచుటకు బదులు క్రోధోద్రిక్తుని జేసినది. ప్రతీకారవాంఛయు ఆతనిలో దట్టమయ్యెను. ఘటోత్కచ మరణ సందర్భమునగూడ ధర్మరాజు మిక్కిలి వగచెను. "వాడు నాకు భక్తుం డే నును సహదేవుకంటెను వానికిం గూర్తు నట్టి పట్టి లేకున్న నాకు శోకంబు గాకుండునే" అని దుఃఖించెను. (7-5-257)

భాషాప్రయోగము

ద్రోణపర్వమునందు కవిశైలి పరిణతమై సరళమై సాగినది. అలంకారములందు ఉపమ, రూపకము, ఉత్ప్రేక్ష, వక్రోక్తి, ప్రచురముగ కన్పించును. యుద్ధమునందు వీరులు అన్యోన్యము అధిక్షేపించుకొనుట జరుగును. ఒక్కప్పుడు వ్యంగ్యమైన క్రోధమును ప్రదర్శించుటయు కలదు. దుర్యోధనుడు ద్రోణుని అర్జునపక్షపాతి యని నిందించుచుండును. దీనికి కనలి ఆచార్యు డిట్లు సాక్షేపముగా సమాధాన మిచ్చెను. "అర్జునుండు శిష్యుం డని మన్నించియ కాదె ఖాండవం బాఖండలుండు గోలుపోయె. ఘోషయాత్రఁ జిత్రసేనాది గంధర్వులు నిన్ను విడిచి వలియంబాటిరి. నివాతకవచకాల కేయాదులు వొలిసిరి" (7-5-276). గురునిమాటలయందు వక్రోక్తి విన్పించుచునే యున్నది. ఒకప్పుడు సాత్యకి ధృష్టద్యుమ్నులు పరుషోక్తు

లాడుకొనిరి. (7-5-371). సాత్యకి నధిక్షేపించుచు ద్రుపదనందను డిట్లనెను. "నే నొక్కచేతి భూరిశ్రవుండనే". ఆంగ్లమునందు Sarcasm అనబడు అపహాస్యరీతికి ఉదాహరణము కాగల వాక్యములు వీరుల ప్రసంగములో ఎడనెడ వచ్చుచుండును. భూరిశ్రవుని అధర్మముగా చంపితి నని యాక్షేపించిన సోమదత్తునితో సాత్యకి ఇట్లనును: "భూరిశ్రవుండు చచ్చుట యొప్పదేని ని న్నొప్పెదునట్లు సంపెద నిటుమ్ము".

శబ్దప్రయోగములో ఈ క్రిందివి గమనింపదగును.

సత్యజితుని (7-1-289) హలంత శబ్దములకు ద్విత్వోత్వములు వచ్చుటయు, దీర్ఘము మీద ద్విత్వము బహుళ మనియు చెప్పబడుచున్నది. ఇచ్చట హ్రస్వము మీద ద్విత్వము లేకుండ ప్రయోగింపబడినది.

అచ్యుతానుజన్మి (7-5-90) ఈ ప్రయోగము పాదాదియందుండి యతియందు 'మించి'తో సమన్వయమగుచున్నది. అనుజన్ముడు అనుటకు అనుజన్మి యనునది విశేషప్రయోగము. మత్వర్థీయముగా చెప్పవలెను. 7-5-409 లో తిక్కన 'సుమహాదాయుధములు' అని ప్రయోగించెను.

అమహదర్థమునందు 'ము' వర్ణ విరహితరూపములు కన్పించును. ఉమ్మలిక - ఉమ్మలికము (7-1-6-14). అగ్గలిక (7-1-133) డిల్లవడు రూపము పరిచితమైయుండ 'డిల్లము' ప్రయోగము విరళము. 7-5-254 లో డిల్లంబు కానవచ్చును. మొక్కలీడు సుపరిచితము 7-5-118 లో మొక్కలము కన్పించును. సమీపమునందు 'ము' వర్ణలోపము. దట్టకెంపు (7-5-334).

సంధియందు అత్వ, ఇత్వసంధులు తిక్కనకు సమ్మతము. ప్రాతె (7-5-9) ఏమ్యాది గణమున రావచ్చును. సమాసవైచిత్రియు కన్పించును. విజయము కాంక్ష (7-1-5) పుంప్వాదేశము లేకుండ ప్రయోగించుటచే నెత్తురు (7-5-18) చేయిలో 'యి' వర్ణలోపము. లేదా వృత్తియందు చేయికి చే ఆదేశము. చేదోడు, చేకానుక ఇత్యాదులు పెక్కుగలవు. ఎఱ్ఱి విరిదామరలు (7-5-63) చక్కని ఆచ్చికసమాసము. విశేషణోభయపద కర్మధారయము.

ఎంపపొడి (7-5-62) ఎమ్మెలపొడి. అంపఱవంటిది. ఆనిక్క-ము గల్గురాజు (7-5-337) త్రికవర్ణమునకును విశేష్యపదమునకును వ్యవధానము.

క్రియారూపములు-నమ్మఁగనేరనయ్యెద (7-2-86) నన్నయ ప్రయోగము. లాడంతంబగు అగుధాతువు అనుప్రయుక్త మగుట. శరవర్షముల్ గురియగా (7-5-5) కురిపించగా అంతర్భావిత ప్రేరణము. ఒనరించు వారము (7-5-9) ఒనరింతుము అనుటకు విశేషణరూపము. వలదురన్న (7-5-73) వలదు నాయనా అన్నట్లు. వ్యతిరేకరూపముపై అన్నాదులు చేర్చుటచే ప్రార్థనార్థకము సిద్ధించుట. 'ర'కారము మైత్రియందును, నింద యందును రావచ్చును. 'తప్పుసుమ్ము ర యని ధర్మజుండు దివి ముట్టు నెలుంగున బిట్టదల్పఁగన్. చొరవ యీకున్నను (7-5-86) ఇచ్చునకు ఈయాదేశము. నోనాడు (7-5-66) నొవ్వనాడు. హల్లు లోపించి తత్పూర్వవర్ణమునకు గురువు వచ్చుట' లోపదీర్ఘత యనవచ్చును. ఓటఱు (7-5-133) దీని కే రూపాంతరము ఓటాఱు (7-5-138). ఇచ్చ అఱు అనుబంధము పెంపఱు, రూపఱు మున్నగు వాని యందువలె నశించు అను నర్థమును గాక, చెందు, పొందు అను నర్థమిచ్చునదిగా కన్పించును. ఓటఱు - ఓటమిచెందు. ఓటవెనుదీయుట, భయము అను నర్థమునను మనుచరిత్రయందు వచ్చినది. "ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటిఁ జరించె దోట లే కివ్వనభూమి". చేరంజనుకంచె (7-1-36) భావార్థకటవర్ణము లేకయు విభక్తిప్రత్యయము నెనయుట. తాఁకుదల (7-5-250) కృదంతరూపము. విడిదల, పెంపుదల వంటిది. రానోచితి (7-5-18) ఆన్నంత క్రియారూపము ధాతువునకు కర్తయగుట.

తూఁపురంబు (7-5-173) దీనికి నారసంబు, తోమరంబు అను పాఠాంతరములు గలవు. వావిళ్ళప్రతియందును తూఁపురంబు అనియే కలదు. తూఁపు (అర్థానుస్వారరహితముగా శబ్దరత్నాకరము) బాణము అను నర్థమీయబడినది. అంబు అమ్ము అనునది కూడ బాణార్థకమే. అయినచో

తూఁపురంబు అనగానేమో విశదము కాలేదు. ఇచ్చటి రేఫము పాపరమ్ము (పాము+అమ్ము) అను సమాసమందలి రకారమువంటిదా? ఈ బాణము ప్రయోగముచే నకులుడు మూర్ఛిల్లెను. ఇది శత్రువు మూర్ఛాగతు డగుటకు ప్రయోగించు బాణవిశేష మని యర్థము చెప్పినచో తూగు (నిద్ర) తుఁపు, తూపురమ్ము కావచ్చును.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ఆంధ్ర మహాభారత సరళ ముద్రణమును చేపట్టి దీని సార్వజనీనతను క్రియారూపము నొందించుట ప్రశంసనీయము. ఈ మహాకార్యమునందు ద్రోణపర్వమును సంసిద్ధము చేయు గౌరవము నాకు కలిగించినందుకు అకాడమీవారికి నా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు బహుళ వ్యయ ప్రయాసలతో సంసిద్ధము చేయించుచున్న ఆంధ్ర మహాభారత సంశోధిత ముద్రణమును ఆధారముగా గైకొనినైనది. దీనికై వారికి నా వందన శతములు.

1-3-1971

ఖండవల్లి లక్ష్మీరంజనం

oh

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రో ణ ప ర్వ ము

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రోణపర్వము - ప్రథమాశ్వాసము

—o—

శ్రీసంశ్రయమంగళగా
రిసంగమవిభవపుణ్య రేఖాసంప
ద్భాసితవక్షోవామాం
గాసూత్రితచిత్రమహిమ హరిహరనాథా. 1

-: సంజయుఁడు యుద్ధభూమికిఁ బోయి మరలివచ్చి యందలి వృత్తాంతంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట :-

సం. 7-1-5.

వ. దేవా వైశంపాయనునకు జనమేజయుం డిట్లనియె. 2

క. మునిజనవల్లభ యివ్విధ
మున దేవవ్రతుఁడు శాంతిఁ బొందినక్రమ మె
ల్లను ధృతరాష్ట్రమహీశుఁడు
విని యెయ్యది యాచరించె వినిపింపు తగన్. 3

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 4

క. అనిమిషనదీతనూజుఁడు
సనుటయు విని యవ్విభుండు సంజయుఁ బోవం
బనిచెను ధనయునికడకు న
తని విజయము కాంక్ష దనహృదయమున మొలవన్. 5

క. పనిచి కృతపడినగాంగే
యుని దెస యుమ్మలిక నాతఁ డుల్లము నానా
ఘనతరచింతాభర మొం
దినఁ గుందుచు నుండఁ గొన్నిదివసంబులకున్. 6

క. వ్యాసప్రసాదమహిమం
జేసి యుభయసై న్యగతవిశేషజ్ఞుం డై
యాసంజయుఁ డొకనాఁటిని
శాసమయమునందుఁ గడువెసం జనుదెంచెన్. 7

వ. ఇట్లు శిబిరంబుననుండి సూతనందనుండు గరినగరంబునకు వచ్చి యంతఃపురంబున నున్న ధృతరాష్ట్రు నుచితప్రకారంబునం గనిన నమ్మనుజవల్లభుం డతనిం దనచేరువ నునిచికొని యాదరించి. 8

చ. అమరనదీతనూజు సమరావనిఁ గోల్పడి నాడుయోధవ
ర్గము మఱి యెవ్వరిం గొని పరాక్రమదుర్దమపాండుపుత్రసై
న్యమునకు మార్కొనం దలఁచె నక్కట కారవు లేమి నేసి రా
సమయమునఁ బలప్రచయసంఘటనం బెటు లయ్యె సంజయా. 9

క. అనిన విని సూతసుతుఁ డి
ట్లను నక్కురునాథుతోడ నవహితమతి వై
విను మంతయుఁ జెప్పెదఁ గ్రమ
మున నీయడిగినతెఱంగు భూవర తెలియన్. 10

వ. దేవవ్రతుండు దేవభావంబునం బొందినయప్పుడు కురుపాండవు లతని కడకు వచ్చుటయు నాసమయంబునఁ బుట్టినవిశేషంబులు నాఁడు నీ కెఱింగించితి శరతల్పగతుం డైనశాంతనవుండు సెప్పినహితవచనంబు లాదరింపక రోషసంరక్తనయను లగుచు నతని విడ్కొని యట్లు సనిన కారవులు నాఁటివేకువ నీకడనుండి యేమ బోయి శిబిరంబు సొచ్చు నవసరంబున. 11

మ. సమరోద్యోగము వీటికిం దెలుపునిస్సాణాదితూర్యంబు లొ
క్కమొగిన్ ప్రమోయఁగ వారణాదిచతురంగస్ఫారసన్నాహసం
గమనాటోపము మిక్కుటంబుగఁ గడంకఁ బీరనై పథ్యవి
భ్రమలోలాకృతు లై రి మోముల వివర్ణత్వంబు సంధిల్లఁగన్. 12

వ. ఇట్లు సన్నద్ధు లై వెడలి యస మెడలినబలంబులం గూర్చుకొనుచుండి. 13

ఉ. అప్పుడు భీష్ములేమి హృదయంబుల నుమ్మలికంబు గూరఁగా
నెప్పటిచందముల్ విడిచి యేడ్తెఱఁ దక్కినచూడ్కు లొండొరు
నెప్పలమాటునం బొలయ నీసుతుపాలికి వచ్చురాజులం
దిప్పు డతండు రా వలవదే యని కర్ణుఁ దలంచి రందఱున్. 14

వ. అట్టియెడ. 15

చ. పతిరహితాత్మ యైనసతి భంగియు గోపకహీన మైనగో
ప్రతతివిధంబు సస్యవిధురస్థితి యైనధరిత్రిచాడ్పు ను
ద్ధతహరిశూన్య మైనవసుధాధరకందరభూమిచందముఁ
మతి మనసేనఁ దోఁచె బుధమాన్యుఁడు భీష్ముఁడు లేకయుండుటన్. 16

ఉ. అంగద నాథు ప్రిమంగినవృకావలి దఁ వెస ముట్టికొన్న స
ర్వాంగములుం జలింపఁ వెగ డందుచు దిక్కులు సూచుచున్న సా
రంగియపోలె నుండెఁ గురురాజ భవత్సుతసేన భీష్మ నా
జిం గబళించి పాండవులు జృంభితవిక్రమ లీలఁ బొల్చుటన్. 17

ఆ. కర్ణ కర్ణ వచ్చి కావు మనాథుల
మైతి మనునెలుంగు లగ్గలముగ
బలములోన నెల్లఁ గలయంగ వీతెంచె
నార్తి దెల్లముగ జనాధినాథ. 18

వ. తదవసరంబున. 19

క. పిలువుఁడు దడయక కర్ణుని
బలవిక్రమశాలి యతఁడు పదిదివసములుం
గలనికి రాఁడు నదీసుతు
పలుకులకుం గనలి సచివబంధుయుతముగన్. 20

వ. అని కౌరవులును దక్కటిజనపతులును దగుజనంబులును నతని నాసపడి పలుకుచుండి రాతనితెఱంగు దొల్లియు నీ వాకర్ణించి తది యెయ్యది యనిన. 21

చ. అనఘ సరిత్సుతుండు దను నర్ధరథుం డని పల్కినన్ మనం
బునఁ గడు నొచ్చి నీ వనికిఁ బోయిన నద్దెస రాను నీజయం
బున వనవాసి నయ్యెద రిపుల్ నిను నోర్చిన వారి నోర్చెదఁ
ఘనభుజశక్తి నే ననియెఁ గాదె నృపుల్ విన నమ్మహాత్ముతోన్. 22

క. కావున నతం డంతకు మున్ను కయ్యంబునకుం దొలంగి యొండె నాఁ
డట్లు మామనంబు లెల్ల నాసూతనందనుదెసకుం బాఱె ననిన విని
యాంబికేయుండు సంజయున కిట్లనియె. 23

క. తను నిమ్మెయిఁ దలఁచిన య
మ్మనుజేంద్రులఁ గౌరవులను మనమూఁకల న
య్యనిఁ గర్ణుఁడు గాచెనె తన
మనోరథము లెల్ల ఫలసమగ్రతఁ బొందన్. 24

వ. అనవుడు నమ్మనుజపతికి నతం డిట్లనియె. 25

క. వననిధి నడునీటఁ గలము
మునిఁగిన బెగడందుచిత్తములు గలిగినత
జ్జనులక్రియ నున్న సేనలు
గనుఁగొన దీవిగతిఁ దోఁచెఁ గర్ణుం డంతన్. 26

వ. ఇట్లు పురంబు వెడలి యతండు కురుపతికడ కేతెంచి ప్రీతుం డగునతనిచేత
నభినందితుం డై రాజలోకంబు నాలోకించి. 27

చ. దమమును సత్యముం దపము దానము శీలము నస్త్ర వీర్యశౌ
ర్యములును భీష్మునంద కల వట్టిమహాత్ముఁడు పోర నీల్గె నిం
క మనకు నేటిబాహుబలగర్వము లెక్కడి సేన లక్కటా
సమసెనె కౌరవేశ్వరునిసంపద యంచు విషణ్ణమూర్తియై. 28

క. కన్నీ రొలుకఁగ వగచిన
నన్నరపతు లెల్ల నేడ్చి రార్తరవంబుల్
మిన్నంద నశ్రుజలములు
విన్ననివదనంబులందు వెల్లిగొనంగన్. 29

వ. అప్పుడు దన్నుం దాన యుపశమించుకొని యందఱడెందముల యుమ్మలి
కంబులు వాయ రాధేయుం డిట్లనియె. 30

క. మీ రెల్లఁ జూచుచుండఁగఁ
గౌరవనికురుంబమునకుఁ గన్నా కై యొ
ప్పారెడు భీష్ముఁడు వడియెను
మేరు వొఱగినట్టు లసము మిగుల నరునకున్. 31

వ. నాతెఱంగు వినుండు. 32

క. కలఁగినసేనలఁ గాచెద
నిలిపెద నర్జునునికడఁక నెఱపెద బాహా
బల మాభీష్ముం డెట్లగ
గ్గలిక మెఱసె నట్ల మీకుఁ గన్నులు దనియన్. 33

ఉ. ధర్మజభీమపార్థులును దమ్ములు నుద్భటసంగరక్రియా
కర్మఠ లచ్యుతానుజునిగర్వము దుర్విషహంబు వారి మ
ర్మాకర్మకముక్తచండశరఖండితదేహులఁ జేసి యిత్తు నేఁ
బేర్మిగఁ గౌరవేంద్రున కభీష్టత రాజ్యరమావిలాసమున్. 34

క. కాదేని గాండివజ్యా
నాదము సురదుందుభిప్రణాదంబును నిఃఖే
దుఁడ నై వించు నధిక
మోదంబున నిత్యసౌఖ్యముం గైకొందున్. 35

క. కౌరవులం గాచుచు రణ
శూరులఁ బాండవుల నోర్చుచుం గీర్తికర
స్ఫారవిహారత భీష్మునిఁ
జేరం జనుకంటె నొప్పు సెప్పం గలదే. 36

వ. అని పలికి తనసారథిం గనుంగొని. 37

సీ. మణిగణోజ్జ్వల మైన మనయరదంబున
జవనాశ్వములఁ బూన్పు చాపబాణ
ఖడ్గాదిసాధనోత్కర మొడఁగూర్పుము
రత్నధ్వజం బెత్తు రమ్మ లడర
శంఖమృదంగనిస్సాణాదితూర్యముల్
సంఘటింపుము రభసమున ననుడు
వాఁ డట్ల చేయ దుర్వారగరోద్ధతి
నగ్నిప్రభం బగునారథంబు

తే. పటురయంబున నెక్కి భూపతికి మ్రొక్కి
యాతఁ డెల్ల కౌరవులును నఖిలనృపులుఁ
దన్నుఁ గొనియాడఁ గర్ణుఁ డుత్సాహలీల
నిజబలాభీలసుందరధ్వజము లొప్ప. 38

వ. నడచి నదీనందనుఁ డున్నయెడకుఁ జేరం బోయి శోషించిన సముద్రంబు చందంబున విమానంబు విఱిగిపడినదివ్యని తెఱంగున భూతలపతితుం డయిన పతంగుభంగిని భగ్నపతుం బైనమైనాకంబు మాడ్కిం బొలుచు నతనికడకుం పాదచారి యై యరిగి ఫల్గునునారాచనిచయంబునం బొదువంబడి యమునానదీహ్రదస్థితంబును మదనిమీలితాక్షంబును నై శోభిల్లు ఋండాలంబు ననుకరించుచు విరళయసమహనీయుం డైన యమ్మహానుభావుని యడుగులపైఁ గన్నీరు దొరఁగం బ్రణమిల్లి కేలు మొగిడ్చి వినయవినమిత శరీరుం డై. 39

క. వచ్చితి రాధేయుఁడఁ గను
విచ్చి ననుం జూడు భరతవీరాగ్రణి నీ
సచ్చరితముఫల మే యి
ట్లిచ్చట నీయునికి ధాత నే మన నేర్తున్. 40

ఆ. పావనంబు లయినపలుకులు నాచెవు
లార నెమ్మి నన్ను నాదరింపు
మయ్య ధర్మనిత్య యంచితసత్య శం
తనుకుమార గాఢధైర్యసార. 41

ఉ. వేర్చినమూఁక గూడ నడపింపఁగఁ గోల్తల సేయఁ దీవ్రబా
ణార్చుల మార్భలంబుల రయంబున నీఱుగఁ గాల్వ నాజి నీ
నేర్చినభంగి నొండొకఁడు నేర్చునె పాండవబాహుసంపదల్
వేర్చు నెలర్చు నింకఁ గురుబృందము లెల్లను దల్లడిల్లఁగన్. 42

క. శరజిహ్వీకరుఁ డగు
నరుఁ డనుశిఖి నిగుడఁ జేసి నారాయణదు
ర్భరపవనుఁ డింక బంధుర
కురుసేనాకాననంబు క్రొవ్వడఁగించున్. 43

మ. భరితాశాంతరపాంచజన్యరవదృప్యద్దేవదత్తధ్వని
స్ఫురణ వీనులు ప్రయ్యఁ గేతనకపిస్ఫూర్జత్ప్రభం జూడ్క లా
తురతం బొందఁగఁ జండగాండివసముద్భాతాస్త్రజాలంబు లె
వ్వరు సైరింతురు నీవు దక్క భుజగర్వస్ఫూర్తి నిర్వాహకా. 44

ఆ. మెయి మెయిం బెనంగి మెచ్చించి ముక్కంటి
చే వరంబు గొని విశిష్టదివ్య
కర్మదీప్తఁ డైనగాండీవి నొరుఁ డాజిఁ
బెనయఁజాల కునికి సెప్పనేల. 45

క. అని పెక్కుమాట లాడిన
విని యాదరభరితనేత్రవిస్తారుం డై
యనిమిషనదీతనూజుఁడు
గనుఁగొనుటయు మఱియు ద్రొక్కి కర్ణుఁడు వలికెన్. 46

ఉ. ఆనరు నే నొకండన విషానలదుస్సహదృష్టిభీషణం
బై నమహాభుజంగమము నద్భుతమంత్రనిరస్తదర్పముం
గా నొనరించునట్లు భుజగర్వ మడంచెద నస్త్రశస్త్రవి
ద్యానిపుణత్వసంపద నుదాత్తగుణోత్తర నీవు పంపఁగన్. 47

వ. అనిన గాంగేయుండు రాధేయున కిట్లనియె. 48

మ. తగఁ బర్జన్యునిసొంపునఁ బ్రతుకు భూతవ్రాతముల్ వార్ది సొ
చ్చి గరిష్ఠస్థితి నుండునేఱులును సంక్షీణంబు లై యుర్వి ని
ల్చి గుణాధిక్యముఁ బొందుబీజములుఁ బోలెం గౌరవుల్ విశ్రుతం
బగునీప్రోపును బ్రాపుఁ గాపుఁ గని సౌఖ్యం బొందు టొప్పుం గడున్.49

చ. అరయఁగ బంధుకోటులకు నక్కఱునాథునియట్ల కావె నీ
వరిబలభేది జన్మమున నయ్యెడు చుట్ట మీకంబుకంచె సు
స్థిరతర మైన సంగడముచే నగుభాంధవ మెక్కు డంద్రు నా
నరపతిరాజ్యభారము మనంబున నీయదిగాఁ దలంపుమీ. 50

వ. అంబష్ఠవిదేహపౌండ్రాదిదేశాధీశుల గెల్చి దుర్యోధనాధీనవర్తులుంగా నిర్వి
ర్తించిన నీకు నిట్లు సెప్పవలయునే యండజంబులు పండినవృక్షంబు నుప
జీవించు చందంబున నిన్నుం జెంది బంధువులు సుహృజ్జనులు సుఖు లై
యుండువారు గాక నాకు నీవును సుయోధను నట్ల కావున మేలాడెదఁ
గౌరవుల నడిపికొని యమ్మహీవిభునకు విజయంబు గావింపుము పొ మ్మని
సమ్మదంబునం బలికిన సూతనందనుండు ప్రీతుండై యద్దేవవ్రతు చరణం
బులు శిరంబు సోఁక వినతుం డై వీడ్కొని యరదం బెక్కి యరుగుదెంచి
భవదీయసైన్యంబు దైన్యంబు వాపి యే పగ్గలించి కలయం గనుంకొని.51

క. నరపతి యలరఁగ రథకరి
తురగసుభటసముదయముల దోర్గర్వ్వధురం
ధరరీల మెఱసి యతిబం
ధురములు గా సంఘటించె దురమునకుఁ దగన్. 52

వ. అట్టియెడ. 53

క. అరుణాశ్వములు రుచిరరు
క్మరథంబుఁ బ్రదీప్తవేదికాధ్వజమును ను
ద్ధురగాత్రకలితసితాభా
సురబంధురకంకటంబు శోభిల్లంగన్. 54

క. మొగమునఁ గయ్యపు వేడుక
చిగురొత్త నుదాత్తమూర్తిఁ జెలువొందు గురుం
దగురాజులుఁ గౌరవులును
బొగడి రులివు మిగులఁ బ్రమదపూర్ణ హృదయులై. 55

తే. అపుడు నీయగ్రనందనుఁ డల్లఁ దనదు
తేరు రాధేయునరదంబు సేరఁ బోవ
నిచ్చి మనమున సంతస మెసక మెసఁగ
నాదరంబున నిట్లను నతనితోడ. 56

క. నీవలన సనాథం బై
యీ వీ డెంతయును మెఱసె నిం కిట మనకుం
గావింప వలయు కార్యము
నీ వెఱిఁగింపంగవలయు నెయ్య మెలర్పన్. 57

క. అనిన నతం డిట్లను బహు
జనరథుకు లై నృపులు సద్బుద్ధులు గా
వున నీవు సెప్పఁగా నే
వినియెద నెయ్యది దలంపు వివరింపు తగన్. 58

ఉ. నావుఁడు గర్ణుతోడ నరనాయకుఁ డిట్లను సర్వయోధసం
భావితుఁ డై నశాంతనవుశాహులమాటున నస్మదీయసే
నావిభవంబు సెల్లెఁ బదినాళ్లను నీమది కెక్కి నాదుయో
ధావలిలోన నింకఁ బృతనాధిపుఁగాఁ గొన నెవ్వఁ డర్హుఁడో. 59

-: ద్రోణాచార్యులకు సర్వసేనాధిపత్యంబు నిర్ణయించుట :-

సం. 7-5-8

క. సేనాపతిత్వమునకుం
బూని యొకఁడు నడపకున్నఁ బొడఁ వడఁగదె యా
సేన యనిఁ గర్ణ ధారవి
హీనం బగుకలము జలధి నెడలినభంగిన్. 60

వ. కావున నొక్కరు నిరూపింపు మనవుడు గాంధారేయునకు రాధేయుం డిట్లనియె. 61

సీ. అధిప నీయోధులయందు సేనాపతి
త్వమునకుఁ జాలనివారుఁ గలరె
యందఱు నయవిక్రమాదిగుణంబుల
మాననీయుల యట్టు లైన నెల్ల
వారి ముఖ్యులఁ జేయవచ్చునే యొక్కరు
గైకొన్న మత్సరగ్రస్తబుద్ధి
నన్యులు విపరీతులై కలంగక యుండు
వాఁడు గావలయు నెవ్వరును ద్రోణుఁ

తే. డనినఁ గా దన రాతండ యర్హుఁ డాధి
పత్యమునకు నాచార్యుండు బ్రాహ్మణుండు
వివిధరణకోవిదుఁడు వయోవృద్ధుఁ డధిక
బలుఁడు శూరుండు గట్టుము పట్ట మతని. 62

వ. అనుటయుం గురురాజు దగురాజులం గూర్చుకొని గురుం డున్న యెడకుం జని సవినయంబుగా నతని కిట్లనియె. 63

ఉ. ప్రాయముకల్మి నొక్కటన భవ్యధృతిన్ మహనీయశీలతన్
సాయకసంపదం బటుభుజావిభవంబునఁ గార్యతంత్రకో
శాయుతబుద్ధి వృద్ధుఁడవు గావె ధరాసురవర్య మున్ను గాం
గేయుఁడు మాకు నెల్ల నెఱిఁగింపఁడె నీదుమహానుభావమున్. 64

వ. అని వెండియు. 65

క. కనువెలుఁగు నీవు గా నీ
వెనుక భవన్మతమ యూఁది వీరలు నేనుం
జనుదెంచెద మూఁటి నెల
కొన వృషభముపజ్ఞ నడచుగోవుల పగిదిన్. 66

ఆ. అనుచు నచట నున్నయవనీపతులఁ జూపి
మఱియు నిట్టు లనియె మనుజవిభుఁడు
దేవసేన నడపి దితిజుల గెలిచిన
షణ్ముఖుండు నీవు సరియ కారె. 67

వ. కావున. 68

తే. సర్వసేనాధిపత్యంబు నిర్వహింప
వలయు ననవుడు నమ్మహీశ్వరులు నట్ల
చెప్పి గెలువుము నీ వని చెలఁగి యతనిఁ
బ్రస్తుతించి ప్రార్థించిరి భరతముఖ్య. 69

వ. మఱియు నమ్మహీశ్వరుండు. 70

క. సేనాసముదయవర్తకుఁ
గా నిను నేఁ బడసినపుడ కౌంతేయులు నా
చే నడఁగ రెట్లు భీష్ముని
హీనుల మగుమమ్ముఁ గావు మెల్ల విధములన్. 71

వ. అని వేఁడికొనిన నయ్యందఱుం గలయం గనుంగొని యాచార్యుఁ డి
ట్లనియె. 72

ఉ. వేదములుం దదంగములు వింతలుగా నొకకొన్ని నేర్తు ధై
ర్యాదిగుణంబు లెందుఁ గల వైనను నింతటివానిఁ గాఁగ న
త్యాదరవృత్తి మీరు విజయాశ నమం గొనియాటఁ జేసి యౌఁ
గా దన కియ్యకొంటిఁ దగఁ గౌరవనాథునికోర్కి దీర్పఁగన్. 73

శా. భవ్యం బైనబలాధిపత్యమునకుం బట్టంబు గట్టుండు న
న్నవ్యాకీర్ణగజాది యై మెఱయు సైన్యశ్రేణిఁ శాలించి కా
రవ్యోత్సాహముఁ బెంచి మార్కొనినవీరవ్రాతముం ద్రుంచి నా
దివ్యాస్త్రంబుల ముంచి పాండవులదీప్తిన్ మాయఁ జేయించెదన్. 74

వ. అని పలికినం బ్రీతచేతస్కుం డయి నీతనూభవుండు గనకకలశంబులం
బావనజలంబులు దెప్పించి మంగళోపకరణశోభితంబు గావించి పుణ్యాహ

నాదంబులుం బరమాశీర్వాదంబులున్ మాగధగీతంబులున్ వందిజనస్తుతి
వ్రాతంబులుం జెలంగఁ బ్రభూతభూపతులుం దానును ద్రోణాచార్యునకు
సేనాధిపత్యాభిషేకపట్టబంధం బొనర్చి వేర్చినం గని రథికవరు లార్చి నిజ
శంఖంబులు పూరించిన నఖలసైన్యంబులందును భేరీమృదంగపణవాది
తూర్యనినాదంబులు నిగిడి నింగి ముట్టె నిట్లు సకలచమూపతిత్వపద
భాసితుం డై భారద్వాజుండు. 75

సీ. కౌరవసేనాముఖంబునఁ దిలక మై
యొప్పి రాధేయాదియోధవరులఁ
గొని పాండురాజనందనులసైన్యములతోఁ
దొడరి ధైర్యంబు నద్భుతమహాస్త్ర
వీర్యంబు ననివార్యశౌర్యంబు దోర్బలా
ఢ్యంబు మెఱయ నీతనయువలని
కూరిమి వెలయ నక్షోహిణిపైఁ గొంత
బలమును దొర లనేకులను గూల్చి

తే. చామరచ్ఛత్రికేతుభూషణతురంగ
దంతిరథహేతివర్మయోధవ్రజంబు
తునియ లిల నించి కతిపయదినము లరులు
సురలు వినుతింప విహరించె ధరణినాథ. 76

క. అడవుల దవళిఖ దరికొను
వడువున ని ట్లరిబలం బవారణఁ బొడిగా
నడరి యతఁ డాపె ద్రుపదుని
కొడు కార్య నుభయజనములకుఁ వగ మిగులన్. 77

క. దుష్టమనన్యం డగునా
ధృష్టద్యుమ్నుండు దక్క దేవా సుజనో
త్కృష్టుఁ డగుగురునితెగుటకు
నిష్టాపముఁ బొందె భూతనికరము లెల్లన్. 78

వ. అనిన విని యాంబికేయుండు హృదయంబు జల్లనఁ జెదర వదనంబు వెల్ల
నయి మొగుడ నివ్వెఱఁ గంది కొండొతప్రొద్దు నిశ్చేష్టితుం డై యుండి
గద్గదవికలకంఠుం డగుచు సంజయుతో ని ట్లనియె. 79

-: ద్రోణాచార్యునిమరణంబు విని ధృతరాష్ట్రుండు పరితపించుట :-

సం. 7-8-1

సీ. అస్త్రశస్త్రంబుల నధికుండు వెరసరి
భుజబలవిక్రమంబుల ఘనుండు
గురుఁ డట్టివానిఁ దేఁకువ లేక కదిసిరే
పాంచాలు రతనిచాపంబు దునిసె
నో తేరు విటిగెనో సూతుండు వడియెనో
యేమటి యలసత నెదిరి సరకు
సేయని మఱి పాత్మఁ జెందెనో హీనాత్మఁ
డై న ధృష్టద్యుమ్నుఁ డతనిఁ జంపె

తే. నట్టె యచ్చెరు విది దైవ మగ్గలంబు
పౌరుషముకంటె ద్రోణునిపాటు వినియు
వేయిపటీయ లై పోవదు ఱాయి గాఁగ
నోపు నాగుండె యే మని యుమ్మలింతు. 80

వ. అని యడ లూని పొగిలి వెండియు. 81

తే. మేరు వొఱగుట యినుఁ డిలమీఁద బడుట
యబ్ధి యింకుట గాదె ధైర్యమునఁ బేర్చి
ప్రభ వెలింగి గభీరత రాశి కెక్కి
యొందుఁ బొగ డొందునాచార్యుఁ డిట్టు లగుట. 82

క. అతిలోకపరాక్రమనిధి
మతి సురగురు మిగులుఁ గురుకుమారగురుఁడు ధ
ర్మ్మతు లగు మత్సుతులకుఁ గా
మృతుఁ డయ్యెఁ బరోపకారమృతి యొప్పుఁ గదా. 83

తే. విల్లు వట్టెడు వారెల్ల వెరవు గఱచి
పోవ నెల వైనద్రోణుని భుజము నిలువ
రించి పాంచాలనందనుఁ బంచి పార్థుఁ
డిట్లు సేయించెఁ గా కొరుఁ డేల చాలు. 84

క. పాముఁ బొదివి పడఁ దిగిచిన
చీమలగములట్లు ద్రోణుఁ జిక్కువటిచేఁ గా
కేమి బహుదేశసైన్యము
లే మనఁ గల దింక నూత యెవ్వరు మనకున్. 85

వ. అని పలుమాట లాడి యెల్లంబోయి యాలోనన కొంత దెప్పిటి యంగం
బులు వడంకుచుండ మఱియు నమ్మానవేశ్వరుండు సూతనందనున కి
ట్లనియె. 86

తే. ప్రథమగిరిమీఁదఁ దోఁతెంచుభానుఁ బోలి
ధర్మపుత్రుండు దోఁచినఁ దమను విరియు
నట్లు విరియక గురునకు నడ్డపడఁగ
వచ్చునే తమ్ము మెఱసి యెవ్వరికి నైన. 87

క. సింధురము మహోద్రేకమ
దాంధం బై వచ్చు లీల నాచార్యునిపై
గంధవహసుతుఁడు గవియ న
మంధరగతి నెవ్వఁ డాగు మనయోధులలోన్. 88

చ. ఉఱుముచు నెల్లెడం బిడుగు లుగ్రగతిం బడ ఘోరమూర్తి యై
యటిముటిఁ గప్పుదెంచువిలయాభ్రము చాడ్పున మౌర్వినాద ఘే
ర్ణెఱుఁ జెలఁగన్ వడిం దొరఁగుదివ్యశరంబులు ద్రోణుతేరిపై
బఱపుకిరీటి మీఁదరణిపాలకుజోదులచేత నిల్చునే. 89

క. ఎవ్వఁడు దెరలెనొ తిరుగక
యెవ్వఁడు నిల్చెనొ కడంగి యెవ్వఁడు బిరు దై
క్రొవ్వునఁ జచ్చెనొ కుంభజు
నెవ్వఁడు గావంగలేఁడ యెయ్యది దుదియో. 90

ఆ. గురుఁడు వడినయపుడ కురుసైన్యములఁ గల
వారణాశ్వసుభటవర్గనులును
బడియెఁ గాక యేల పడకుండు నాధర్మ
పుత్రిభాగ్య మలఁతిఁ బోవు నెట్లు. 91

చ. నడిఁకెడువాఁడు గాఁడు గురునందునుఁ డక్కట తండ్రిచావు న
ప్పుడు మొగ తప్పి యొండుగడఁ బోరుచు నుండెనో యడ్డపాటు క
వ్వడికతనన్ ఫలింపమి నవారణ నాద్రుపదాత్మజుండు బె
ట్టడరి వధింపఁగా వికలుఁ డై దురపిల్లుచుఁ జూచుచుండెనో. 92

క. అని పనవి వనట నలఁదురి
నిను నెద్దియు నడుగ నాకు నీ వేమియుఁ జె
ప్పను వలవదు సంజయ మఱి
వినియెద మది గలఁగె ననుచు వివశాత్మకుఁ డై. 93

వ. తనకొడుకులగెలుపునెడ నాసమాలుటం జేసి. 94

ఆ. సొమ్మ వోయి పడిన సుదతు లాక్రందన
రవముతోడ సత్వరముగ నెత్తి
యాన్నపాలు సెజ్జయం దిడి మెలపున
శిశిరవిధులు సేయ సేద తేటి. 95

వ. ఆసీనుం డై యాతండు సూతసుతున కిట్లనియె నరనారాయణులు రథి
సారథు లై నయారథం బెందు సిద్ధమనోరథం బగుఁ గవలు గడిందిమగలు
సాత్యకి సత్యపరాక్రముండు పాంచాలోత్తముం డగు నుత్తమౌజుం
డుదాత్తబలుండు శిఖుపాలతనయుం డగు ధృష్టకేతుండు ధీరుండు భీష్మ
పాతన హేతు వయినశిఖండి యఖండపరాక్రముండు సౌభద్రుండు రెండవ
రుద్రుండు యాదవశ్రేష్ఠుం డగుచేకితానుండు మానధనుండు ద్రౌప
దేయు లజేయులు కేకయు లేవురు వేవుర పెట్టు యుయుత్సుండు బహుళ
మత్సరుండు ద్రోణవధంబ పనిగాఁ బుట్టినదృష్టద్యుమ్నుండు భుజసార
ద్యుమ్నుండు ఘటోత్కచుండు ఘనఘోరమూర్తి కృష్ణాశ్రితం బై నవృష్ణి
కుమారలోకం బలోకమాన్యం బన మిగిలిన బిరుదుతనంబునం బేర్చినయది

భీమగదాభీషణుం డైన భీమసేనుం డెవ్వరికి నలవిగాక యుండుఁ బాండవ
సేనం గావను గౌరవసైన్యంబు సమయింపను దాన చాలు నట్టిపరికర
మును గల దనుకొలంది గాదు కార్యవివేకశౌర్యైకధుర్యుండు ధర్మ
దేవతకొడుకు ధార్మికత్వ సత్యాది మహాగుణగరిష్ఠుండు యుధిష్ఠిరుం
డతని గెలువ దేవతలకు నశక్యంబు మటియు నొక్కవిశేషంబు నెప్పెద
నాకర్ణింపుము. 59

మ. యదువంశంబున లోకరక్షణపరుం డై పుట్టి వ్రేపల్లె ను
న్మదశాల్యంబు నటించి కంసముఖనానాదైత్యులం ద్రుంచి బ
ల్లిదుఁ డాయింద్రునిపారిజాత మిలకున్ లీలాగతిం దెచ్చి శి
ష్టదయాళుత్వము వూని యున్నహరి నిష్ఠం జెంది రప్పాండవుల్. 97

వ. కావున వారల గెలుచు టరిది యట్లుం గాక. 98

క. హరియాత్మ యర్జునున కా
హరి కర్జునుఁ డాత్మ హరియు నర్జునుఁడును నా
నిరువు రగుట క్రీడార్థం
బరయఁగ నది యొక్కవెలుఁగ యతులం బెందున్. 99

క. ఆవెలుఁగు గనువెలుంగు గ
దా వెలసినపుణ్యమూర్తి ధర్మసుతుం డే
లా వెఱచు రణమునకు నా
చే వచ్చెం గౌరపులకు జే చే మందున్. 100

వ. అని వెచ్చనూర్చి యూర కుండి వెండియు. 101

చ. గురుఁడును భీష్ముఁడుం గలనఁ గూలుదు రట్టె కిరీటి కింక నె
వ్వ రెదురు కారవఱుయ మవశ్యము నయ్యె వార్త లేమిగా
బురపురఁ బొక్కుచుఁ వినఁగ బుద్ధిఁ దలంచెద నైన ద్రోణసం
గరపరిపాటి యెల్ల వినఁగా వలతుఁ వివరించి చెప్పుమా. 102

తే అనిన సంజయుఁ డిట్లను నాంబికేయు
తోడ నేను దెల్లంబుగ ద్రోణసమర
మెఱి గి వచ్చితిఁ జెప్పెద నెల్లఁ దలియ
వినుము దిర మయి మాటలు వేయు నేల. 103

-: ద్రోణుఁడు దుర్యోధనునకు ధర్మరాజుం బట్టి యిచ్చునట్లు వరం బిచ్చుట :-

సం.- 7-11-1

వ. అట్లు సేనాధిపత్యంబు పూని కుంభసంభవుండు ముదితమనస్కుండై గార
వంబునం గౌరవేంద్రునకు నరేంద్రులు విన ని ట్లనియె. 104

క. నను భీష్మునిపిదప బలం
బున కెల్లను ముఖ్యఁ జేసి పూజించితి వీ
వినుతాచరణఫలంబును
గనువాఁడవు వరము గోరు కౌరవనాథా. 105

వ. అనిన విని యతండు కర్ణదుశ్శాసనాదిసుహృజ్జనంబులతో నాలోచనంబు
సేసి సవినయంబుగా గురున కి ట్లనియె. 103

క. వర మిచ్చెదేనిఁ గోరెదఁ
బరమహితము ధర్మపుత్త్రిఁ బ్రాణముతోడన్
దురమునఁ బట్టి భూజాభీ
కర కొనిరావలయు మత్సకాశంబునకున్. 107

వ. అని కోరుటయు భారద్వాజుండు నీకొడుకువదనం బవలోకించి. 108

చ. అకట యజాతశత్రుఁ డనునప్పలు కిప్పుడు నిక్క మయ్యె వా
నికిఁ గురునాథ యిట్టు లతనిం దెగఁ జూచుట గోర కాజిఁ బ
ట్టికొనుట గోరి తివ్విధము డెప్పర మెంతయు ని త్తె అంగుగో
ర్కికిఁ గత మేమి పాండవుల గెల్చి ధరన్ సగ మీఁ దలంచితే. 109

వ. నీదునిశ్చయం బెట్టిది యతనిం బట్టి తెచ్చిన నేమి నేయం గలవాఁడ వని
యడిగిన నమ్మనుజవరుం డుప్పొంగి తనమనంబున నున్నకార్యం
బాచార్యునకుం దక్కటిదొరలకుం దేటపడ ని ట్లనియె. 110

సీ. ఆధర్మసూనుఁ గయ్యంబునఁ జంపినఁ
గోపించి గాండీవి కురుబలంబు
సమయించు మన మోపి సర్వపాండవులను
జంపితి మేనిఁ బ్రచండచక్ర

ధారఁ గౌరవకోటితల లేటి రాజ్యంబు
గోవిందుఁ డీకున్నె గొంతి కయినఁ
గాన యుధిష్ఠిరుఁ గాయంబు నొంపక
తెచ్చి జూదం బాడు తెఱఁ గొనర్చి

తే. మగుడ నడవికి ననిచినఁ దగిలి యతని
తోడఁ దమ్ములుఁ బో నంతతోన యెల్ల
దొసఁగు మాలు నప్రతిహతదోర్విభూతిఁ
బెద్దకాల మే నేలుదుఁ బృథివి యెల్ల. 111

వ. అనిన విని కుటిలం బగు నతని యభిప్రాయంబునకు రోసి యస్త్రగురుం
డవ్వరంబునకు నేమేనియు నెడవెట్టి యిచ్చువాఁడుగా నూహించియొక్క
తెఱంగుఁ గాంచి యన్నరనాథున కిట్లనియె. 112

చ. నరుఁ డెడ సొచ్చెనేని విను నా కది దుష్కర మే నొకండనే
సురగణ మైన వ్రేలఁ గొని చూపఁగఁ జాలరు వాఁడు లేనిచోఁ
దిర మయి పోర నిల్చిన యుధిష్ఠిరు ద్రౌపదిపుట్టినింటివే
వురు వెఱఁగంది చూడ నలవుం జలముం జెడఁ బట్టి తెచ్చెదన్. 113

తే. అనుడు బాలిశు లై ననీతనయు లెల్ల
ధర్మజుఁడు పట్టువడునకాఁ దలఁచి రవుడు
పాండుసుతులకు మొగమోడకుండ గురుని
ప్రతిన యెల్లెడఁ జాటించె రాజరాజు. 114

వ. ఇట్లు శిబిరంబునను సేనాస్థానంబునను గలయ నాఘోషణంబు సేయిం
చినం జెలంగి సకలసైనికులును సింహనాదంబులు సేయ శంఖభేరీరవంబు
లుల్లసిల్లం గౌరవసైన్యంబు వొంగె నది యంతయుం గాంతేయాగ్ర
జుండు దనచారులచేత విని యనుజులం గూర్చి వినిపించి విచ్చు
నాలోకించి. 115

ఆ. గురునిప్రతిన వించె వెరవున లావునఁ
జేసి దీని బొంకు సేయవలయు

నెఱుఁగు నతఁడు నిన్ను నెడ వెట్టి పలికిన
వాఁడు గానఁ జెప్పవలసె నీకు. 116

క. నాయున్న చోట నెప్పుడుఁ
శాయక కనుగలిగి నిలిచి భండనము దగం
జేయంగవలయు నక్కఱ
నాయకుకోరికిఫలంబునకు విముఖముగన్. 117

-: అర్జునుండు ధర్మరాజుతో ద్రోణునిప్రతిజ్ఞకు వెఱవకుండునట్లు చెప్పుట :-

సం. 7-12-7

వ. అనుటయు నర్జునుం డతని కి ట్లనియె. 118

క. గురుని వధించుటయు భూ
వర నీ వని నొవ్వ నొండువలను సనుటయుం
బరికింప నొక్కరూ పవి
దురితంబులు వీనిఁ జేయుదునె యే నెందున్. 119

క. ద్రోణీవల్లభ విను మేఁ
బ్రాణముతో నుండ నిన్నుఁ బట్టికొనఁగ నా
ద్రోణునకు కాదు సగణ
స్థాణున కైనను వళంబె తలఁ కేమిటికిన్. 120

చ. అలవి యెఱుంగ కిమ్మెయి దురాళఁ దలంచిరి గాక ధార్తరా
ష్ట్రులు ద్రిజగంబులుం గొని పటుస్ఫురణం జనుదెంచి రేనియున్
బలవదరాతిపుంజమదభంజన నీ వని భంగపడ్డ నీ
యిల శకలంబు లై చెడదె యింకదె వారిధి నింగి గూలదే. 121

ఆ. వారితలఁపు వొసఁగ నేరదు పోరఁ బ
రాభవంబు మనకు రా దెఱుంగు
కలన నద్దురాత్మకులచేత నాతలం
పిట్టు లున్నయది నరేంద్రముఖ్య. 122

వ. అని పలికిన విని యుధిష్ఠిరుండు సంతుష్టాంతరంగుండై శంఖభేరీమృదంగాది సంగరమంగళతూర్యస్వనంబులు సెలంగ సకలసైన్యసమేతంబుగా వెడలి నడచి మొగంబున నెలమి నెలకొనం గ్రౌంచవ్యూహం బమర్చె నం దగ్ర భాగంబున. 123

మ. ధవళాశ్వంబులుఁ బూని కేతనకపింద్రస్ఫూర్తిమార్తాండమూ
ర్తి విడంబింపఁగఁ జక్రగాండివధరుల్ దేజోమయాకారవై
భవ మారం దనవై వెలుంగ నతిదీప్తం బైనతే రొప్పె శా
త్రవసంఘంబు మనంబునన్ భయము గూరం గాలచక్రాకృతిన్. 124

క. ఆరథముకెలన నుజ్జ్వల
ధీరోద్భటరేఖ మెఱసె ధృష్టద్యుమ్నా
దారస్యందన ముద్ధత
సారథికముఁ జారురంగచటులాశ్వము నై. 125

వ. మఱియు వృకోదరాది సోదరులను నభిమన్యు ప్రభృతికుమారులను పాంచాలపతి ప్రముఖబాంధవులను ధృష్టకేతుముఖ్యదండనాయకులను దక్కునుం గల పరివారంబును దగ నయ్యెయెడల బలుపును బొలుపును గలుగ నిలిపి యుధిష్ఠిరుం డమ్మోహరంబునడుమ నుదాత్తసన్నాహంబు నను గంభీరోత్సాహంబునను బొలిచి నిలిచె నంతకు మున్న యక్కడ. 126

క. మనవారును రణకౌతుక
జనితోద్యమతీవ్రు లగుచు శకటవ్యూహం
బొనరించిరి యొప్పును బెం
పును దర్పము నుల్లసిల్ల భూవరముఖ్యా. 127

వ. అందు వలపట సింధురాజకళింగపతిసంగతుం డయిన వికర్ణుండును నతనికి పాసట యై చటులహయబహుళం బగుబలంబులతో నక్కలన సౌబలుం డును డాపటఁ గృతవర్మవివింశతిచిత్రసేనసమేతుం డై దుశ్శాసనుండును నతనికిఁ బ్రాపై తత్పార్శ్వంబునఁ గాంభోజశకయవనమహీశ్వరులును నడుమం దిగర్తమద్రశిబిశూరసేనదేశాధీశపరివృతుండును గుంభసంభవ పురస్సరుండును నై కురువిభుండును నాముందట నంగజనపదచతురంగ

ప్రధానసేనాసముదీర్ణుం డై కర్ణుండును నిలిచిరి వెండియుం గలవార
లెడనెడం బన్ని రట్టియెడ. 128

తే. దర్పమున్నహాతేజు రాధాతనూజు
దిలక మై సైన్యముఖమునఁ బొలుచువాని
సైనికులు సూచి కడుసంతసమున నేచి
యెలుఁగు లడరంగఁ దమలోన నిట్టు లనిరి. 129

మ. అని రాధేయుఁడు పాండునందనులబాహాళ్ళక్తి మాయించు నీ
తని దేవావలి యైన మార్కొనునె దుర్దాంతుండు భీష్ముండు పో
రినయన్నాళ్లును బఱుపాతమున వారిం బట్టి పా లార్చెఁ గా
క నిజం బల్గ నితండు ధీరు లగు టింకం జెల్లునే వారికిన్. 130

వ. అని యుబ్బుచుండి రివ్విధంబున సన్నాహంబు సువిహితం బై నయనం
తరంబ. 131

చ. తగ మనసైన్యమున్ గురుఁ డుదగ్రగతిన్ నడపింపఁ జొచ్చుడున్
గగనతలంబు నెత్తురులుఁ గండలు నెమ్ములు నొక్కయుమ్మడిన్
మొగిళులు లేకయుం గురిసె మొత్తము లై పెనుగ్రద్ద లాడె బె
ట్టుగ వినిచెన్ శివారుతము డుల్లెఁ గడున్ వడి నుల్క లెల్లెడన్. 132

తే. అమ్మహోత్పాతములకు భయంబు గొనక
కౌరవులు శంఖములు గ్రమోయ భేరు లులియ
నగ్గలిక సేన నడపించి రంత సమద
గమనమున వారి సేనయుఁ గదియ నడచె. 133

వ. అప్పుడు. 134

క. నరుఁడును రాధేయుఁడు నొం
డొరువులతోఁ బెనఁగువేడ్క లుల్ల ంబులలో
గురువులు వాఱఁగ నిలిచిరి
యిరుదెఱఁగుల సైనికులకు నేడ్తెఱ మిగులన్. 135

తే. ఇట్టు లొండొంటిఁ గదియంగ నెలమి నడచి
బలము లొక్కింతసేపు నిశ్చలతఁ బొలిచె
మవ్వ మెసఁగువనంబుల మావు లెంత
యైనఁ జెలువార సొగసి యున్నట్ల పోలె. 136

క. తదనంతరంబ ద్రోణుం
డుదితార్కునిఁ గ్రేణిసేయు నుజ్జ్వలరథ మె
ల్లదిశలు వెలిఁగింపఁగ బె
ట్టిదముగ మును గవిసె మొన గడిమితోఁ గదియన్. 137

క. మనబలము గదియుబలువిడిఁ
గనుఁగొని యర్జునుఁడు దొలుతఁ గవియఁగఁ బేరు
బ్బునఁ దాఁకె వారిసైన్యము
వినువీథి నమర్త్యగణము వేడుకఁ జూడన్. 138

సీ. రథకరితురగోత్థ పృథివీపరాగంబు
దెసల నాకసమున దీటుకొనఁగ
బాణాదిహేతిసంపాతజాతము లగు
మంట లర్కాంశుల మరలఁ ద్రోవ
హస్తికపాలరథావయవములు భ
గ్నము లగురవము లుగ్రముగఁ జెలఁగ
వివిధసేనాంగాంగవిదళనంబునఁ గ్రమ్మి
రక్తపూరములు ఘోరంబు గాఁగఁ

తే. గలయ బెరసినపాండవకౌరవప్ర
చండసైన్యద్వయంబు నుద్దండసమర
గతులు వెక్కస మొనరించె ఖచరసాధ్య
సిద్ధులకు ననుబోంట్లకుఁ జెప్ప నేల. 139

వ. ఇవ్విధంబునం దొడంగి చెల్లు సంకులసమరంబునం దనకనకరథం బరుణ
తురంగంబుల చటులచిత్ర సంచారంబులం గొఱవి ద్రిప్పినతెఱంగున నే
దిక్కు సూచినం దాన యై పెక్కురథంబు లనుబుద్ధి పాండవ పాంచాల

యోధులకుఁ బుట్టునట్లుగా విహరించి వివిధవిశిఖనిచయంబులు నిగిడిం
చుచుఁ గుంభసంభవుండు. 140

క. కూల్చుచు గజములఁ నెత్తుటఁ
దేల్చుచుఁ దురగముల వీఁకఁ దేరులు మరలఁ
వెల్చుచుఁ గాల్బలములఁ బొరి
మాల్చుచు రౌద్రముగ మారిమసంగినభంగిన్. 141

వ. సంగరక్రీడ సలుపు నయ్యవసరంబున. 142

క. పాయవడు రథచయంబులు
సాయకహతిఁ జెదరుఁ బ్రళయ జలధర పటుగ
ర్జాయతతర్జనలీలఁ బ
లాయిత మగు పాండుసుతబలంబు నరేంద్రా. 143

క. పొదువుచు విచ్చుచు బలువిడి
నెదురుచుఁ బాఱుచును మఱి మహీభాగము గ్ర
క్కదలం గార్ముకవిద్యా
విదుఁ డగుగురుతోడఁ బోరె వివిధబలంబుల్. 144

-: ద్రోణుఁడు పాండవసైన్యంబుపై రేఁగి దివ్యాస్త్రంబులఁ జక్కి సూపుట :-

సం. 7-13-1

వ. అట్టి యెడ నాచార్యుండసమానశౌర్యంబును మాననీయదోస్సారంబును
దివ్యాస్త్రప్రభావంబును జూపినం గాంతేయసైన్యంబునందు. 145

సీ. తలుచుగాఁ దెగిపడ్డధవళచామరములు
డిండీరముల యొప్పుఁ బుండరీక
ములు మరాళంబులపొలుపును గరవాల
ములు మీనభంగియుఁ దలలు శిలల
చాడ్పును గేశముల్ శైవాలరేఖయు
మాంసంబు పంకసమానతయును

దాల్ప భటాశ్వమాతంగాంగభగ్నర
థముల తిట్టలు పులినములు గాఁగఁ

తే. ధీరవరకోటి ద్రెళ్ళిన వీరతతికి
సంత్రమము పుట్ట సంభ్రమోత్సాహలీల
నుబ్బి భూతభేతాళంబు లోలలాడ
నిట్టలం బగు నెత్తురుఱేరు వఱవె. 146

వ. అప్పుడు. 147

తే. గగనమధ్యంబునకు వచ్చి ఖరకరుండు
దేఱి చూడంగ రాక యుద్దీప్తుఁ డగుచు
నెట్లు వెలుఁగొందు ద్రోణుండు నట్ల వెలుఁగు
చున్నఁ గనుఁగొని ధర్మజుం డురవడించి. 148

వ. ధనంజయధృష్టద్యుమ్నుల నాలోకించి యమ్మహావీరు వారించుటకు
నియోగించిన. 149

శా. చంచత్తుంగతురంగసత్వరగతిస్ఫారీభవత్కేతనో
దంచద్దీప్తులు ప్రజ్వరిల్ల నతిసాంద్రం బై శరశ్రేణికా
సంచారంబు నితాంతఘోరముగ నాచార్యుఁ వడిం దాఁకె న
ప్పాంచాలక్షితిపాలనందనుఁడు శుంభద్వీర్యసంరంభుఁ డై. 150

వ. తదనంతరంబ. 151

క. నరుఁ డగ్గలికం దఱుముచుఁ
బురికొలిపిన గండు మిగిలి భూరిబలంబుల్
గురునిఁ బొదివె నప్పార్షతు
నరదమునకు మించి రభస మత్యుగ్రముగన్. 152

క. పొదువుటయుం గనుఁగవఁ గెం
పొదవఁగ మెయి వొంగి ద్రోణుఁ డున్మదలీలం

దదనీకములఁ గలంచుచు
ముదుకం డయ్యును గుమారమూ ర్తిం బొలిచెన్. 153

క. వినుమప్పుడు నిజశక్తుల
కనురూపము గాఁగ నిలిచి యద్దెస వీరుల్
వెనఁగిరి రథ్యంబులు నా
తనినూతుని మేను శోణితంబునఁ దోఁగన్. 154

క. గురుఁ డలిగి పెలుచ నడరినఁ
గరిఘోటకభటనికాయకాయముల సమి
ద్ధరణి వొలిచె నరుణపయో
ధరసంవృత మైనగగనతలము చెలువునన్. 155

క. అప్పుడు ధృష్టద్యుమ్నుఁడు
నిప్పు లురలుచూపు లడర నిశితాస్త్రములం
గప్పె గురునిఁ దత్సైన్యం
బొప్పరి తన బెట్టిదంపుటురవడిఁ దెరలన్. 156

క. ద్రోణుని శరములు నిలుపుచు
బాణవితతి సేనమీఁదఁ బరగించుచు గీ
ర్వాణనుతు లెసఁగ నతఁ డ
క్షీణోద్ధతి నట్లు సమరకేళి సలుపఁగన్. 157

క. ఏచినరథికవరులు ధను
రాచార్యునియిరుగెలంకులందుఁ దటీమినం
జూచి వడి సవ్యసాచి శ
రాచితదేహులుగఁ జేసె నందఱఁ గడిమిన్. 158

వ. ద్రోణుండు పదిబాణములు ద్రుపదసూనుమేనం గీలించినం దూలక యతం డతనిపై నిశితవిశిఖవర్షంబు గురిసె నయ్యిరువురశరనికరంబు లంబరంబుగప్పె నట్టియెడఁ బాండవాగ్రజపురోగము లగుదొరలు గండగి కుంభసంభవుదెసకుం దటీమిన మనవలనిఘనయోధవరులు వారిం దలపడి రందు శకుని సహదేవుం దాఁకి. 159

మ. తురగవ్రాతము నొంచి కేతువు వెసం ద్రుంపంగ నాతండు గ్రో
ధరయం బుగ్రము గాక యుండియును గాంధారేశు వితధ్వజున్
విరథున్ విస్ఫురితాస్త్రఘట్టితునిఁ గావింపన్ గదాభీలమూ
ర్తి రథం బుద్ధతి డిగ్గపాటి యతఁ డుర్విం గూల్చెఁ దత్సారథిన్. 160

క. సహదేవుండును గద గొని
మహి కెరఁగినయప్పు డొప్పె మనుజేశ్వర య
మ్మహితసుభటయుగము శిఖర
సహితమహాశైలయుగ్మసదృశాకృతి యైన్. 161

క. వింశతిశరముల నేసె వి
వింశతి ననిలజుఁ డతండు వీఁక నగుచుఁ ద్ర
వ్వాంశుధనుర్దండము రెం
డంశములుగ నేసె వెడఁదయమ్మునఁ బెలుచన్. 162

సీ. మనబల మార్చినఁ గినిసి భీముఁడు గద
నతనియశ్వంబుల నవనిఁ గూల్చె
భూరిశ్రవుఁడు పొలువారి ధృష్టద్యుమ్నుఁ
గప్పె నస్త్రముల శిఖండి యేచి
యాతని నిలునిలు మని తాఁకి శరవృష్టిఁ
బొదివె పిశాచముల్ పూనుతేరు
లెక్కి కపాలరెడు నెలువుచర్మపుఁ గత్త
శములతో ఖరనిస్వనములు సెలఁగ

తే. నసురవల్లభు లగు నలంబుసఘటోత్క
చులు సముద్ధతిఁ దొడరి మాయలు వొనర్చి
వేర్చి యొండొరు నొంచుచు బెనఁగి పెనఁగి
తెల్లముగఁ జూడఁ జూడ నదృశ్యు లైరి. 163

వ. అయ్యవసరంబున. 164

సీ. ఉత్తరదేవుండు లక్ష్మణుతోడ సమరంబు
సేసె నుగ్రంబుగఁ జేకితానుఁ
డనువిందుఁ దలపడి యద్భుతగతిఁ బోరె
శల్యుండు నవ్వుచు శరచయమున
నకులు నొంచినఁ గేతనము చాతపత్రంబు
వెసఁ ద్రుంచి యాతని విరథుఁ జేసి
శంఖంబు వూరించె శారద్వతునిమీఁద
ధృష్టకేతుఁడు సప్తతీవ్రదీప్త

తే. విశిఖములు నింప నతఁ డస్త్రవృష్టి వెల్లు
గురిసె పాత్యకి కృతవర్మయురము నార
సముల నొప్పించి డెబ్బదిసాయకంబు
లేయ డెబ్బది యేడమ్ము లేసె నతఁడు. 165

క. సేనాపతి యగుద్రుపద
క్ష్మానాథతనూభవుఁడు సుశర్మునిమర్మ
స్థానంబు నొంచె నాతఁ డ
దీనుం డై యతని జత్రుదేశం బేసెన్. 166

చ. బలమును దాను మత్స్యనరపాలుఁడు గర్ణునిఁ దాఁకి రెండు సే
నలు వినుతింప నుద్భటరణం బొనరించినఁ గంటికేవఁ గెం
పొలయఁగ నీతనూభవుల కుబ్బుగఁ దద్రథదంతిఘోటకం
బుల నుఱుమాడె నారథికపుంగవుఁ డంబరచారు లార్యఁగన్. 167

క. వేడుకమై దలపడి పో
రాడిరి ద్రుపదభగదత్తు లస్త్రబలము శౌ
ర్యాడంబరమును నెలుఁగులుఁ
జూడను వినఁ జిత్రములుగ శుంభద్భంగిన్. 168

సీ. పౌరవుం డభిమన్యు బలువిడిఁ దాఁకి బా
ణాసారమున ముంప నత్తఁడు గినిసి

యతని ధనుఃకేతనాతపత్రంబులు
ద్రుంచి యేనింటఁ దత్తురగములను
సారథి నొప్పించి శరము లేడిట స్రుక్కఁ
జేసి దర్పంబున శిరము ద్రుంచు
టకు భల్ల మరిఁ బోయుటయుఁ గృతవర్మ రెం
డమ్ముల విల్లు నయ్యమ్ము దునిమెఁ

తే. బలుకయును వాలుఁ గొని నరుపట్టి గవిసి
పౌరవునిరథ్యముల నేలపాలు సేసి
యుటికి సూతునిఁ బడఁ దన్ని యురగవిభునిఁ
బట్టు గరుడునిక్రియఁ దల వట్టి కొనియె. 169

వ. ఆలోన సైంధవుండు సంభ్రమంబున శాతకృపాణచర్మంబులు గొని
రథంబు డిగ్గ నుటికి రయంబున నెయిది యదల్చినం గని జనకద్వేషి
యగునతనివలనిరోషం బగ్గలింప నా పురందరపౌత్రుండు పౌరవుని విడిచి
యద్దెసకు లంఘించి కవిసె నప్పుడు. 170

తే. వికటవిస్ఫురదసిచర్మవివిధచిత్ర
గతులు చూపఱయెడఁద కద్భుత మొనర్ప
నార్జునియు సింధురాజుఁ బఱాభిరామ
సింహశార్దూలగతి విలసిల్లి రధిప. 171

వ. అట్టియెడ. 172

క. అటిముటి ప్రేసినఁ బలకం
గఱచినసైంధవునియలుఁగు గని నరసుతుఁ డే
ప్రెలు ముటిసిన నది రూపటి
విఱుగుటయును వెస నతఁడు వెనుకకు విటిగెన్. 173

క. విటిగినచో నిలువక వెఱ
నుటికెం దనరథము మీఁది కోడితి పోపో
నుటికి యని పలికి నుఱుముగ
నటికెం దఱ్ఱెన కార్తనందనుఁడు వడిన్. 174

క. తెరలిన సైంధవుఁ గని నృప
వరులుపలువు రొక్కఁ బెట్ట వాసవిసుతుపై
నురవడిఁ దఱిమిరి మద్రే
శ్వరుఁడు గదిసి దీప్తశక్తి వైచెం బెలుచన్. 175

క. ఉరగాంగన నలిఁ బట్టెడు
గరుడునిక్రియశక్తి పట్టి క్రమ్మఱ వైచెన్
నరసుతుఁడు శల్యసూతుని
బొరివోవఁగ నార్చెఁ బాండుపుత్రబలంబుల్. 176

వ. అయ్యవసరంబున విరాటుండునుద్రుపదుండును ధృష్టకేతుండును యుధిష్ఠి
రుండును సాత్యకియును గేకయపతులును భీమసేనుండును ధృష్టద్యుమ్నుం
డును శిఖండియుం గవలును ద్రౌపదేయులును సౌభద్రుం బొగడునెలుం
గులు సింహనాదంబులు నింగిముట్ట నతనికి నుల్లాసంబును నీకొడుకులకు
రోసంబును జనియింప నతనిం బరివేష్ఠించిన తద్విజయంబు సైరింపక
కూడుకొని నీకొడుకు లతనిపైఁ బటుశరంబులు గురియ నక్కుమార
సంతతికి సంతసంబుగా శల్యుండు గదగొని యభిమన్యుని కభిముఖుండై
కవిసె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 177

తే. ఎక్కచెక్కటి పెనఁగిన నింతవట్టు
పెనఁకువలు నిట్టు లేచునే పృథివి నింక
జనము లీకురుపాండవసంగరంబు
సెప్పికొండ్రు మనంబు లచ్చెరువు నొంద. 178

క. అనిసొంపు వినియు నాకుం
దనివి సనదు శల్యపార్థతనయులసమరం
బునతెఱఁగు సెప్పు మేర్పడ
ననవుడు సూతసుతుఁ డిట్టు లనుఁ బతితోడన్. 179

-: భీమసేనశల్యుల గదాయుద్ధము :-

సం. 7_14-4.

ఉ. అమ్మెయి సూతుఁ డీల్గుటయు నగ్గలికన్ గద వుచ్చికొంచు రౌ
ద్రమ్మున వచ్చుశల్యుఁ గని తానును జండగదావిలాసనో
గ్రమ్మగ లీల మార్కొనియె ర మ్మిట రమ్మనుచున్ సమస్తసై
న్యమ్ములుఁ బిచ్చలింపఁగ సురాధిపపౌత్రుఁడు దీప్తగాత్రుఁ డై. 180

ఉ. అంతకు భీమసేనుఁడు రయం బెసఁగం గద నెద్ది పట్టి య
యత్యంతబలంబు మైఁ బిఱిఁది కాతనిఁ ద్రోచి కనద్గదాపరి
భ్రాంతి వెలుంగ నిల్చినఁ దిరం బయి శల్యుఁ డుదాత్తరేఖఁ గా
లాంతకదీప్తమూర్తి యగునాతనిఁ దాఁకె బలంబు లార్వఁగన్. 181

వ. అట్టియెడ. 182

క. ఇతనికి నితండ యితనికి
నితఁడ యెదురుఁ గాక యెరుల కీయిరువురయు
ద్ధతి కెదుర వశమే యను వా
క్తతియును దూర్యస్వనములు గడుఁ బెల్లెసఁగెన్. 183

వ. ఇట్లు దలపడి శల్యసమీరనందనులు మండలప్రచారంబులను విచిత్రగదా
ప్రసారణంబులమ మెఱయుచు. 184

మ. గద లన్యోన్యసమాగతిన్ మిడుఁగుఱుల్ ప్రగ్గ్రంగ సారించుచుం
గదియం బాయఁగ వ్రేటు దప్ప నుసులంగా నేర్పు లంగంబులం
దొదవన్ ఘోరపరస్పరప్రహతు లత్యుగ్రంబుగా నెత్తురుల్
సెదరింపం బదశబ్దహుంకృతులు దిక్సీమంబులన్ దాఁటఁగన్. 185

క. పోరెడునప్పుడు లావుమ
వీరోద్రేకంబుఁ జలము వెరవును సరి యై
మారుతియు మద్రపతియు ను
దారగతుల మెఱసి రమరతతి వినుతింపన్. 186

వ. ఇటు పెద్దయుం బ్రొద్దు పెనంగి. 187

క. అటిమిటి నొండొరు ప్రేసిన
నెఱకులు దాఁకుటయు నొచ్చి నేల కొఱగె బి
ట్టటి యాసుభటద్వితయము
వెఱచఱచి బలద్వయంబు వెగడందంగన్. 188

వ. అయ్యవసరంబున. 189

క. కృతవర్ముఁడు మద్రమహీ
పతి గ్రక్కున గ్రుచ్చియెత్తి పాయంగొని యు
ద్ధతివాయఁ జనియె మారుత
సుతుఁ డాలోఁ దెలిసి లేచి శోభిల్లెఁ గడున్. 190

క. గద పారించుచు జయమునఁ
బొదలునతనిఁ జూచి నీదుపుత్త్రులు గోపం
బొదవ నడరి రుద్భటగతి
మదవత్కరిచటులరథసమాజంబులతోన్. 191

వ. ఇట్లడరి వివిధాస్త్రశస్త్రంబు లేయుచుం బొదివిన. 192

మ కవలుం దానును నేచి యుద్ధురగతిం గాంతేయముఖ్యుండు వీ
రవరానీకము వీఁకఁ గూడికొని సంరంభంబు శోభిల్లఁ గా
రవసంఘంబుఁ గలంచినన్ వెఱిగి దర్పం బేది నీసేన య
బ్దవితానంబు మహాసమీరణనిరస్తం బైన చందంబునన్. 193

వ. అంత నపరాహ్ణం బయ్యె నప్పుడు శంఖభేరీమృదంగాదితూర్యస్వనంబులు
సెలంగ సింహనాదంబులం భేర్చిన పాండవసేనం జూచి వృషసేనుండు
రోషానేకభీషణుం డై మార్కొని మార్గణనికరంబులు నిగిడించిన. 194

మ. కరిగాత్రంబుల ఘోటకాంగకములం గప్పెన్ సమిద్భూమి య
చ్చెరు వై యుండఁగ రథ్యమాతరథికశ్రేణీవపుఃఖండముల్
దొరఁగెం దుత్తుము రయ్యెఁ గాల్బలము లస్తోకప్రవాహంబు లై
పరఁగెన్ రక్తనదుల్ పిశాచకుల మంభఃకేలిలోలంబుగన్. 195

తే. కర్ణనందనుఁ డిట్లత్యుదీర్ణభంగిఁ
పాండురాజుతనూజుబలము నెల్లఁ
గనుపుగొట్టంగఁ జొచ్చినఁ గినిసి నకులు
నాత్మజుండు శతానీకుఁ డతనిఁ దాఁకి. 196

క. వాలమ్ములు పది మేనం
గీలించిన నాతఁ డతనికేతనము ధరం
గూలిచి చాపముఁ ద్రుంచిన
నాలోనన ద్రౌపదేయు లందఱుఁ బెలుచన్. 197

వ. తోడంబుట్టువునకుం దలకడచి వివిధవిశిఖంబుల వృషసేనుం గప్పిన నశ్వత్థామ ప్రముఖం బై కదిసి కౌరవానీకంబు శతానీకునిం దత్సోదరుల నసేకక్రూరాస్త్రనిచయావృతులం జేసినం గని కౌంతేయాగ్రజుండు గడంగి కేకయమాత్స్యపాంచాలప్రభృతిబలంబుతో నురవడించిన సురాసురసంగ్రామసదృశసమరం బయ్యె నిందు భీమకర్ణకృపద్రోణద్రౌణి ధృష్టద్యుమ్న విరాటులు ప్రతాపదీపితు లై మార్తాండుండు సప్త మూర్తులు దాల్చి ధరణి విహరించినట్లు వెలింగిరి కొండొక సేపునకుఁ బాండవసేనాసాగరసంరంభంబు సహింపఁజాలక మనమొన దెరలి మరలినం జూచి యాచార్యుండు గోపాటోపంబును బటువిక్రమంబును నావేశింప నీసై నికుల నిలునిలు మని యదల్చి తూణీరంబు బిగియించి గుణంబు సారించి సారథితో నిట్లనియె. 198

సీ. చలమేది కౌరవసైన్యముల్ వాపెడు
ధర్మనందనునియుద్దండవృత్తిఁ
గంపె యీతనిఁ దాఁకి గర్వంబు మాన్పక
నిలిచిన నిమ్మాఁక నిలుచు నెట్లు
ధర్మజభీమసాత్యకిమాత్స్యపాంచాల
తత్తనూజులు నాకుఁ దరమె క్రీడి
చాపంబు వెరవు నాచూపినయదిగాదె
విను మట్లు గాకయుఁ దనువు దాఁచు

తే. సమయమే యిది సంభృతోత్సాహలీల
జయముఁ గీర్తియుఁ గోరి యస్ఖలితభంగిఁ
దేరు నడుపుము చేతులతీఁట వోవ
నడరి రథికజనంబు వేఁటాడవలయు. 199

-: ద్రోణాచార్యులు ధర్మరాజుతో యుద్ధంబు సేయుట :-

సం. 7-19-19

చ. అన విని మేను వెంచి రయ మారఁగ సూతుఁడు దేరు వోవ ని
చ్చినఁ గని వారిసైన్యములు చెచ్చెర ధర్మజు మించి త్రోవఁ బే
ర్చిసభుజసంపదం గడఁగి సింధురలీలఁ దెరల్చి తాఁకె న
మ్మనుజవిభున్ గురుండు పటుపూర్ణసంపిహితాంబరంబుగన్. 200

క. తాఁకినఁ బొగడం దగియెడు
వీఁకం బరి ద్రోణు బాణవృతుఁ జేయ నతం
డాఁకగొనక యతనిధనువు
ద్రేఁకనిభల్లమునఁ ద్రుంచి వెస డగ్గటియెన్. 201

వ. ఇట్లుద్ధతుం డై యగ్గురుండు పొంగినజలనిధియుం బోలెం గవిసిన ధర్మ
నందను చక్రరక్షకుం డగుసుకుమారుండు చెలియలికట్ట తెఱంగున
నిలువరించి నిశితశరం బతని యురంబున నాఁటించిన నప్పాంచాలవరుం
బ్రళంసించు నెలుంగులు సెలంగఁ బాండవబలంబులు వేర్చి యార్చిన. 202

క. పెనుగాలిఁ బెఱుగు కార్చి
చ్చునుబోలెం బొదలి గురుఁడు సుకుమారునిఁ గాం
చనపుంఖశరజ్వాలా
వినిపాతితుఁ జేసి తరిమి విభునిం గదిసెన్. 203

వ. అప్పుడు పాండవయోధు లొండొరుల మీటి యుధిష్ఠిరుముందటికి వచ్చి
యాచార్యుం బొదివిన నతండు నలికేఁగి. 204

సీ. నకులుని సైదుసాయకముల స్రుక్కించి
సహదేవు నేడింట సాధుఁ జేసి

నవవిశిఖముల మాత్స్యవరేణ్యు నడఁగించి
యేనింట సాత్యకియేపు మాపి
ద్రౌపదేయుల శరత్రయములఁ గలఁచి విం
శతి నుత్తమౌజుని చలము మాన్చి
పంద్రెండుపంద్రెడు పటుమార్గణంబులఁ
బాండవాగ్రజుని శిఖండి నొంచి

తే. మఱియు మార్కొన్నరథికుల మదము నెఱచి
మెఱుఁగుఁదూపు లా ధర్మజు మీఁద నిగుడ
నడర నటిమి యుగంధరుఁ డడ్డపడిన
నవ్వి యవ్విభుఁ దెగటార్చె నారసమున. 205

వ. అట్టియెడఁ గేకయపతులును బాంచాలనాథుండును దదీయజ్ఞాతు లగు
సింహసేనవ్యాఘ్రదత్తులు లోనైనయోధు లనేకు లాచార్యుం బొదివి
శౌర్యబాహువీర్యంబులు నెఱపి రందు సింహసేనుండును వ్యాఘ్రదత్తుం
డును నెట్టన నానాస్త్రంబుల నొప్పించిన నాధనుర్ధరగురుండు. 206

తే. కన్నుఁగనఁ గెంపు గదురంగఁ గౌరవులకు
జిత్త మలరంగ నావ్యాఘ్రదత్త సింహ
సేన మస్తకములు రెండు శితశరములఁ
గుండలంబులతో నేలఁ గూల నేసి. 207

క. తక్కటి రథికుల నెల్లను
జిక్కువడం జేసి పురుషసింహుండు మదం
బెక్కి యుధిష్ఠిరు బొదివెడు
నెక్కుడు తమకమున గదిసె నేడ్తెఱ మెఱయన్. 208

వ. అయ్యవసరంబున నాసైన్యంబులజనంబులు. 209

క. అదె పట్టు వడియె ధర్మజుఁ
డదయుం డగుద్రోణుచేత నక్కట నేఁ డు
న్మదుఁ డై సుయోధనుఁడు దం
డిడి దలిర్పఁగ నేఁగు గరిపురికిఁ గొని యెలమిన్. 210

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

వ. అనుచు సంభ్రమాకులచిత్తు లగుచు నున్నం

మ. ధరణీభాగము గ్రక్కునం గదల రథ్యవ్రాతచంచ్చ
స్ఫురణం బొప్పఁగ బాణజాలము నభంబుం గప్ప నత్యంతని
ష్ఠురసంతర్జనఘోషభీషణమహాటోపంబు దిగ్గంతు లా
తురతం బొందఁగఁ జేరవచ్చి వడిఁ బార్థుం డగ్గురుం దాఁకినన్. 212

వ. కారవయోధవరు లొక్కపెట్ట భారద్వాజునకు బాసట యై సన్నైన్యం
బుగా సవ్యసాచిం బొదివిన నవ్వీరుండు ఘోరాకారుం డయి గాండీవ
చండనిస్వనంబు లొండొండ నిగుట నిశితసాయకపరంపరలు గురిసి కపా
లోపలంబును మేదోమాంసపంకంబును నస్థిచూర్ణసికతంబును నగు శోణిత
నదీప్రకరంబును బఱపెనంత గభస్తిమంతుం డస్తశై లాంతరితుం డయినఁ
బార్థబాణాంధకారంబునకుఁ దోడు సంధ్యాసంతసమంబు గవిసినం గురు
సైనికులకుఁ దమవారలు నెదిరివార లని నిరూపింప నశక్యం బగుటయు
ద్రోణదుర్యోధనులు సమరంబు సాలించి వాహినులఁ దివియించినం
దిరంబై ధనంజయుండును జయతూర్యస్వనంబులును శాంచాలకేకయాది
బంధుమిత్ర ప్రశంసావచనంబులును వీనులం బొలయఁ దనబలంబుల
మరల్చి ధర్మనందనుం గొలిచి చనియె నిత్తెఱంగున రెండుసేనలు దమ
తమ విడిదలల కరిగి యథోచిత వ్యాపారంబుల నుండి నాఁటిరాత్రి సనిన
మఱునాఁడు. 213

క. రేపకడ యుభయబలములు
నేపును నెలమియును నెసకమెసఁగ వెడలి యా
టోపంబున రణసన్నా
హోపక్రమలీల మెఱయ నుజ్జ్వలభంగిన్. 214

వ. ఉన్న సమయంబున లజ్జావిషాదంబులు మొగంబునం దోఁప ద్రోణుండు
దుర్యోధనున కిట్లనియె. 215

మ. నరవర మున్న చెప్పితి రణంబున నర్జునుఁ డొద్దనున్న నె
వ్వరికిని ధర్మసూనుఁ బొదువంగ నశక్య మొకండు పార్థు ను

ద్దురుఁ డయి నేల వాపికొని దోర్బల మొప్పఁగఁ బోవఁ జాలినన్
వెరవునఁ బట్టెదం బరులు వేవురు మార్కొనినం గలంచెదన్. 216

ద్రోణాచార్యుల రెండవనాటి యుద్ధము

సం. 7-16-3

ఆ. నరుఁడు లేనిచోట ననుఁ గని వెన్నిచ్చి
పాఱకున్నఁ బట్టువడియెఁ గాఁగఁ
దలఁపు ధర్మపుత్రి ధరణీశ పాఱుట
గలిగెనేని నంతకంచె మేలు. 217

వ. అనిన విని సుశర్మ దుర్యోధనున కిట్లనియె. 218

క. ఆనరుఁ డెప్పుడు మము నవ
మానించుచు ననికిఁ జేసి మనుజేశ్వర కో
పానలము సంతతము మా
మానసములఁ బొదువ నతని మార్కొనుకడఁకన్. 219

వ. తమకించుచుందుము నీకు బాస యిచ్చి పెద్దకాలం బయ్యె నేఁడు రణ భూమియందు నర్జునుం డొండెఁ ద్రిగర్తు లొండెం గావలయు నే మతనిఁ బెద్దకయ్యంబులోనం బాసికొని పోవుట నీచిత్తంబునకు వచ్చున కాదె యనవుడు నతనితమ్ములు సత్యవ్రతుండును సత్యకర్ముండును సత్యవర్ముం డును నిబ్భంగిన పలికిరి వారలపక్షం బైనరథికవర్గంబు నిత్తెఱంగున నియ్యకొని యుల్లసిల్లె నిమ్మెయిం ద్రిగర్తులు పదివేవురు దొరలు గడంగినం గని తుండి కేరళమాళవ శిలింధ్రమగధమచ్ఛల్లికాది దేశాధీశు లును బంధుమిత్రసహితంబుగా నివ్విధంబున వారితోడివా రై పంతం బులు వలికి యుబ్బునం బొంగి రిట్లప్పరుసున నగణ్యరథికో త్తము లత్స హించి కృతస్నాను లై యగ్గులం బూజించి తత్సన్నిధి సర్వయోధులు నాకర్ణింప నందఱు ని ట్లనిరి. 220

సీ. అర్జునుఁ జంపుదు మతని కోడితిమేని
గోవధంబును వనితావధంబు

బ్రహ్మవధంబును బరదారగమనంబు
బ్రహ్మస్వహరణంబుఁ బరధనాప
హరణంబు గురుజనత్యాగంబు శరణాగ
తారక్షణము నన్యకాంతరతియు
మద్యపానము నర్థి మానవవైముఖ్య
మును గృహదాహంబు జనుల నెట్టి
ఆ. గతులఁ బుచ్చు నట్టిగతులు వాటిలు నక్కి
రీటికోలుతలకు నోట లేక
దురము సేసి తగినతుది గన్న పుణ్యాత్మ
కలితగతుల మేలు గలుగు మాకు. 221

వ. అని సంశాపంబులు పలికి సంశప్తకు లనేకరథికముఖ్యులు బహుళచతు
రంగబలపరివృతు లై కురురాజు సంతసిల్ల నుల్లాసంబునం జనిరి గురుం
డును గరుడవ్యూహంబు సమకట్టి దానికిఁ జంచువై తాను నిలిచె దుర్యో
ధనుండును దమ్ములుం దలయును గృపకృతవర్మలు గన్నులును సింహా
ఖీరశూరసేనకేకయప్రముఖులు మెడయును బాహ్లికభూరిశ్రవస్సోమద త్త
శలశల్యులు వలపలిపెక్కయు నశ్వత్థామ సుదక్షిణ విందానువిందులు
డాపలి పెక్కయు శకునిపౌండ్రకళింగాంబష్ఠమాగధులు వెన్నును నానా
జనపద సేనాసమన్వితుం డై సూతపుత్రుడు పుచ్ఛంబును సైంధవాది
వివిధదేశాధీశులు నెడనెడం గలయన్ బెరసి యొడలిపొలుపులు బలుపును
నై నిలువ నియోగించిన నమ్మోహగంబు మహోపవనసముద్ధూతసాగరా
కారం బై యుత్సాహనృత్యఁబుసేయు చందంబునం జూడనొప్పె నందు
మధ్యమప్రదేశంబున భగదత్తుండు గజారూఢుండై యుదయాచలంబు
పైఁ బొలుచు భానుండునుంబోలెఁ దేజరిల్లుచు నుండె నంత నక్కడం
ద్రిగర్తాదులు పాండవసేన దక్షిణదిక్కునకుం జని సమరంబునకు సవ్య
సాచిం దొలంగం బిలుచుటయు నన్నరశార్దూలుం డన్నతో నిట్లనియె.

చ. తటిమి సుశర్మ దమ్ములును దానును నాజికి నన్నుఁ బిల్వ నే
నెఱుఁగనియట్టు లుండు టిది యే పురుషార్థము వారి నెల్ల నే
డ్తె అ నుఱుమాడఁ బంపుము కడిందిగఁ జూడకు నీకు నేమియుం
గఱగొఱ గాదు పోమి గడుఁగష్టము నాకు నుదాత్తమానసా. 223

వ. అనుటయు నయ్యుధిష్ఠిరుండు. 224

తే. గురునిబలశౌర్యములు నెఱుంగుదుము మనకు
నతనిపూనికి బొంకు సేయంగ వలయు
దీని కెయ్యది కార్యంబు దాని నీవు
బుది నుచితంబుగాఁ దలపోయు మనుడు. 225

వ. ధనంజయుం డతని కిట్లనియె. 226

చ. పిలిచినఁ బోవకుండు టిది బీదతనం బగుఁ గాన నేర్పుగాఁ
దలఁపదు లోక మే నరివధం బొనరింపఁగ నెట్లుఁ బోయెదం
జలము బలంబు ధైర్యమును శౌర్యమునుం గలవాఁడు వీఁడు నేఁ
డలముఁడు గుంభసంభవుని నాఁగు భవత్పరిరక్షణార్థి యై. 227

వ. అని పాంచాలవరుం డగు సత్యజిత్తుం జూపి. 228

క. ఇతఁ డున్నయంత సేపును
మతి నేమియు వెఱవ వరదు మార్తురచేత
హతుఁ డయ్యెనేని నిలుచుట
చతురత గా దనికిఁ దొలఁగి చనవలయు నృపా. 229

అర్జునుఁడు ధర్మజుచే ననుజ్ఞాతుం డై సంశప్తకులపైఁ బోవుట

సం. 7-16-44

తే. అనిన నొడఁబడి యట్ల కా కనుఁడు నన్న
రేంద్రునకు భక్తి మ్రొక్కి సురేంద్రపుత్రుఁ
డతనిచేత దీవన గొని యవ్విరోధు
లున్న దెస కేఁగె సంతోష ముత్కటముగ. 230

వ. ఇట్లు ధర్మజునియొద్ద వాసి విజయుండు చనుటకు నుబ్బిన మనసైన్యం
బులం గనుగొని యమ్మహీపతి ధృష్టద్యుమ్నుతోఁ గౌరవుల గరుడ
వ్యూహంబుగా మోహరించిననారు దీనికి నీవుం దగ మండలార్ధవ్యూహం
బు సమకట్టు మని పనిచిన నతం డట్ల చేసె నివ్విధంబున నుభయవ్యూహం

బులఁను గాఢసన్నాహంబులై శంఖభేరీ ప్రముఖ తూర్యస్వనంబులు
నెలంగ నదువానకాలఁబునం బొంగిన గంగాయమునలుం బోలె
నొండొంటిం దార్కొనుసమయంబున నయ్యజాతశత్రుండు ద్రుపదపుత్రు
నాలోకించి గురుం జూపి. 231

క. నేఁ డీబ్రాహ్మణుచేతం
బోఁడిమి నెడి యేను జిక్కి పోవక యుండన్
వేఁడిమి మెఱయుశరంబుల
వాఁడిమిసొం పెల్ల జూడవలయుం జుమ్మీ. 232

క. అనుడు నతఁడు నవ్వుచు ని
ట్లను నే నాఁగంగ ద్రోణుఁ డని నినుఁ గదియం
జనువాఁడె యింత యేటికి
ననునీతఁడు గెలువ లేఁడు నమ్ము మధీశా. 233

వ. అని పలికి పారావతవర్ణాశ్వవర్ణనీయరథుం డగునయ్యతిరథుండు గుంభ
సంభవునకు సమ్ముఖంబుగా నడచుటయు నాధృష్టద్యుమ్ను దర్శ
నంబు దనకు నరిష్టం బగుటయు నగ్గురుం డొక్కింత విన్న నై యతని
దిక్కు దేఱిచూడంజాలక క్రీడించి పాంచాలబలంబుపై నిశితవిశిఖంబులు
వరగించుచుం బాయపడ నడరె నంత నక్కడ. 234

సీ. క్రీడి యాఁకొని యున్న కేసరి హరిణచ
యముమీదఁ జనునట్టు లాత్రిగర్త
వరులపై నరుగంగ వా రటము న్నర్ధ
చంద్రాకృతిగ నొడ్డు సంఘటించి
కొని యుండి యాతనిఁ గని ప్రీతి నార్పులు
బొబ్బలుఁ జెలఁగంగఁ బొంకుటయును
జూఱుచు నాసవ్యసాచి మందస్మితుఁ
డై కృష్ణుతోడ ని ట్లనియెఁ జూడు

ఆ. మెక్కు డైనరవము నెసకంపుటుబ్బునఁ
బొదలుచున్నవారు మదము కతన

నెదిరిఁ దమ్ము నించుకేనియు నెఱుఁగరు
వీరు క్రొవ్వి చావ వేఁడి రకట. 235

వ. అని మఱియును. 236

క. తగు సంతసింపఁ గుజనుల
కగపడనివిశిష్టగతికి నస్మద్దివ్యా
ఖగములచేఁ బోఁ గనుటను
విగతభయత్వంబు సమరవిధి కొప్పుఁ గదా. 237

వ. అనుచుం జేర నడచి దేవదత్తంబు పూరించిన. 238

ఉ. ఆనినదంబు సాంద్రముగ నాకస మంతయు నిండఁ బర్వుడున్
మానసముల్ గలంగి యభిమానము ధైర్యముఁ దూలి విద్విష
త్సేన నితాంతనిశ్చలతఁ జిత్ర సమర్పితమూర్తి యో యనం
గా నులి వేది యుండియును గ్రమ్మఱఁ దేఱె రవంబు మీఱఁగన్. 239

వ. ఇట్లు దెలివొంది యొండొరులం బురికొలిపికొని సంశప్తస లొక్కఁ బెట్ట
ఫల్గునుపయిం బటుశరపరంపరలు గురిసి రతండు దవ్వుదవ్వులఁ బడియేను
వేలరథంబులవారిం గూల్చినం బెలుచ నబ్బలంబు లడరి. 240

క. శరము లొకఁ డొకఁడు పదిపది
పరగింపఁగ మూఁట మూఁటఁ బార్థుఁడు నొంచెన్
సరి నై దై దేయఁగ సి
న్నరుఁ డందఱు రెంటరెంట నలి నొప్పించెన్. 241

వ. అట్టియెడ సుభాహుండు గ్రీడికరీటంబు దశవిశిఖంబుల నేయ నతం డతని
పై ననేకశరంబులు పరగించిన సుశర్ముండును సురథుండును సుధన్వుం
డును భాసట యై యప్పార్థుం దాఁకిన. 242

ఆ. వారికేతనములు వడిఁ ద్రుంచి యవ్వీరుఁ
డాసుధన్వహయశరాసనముల

తునియ లవనిమీఁదఁ దొరగించి తన్మస్త
కంబుఁ దునిమె తేరుగముల కుటికి. 243

క. ఱువే యుద్భటరథములఁ
బొరిగొనుటయుఁ బెఱబలంబు పురికొనక వెఱం
దెరలుచు గుంపులు గట్టుచుఁ
గురుపతిసైన్యంబుపొంతకుం జనుచుండెన్. 244

వ. ఇట్లు భయభ్రాంతు లైన సైనికులం గనుంగొని సుశర్మ యిట్లనియెఁ.

క. వెఱవకుఁ డిట మరలుఁడు ము
న్నెఱుఁగరె యర్జునునిఁ గురుమహీపతికడ నే
డ్తెఱఁ బలికినపంతంబులు
మఱతురె నో రెద్ది రిత్త మరలిన మనకున్. 246

వ. అని బరవసంబు సేసిన నా సైనికులు గోత్తల సేసి రప్పుడు నారాయణ
గోపాలు రెక్కడెక్కడ యని వారిం గూడి కడంగిన నిస్సాణాదితూర్య
రావంబులు సెలంగుటయు వాసవి వాసుదేవు నాలోకించి, 247

చ. ఒడలను బ్రాణముల్ గలుగ నూరక యుండుదురే భ్రితగర్వ వి
ప్పుడ నుఱుమాడి పోద మటు వోవఁగనిమ్ము రథమ్ము నావుడుం
గడువెస నాధనంజయుని కాంక్షిత మెక్కడ నక్క డెల్ల నె
క్కుడు ముద మొప్పఁ దేరు రథికోటులపైఁబఱవెన్ ముకుందుఁడున్. 248

క. విమలాంబుదములు పూనిన
విమానమో నాఁగ మెఱసె వెలిమావులవే
గముసొంపున నయ్యురదం
బమరేంద్రునిలీలఁ బొలిచె నతనిసుతుండున్. 249

వ. ఇట్లు మండలప్రచారగతప్రత్యాగతాది వివిధగతులం దేరు సంచరింపం
జేయుచు నిలింపకోటికిం గన్నులపండువు సేయం బుండరీకాక్షుం గమం
గొని నారాయణగోపాలురు గుపితాత్ము లై యర్జునదుర్యోధనులు
ద్వారకానగరంబునకుం బోయిననాఁడు కృష్ణతోడి సరిగా దుర్యోధనుఁడు

దమ్మ్మఁ గోరికొనినవాఁ డగుటం జేసి యీసునం బేర్చి యన్నరనారా
యణుల మేనుల నానాస్త్రంబులు నినిచిన నరుండు దేవద త్తంబు పూరించి
యవష్టంభంబునం ద్వష్ట యిచ్చినమహాస్త్రంబు ప్రయోగించినం దత్ప్ర
భావంబున. 250

క. గాండీవిచంద మయి వా
రొండొరులకుఁ దోఁచి యొకరు లొకరుల నానా
చండాస్త్రశస్త్రసముదయ
ఖండితులుగఁ జేసి పడిరి కలనం గలయన్. 251

వ. ఇమ్మెయిఁ గృతార్థం బయినదివ్యాస్త్రంబు పదంపడి శాంతం బగుటయు
హతశేషులు వోక పొదివి రథరథ్యకేతుసహితంబుగా సవ్యసాచి నాభిల
శరజాలసంవృతుం జేసిన. 252

క. ఆపార్థుఁడు కోపానల
దీపితుఁ డై విశిఖశిఖలతీవ్రనిహతి న
త్తూపులగమి నేర్చి జమని
ప్రోపు గుడువఁ బుచ్చె వారిఁ బురువంశనిధీ. 253

వ. ఇవ్విధంబున విజృంభించి యట్టహాసంబు సేయుటయుం దుండిమగధకేరళ
మచ్చిల్లికాదు లడరి సాయకనికాయంబులం గప్పిన. 254

క. నానాస్త్రంబుల నాతఁడు
పీనుఁగువెంటలుగఁ జేయఁ బిఱుసనక మహా
సేనలు దోడ్తో డగ్గలి
యానరుపైఁ బెల్లు గురిసె నమ్మ్మలవానల్. 255

క. కరితురగరథపదాతులు
బెరసి కదిసి చుట్టుముట్టి భీషణహేతి
స్ఫురణ మెఱయఁ జేరిన న
చ్చెరువుగ విజయుండు సించి చెండాడె వడిన్. 256

వ. సంశప్తకులు మఱియును. 257

క. పెరయొగలగతిఁ గవియుచుఁ
బొరిఁబొరిఁ గడుఁదురులపగిదిఁ బొదువుచు నెరకై
వెరవునఁ గాకులుఁ గ్రోఁతులుఁ
బరువడిఁ జీకాకుపఱుచుభంగి నలఁచుచున్. 258

వ. పెనంగి రందుఁ గొందరు వీరావేశంబున. 259

-: సంశప్తకు లందఱు నొక్కపెట్టు యర్జునరథంబుపైఁ బడుట :-

సం. 7-18-20

క. అరదంబులు మొదలగు ను
ద్ధురవాహనకోటి డిగ్గి దుర్దాంతగతిం
దురగంబుల పై వారిపై
నరుపై సూడుకొనఁ బడిరి నలి నార్పులతోన్. 260

వ. ఇత్తెఱంగునం జేయిగా లార్పనుం జూడ్కి వఱపను రాకుండునట్లుగా
గుంపులు గొనం బైపయిఁ దొరంగినం గృష్ణు లగపడిరి తెగిరి మడిసిరి
మ్రగ్గి రనుమాటలతోఁ దద్సైన్యంబుల సింహానాదంబులుఁ దూర్యనినం
బులుఁ జెలంగె నప్పుడు సెమర్చి చేడ్పడి వసుదేవనందనుండు. 261

ఆ. ఎచట నున్నవాఁడ వే మైతి ప్రాణానఁ
గలవె యేను నిన్నుఁ గాన కునికిఁ
దలఁకుచున్న వాఁడ ధైర్యధౌరేయ నీ
యెలుఁగు సూపవే సురేంద్రతనయ. 262

వ. అనిన విన యతండు ముకుందునిమానుషభావం బూహించుచు నుచ్ఛ్వా
హంబు వాటించి. 263

క. అనిలాస్త్రంబు ప్రయోగిం
చిన సంశప్తకులు దెసలఁ జెదరి చొరువు చా

డ్పునఁ దూలఁగ బహువిధశర
వినిహతి బడలువడఁ జేసె వెన్నుఁడు మెచ్చన్. 264

క. శిరము లురంబులు గరములు
చరణంబులు రూపు మాయ శకలము లై సం
గరధరఁ దొరఁగిరి యోధులు
గరితురగ రథాస్త్రశస్త్రఖండంబులతోన్. 265

వ. అట్లు గసిమసంగి కిరీటి కల్పాంతపురాంతకుండునుం బోలె భారిసమరు
చుండ వెండియు వెఱచఱవక తటిమి పెనంగునబ్బలంబు లతని బాణపరం
పరల బలితంపుఁ బరపునం జేసి. 266

ఆ. కూలురూపుఁ దన్నికొనియెడురూపును
నొఱలురూపు నేల కొఱగురూపుఁ
బొరలురూపు నయ్యె నరవాజిగజములు
ప్రథనభూమి ఘోరభంగిఁ గాఁగ. 267

వ. ఇవ్విధంబున నసమసమరతత్పరు లై తనవలన నేమఱి యామఱందియు
భావయు నట్లుండ నిక్కడ ధర్మజుండు పురికొల్ప నుదగ్రసైన్యంబులు
దలంకఁ దటిమె నప్పుడు నీకొడుకు దుర్ముఖుం డతనికిఁ బ్రియంబుగా
ధృష్టద్యుమ్నుం దలపడినం గురుపాంచాలకుమారవర్గంబు లగ్గలికం గవిసి
పోరె నట్టియెడ. 268

చ. గురుఁ డనుతీవ్రమారుతము కో ల్తల కోర్వక ధర్మపుత్రబం
ధురబలవారిదోత్కరము దూలుడు నాతఁ డడల్చి వీరసుం
దరముగఁ జేయి వీచిన నుదగ్రగతిం బురికొన్నఁ గౌరవ
స్ఫురణము మద్భటం బగుడు సూర్యుని ఱ్మిం గె ధరాపరాగముల్. 269

వ. ఇబ్భంగి నుభయసైనికులును గలయఁ బెరసిన మణిభూషణకిరణజాలంబుల
కతంబున ధూళికృతంబు లగుతిమిరంబుల గెలిచి పోరుచుండ ధారాళ
శక్తసిక్తం బై యారజఃపటలం బడంగుటయు. 270

క. ఇరువాఁగును దాఁక్కొని వి
ప్పురణ మెరయ నాయుధముల పొగ లేనిఖల్
దరతరమ యొగయఁ బోరఁగ
ధరఁ జతురంగములు నద్భుతంబుగఁ గెడసెన్. 271

క. కరిఘటలు దురగములదళ
మరదంబులమొ త్త మనక యడరి వడిం గా
ల్వురు ప్రమ్గఁ జేయుచును ప్ర
గ్గిరి విస్మయ మొలయఁ జూచు ఖేచరతతికిన్. 272

ఉ. తేరులయొప్పు ప్రమోదుపడఁ దేకువ లేనిపదాతికోటి ను
గ్గై రుధిరంబులో మునుఁగ నానినయేనికపిండు పఱుముల్
ఘోరము గాఁగ ప్రెవ్వి వెసఁ గూలుకులాద్రులఁ బోలు నాశ్వికుల్
వీరవినోదముల్ విలుపువేడుక సొంపునఁ గూడి యొక్కినన్. 273

చ. నిలిచినరూపు డొల్లి ధరణిం బడి యున్న శరీర మింత లిం
తలు శకలంబు లై నెఱయ దందడిమూఁక గలంగ నొంటి గుం
పులు పటివోవ ర క్తజలపూరము రొంపులు ధూళిగా రథం
బులు రభసంబునం బఱపి పోరిరి యోధులు ప్రోధదీప్తు లై. 274

క. కొమ్మల ప్రగుమ్మియుఁ బాదత
లమ్ములఁ జమరియును గరములం బఱపటి యై
యి మ్మెడలఁగఁ దిగిచియు నర
దమ్ముల నేనుఁగులు వీటతాటము సేసెన్. 275

క. తురగమున నరుని ప్రేయుచుఁ
గరిదంతము వెటికి యన్యకరి వై చుచు ను
ద్ధురరథము చదలఁ ద్రిప్పుచుఁ
గరులు వినోదంబు సేసెఁ గనుఁగొను ప్రజకున్. 276

వ. ఒక్కొక్కచోట. 277

చ. మెఱుఁగులు గర్జితంబులును మిక్కిలిసోనయుఁ గల్గుమేఘము
లిఱిగొన నొప్పు నాకసములీల రణక్షితి సూడఁ బొల్పగుం
దఱి చగుభూషణద్యుతివితానము పర్వ గజవ్రజంబు వె
ల్లొఱలుచు నెత్తురుల్ దొరఁగుచుండ నొగిం బడి యున్కి నత్తఱిన్.

ఆ. అశ్వసుభటతతుల యంగఖండంబులు
రుధిరకర్దమమున బ్రుంగి యున్న
వెల్లు చూడ రౌద్రవీభత్సకరుణభ
యానకైక హేతు వయ్యె నధిప. 279

వ. అట్టిసమయంబున నారోహకులు వడినం దెరలం బాఱువారణహాయంబు
లును వాహనంబులు నిహతంబు లయిన వెడవెడ మెలంగు వివిధయోధు
లును రుధిరమాంసమ స్తిష్కమయ మహాపంకంబునం గలయ మునింగి
యుం గాళులు వెఱుక రాకుండియు గొరిజదిగంబడియును రథకరిహోట
కంబులు సంచరింప నేర కునికి వెడంగు వడుచుం బెనంగు కడిందిమగ
లును రక్తాంబుతురగావర్తకరిగిరికలితం బై నసమరాంగణసాగరంబు
నానావిధవాహనయానపాత్రగతులం దటీయం జొచ్చి తమయట్టివారు
గొందఱు మునింగినను వెండియు విజయధనవాంఛం జేసి వెఱవక
వర్తించు వీరవ్యవహారులు నయి యెయ్యది సూచిన నెత్తుటం గెం పెక్కు
సైనికు లుక్కునం బొంపిరివోవుచున్న సంకులసంగ్రామంబునం జెక్కు
సెమర్పక దర్పంబునం జెలంగుచు ద్రోణుం డెలుంగు సూపి కడంగి.

క. కరియూథనాథుఁ బొదువం
ద్వరితోద్ధతి యానదుర్నివారం బై కే
సరి సనియెడుపగిది యుధి
ష్ఠిరుదెసకుం జనియె నతనిసేన దలంకన్. 281

క. అతికోలాహలవికల
స్థితి యగుతనబలము మిగిలి ధీరత్వమహో
న్నతుఁ డగునతండు విశిఖ
వ్రతతి వఱపె గురుపై నరాతులు వొగడన్. 282

ద్రోణాచార్యుచేత సత్యజిత్తు సచ్చుట

సం. 7-20-1

చ. కని ద్రుపదాన్వయోత్తముఁ డకంపితశౌర్యుఁడు సత్యవిక్రముం
డనుపమధైర్యధుర్యుఁడు మహాబలదీప్తుఁడు సత్యజిత్తు ద్రో
ణుని వెసఁ దాఁకి తత్తనువు నొవ్వ దశోగ్రశరంబు లేసి సూ
తునిమెయిఁ గ్రుచ్చెఁ బేర్చి పదితూపులు ధర్మజుఁ డుల్లసిల్లఁగన్. 283

ఆ. గురుఁడు సత్యజిత్తు కోదండదండంబు
దునుముటయును వేఱుధనువు వుచ్చి
కొని యుదాత్తరేఖఁ గ్రూరభల్లంబులు
ముప్పదింట నతనిఁ గప్పె నతఁడు. 284

వ. తదవసరంబున సత్యజిత్తుం గూడికొని. 285

క. వృకుఁ డనుపాంచాలకుమా
రకుఁ డఱువదితూపులం గరం బరుదుగ న
స్త్రకళాచార్యుం బొదివిన
వికాసముం బొందెఁ జాండవేయబలఁబుల్. 286

చ. ఘనతరకోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల సత్యజి
త్తనువు వృకాంగముఁ విశిఖధారల ముంచె గురుండు వార లా
తనివడి కోర్చి మై గలయఁ దాఁకఁగ సారథియు బ్రహింగ వా
హనములు బీఱువోవ సిడ మల్లల నాడఁగ నేసి రుద్ధతిన్. 287

ఆ. సత్యజిత్తుమేన సాయకదశకంబు
నాటి కుంభజుండు నగుచు విల్లు
దునుమ నొండువింట ద్రోణుని నొప్పించె
నతఁడు వృకుఁడుఁ బెలుచ నడరి యేసె 288

క. కినిసి వెస సత్యజిత్తుని
ధనువు నటికి గురుఁడు వృకునితల దునియఁగ నా

తనివాయములు సారథియును
మును డొల్లఁగ నాఱుబాణములు బి ట్టేసెన్. 289

ఆ. అన్యచాపవాస్తుఁ డై సత్యజిత్తుసం
రంభజృంభణమునఁ గుంభజన్ముఁ
దలర నేయుటయు నతండు గెంపారెడు
నాననంబుతోడ నవుడు గఱచి. 290

ఉ. ఖండము లై పడం ధనువు గ్రక్కున నేయుడు సత్యజిత్తు వి
ల్లుండు గొనం గొనం దునియ నుద్ధతి నేయుచుఁ బెక్కువిండు లు
ద్దండత నుగ్గు సేసి భుజదర్పధురంధరుఁ డీతఁ డింత ద
క్కం డని యర్ధచంద్రవిశిఖప్రహతిం దల డొల్ల నేసినన్. 291

శ. సాహంకారుం డగుగురు
బాహుబలంబునకు నులికి పాఱఁ దొలంగెఁ
వాహములఁ దోలుకొని యు
త్సాహంబుఁ జలంబు నెడల ధర్మజుఁ డధిపా. 292

-: ద్రోణాచార్యునిచేత సూర్యదత్తుఁడు సచ్చుట :-

నం. 7-20-20

సీ. ఆతని వెనుకొన నాచార్యునకు నడ్డ
పడి వారిమొన లెల్లఁ గడగ నొక్క
పెట్ట ద్రోచిన దూదితిట్టలపైఁ ద్రాఁకు
నగ్గిచందంబున ద్రుగ్గఁ జేయు
నగ్గురుఁ డాఁకి మాత్స్యానుజుఁ డాఱుదూ
పుల నొంచి యార్చిన నలిగి యతని
తలకుండలములతో నిలఁబడ నతఁ డేసె
ధరణినాయక సూర్యదత్తుఁ డిట్లు

ఆ. వడినఁ జూచి మత్స్యబలకోటి విచ్చినఁ
జేదిమగధకేకయాదిసేన
లెల్ల జెదరఁ దలరఁ దల్లడపడఁ గల
గుండుకొనఁగఁ జేసెఁ గుంభజుండు. 293

క. మెఱుమ ధనుర్దండము గుణ
ముఱుమఁగ విశిఖతతి దొరుఁగ నొక్కటఁ దఱి చై
వఱువ రుధిరంపుఁగాలువ
లటిముటి ఘనభుజుఁడు ద్రోణుఁ డడరె నరేంద్రా. 294

క. వీరాస్థిశర్కరాఘన
భేరీమండూకకవచపృథులోర్మిరథ
స్థిరావర్తగజమకర
ఘోరమహిమ రక్తనదులకుం దగియెఁ నృపా. 295

వ. ఇవ్విధంబునం బాండవాగ్రజుం బట్టికొన నప్పళించి తఱుము నమ్మహావీరు మార్కొని యుధామన్యుండును నుత్తమౌజుండును వసుదానుండును శిఖండియును నై దైదుశరంబు లేసిరి సాత్యకిక్షత్రధర్మ్ములు వరుసన నూటయిరువదింటఁ బదింటం గప్పి రయ్యుధిష్ఠిరుండును మరలి బాణశత త్రయ ప్రయోగతీవ్రు లగుధృష్టద్యుమ్నచేకితానుల మున్నిడికొని పొంగి తానును బండ్రింట నొప్పించె నప్పు డాభారద్వాజుని మఱియునుం బలువురు పాండవపక్షయోధవీరులు వొదివినం గని నీమన్నించురాజులు రాజకుమారులు నతనికి బాసట యై కవిసి రతండు వసుదాను వసుధం గూల్చి జేము జముకడ కనిచి యుధామన్యుని నుత్తమౌజుని శిఖండిని సాత్యకిని బెక్కమ్ము లెమ్ములం గీలించి తన్నుం గదిసినం గని యయ్య జాతశత్రుండు వెండియుఁ గైతవంబున రణంబు దక్కి తొలంగం బాఱిన

క. గురుదృఢసేనుఁడు దాఁకిన
హరిసారథి కేతురథశరాసనశక్తో

తక్కరములతోడ నతండును
దొరఁగించెఁ దదీయతనువు దునియలు ధరణిన్. 297

వ. ఇత్తెఱంగునం దునిమి తఱుమునతనిదోర్విలాసంబు దుస్సహం బగుటయుం
బాండవబలంబులు దెరలినం గురుసైనికులు నలుగడలకు నెగచి రట్లు
విజృంభించినకుంభసంభవు నెదురొక్కని వార్ధక్యమేమియుఁ జిత్రసేనుండును
సేనాబిందుండును సువర్చసుండును ధృష్టద్యుమ్నుండును జేకితానుండును
శిఖండియు సాత్యకియును సుమిత్రుండును సాయకజాలంబులు నిగిడించిన.

తే. అందఱకు నన్నిరూపులై యతఁడు వోరి
యాసుమిత్త్రునిఁ గూల్చిన నతనిఁ గేక
యులును మాత్స్యపాంచాలురు నొక్కపెట్ట
కవిసి విసిరి తచ్ఛరాఘాతభీతి. 299

వ. ధృష్టద్యుమ్న సాత్యకిసేనాబిందుప్రముఖరథికవరులను వసమఱి యుండి
రనిన విని ధృతరాష్ట్రుం డచ్చెరు వడి యిట్లు పేర్చినయాచార్యకార్య
భుజవీర్యంబులు సైరింప నక్కడ నెవ్వరు లే రైరి గదే యనుటయు
సంజయుం డది సెప్పెద నాకర్ణింపు మని యిట్లను నట్లు గలంగినకాం
తేయసేనంగనుంగొని కలకలనవ్యూచఁ గురువిభుండు గర్ణునితో నిట్లనియె.

క పెనుగాలిని వెసఁ గూలిన
వనముక్రియం బడినపాండవబలముఁ గంటే
విను మింక నెన్నఁడును మొగ
కొన రియోడిచనువారు గురుకోత్తలకున్. 301

చ పవనతనూజుఁ గంటె నిజపార్శ్వములం దనవారు లేక కా
రవులు మహోగ్రభంగి నడరం గడుదైన్యముఁ బొంది యున్నవాఁ
డవిరళదివ్యమార్గణదురాసము ద్రోణులఁ జూచి వీఁడు రా
జ్యవిభవకాంక్ష యెల్లఁ దెగటాఁటఁగ బాఁపెడు నట్లు సూడుమీ. 302

వ. అనిన విని కర్ణుం డతని కిట్లనియె. 303

ఉ. భీముఁడు నట్టివాఁడె యరిబీషణవిక్రముఁ డస్మదీయసం
గ్రామజయంబు ప్రాణములు గల్గఁగ సైఁచునె పాండవేయులు
ద్దామబలాఢ్యు లాహవము దక్కుదురే యది గాక వారు నీ
చే మును పడ్డపాట్లు దమచిత్తములన్ మఱవంగ నేర్తురే. 304

చ. వినుము తదీయయోధులును వీరగుణాఢ్యులు భీము మున్నుగాఁ
గొని గురుఁ డాఁక కుండుదురె కూడుద మీతఁడు నొవ్వకుండఁగా
మనమును నీతనిన్ బలసమగ్రుల మై యటు గాక యోడి రం
చునికి ప్రమాద మేను మొగమోడక చెప్పితిఁ గౌరవేశ్వరా. 305

వ. అని పలుకునంతకుం గూడుకొని. 306

సీ. హంసగౌరము లగుహయములు నమృతాంశు
కేతువు మెఱయ నజాతరిపుఁడు
రురునిభాశ్వంబులు హరికేతనంబును
బ్రస్ఫురితములుగఁ బవననుతుఁడు
శుకవర్ణహరులు ప్రస్తుతశరభధ్వజం
బును నొప్ప సహదేవపూర్వజుండు
నంబుదచ్ఛాయరథ్యములు శుండాలప
తాకయు శోభిల్లఁ దదనుజుండు

తే. గడఁగి తమతమసిడములు గ్రాల ద్రుపద
మాత్స్యసాత్యకి ముఖయోధమండలములు
దారుణాటోపవిక్రమోత్సాహలీలఁ
దోడు నడవంగ నడరిరి ద్రోణుమీఁద. 307

వ. ఇట్లు పాండవబలంబులు జలధరంబులు శైలంబు గప్పుకరణిం గుంభసం
భవుం బొదివిన దృష్టిపథం బవరుద్ధం బగుటయు నతండు దెగియె నను
దిగులు మనవారికిం బుట్టె నట్టియెడ నీకొడుకు గడంగి సేనలకుం జేయి
వీచి యందు ముంగలి యై నడచువడముడిం దాఁకినం దమకించి సాత్య
కిని గృతవర్మయు క్షత్త్రిధర్ముని సైంధవుండును యుయుత్సుని సుబా
హుండును నకులుని దుశ్శాసనుండును సహదేవునిఁ జిత్రవర్ముండును ధర్మ

నందను శల్యుండును ద్రుపదుని శాఖ్లికుండును విరాటుని విందానువిం
దులును శ్రుతికీర్తిని వివింశతియు శ్రుతసేనుని సాల్వుండును శ్రుతసో
మునిఁ జిత్రసేనుండును శతానీకుని శ్రుతవర్మయుఁ బ్రతివింధ్యుని నళ్వ
స్థామయు సౌభద్రుని లక్ష్మణుండును శిఖండిని వికర్ణుండును గుంతిభోజుని
దుర్ముఖుండును గేకయపంచకంబును గర్ణుండును గాశీశ్వరుని జయుం
డును శాండ్యుని జయత్సేనుండును ధృష్టద్యుమ్నపుత్రుల బృహద్ధనుర్జయ
మిత్త్రిలును వార్ధక్షేమిని కృపాచార్యుండును మణిమంతుని భూరిశ్రవుం
డును ఘటోత్కచుని నలంబుసుండును దలపడి రెన్నం గొలఁది గాదు
గాని మఱియు ననేకుల మార్కొని రిబ్భంగి భారద్వాజునిం బరిమార్పను
గావను బూని యక్కడి యిక్కడివీరు లుక్కు మిగిలి యొండొరులకేతనం
బులు గూల్చియు ఘోటకంబులప్రాణంబులఁ బీల్చియు సారథుల రూపు
మాపియు నరదంబులు పటీయలు వాపియు నాతపత్రచామరంబుల
బడలు వటీచియుఁ జాపంబులు విటీచియుఁ గత్తళంబులతునియలు ధర
దొరగించియు నెత్తురు లురలించియు నిత్తెఱంగున ఘోరసంగ్రామంబు
సేయుచుండ మధ్యాహ్నం బయ్యె నప్పుడు దన్నుం గవిసినధృష్టద్యుమ్ను
నమ్మల నవలీలం గుదియించి యగ్గురుండు వెండియు గొందఱం జిక్కు
వటీచె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 808

క. వీ రిచట నివ్విధంబునఁ
బోరఁగ నర్జునునితోడఁ బోక పెనఁగున
వ్వీరులు సంశప్తకు లె
ల్లిరొకొ యాతనిపరాక్రమాతిశయమునన్. 809

చ. అనవుడు నాతఁ డిట్టు లను నవ్విభుతో నది వెండి చెప్పెదఁ
వినుము నరేంద్ర యట్టియెడ వీరరసస్ఫురణంబునన్ భవ
త్తనయుఁడు గంధసింధురవితానముపై నడరించి భీమసే
నునిఁ గినియించె నాతఁడు గనుంగవ నిప్పులు రాలుచుండఁగన్. 810

క. శరజాలమహావాత
స్ఫురణంబున నుగ్రదంతిభూరిఘటాబం

ధురవారివాహపటలము

విరియించుచు బెట్టు గవిసి విభు నొప్పించెన్. 311

వ అట్లు కురురాజు నొచ్చిన నడ్డంబు సొచ్చి. 312

శా. వంగాధీశ్వరుఁ డేనుఁగుం గొలిపి గర్వస్ఫూర్తి దీర్ఘాస్త్రవి
ద్ధాంగుం జేసె మరుత్తనూజు నతఁ డుద్యత్రోక్తుఁ డై వానిమా
తంగంబుం బడ నేసి వాఁ డొఱగుచోఁ దన్మస్తకం బుర్వి డొ
ల్లం గేలీవిధ మొప్ప నేయ బల మెల్లం బెల్లగిల్లెన్ వడిన్, 313

వ. ఆసమయంబున. 314

భగదత్తుఁడు సుప్రతీకముఁ బఱపి పాండవసైన్యంబులం గలంచుట

సం. 7-25-19

క. దానవజయ మింద్రున కె
ద్దానివలనఁ గలిగె మున్ను దానోగ్రము న
య్యేనుగు భగదత్తుఁడు పవ
మానతనయు డెసకుఁ గొలిపె మద మెలరారన్. 315

వ. ఇట్లు మనసైన్యంబు దైన్యంబు వాయం గాలుపుటయు నగ్గజంబు. 316

సీ. కినుకమై నిగిడిన కనుగవ మెఱుఁగుల
గముల ముందటఁ గెంపు గడలు కొనఁగఁ
జెవులు ద్రెమ్మొగ్గించి పూఁచినరౌద్రతర రేఖ
వినువీథిఁ జూపఱు వేడ్కఁ బెనుప
గండునఁ జాఁగినతొండంబు లయసమ
వర్తి దండములీలఁ బట్టువఱుపఁ
గడుబెట్టిదపుటురవడిఁ బదన్యాసమి
లాస్థలి గ్రక్కదలంగఁ జేయ

ఆ. ననిలపుత్రుడెసకు నడరినఁ గని ధర్మ
తనయుసేన జనులు దల్లడిల్ల
చంపెఁ జంపె భీమసామజం బనియెడు
నులివు గలయఁ జెలఁగఁ గలఁగి రధిప. 317

318

వ. తదవసరంబున యుధిష్ఠిరుండు.

క. అలుకొందుమనముతోఁ దన
బలముం బురికొలిపి పొదివి భగదత్తుని న
మ్ములఁ గప్పె నతఁడు వానిఁ
విలసిలుమహోకుంశమున విరియ జడియుచున్. 319

క. గజముఁ గొలిపి యాదిక్కున
గజఘోటకభటనికాయకాయములు రథ
వ్రజములుఁ బొడిపొడిగా న
క్కజముగ విహరించె బాహుగర్వస్ఫూర్తిన్. 320

321

వ. అప్పు డాలోకించి.

చ. అలిగి దశార్ణభూరమణుఁ డాతనిఁ దాఁకినఁ జూడ నొప్పె ఱె
క్కలుగలపర్వతద్వయము కైవడి వారల దంతియుగ్మ మి
ట్టల మగువీఁకఁ దక్కరిఁ బడం బొడిచెఁ వడి సుప్రతీక ము
త్తలపడువానిఁ జంపె భగదత్తుఁడు తోమరసప్తకంబునన్. 322

ఆ. చంపి విక్రమంబు సొంపారఁ బాండవ
బలము బడలు వడఁగ భద్రదంతిఁ
జటులగతులఁ బఱుప సాత్యకి యడ్డంబు
నడచి యేసె దొడ్డనారసమున. 323

చ. కరిపతి జిష్ణునం దిరిగి క్రమ్మఱ నూల్కొని వృష్టివీరు ను
ద్ధురరథ ముద్ధతిం బెనఁచి తొండమునఁ వెస నెత్తి వీచి వై
చె రయముమై నతం డిలకుఁ జిత్రముగా నెడ దాఁటి పోయెఁ జె
చ్చెర గజ మొండుమైఁ గవిసి చిందఱవందఱ సేసె మూఁకలన్, 324

క. సారథి తురంగముల మెలు
పారంగాఁ దఱుమి తెచ్చి యవికల మగునా
తే రల్లఁ దేర సాత్యకి
ధీరము వొలి వోవకుండఁ బ్రియమున నెక్కెన్. 325

బెదరక యభిమన్యునితే
రొదవిన నది యెక్కి యాతఁ డుద్ధతి నేసెన్. 328

క. నరతనయప్రముఖరథిక
వరులు నిభముమీఁద నేయువాలమ్ములు ని
ష్ఠురగతి శరదభ్రముపైఁ
బరగుతరణికిరణచయము పగిదిం బొలిచెన్. 329

క. రభసంబునఁ ద్రాగ్జ్యోతిష
విభుఁడు గరిం గొలుపుటయును వెస నది యరివీ
రభయంకరముగ వారల
ప్రభ సెడ నరదములు వైచెఁ బలుదెసలఁ బడన్. 330

ఆ. ఇట్లు భీమసేనునేపు నర్జునసుత
ప్రముఖు లై నయలఘురథికవరుల
జృంభణంబుఁ జెడినఁ జేడ్పడి చెడి పాఱఁ
జొచ్చెఁ బాండురాజసుతులసేన. 331

క. నలి భగదత్తుఁడు గదుపుల
వెలుచుపసులవానియట్ల విలసద్గతి న
బ్బలము నెగువ ధూళియు నా
కులసంరావంబు గగనకుహరము నిండెన్. 332

క. అని చెప్పి సంజయుఁడు గురు
జననాయక యవుడు సవ్యసాచిరణము ది
క్కునఁ జిత్తం బిడి యడిగితి
విను మయ్యోధవరుతెఱఁగు విస్పష్టముగాన్. 333

వ. అనవుడు నాంబికేయుం డాకర్ణనవాంఛ మిగుల నది సెప్పు మనుటయు
నాతనికి నాసూతనందనుం డిట్లనియె. 334

అర్జునుఁడు భగదత్తునిదెస రథంబు దోలు మని కృష్ణునితోఁ జెప్పుట

సం. 7-26-1

క. అంతకు మును భగదత్తుని
దంతి యసమసమరకేళిఁ దాఁ గని హరితోఁ
గుంతీసుతుఁ డిట్లను మన
మెంతయు వెస బలములోని కేఁగఁగవలయున్. 335

వ. అది యెట్లంచేని. 336

చ. బిరుదు జితక్రమంబు బలభేదనశాలి మహాస్త్రశస్త్రపా
తరయము నైఁప నోపు భగదత్తునియేనుఁగు దానికొ ల్తలం
దిరుగక పోర నెవ్వరికిఁ దీఱదు నీవును నేను లేనిచో
భర మగు నేఁడు రాజునకుఁ బావనికిం దలఁ కొందెడున్ మదిన్. 337

ఆ. అనిన నట్లకాక యని శారి యరదంబు
ద్రిప్పి యాత్మసేనదిక్కు వోవ
నిచ్చటయును వెనుక నెయిది సంశప్తకు
లార్చి వేర్చి కురిసి రస్త్రసమితి. 338

వ. ఇట్లు చతుర్దశసహస్రరథికముఖ్యులు బెట్టు మట్టిన. 339

క. బలములఁ గావఁగఁ జనుటయు
నలవు మెఱయ మగిడి వీరి నడఁగించుటయున్
వలయుపనులయం దిప్పుడు
దలఁకొని యెద్దానిఁ జేయఁ దగవో నాకున్. 340

వ. అని వితర్కించి వివ్వచ్చుండు సంశప్తకవధంబ యుచితంబుగా నిశ్చ
యించి మరలి గాండీవగుణధ్వనమేదురరోదసీకుహరుండును దేవదత్త
ధ్వానవిదళితదళదిభాసందోహుండును నై దివ్యబాణంబులు పరగించినం
గేతనాతపత్రచామరవ్యంజనంబులును భేరీశంఖకాహళమృదంగంబులును
యుగాక్షరథాంగకూబరంబులుమ దంతకుండాలకుంభాకుళదండంబులును

దనుత్రాణకంకట మస్తకచ్ఛేదంబులును మకుటకేయూరహారకంకణాం
గుళీయకంబులును శిరఃకరవక్షఃకుక్షికటిచరణంబులును దునియలుం బటీ
యలుం దుమ్ములం బొళ్లు నై రాలినన్నెల ఘోరంబును నభిరా
మంబు నై యుండె సర్వభూతంబులును బీభత్సం బ్రళంసించెఁ గంసారి
విస్మయప్రమదమగ్నమానసుం డయి కిరీటిం గరతలంబున నప్పళించి
యగ్గించె నివ్విధంబున నవ్వీరరథికులం బిలుకుమార్చి వేర్చి రథాంగపాణిం
జూచి రథం బింక రయంబున నక్కడకు నడపు మనుటయు. 341

ఆ. ఆతఁ డట్ల చేయ నరవాయి గొనక సు
శర్మ దాను ననుజచయముఁ బెలుచ
నెయిది పార్థపార్థ యిట్లు వోఁదగునె యే
మనికిఁ బిలువఁ బిలువ ననిన నతఁడు. 342

క. పిలిచిన మరలమి దగ ద
బ్బలములఁ గాచుటయు వలయుపని యైనది నీ
వలసినవిధంబు సేసెదఁ
దలఁకొను మొకతెఱఁగు దైత్యదర్పధ్వంసీ. 343

చ. అనుచు మురారిఁ జూచుటయు నాతఁడు దేరు మరల్చ మోమునం
గినుక మునుంగ న వ్వ్యాలయఁ గ్రీడి త్రిగర్తుని చాపదండ కే
తనములు ద్రుంచి పైపడినతమ్ముల నంతకుప్రోలి కన్చి యా
తని నవలీల నొంచిన నతండు వెసం బడి మూర్ఛ వోవుడున్. 344

వ. మగిడి యట నిరూపించి నారాయణు నుద్దేశించి. 345

సీ. పాఱెడుమనసేన పరగెడుఁ బెంధూళి
నభము గోలాహలక్షుభిత మయ్యె
భగదత్తకుండాల మెగచుచు నున్నది
పఱపుము వెస దానిపై రథంబు
నావుఁడు నతఁడు మహావేగమున రథ్య
ములఁ దోలఁగ గిరిటి యలవుఁ జలము

మెఱయంగ నీమొన మెఱుఁగువాలమ్ముల
నఱుము సేయుచు సింహనాదమునకుఁ

తే. క్రాపు లై దేవదత్తంబురవము గుణము
రావమును దిక్తటంబుల వ్రయ్యఁ జేయ
వచ్చి వివ్వచ్చుఁ డడ్డంబు సొచ్చె వీఁకఁ
జండచేష్టితోద్దండవేదండమునకు. 346

క. అనిన విని ధృతరాష్ట్రుం డి
ట్లను సంజయుతోడ భీషణాటోపత న
ర్జునుఁ డి ట్లెయిదిన భగద
త్తుని కతనికి నేమిభంగి దుర మయ్యెనొకో. 347

ఉ. నావుడు నాతఁ డాధరణీనాథున కి ట్లను నట్లు దాఁకినం
జేవ దలిర్చ విక్రమవిశృంఖలుఁ డై భగదత్తుఁ డుగ్రబా
ణావలిఁ బార్థుపైఁ బఱపె నన్నియు నవ్వుచుఁ ద్రుంచి వై చి య
ద్దేవసముండు నొంచె దృఢదీప్తశరంబుల దంతి నాతనిన్. 348

తే. అలుఁగుటమ్ములు దాఁకిన నలిగి భద్ర
కుంభి రౌద్రంబు సొంపారఁ గొలిపె నతఁడు
వారిసేనల గోపికావరుఁడు నరుడు
దెగిరి తెగి రనుపలుకుల దిగులు వుట్ట. 349

క. బలువిడిఁ గరి గవియుఁడు వెసఁ
దొలఁగించె రథంబు వెరవుతో హరి యది యి
ట్టల మగురయమునఁ జని త
ద్బలము బడల్పడఁగఁ జేసెఁ బార్థివముఖ్యా. 350

క. హరి నేమియు నన నేరక
కరిదెసఁ గనుఁగొనుచు నవుడు గఱచుచుఁ బో ని
మ్మరద మని పలికెఁ గవ్వడి
హరులను సమ్ముఖము సేసె నతఁడు గరటికిన్. 351

క. శౌరిమెయిని భగదత్తుఁడు
నారసములు నించి యేసె నరుఁ డల్గి మహో
దారోద్ధతిఁ దచ్ఛాపవి
దారణ మొనరించి గ్రుచ్చెఁ దనువునఁ దూపుల్. 352

సీ. కోపంబు గదిరి ప్రాగ్జ్యోతిషపతి చతు
ర్దశతోమరము నింద్రతనయుమీఁద
నడరించుటయు నవి పొడి సేసి క్రీడి యే
నుంగు పక్కెర చిఱునుగ్గు సేయ
నది గప్పియున్న మేఘావలి విచ్చిన
కొండచందంబున నుండె శక్తి
గొని భగదత్తుండు దనుజభంజను వైవ
నడుమ ముత్తునియగా నటికెఁ బాత్థుఁ

తే. డాతపత్రంబు దునిమిన నతనిమకుట
మతఁడు ఘనతోమరంబున నగలఁ జేయ
మెచ్చుఁ గినుకయుఁ బొడమ వివ్వచ్చుఁ డుగ్ర
విశిఖసప్తతిఁ జొనిపె నవ్వీరుమేన. 353

మ. రభసోద్యద్గతఁ బూన్చి దీప్తు లదరం ప్రాగ్జ్యోతిషాధీశ్వరుం
డభిమంత్రించి నిజాంకుశంబు దివిజేంద్రాపత్యవక్షంబు సూ
చి భుజోల్లాసవిభాసి యై పెలుచ వైచెం దద్బలం బెల్ల భూ
రిభయోద్రేకతరంగితం బగుచు ఘూర్ణిల్లంగ రౌద్రాకృతిన్. 354

ఉ. అప్పుడు శౌరి పార్థునకు నడ్డముగాఁ దనమే నమర్చి ను
గ్గ పైసలారు పేరురమునఁ ధరియించిన నమ్మహాస్త్ర మం
దొప్పె నవారుణాంబుజకృతోజ్జ్వలమాలిక యై చిరస్థిరం
బొప్పడి నూతనాభ్రతలశోభిత మైన మెఱుంగుచాడ్పునన్. 355

చ. కనుఁగొని ఫల్గునుండు మురఘస్మర యిట్లగునయ్య సొంపు నొం
దినకరుచాపివేషమునఁ దేరికి సారథి వైతి గాక యే

పనులును బూని చేయు టిది పాడియె తేజము నీవు దప్పఁ జూ
చిన వెడుదే ననుం జులుకఁ జేసితి మాటలు వేయు నేటికిన్. 356

వ. అని దూఱినం గృష్ణుండు దొల్లి భూమిదేవి గామించి యోగనిద్రాసమ
యావసానసుప్రబుద్ధుం డై యున్నవిష్ణుకడకుం జనుటయు నతండు
తత్సంగతిం బ్రీతుం డై యన్నాతికి వరం బిచ్చుటయు నవ్వరంబున నవ్వె
లందియం దుదయించిన నరకునకు వైష్ణవాస్త్రంబు విధేయం బగుటయు
నది భగదత్తాయత్తం బై యునికియుం దద్ఘోరసాధనంబు దనకుఁ దక్క
నొరులకు నోర్వరామియు నెఱింగించి యది యట్ల కాక దీన నె గ్గేమి
యని మఱియుం దగుమాటలం గిరీటి ననునయించి విరోధిం జూపి వీఁ
డిప్పరమసాధనంబు వృథ యగుటం జేసి వెఱంగు పడియున్నవాఁడు
వీనితండ్రిని నేను దెగఁ జూచిన ట్లీ క్రూరకర్మునిఁ బిలుకుమార్పు మనినఁ
గొండొకదేఱి యాతండు గాండీవగుణంబు సారించి దృఢముష్టి నేయు
టయు. 357

-: భగదత్తుండు సుప్రతీకంబుతోడ నర్జునునిచేఁ జిచ్చుట :-

సం. 7-28-40

ఉ. వాలిక దొడ్డనారసము వజ్రము శైలము దాఁకునాకృతిన్
ఫాలముమీఁద దాఁకిన నిభంబు వెసం బడి కొమ్మ లూఁతగా
వ్రాలుడు నర్ధచంద్రరుచిరప్రదరంబునఁ ద్రుంచె బాణవి
ద్యాలసితుండు గ్రీడి భగదత్తునికంఠ మకుంఠితోద్ధతిన్. 358

వ. ఇట్లు దంతిని భగదత్తునిం బరిమార్చి మాఱు లేక మలయు మధ్యమపాం
డవునిం గనుంగొని శకునితమ్ములు వృషకుండును నచలుండును దాఁకిన
నతండు వృషకుని రథరథ్యసూతధ్వజచ్ఛత్రచామరంబులు రూపఱు
నటుకుటయు నాతండు సోదరునిరథం బెక్కి నప్పుడు వారి కడ్డుపడిన
గాంధారవీరరథికపంచశతంబుఁ బంచత్వంబు నొందించిన సంక్రందననం
దను నురవడికిం దెరలక యేకరథస్థు లగునయ్యిరువురుం బరాక్రమించిన.

తే. చేరి యుండుట నను నైనవారి నొక్క
వారసంబునఁ బడ నేసె నరుఁడు దానిఁ

జూచి కన్నీరు నించి నీసుతులు పాలఁ
గుంది ధర్జును నపుడు మార్కొనియె శకుని. 360

వ. అతండు మాయావి యగుట ననేకమాయలు గల్పించిన మొగిళ్లు వరపి పాషాణవృష్టివివిధాయుధంబులు విష్వచ్చువైఁ గురిసెం బదంపడి తమం బడరెఁ బిదప నీళ్లు వెల్లి గొనియె మఱియు మహోరగశార్దూలాది క్రూర సత్వంబులు గవిసె వాని నెల్లను దోడ్తోన దివ్యాస్త్రవేది యగునాసవ్య సాచి యడంగించి యల్లనినగవుతో ని ట్లనియె. 361

క. మాయలు జూదముతోడన
పోయెం గా కింక నిచటఁ బొసఁగునె యని మ
త్స్యాయకము లడ్డపాళ్లే
నీయాచవి లేదు పొమ్ము నిలువక మామా. 362

క. అని పలికి వాలుటమ్ములు
తనువున నినుచుటయుఁ గలఁగి ధైర్యము మానం
బును వీటిఁబోవఁ బాఱెను
జననాయక నీమఱంది సరివారు నగన్. 363

ఉ. ఆతఁడు వాఱినం దెరలు నచ్చటిసేనలఁ గాల్కొనంగ నీ
కాతతబాహువీర్యులు బకారియు సాత్యకియుం గడంగి తో
డై తనపార్శ్వభాగముల నార్చుచుఁ దోలఁగఁ దోలె ఖేచర
వ్రాతము మెచ్చుఁ గ్రీడి కురురాజును ద్రోణుఁడు నున్న నేలకున్. 364

ఆ. బలము విఱిగి రెండుపాయ లై యిట్టు ల
మ్మనుజవిభుని గురుని మఱువు సొచ్చె
ద్రోణుఁ బొదువుఁ డనుచు దుర్దమలీల నా
దిక్కు వారు గవిసి రుక్కు మిగిలి. 365

క. చనుఁ డడ్డం బాచార్యున
కనునెలుఁగులతోడ నీసుతావలి వెస మా

రొక్కనుటయు మనసేనలు పురి
కొని పాండవబలముఁ దాఁకేఁ గురువంశనిధీ. 366

క. గురుఁ డొడ్డుగఁ దమకంబునఁ
గురువీరులుఁ బాండుపుత్రకులయోధులు ని
ర్భరసమరద్యూతకళా
నిరతిం గ్రీడించి రుగ్రనిపుణత మెఱయన్. 367

క. శరగురుఁ డెచటికిఁ దటిమిన
చెరవున నచ్చటికి నెల్ల విక్రాంతిధురం
ధరుఁ డగుధృష్టద్యుమ్నుఁడు
బరవసము దలిర్ప నడ్డపడి పోరాడెన్. 368

చ. కురుపతి ధర్మనందను లకుంఠితవిక్రమకౌతుకంబునం
బురికొలుపంగ సైన్యములు వోక పెనంగెడు రౌద్రభంగి క
చ్చెరువడి యున్కి నిట్టులని చెప్పఁగ నిప్పుడు నేర నయ్యెదం
గరిపురనాథ చూడ వినఁ గల్గునె యమ్మొయికయ్య మెయ్యెడన్. 369

వ. అట్టియెడ. 370

క. నీలుఁ డనురాజు గురుసుతు
పై లీలం దేలు వఱపఁ బటువిశిఖమునం
గీ లెడపినజంత్రము|కియ
నేలం బడ నేసె నతఁడు నృపుఁ డగ్గింపన్. 371

క. చచ్చిననీలునిఁ గనుఁగొని
విచ్చినసైన్యంబు గురుఁడు వెనుకొనుటయు వే
వచ్చినధృష్టద్యుమ్నుని
నచ్చినయబ్బలము మగిడినం బో రొప్పెన్. 372

వ. అప్పుడు సంశప్తకులు నారాయణగోపాలబలంబులం గూడికొని పఱి
తెంచి. 373

క. ఓడితిమె మేము రణమునఁ
గ్రీడికిఁ గ్రీడించి రాక గెలుపే యతఁ డేఁ

డీ డాఁగి పోయెనొకో మా
తోడిబవర మిట్లు దాను దొలఁగినఁ దెగునే. 374

వ. అనుచెలువంగులు నింగి మిట్ట దక్షిణభాగంబునం గవిసినం గవ్వడి యట
నడచి వారికిం గయ్యం బిచ్చిన నత్తెఱపి గని తఱుముకొరవయోధుల
కోలుతలకుం గాక దమసేనలు దెరలిన భీమసేనుం డదల్చి మార్కొని.

క. తల మిగిలి వచ్చు బాహ్లీకు
నిలు మని విశిఖముల నొంచె నృపతియు గురుక
ర్ణులు నశ్వత్థామయు న
మ్మ్మిలవానలు గురిసి రొక్కమొగి నతనిపయిన్. 376

వ. అతం డందఱ కన్నిరూపు లై యార్చుచు నేట్లాడె నిట్లొక్కనిం బెక్కండ్రు
వొదివినం గనుంగొని కౌంతేయాగ్రజుండు పురికొలుప నకులసహదేవ
సాత్యకిసౌభద్రు లాసమీరపుత్త్రునకు బాసట యై దుర్యోధనాదులం దల
పడుటయు రెండుసేనలు గలయఁ బెరసె ని ట్లపరాహ్ణంబునం గ్రందు
కయ్యం బయ్యె నం దరదంబులు దాఁకుపెల్లున డొల్లుకరులును గరవాల
ధారలఁ గాననగు కుంభికుంభమౌక్తికంబులును దురగఖురపుటంబులం
విడువక మిట్టి మిట్టిపడుబాహువులును దొండంబులం బెనఁచి యెత్తినం
దారును హయంబులు వ్రేలురావుతులును ముందటికాళ్లు దెగవ్రేసిన
వ్రొయ్యి కూలుకుండాలంబులును సామజంబు లడరి రథ్యసారథిరథికసహి
తంబుగా మల్లడిగొనం ద్రొక్కిన నేలం గలసినరథంబులును నాళ్వికు
లొక్కమొగిఁ జెక్కినం దునిసి పడి యేమిటియంగంబులో యనుసందేహం
బునకుం బట్టయి యున్న పదాతిగాత్రఖండంబులును భూచుఖేచరులకు
వెక్కసం బొనర్చె నట్టిసంకులసమరంబున ధృష్టద్యుమ్నుండు. 377

క. మన కిది సమయము సుండీ
యని ద్రోణునిఁ జూపి తఱుమ నమ్మ్మిన రథికుల్
గని పొదువుఁడు సంపుఁడు పొరి
గొనుఁడు దునుముఁ డనుచుఁ గూడుకొని యతనిపయిన్. 378

చ. కవిసిన నమ్మ్మహాభుజుఁడు గన్నుల దట్టపుఁగెం పెలర్ప భై
రవముగ దివ్యబాణనికరం బడరించినఁ దేజీ చూడ రా

క వెఱఁగు నొంది చిత్రములకై వడి నాఘనయోధు లుండ నీ
రవుతులు జోదులుఁ రథికరాజియు వారిమొనల్ గలంపఁగాన్. 379

మ. తను నత్యుద్ధతిఁ బిల్చి దుర్దమభుజాదర్పంబు శోభిల్లఁ దాఁ
కినసంశప్తకకోటి నొంచి సమరక్రీడాకళాకౌతుకం
బున నాభీలకపింద్రకేతనపరిస్ఫూర్జత్ప్రభాజాలముల్
వినువీథిం బరగంగ వచ్చె మగుడఁ విව్వచ్చుఁ డచ్చోటికిన్. 380

క. చిచ్చునకుఁ దోడు గరువలి
వచ్చినక్రియ భీముకడకు వాసవి యిమ్మై
వచ్చిన మనయోధావళి
జిచ్చవడియె వారిమొన దటీమికొని వచ్చెన్. 381

ఉ. బాసట యై వృకోదరుఁడు పార్శ్వమునం దఱుమంగ వైరిసం
త్రాసనమూర్తి వాసవి శరప్రతతిం దొరఁగించి ద్రోణును
ల్లాసము మాన్చి కౌరవబలంబులు నెత్తురువెల్లిఁ దేలఁగాఁ
జేసినఁ గర్ణ కర్ణ మముఁ జేకొనవే యనుచుఁ భయంబునన్. 382

-: కర్ణార్జునుల యుద్ధము :-
సం. 7-31-49, 50

క. తనవెనుకదెసకుఁ బాఱిన
ఘనయోధులఁ జూచి బాహుగర్వస్ఫూర్తిం
దనరుచు నోడకుఁ డోడకుఁ
డని పలుకుచుఁ దాఁకెఁ గర్ణుఁ డమరేంద్రసుతున్. 383

వ. ఇట్లు దాఁకి యతనిపై నాగ్నేయాస్త్రంబు ప్రయోగించిన నతండు వారుణబాణంబున వారించి వాలమ్ములు గురియం గూడుకొని భీమ సాత్యకిధృష్టద్యుమ్నులు శరత్రయంబులు సూతసూనుమేన నాఁటించిన నతండు గాండీవనిర్గతచండమార్గణంబుల మగిడించుచు నమ్మువ్వుర చాపంబులనవ్వుచుం ద్రుంచి వారలు శక్తులు వైవ వానిందునిమి వేర్చి యార్చిన నర్జునుండు నారాచసప్తకంబున నవ్వీరు నొప్పించి యతనిం

దలకడచి తన్నుఁ దలపడినయతనితమ్ములతలలు మూఁడును భూమిదేవికి బలి నేసె నంత భీముండు రథంబు డిగ్గి వచ్చి గదాదండంబునఁ గర్ణబంధువులం బదివేవురం బడలువఱిచి మరలి రథస్థుఁ డై వేఱొక్కవిల్లు గొని విశిఖంబులు వఱపి యంగపతియంగంబులం దురంగశరీరంబులకు నొప్పించె నాలోనన యప్పాంచాలవరసుతుండును శై నేయుండును నొండువిండ్లు గొని యతనిసారథి యొఱగను జాపంబు విఱుగను నేసి రాసమయంబున దుర్యోధనుండును ద్రోణజయద్రథులును నెయిది శాత్రవసముద్రంబున మునుంగకుండ నారాధేయు నుద్ధరించి రట్టి యొడ.

క. ఉభయబలంబులుఁ బురికొని
యిభరథతురగభటతతి మహిం గూలఁగ న
క్షుభితము లై పోరాడెం
బ్రభువులు వెను దన్ని చూడఁ బార్థివముఖ్యా. 385

సీ. కాలువలై పాఱుకీలాలజలములఁ
దేలిపో యెడుమృతదేహములును
బ్రేవులప్రోవుల వెల్లునఁ జిత్రిత
చ్ఛాయంబు లగుమాంససంచయములుఁ
గరిహయంబులకళేబరములక్రింద గొం
డొకతోఁచు భటగాత్రనికరములును
దలలపెందఱచులో మిలమిల మెదలెడు
కరపదంబుల నవఖండములును

తే. రౌద్రభీభత్సనర్తనరంగభంగి
నపుడు సమరాంగణము ఘోర మయ్యెఁ జూడ
ద్రోణఫల్గుననిష్ఠురోద్ధురనిపాత
జాత మగు నమ్మహోద్భటసంకులమున. 386

వ. అంతం బతంగుండు పశ్చిమాచలంబునవులకుం జనిన సంధ్యారాగంబు సొంపునఁ గెం పినుమడించునెత్తురుమడువుల నోలలాడుభూతబేతాళంబులను శవకబళనలోలంబు లగుసృగాలంబులను మాంసచర్వణకోలాహల బహుళంబు లగుకంకగృధ్రాదిపక్షికులంబునుం జూచియుఁ బాండవబలంబు

నమయసముచితం బగుసమరవిరామంబునకు నున్ముఖం బగుట యెఱిం
గియు మున్ను సవ్యసాచియురవడికిం గాక తమమొన దెరలుచునికిం
జేసియు నదియు మెయిగా నాచార్యుండు దొరలకుం జెప్పి సేనలం
దివియ నియోగించెఁ బాండవసైన్యంబులును మరలె నివ్విధంబున నుభ
యసైన్యంబులు నిజస్కంధావారంబులకుం జనునవసరంబున మనజనం
బులు ద్రోణుప్రతిజ్ఞాభంగంబును ఫల్గుణపరాక్రమస్ఫురణంబును నతని
యెడ నచ్యుతునకుం గలసౌహార్దవిశేషంబును నుగ్గడించుచు విన్నసై
పోయిరి వేగుటయుఁ గయ్యంబునకు వెడలునప్పుడు విషాదవివర్ణవదనుం
డగుచు నీతనయుఁ డెల్ల యోధులు వినం గుంభసంభవున కిట్లనియె. 387

మ. పెనుపారఁ వర మిచ్చి తట్లు గడిమిఁ భీమాగ్రజుం డాజిఁ గి
ట్టినఁ బట్టం గడునగ్గ మైనయెడఁ గ్రేడిం దెవ్వు ని ట్లైనఁ జా
లనివాఁ డందురు నిన్ను నన్నుఁ గుటిలాలాపంబులఁ వెట్టిఁ జే
సిన నీ కైనది యేమి యాశ్రితగుణశ్రేష్ఠుండు వంచించునే 388

వ. అనిన విని గురుం డప్రీతుం డయ్యును గటకటం బడక యతనితో ని
ట్లనియె. 389

ఆ. నరునివిక్రమంబు నారాయణునిమహా
త్త్వంబు నెఱిఁగి యెఱిఁగి తగునె యిట్లు
వలుక ధర్మపుత్రుపైఁ జేయి వదలక
వారు రారె పెక్కువరుస లధిప. 390

ఉ. ఎవ్వరి నెటు సేనెదవో యేర్పడఁ జూడుము నేఁడు పోరికిన్
గవ్వడి రాకయుండఁ దొలఁగం గొనిపోవఁగ జాలువారి నీ
వెవ్వరి నైన బంపు మిది యేటికి నొండొకబుద్ధి సేసె దే
నవ్వుచుఁ బల్కినన్ ధరణినాథ యసత్యము గల్గ నేర్చునే. 391

వ. అనవుడు. 392

ను. విని సంశప్తకు లేము దక్క నొరు లావివ్వచ్చు భంగించి వె
ట్టనికిం బాపి యలంప నేర్పు గలరే యంచుఁ వెసం బోయి పి
ల్చిన యప్పార్థుఁడు నుద్ధతిం జనుడు నటీణోగ్రశస్త్రాస్త్రవ
ర్తనఘోరం బగుసంగరం బచట రౌద్రస్ఫీత మైఁ జెల్లగన్. 393

వ. ఇక్కడ భారద్వాజుండు పద్మవ్యూహంబు గావించినం గొంతేయాగ్రజు
ననుమతి నభిమన్యుం డయ్యొడ్డు భేదించి సొచ్చి బృహద్బలలక్ష్మణప్రభృ
తులగు భూపతులను భూపకుమారులను బెక్కండ్రం బారిసమరి యనేక
యోధవీరవిక్రమసంకులంబునం జిక్కువడి యుక్కుమురిసినట్లు సమసిన
మనమొనలు సెలంగుచుం బాండవబలంబులు పొగులుంచుం దమతమ
యునికిపట్లకుం జనియె నని సంజయుండు ధృతరాష్ట్రునకు సౌభద్రుండు
వడుట సెప్పె ననిన విని నాఁటికయ్యంబుకలరూ పంతయు నేర్పడ నెఱిం
గింపు మనుటయు. 394

ఉ. సాత్త్వతేయవాఙ్మయవిశాలగృహస్ఫురితప్రదీపితా
ప్రత్యయగోచరా విహృతిభగ్ననిశాచరశాంతబోధసం
పత్త్యవినాభవన్మహిమభాసురసంభృతభూసురాళిసాం
గత్త్యవివిక్తయుక్తజనకౌశలభావిత దేవసేవికా. 395

క. వేదశిరోమణిచరణా
భేదరహితప్రకారా
వాదవిదూరా విరించివర్యవిహారా. 396

మాలిని. అనుపమహితవిద్యా వ్యక్తయోగానురక్తా
దనుజమథనలీలా స్తవ్యశాంతానుభావ్యా
జననమరణదుఃఖోత్సారి సర్వోపకారీ
సనకముఖయతీంద్రాసన్న నిత్యప్రసన్నా. 397

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన
శ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందుఁ
ప్రథమాశ్వాసము

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రోణపర్వము - ద్వితీయాశ్వాసము

—o—

క. శ్రీకర భక్తాంభోధిసు
ధాకర చక్రత్రిశూలధారణ రజో
భీకర నిర్భరతరకరు
ణాకరదృగ్దీప్తినికర హరిహరనాథా. 1

-: ద్రోణుని మూఁడవనాఁటి యుద్ధము :-

సం. 7-32-25

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దనమను
మండు మృతిం బొందుట విని ధృతరాష్ట్రుండు. 2

ఉ. చిత్తము వొక్కెడుం బురుషసింహునిఁ బౌత్త్రికులాగ్రగణ్యు న
త్యుత్తమతేజు భూరిగుణు నొప్పెడు మెత్తనిమేనివాని నె
ట్లుత్తలపెట్టిరో పలువు రుగ్రమనస్కులు గూడి యక్కటా
యత్తెఱఁ గెల్లఁ దేటపడునట్టులుగా వివరించి చెప్పుమా. 3

వ. అనుటయు నమ్మానవపతికి సూతసూనుం డిట్లను నట్లు భారద్వాజుండు
పద్మవ్యూహంబు సంఘటించునెడ వివిధదేశంబులరాజులు దళంబులును
రాజకుమారులు గేసరంబులును గర్ణదుశ్శాసనబహుళ సేనాపరివృతుం
డయి కురువిభుండు గర్ణికయునుం గా నభేద్యభంగి నొనర్చిన నది వల
యాకారం బగుటం జేసి చక్రవ్యూహంబు ననం జను నమ్మొగ్గరంబు
మొగంబునం దాను దర్పంబు మెఱయ నెఱయం బొలిచి నిలిచె మఱియు
వలయునెడలకు లాపై జయద్రథగురుపుత్రకృపశకునికృతవర్మభూరిశ్ర
వశ్శలశల్యులును నీకొడుకులును మనుమలును రక్తమాల్యానులేపనాంబ

రాభరణంబులు శోభిల్ల నిలిచి రంత భీమసేనప్రముఖం బైనపాండవబలం బులు గదియ నడచె నందు సాత్యకిధృష్టద్యుమ్నకుంతిభోజులును జేకితాన ఉత్తమౌధర్మధ్రువవర్మ్మలును ధృష్టకేతునకులసహదేవులును నుత్తమౌజశ్శిఖం డియుధామన్యులును ఘటోత్కచవిరాటద్రుపదులును ద్రౌపదేయ కేకయసృంజయసముదయంబును నుక్కునం దజీమి యక్కుంభసంభ వుం దలపడిన నవ్వి యవ్వీరుండు వాఁడి మిగులుబలుతూపులం దనవేఁ డిమి సూపిన నమ్మేటివిలుకాని మొగంబున నిలువ నోర్వక యాసై నిక ప్రకరంబు దిరుగుడు వడిన వెక్కసంబును వెఱఁగుపాటును వెల్లఁదనం బునుం గదుర గొంతేయాగ్రజుం డూరకుండి కర్ణికారకేతుస్థితుండును నుత్సాహశౌర్యసంపద్దుర్నిరీక్ష్యుండును నగు సౌభద్రుం గనుంగొని వీఁడు దక్క నొరు లీదృఢవ్యూహంబు భేదింపం జాల రని మనంబున నిశ్చ యించి యక్కుమారు నుద్దేశించి.

4

సీ. ఈయొడ్డు భేదింప నే మెవ్వరము నేర
మర్జునుండును నీవు నచ్యుతుండుఁ
బ్రద్యుమ్నుఁడును దక్కఁ బార్థుఁడు మనల ను
ల్లస మాడకుండ నీలావు మెఱసి
భేదించి మాకెల్ల ప్రియ మొనర్పు కుమార
యనవుడు నతఁ డాననాబ్జ మలర
దీనిముఖంబు భేదించుతెఱంగు నా
కెఱిఁగించె మాతండ్రి యేను దెఱపి

5

ఆ. నేయ నేర్తుఁ జొచ్చి చించి చెండాడెద
మూఁక లెల్ల జుట్టుముట్టినపుడు
వెడలు నట్టి వెరవు విన దాని కేమి నా
చొచ్చునేర్పు బలువుఁ జూడు మధిప.

5

వ. అనిన విని ధర్మనందనుండు ధనంజయనందనున కిట్లనియె.

6

క. తెఱపి గొని నీవు సొచ్చినఁ
బిఱుఁదన చొచ్చెదము రిపులు వెల్లగిలఁగ నం

దఱమును మా కిది యెంతయు
నుఱునట్టివరంబు దీని నొసఁగుము పుత్రా. 7

చ. అనవుడు భీముఁ డిట్టు లను నర్జుననందన నీవు ముంద టి
మ్మొన యొకయింత సించిన నమోఘరయంబునఁ బార్షతుండు నే
ను ద్రుపదుండు సత్యకతనూభవుఁడుఁ విరటుండు నంతనం
త నడరి చింతు మెల్లెడలు దారుణవిక్రమజృంభణంబునన్. 8

వ. అనిన విని యభిమన్యుం డాతనియాననం బాలోకించి. 9

చ. నను విను కీచకాంతక మనంబున ద్రోణుఁడు మెచ్చఁ జొచ్చి య
మ్మొనఁ గలఁగింప కిట్లు కురుముఖ్యుఁడు ధర్మసుతుండు గారవిం
చినజితనంబు నిష్ఫలము సేయుదునే నరుఁడుఁ సుభద్రయుం
దనయునిఁ గాంచి సంతసము దాల్చుట యంతయు రిత్తఁ బుత్తునే. 10

చ. ఇదె యొకపిన్నవాఁ డడరి యొక్కఁడు మూఁకల క్రందు దోలెడుం
గదుపుల వెల్చు గోపకుని కైవడి నంచు జనుల్ నుతింపఁ జే
సెద విని మామ ప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు సంతసిల్లఁ బె
ట్టిదుఁ డగు కారవేంద్రునకు డెప్పర మయ్యెడుభంగిఁ బేర్చెదన్. 11

క. అనిన విని ధర్మసూనుఁడు
దను బ్రీతిం జూచి నీదుధైర్యము శౌర్యం
బును బలమును గీర్తియు వ
ర్ధన మొందెడు మనుడుఁ బార్థతనయుం డెలమిన్. 12

వ. తనసారథిఁ గనుంగొని మనయరదంబు ద్రోణానీకంబుపైఁ జఱుపు మను
టయు నాసుమిత్రున కిట్లనియె. 13

తే. బాలుఁడవు నీవు కుంభజప్రముఖసైన్య
పతులు ప్రౌఢులు పెక్కులు బవరములకుఁ
జొచ్చి యెఱుఁగనినీచేతఁ జచ్చువారు
గారు బహువిధసమరకర్కశులు వారు. 14

చ. అనవుడు నల్ల నవ్వి యతఁ డాతని కిట్లను దేవయుక్తుఁ డై
యనికి బలారి వచ్చినఁ బురారిగణంబులుఁ దానుఁ బన్నినం
గినిసి కడంగి క్రీడియును గృష్ణుఁడు దాఁకిన నే జయింతు మా
ర్కొని యనుచుండుదుఁ సగకు గొందునె ద్రోణునిఁ దోడియోధులన్.

వ. అని పలికి వానియాలాపంబు నాలంబు సేసి యభిమన్యుండు పెలుచం
దటిమిన వాఁ డనుమానించుచు మనసై న్యంబునకు సమ్ముఖంబుగాఁ
దేరు నడుపుటయు వారిసేనయుం దోడన కడంగుటయుం గనుంగొని భార
ద్వాజ ప్రముఖయోధు లొండొరులకుం దలమిగిలి యేచి యెదుర్కొని
పెలుచ నిలిచిన సంకులసమరం బయ్యె నట్టియెడ. 16

:- అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించుకొని చొచ్చుట :-

సం. 7-35-12

ఆ. మెఱుగు మెఱచినట్లు మెఱయంగ నరదంబు
కర్ణికారకేతుకాంతి వెలుఁగ
సంపగముల గురుని నలయించి కడిచి యిం
ద్రజునికొడుకు మొగ్గరంబు సొచ్చె. 17

వ. ఇట్లనన్యభేద్యం బగునాపద్మవ్యూహంబు భేదించి సొచ్చి సౌభద్రుండు
రౌద్రరసోల్లసితమూర్తి యై యందు మహార్ణవంబునం దిరుగు మందర
నగంబు చందంబునం గాననంబునం జరియించు తీవ్రానలంబు తెఱంగునం
గాలపక్వజనసమాజసంహరణక్రీడనంబు సలుపు భూతి పోలికం గేలీగతుల
మెలంగి యమ్మెయి నమ్మోహరంబు ద్రిప్పు కొలిపియుం బొడి సేసియు
రూపుమాపియు రణవిహారం బొనరింప నవ్వీరవరు నారాచాదినానావిధ
విశిఖవ్రాతంబులు హేతిసంఘట్టనంబున మండుచుఁ గరుల నుచ్చి
పోవుచుఁ దేరుల విఱుచుచు హయంబుల ధట్టంబుల నుఱుము సేయుచుఁ
గాల్బలంబులఁ జడుపుచుఁ గేతువులం ద్రుంచుచు నాతపత్రంబుల నుఱు
మాడుచు రథ్యంబులం గూల్చుచు సూతుల గీటడంచుచు ధనువులఁ
దునుముచు మైమఱువుల వ్రచ్చుచు భూషణంబుల డుల్చుచుఁ గలవాలం
బులఁ ద్రోయుచు మేనులు సించుచుఁ దూపులు దూలించుచుఁ జేతులు

నఱకుచు సబళంబులు జడియుచుఁ దలలు చిదుముచు నంకుశంబులు
రాల్చుచు నెత్తురు లురలించుచు గండలు సెక్కుచు నెమ్మోలు నలఁచుచుం
బరఁగిన నమ్మొన చిక్కువడియును సుడివడియును గలంగియుఁ దొలం
గియు వెఱచఱచియు విచ్చి పఱచియు దీనదశకు వచ్చినం గనుంగొని. 18

క. వీఁక మెయిఁ గ్రీడికొడుకుం
దాఁకఁగ నీకొడుకు తలఁచి తఱమి కవిసెఁ బే
రాకలితో నున్నహరిం
దేఁకువ సెడి చేరుకరిగతిం గురుముఖ్యా. 19

వ. ఇట్లు సౌభద్రుఁ జెనయం జూచుసుయోధనుం జూచి శరాసనగురుండు
సైనికవరులకుం జేయి వీచి యెలుం గెత్తి. 20

క. నరసుతున కగ్గ మయ్యెం
గురుధరణీవల్లభుం డకుంఠితగతి మీ
రరుగుం డేయుం డడమ
చొరుఁడు వెరవు లావు నెఱయ శూరత మెఱయన్. 21

వ. అనుచుఁ దనయరదం బద్దెస మొగంబు సేసి పురికొల్పిన. 22

ఆ. కృపుఁడు గురుసుతుండు గృతవర్మ గర్ణుండు
సౌమదత్తి శలుఁడు సౌబలుండు
పౌరవుండు మద్రపతి వృషసేనుండు
గౌరవేశ్వరుండుఁ గడఁగి రపుడు. 23

వ. అటు గడంగి. 24

చ. ప్రకటబలాఢ్యుఁ లొక్కటఁ దిరం బయి పల్వురు వీఁక భూమిపా
లకునకు నడ్డ మైనఁ దవులం బడి పు మ్మని నోరికండ నాఁ
చికొనిన ప్రోఁగు బెబ్బులివిశేషము దోఁపఁగఁ బార్థపట్టి సా
యకముల నొంచినం దెరలి రందఱు లేకులపిండు నాకృతిన్. 25

వ. ఇవ్విధంబున నయ్యోధవరులు విచ్చిన విచ్చుకొడుకు వేర్చి యార్చు టయు నాచార్యుండు వీడు వీరిచేత నిలువం డని తా నరిగి యన్నరనం దను నెదుర్కొనిన వారును గూడుకొని పొదివిన. 26

క. అతఁ డందఱమారణములు
నతిరయమునఁ ద్రుంచుచుం దదంగముల శర
వ్రతతులు నించుచుఁ బోరఁగఁ
బతి సేనకుఁ జేయి వీచె బరవస మలరన్. 27

క. మనసేన వెలుచఁ గడఁగిన
వననిధి యొంగెడు విధంబు వాసవిసుతుఁ డే
చినఁ జెలియలికట్ట తెఱుం
గును గానఁగ నయ్యె నపుడు కురువంశనిధీ. 28

వ. ఆసమయంబున. 29

సీ. రారాజుఁ గృపుఁడును భూరిశ్రవుండు మూఁ
డేసి యమ్ములు పదియేడు గురుఁడు
వినుము వివింశతి వింశతివిశిఖంబు
లాచార్యసుతుఁడు బృహద్బలుండు
నైదు నెన్మిదియును నాఱు శల్యుఁడు స ప్త
శరములు కృతవర్మ సొబలుండు
రెండుబాణములు పండ్రెండుఁ దొమ్మిదియును
దుశ్శాసనుండును దుస్సహుండు

తే. నేసి రర్జునుసుతుమీఁద నెల్ల వారి
తనువులందును సాయకత్రయము లతఁడు
గ్రుచ్చె నశ్మకుఁ డడరినఁ గూల నేసెఁ
దురగసూతకేతనములతోడఁ గూడ. 30

-: దుర్యోధన ప్రభృతిమహారథికు లందఱు నొక్కమ్మడి
నభిమన్యునిపై గవియుట :-

సం. 7-31-22

వ. ఇవ్విధంబున నశ్మకుండు వడినఁ దెరలుబలంబుల మరలనీక పురికొల్పు
కొని యప్పటియాచార్య ప్రభృతి యోధులును నీకొడుకులలోనఁ గొంద
ఱును గ్రందుగం దఱిమి యనేకాస్త్రశస్త్రపరంపరలం బొదివిన నొదవిన
కినుకం గిరీటినందనుం డందఱమేనులు నానానిశితవిశిఖవేగంబున నెత్తుట
జొత్తిల్లంజేసి కర్ణుపయిం గవిసి. 31

తే. కంకటము దూటి యంగంబు గాఁడి పోవఁ
గ్రూరనారాచ మేసిన స్రుక్కి నతఁడు
లీల నట్టివ పఱపి భూపాల నీదు
సుతుల వెనుకకుఁ బఱపె నుద్ధతి దలిర్ప. 32

చ. అడరి నరేంద్రకోటి నుఱుమాడఁగ నత్తఱి శల్యుఁ డెంతయున్
వడిఁ దనుఁ దాఁకినన్ మెఱుఁగువాలికతూపుల మూర్ఛ పుచ్చి క
వ్వడికొడు కేచి యుద్భటరవంబున నార్చినఁ బెల్లగిల్ల న
ల్లడలకుఁ బాఱె నిల్వక బలంబులు ద్రోణుఁ డెలుంగు సూపఁగాన్. 33

వ. అప్పుడు. 34

క. సురలును సిద్ధులు విద్యా
ధరులుఁ బొగడునులివుఁ జూచుధరణీశులబం
ధురనుతినాదంబులు నం
బరధరణీమధ్యభాగభరితము లయ్యెన్. 35

చ. అన విని యాంబికేయుఁడు మహాద్భుతవిక్రమశాలిఁ బార్థునం
దను మఱి యెవ్వ రట్టి యెడఁ దాఁకిరొ నావుడు సూతపుత్రుఁ డి
ట్లను నటు లైన శల్యుఁ గని యాతనితమ్ముఁడు మేను వెంచి మా
ర్కొని పదితీవ్రబాణములు గ్రుచ్చెఁ దదంగములం జెలంగుచున్. 36

వ. అట్లు బె ట్టేసిన వాసవికొడుకు కోపించి. 37

చ. హయములఁ జంపి సూతుఁ దెగటార్చి పతాక ధరిత్రిఁ గూల్చి చా
పయుతము గాఁగ వానిఘనదాహులు రెండును ద్రుంచి యెంతయుఁ
రయమునఁ దేరు చక్కడిచి రాజులు రాజతనూజులుం గడుఁ
భయమునఁ దూలిపోవఁ బటుభల్లహతిం దల డొల్ల సేసినన్. 38

వ. ద్రోణకృపద్రౌణికృతవర్మబృహద్బలకర్ణప్రముఖయోధవరు లొండొరులఁ
బేరువేరం బిలిచి బలంబులం బురికొలిపిన రథనేమిగజఘంటాతురంగ
కింకిణీస్వనసింహనాదమేదురరోదోంతరరౌద్రంబుగా సౌభద్రుం జుట్టు
ముట్టిన నతం డట్టహాసంబు సేసి లాఘవలఘ్వీశుద్ధిచిత్రత్వదృఢత్వంబులు
మెఱయఁ గృష్ణార్జునులు గావించునేర్పు మెఱయం బోరునవసరంబున
మండలీకృతకోదండుండును బటుసంధానస్ఫురితశరనికరుండును నై
పరివేషవలయంబులోనం గిరణస్ఫురణదుర్నిరీక్ష్యుం డగుతపను ననుకరిం
చుచు గుణఘోషభీషణంబుగా బెడిదంపునారసంబులు వరగించి యార్చి
యూరితగరితం బగుచున్ బలుపిడుగులు దొరఁగించు విలయకాలవలా
హకంబు విడంబించుచు విజృంభించి భల్లాంజలికక్షురప్రకూర్మనఖర
ప్రభృతి బాణవేణికావితానంబుల వెగడుపఱిచిన విచ్చినవాహినుల నిలు
వరింపనేరక నివ్వెఱపడి యాచార్యుండు సూచుచుండె ననవుడు ధృత
రాష్ట్రుండు సంజయున కిట్లనియె. 39

క. మనమున ఖేదము మోదముఁ
బెనఁగొనియెడు మద్బలంబుఁ బీడించెడు నా
మనుమఁ డని వినికి నాతని
యనిపని యటమీఁద నెట్టు లయ్యెం జెపుమా. 40

క. అనుటయు సంజయుఁ డిట్లను
వినుము జనాధీశ యిట్లు విఱిగినసేనం
గనుఁగొని పోవఁగ నీ క
ర్జునతనయుఁడు దనరథంబు చుట్లం బఱపున్. 41

వ. కొఱవి ద్రిప్పినతెఱంగు దోఁపఁ బొదివి పోనీక పినుంగుపెఁటలు సేసిన

నప్పు డక్కుమారు నాలోకించి వికాసభాసితవదనుం డగుచు గురుండు
కురుపతినెఱను దాఁకఁ బలుకఁవలయు ననుతలంపున నతండు వినుచుండం
గృపాచార్యునితో ని ట్లనియె. 42

ఉ. తమ్ములు నన్నలుం జెలులుఁ దండ్రులు మామలు భృత్యులుం బ్రమో
దమ్మునఁ దేల నిట్లు వడిఁ దాఁకెదునే విజయాత్మజుండు ఘో
టమ్ములుఁ గుంజరమ్ములు బడల్పడఁ దేరులు నుగ్గు గాఁగ నా
నమ్మిన యోధవీరులు వినాశము భంగము నొంద నొక్కఁడున్. 43

ఆ. అనిన వెలుఁదఁ బాటి యతిదీన మగు నాన
నమున నవ్వుగానినవ్వు నెఱయ
సౌమద త్తికర్ణకల్యాదు లగు యోధ
జనులతోడ నిట్టు లనియె విభుఁడు. 44

చ. పలుకులు వింటిరే ధనువు పట్టెడివారికి నెల్ల నొజ్జ దో
ర్బలవిదితుండు గుంభజుఁడు బాలుని నొక్కరుఁ జంచలాత్మ వెం
గలిఁ గడుఁ బెద్దఁ జేయుచుఁ బొగ డ్తకుఁ జొచ్చె నితండు నొంపఁగాఁ
దలఁపడు వీనిఁ బార్థునకుఁ దాఁ గడుఁ గూర్చుట నెంత త్రుళ్ళినన్. 45

చ. గురుని యుపేక్షఁ జేసి తనకుఁ బ్రసమరోద్ధతి నెల్ల దాని నీ
వెరవిఁడి గాన లేఁడు దనవీరమ కాఁ గొని విల్లువీఁగెడుం
బొరిగొనుఁ డందఱుం గడఁగి పోవఁగనీక దృఢాస్త్రశస్త్రని
ష్ఠురపరిపాతనోగ్రముగఁ జుట్టును ముట్టి చలం బెలర్పఁగన్. 46

వ. అనిన విని వార లందఱు నవ్వాసపపౌత్రుం బొదువం బోవ నవ్వీరుల
వారించి దుశ్శాసనుం డి ట్లనియె. 47

చ. ఇనుఁ గబళించు రాహుక్రియ నే నొకరుండన పోయి పార్థపు
త్రునిఁ బరిమార్తు నీతఁడు మృతుం డగు చేర్పడ విన్నఁ గేళవా
ర్జునులును బిట్టు సత్తు రతిశోకభరంబునఁ జేసి యంతతో
మనపగ దీఱుఁ దీవ్ర మగుమద్భుజదర్పముసొంపు సూడుఁడీ. 48

-: దుశ్శాసనుఁ డభిమన్యుతోడం బోరి పాఱిపోవుట :-

సం. 7-33-28

వ. అని పలికి యార్చి యమ్ములు నిగిడించుచు ధనంజయుతనయుం డాఁకిన
నతండు షడ్వింశతిసాయకంబులు దనువునం జొనిపినం గనలి దుశ్శాస
నుండు శరాసారఘోరంబుగాఁ గవిసినం గిరీటికొడుకునుం బేర్చి పెనంగ
నయ్యిరువురకరలాఘవశరలాఘవప్రకారంబుఁ బ్రదర్శించి రథచిత్రప్రచారంబులుఁ
జూప నగ్గించి రప్పు డగ్గలికసొంపున సుభద్రాసూనుండు నీసుతువిల్లు
ద్రుంచి భల్లంబుల మేను సెక్కఁ బ్రుక్కించి యతనితో ని ట్లనియె. 49

చ. అనఘుని ధర్మనందనుని నాసభ నమ్మొయి నీవు నొవ్వఁ బ
ల్కినఫల మందఁ జెసెదఁ జలింపక యించుక సేపు నిల్వుమీ
నిను లఘుచిత్తుఁ గ్రూరు నవినీతు మదాంధునిఁ ద్రుంచి నన్నుఁ బెం
చినగరువంపుఁదండ్రులకుఁ జిత్త మెలర్ప ఋణంబు దీర్చెదన్. 50

క. అని యతనిజత్రుదేశం
బున నొకవాలమ్ము వడుమునఁ బెక్కును గ్రు
చ్చినఁ ద్రెళ్ళి యెన్నడో చ
చ్చినయట్లు రథంబుమీఁదఁ జేడ్పడియుండెన్. 51

వ. ఇట్లు మూర్ఛిల్లిన దుశ్శాసనుతేరు సారథి దొలంగఁ దోలుకొని పోయె
నంతకు మున్న కౌంతేయులు సౌభద్రుండు సొచ్చినపథంబున నాపద్మ
వ్యూహంబు సేనాసందోహసహితు లై చొచ్చి యెడనెడనడ్డపడుసైన్యం
బులతో సంగరంబు సేయుచు నక్కుమారుం దల లెత్తి చూచుచు నతం
డరిబలంబులం గలంచుటకు సంప్రీతు లగుచుఁ దోఁతెంచువారు ముందట
దుశ్శాసనుండు భంగపడుట గనుంగొని పొంగి యార్పులు నింగి ముట్ట
నయ్యభిమన్యు ననేకభంగులం బ్రశంసించుచుం దజీమి రట్టి యెడ. 52

సీ. రాధేయుఁ జూచి రారాజు దుశ్శాసనుఁ
డభిమన్యుచే నొచ్చె నకట కంచె
యనవుడు నతఁడు సేనాన్వితంబుగ నక్కు
మారుపై నడర నవ్వీరుఁ డేచి

ముందటిమూఁకల ద్రుమ్మించి కదిసి డె
బ్బదిమూఁడుదూపులఁ బటురయమున
నొంచిన రక్తాననుం డయి దివ్యాస్త్ర
జాలంబు వఱపునాజామదగ్న్య

తే. శిష్య భుజవీర్యశౌర్యవిశేషభంగి
సరకుగొనక యబ్బాలుండు సమదలీలఁ
బెనఁగ నయ్యంగరాజు డస్సిన నెటింగి
యతనితమ్ముఁ డయ్యర్జునసుతుని దాఁకి. 53

చ. హయములమీఁద సూతుపయి నాతని యంగములందు నస్త్రసం
చయ మడరించినం గమలచారుముఖంబున నెఱ్ఱనవ్వు చె
న్నయి విలసిల్ల భల్లమున నన్నరసూనుఁడు ద్రుంచె విద్విష
ద్భయదవిలాసభాహుసముదగ్రత వానిశిరంబు ద్రెక్కునన్. 54

ఉ. ఇమ్మెయిఁ దమ్మునిం దునుమునేపు గనుంగొని మోహటించి శీ
ఘ్రమ్మునఁ బెంపఱుం దొలఁగెఁ గర్ణుఁడు పెక్కుబలంబు లప్పు డొ
క్కుమ్మడిఁ ద్రోచి యుద్ధతమహోదధిఁ బోలఁగ మందరమ్ముచం
దమ్మున నొప్పె నుద్భటవిధస్ఫుగణుం డగుపార్థపుత్రుఁడున్. 55

• వ. యిట్లు మూఁకలం గలంచి. 56

క. వెస రాధేయునితోలఁగిన
దెసకుం జనుటయు నతండు ధృతి సెడి విటిగెం
బస పొడ వడఁగఁగ బెఱుమో
ధసమూహము వాఱె ధరణితల మ్రుదువంగన్. 57

వ. ఇవ్విధంబున సైన్యంబులు దారును బఱచుదొరలం జూచి యాచార్యుండు.

చ. నిలు నిలు కర్ణ మోకృపుఁడ నీ విటు లేల కడంక దక్క సౌ
బల ధృతి దూల నేమిటికి బాహ్లిక యిత్తటిఁ గౌరవేంద్ర నీ
బలముఁ జలంబుఁ జూపి నిలుపం దగు సేనల నంచుఁ బెక్కుభం
గులఁ బురికొల్ప నెవ్వరును గొల్తల సేయర యేమి సెప్పుదున్. 59

వ. ఇట్లు ప్రళయసమయధారాధరస్థితనిర్ఘాతచ్ఛటాభీలం బగునబ్బాలునిబెడి
దంపుటంపఱు సైరింపంజాలక నీబలంబులు వాఱిన నక్కుమారకంఠీర
వుండు సింహనాదంబు సేసి శంఖంబు పూరించి గుణంబు సారించి యనికిం
దనివిసనక వెనుకం దవిలి వట్టియడవి ముట్టి యేర్చుకార్చిచ్చు చందం
బునం జతురంగబలంబులం బారిసమరినం దేరులు నలియం ద్రెళ్ళినశుండా
లంబులును గాలుబలంబుల పీనుంగుపెంటలమీఁద నూఁదుకొనం గూలిన
ఘోటకంబులును గుఱ్ఱపుటట్టలరాసులు మూసికొని యఱవఱ లై యొర
గినయరదంబులును గరటికళేబరంబులును గంకణాంగదకాంతంబు లైన
కరకాండ బులగములును నుసుంగువడ డొల్లినసకుండలమస్తకంబులు
మెఱయఁ జిక్కువడి యున్నచరణంబులు గ్రిందుపడం దొరఁగినగాత్ర
ఖండంబులును దునియ లైనధనురాదిహేతివ్రాతంబులపై బొడవు సెడక
బాహువులతోడం బొలుచు కృపాణప్రముఖ ప్రహరణంబులును గొడు
గులకుప్పలును జామరంబులప్రోవులును సిడంబుల తిట్టలును నయి సంగ
రాంగణంబు ఘోరభంగి నయ్యె నప్పుడు గగనమధ్యభాగంబున భాస
మానుం డయిన మార్తాండు రెండవమూర్తియుంబోలె నయ్యేకవీరుండు
వెలింగె ననపుడు నాంబికేయుండు సంజయున కిట్లనియె. 60

ఆ. బాలుఁ డొంటి యిట్లు పలుపురతోడఁ బోఁ
రంగఁ జూచి పాండురాజతనయు
లందుఁ దోడుపడుటకై యొకరుండును
గడఁగ కునికి కేమి కారణంబు. 61

-: పద్మవ్యూహంబు సొచ్చుపాండవులకు సైంధవుం డడ్డపడుట :-

సం. 7-41-3

వ. అనవుడు సంజయుం డిట్లనియె. 62

చ. వినుము నరేంద్ర పాండవులు విక్రమదుర్దమఁ డైనపార్థనం
దనునకుఁ దోడ్పడం గడఁగి దంతితురంగరథోత్కరంబులం
దునుముచు సత్వరస్ఫురణఁ ద్రోచిన నీపెనుమూఁక పాయని
చ్చి నిలిచి చూచుచుండె నవిచేష్టితు లై రి బలాధినాథులున్. 63

వ. పాంచాల యాదవపాండ్యకేకయమాత్స్యప్రముఖ మహనీయసైన్యంబు లతో నట్లురవడించిన నయ్యుధిష్ఠిరుం డనుమహావాయువునకు జయద్రథుం డద్రియపోలె నడ్డపడియె నని చెప్పుటయు విస్మితుం డగుచు వైచిత్రవీర్యుం డతని కిట్లనియె. 64

చ. తనయునిమీఁదికూరిమి నుద్గత సేనలతోడఁ బాండునం
దనులు రయంబుమై నడరఁ దా నొకరుండ భుజాబలంబు నే
పునఁ గుదియించెనే యతఁడపో కురుసేనకు మేటి సింధురా
జున కది యేమహాతపముసొంపున నత్తఱి సంభవించెనో. 65

వ. అనిన విని సూతసూనుఁ డమ్మానవపతి కిట్లనుఁ బాండవు లరణ్యంబున నున్ననాఁ డతండు ద్రౌపతికతంబున భీమసేనుచేత భంగపడి సంతప్తచిత్తుం డై చిత్తజారాతి నారాధించిన నతనిగరిష్ఠనిష్ఠాతిశయంబునకు భక్తవత్సలుం డగు నప్పరమేశ్వరుండు ప్రీతుం డై పొడసూపిన జయద్రథుండును గొంతేయుల నివారించునట్లుగా వరంబొసంగవలయు నని విన్నవించిన నద్దేవుండు (నర్జునుండు దక్క దక్కిననలువురు) పాండవులు నీచేత నివారితు లగుట యొక్కదివసంబునం గలుగుఁ గాక యని పలికి యంతర్హితుం డయ్యె నది కారణంబుగా నట్టిగౌరవం బారథికవరునకు దొరకొనియెఁ దత్పరాక్రమంబుతెఱం గెఱింగించెద నాకర్ణింపుము. 66

సీ. సింధుదేశోద్భవస్థిరవాహనంబులఁ
బూనినయరదంబు పొలుపు మిగుల
రత్నమయోగ్రవరాహధ్వజంబు న
భస్థలిఁ జంచలప్రభల మెఱయ
సాంద్రచంద్రాతపసదృశ మై యుజ్జ్వల
ఛత్త్రచామరములచాయ నిగుడ
వజ్రముక్తాఫలవ్రజకిరణావళి
కలితభూషణములు వెలుఁగుచుండఁ

తే. జిత్తమున వరగర్వంబు చిగురు లొత్తఁ
బాండుపుత్రులదుర్దాంతబాహుబలము

మొనలపెల్లును సరకుగాఁ గొనక యేచి
యార్చి వారికి నీయల్లుఁ డడ్డపడియె. 67

వ. ఇవ్విధంబున నడ్డపడి సాత్యకిని సాయకత్రయంబునను భీమసేనుని బాణా
ష్టకంబునను ధృష్టద్యుమ్ను ని నిరువదియమ్మలను విరాటుని కిఖండిని
బదిపదితూపులను ద్రౌపదేయులం బదియేనింటను
గేకయుల నిరువదేనింటను ధర్మసూను సప్తశరంబులను నేసి యాసేన
నానాస్త్రంబులం గప్పి నప్పు డప్పాండవాగ్రజుం డతనికోదండంబు
దుండంబులు సేసిన నాసైంధవుం డొండువింట మంటలుంబోని మార్గ
ణమ్ము లమ్మనుజపతిమీఁదను దదనుచరులయంగంబులందును బరగించినం
బవనతనయుండు దలకడచి రభసంబున. 68

క. భల్లముల మూఁట గొడుగును
విల్లును బడగయును ద్రుంప వేఱొకవిలు నీ
యల్లుఁడు గొని భీముగొడుగు
విల్లును బడగయును ద్రుంచి విరథుం జేసెన్. 69

వ. ఇట్లు వికలసాధనుం డై. 70

సీ. అనిలసుతుండు సాత్యకితేరిమీఁదికి
నరిగిన నీసేన యార్చుటయును
సైంధవుపై వారిసైనికోత్తము లనే
కాస్త్రముల్ వఱపిన నతఁడు వాని
మరలింప మున్నభిమన్యుచేఁ గూలిన
రథదంతిహయభటరాజి కతన
నతివిషమం బై నయానేల నవిహత
గతి నరదంబులు గ్రందు పఱపి

ఆ. వారు సేసి రాహవము దాని కోర్చి యం
దఱును దమక తమక తనిసి వెనుక
కొదుగు నట్లుగాఁగ నుజ్జ్వలశరనికా
యములు గురిసె నాజయద్రథుండు. 71

వ. ఇత్తెఱంగున సింధురాజు పాండవులవేఁడిమి యుడిపిన నుభయపార్శ్వంబు
లకు మున్ను దొలంగి యున్ననీబలంబులు గొల్తల సేసి యక్కాంతేయ
సైన్యసంతానంబుతోఁ దలపడినం బోరు ఘోరం బయ్యె నక్కడఁ గుంభ
సంభవప్రయత్నవిశేషంబునం జేసి కురువాహిని మగుడ నడరి యభిమన్యుం
బొదివిన నక్కుమారుండు నుక్కునం గడంగి. 72

క. అభిముఖ సంవృత్తము లగు
నిభతురగస్యందనంబు లిలఁ గూల్పఁగ న
క్షుభితుం డగువృషసేనుఁడు
రభసంబున నతనిఁ బటుశరంబుల నొంచెన్. 73

-: వృషసేనుం డభిమన్యుం దాఁకి మూర్ఛితుం డగుట :-

సం. 7-43-5

ఉ. నొంచినఁ గెంపుసొంపునఁ గనుంగవ యొప్పఁగ సూతుఁ గ్రుంచి విల్
ద్రుంచి తురంగవక్త్రములఁ దూపులు నించి యలంచి మేను నొ
ప్పించినఁ దేరితోడ నఱపీనుఁగు నీడిచికొంచుఁ బాఱ సే
నాంచలభూమికిం బెలుచ నత్తురగంబులు విహ్వలంబు లై. 74

వ. ఇట్లు వృషసేనునరదంబు వఱపిన తెఱపిన యభిమన్యుండు నిజ
స్యందనంబు పఱపించినం బటుసంరంభంబున నెదుర్కొని. 75

ఆ. శౌర్యధుర్యుఁ డగువసాతిభూపతి షష్టి
శితశరంబు లేయ నతఁడు దొడ్డ
నారసమున వాని నలిఁ దూల నేసినఁ
గూలి పెలుచఁ దన్నికొనుచుఁ జచ్చె. 76

క. చచ్చినవసాతిఁ గనుఁగొని
యచ్చటిభూపతులు పెలుచ నడరుటయును వి
వ్వచ్చుకోడుకు కోపించినఁ
జిచ్చు మిడుతపిండు నేర్చుచెలువము దోఁచెన్. 77

వ. ఆసమయంబునం జేడ్పడి నీసేనలు దీనదశకు వచ్చిన నానాదేశాధీశులు పరస్పరాహ్వాననాదంబులు సింహనాదంబులు శింజినీస్వనంబులుం జెలంగ ధనంజయతనయుపై నొక్కుమ్మడి నురవడించిన నయ్యతిరథవర్యుండు లేళ్ళగమిం గనిన బెబ్బులియుబ్బు దోఁప నలిఁగి యందఱు నుఱుమాడిన నంగకంబులవివిధఖండంబుల కెంపుననుఁ గరితురగనరశవంబులవిక్రీకారంబుల నాయుధంబులమెఱుంగుల నాభరణంబులతఱచునం దత్ప్రదేశంబు దారుణప్రియదర్శనం బయ్యె నప్పుడు దెరలినమూఁకలు దన్నుఁ దేఱి చూడనుం జూలక యంతంత వీచ్చపడిన నాగుంపులకుం గవిసి నిలింపపతిమనుమండు సత్యశ్రవఃప్రభృతిభూపాలలోకంబు జములోకంబున కనిచినం జుట్లనుండి చూచుమానధను లగుమానవపతులు నేన నేన యని కడంగి యక్కుమారునిమీఁద నుఱికి పెనుఁ జోఁ అమొగంబునం బడిన చిఱుచేఁపతండంబుల చందంబున దావానలంబు దటీయంబాటినమృగకులంబు చాడ్పున సముద్రంబు సొచ్చినయేఱులచందంబున నతనియంద డిందిన.78

ఉ. అచ్చట సైన్యమంతయు భయాకులతఁ నలుదిక్కులన్ వెసఁ
విచ్చిన శల్యనందనుఁడు వీనికి నోడఁగ నేల మీకు నే
వచ్చితిఁ బట్టి తెచ్చెద నవారణ బెట్టు పెనంగెనేనియుం
జచ్చు మదీయభూరిభుజశక్తి గనుంగొనుఁ డంచు నుద్ధతిన్. 79

వ. రుక్మరథుం డనువాఁడు పాండుపాత్త్రిం దలపడి తొమ్మిదియమ్ము లుర
మ్మున భుజమ్ముల రెండును నాటించి వెండియు నేయం గడంగునెడ నా
సుభద్రాసూనుండు. 80

ఆ. శరను తోడ నొక్కకరము చాపముతోడ
నొకటి బొమలు గదిసియున్న యుగ్ర
రేఖతోడఁ దల ధరిత్రిపైఁ బడ నేసె
రయము మెఱయఁ బటుశరత్రయమున. 81

వ ఇట్లర్జునపుత్రుండు చిత్రకౌశలంబు సూపిన. 82

ఆ. రుక్మరథుఁడు వడిన రోషాత్తచిత్తు లై
యతనిచెలులు పలువు రవనిపతులు

గవిసి రపుడు తేరుగములతో వడి భవ
త్పౌత్రుమీఁద నీదుపుత్రు లలర. 83

క. అమ్మనుజవిభులబాహుల
రమ్ములచే సూతకేతురథరథ్యసమే
తమ్ముగఁ బొదువంబడు తన
తమ్మునిసుతుఁ జూచి పతి మునమ్మునఁ దేలెన్. 84.

వ. ఇట్లభిమన్యుండు మడిసెనకాఁ దలంచి దుర్యోధనుండు సంతోషింప నాసౌ భద్రుండు భద్రగజంబు బరిగోలలపోట్లం గనలుకై వడిం గినిసి గాంధర్వి యైనమాయ గావించె నది దొల్లి ధనంజయుతపంబునకుం బ్రియం బంది తుంబురు ప్రభృతు లొసంగినట్టిది దానం జేసి యమ్మానవనాథులయాలోక నంబులకుం బెక్కురథమ్ములవారు దమ్మఁ బొదివికొని యనేకాస్త్రశస్త్రం బులు ప్రయోగించినచందంబు దోఁచిన వారు వెగడుపడి చూచుచుండ నతండు మండలప్రచారంబులం దేరు మెఱయ మెఱుంగువాలమ్ములం గూల నేసియు వెడందతూపులం ద్రుంచిపడవైచియు బడలువఱచిన నన్నర పతులు నఱుకుడు వడిన యెలమావిఱొంపంబులచందం బగుటయు నుబ్బు దక్కి వెక్కసంబును వెల్లబాటునుం గదిరి యక్కురువిభుండు దనకొడుకు కడిమిసైరింపంజాలక యతనిపై నడరి కొండొకసేపు గన్నులపండువుగా భండనంబు సేసి సంరంభవిజృంభితుం డగునవ్వీరవరు విశిఖవేగంబునకుం గాక విముఖుం డయ్యె ననిన విని యాంబికేయుండు సంజయున కిట్లనియె. 85.

ఉ. ఇమ్మెయి బాలుఁ డొక్కరుఁడ యిందఱఁ దోలి వధించె నన్న నే
నమ్మఁగ నేర నయ్యెద వినం గడునక్కజ మట్టు లేల చి
త్తమ్మున సంశయింప విను ధర్మ మధర్మము నోర్వకున్నె క
య్యమ్ము తెఱంగు సెప్పు మెటు లయ్యెఁ బదంపడి సూదనందనా. 86.

వ. అనిన నమ్మనుజవల్లభునకు సంజయుఁ డిట్లను నట్లు పెక్కండ్రురాజులు సచ్చుటయును సుయోధనుండు దెరలుటయును గని భవత్కుమార వర్గంబును దోడియోధవరులును మేనులు సెమర్పఁ బొగరంబులు వెలువెలం

బాణ నోళ్లెండం గాళ్లు వడంక నలుదిక్కులుం జూచుచు ధృతి దఱిగి పోయిన వెఱచఱచి విఱిగి రప్పుడు మగుడం గోల్తల సేసి కురువిభుండు గురుపుత్రకృపగర్ణకృతవర్మబృహద్బలసౌబలసమేతంబుగా సౌభద్రు నెమ రొక్కనిన నతండు గెలుపునుబ్బునం గొండొక పెద్ద యనక పిడుగుచంద బున గర్జిలి యుఱికిన నయ్యరదంబులతండంబులు లేటమొగంబు వడియె నట్టియెడ. 87

-:దుర్యోధనపుత్రుం డగులక్ష్మణకుమారుం డభిమన్యునిచే జచ్చుట:-

చ. అదలిచి లక్ష్మణుండు విజయాత్మజు దాకినఁ జూచి యుమ్మలం
బొదవఁగఁ బుత్రుఁ బెట్టి చన నోపక క్రమ్మఱురాజుఁ గాంచి యం
బుదములు గొండపై నడరుపోలిక నన్నరుపట్టి నందఱుం
బొదువ నతండు ఘోరశరభూరిసమీరమునం దెరల్చుచున్. 88

క. కదిసి లక్ష్మణునిం బలి
కొదమను సింగంపుఁగొదమ గొదగొని లీలం
బొదువుగతిఁ గిట్టి మోదము
మదము నెలర్పంగ నింద్రుమనుమఁడు గడిమిన్. 89.

చ. ఉఱక యురంబు బాహువులు నొక్కొక్కయమ్ముగ నొవ్వ నేసి నీ
వెఱిఁగి యెఱింగినఁ దొడరి తెక్కడఁ బోవఁగవచ్చు నంచు నే
డ్తెఱఁ దలఁ గుండలస్ఫురితదీప్తులతో నిల డొల్ల నేసె నం
దఱుఁ బతియుం గనుంగొనఁగ ధైర్యరవంబు సెలంగ సేనలన్. 90.

తే. మిడుక మిడుక నిత్తెఱఁ గునఁ గొడుకుఁ దునిమి
యక్కుమారుండు మెఱయుట నడలుఁ గనలుఁ
గడలుకొనుమదితోడ నీ కొడుకు వీని
నొంపుఁ డందఱుఁ బైపడి చంపుఁ డనుడు. 91.

క. కృతవర్మయుఁ గృపుఁడు గురుఁడు
నతనిసుతుఁడుఁ గర్ణుఁడును బృహద్బలుఁడును భా

సితశరములు గురియుచు న
చ్యుతునల్లునిఁ బొదివి రొక్కయుమ్మడిఁ బెలుచన్. 92

క. అతఁ డందఱి విశిఖంబులు
వితథమ్ములు సేసి వారి వెగడుపఱిచి యు
ద్ధతి సైంధవుపోరెడు నెడ
నతిరయమునఁ దేరునడపు నాసమయమునన్. 93

వ. నిషాదులు గళింగులు గజబృందములతో నడ్డపడిన నయ్యతిరథసింహుండు దరువాయి గొని తనుమాడ నెప్పటియోధవీరు లెయిది పెక్కాఁబోతు లొక్కపుళిం జుట్టుముట్టినచందంబునంబొడివి పెనంగ నాజయద్రథుండును ఖాండవబలంబులం ద్రోచి రానీక రభసాతిశయఘోరంబుగాఁ బోరుచుండె నక్కుమారుండు గురుం బంచాశద్బాణంబులను గృతవర్మ నశీతిసాయకంబులను గురుతనయు దశవిశిఖంబులను గర్ణు నొక్కబలునారసంబునను స్రుక్కించి కృపుని విరథుం జేసి బృహద్బలుమేన ముప్పదినారసంబులు నాటించి వారలకు ఖాసట యయి కదిసినసైనికులం బెక్కుతెఱంగుల తూపులఁ జిక్కువఱిచి యుక్కునం గ్రోధపుత్రబృందారకు లనురాజులను రూపడంచె నప్పుడు శారద్వతుండు దే రాయితంబు సేసికొని కడంగితోడి యేవురం గూడుకొని యాక్రీడికొడుకుమీఁద మార్గణపరంపరలు వరగింపం బెరిఁగినదర్పంబునం గసిమసంగి యతండు నొప్పించిన బెఱవారు బీఱువోవ బృహద్బలుండు బిట్టు గవిసి నిశితశరంబులు నిగిడించిన నన్నర నందనుండు. 94

ఉ. చాపముఁ గేతువుం దునిమి సారథి నశ్వములఁ వధించుడుం
గోప మెలర్ప ఖేటకముఁ గ్రూరకృపాణముఁ గొంచుఁ దేరు సా
టోపత డిగ్గి వే కవియుడుం బటుభల్లహతిం గృతాంతసే
వాపరుఁ జేసె హృత్పుటము ద్రచ్చి బృహద్బలు భూరిదోర్బలున్. 95

వ. ఇట్లింద్రపౌత్రుండు గోసలేంద్రునిం దెగఁ జూచినఁ జూచి యేచి తదీయబంధుభూపతు లొక్కమొగి నురవడించిన నతండు వారలయేపు మాపి కర్ణుండు డాసినం గర్ణోపాంతంబు గర్ణికానారాచంబుల నొప్పించె నయ్యురువురు నొండొరులమేనులు నెత్తురుల జొత్తిల్లం జేసిన సంధ్యాసమయ

సూర్యబింబప్రతిబింబంబులుం బోలెఁ బొలిచి రాసమయంబున సూతనందను నాయకు లార్వురు గర్వంబులఁ దన్నుం గదిసినం గవ్వడికొడుకు చిత్రవధ విహారంబు సలుపునప్పుడు కుంభసంభవప్రభృతిరథికవరులశరంబులు మగిడించుచు వారిపైఁ దూపులు నిగిడించు చునికి యద్భుతం బయ్యె నట్టియెడ. 96

తే. మగధపతిసూనుఁ డైనయశ్మంతకుండు
బాలుఁ డయ్యును బ్రౌఢదోర్బలము మెఱయఁ
దాఁకుటయు సూతుతలయు రథ్యములతలలు
నతనితలతోన యభిమన్యుఁ డవనిఁ గూల్చె. 97

వ. ఇట్లు పూర్వవైరంబు దలంచి తలపడినమాగధకుమారు నవలీల నేలం గలిపి సింహనాదంబు సేసినం దత్సంరంభంబు సైరింపం జాలక దుశ్శాసన సూనుండు సరభసంబుగాఁ గలిసి ఘోటకంబుల నంబకచతుష్టయంబునను సారథి నొక్కనారసంబుననుం దదీయతనువు పదిబాణంబులను బెలుచ నొప్పించినం జంచదరుణకమలచారువిలోచనుం డగుచు సౌభద్రుం డతనిఁ బ్రదీప్తసప్తనారాచనిపాతపీడితుం జేసి డగ్గటి. 98

ఉ. ఇంతకు మున్న నీజనకుఁ డెంతయు నోటటి పాఱ నీవె నా
పొంతకు వచ్చి తింక నెట వో నగు నం చొకదొడ్డనారసం
బెంతయు బెట్టిదంపువడి నేయుడు ద్రోణసుతుండు దాని నిం
తింతలు సెక్క లై యిలపయిం దొరఁగఁ వెస నేసె నేసినన్. 99

తే. అతని దిక్కును జూడక యతఁడు రయము
మెఱయ నీపాత్రుచాపంబు నటికి సూతుఁ
గూల్చి యాఅమ్ము లురమున గ్రుచ్చుటయును
నొండుదేరిపై కశ్వాలుఁ డుటికె నధిప. 100

వ. అంత నపరాహ్ణం బయ్యె నాసమయంబున శత్రుంజయుండును జంద్రకే తుండును సువర్చసుండుమ సూర్యభానుండును మేఘవేగుండును మొత్తం బై రాఁకిన ధనంజయతనయుండు మేటిమగ లగునమ్మహీశులమేనులు నానాస్త్రంబుల ననేకఖండంబులు గావించి గాంధారపతి సేరినం గ్రూర

శారాచజాలంబుల జర్జరితశరీరుం జేసి దుర్యోధనుదెసకు నడరుటయు నంగపతి యాచార్యున కిట్లనియె. 101

క. చండగతి వీరరథికులఁ
జెండుచు నేతెంచి రాజుఁ జేరెడు సౌభ
द्రుం డిట్టులు నీ కూరక
యుండ నగునె ప్రతివిధావ మొనరింపు తగన్. 102

క. అని పలికి పతికి నడ్డము
సమటయు గురుఁ డచటియోధచయముం గలయం
గనుఁగొని యభిమన్యుఁడు
నర్జునుఁడును నని నొక్కరూప చుండీ తలఁపన్. 103

వ. చూడం చిన్నవాఁడు గాని యలంతులం బోయెడి వాఁడు గాఁడు మన మందఱము గూడికొని యొక్కపెట్ట యక్కుమారుపై నురవడింప వల యు నని పురికొలిపి బరవసంబు సేసె నప్పు డప్పాండుపౌత్రుబాణంబులం బీడితుం డై సూతపుత్రుండు గుంభసంభవు నాలోకించి నాదెస సూడుము వీఁడు సొప్పించె నిలువం దగునెల వగుట నసము డింపక యీల గఱచు కొని యున్నవాఁడ గాండివిఁ గలనం గలసి యెఱుంగుదుమ కాదె యతనిచే యింతబెట్టిదంబు గా దని యల్లన నగి యతం డతని కిట్లనియె.

సీ. కవచధారణ మనుఘునవిద్య గవ్వడి
కే నెఱింగించితి నితఁడు దాని
నేర్చుట నీతని నెట్టన సొప్పింప
శక్యంబు గాదు వంచనగుణంబు
నఱకంగఁ జాపంబు విఱుగ నేయఁగ ఘోట
కములఁ జంపఁగ సూతు సమయఁ జేయ
నగుఁ జాలు దేని నీ వట్లు నేయుము జేత
ధను వుండ నవ్వీరుఁ జెనయ వశమె

ఆ. దేవతలకు నైనఁ గావున నొక్కమై
విలు ద్రుంచి తటిమి విరథుఁ జేసి

చూచికొంద మలవుచొప్పునఁ దెగునె యీ
రథికవరుని పటుపరాక్రమంబు. 105

-: కర్ణుఁడు మొదలగు యోధులు వంచనచే నభిమన్యుని విరథుఁ జేయుట :-

సం. 7-47-31

చ. అన విని సూతసూనుఁడు భయం బెదఁ గూరినవాఁడపోలె నై
వెనుక కొదింగి యారథికవీరుపిఱిందికిఁ జుట్టి వచ్చి వం
చనకు సహాయు లై యచటినై నికు లన్నరపుత్రు బిట్టు మా
ర్కొని వెనఁగంగఁ జేరి యలఘుప్రదరంబున విల్లు ద్రుంచినన్. 106

వ. ఆలోన. 107

క. గురుఁ డళ్వంబులఁ గూల్చెను
సరభసముగఁ గృపుఁడు సంవె పారథి నిమ్మై
నరసుతుఁ డనాయుధుండును
విరథుండును నగుట సూచి వెఱ వేది వడిన్. 108

క. శకుని కృతవర్మశల్యబా
హ్లికగురుసుతు లాదిగా నవేకులు లడరి య
స్త్రకలాపంబుల శస్త్ర
ప్రకరంబుల నొంచి చిక్కువఱిచి యలఁచినన్. 109

క. వాలును బలకయుఁ గొని య
బ్బాలుఁడు రయమార గగనభాగంబున కు
న్మీలితధృతిసారుం డై
లీల నెగసి పోయె మండలీభూతగతిన్. 110

క. తనవిద్యాకలిమి వినతా
తనయునిభంగిం జరింపఁ దమతమవైఁ దెం
పున నుఱుకు ననుతలంపున
మన యోధులు భయము గొనిరి మనుజాధీశా. 111

చ. ఎడగని వాలుభల్లమున నేసె వెసం దునియంగఁ ద్రోణుఁ డ
ప్పుడు శకలంబు లై పలక భూమిపయిం దొరఁగంగఁ జేసె నె
క్కుడువడిఁ గర్ణుఁ డాశిశు వకుంఠగతిం దనతేరిమీఁద నొ
ప్పెడుఘనచక్రముం గొని యుపేంద్రునిలీల నటించు చాడ్పునన్. 112

వ. సంరంభవిజృంభితుం డై. 113

సీ. నెత్తుట జొత్తిల్లి నెఱసినయలుక ను
గ్రంబైనవదనంబు కాంతి పరఁగఁ
గౌరవసైనికోత్కరమున కతిభయ
దం బగుసింహానాదంబు సెలఁగ
నింగికి నిగుడురథాంగరోచులు మణి
కంకణద్యుతులతోఁ గలసి వెలుఁగ
సిల్లు సూపినగంధసింధురం బనురేఖ
దలఁపించుపటుగతి చెలువు మెఱయఁ

తే. గుంభసంభవుఁ డున్నదిక్కునకుఁ గవిసి
యడ్డుపడుసేనఁ జించి చెండాడు నక్కు
మారవరుమేని యొప్పును మగతనంబుఁ
జలము బలముఁ గీర్తించె నిర్జరగణంబు. 114

వ. అట్టియెడ. 115

తే. శకునికృతవర్మకృపకర్ణశల్యముఖ్యు
లైనయోధులు పెక్కండ్రు రణలదిశలఁ
బొదివి యతనికరంబునఁ బొలుచుచక్ర
మలతితునియలుగా నేసి రాగ్రహమున. 116

వ. ఏసిన నతండు రయంబున. 117

క. గద గొని యశ్వత్థామం
గదియుడు దంభోళికొదమకైవడి మెఱుఁగుల్

వొదలించుదాసిఁ గని కడు
బెదరి యతఁడు డిగ్గి పిఱిఁదికిఁ జనియెన్. 118

వ. సుభద్రాతనయుం డతని రథ్యంబులను సారథినిం జదియమోఁది మన
జోదులయమ్మల నేదు వెఱిఁగినచందంబున సొబలునిదెసకు నడచి యాత
నికి నడ్డపడినగాంధారుల సప్తవింశతిరథికులం బొరిగొనుటయుం బురికొని
తన్ను మార్కొనిన వసాతీయులం బదుంద్ర నేనుంగులతోడన పీనుం
గులఁ గావించి యందంద తఱిమిన కేకయసప్తకంబు రథసహితంబుగా
నగ్గలిక నుగ్గు సేసి డస్సి తుఁగాడుచుఁ బోరుదొలంగిన యోధుల నుల్లసం
బాడుచు నఱిమినవారి నుఱుమాడుచు వీరవ్రతంబు ధీరత్వనిష్ఠం జలుపు
చుండె. 119

ఉ. ఆసమయంబునం గడఁగి యాయిత మైనరథంబుతోడ దౌ
శ్శాసని రా నతం డడరి సారథిఁ జంపి హయంబులం బడఁ
ద్రోసిన నాఁత డల్గి గద వేకొని యుద్ధతిఁ దేరు డిగ్గ ను
ద్భాసితమూర్తులం బొలిచె భ్రాతృకుమారయుగం బుదాత్త మై 120

-: అభిమన్యుదుశ్శాసనసుతు లిరువురుఁ జచ్చుట :-

సం. 7-48-8

తే. ఇవ్విధంబున గదిసి నరేంద్రముఖ్య
నీదుమనుమలు సూపర నెమ్మనముల
కద్భుతంబును శోకంబు నావహిల్ల
లావు వెరవును మెఱయఁ జలంబు నెఱయ. 121

ఉ. ఒండొరు మీఱుకోపమున నుగ్రతఁ బోరి రుదగ్రు లై గదల్
మండఁగ నెత్తురుల్ సెదర మాంసము పిండిగ నెంపనుగ్గు లొం
డొండ ధరిత్రిపైఁ దొరఁగ నొప్పెడు మేనులు భ్రాల వానిలో
నుండక ప్రాణముల్ వెడలె నుబ్బునఁ గ్రాలఁగ దేవకామినుల్. 122

వ. ఇత్తెఱంగున. 123

చ. వనగజ మంబుజాకర మవారణఁ జొచ్చి కలంచి యాడఁగా
మనమునఁ గొంకు లేక కృప మాలినబోయలు ముట్టి చంపుచా
డ్పున భవదీయసేన పొరివుచ్చఁగఁ జుట్టును ముట్టి పార్థనం
దను నలయించి నిర్దయవిధంబునఁ జంపి రనేకసైనికుల్. 124

వ. అట్టియెడ. 125

సీ. జగము లన్నియును దేజంబున వెలిఁగించి
యపరాద్రి సేరినతపను మాడ్కిఁ
దఱి చైనకానలు దరికొని నీఱుగాఁ
జేసి యాటీనదవళిఖ విధమున
గగనంబుతో రాయు కరడులు గల జలం
బివురఁ జాటీనమహార్ణవము కరణి
మన్నతగతి నెడి యుర్వీపైఁ గడువిన్న
సైపడియున్న సుధాంశుభంగి

తే. బీరమునఁ దమవారికిఁ బెం పొనర్చి
యరుల సమయించి వస మటి యనువు దప్పి
తెగియుఁ జూడ్కికిఁ జాలవే గగుచుఁ బొలిచె
మహితమూర్తిశోభితుఁ డభిమన్యుఁ డధిప. 126

ఉ. నెత్తుటఁ దోఁగి వేల యెఱనింగితెఱంగున మండె నక్కుమా
రోత్తముఁ డందుఁ జంద్రుక్రియ నొప్పె సితాయుధఖండభూషణో
ద్యత్తమణిప్రభానములు తారల చందము నొంది యంద మై
యత్తటి నుల్లసిల్లె వసుధాధిప చూపఱుపిండు చూడ్కికిన్. 127

సీ. కరికళేబరములు ధరణీధరములు దు
రంగగాత్రమ్ములు గ్రాహసమితి
నరశరీరములు మీనములు గాఁ జేయక
తురికాదిశస్త్రంబు లురగకులము
రుధిరార్ద్రశరములు రుచిరప్రవాళముల్
ప్రేవులపోవులు ఫేనతతులు

వెత్తురువెల్లుల నీళులు భూషణ
స్తోమాస్థిచయముల తుమురు లిసుక
ఆ. గాఁగ నంబురాశికరణి సంగ్రామభూ
భాగ మొప్పు మిగుల భవ్యయోగ
నిద్ర నున్న విష్ణునికిఁ బాటి యగుచు నో
భిల్లె నమ్మ్రోరాఁయల్లుఁ డందు. 128

వ. అబ్బాలుండు. 129

తే. మహితలావణ్యమును సుకుమార మైన
యంగమునుఁ బూర్ణచంద్రనిభాననంబుఁ
గ్రొత్తపెంపుగ నెంతయుఁ గొమరు మిగిలి
చెన్నుఁ దలకట్టు నై పడియుస్నఁ జూచి. 130

క. నీనై నికు లెంతయుఁ సం
తోసిల్లుచు నార్చి రపుడు దుఃఖితు లై కుం
తీసుతులవారు దీనద
శాసంగతు లై రి బాష్పజలములు దొరఁగన్. 131

క. నెటి దప్పంబడి పెల్లుగ
నొఱలెడి నరవాజికరులయుల వభిమన్యుం
డటిముటిఁ బడుటకు వగ మదిఁ
బటిగొన నిల పెలుచ నఱచుభంగిఁ జెలంగెన్. 132

వ. ఆసమయంబున. 133

క. పెక్కుంద్రు గూడి యిమ్మెయి
నొక్కనిఁ జంపుట యధర్మ మోహో యని న
ల్దిక్కులను బెద్ద యెలుఁగున
నక్కజముగ భూతసంచయంబులు వలికెన్. 134

వ. ఇట్లు శౌర్యసారసంపాదితరౌద్రుం డైన సౌభద్రుండు వడుటయు వారిబలంబులు జీచ్చవడి భండనంబు దక్కి తలరిన ధర్మపుత్రుండు ప్రబల యోధవీరలోకంబు నాలోకించి యి ట్లనియె. 135

సీ. మార్బలంబులు సొచ్చి మాతంగములఁ గూల్చి
రథరాజిఁ గలఁచి తురంగమములఁ
ద్రుంచి పదాతులం దునుమాడి పెక్కండ్రు
సైనికప్రవరుల సమయఁ జూచి
మూఁకల విరియించి వీఁక నాచార్యాది
యోధుల నెల్లను నొక్కఁ దెసకు
వెలిచి వియచ్చరుల్ వినుతింప నాకంబు
చూఱ గొన్నట్టి యర్జునతనూజుఁ

ఆ. జూచి మనకు నేల శోకింప వైరుల
గం డడంచి గెలుపు గంద ముచిత
భంగిఁ బ్రొద్దుకొలఁది పరికించి మనసైన్య
ముల మర్త్త మెలమి దలకొనంగ. 136

వ. అని పలికి బరవసంబు నేసి నేనల బురికొల్పికొని యవష్టంభవిజృంభితుఁ డయి నిలిచేఁ బదంపడి యరుణకిరణుం డపరమహీధరంబుమౌళికిఁ సరసీరుహశేఖరం బై చెలువారం దదనంతరంబ రిత్తచోట్లును నెత్తుటఁ జొత్తిల్లుచున్న ట్లుండెఁ బిండుగట్టి పిశాచనిశాచరులు నలిరేఁగి రక్తపానంబును మాంసభాషనంబునుం జేయుచు మోదంబునం బొందుచు నాడుచుం బాడుచుండు కలకలంబునను గుణపభుణవ్యగ్రవిహంగసమునయతుములంబును బలలభాదనసంరంభివానివహకోలాహలంబునను బరమాభీలం బై నసంధ్యాకాలంబు నిరూపించి నిజశిబిరంబులకు నుభయబలంబులుం బోయె నప్పుడు నీ కొడుకు లుబ్బునం గొమరు మిగిలి యరిగిరి కాంతే యులు చిన్నఁబోయినయాననంబులతో శోకసంతప్తచిత్తు లయి చని రివ్విధంబున ధర్మ్మతనయుండు దననికేతనంబున కరిగి యచట నిఖిలపరిజనంబులుం దానును సన్నాహంబు లెడలించి శూన్యాకారు లై యున్న సమయంబునం దమ్మునిదెస కూరిమి నారం గూరిన వగ పెంపున ధైర్యంబు సొంపటి వివర్ణవదనుం డగుచు నిట్లనియె. 137

-: అభిమన్యునిమరణమునకు ధర్మరాజు దుఃఖించుట :-

సం. 7-49-1

మ. గురుశారద్వతముఖ్యయోధవర సంగుప్తంబు నిర్భేద్య ము
ద్ధుర మాసైన్యము దానిఁ జొచ్చి ననుఁ బ్రీతుం జేయఁగాఁ బూని యొ
క్కరుఁడుఁ గోవ్వలలోనఁ జొచ్చుబలుసింగం బొక్కొ నా నట్లు సొ
చ్చి రయం బార నసేకపీరశిరముల్ చెండాడె నుద్దండుఁ డై. 138

క. ఈసును రోసముఁ గలదు
శ్వాసను నొప్పించి పఱపి చతురంగములఁ
గాసిలఁ జేయుచు న ట్లు
ల్లాసముతో మెలఁగగాఁ దలంచె యొరులకున్. 139

తే. కొడుకుఁ బొడగాన కర్జునుఁ డడిగెనేని
వానితో నింక నే మనువాఁడ వారికి
నతనిగారాబుచెలియలి కధికదుఃఖ
మేన చేసితి వగవంగ నేమి గలదు. 140

క. బాలుఁడు సుకుమారుఁడు పె
క్కాలములం జొచ్చి యెఱుఁగఁ డనక మొన సొరం
జాలుదు చొరు మని పనిచితి
నేలా న న్నాస దోస మెఱుఁగఁగ నిచ్చున్. 141

క. కుడువను గట్టను బూయను
దొడువను బోఁబనిచి కాక తొలుత మొన సొరం
గొడుకుం బనుచుట కెవ్వఁడుఁ
గడఁగునె నాయట్టిపాపకర్ముఁడు దక్కన్. 142

తే. వానితోడిద లోక మై యేను బోవ
నైఁ బోఁగన్నఁ బుత్రశోకాతురత్వ
మున నితాంతవివర్ణతఁ బొందుచుండఁ
జూడ కుండెడివాఁడ నర్జును మొగంబు. 143

ఉ. వాసవునంతవానికిని వచ్చినయాపగ దీర్చుఁ గాలకే
యాపురు లట్టిబల్పగఱి నైనను ద్రేల్మిడిఁ ద్రుంచు నాజి న
వ్యాసవియాత్మజుండు పగవారలచే హతుఁ డైనమర్దళం
జేసి యలంతఁ జేడ్పడఁగఁ జేసె విధాతృని నేమి సెప్పుదున్. 144

చ. కొడుకు వధించి రన్నఁ గురుకోటిని నెట్టన యల్గి రూపు మా
వెడుము కడంగి పార్థుఁ డెదఁ బేర్చినశోకము వార్పఁ జాలువే
వుడమి ధనంబు వాకము విభూతియుఁ జేరెనయేని నల్లన
వ్వెడునభినున్యనెమ్మొగము వే యగుపాలును బోల నేర్చువే. 145

వ. అని మఱియు ననేకప్రకారంబులం బలవించుచున్న సమయమునం
గృష్ణద్వైపాయనమునీంద్రుం డయ్యెడకు విజయంచేయుటయు నవ్వి
భుండు ప్రత్యుత్థానంబు సేసి దండప్రణామం బాచరించి యాసనవిన్యా
సనప్రముఖపూజావిశేషంబుల వారాధించి యమ్మహాత్మునితో ని ట్ల
నియె. 146

సీ. పరసేన భేదింపఁ బనిచితి నేను సౌ
భద్రుని వాఁడు నబ్బలము సొచ్చె
వెనుక నేమును బొచ్చి చనఁగ సైంధవుఁడు మ
మ్మాఁగినఁ దోడ్పడ ననువు దప్పె
నప్పుడు మెక్కంద్రు రప్పాడి నవ్వీరుఁ
బొదివిన వాఁడి బోయె నట్లు
సుకుమారమూర్తిఁ బుత్రకు నొంటిమైఁ బిన్న
పాపని నలుఁగుల పాలుపడఁగఁ

ఆ. బనిచి తాను బ్రతుకుపాపాత్ముఁ డెందును
గలఁడె విపులశోకజలధి మునిఁగి
వేర్చుతల్లడమున బిమ్మిటి కొనియెడుఁ
జిత్త మింక నేమి సేయువాఁడ. 147

వ. అనిన విని మునీశ్వరుం డమ్మనుజేశ్వరున కి ట్లనియె. 148

చ. పలుపురురాజులం దునిమె బల్లిదుఁ డాతఁడు పిన్నపాపఁడే
యలుఁగులపాలు సేయ కభియాతులు పువ్వులకోల సాఁతురే
కలఁగుదురే విపద్దశల కాటీయ నార్యులు సాపు లింతవిం
తలె గరుడోరగద్యుచరదానవకోటులచావుఁ జూడమే. 149

క. ఎప్పాట నెవ్వరికి విధి
దప్పింప వశంబె ధైర్యధనఘనుఁడవు నీ
విప్పురుసున వడలుట గడు
నొప్పదు శమియింపవలయు నుర్వీనాథా. 150

వ. అనిన సాత్యవ తేయునకుం గొంతేయాగ్రజుం డిట్లనియె. 151

చ. వెరవును లావునుం గలిగి విక్రమసంపద నొప్పి ధీరు లై
పరఁగిర కాని తమ్ము మృతభావవికారము నొందకుండ సు
స్థిరముగఁ బ్రాణరక్షణము సేయఁగ రాజులు సాల రై రె యె
వ్వరుఁ దలపోయ మృత్యు వనివార్యమె శాపసముఖ్య యిమ్మొయిన్. 152

వ. అనుటయుఁ బారాశర్యుండు పాండవాగ్రజున కిట్లనుఁ దొల్లి యిట్లు
పుత్రమరణశోకాతురుం డైనయకంపనుం డనురాజు నారదమునిచేత
మృత్యుప్రకారంబు దెల్లంబుగా విని యుపశమితశోకుం డయ్యె నని
విందు మయ్యతినోసంబు తెఱం గెఱింగించెద నది నీయంతఃకరణంబు
సంతాసంబు మాన్పి శాంతి యొనర్పు నవహితుండ వై యాకర్ణిం
పుము. 153

సీ. జగతు రకంపనుపై నెత్తి వచ్చి శ
య్యము సేసి యాతని నడఁగఁ బట్టి
కొనుటయుఁ జూచి తత్తనయుండు హరి యను
వాఁడు దోర్దర్పదుర్వారమూర్తి
యవ్వీరోధులమీఁద నడరి బల్విడిఁ దండ్రి
విడిపించి విక్రమవిహరణమునఁ
దనివోక మఱియు నుద్ధతిఁ గరిరథహోట
భటనికాయంబుల బడలుపటుప

ఆ. నుగ్రు లగుననేక యోధులు చలమునఁ
గూడుకొని మహాస్త్రఘోరశస్త్ర
తతుల నక్కుమారు మృతుఁ జేసి రప్పుడు
గనలి రభసమున నకంపనుండు. 154

క. విపినంబు నడఁచుదవళిఖి
కుపమాస్థాన మయి పగఱయొప్పు సెఱచి యా
త్మపురమ్ము సొత్తెంచెం దూ
ర్యపటుధ్వను లెసఁగ ననిమిషాధిపుభంగిన్. 155

వ. ఇట్లు గెలిచి వచ్చియు 156

ఆ. పుత్రుఁ దలఁచి తలఁచి పొగులుచు నున్నయ
న్నరవరేణ్యుకడకు నారదుండు
సెమ్మి వచ్చుటయును నిభృతుఁ డై యాసనా
ర్ఘ్యాదిపూజనంబు లాచరించి. 157

వ. అతనికడనుండి యమ్మహీపతి యత్తాపసముఖ్యునకు నిజవృత్తాంతం బెఱిం
గించి కొడుకుగుణంబు లగ్గించి వానిం గోలుపోవుటం జేసి విజయంబు
ప్రియంబు సేయ కున్న దని తనవగపును దెలిపి మఱియును. 158

• క. మునినాయక మృత్యువు ప్రభు
వని విందుము లోకమునకు నది యెట్లొకొ త
జ్జననంబుఁ దత్ప్రభావము
వినఁ దలఁచెద నుచితమేని వినిపింపు తగన్. 159

–: నారదుఁ డకంపనునకు మృత్యుదేవతాప్రభావం బెఱిఁగించుట :–

సం. ఆను–1–8–67 పంక్తి

వ. అనిన విని యమ్మహాత్ముండు గరుణాయత్తచిత్తుం డై యతని కిట్లను
బంధుమరణశోకం బుడుపం జాలెడుమృత్యుప్రకారకథ వినుట మేలు
నీవవధానపరుండ వై వినుము నెప్పెదం బ్రజాపతి ప్రజలసృజియించి పదం
పడి సంహారంబు లేమిం జేసి భూమికిఁ దదీయభారంబు దుర్భరం బగు

టయు ననుసంధించి చింతాక్రాంతుం డై తత్సంహారంబునకు నుపకర
ణంబు గానక కటకటంబడిన నతనియింద్రియంబులవలన మహోజ్వలనంబు
జనియించి యెల్లదిక్కులం బరఁగి చరాచరాత్మకం బైన భూతవ్రాతంబు
దహింపం గడంగుటయు భువనహితార్థంబుగా భవుండు సని కమలభవు
శరణు సొచ్చినం బ్రజ్వరిల్లు చున్న యమ్మహానుభావుం డద్దేవు నాలో
కించి యాదరభరితాంతఃకరణుం డై. 160

క. నీకోరికి యప్రతిహత
మేకార్యము గోరి వచ్చి తెఱఁగింపు మమే
యాకార కామహర యది
సేకొని యీఋణము యేను జేసెద ననుడున్. 161

ఆ. అభవుఁ డిట్టు లనియె నఖలసృష్టిక్రియా
కర్త వగుట నీవ కలుగఁ జేయఁ
గలిగి భూతకోటి యెలమిఁ బొందఁగఁ గోప
మెత్తి రూపుమాప నేల యిపుడు. 162

వ. నాకుం గా లోకంబులం గరుణాలోకంబున నావరింపు మనిన విని
యంబుజాసనుండు నాయందుఁ గోపంబును గామంబును లేవు వినుము
ప్రజాభారపీడిత యైన భూమిదేవి దనడప్పి యెఱిఁగించినం దదీయహి
తంబు సేయం బూని సంహారంబు గావించువాఁడ నై దానికి నుపా
యంబు విచారించి యెద్దియుం గాన నై తి నది కారణంబుగా నన్నుఁ
గ్రోధంబు వొందె ననవుడు భూతనాథుండు. 163

చ. అనఘవిచార నీ వరయు మన్నఁ దగం గడునిష్ఠ లోకపా
లన మొనరింతుఁ గాన యనలం బయి నీదగునల్క లోకము
న్మును మిడి కాల్పఁ జొచ్చినఁ గనుంగొని యేఁ గృప పుట్టి చెప్పెదఁ
జనునె మహోగ్రకోపవివశత్వము నీకుఁ ద్రిలోకనాయకా. 164

వ. చరాచరంబు లన్నియు నొక్కఁ పెట్ట భస్మీభూతంబులు సేయ నేల ధరణీ
భారంబు వాయుటకై యుచితసంహారంబు గలుగునట్లుగ నొండుదెఱంగు
దలంపుము కోపం బుపసంహరింపు మివ్వరంబు నాకొసంగు మనవుడు

నిహతపాపకళంకుం డైన యాశంకరునకులకు నతం డయ్యలుక నడం
చిన నయ్యనలం బాఱుటయును భువనంబులు ప్రమోదంబు నొంది యా
శంకరశతానందుల నభినందించె నట్లుక్రోధోపశమనం బాచరించునమ
యంబున. 165

సీ. కమలాసనునియింద్రియముల రక్తాస్యయు
నసితాంగియును నరుణాంబరయును
నగునింతి జనియించి యల్లన నగుచుగెం
జాయ రంజిలులోచనము లలర
నాజగన్నాథుల నలవోకవోలెఁ గ
న్గొని దక్షిణమునకుఁ జన నజుండు
మెలుపుతో మృత్యువ మృత్యువ యెట వోయె
దని పలుమాఱు సాంత్వనము దోఁపఁ

తే. బిలిచి సంహారబుది నా కొలయఁ బొడము
కనలునం దుద్భవించితి గాన నీవు
దొడగి వాసి లే కెల్ల జంతువుల సంహా
రింపు నాపంపుమై నీకుఁ బెంపు గలదు. 166

వ. అనిన విని మృత్యుదేవత దుఃఖిత యయినం గన్నీరు దొరంగె నయ్యశ్రు
బిందువులు పద్మజుండు పాణిపుటంబునం బట్టి లోకహితార్థంబుగా ననేక
భంగుల ననునయించిన నచ్చాంత గాడ్పున నల్లాడుతీఁగ లెఱుంగునం
జలించి యంజలి ఘటించి యవ్విరించి కిట్లనియె. 167

తే. నీవు సృజియించి తలె నన్ను దేవదేవ
యేను క్రూరకర్మమునకు నెట్టు లోర్తు
బంధుమరణశోకార్తు లై పనవుజమల
వివిధభంగులయొలుఁగులు వినఁగఁ జాల. 168

వ. ఈయధర్మంబునకు వెఱతు నీవు నామీఁద గృప సేయు మిట్లు నన్నుం
బనుపక తపశ్చరణంబునకుం బనుప వలయు నివ్వరం బిమ్ము భవదనుజ్ఞ

వడసి ధేనుకాశ్రమంబునకుం జనియెద ననిపలికినం బరమేష్ఠి యన్నిర
జాతి నిరీక్షించి. 169

సీ. నినుఁ బ్రజాసంహారమునకు నై కల్పించి
నాఁడఁ గావున నీమనంబునందుఁ
బొడమువిచారంబు నుడిగింపు మిట్లుగాఁ
గలయది యైనయికార్యమునకు
నన్యథాత్వం బేల యగుఁ బ్రజాసంహార
ణము ననిందితసమయముగఁ జేయు
మీ పవళ్యంబును నావుడుఁ గడుభయం
బున నప్పటికి నియ్యకొని మృగాక్షి

తే. నలువవదనంబు సూచుచు నిలిచె నతఁడు
ప్రీతుఁ డై లోకములఁ గృపవెంపుతోడి
దృష్టిఁ గనుఁగొన నవి పరితుష్టిఁ బొందెఁ
జంద్రమౌళియుఁ దనయిచ్చఁ జనియెఁ బ్రీతి. 170

వ. మృత్యుదేవియుం బరమేష్ఠికిం బ్రణమిల్లి. 171

తే. అచటు వాసి రయంబున నరిగి ధేను
కాశ్రమంబున నియమంబు లాచరించి
నంద కౌశికి యనియెడునదులఁ బెక్కు
వ్రతము లొనరించి మఱియుఁ దీర్థముల నెల్ల. 172

వ. అద్దేవు నుద్దేశించి పెద్దకాలం బనేకవిధంబుల దుష్కరంబు లగుతపంబులు
సేయుచుం బోయి హిమశైలశిఖరంబున సంయతాత్మ యై యున్నఁ
జతురాననుం డమ్మానినికిం బొడసూపి మృత్యువ నీ వత్యంతనిష్ఠురనిష్ఠా
నియమంబు లేల యనుష్ఠించెద వనిన నంయ్యంగన సమాధానంబున నున్న
ప్రజల మెడలు నులిచి చంపంజాల నన్ను నీపనికిం బంపకు మధర్మభయం
బున నిన్నాశ్రయించెద నార్త నై ననాకు శరణంబ వగు మని ప్రణమి
ల్లిన నతం డిట్లనియె. 173

ఆ ఇంతి నీ కధర్మ మేల యయ్యెడు నాదు
పనుపు సేయ నిన్ను బరమధర్మ
మొందు విమలకీర్తి యును జెందు నట్లుగా
వరము లిత్తు మేను హరుఁడు నీకు. 174

వ. ఏ మనుసంధించినపనికి నీకు భయం బేల చతుర్విధభూతకోట్లు నుపసంహరింపు మనిన నత్తన్వి దేవరయాజ్ఞ దలమోచి చేయుదానంగాక యొక్కవిన్నపం బవధరింపుము లోభంబును గ్రోధంబును నీర్ష్యయు నసూయయు కలిగించి జంతువుల శరీరంబుల వికృతిం బొందింప వలయు ననవుడు నతండట్లయయ్యెడు నదియునుం గాక నీయగ్రబిందువు లెన్ని యన్నియు రోగంబులై జనంబులం జావం జేయంగలయవి దానంజేసి యధర్మంబు నిన్నుం బొరయ నేరదు ప్రాణిమారణంబు నీకుం బరమధర్మం బగు భవదీయశుభం బేను గోరెద నీవు ధర్మస్వరూపంబ వీవిశ్వంబునకు నీశ్వరి వట్లు గావునఁ ప్రాణసంయమనంబు భవదధీనంబు సర్వజీవులయెడం గామరోషంబు లుడిగి జీవంబుల నాకర్షింపుము తత్ప్రకారంబు ధర్మతత్వంబు నీకు భయం బేమి మిథ్యావర్తనుల నధర్మంబ సమయించుఁ బొమ్మనిన నమ్మానిని శాపభీతిని దన్ను నధర్మంబు వొంద దను మాటను దన్ని యోగం బంగీకరించె నవ్విరించివచనంబుల తెఱంగున నాధివ్యాధులు గాత్రహానిం జేయ నామృత్యుదేవత ప్రాణాపహారిణి యగుటం ప్రాణంబులం బాసి దేవాదిభావంబులం బొందుచు మనుష్యత్వంబు నొందుచుండు.

తే. భీమనాదుండు భీముఁ డుద్దాముఁ డప్ర
తర్క్యతేజోమయుఁడు జగత్ప్రాణుఁ డొడలు
మనుపఁ జెఱుపంగ నొడయండు సనుట మగుడ
నరుగుదెంచుట వింత గా దతని కెందు. 176

క. నరు లమరు లగుదు రమరులు
నరు లగుదురు గాన నీదునందనునకు భూ
వర వగవ నేల యతనికిఁ
జిరవిరస్వర్గసుఖము సేకుఱి యుడున్ం. 177

క. అగణితదుఃఖాత్మక మి
జ్జగ మాతఁడు దీని దొఱఁగి సౌఖ్యాత్మక మై
వగ చెంతలఁ జేరనియ
జ్జగమునఁ బుణ్యాత్మపురుషసంగతి వడసెన్. 178

వ. నీకు వగవఁ బని లేదు బ్రహ్మకల్పితం బైన యీనిశ్చయంబు నిరూపించి ధీరులు దెగినవారలకు వగవ రని చెప్పిన నారదునకు నయ్యకంపనుం డిట్లనియె. 179

క. మునినాథ నీవు సెప్పఁగ
ననఘుం బగునీసమంచితాఖ్యానం బే
విని గతశోకుఁడ నై తిని
మనము ప్రియం బందె నతిసమాధానమునన్. 180

వ. ఆనుచు వినతుం డగుటయు నమ్మునిదనదైన యశోకవనంబునకుం జనియె నని పలికి పారాశర్యుండు. 181

క. ఈయితిహాసం బాయువు
శ్రీయును నారోగ్యమును విశిష్టగుణంబుం
జేయు జనములకు జగతీ
నాయక వ్రాసినఁ బఠించినం దగ వినినన్. 182

వ. అభిమన్యుండును భండనంబునఁ బిఱుసనక శరశరాసనాదివివిధాయుధంబులఁ బడలు వఱచి వీరస్వర్గసౌఖ్యంబును బ్రఖ్యాతియుం బడసె నీకు నడలం బని లే దని చెప్పిన విని ధర్మతనయుండు దనమనంబున నుత్తమోత్తమధర్మంబు తెఱం గిట్టిద యగుట దలపోసియు శూరులు పుణ్యలోకంబున సుఖం బుండుటయుం దెలిసియు నెవ్వగ విడిచి వెండియు వేదవ్యాస మునీశ్వరుతో ని ట్లనియె. 183

ఆ. మును ప్రసిద్ధిఁ బొంది చనినభూపాలక
శ్రేష్ఠు లెవ్విధమునఁ జేసిరొక్కొ
క్రతువు లవ్విశిష్టకర్మజాతముఁ దెలి
యంగఁ జెప్పి నన్ను వాదరింపు. 184

వ. అనిన విని యమ్మనుజపతితలంపు గనుంగొని కృష్ణద్వైపాయనుండు నీ
వి ట్లడుగుట నీకొడుకు దొంటిమహారాజులయట్టివాఁడు గావున నక్కు
మారునకు వారలకుం బుణ్యగతిదారతమ్యం బెట్టిదియో యని యర
యుట గా నోపు నని యూహించెద ననవుడు నతండు మీదివ్యచిత్తంబున
నవధరించినదానిం గా దన నెట్లు వచ్చు నవ్వానిని విన వలతు నానతి
యిండు. 185

చ. అనుటయు నమ్మునిప్రవరుఁ డాతని కి ట్లను నధ్వరప్రవ
ర్తనులు దపఃప్రదీప్తులును దానసమగ్రులుదాత్తశీలురుం
జనియెడు నట్టిచోటు లోకసంపదయే రణశూరకోటి క
ర్జునసుతుఁ డత్యుదాత్త మగుచోట సుఖస్థితి నుండు భూవరా. 186

వ. అది యట్లుండె మహితాత్మ లయినమహీపతుల వరిష్ఠకర్మానుష్ఠానంబుల
తెఱం గెఱుంగుట మేల కాదె యంత లంతలు మానుసులు మడిసిరి గాని
పుడమి నిత్య లై నిలువంబడ రది వినుటయు నీమనశ్శోకోపశమనంబు
సేయుం జెప్పెద నాకర్ణింపుము. 187

-: వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మరాజునకు సువర్ణష్ఠీవిచరిత్రంబు చెప్పుట :-

సం. అను 1_8_300 వంక్తి

క. జనపాలక సృంజయుఁ డను
మనుజేంద్రుఁడు పుణ్యమూర్తి మహిమాస్పదుఁ డి
వ్వననిధివలయములోని య
వని నొక్కఁడ యేలు దుర్నివారస్ఫురణన్. 188

వ. సంతానార్థి యయి సంతతంబును భూసురపూజనంబులు సేయుచుండు
నానరపతికి నారదుండు సఖుం డగుట నతనిపాలికిఁ బలుమాఱు నరుగు
దెంచుచుండు నొక్కనాఁడు విప్రవరు లతిప్రయత్నంబునం గూడికొని
యమ్మునివరునితో నిమ్మహీపతికోర్కి దీర్పవలదే యని చెప్పిన. 189

క. అతఁ డతనితోడ భవదీ
ప్సిత మెయ్యది నాకు నేల చెప్ప వనుడు నం

చితగుణుఁడు రూపసియు నగు
సుతుఁ గోరుదు నెపుడు నేను సురగణవంద్యా. 190

వ. అక్కుమారుండును మూత్రపురీషలాలాశ్రుస్వేదంబులు సువర్ణంబు లగు నట్టి వాఁడు గావలయు ననిన నమ్మహీపతికి నమ్మహాత్ముం డవ్వరం బిచ్చె నాసృంజయుండు నత్తెఱంగు తనయుం బడసి సువర్ణష్ఠివి యనుపే రిడి ప్రియంబునం బెనుచుచు వానివలనం గనకం బనుదినంబు నుత్తరోత్తరాభి వృద్ధి యగుచుండ సమృద్ధి నొంది శయనాసనసదనప్రాకారప్రభృతి సమస్తవస్తువులును గాంచనమయంబులు గావించికొని యసమానమహి మానందంబునం బ్రకాశుం డై. 191

క. విలసిల్లుచు నుండఁగ ప్రము
చ్చిలి పట్టి కుమారునోరఁ జీర దుటిమి వెం
గలు లగుక్రూరులు గొందఱు
వెలువడఁ గొనిపోయి యొక్కవిపినములోనన్. 192

క. కడుపు ప్రచ్చి యొడలు గలయంగ జల్లించి
పాపి పాపి చూచి పసిఁడి గాన
కచట శవము వైచి యరుగుచునుండి త
త్కర్మఫలముఁ దమ్ముఁ గలఁచుటయును. 193

వ. ఆపాపాత్ములు దమలోనం గలహించి యొండొరుల వధించి యందఱు నధోగతిం జెందిరి సృంజయుండును గొడుకుం గానక వెదకి తత్కళేబ రంబుగని పరలోకక్రియలు నిర్వర్తించిశోకంబునం బలవించుచున్న నన్న రేంద్రుకడకు నారదుం డరుగుదెంచి యతనిచేత నర్చితుం డై. 194

క. జననాథ యిట్లు శోకం
బునఁ గుందినఁ దనువు విడిచి పోదె యుసుఱు స
చ్చినవారలు పత్తురె యే
డ్చినఁ జెలిమిం జేసి హితము సెప్పెద నీకున్. 195

-: షోడశరాజ చరిత్రము :-

సం. అను 1-8-360 పంక్తి

వ. అవధానాయత్తం బగుచిత్తంబుతో వినుమని యిట్లనియె. 196

సీ. సంవరుఁడనుమహాసంయమి దేవతా
గురుతోడి యీసున నరుగుదెంచి
వూని యుపద్రష్ట యై నడపంగ హి
మాచలపాదంబునందు శక్ర
వరుణప్రభృతు లై నసురలు మహామునీం
ద్రులును సహాయు లై మెలఁగుచుండ
శాలాప్రముఖభవ్యసాధనంబులు గన
కమయంబులుగ వస్త్రకాంచనాజ్య

ఆ. దధిపయఃఫలాదితర్పణద్రవ్యప
మృద్ధి సకలజనులు మెచ్చఁ బెక్కు
లధ్వగములు సేసె నట్టిమరుత్తుండు
నిత్యపదవి నుండ నేర్చెనయ్య. 197

సీ. సవ్మార్గమున రాజ్యసంపద నొంది భూ
సురపూజ లొనరించి సువ్రతముల
బృందారకులఁ బ్రీతి బొందించెఁ దన కర్థి
బర్జన్యుఁ డేఁచేఁటఁ బసిఁడివాన
కనకమయము లై నకర్కటఋషనక్ర
కూర్మచయముతోడఁ గురియుచుండ
నయ్యర్థ మెల్ల ధనార్థుల కిచ్చుచుఁ
గురుజాంగలంబునఁ బరమనిష్ఠ

ఆ. నశ్వమేధముఖము లై న రాజార్హాయ
జ్ఞములు పెక్కు సేసె సకలజనులుఁ
బొగడునట్టిపాడి నెగడె సుహోత్రుఁ డ
ద్భుతుఁడు దెగిడె ననఁగ వినమె యధిప. 198

సీ. కాంచనాలంకారకాంతంబు లై రూఢి
కెక్కినగజములు పెక్కువేలు
జవసత్వరూపాదిసకలగుణములఁ బెం
పెసఁగినహయము లనేకలక్ష
లమలసువర్ణమయము లగుకొమ్ములం
గొమరారుపశువులు గోటు లూర్జి
తాంగకవిలస దజావికంబులు గణ
నాతీతములు కన్య లప్రమేయ

ఆ. లక్షలరత్నవిరచితాభరణంబు ల
నల్పములు మహీసురావళులకు
నిచ్చి చేసెఁ గ్రతువు లెన్ని యేనియు నంగుఁ
డతఁడు నన్నలోకగతుఁడు గాఁడె. 199

సీ. ఏడుదీవులయందుఁ గ్రీడాగతులఁ దన
రథము చరింప నరాతు లనఁగ
వినయు నెఱుంగక విభవ మార్జించుచోఁ
బ్రజల నొప్పింపనిపర పుణ్య
కర్మంబునకు మెచ్చి గారవంబునఁ దన
కతయధనము ఫాలాక్షుఁ డొసఁగ
నశ్వమేధములు జాహ్నవిపొంత శిష్టజ
నా కీర్ణములుఁగ బె ర్కాచరించెఁ

ఆ. దారకములు వృష్టిధారలు లెక్కింప
వచ్చుఁ గాని యతనియిచ్చుగోవు
లెన్నఁ గొలఁది గాదు సన్నుతిపాత్ర మా
శిబికి నుర్వి నునికి సెల్లె నయ్య. 200

సీ. యౌవనంబునఁ దప మాచరింపఁగఁ దండ్రి
పంపున నరిగిన పెంపుకలిమి
సేతువు జలధిఁ బ్రఖ్యాతంబుగా నొన
ర్చినమర్త్యలోకపావనవిభూతి

త్రైలోక్యకంటకు దశముఖు బంధుయు
క్తంబుగాఁ జంపిన కలితనమ్మి
కాలుర మరణంబు వాటిల్ల కుండంగఁ
జేసినయత్యంత చిత్రమహిమ

ఆ. గలిగి యశ్వమేధములు మున్నుగా ననే
కాధ్వరము లొనర్చి యఖిలజనులఁ
దల్లి వోలె నరసి దశరథరాముండు
గాలవశత నొందెఁ గాదె యధిప. 201

సి. పూర్వవంశ్యులఁ గావఁ బూని వియద్గంగ
నవని భాగీరథి యనఁగఁ బఱపి
శక్రుండు మెచ్చఁ బరాక్రమంబునఁ బేర్చి
యప్రతిహతముగ నశ్వమేధ
యాగంబు లొనరించు నప్పుడు వేయువే
లరదంబులందుఁ గన్యల నలంకృ
తలఁ జేసి యునిచి రథంబు రథంబున
కిభములు నూఱు నూఁజేసి యేనుఁ

తే. గేనుఁగునకు గుజ్జములు వేయేసిపాటి
హయముహయమున కట్లఁ గోచయ మమర్చి
భూరిభూరియుతంబుగ భూసురులకు
నొసఁగినట్టి భగీరథుఁ డున్నవాఁడె. 202

సి. అర్థి విశ్వావసుం డాదిగాఁ గలుగుగం
ధర్వులు హృద్యవాదన మొనర్ప
నప్సరోనికురుంబ మాటలుఁ బాటలు
నై వినోదింపంగ నమరగణము
బహువిధాలంకారభంగులు విన్నాణ
ములుసూప దివ్యమునులు నుతింప
మనుజలోకం బెల్లఁ గనకాన్న వస్త్రభూ
షణ చానములఁ దృప్తి సనఁగ నశ్వ

ఆ. మేధసమితిఁ జేసి మెప్పించె నింద్రుని
శతతమాధ్వరమున నతఁడు హయము
నాస పడిన నిచ్చె నాదిలీపునిఁ జూపు
మా ధరిత్రి నిపుడు మనుజనాథ. 203

సీ. జనన మాదిగఁ బాకశాసనుకరమునఁ
బ్రభవించు నేయును బాలుఁ ద్రావి
ద్వాదశదినము లాతఁడు గారవింపంగ
వర్ధిల్లి పంద్రెండువత్సరముల
ప్రాయ మై రాజ్యసంప్రాప్తికి నేతెంచి
యర్కునియుదయంబున స్తమయము
నగుపట్లు పొలిమేర లైనమహోక్షేత్ర
మంతయు నొక్కండ యనుభవించి

ఆ. యన్నపర్వతముల నాజ్యనదుల విప్ర
భోజనము లొనర్చి రాజసూయ
ములను నశ్వమేధములుఁ జేసె మాంధాతృఁ
డింద నిలిచెనే నరేంద్రముఖ్య. 204

సీ. అనిమిషాసుర యుద్ధమున నసురావళి
నసమయించి వర్ణాశ్రమముల నేర్ప
రించి భూమి యలంకరించి యగ్నిష్టోమ
హయమేధవాజపేయాతిరాత్ర
పౌండరీకము లనఁబరంగిన యధ్వరం
బులనేకములు సేసి భూసురులకు
నఖలభూములఁ గలయర్థంబు లెల్లను
దన కని యేమియు ననుప కిచ్చె

ఆ. శుక్రునుల్లుఁ డనఁగ శోభిల్లుతనయందు
ధర్మతత్త్వ మూర్జితముగ నియమ
నిష్ఠుఁ డై యయాతి నెగడె శాశ్వతుఁ డయ్యె
నే నృపాల యమ్మహీశ్వరుండు. 205

సీ. ఓర్వక పెక్కండ్రు ఋత్వీకు లొక్కటఁ
బై నెత్తి వచ్చిన భండనమున
వారి హేతిచ్ఛత్రవాహనధ్వజములు
నటికిన నడునడు నడిఁకి వార
లభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి
యేలె నీ పెన్నేల యెల్లఁ దాన
కొన్ని యధ్వరములు పెక్కు లొనర్చి వే
దుకఁ బాయసమ్ములు నపూపములు మోద

ఆ. కములు లోనుగాఁగఁ గలవంటకముల ను
ర్వీసురావళులకుఁ బ్రీతిఁ జేసి
దక్షిణలుగ మణివితానంబు లిచ్చిన
యంబరీషుఁ డేమి యయ్యెఁ జెపుమ. 206

సీ. లతభార్యల నుపలాలించి యొక్కొక్క
వెలఁదికి వేవురు వేవు రాత్మ
జులు గాఁగఁ బదికోటు లలఘుమూర్తులఁ గాంచె
వారును దోర్బలోజ్జ్వలులు నార్య
చరితులు నై పేర్చి తురగమేధంబు లం
దఱు బహుదక్షిణోదాత్తభంగిఁ
జేయుచుఁ దనపంపు సేసి వర్తింపంగఁ
దానును విశ్రుతాధ్వరములొప్ప

తే. బెంపుసొంపును సువ్రతసంపదయును
నిర్మలశ్రద్ధయును గర్మనిపుణతయును
నెఱయ శశిబిందుఁ డొనరించి నెగడె నతఁడు
వడయఁ జాలెనె యెన్నఁడుఁ బెడనియొడలు. 207

సీ. అధికతపంబున నగ్ని నారాధించి
ప్రత్యక్ష మగుటయు బ్రహ్మచర్య
వృత్తంబు దమమును వేదవిత్త్వము సహిం
సయు శాస్త్రదానంబు శమము వదము

గాఁ గోరికొని వేదికాస్థలి మణికన
కాత్మిక యై ముప్పదాఱు యోజ
నముల దైర్ఘ్యము నంత కమరువిస్తారంబుఁ
గలుగంగ నొనరించి క్రతువు సేసి

తే. విప్రతతులకు దాని నతిప్రియముగ
నిచ్చి తనవేర గయ నుతి కెక్క వటము
పొగడు వడయంగఁ బుణ్యుఁ డై నెగడె గయుఁడు
భూవరోత్తమ యతఁ డెందుఁ బోయెఁ జెపుమ. 208

సీ. ఇరువదివేవురు పరిణతపాచకు
లభ్యాగతులకును నతిథులకును
వాటించి క్రొత్తగాఁ బవలును రేలును
వలయునన్నము లిడ వెలసెఁ బఱువు
లర్థి నుత్తమగతికై తాను చనుదేర
విశసించు నమరులు వేడ్కతోడఁ
బొడసూపి కడుపారఁ గుడుర హవిర్భాగ
ములు వెట్టు నివ్విధమున మహోద్ధు

తే. తముగ నొనరించె సత్క్రియాగము దదుత్స
వంబు గొనియాడవచ్చిన వార లెల్ల
బ్రచురపుణ్యాత్ముఁ డన నొప్పె రంతిదేవుఁ
డవ్విభునకును వలసె లోకాంతరంబు. 209

సీ. శరభసింహవ్యాఘ్రసత్త్వచయంబుల
నేడిక లెట్లట్ల యెక్కి యాడి
కట్టుచు విడుడుచుఁ గణ్వాశ్రమంబున
దమియింపఁగా సర్వదమననామ
మిడియె నమ్మునిపదంపడి మహారాజ్యప
దస్థుఁ డై కాళిందితటమునందు
భాగీరథీతీరభాగంబునను సర
స్వతిసమీపంబున నాశ్రమేర

తే. రాజసూయాదివివిధాధ్వరము లొనర్చి
కనకనిర్మితకరితురగమరథంబు
లసదృశప్రీతి విప్రుల కొసఁగె భరతుఁ
డన్న రేంద్రచంద్రుండులు జన్న వాఁడ. 210

సీ. మిట్టుఁ బల్లంబు నై మెలఁగంగఁ దనరథ
ప్రముఖవాహనములఁ బఱప ననువు
గా కున్న మేదినిఁ గడుసమస్థలి గాఁగ
వెరపున నొనరించి విశ్రుతముగఁ
దనపేరఁ బృథివి నా జనఁ జేసి గోరూప
మైనయవ్యసుమతి సమరగణముఁ
బనిచి యోషధులును బహురత్నములుఁ బిది .
కించి జగంబుఁ బోషించెఁ బృథుఁడు

తే. నేసె నానాధ్వరము లవి సెప్ప నేల
సకలధాత్రియు బ్రాహ్మణసమితి కిచ్చె
నమ్మహానుభావునకును నతులయశము
కాక సుస్థిర మయ్యెనే కాయ మనఘ. 211

సీ. బ్రహ్మనిద్వేషంబు పరికించి కోపించి
యవిధేయుఁ డైన సహస్రబాహుఁ
బరిమార్చి నృపతులఁ దర మిడి తునుమాడె
నిరుపదియొక్కమా ఱెల్ల చోట
నందఱ యేలెడునన్నిభూములుఁ దాన
యేల ధర్మజ్ఞులపాలనమున
రాజయోగ్యములు ధరాసురార్హంబులు
నగునధ్వరములు పె క్కాచరించెఁ

అ. గస్యపునకు నిచ్చి కాశ్యపి యను పేరఁ
జనఁగఁ జేసె మ్వి జామదగ్న్య
వినమె యమ్మహాత్ముఁడును బరితోషని
శ్రాంతి గలిగె నేని బ్రదుక లేఁడు. 212

చ. నలుమడి నీకు నమ్మనుజనాయకు లేమిటఁ జూడ వచ్చినం
దలఁప భవత్సుతుండు ననుదాత్తుఁడు వారలకంచె నెందునుం
గలయది దీనికేలయధికం బగునెవ్వగ నింత నొవ్వని
త్తెలివి మనంబునం జొనుపు ధీరతసారత గూర్పు నేర్పునన్. 213

వ. అని నాలదుండు. 214

తే. ఆయువును బుణ్యమును జిరశ్రీయుఁ జేయఁ
జాలుషోడశరాజన్యచరిత మిట్లు
సెప్ప నేర్పడఁగా విని సృంజయుండు
పాండవాగ్రజ యేమియుఁ బలుకకుండె. 215

చ. పలుకక యున్నయద్దరణిపాలుఁ గనుంగొని యమ్మునీంద్రుఁ డే
దెలియఁగఁ జెప్పినంతయు నతిస్థిర మై భవదీయబుద్ధియం
దొలసెనొ బూదిలోనఁ గ్రమ మొందఁగ వేల్చిననేయి వోలె ని
ష్ఫల మయి పోయెనో యనుడుఁ బ్రాంజలి యై తగ నాతఁ డిట్లనున్.216

తే. పుత్రశోకాపహంబుమ బుణ్యతమము
నై నయాఖ్యానమున నాదుమానసంబు
కలఁకయంతయుఁ బాసె నిష్కల్మషుండ
నై తి నీదయఁ జేసి సంయమివరేణ్య. 217

వ. అనిన విని యత్తపోధనుండు ప్రీతుం డై నీ కెద్ది వలయు నడుగు మిచ్చోద
నటయు సృంజయుండును దేవా నీపు ప్రసన్నుండ వగునంతకంచె
మిక్కిలి వలయు నది యెయ్యది భవత్ప్రసాదభాజనంబు లయినవారికి
దుర్లభంబు లగువస్తువులుం గలవే యనుటయు నమ్మునివరుండు. 218

క. ప్రుచ్చులమూఢత్వమునం
జచ్చి నరకవాసమునకుఁ జనినతనయు నేఁ
దెచ్చెద మగుడఁగ వే నీ
కిచ్చెద వగ పుడుగు మింక నేనియు నధిపా. 219

వ. అని చెప్పిన. 220

క. దేవమునిం యిమ్మెయిం దగు
దీవన యిచ్చుటయు నరుగుదెంచె సువర్ణ
ష్ఠీవి గడు నద్భుతంబుగ
నావిభుఁడు ప్రమోదసంభృతాత్ముం డయ్యెన్. 221

వ. ఇవ్విధంబున నత్తపస్వి యిచ్చిన యశ్వమారునకు సృంజయుం డస్త్రశిక్ష గావించి వివాహం బొనరించి యతండు యాగంబులఁ ద్యాగంబుల భోగంబులం దనమనంబునకుఁ బ్రియంబు సేయుచు సంతానవంతుం డై నెగడిన నతం డత్యంతసంతోషంబునం బొదలె నిట్లాసువర్ణష్ఠివి యశిక్షితాస్త్రుండును నకృతవివాహుండును నయాగకర్తయు నత్యాగవిదితుండును నభోగభాగియు నసంతానవంతుండును నగుసమయంబున సమయుట కారణంబుగా నన్నారదుండు గారుణ్యంబునం బ్రగ్మ్లఱి వానిం గలిగించె నది యట్లుండె నవ్వి శేషంబు లన్నియు సంపన్నంబు లయి కార్యంబున శత్రుధైర్యంబు దూలించి మేలిమి వడసి నాకలోకసౌఖ్యంబునం బొందిన వాసవపౌత్రునకు వగచుట వివేకంబు తెరుపు గాదు వినుమీ లోకంబు దుఃఖబహుళం బగుటయుఁ దపోదానాద్యనుష్ఠానంబుల మానవులు సురలోకంబు సాధింపం జూచుట సుప్రసిద్ధంబు గాదె నీ వయ్యర్జున నందనుం డెట్టి పుణ్యపరులకుం బడయ నరిది యగుపదంబున నునికి దెలియుటకును భావనంబు లైన పలువురు భూపతుల వృత్తాంతంబులు వినుటకును ఫలం బయిన పరిజ్ఞానంబున సమాధానసుస్థిరుండ వై యుండుము పోయివచ్చెద నని పలికి పారాశర్యుం డంతర్ధానంబు సేయుటయు ధర్మసూనుం డుపశమితశోకుం డయ్యును విస్మయాక్రాంతుం డయ్యెను వచ్చిన వానితో నేమనువాఁడ ననుతలంపు వుట్ట నూరకుండె నని సంజయుండు సెప్పుటయు.

తే. అతనితో ధృతరాష్ట్రుఁ డిట్లనియెఁ గ్రీడి
సంగరంబున సంహృతసమితి నేమి
నేసె సుతువార్త యెవ్వరు సెప్పి రాతఁ
డట్లు దెగుట యెఱింగి యె ట్లయ్యెఁ జెపుము. 223

క. అనిన విని సూతసుతుఁ డి
ట్లనుఁ బేరడవులు దహించుననలము చందం

ఱున సంశ ప్తక సేనల
ననిమిషపతిసుతుఁడు దీవ్రుఁ డై పొరి వుచ్చెన్. 224

-: అర్జునుండు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమి త్తంబులం గని కృష్ణునితోఁ జెప్పుట :-

సం. 7-50-1

వ. అట్లు మర్ది ంచి మగుడునప్పుడు మాధవు నాలోకించి. 225

చ. కలయఁగ దుర్నిమి త్తములు గానఁగ నయ్యె మదీయచి త్తముం
గలఁగెడు మేను భ్రమానుపడఁగా దొడఁగెన్ గురుఁ డారయంగఁ గే
వలుఁడె నృపాలుఁ డేదెసకు వచ్చెనొ యన్న నతండు రాజుఁ ద
మ్ములు సుఖు లొండుమై నళుభముం గల దిప్పు డెఱుంగ నయ్యెడున్.

వ. ఆని పలికెఁ దదనంతరంబ యద్దామోదరధనంజయులు సంధ్యాసముచిత కరణీయంబు లాచరించి యరుగుదెంచి నిజశిబిరంబు సొ తెంచి రది చిటిన

చిత్రరూపంబుబు గలకుడ్యంబునుం బోలె వివర్ణాకారు లై నజనులవలనం బాడఱి యున్నం దత్ప్రకారం బునుసంధించి యన్నరుండు నారాయ ణున కి ట్లనియె. 227

క. సై నికులు నన్నుఁ గనుగొని
యాననములు వాంచి తొలఁగి యరిగెద రది యే
మో నేఁడు వేణువీణా
గానస్వనములును వీటఁ గలుగవు కృష్ణా. 228

క. ఈమేలు ప్రజ కొనర్చిన
యామహిమకు నెలవు గొంతి యగ్రతనయుఁడో
భీముఁ డొకొ తమ్ముఁగుట్టలొ
కో మఱి యెవ్వరొకొ తలఁపు గొలఁదికి మిఱెన్. 229

ఆ. అలరుమొగముతోడ నభిమన్యుఁ డేలకో
యెమరు రాఁడు నాకు నెట్టి వార్త

చెవులు సోఁకు నొక్కొ చే వెట్టికలఁచిన
భంగిఁ ద్రిప్పుకొనఁ దొడంగె మనము. 230

క. పలుమాటల కిటు మఱుమా
టలు వలుకని కృష్ణుతో నడలు మది మొలవం
బలుకుచు ధర్మ్మసుతుని విడి
దల కరిగెను మోము వెల్లఁదనమునఁ గదురన్. 231

వ. ఇవ్విధంబున నరిగి యన్నరపతిబంధుమిత్త్రులును మాన్యరాజన్యులుం
దానును నొక్కయెడ నున్నం దత్ప్రదేశంబునకుం గేశవుండును దోడన
చనం జని వా రుమ్మలించి యునికియు వారలలోన సుభద్రాసూనుండు
లేమియుం జూచి సవ్యసాచి యడుగులు దొట్రుపడ నక్కొలువులోనికిం
బోయి కలయం గనుంగొని యెలుంగు రాల్పడ ని ట్లనియె 232

క. ఆననములు వెలువెల్లం
గా నడ లొదవినది మీకుఁ గానఁ దడవ మీ
లో నభిమన్యుఁడు లేఁ డే
మో నాకుం జెప్పుఁ డేల యూగఁక యుండన్. 233

క. ధనురాచార్యుఁడు దగఁ బ
నిన్న పద్మవ్యూహ మెరులు నేరరు చొరు మం
చనుమానింప కతనిఁ జొరు
మనరు గదా మీయుపాయ మాఱడిఁ బోవన్. 234

ఉ. అమ్మొన సొచ్చుచొప్పు దెలియఁ వినె నంతియ కాని యిమ్ములం
గ్రమ్మఱుభంగి వాఁడు వినఁ గానఁడు దీని నెఱుంగకున్కిఁ బా
పమ్మునఁ బోయి మీరు సొరఁబంచిన నుక్కునఁ జొచ్చి యోధవ్యం
దమ్ములచేత ద్రమగ్గఁడు గదా కురువీరులు సుట్టు ముట్టినన్. 235

మ. వారిమేనల్లుఁడు గొంతికూర్చుమనుమం డస్మత్తనూజుండు పం
గరకేళీనిపుణుండు దివ్యశరశిక్షాశాలి యవ్వీరు నె
వ్వరొకో నేలకుఁ దెచ్చి రొక్కరునిచే వాఁ డేల చిక్కుం బొరిం
బొరిఁ బెక్కండ్రురు విచ్చుచుం బొదువుచుం బోరాట గల్గెం జుమీ. 236

క. గురువులకు భక్తుఁ డుదారుఁడు
గరుణ గలఁడు శౌర్యధైర్యగాంభీర్యధురం
ధరుఁడు మొగ మోడు నాసుర
వరపౌత్రుఁడు లేమి కోర్వవచ్చునె చెపుఁడా. 237

క. అన్నగు మోమును నత్తెలి
గన్నులు నవ్వెడఁదయురముఁ గన్నార్పంగాఁ
గన్నను బ్రమకుదుఁ గానక
యున్నను బ్రాణంబు లెట్టు లుండగఁ నేర్చున్. 238

సీ. హంసతూలికపాన్పునందుఁ బొందెడు మేను
కఠినంపునేలతోఁ గదిసె నేఁడు
గొడుగులనీడ పై నడరఁ జెన్నగు మోము
పొరిఁ బర్వు పెందూళి బ్రుంగె నేఁడు
లలనలు లీలమైఁ గొలువ నుండెడు భోగి
వఱులలో నున్నవాఁడు నేఁడు
నానాజనములకు నాథుఁ డై శోభిల్లు
దొర యనాథత్వంబుఁ బొరసె నేఁడు.

ఆ. వినయరతుఁడు హృదయవిదుఁడు సుభద్రగా
రాబుపట్టి మగలరాజు మాన
ధనుఁడు దివిజరాజుమనుమఁడు నాచెలి
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు. 239

ఉ. అక్కట మందభాగ్యునకు నట్టితనూభవరత్న మెవ్విధిఁ
డక్కు విధాత నిర్దయుఁ డొడంబడునే కడుమేలివస్తువుల్
పెక్కుదినంబు లున్కి యరిబృందము పిల్చినఁ బోటుబంట నై
యక్కడ కేల పోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్. 240

వ. అనుచుఁ జదికిలం బడి ఫల్గునుండు. 241

ఉ. హా యను ధర్మరాజతనయా యను నన్నెడఁబాయ నీకుఁ జ
న్నే యనుఁ దల్లి నేఁపఁ జనునే యనుఁ గృష్ణుఁడు వీఁడె వచ్చె రా

వే యను నొంటి వోకఁ దగవే యను నేగతిఁ బోవువాఁడ నే
నోయభిమన్యుఁడా యనుఁ బ్రియోక్తుల నుత్తరఁ దేర్పవే యనున్. 242

వ. అని మఱియు ననేకప్రకారంబులం బలవించి యుధిష్ఠిరునాననం జాలో
కించి. 243

ఉ. పావని నేరి యుండఁడొకొ పార్షతుఁ డచ్చట లేఁడె యొండుమై
బోవఁగఁ బంచితే ద్రుపదుఁ బోరికి సాత్యకి రాక తక్కనే
భూవర మత్స్యనాథుఁ డెట వోయెనొ డెప్పర మైన నీకునుం
గావఁగ రాక తక్కినొ తెగం గత మేమి సుభద్రవట్టికిన్. 244

-: అర్జునుఁడు ధర్మరాజు నభిమన్యుండు సచ్చినవిధంబు నడుగుట :-

సం. 7-50-45

క. వడుఁ గాక యేమి పగఱం
గడిమి మెఱసి చంప నొంపఁ గనియెనె నృప నీ
కొడు కిట యట నూడక యె
క్కుడు మగఁటిమి నురికి వేరు గొనియెనె పోరన్. 245

వ. అని పలికి నిట్టూర్పు నిగిడించి చింతించి. 246

చ. పలువురు సుట్టుముట్టుకొని బాణకృపాణముఖాస్త్రశస్త్రవం
క్తులఁ గడు నొంపగాఁ దనకుఁ దోడ్పడువారలు లేక నఁట మదిం
దలఁపడ యత్తఱి రిపువధంబున కెయ్దుము తండ్రి యేను గొం
దలమునఁ బొందకుండ ని కాఁ బలుమాఱును జీర కుండునే. 247

క. అక్కట తప్పఁ దలంచితి
నక్కొలఁదులవాఁడె కృష్ణనల్లుఁడు పోరన్
బ్రుక్కునె బాపాగత్యము
దక్కునె నాకొడుకు మిన్ను దలపైఁ బడినన్. 248

ఆ. పిన్ననగపుతోడఁ బె న్నెసలారు సొ
భద్రుమొగము సూడఁ బడయ కున్న

వాఁడ నామనంబు వ్రయ్య లై పో దిది
ఱాతఁ జేసినది యొకో తలంప. 249

క. వలువురు క్రూరత బాలునిఁ
జలముకొని వధించునపుడు శౌరుని నన్నుం
దలఁపరొకో మనముల వా
రలు దానికి నేమి నీఁగరా దయ్యెడినో. 250

క. కటకట వేరినవెన్నె
త్తుట బొ త్తిల్లి యున్న మేనితోఁ గొడు కేచ
క్కటిఁ బడి యున్నాఁడో య
చ్చోటు సూపెడువారు లేరె చూచెదవానిన్. 251

సీ. వడియుండి వాఁ డిలఁ బొడిచినచందురు
క్రియఁ దత్తలము వెలిఁగింప కున్నె
యే మని నాతోడఁ బ్రేముడించునొకో సు
భద్రపుత్రునిఁ జూడఁ బడయ కున్కిఁ
బగతుర నిర్జించి మొగముపోటుల నొచ్చి
పొడసూప రాఁడయ్యెఁ గొడుకు నాకు
నడలునఁ దల్లడపడియెడుద్రౌపది
వంత మాన్పింప నెవ్వరికి వశమె

తే. యని యలంతమైఁ బలుమాట లాడుచుండి
తలఁచి మఱియును ధర్మనందనునియాన
నంబు వీఱించి నిర్జరనాథతనయుఁ
డెలుఁగు గుత్తుకఁ దగులంగ నిట్టు లనియె. 252

వ. నంత వ్రకసమితితోడ దమకించి పోరి పోరి కౌరవస్తోమకుల పింహావాదం
బుల వింటి నప్పు డెలుంగెత్తి యుయుత్సుం డాడినమాటలు వాకర్ణిం
చి. 253

సీ. పెనఁగంగఁ జాలరు బీభత్సుతో మీరు
బాలుని నొక్కరుఁ బలువు రిట్లు
సంపితి రిది మీకు సంతోషకాలమే
యేడ్తురుగా కార్యనేల చెపుఁడ
హరికి నర్జునునకు నప్రియం బొనరించి
బ్రతుకంగ వచ్చునే భవున కైన
నది యట్లు లుండె నీయధిక పాపముఫలం
బెట్లును జెఱుపక యేల తక్కు

ఆ. ననియె నవ్విధమున నరిసేన యోధుల
నతఁడు వలుక వీనులార వినియుఁ
దెలియ నైతి వాసుదేవుండు వినియెన
యని తలంచి దాని నంతఁ గొనక. 254

క. మనుజాధిప తగుసమయం
బున నీ వెటిఁగింపఁ గన్నఁ బొరి వుచ్చనె వే
చనుదెంచి నీసుతుం బొది
వనయెడఁ దత్కూరయోధవీరుల నెల్లన్. 255

క. అని పలికి మఱియుఁ గొడుకుం
బనవుచు శోకమున మునుఁగుఫల్గునునిఁ దగం
దనకరములఁ బొదువుచు ని
ట్లను హరి చిత్తంబులోన నడ లూనంగన్. 256

చ. ఇటు దగునయ్య శూరులకు నెల్లను బోకడ యిట్ల కాదె యే
మిటికి నలందురఁ మొనలు మేకొని యాయుధజీవనంబు నూఁ
దుటయు నెఱుంగవే రిపులఁ ద్రుంచి యశం బిల నించి పుత్రుఁ డె
క్కటి దివి చూఱికోల్ ప్రియమ కా కిది యప్రియమే తలంపఁగన్. 257

ఆ. ఎఱుఁగవలయుదాని నెటిఁగి కోవిదుఁ డగు
నట్టినీకు వగవ నగునె పార్థ

నీదువంత సూచి నీవార లందఱు
దీను లై రి వీరఁ దేర్పవలదె. 258

వ. వీరలం జూచి తగుమాట లాడు మనిన నత్యంతశోకాక్రాంతస్వాంతుం
డగుచు సుభద్రాకాంతుండు గద్గదకంఠంబుతోడం దోడంబుట్టువుల కి
ట్లనియె. 259

చ. మనసిజమూ ర్తి యైనయభిమన్యునిమాటలు వీనులార నే
వీన వలతుం దదీయమృతి వేడ్క నొనర్చిన వారు గ్రక్కునం
జని తగ వానిఁ గాంచి సుఖసంగతి మైఁ జరియించునట్లుగా
ననిచెద నేఁటిపోరు దెలియంగలభంగియు మీరు సెప్పుఁడా. 260

వ. అని మఱియును. 261

చ. అలవుఁ జలంబు శౌర్యమును నస్త్రమహా త్త్వముఁ గల్గునిందఱుం
గలుగఁగ నెట్లు సచ్చు బలఘస్మరుచే నయినం బ్రచండదో
ర్బలవిభవాభిరాముఁడు సుభద్రసుతుం డిది యెన్నిభంగులం
దలఁచినఁ బోల దేమిటికతఁబున నాఘనుఁ డిట్టు లయ్యెనో. 262

క. మిమ్మును బాంచాలురఁ గడు
నమ్మి చెడితి వానిరఋణమ్మునఁ బ్రౌఢ
త్వ మ్మిట్లు లేమి యెటిఁగిన
నెమ్మెయిఁ గాచికొన నేరనే యబ్భాలున్. 263

క. రథవితతి వఱపి మీ రవి
తథముగఁ గవియంగ మిమ్ముఁ దాఁకి కలఁచి యే
రథికులు సమయించిరి యరి
మథనభుజావిభవు నక్కుమారో త్తమునిన్. 264

వ. అని యంతకంత కగ్గలించుచు నుమ్మలికంబునం గలంగి యంత నిలువక.

క. ఉక్కు ను నస్త్రబలము మీ
కెక్కడియది సాల నై తి రిందఱు నని న

యొయ్యక్కరుఁ గావఁగ మీరి
తక్కువ కోర్చితిరి మిమ్ముఁ ద క్కున నేలా. 266

క. బలహీనులు సంగరభీ
తులు నగుమి మ్మెఱిఁగి యెఱిఁగి తొలఁగి తనూజుం
దలఁపక యొంటి మెలఁగు వెం
గలి నగునను దూఱుకొందుఁ గా కేమందున్. 267

తే. మానసులువోలె నున్నార లేను లేని
తటి మహాగుణశాలి నాతనయుఁ గాచి
కొనఁ గడంగర సింగారమునకుఁ గాక
మఱువులును గైదువులు మీకు మానమునకె. 268

వ. అని భంగించి యూర్పులు సందడింప మొగంబు బిగువారం గ్రోధళోకం
బులు మనంబునఁ బెనంగొనం గన్నీ రొలుక నూరకున్న నెల్లవారు నత
నికి మాఱుపలుకమ దేఱిచూడను వెఱచి యుండి రప్పు డచ్యుతుం
డొక్కరుండు ననునయాలాపంబులం దేర్చుచుండం బాండవాగ్రజుండు
గుపితాఖండలనిభుం డగు నాసవ్యసాచితో సాంత్వనస్వరంబున ని ట్లనియె.

a: ధర్మరా జర్జునుని కభిమన్యుండు నచ్చినవిధంబు సెప్పుట :-

సం. 7-51-1

సీ. అనఘ సంస ప్తకహాననంబునకు నీవు
సనిన నొడ్డన మేర్చికొని గడంగి
నడచి ద్రోణునిఁ దలఁపడితి మవ్వీరు మో
హర మేము సొరఁజాల మైతి మనఁగ
నేల దద్బాణార్చు లేర్చిన నక్కడఁ
దేఱిచూడను లేక త్రిప్పికొంటి
మమ్మొన భేదింప నభిమన్యుఁ డోపుఁ బొ
మ్మనియెడు తలఁపు నాకపుడు పుట్టి

ఆ. వానిఁ బిలచి నీవు వాకిలిఁ బుచ్చు మం
దఱము మొగ్గరంబు దటియఁ బొచ్చె

దము వడిని భవత్పథంబున ననుడు నం
భోది సొచ్చు కరటిపోల్కిఁ జొచ్చి. 270

క. నీయుపదేశము దనచే
దోయిబలుపుఁ దోఁడు గాఁగ ద్రోణుఁ గడచి వే
పోయి మొనఁ జొచ్చి సైన్యము
పాయవడఁగఁ గలఁగఁ జెదరఁ బఱవఁగఁ జేసెన్. 271

క. కని కుంభజముఖ్యులు వా
నిన పొదువఁగ నేముఁ జొచ్చి నిరతిశయరయం
బున వానికిఁ దోడ్పడుటకు
జనఁ జన మాకడ్డపడియె సైంధవుఁడు వడిన్. 272

వ. అతఁడు రుద్రవరానుభావంబునం జేసి యద్రుద్రబలుం డగుట నే మతని మిగులం జాలక చిక్కితి మాసౌభగ్రుం జుట్టుముట్టి గురుకర్ణకృతవర్మకృప గురుపుత్రాదియోధవీరులు పెక్కండ్రు సిక్కువఱుపం జేవ సెడక వాఁడు బలంబు మెఱయఁ జలంబు నెఱయ నారాధేయప్రముఖులం బఱపియు బృహద్బలలక్ష్మణప్రభృతు లగురాజుల రాజకుమారులఁ బలుపురం జంపి యు సొంపారుం బదంపడి పదాతియు గదాపాణియు నై రథాంగపాణి యల్లుండు దూగాడుచుం బోరాడు నెడ దుశ్శాసనతనయుండు దాఁకి వానిచే విరథుం డై తానును గద గొని పెలుచం దలఁపడియె నత్తెఱం గున నైనగదారణంబున వారిరువురుం బరస్పరనిహతు లై పడి రివ్విధం బున నక్కుమారుండు దనతండ్రులకును మామలకును రూఢిమగు రణ క్రీడం గీర్తిపరిస్ఫూర్తియు తనకు నాకలోకసుఖంబును జేకొనియె నని చెప్పుటయు. 273

క. తెల్లముగ సుతుపడుట వి
జల్లని డెందంబు సెదర సంధులు ప్రిదులం
దల్లడ మగ్గల మై మూ
ర్ఛిల్లెఁ బరుఁడు బంధు లెల్లఁ జేష్టలు దక్కన్. 274

వ. ఇట్లు పరవశుం డైనఁ గృష్ణయుధిష్ఠిరులు గరతలంబుల నెత్త నొక్కింత
సేపునకు సేదదేఱి సైంధవుం దలంచి యతండు. 275

ఆ. అవుడు గఱచి యెఱ్ఱనగునాననంబుతో
బొమలు ముడిచి చెమట పొడమ మేను
కంప మొందఁ గనలు గదిరినకటికి న
వ్వేసక మెసఁగ నన్న కిట్టు లనియె. 276

మ. వినుఁడీ నాదుప్రతిజ్ఞ నీవు నిఖలోర్వీనాథులుఁ సింధురా
జు నవశ్యంబును నెల్లి సంపుదు భయస్థుం డై నినుం జొచ్చినఁ
వనజాతుఁ శరణంబు వేడినను గర్వం బేది నన్నుం దగం
గనినం బోరు దొఱంగి పోయిన నెఱుంగం గాని సత్యవ్రతా. 277

క. బాలధ్వంసకు నాదు
శ్నిలుం గాచుటకు నన్నుఁ జెనకిన నస్త్ర
జ్వాలలఁ గౌరవయోధులఁ
దూలించుచు వానిఁ గవియుదుం జటులగతిన్. 278

ఆ. ఇట్లు సేయ నైతినేని గురుద్రోహి
గతికి బ్రహ్మఘాతిగతికి మద్య
పానరతునిగతికి మానార్హ్యజనపరి
వాదిగతికిఁ బోవువాఁడ నధిప. 279

వ. మఱియు నొక్కప్రతిన యవధరింపుము. 280

చ. అనిమిషదైత్యకింపురుషు లాదిగ నెవ్వరు వచ్చి కాచినం
దునుముదు నెల్లి సైంధవునఁ దోయజమిత్రుఁడు గ్రుంకకుండుము
న్న నరవరేణ్య యిత్తెఱఁగు నా కొనరింపఁగ రాక యున్న నే
ననలము సొచ్చువాఁడ నృపులందఱుఁ జూడఁగ గాండివంబుతోన్. 281

వ. అని పెలుచం బలికి యప్పరమకోదండంబు దెప్పించి సజ్యంబు గావించి
గుణధ్వని నిగుడం జేయుటయుఁ బద్మనాభుండు పాంచజన్యంబు పూరించె
దేవేంద్రపుత్రుండు దేవదత్తం బొత్తె నన్నాదంబులును దత్సైన్యసింహా

నాదంబులును దూర్యనినదంబులును నింగి వొంగం జెలంగె నగ్గాండీవం
బును నృత్తంబు సేసిన చందంబు నొందె నస్త్రంబు గవదొనలు వెలువడి
వెలింగె నయ్యవసరమునం గొండొక దెలివొంది పవననందనుం డప్పురం
దరనందనువదనంబు వీక్షించి. 282

క. అతితీవ్రమైననీదగు
ప్రతిన కుపోద్బలము గాఁగఁ బరగినధీరో
ద్ధతి పాంచజన్యరవమున
ధృతి దూలకయున్నె కురుపతికి నింద్రసుతా. 283

వ. అని యగ్గించె నాసమయంబునం గోపంబు పెంపునను బూనికిపై భరంబు
నను భీమసేనుని సల్లాపసౌహార్దంబునను దనడెందంబు శోకంబు డిందువడ
నందఱఁ గలయం గనుంగొను విజయుని వందిమాగధసందోహంబులు
సంస్తుతించె నట్టియెడ నిక్కడ. 284

క. జననాథ పాంచజన్య
ధ్వనిఁ గూడి చెలంగుదేవదత్తరవంబుఁ
విని భీతిసంభ్రమంబుల
మనసైన్యము లెల్ల ఘూర్ణమానము లయ్యెన్. 285

క. అప్పుడు వేగులవారలు
నెప్పిన నంతయు నెఱింగి సింధువిభుఁడు దఁ
గప్పెడు నెవ్వగ వెల్లున
నిప్పులఁ బడినట్లు గాలు నిలుపఁగ లేమిన్. 286

అర్జునుని ప్రతిజ్ఞ విని సైంధవుఁడు భయపడి
దుర్యోధనునితోఁ జెప్పుకొనుట :-

సం. 7-51-1

క. చని యాప్తు లైన బలవ
న్మమజేంద్రులు గొలువ నున్నమానవనాథుం

గని యి ట్లను సిగ్గు గడచి
తనయుల్లమున్ గలఁచి వెఱపు దల్లడవెట్టన్. 287

ఉ. ఏ నొకరుండనే తనకు నె గ్గొనరించితి నేల నాపయిం
బూనినవాఁడు ఫల్గునుఁడు పోర వధింపఁగ నెట్టిపాడి మీ
కీనెఱిసంతసంబు వగ పేటికి నా కెటయేని పోయెదన్
వానిప్రతిజ్ఞ కడ్డుపడువారె సురాసురసిద్ధసాధ్యులున్. 288

వ. అనుచుం గొలువు గలయం గనుంగొని. 289

ఆ. ద్రోణకర్ణశల్యదుర్యోధనులుఁ గృప
బాహ్లికులును జమున్ఁడు వట్టికొన్న
వాని నైనఁ గావ వలతురు వలచిన
నొల్లకున్న నెట్టులొకొ యెఱుంగ. 290

వ. అని వెండియు. 291

క. పెదవులు దడుపుచుఁ గాళ్లుఁ
గుదివడ వడఁకుచు మనంబు గొందలపడఁగా
నిది యేటిమాట లాడెదఁ
దుదిఁ బార్థుఁడు గానకుండఁ దొలఁగన వలయున్. 292

వ. మీయందఱచేత ననుజ్ఞాతుండన కదా పోయి వచ్చెద ననవుడు నిజకార్య
ధురంధరుం డగునక్కురుధరణీవరుం డతని కి ట్లనియె. 293

మ. మును నీ వెన్నితి విక్రమాఢ్య లని మమ్మిం గొందఱఁ ద్రౌణిపెం
పున హార్దిక్యబలంబు సౌబలునియేపుం జేవయున్ సోమద
త్తుని ధైర్యంబును శౌర్యమున్ శలుమహాదోర్దర్పముం గూడ నె
న్నిన నీకె ట్లగుఁ జూడు మిట్టి మగలు న్వేయేల ని న్నిత్తురే. 294

క. నమ్ముము వెఱవకు మేనును
దమ్ములునుం గోట నీకుఁ దాత్పర్యముమై
నిమ్మేటిమగలు సూరెల
వెమ్మి నిలువ నింద్రుఁ డైన నీ కెదు రగునే. 295

వ. అని చుట్టు నున్న రాజులం జూపిన నూఁబడిల్లి యంత నిలువక నీకొడుకుం దోడ్కొని ద్రోణునికడకుం జని జయద్రథుండు దనకు నర్జునునకు ధనుర్విద్యావిభవంబునందలివాసి యెట్టి దని యడిగిన నతఁడు నీకు నతనికి నాచార్యకంబు సమప్రకారంబ యవ్వీరుండు వివిధశ్రమంబులయలజడికోర్చి యలఘుప్రయోగంబులు పెక్కులు సాధించుటం జేసి నీకంటె నధికుం డై యుండు నది యట్లుండె నేను గలుగ నీ నాసవ్యసాచికి వెఱవ వలదు మద్బాణంబులమఱువున నున్న నిన్ను దేవతల కైనను దేఁటిచూడ వచ్చునే వివ్వచ్చునకుం బ్రవేశింపరాని బంధురవ్యూహంబు వన్నించెదఁ గులధర్మంబు శిథిలంబు గాకుండ సమరంబు సేయు మని చెప్పి వెండియు.

క. శ్రుతు లభ్యసించి తతుల
క్రతువులు సేసితి కులంబు రక్షించితి నీ
వితరులక్రియ మృత్యుభయా
న్వితుఁడవు గాఁ దగునె మేదినీవర యింకన్. 297

క. యాదవ కౌరవపాండవు
లాదిగఁ గల యఖిలనృపులు నవ్యయవృత్తిఁ
మేదిని నిలుతురె క్రమమునఁ
బోదురుగా కెల్లజనులుఁ బోవు తెరువునన్. 298

క. తపములు దానంబులుఁ జే
సి పడయులోకంబు లెల్లఁ జేయలఁతులు భూ
మిపులకు సంగరవిద్యా
నిపుణతఁ దలఁ కుడిగి పోర నేర్చినఁ జాలున్. 299

క. అని యూఁబడిలఁ బలికిన
విని యతఁడు గలంకు దేటి విభుఁడుం దానుం
జని సంగ్రామోత్సాహం
బునఁ బొదలిరి తూర్యఘోషములు దివి ముట్టన్. 300

వ. సర్వసైన్యంబులును దైన్యంబు వాసి కయ్యంబుకడంక నుల్లసిల్ల సైని
కోత్తముల సింహనాదంబులు సెలంగె ని త్తెఱంగున భవత్తనయు శిబిరంబు

సముద్యమసుముఖం బయ్యె నంత నక్కడఁ బాండవాగ్రజుండు పాంచాల మాత్స్యపాండ్యయాదవ కేకయాదిరాజలోకంబు శోకంబు దగుమాటల మలుఁగం జేసి విడిదలకుం జన నియమించి యనుజుల నచ్యుతునిం బెట్టి కొని యున్న యెడ నగ్గోవిందుండు గాండీవి కిట్లనియె. 301

క. నాతోఁ దలపోయక రో
పాతురతం బ్రతిన వట్టి తవనీనాథ
వ్రాతంబు వినఁగ నిట్టులు
చేతాఁకున నెప్పరంబు నేసితి కంజే. 302

క. అస్తమయమునకు మును రిపు
మస్తకముం దునుమవలయు మన కిది సాలఁ
దుస్తరము నగు దురస్త
వ్యస్తం బగు నేని నాకు వగపు గదిరెడున్. 303

వ. మనవేగులవారు వచ్చిరి వారు సెప్పినతెఱంగు వినుము నీవు ప్రతిజ్ఞ నేసి నప్పుడు ప్రమోసిన చందంబుల పెల్లునన్ బెదరి యవ్వీటివారు కొడుకు చావునకుం గవ్వడి గోపించి యిప్పుడ యెత్తివచ్చునని రథకరితురంగంబుల నాయితంబు సేయుచుండ సైంధవుండు దనచారులచేత నీయాడినమాటలు విని వెఱచఱచి కురురాజు కొలువున్నచోటికిం జని సిగ్గటి నన్ను నగ్గించి నీప్రతిన యెటింగించి యతం డలిగిన మీరు గావలే రని పలికి తా నెందేని యుం బోయెద ననిన నమ్మనుజపతి గరుకృతవర్మకృపకర్ణశల్యాశ్వత్థామ ప్రభృతు లగుమేటిమగలం బేర్కొని మీరు నేనును నాతమ్ములును గలుగ నరునకు నిన్ను జుట్టనప్రేలనుం జూప వచ్చునే యని భయంబు వాపె భారద్వాజుండును మహోత్సాహుం డై దురవగాహవ్యూహవిధానంబున జయద్రథుం జేరకుండ నిన్ను నిలువరించువాఁ డయ్యె నది యట్టిద వా లొక్కొక్కరుండ గెలువరానియట్టి జెట్టిజోదు లందఱు నొక్కపనికిం దలకొని నిలిచిన గెలుచుట యశక్యంబు గాదె యిక్కార్యం బార్య లగు నాప్తజనంబులం గూర్చికొని విచారింపవలయు ననవుడు విప్పచ్చుండు నవ్వుచు నిట్లనియె. 304

అర్జునుఁడు కృష్ణునితోఁ దనప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు సెప్పుట

సం. 7-53-31

క. వారి నెఱుంగుదు నేనును
వారును న న్నెఱుఁగుదురు భవత్సాహాయ్య
స్సారబలోద్ధతి గలుగఁగ
వాఁకే తప్పింపఁ జాలువా రీపూన్కిన్. 305

వ. ఏను జయద్రథుం జంపుటకుం దమకించి తఱుము నప్పుడు నాకు నెవ్వ
రడ్డంబు సొచ్చి రేనియు. 306

మ. పటునారాచపరంపరాప్రసరదర్పం బేర్పడం బేర్చి త
ద్భటసంఘంబును ఘోటకవ్రజము కుంభత్స్యందనౌఘంబు ను
ద్భటకుంభిప్రకరంబునుం బొదివి విధ్వంస్తంబు గావించి నె
త్తుట బొత్తిల్లెడునట్లు సేయుదు సమిద్భూభాగ మత్యుగ్రతన్. 307

క. కౌరవసైన్యంబులఁ గల
వీరులయస్త్రములు నాదువివిధాస్త్రగతి
క్రూరప్రవాహముల కెదు
రే రాజీవాక్ష యాదరింపకు వారిన్. 308

క. వెఱఁగుపడి కుంభభవుఁడుం
బెఱరథికులుఁ జూచుచుండ బీరము లావుఁ
మెఱయఁ జలము నెఱయఁగఁ దల
దటీఁగెద సైంధవుని నేల తలఁకెదు కృష్ణా. 309

క. కురుపతిబలముల యేలా
చరాచరము లైనభూతజాలము లెల్లం
దరతరమ యడ్డపడినం
దెరలిచి పడవైతు సింధుదేశాధీశున్. 310

ఆ. గురునియలవుఁ జలము వెరవును గలఁచి నీ
యాన గాండివంబు నాన దివ్య

శరము లాన యెల్లి సైంధవుతల యెల్ల
భంగిఁ దునిమి వైతుఁ బగఱు దలఁక. 311

చ. కనియెదు సైంధవుం గడచి క్రందుగ నాకు నెదుర్చురాజులం
దునుమఁగ భూషణోత్కరముతోఁ బదహస్తశరంబు లుర్వివైఁ
బెనఁగొని చారుభంగియును భీషణరేఖయుఁ దాల్ప నెత్తురుఁ
నెనడును గ్రోలి భూతములు నిక్కుచు నీల్గుచుఁ జొక్కుచుండఁగన్. 312

క. అవ్వలిసైనికు లడలఁగ
నవ్వుచు మనవార లార్వ నారాయణ న
న్నెవ్వరు మార్కొన లేమికి
నొవ్వం గురురాజు నేఁ దునుముదును ద్రోహిన్. 313

తే. సాధనము గాండివం బలె సమరకర్త
యర్జునుం డలె సారథి యబ్జనాభుఁ
డలె మరల్పఁగ వచ్చునే యారథంబు
హరున కైనను నెఱుఁగక యంటిగాక. 314

క. పూనఁగ రాదే నా కె
ద్దానిం బూనినను నీవు దలకొని తీర్పం
గా నునికి గలుగ నే నీ
చే నుండఁగ నిట్టు లేల చెప్పెదు చెపుమా. 315

క. ఈప్రతిన యెట్టి తెఱఁగున
న్ప్రతిహతవృత్తి నెగడునట్టి తెఱఁగు లో
కప్రభువ నీవ చేయ న
త్ప్రకటపరాక్రమప్రదీప్తుఁడ నగుదున్. 316

క. మమ్ము నరయుభరమున నీ
విమ్మెయిఁ దలపోసి తింక నిచ్చట నేలా
నెమ్మది నిద్రింపంగాఁ
బొమ్ము ప్రభాతమున రథముఁ బూన్పఁగ వలయున్. 317

వ. అని యివ్విధంబున సల్లాపంబులు సేయుచు నగనారాయణు లత్యంతకు పితాంతఃకరణు లగుచుఁ బామురో(జుపోల్కి నిట్టూర్పులు నిగిడించు చున్న నప్పుడు పురందరాదిబృందారకులు భయంబు గొని దీన నేమి వుట్టునో యని చింతాక్రాంతు లై రి వారిధులు సంక్షోభించె సరిత్ప్రవా హంబులు ప్రతిగమనవ్యాకులంబు లయ్యెఁ గాననశైల సహితంబుగా మహి సంచలించె మఱియు మాతంగతురంగనరనికరంబుల నాశంబులు దెలుపునుత్పాతంబు లనేకంబులు దోఁచె విశేషించి కౌరవస్కంధావారం బున దారుణవాయువులు విషమగతులం జరించుటయు నుల్కానిర్ఘాతం బులు నలుగడలం బడుటయుఁ గరిహరినికరంబులు బహుళంబు లగు బాష్పజలంబులు విడుచుటయు మొదలుగాఁ బెక్కుదుర్నిమి త్తంబులు పుట్టినం బోటుమగ లగు భూపతులు లోనుగా నెల్లజనంబులుం బుల్లవడి యుండి రనవుడు సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె 318

తే. అట్లు దమలోనఁ దగుమాట లాడి యాడి
కోపరసవేగమునఁ గుంది కుంది వగలఁ
బొంది పొంది పురందరనందనుండు
నచ్యుతుండు నారాతి యై యెఱి చెపుమ 319

-: శ్రీకృష్ణుండు పుత్రశోకాతుర యైనసుభద్ర నూఱడించుట :-

సం. 7-54-11

వ. అని యడిగిన నాసూతసూనుం డంబికాసూనున కిట్లను నమ్మారాచిత్తం బారాధించి యర్జునుం డటమున్న యొక్కనాఁడు శిబిరంబునకు సుభద్ర యుం బాంచాలియు నుత్తరయును వచ్చి యచ్చటన యునికిం జేసి యచ్చెలువల శోకానలంబు లుడుగునట్టి మాట లాడ నతనిం బ్రార్థించి పంచిన. 320

తే. అమ్ముకుందుండు గ్రొత్త యై యడలు దనదు
డెంద మలఁపంగఁ జెలియలిమందిరమున
కరిగి పురపురఁ బొక్కెఁడు నాసుభద్రఁ
గాంచి యి ట్లను నెంతయు గారవమున. 321

క. రాచూలికి నుచితం బగు
నాచారము గాదె రణమునం దరులఁ దెగం
జూచుచుఁ దిరుగని నడపున
నేచి యమరలోకమునకు నేఁగుట తరుణీ. 322

క. నీకొడుకు తుచ్ఛ మగు నీ
లోకంబు దొరంగి పుణ్యలోకమ్మునకుం
బోకకు ని ట్లధికం బగు
శోకముఁ బొందంగ నగునె సుదతీ నీకున్. 323

ఆ బ్రహ్మచర్యమునఁ దపంబున నుత్తమ
దానములను బడయఁ దలఁచునట్టి
గతులకంటె సౌఖ్యకారిణి యగుగతిఁ
బొందె నీసుతుండు కుందనేల. 324

ఉ. క్షత్రియకాంత పుత్రకునిఁ గాంచుట వాఁ డతిలోకవీరుఁ డై
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కుటకుఁ దా నది గాకయు వీరపత్ని నా
నీత్రయి నెందునుం బ్రణుతి కెక్కుననీవు తనూజుబీరముఁ
శత్రుపథోత్సవంబు విని సంతస మందక కుందఁ బాడియే. 325

వ. అట్లుం గాక 326

క. కాలం బైనం బోవక
యీలోకమునందు నిలువ నెవ్వరివశ మి
ట్లేల యవివేకజనముల
పోలిక శోకానలమునఁ బొగులుచు నుండన్. 327

క. తగుమాట లాడి కోడలి
పగ పుడుపుము నీవు ధైర్యవతి వి ట్లడలం
దగునె నినుఁ జూచికాదే
మగుడుం జిత్తములవగలు మా కందఱికున్. 328

ఉ నీమగఁ డెల్లి సైంధవు ననిం దెగటార్చి శిరంబు దెచ్చినం
గోమలి నీదుపాదములకుం దగుపీఠము సేయు మాతఁ డు

ద్దామభుజాబలాఢ్యుఁ డది దప్పదు వానిప్రతిజ్ఞ దప్పినఁ
భూమి వడంకదే తరణి పొల్పు దలంకదె వార్ధి యింకదే. 329

క. నాపలుకు నమ్మ మఁర్జునుఁ
డాపాపాత్మకుని సెల్లి యనిఁ జంపి ముదం
బాపాదించుం గులమున
కీపెంపున కెలమి వొందుఁ డీవును నతఁడున్. 330

వ. అని యనేకప్రకారంబులం బలికె నప్పు డగ్గోవిందుం గనుంగొనుట నుత్క
టం బయినశోకంబున సుభద్ర యాకులతం బొంది. 331

ఉ. అక్కట పుత్ర నిన్నుఁ గనినంతియపుణ్యము కాని నాకు నీ
వెక్కుడు భక్తి సేసి నను నెప్పుడు నారయ నీకుమారకు
ల్మక్కువ నాకడం దిరుగ లాలన సేయుచు నుండునట్టియా
మిక్కిలినోము లేద యిటమీఁదికి నెవ్వరు దిక్కు సెప్పుమా. 332

ఉ. బాలుఁడ వైననీ వరిదిబంటుతనంబునఁ బ్రౌఢవీరభూ
పాలురఁ గుంభజప్రభృతిబాహుబలాఢ్యులఁ గిట్టి నేలకుం
గోలకుఁ దెచ్చి యి ట్లగుటకుఁ వెఱఁగందుచు వంతఁ బొందుచుఁ
లోలతఁ జూడ కున్నె జనలోకము నీదగురూపు రేఖయున్. 333

తే. మేను మృదుశయ్య సగము. నామేనిమీఁద
సగముఁ గాఁ జేర్చుకొని ముద్దు మిగుల నిద్ర
సేయునట్టి నీ వివ్వుడు చెనఁటినేలఁ
దనువు వొందుట కోర్చితె తండ్రి చెపుమ. 334

క. వందిజనంబులు మాగధ
బృందంబులు సంస్తుతింపఁ బెంపొందుదు ప్రో
లం దిరిగెదు క్రవ్యాదుల
ందున నీవిను లిపుడు కటకటఁ బడవే. 335

చ. అనిలతసూజు లావు గలఁ డందురు సాత్యకి శౌర్యశాలి నాఁ
జను ద్రుపదుండు సంగరవిశారదభావము పూని యుండు మా

త్సన్యని బటువిక్రమాఢ్యుఁ డని చూతురు పాండవు లింద ఱుండి యొ
క్కనికిఁ గడంగ లేర నినుఁ గావఁగ నే మన నేర్తుఁ బుత్రకా. 336

సీ. ఈ లోక మెల్లఁ బాడిల్లును బోలె నై
యున్నది నీవు లేకునికిఁ జేసి
నీవు వేగమ గండు నెఱసి బంధులఁ బ్రీతిఁ
బొందఁ జేయుట గలవోలె నయ్యె
ఱిష్ణుని కొడుకవు కృష్ణునల్లుండ వీ
వరులచేఁ బడుట చోద్యంబు గాదె
చెలువంపు మేనును జెన్ను మొగంబు నై
యెప్పుడు పొడసూపె దింకఁ గుఱ్ఱి

తే. యకట యుత్తర యొప్పెడునది మనంబు
దీని కెంతయు మెత్తన యేను నిన్ను
వేఁడికొనియెద వచ్చి యివ్వేలఁదివంత
దీపి దఱుకొత్తుపలుకులఁ దేర్ప వన్న. 337

ఉ. అలఘుతపంబులం బ్రకటయాగములన్ మునిచోదితవ్రతం
బుల మహనీయదానములఁ బుణ్యచరిత్రములన్ మహాత్మ లెం
తలు రమణీయవిశ్రుతపదంబుల కేఁగుదు రంతకంబె ను
జ్జ్వల మగుసద్గతిం బడయు వాసవపౌత్ర పవిత్రవర్తనా. 338

వ. అని బహుప్రకారంబులం బలవించుచున్నసమయంబునం బాంచాలి యే
తెంచి యిరుగేల నుత్తరాసుభద్రలం బొదివి తానును వారును నడలూని
పుడమిం బడి వివశతం బొంది వికలాక్రందనంబు సేయుచున్న నన్నా
రాయణుండును శోకసంతాపితాంతఃకరణుం డగుచు నుచితవచనంబుల
నయ్యువిదలశోకంబు దొలగఁ నెట్టకేలకు నూరార్చి మగుడి పాండవుల
పాలికిం జనుదెంచె నప్పుడు ధర్మతనయుం డమ్మాధవధనంజయులను
భీమసేనునిం గవలను నితరపరిజనంబులను నిజనివాసంబులకుం బోవం
బనిచి తాను నభ్యంతరమందిరంబునకు నరిగెఁ గృష్ణుండును జిష్ణుతోన
తదీయసదనంబునకుం జని విమలజలంబులం గృతాచమనుండయి యొక్క

వివిక్తప్రదేశంబున దర్భశయ్య గావించి దాని నమృతగంధపుష్పంబుల నలంకరించి యాయుధంబు లర్పించి చుట్టు నిడి కవ్వడి నం దుండు మని నియోగించి నీవు నిశాసమయంబునం జేయు దేవపూజ యింతకు మున్న చేయ వని తలంపించిన నతండును బాదప్రక్షాళనంబును నుపస్పర్శనంబును నాచరించి తాను నిత్యంబును నడపుత్ర్యంబకపూజనంబు తెఱంగున మాల్యానులేపనధూపదీపనై వేద్యంబు జనార్దనునకు సమర్పించిన నమ్మ హాత్ముండు సంభావించి యాప్తులగు దౌవారికజనంబుల శస్త్రహస్తు లై కాచికొని యుండునట్లుగా సంఘటించి యాసవ్యసాచిం జూచి నీవు సుఖ నిద్ర సేయు మేన నీకు శుభంబు గోరియుండెదఁ బోయివచ్చెద నని పలికి దారుకుండు దోడ నరుగ నాత్మగేహంబునకుం బోయి. 339

ఆ. సెజ్జయందు మేను సేర్చి యర్జునకార్య
చింతఁ బలుక కుండి కొంతవడికిఁ
బవ్వళించెఁ గురునృపాలక జలశాయి
దారుకుండు గొలిచి యూరకుండ. 340

వ. ఆ సమయంబున నవ్వీటివా రెల్లను దమయుల్లంబుల నెవ్వగలు నివ్వ టిల్లం గన్నుమూయక విన్న నయి యుండి. 341

సీ. అభిమన్యుఁ డీల్గిన నర్జునుఁ డధిక శో
కావేశ మొంది సాహసికవృత్తి
నతిదుర్ఘటం బైనప్రతిన యిట్టులు వట్టు
నే కారవులు దీని నెట్టు లైనఁ
దప్పింపఁ జూతురు దర్పంబు వెరవును
గలవారు వారి కగ్గలము గలరు
కడుదెప్పరం బైనకార్యంబు వాటిల్లె
నెమ్మెయి నిది నిర్వహించువాఁడొ

ఆ. యకట దినములోన నాసైంధవునిఁ జంప
నబ్బకున్న నతని కగ్ని సొరఁగ

వలయు నాతఁ డనృతవాదిగాఁ డిక్కార్య
మెట్టు లగునొ మనకు నేది గతియొ. 342

వ. అని వెండియు. 343

క. మనచేసినసుకృతంబుల
వినుతఫలము లెల్ల నెల్లి వివ్వచ్చుఁడు సిం
ధునరేంద్రుఁ జంపునట్లుగ
నొనరి యొదవవలయు నని దృఢోక్తిఁ బలుకుచున్. 344

ఆ. అగ్రపుస్తకంబు లర్చించి చూచుచుఁ
జరమసియతిమై నుపక్రుతులకు
బోవుచును శుభంబు లావహించుటఁ గాంచి
చెలఁగి యొండొరులకుఁ జెప్పికొనుచు. 345

క. గురునట్టివారు పదివే
వురు గాచిన నెల్లి సైంధవుని బగలిటిలోఁ
బొరిగొనునట్లుగ నరునకు
వర మిండీ వేల్పులార వారనికరుణన్. 346

వ. అని ప్రార్థించుచు దైవంబుల కేటికోళ్లు నిరూపించుచు మఱియు బహు ప్రకారంబులం బలుకుచుండిరి రాత్రి సాలం జనిన మేలుకని దామోదరుండు దారకు నాలోకించి. 347

-: శ్రీకృష్ణుండు దారకుతో నర్జునప్రతిజ్ఞావిషయంబు లై నవాక్యంబులం గొన్ని సెప్పుట :-

సం. 7-56-27

చ. నరుఁ డిటు లాడునే నృపగణంబు వినంగ జయింపవచ్చునే
గురుకురునేనలం దరణి గ్రుంకకమున్న తలంపఁ జాల దు
స్తర మిది యాతఁ డీప్రతిన దప్పక యుండఁగఁ దీర్పునట్లుగాఁ
బొరయక యున్న దుర్దశలఁ బొందనె పాయనినిందఁ గుందనే. 348

క. కడుఁ గూర్తుఁ గవ్వడికి న
యొ్యడలు గలుగ నేను బ్రదికి యుండుదుఁ గా కె
క్కడిబ్రదుకు నాకు నాతం
డెడలిన నప్పార్థుఁ గాతు నెల్ల విధములన్. 349

క. నాలో సగ మర్జునుఁ డే
నాలమునం డతని కగుట యరుదే యొమ్మై
వ్రాలెదనో రిపు లెట్టులు
గూలెదరో చూడు నాకుఁ గురుబల మెదురే. 350

తే. ఎల్లి సచరాచరము లగునెల్లభూత
ములును నాదగునేర్పును బలముఁ జాండు
తనయులకు నేను గూర్చుటయును నెఱుంగ
వలయు చారుక యేచెదఁ గలనిలోన. 351

క. ఇనుఁ డ స్తమింప కుండఁగ
మును సైంధవుఁ జంపువాఁడ మునుకొని పరు లే
చినఁ జిత్రవధవిహారం
బున నప్పుడు రౌద్రరసము పొడ వేర్పఱుతున్. 352

ఉ. సైంధవుఁ డొక్కఁ డేఁ డయినఁ జావకపోవఁగ నేర్తు రెట్లు గ
ర్వాంధుఁడు గౌరవేశ్వరుఁడు నందఱు దమ్ములు నెల్లమిత్త్రులున్
బంధులుఁ దోడు వచ్చిన నృపాలురుఁ జాండవకీర్తి సర్వది
క్సింధురదంతకాండములఁ జెందఁగఁ జేయుట కేను బూనఁగన్. 353

వ. అది క్రమంబునం జూచెద వెల్లి నీవు మనయరదంబు వన్ని సైబ్యసుగ్రీవ మేఘపుష్పవలాహకంబులను గనకమణిమాలికాలంకృతంబులం జేసి పూన్చి గరుడధ్వజంబు సంఘటించి చక్రగదాశార్ఙ్గప్రముఖాస్త్రశస్త్రంబులు దగుతెఱంగున మనిచికొని మైమఱువు దొడిగి రమ్ము పాంచజన్య రవం జాకర్ణించినప్పుడ వేగంబు యెయిదికొను మనిన విని చారకుండు.

చ. అలఘువిచార యట్ల తగు నప్పని సేసెద నంత సేయఁగా
వలయునె యెవ్వ రక్కడ నవార్యులు గ్రీడికి సారథిత్వముం
దలకొని నీ వనూనశుభదం బగువ ర్తన మాచరింప నీ
నిలుపుమ శార్ఙ్గచాలుటయు నేఁడు గదా భుననం బెఱిం గెడున్. 355

వ. అని సవినయంబుగాఁ బలికి దనుజమర్దనుతమకంబు వారించె నంతఁ శాంచ
జన్యరవాభిజ్ఞానంబు సవిశేషంగా నతనిచేత వినికొని తత్కాలంబున
నాలంబులోనికి నరదంబు గొని వచ్చెద ననియె వెండియు వాసుదేవుండు
సూతునితోడ సముచితసల్లాపంబులు సేయుచుండె నంత నట భీభత్సుండు
ప్రతిజ్ఞోత్సాహంబు నిర్వహించుతెఱంగు దలంచుచు దా మోదరకృతస్థం
డిలశయనంబున నుండి శోకనిద్రావివశుం డయ్యె నయ్యవసరంబునం గల
లోనం గృష్ణుం డతనిపాలికిం బోయిన నాతండు భక్తిం బ్రత్యుత్థానంబు
సేసి తనయున్న సెజ్జ యిచ్చి తొలంగి నిలుచుండ నమ్మురారి యాసీనుం
డై యుండి యతని కిట్లనియె. 356

క. వగపున కెడ యీకుము నె
వ్వగఁ గుందినమానవుండు వైరులచేతం
దెగుఁ గాని తనదుకార్యముఁ
దగ నొనరింపంగ లేఁడు తగునే వగవన్. 357

వ. అనిన విని యతం డతని కిట్లనియె. 358

క. వగ పింక నెన్నఁటికిఁ దెగు
మిగిలి ప్రతిన పూరగింప మేకొని చనునా
మగఁటిమి లావు మాన్చుట
తగవే గురునకు నతండు దానికిఁ బూనన్. 359

క. ఖనుతనయసహిత మడ్డము
సనుదెంచుజనంబుపెలు సైంధవుఁడు బలం
బున కెల్ల వెనుక నునికియు
మనమునఁ దలపోయ వగపు మానునె నాకున్. 360

-: కృష్ణార్జునులు స్వాప్నమందుఁ గైలాసంబునకుఁ బోవుట :-

సం. 7-57-74

వ. అనిన నచ్యుతుం డది యట్టిద కాదె యని పలికి తదీయహితార్థి యై యుపాయంబు విచారించి యుపస్పర్శనం బాచరించి తూర్పు మొగం బై యుండి యవ్విజయు వీక్షించి భూలపాణి కిల బరమసాధనం బైన పాశుపతంబు నీకుం బ్రస్ఫుటపరిజ్ఞానం బయిన నీవు జయద్రథవధం బవశ్యంబును జేయుదు వమ్మహాస్త్రంబు కలిమి సమంత్రకముష్టికస్థానకవిజ్ఞానంబుగాఁ గ్రొత్త సేసికొనుట మేలు తదర్థంబుగా నద్దేవుఁ జిత్తంబున నిలిపి సభక్తికధ్యానంబు సేయు మనవుడుఁ గిరీటియుం గృతాచమనుండును భూసమాసీనుండును నై పరమేశ్వరస్మరణతత్పరత్వంబున నుండి కృష్ణుండును దానును గగనంబున కెగయుటయు నతండు దనవలచేయి వట్టికొని చనుదేరం దా రిరువురు నుత్తరాభిముఖు లై పోవుటయుం గాంచె నవ్విధంబున వారలు చారణసిద్ధగంధర్వసేవితం బైనపథంబున వివిధవిశేషంబు లాలోకించుచుం బోయి కైలాసంబు గని యందు సరిత్సరోవరసుందరంబును బుష్పలతాభూషితంబును రమ్యతరుసంతానకాంతంబును నయిన కుబేరవిహారస్థానంబు సూచుచుం జని చని దాని కనతిదూరంబున మహనీయమణిమయం బయి తేజరిల్లు మహామందిరంబు సొచ్చి యచ్చటఁ బ్రమథగణపరివృతుండును భార్యతీసహితుండును బ్రద్యోతనసహస్రప్రభావిభాసమానుండును దివ్యోత్తమసేవ్యమానుండును మహామునిప్రస్తూయమానుండును నప్సరోజనసంగీతమంగళమహితపురోభాగుండును నై పేరోలగంబున నుండి శోభిల్లు శంకరు దర్శించి సప్రణయోచ్చారణంబుగా దండప్రణామంబు లాచరించి యున్న నన్నరనారాయణులదెసం బ్రసాదమందస్మితసుందరవిలోకనంబు లొలయ నయ్యిందుధరుండు మధురస్వరంబున నిట్లనియె. 361

క. స్వాగత మే మీయిద్దఱ
యాగమనంబునకు హేతు వగుకోర్కి యను
ద్వేగంబున నెఱిఁగింపుఁడు
వేగమ యొడఁగూర్తు నెల్లవిధముల దానిన్. 362

వ. అనినం భీతచేతస్కు లగుచు నుత్థితు లై లలాటంబుల నంజలిపుటంబులు ఘటించి నిలిచి వాసుదేవార్జునులు దమచిత్తంబులు భక్తిరసంబున జొత్తిల్లుచుండ. 363

చ. రవిశశివహ్నిలోచన సురప్రతివీరవిమర్దనక్రమా
భువనమయాత్మకా భుజగభూషణ పోషితభక్త సంయమి
స్తవనకథావధానపర దర్పకదర్పహరా నిరస్తసం
భవమరణాదివైకృత యపారగుణాగుణదోషవర్జితా. 364

క. జగములు గలిగింపఁగ నవి
దగువర్తన మొంద నిలుపఁ దలితో వానిం
దెగఁ జేయ నీవ నేర్పరి
వగుట శ్రుతులు సెప్పు నిర్మలామ్నుతమూర్తీ. 365

క. ప్రకృతి యనఁ బురుషుఁ డనఁగా
వికృతు లనం బరగుచున్న వీనికి నెల్లన్
సకలాత్మక నీవిభవమ
యకృతిమాధారభూత మై యుండు శివా. 366

క. అవ్యక్త మప్రమేయము
సువ్యక్త మనాది భక్తిసుగమ మగమ్యం
బవ్యయము త్రిలోచన నీ
దివ్యమహిమ యాగమోపదేశము రుద్రా. 367

వ. అని మఱియు ననేకప్రకారంబుల నవాఙ్మానసగోచరుం డగునప్పరమేశ్వరుం బ్రస్తుతించి రప్పు డచ్యుతుండు పార్థునిం జూచుపతం బర్థింపు మని కఱపిన నతం డవ్వరంబు వేఁడుటకై విశ్వేశ్వరుం దప్పక చూచి తాను మున్ను ముకుందునందు సమర్పించిన నిశాసమయపూజాద్రవ్యంబు లగుమాల్యానులేపనంబు లద్దేవునిదివ్యదేహంబునం గాంచి యచ్చెరువంది యమ్మురహరపురహరులయేకత్వంబు మనంబునం గొనియాడి దేవా భవదీయదివ్యాస్త్రంబు దయసేయు మని విన్నవించుటయు భక్తవత్సలుం డగుశక్తినాథుండు కృష్ణు లిరువురను దరహాసంబుతో నవలోకించి. 368

తే. అమృతమయ మగునుల్లపద్మాకరమున
నాదుబాణాసనంబు బాణములు నున్న
యవి దృఢవ్రతులార మీ రచటి కరిగి
వానిఁ దెం డిచ్చటికి నని యాన తిచ్చె. 369

వ. అ ట్లనుగ్రహించినఁ జిత్తానువ ర్తనతత్పరు లగుతత్పరిసరవ ర్తులు గొందఱు దోడ్కొనిపోవం బోయి పరమమును లగునన్నరనారాయణులు త్రిణయన నిర్దిష్టం బై నయద్దివ్యసరస్సునందు. 370

క. నాలుకలు గ్రోయుచు విష
జ్వాలలు నిగుడంగ నుగ్రసర్పద్వయ మా
భీలాకృతి నుండఁగ బి
ట్టాలోకించి జనితాద్భుతాత్మకు లగుచున్. 371

వ. అవ్విధం బద్ది వ్యాస్త్రవిలాసంబుగా నెటిఁంగి పాదప్రక్షాళనోపస్పర్శనంబు లాచరించి యమ్ననోరగంబుల కుపస్థానంబుసేసి వేదవిదు లగు నమ్మహాత్ములు నియతాత్ములై శతరుద్రీయంబు జపియించుచు నప్రమేయప్రభావుం డగుభవునిం దమభావంబులలో నిలిపికొనియుండం దదీయానుభావంబునంజేసి యాదందశూకంబులు ముందటిచందంబువిడిచి విల్లును నమ్మును నై యున్నం జూచి యాసవ్యసాచియు శారియు సమ్మదంబునం బొదలి వానిం బుచ్చుకొని వచ్చి శంభుసన్నిధిం బెట్టుటయు. 372

తే. నీలలోహితవర్ణుండు బాలుఁ డొక్క
బ్రహ్మచారి మహాబలభవ్యమూ ర్తి
హరునిపార్శ్వంబునం దుండి యలిగి యాశ
రాసనము వుచ్చికొని శర మరి నమర్చి. 373

వ. తెగవాపుటయుంద దీయస్థానకంబును ముష్టిప్రకారంబును నేకాగ్రదృష్టిం గనుంగొనుగాండివికి మన్మథమథనుండు మంత్రస్వరూపం బనుగ్రహించినం బరిగ్రహించి. 374

క. పురహరుఁ డనుమతి సేయఁగ
శరము శరాసనము దివ్యసరసిన యిడి య

స్నరుఁడు సనుదెంచి యాశం
కరుముఖకమలంబుతెలివి గాంచి ముదమునన్. 375

ప. తనకు నరణ్యంబున నయ్యాశానుం డిచ్చినవరంబున దశ్కాలసందర్శన
ప్రకారంబునుం దలంపించిన నెఱింగి యప్పుకుపతి యతనిపైఁగరుణార్ద్రిం
బగుకటాతువీక్షణం బొలయ నదియట్ల కాక దానికి నన్యథాత్వంబు గలదే
యనియె నప్పుడప్పాకుపతాస్త్రంబుఁ బ్రస్ఫుటంబుగాఁ బడసినవాఁ డై
పార్థుండు పులకపటలపరికలితదేహుం డగుచుం దనయుత్సాహం బప్రతి
హతం బయ్యె నని మనంబున నిశ్చయించెఁ దదనంతరంబ. 376

తే. భవువిచే సాదరానుజ్ఞ వడసి శౌరి
ఫల్గునులు వలుమాఱుఁ దత్పదయుగంబు
ఫాలములు సోఁకఁ బ్రణమిల్లి బహులరోమ
హర్ష సంభృతగాత్రు లై యరుగుదెంచి. 377

వ. నిజశిబిరంబు సొత్తెంచి రవ్విధంబున నర్జునుండు గల గాంచెఁ గృష్ణుండు
దారుకుతోడం దగుమాటలాడుచుండఁ దెలతెల వేగె నది యాఘనంజయ
స్వప్నాంతసమయం బై సంఘటించె నని యిట్లు సంజయుండు సవ్యసాచి
యంతర్వర్తనంబుతెఱంగు ధృతరాష్ట్రున కెఱింగించె ననుటయు. 378

క. మునినాథ దేవకీసుతుఁ
డును సంక్రందనతనూజుఁడుం బూనినయా
పని యెమ్మెయిఁ గడతేఱెనొ
వినవలతుం దేటపఱుపవే పరిపాటిన్. 379

వ. అని యడుగుటయును 380

చ. లలితచతుర్దశాధ్యకమలప్రసవప్రసరత్సరస్వతీ
విలసనసారభోద్గమనివిష్ట మహామహిమాభిరామకే
వలసుఖతానుభూతిమయవై భవసార జగజ్జనిస్థితి
ప్రళయవిధానకేళిపరిపాటివికస్వర నిత్యభాస్వరా. 381

క. హృదయసరసిరుహ మధుపా
స్పదవిహృతివిశేష నిహతపాపోన్మేషా
వదనసముత్థిత వేదా
మదవదసురహరణకరణమంత్రవినోదా 382

మాలిని. మునిసముదయహృద్యా మూలవిద్యానవద్యా
వినమదమృతవృష్టి విశ్వలోకైకదృష్టి
మననసుగమమూర్తి మంత్రరూపప్రకీర్తి
జనిమృతిభిషగాత్మా శశ్వదాహ్లాదవర్త్మా. 383

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధన
విరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున
ద్రోణపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రోణపర్వము - తృతీయాశ్వాసము

—o—

క. శ్రీరమ్యతాద్రివరపు
త్రీరమణీయత్వ సుభగదివ్యవిలాసో
దార వనమాలికోరగ
హారపరిష్కారసార హరిహరనాథా. 1

:- అర్జునుఁడు నిజస్వప్నవృత్తాంతంబు ధర్మజాదులతోఁ జెప్పుట :-

సం. 7-58-1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

ఆ. పార్థుఁ డిట్లు ప్రతిన వట్టిన నది నిర్వ
హించుపనికిఁ గృష్ణుఁ డివ్విధమునఁ
బూని రాత్రి యన్నిపోకలఁ బోవుట
విని విచిత్రవీర్యతనయుఁ డులికి. 3

• క. ఇమ్మెయి వేగినఁ జాండవు
లెమ్మెయిఁ గార్యంబు నడపి రెఱిఁగింపుము చి
త్తమ్ము గలంగెడు సంజయ
నమ్మితి నగ్గురుఁడు గాచెనా మిమ్ము ననిన్. 4

వ. అని యడిగిన నమ్మహీశ్వరునకు సూతసూనుం డిట్లిను నట్లు ప్రభాతం
బగుటయు. 5

క. వందిజనతుములముల యా
నందితమాగధసుగీతనాదంబుల ప్ర
స్పందితపాఠకరవముల
ప్రందున ధర్మజుఁడు మేలుకనియె నరేంద్రా. 6

వ. ఇట్లు మేలుకని తగుతెఱంగున మజ్జనశాలకుం జని మంత్రపూతంబు లగు జలంబులు సముచితపరిచారికా జనంబులు గనకకలధౌతకలశంబులం దేరఁ గృతస్నానుం డయి లఘుధౌతాంబరపరిధానంబును బరిమళబహు శాంగ రాగానులేపనంబును సురభికుసుమమాలికా భరణధారణంబును నాచరించి దేవార్చనంబు దీర్చి యగ్నికార్యంబు నిర్వర్తించి కక్ష్యాంత రంబునకు వెడలి విప్రనికరంబులకు ధేనుప్రకరంబులుఁ గాంచనసంచయం బులు వస్త్రవిసరంబులు మణిభూషణపుంజంబులుం జిత్తంబు రంజిల్ల నొసంగి తదాశీర్వాదంబులు గైకొనుచు నేనుంగుమొగసాల గడచి యా స్థానమండపంబునకు వచ్చి. 7

తే. ఉదయధరణీధరంబుపై నొప్పుదివస
నాథు నెనయుచు సింహాసనంబుమీఁదఁ
బొలిచె లీలావతీకరకలితచామ
రములు వొలయంగ నుచితజనములు గొలువ. 8

వ. కొలు వున్న సమయంబున దౌవారికుండు వచ్చి దామోదరుండు వచ్చె నని యెఱింగించిన నవ్విభుండు వేగంట తత్ప్రదేశంబు నడపు మనిన వాఁ డట్లచేయ నమ్మహాత్ముండు ప్రీతి నేతెంచుటయు నుచితాసనవిన్యా సంబున నత్యాదరముఖవికాసంబున నతనికి సత్కారంబు సేసి గారవించి తదాననం బాలోకించి యి ట్లనియె. 9

క. జ్ఞానమ్ములు దెలివొందం
గా నత్యంతంబు సుఖముగా నింద్రియసం
ధానంబు ప్రసన్నముగా
నీనిశశుభవృత్తిఁ గడిపితే మధుమథనా. 10

క. అనుటయు హరి ధర్మ్మతనూ
జున కిట్లనుఁ బ్రీతి నిన్నుఁ జూడఁగ నెపుడున్
జనసుత శోభనములు నా
కనూనములు కాదె దీని నడుగఁగ నేలా. 11

వ. అని పలికె నట్టి యెడ భీమనకులసహదేవులును సాత్యకిద్రౌపదేయఘటో
త్కచులును శాంచాలమాత్స్యకేకయులును మఱియుం దగువారుం జను
దెంచి సముచితంబుగాఁ బ్రవేశించి యుధిష్ఠిరునకుం బొడసూపి యతండు
నియోగింప నుచితాసనంబుల నుండిరి సాత్యకిం గృష్ణుండు నిజాసనంబున
నునిచికొనియెం దదనంతరంబ యెల్లవారలు వినుచుండ నన్నరపతి
నారయణున కిట్లనియె. 12

ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలుపోకయుం
గింకకు మూలమై కడఁగి గెల్పు కిరీటికిఁ నీఁదలంచి యీ
వంకకు వ్రాలి భక్తజనవత్సలతన్ రథచోదకుండ వై
తిం కిట మమ్ముఁ గాపు మని యేటికిఁ జెప్పఁగ మాటిమాటికిన్. 13

వ. అర్జునప్రతిన చిత్తంబున నిలుపుము దుఃఖామర్షమహార్ణవమగ్నుల మైన
మమ్ముం దీరంబు సేరుపం దేపవు నీవు కావె యనిన విని యచ్యుతుం
డతని కిట్లనియె 14

మ. విను నేఁ డర్జునుఁ డన్యసైన్యముల నుర్విం గూల్చుచుం బ్రేతభూ
తనికాయంబులు మాంసభక్షణము రక్తస్వీరపానంబుఁ జే
సి నలిం గ్రాలఁగఁగ్రీడ సల్పు నిను మెచ్చించుం దుదిన్ సైంధవుం
డనువానిం దెగటార్చి పేర్చు రిపుధైర్యక్షేపణాటోపతన్. 15

వ. క్రోధశోకజ్వరవిముక్తుండ వై శాంతిం బొందు మనునవసరంబున ధనం
జయుండు వచ్చి ధర్మనందనునకు మ్రొక్కి నిలిచినం జూచి యతండు
సంతసంబున సముత్థితుం డై కౌఁగిలించుకొని దీవించి దరస్మితరుచి
రాననుం డై. 16

క. గెలుపు ధ్రువము నీకును మెయిఁ
దలతల మనుచాయ దోఁచె ధైర్యాంతకుఁడుం
దెలివొంది యున్నవాఁ డని
పలికిన నావిభునితోడఁ బార్థుఁడు నెమ్మిన్. 17

క. దేవరకు నధికభద్రమ
యీవసుదేవసుతకరుణ నేనశ్యాశ్చ

ర్యావహాముఁ గంటి నది వి
గావలయును బంధుమి త్త్రిగణసహితముగన్. 18

వ అని పలికి స్వప్నంబున ఫాలలోచనువలనం బరమోత్కర్షంబు వడసిన తెటుం గేర్పడం జెప్పిన నతండును గొలుపువారును విస్మయప్రమోదంబు లతో వృషభధ్వజు నుద్దేశించి నమస్కరించిరి తదనంతరంబ యన్నరపతి చేత ననుజ్ఞాతు లయి యాసకలయోధులుం బొంగి సంగరసన్నాహం బులు మెఱయ వెడలిరి కృష్ణార్జునసాత్యకులు నతనికి నభివాదనంబులు సేసి సహర్షంబుగా వెలువడి యర్జునావాసంబున కరిగి రందుఁ గృష్ణుండు రథంబు వన్ని జైత్రంబు లగుమంత్రంబులు ప్రయోగించి యుజ్జ్వలంబు సేసిన నది బాలభానుండునుబోలెఁ దేజోమయం బై వెలుంగుచుండ సమరసన్నద్ధుం డై ధనుర్బాణపాణి యై యర్జునుండు విప్రాశీర్వాదంబు లతో నమ్మహనీయస్యందనంబునకుం బ్రదక్షిణంబును బ్రణామ బునుం జేసి యారోహణం బాచరించి మేరుశిఖరంబునం బొలుచు భాస్కరుని భంగి శోభిల్లెఁ గృష్ణసాత్యకులు నొగలును నతనిపిఱుందను గూర్చున్న నాఫలునుండు బుధశుక్రసమేతుం డగు చంద్రుచందంబున నొప్పె నట్లొప్పి వారు పుణ్యపాఠకరవంబులును వందిమాగధ్వనులును వినుచుం జని రప్పుడు దమకు విజయప్రదంబులుఁ గౌరవులకు విపరీతంబులు నైన గంధవాహాదినానానిమి త్తంబు లనుసంధించి యాసవ్యసాచి సాత్యకితో ని ట్లనియె. 19

-: అర్జునుఁడు సాత్యకిని ధర్మరాజురక్షణంబునకు నియోగించుట :-

సం. 7-60-27

క. మనకు నిమి త్తము లెంతయు
ననుకూలము లయ్యె గెలుతు మాహవమున కేఁ
జనియెదఁ బ్రతిజ్ఞ దీర్వఁగ
ననఘా ధర్మ్మసుతురక్ష కరుగుము నీవున్. 20

క. వినుఁ సింధురాజవధయును
మనుజాధిపరక్షణంబు మనకు సరియ కా

వున నే నొకపని నీ వొక
పని మేకొని చేయు టరయఁ బాడియ కాదే. 21

ఆ. ఏను నిలిచినట్ల కా నూఱడిల్లు నీ
వున్న నన్న రేళ్వరో త్తముండు
నిర్భరుండ వగుము నీవు నాదెస నాకు
హాని గలండు గలఁడె యచట నితఁడు. 22

వ. ఎల్లభంగుల రాజరక్షణార్థంబుగా నీకుం బో వలయును బరాక్రమధు
ర్యం డగు నాచార్యుప్రతిన యెఱుంగవే యనుటయు నట్లకాక యని
యతండు ధర్మనందను పాలికిం జనియె నజ్జననాథుండు సమరో త్సాహ
సముజ్జ్వలుం డయి వచ్చి నిజసై న్యంబు నలంకరించి చిహ్నంబులు
మెఱయ నెఱయం బొలిచి నిలిచె ననిన విని సంజయునకుం ధృతరాష్ట్రుం
డి ట్లనియె. 23

సీ. పుత్రశోకానలంబును గ్రోధవహ్నియు
మనమున ముప్పిరి గొనఁగ మృత్యు
భంగి నేతెంచు భీభత్సునిఁ గౌరవుల్
సెనకఁజాలర యేమి చేటు మూఁడె
నో పురిలో నొక్కయుమ్మడి నింటింట
నార్తనాదములు పెక్కయ్యె నెల్ల
రవముల మిగిలి సై ంధవు నింటి దిక్కున
నాక్రందనధ్వను లతిశయిల్లె

తే. నేను ద్రోణుండు భీష్ముండుఁ బూని చెప్ప
శౌరిమాటలు మీరాజు సరకుగొనఁడ
సంధి గానీక కర్ణుండు సొబలుండు
దుస్ససేనుండు నందఱఁ ద్రుంచికొనిరి. 24

ఉ ఎక్కఁటి పోరె రుద్రునకు నేమిటఁ దక్కువ ఫల్గునుండు వాఁ
డొక్కఁడ యయ్యెనే జగము లొక్కట ముంగఁగఁ జాలు కేశవుం

డెక్కినవాఁడు వాని నొగ లేల చలం బని యెంత సెప్పినం
దక్కఁడు రాజ్యలోభము మదంబున నాకొడు కేమి సేయుదున్. 25

వ. అది య ట్లుండె. 26

తే. క్రీడి యమ్మొయి వచ్చినఁ గూడఁ బాటి
యెడలు గలఁగంగఁ గౌరవు లేమి సేసి
రది యెఱుంగఁ జెప్పవే యనఘ నీతి
యయ్యె నేమి దా దుర్ణయ మయ్యె నేమి. 27

వ. అనుటయు నాసూతనందనుం డంబికానందనున కి ట్లనియె. 28

సీ. అధిప చెప్పెద నీకు నంతయు నివ్విలా
పము గతజలసేతుబంధనంబు
మాయజూదము మున్ను మాన్పవ పద పడి
సంధి గావింపవ సకలజనులు
నిను లుబ్ధుఁడు నధర్మనిరతుండు నని దూఱు
దురు దూఱ కే లుండుదురు నరేంద్ర
పాండుఁ డవ్విధమునఁ బాలించె రాజ్యంబు
పాండవు లెక్కుడు ప్రబ్బి యశము

తే. లాభమును భరతాన్వయోల్లాస మెసఁగఁ
దగ నొనర్చిరి వాఁడలఁ దగునె వారి
తండ్రిపాలైనసిరి వాపఁ దనయుమీఁద
బెట్టె దేల నీదుర్నీతి ముట్టవచ్చె. 29

ఉ. కౌరవ లేమి సేయుదురు గాండివఘోషముఁ బాంచజన్యతీ
వ్రారవమున్ సహింప దివిజావలికిన్ వశమే వియచ్చరుల్,
పేరుకొనంగ నాదృఢకపిధ్వజ మైనరథంబుతోడనుం
బోరిరి పోరుభంగి విను భూవర శోకము దక్క ధీరతన్. 30

వ. అని పలికి యి ట్లనియె నారేపకడ గురుండు సంగరోత్సాహదీప్తుం డయి
వెడలి శంఖంబు వూరించి సైన్యంబులోనం గలయ మెలంగు నప్పుడు

మనయోధు లాయుధంబు లంకించుచు నొండొరులతోడ బిరుదులు పలు
కుచు నిది యేమి యర్జునుండు దడసె గోవిందుండు దటీమికొన రాఁడు
భీమసేనుండు గడంగి పొడసూపం డనుచు సింహనాదశంఖరవజ్యాఘోషం
బులు సెలంగం బొంగుచున్న సమయంబున నా కుంభసంభవుండు సైంధ
వుం గనుంగొని నీవును భూరిశ్రవుండును గర్ణుండును నశ్వత్థామయు
వృషసేనుండును గృపాచార్యుఁడునుం గూడుకొని యుండుండు మన
బలంబులలో మేలేటి పదునాలుగువే లేనుంగులను నలువదివేలు రథంబు
లను లక్షగుట్టంబులను బదిలక్షలు పదాతులను గైకొనుండు నా తీర్చు
మోహరంబునకు యోజనత్రయ మాత్ర ప్రదేశంబునం బిటీంది దెస బలసి
నిలువుం డల్లిన నిన్ను దేవతలకుం దేటీచూడ రాదు పాండవు లెంతటివా
రనిన విని యతఁడు పెద్దయు నూఱడిల్లి యారథికవరులు పరివేష్టింప
నరిగె భారద్వాజుండును ద్వాదశగవ్యూతిదీర్ఘంబును బంచగవ్యూతి
విస్తృతంబును గా శకటవ్యూహంబు సమకట్టి చానిఁ బశ్చిమార్ధంబున
గర్భవ్యూహంబుగాఁ బద్మవ్యూహంబు వన్నించి తన్మధ్యంబు మొదలు
కొని యోలిన సేనాముఖంబు దెసకుం జాలి నిగుడునట్లుగా సూచీవ్యూ
హంబు గావించి సూచీముఖంబునం గృతవర్మయు నట పిఱుందం
గాంభోజరాజును మటీయుఁ బిఱుసన నాప్తు లైన శతసహస్రయోధుల
మున్నిడికొని కురురాజును సూచీమూలస్థానంబునఁ బూర్వోక్త ప్రకారం
బున నాజయద్రథుండును నిలుచునట్లుగా నొనర్చిన నమ్మహావ్యూహంబు
వేడుకం జూచి ఖేచరులు మెచ్చి రట్టియెడ. 31

-: ద్రోణుని నాలవనాఁటి యుద్ధము :-

సం. 7-68-28

క. మొనలోన నిలువ నొలక
తనచతురంగములతో నుదగ్రుం డై య
ర్జును వాఁగుదు నేనొకఁడన
యని దుర్మర్షణుఁడు సనియె నార్సులు నిగుడన్. 32

వ. చని యయ్యొడ్డనంబునకు నేయు నేనూఱు విండ్లపెట్టుదవ్వున ముంద
టంబన్నె దుశ్శాసనవికర్ణులు సింధురాజరక్షణకార్యార్థు లై నిజబలంబు

లతో నమ్మెయి నచ్చేరువకుం బోయి సన్నద్ధు లై రి ద్రోణాచార్యుం
డభేద్యం బగు నాశకటవ్యూహంబుముఖంబున నిలిచి ధవళవస్త్రంబులు
సితోష్ణిషంబును శ్వేతవర్మంబును సరుణాశ్వంబులును వేదికాధ్వజంబును
వెలయ నుద్దండకోదండుం డై దండధరు కైవడిం బొలిచె నట్లు కుంభ
సంభవసంరక్షితం బయిన యా సైన్యంబు సాగరగిరిగహనసహితంబుగా
మహి యెల్ల ఘ్రమింగ నప్పళించున ట్లున్నం గనుంకొని కౌరవులును గురు
పతియును బ్రముదితహృదయు లై రాసమయంబున. 33

క. చూపులు మిఱుమిట్లు గొనఁగ
నేపారిన వానశేంద్రు నెసకంబున ను
ద్దీపిత మగుపడగ భయద
రూపంబునఁ గ్రాలఁగా నరుఁడు దోతెంచెన్. 34

సీ. అమ్మహావీరున కనతిదూరంబున
బిరుదుమూఁకల నడపించి ద్రుపద
సూతియు నకులునిసుతుఁడు శతానీకుఁ
డును మొగ్గరం బమర్చిన మృదంగ
శంఖభేరీధ్వానసంగమమేదుర
సింహనాదంబులు సెలఁగ నొప్పె
నప్పార్థుఁ డొ డ్డరయం బెట్టుకొలఁది న
బ్బలముముందటఁ దేరు నిలిపి యొత్తు

తే. దేవదత్తంబురవముతోఁ దీవ్రపాంచ
జన్యనినదంబు భూరినిస్వనయుతముగ
నిగుడు వానరరావంబు నింగి ముట్టె
నపుడు మనసేన బెగ్గల మగ్గలించె. 35

ఆ. మొరపవాన పెల్లు గురిసె నుల్కాతతి
డొల్లెఁ బడియెఁ బిడుగు లెల్లకడల
నస్మదీయబలమునందుఁ బదంపడి
యధిప తూర్యనినద మతిశయిల్లె. 36

వ. అయ్యవసరంబున నీయోధు లొండొరులం బిలిచికొని పురికొలిపికొనుచు
సింహానాదంబులతోడం జెలంగి రంత. 87

క. చెలియలికట్ట సముద్రము
నిలిపినక్రియ నేన పార్థు నిలిపెద ననుచుం
దల మిగిలి వెడలె మొనకును
బలువిడి దుర్మర్షణుండు పార్థివముఖ్యా. 88

క. కని విజయుఁ డలరి హరి కి
ట్లను నేనికగముల తోడ నడరెదుఁ గడఁకన్
మును దుర్మర్షణుఁ డిదె యిం
దు నడపు మరదంబు వీఁడు దొలుముద్ద యగున్. 89

ఆ. అనిన నట్ల చేసె నతఁ డాధనంజయుఁ
డగ్గజేంద్రరాజి నస్త్రసమితి
బొదివెఁ గారుమొగులు భూధరనికరంబు
బహులవృష్టిఁ గప్పుభంగిఁ దోఁప. 40

క. ఒక్కఁ డని కడఁగి రథికులు
పెక్కండ్రు నిశాతవిశిఖభీమాకృతిఁ బే
రుక్కునఁ బొదివిరి నరు నతఁ
డెక్కుడుమద మొలయఁ జేతి యేడ్తెఱ సూపెన్. 41

వ. అప్పుడు. 42

క. పలుతలలు ముఖవికాసము
వొలియక పడి యున్నసమరభూభాగము పె
ల్లలరిన తామరకొలనిం
దలఁపించెన్ గగనచరవితతి పులకింపన్. 43

తే. తొడవు లొప్పార నెత్తుటఁ దోఁగి పెక్కు
గజము లొక్కయెడన పడి కరము వొలిచె

జంట మెఱుఁగులతో నెఱసంజకెంపు
గదురఁ జెలువొందు మొగిళులగమియుఁ బోలె. 44

వ. ఇట్లు గనువుకొట్టుకవ్వడికి నోహాటింపక నీసై నికులు సైపయిం గ్రమ్మి వివిధాస్త్రశస్త్రంబు లతనిపైఁ గురియ నతండు హస్తిహస్తంబుల నశ్వ శరీరంబుల రథికసారథిరథావయవంబులఁ బదాతిగాత్రఖండంబులం బ్రథ నభూమిం గప్పె నట్టియెడ మఱియును. 45

క. పార్థుఁడు వేఁడీ పొదువుదుఁ
బార్థుఁడ యెట వోయె దింకఁ బార్థుఁడ రావే
పార్థుఁడ యిక్కడ నెద్దుము
పార్థునిఁ బట్టుఁ డనునులివు బహుళం బయ్యెన్. 46

వ. ఇవ్విధంబున సంకులసమరంబుగాఁ బెక్కు లట్ట లాడ నమ్మోహారంబు వోక పెనంగిన. 47

సీ. అలిగినగాండీవియమ్మ్మ లొక్కుమ్మడి
ముందటిదెసను బిఱిందివలన
వలపట చాపట సెలలు పెక్కువిసిన
తెఱఁగునఁ గవిసిన విఱుగు విల్లుఁ
దునియుఖడ్గంబును దొరఁగునెత్తురుమొగ్గు
నేనుంగుఁ బడుకాలు మానిసియును
డొల్లు గుట్టంబును ద్రెళ్లుతేరును గూలు
రథికుండు నొఱగుసారథియు నైన

తే. మరలె దుర్మర్షణుఁడు దోన తెరలె సేన
యపుడు సమ్మెటకోలల నంకుశములఁ
జేఱుకోలలప్రేటుల నీఱుతాఱు
యదలుపుల వాహనంబులు సెదరి పఱచె. 48

క. అనుటయు ధృతరాష్ట్రుం డి
ట్లను సూతతనూజుతోడ నప్పుడు నరు మా

రొక్కిన నెవ్వఁడేనిఁ గలిగెనొ
చనిరో యందఱును ద్రోణుజంటకు భీతిన్. 49

ఉ. నాపుడు నాతఁ డమ్మనుజనాథున కిట్లను నట్టిచోట దం
కావళరాజి మున్నుగ నుదాత్తగుణస్వనఘంటికామహా
రావము లుల్లసిల్ల సమరప్రియుఁ పాండవసింహుఁ దాఁకి య
య్యస్త్రావళిఁ గప్పె దీప్తముఖుఁ డై యువరాజు మహాద్భుతంబుగన్. 50

వ. ఇట్లు దుశ్శాసనుండు దలపడినం గ్రోధావేశంబునం బెలుచ నవ్వి కవ్వడి దేవదత్తం బొత్తి గాండీవజ్యానినాదంబు రోదసీకుహరంబున మేదురంబుగాఁ జిత్రంబు లగురథయాతాయాతంబులనుం బటుబాణపాతంబులను నగ్గజంబులు వెగడుపడి పంకనిమగ్నంబులుం బోలె నిశ్చేష్టితంబులుగాఁ దదారోహకులతలలు డొల్లుచప్పుళ్లు మహావాతపతితంబు లగుతాళఫలం బుల రవంబు ననుకరింప మటీయును గరవాలగదాధనుస్సాయకసహితంబు లగు బాహువులు బహువిధమహానాగంబులభంగి రణభూమి నభిరామ ఘోరంబుగా ననేకప్రకారక్రూరశరంబులు దాఁకి తునియురూపును రుధి రంబు దొరఁగురూపును నొఱలురూపును ద్రుళ్లి కెడయురూపును దూఁగు రూపును బడి పొరలురూపును నెత్తురు గ్రక్కురూపును జిక్కురూపును రూపుసెడురూపును నై కరితురగనరనికరంబులు వికలంబులుగా విజృం భించిన నతనిసంరంభంబు సైరింపం జాలక సబలంబుగా నయ్యువరాజు వాఁడిన వెనుకొని యప్పాండవమధ్యముండు. 51

చ. నిలు నిలు మెందుఁ బోఁ గలవు నీ విటు వాఁడినఁ జావు దప్పునే
యలవుఁ జలంబుఁ బోవిడిచి యాసభ నించుకశంక లేక నీ
పలికినయన్నియుఁ మఱచి భంగపుఁజచ్చుట దెచ్చికొంటి పె
ద్దలు వగఁ బొంద నన్నకును దమ్ములకుం దలవంపుగా నిసీ. 52

వ. అని పలుకుచు నీకొడుకు పెడతలయు వెన్నును బదితూపుల నేపారి యేసిన నతండు మరలియుం జూడక ద్రోణాచార్యుం జూచుచుం బాహ్లీభత్సుండును సైంధవునిదెసకు మనసు నిగుడ మన మొనపయి నడచి యగ్రభాగంబున నున్నయగ్గురుం గనుంగొని యనతిదూరంబున నిలిచి నమస్కరించి కృష్ణుం డనుమతి సేయ జేతులు మొగిచి యిట్లనియె. 53

-: అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుఁ డై మొగ్గరంబు సొచ్చుట :-

సం. 7-66-1

ఉ. మేలు దలంపు శోభనము మేకొని చేయుము నాకుఁ బాండుభూ
పాలుని ధర్మనందనుని పంకజనాభునియట్ల కావె మ
త్పాలనవృత్తి కీవు నినుఁ బ్రార్థన సేసి భవత్ప్రసాదలీ
లాలసితుండ నై మొన దలంకఁగఁ జొచ్చెద భూసురోత్తమా. 54

క. నను నశ్వత్థామను నీ
వనఘా సరికూర్మిఁ బెనిచి తట్లగుటను ద్రో
హిని సైంధవుఁ జంపఁగఁ బూ
నిన నాయుచితప్రతిజ్ఞ నెఱవుము కరుణన్. 55

తే. అనుఁడు బిన్నన వ్వొలయఁగ నస్త్రగురుఁడు
నరునిపైఁ జూడ్కి నాటించి నన్ను గెలువ
కెట్లు సైంధవుఁ జేరె దం చేసె రథ్య
ములును హరియును నతఁడు నమ్మల మునుంగ. 56

వ. ఇత్తెఱంగున సేయుటయు నని నేయుటకై యమ్మహాత్మునకు విజ్ఞాప
నంబు సేసి. 57

క. అనుమతుఁ డై విజయుం డా
తనిమీఁద నిశాతవిశిఖతతి వఱపి రయం
బున నవనారాచము లే
సిన నడుమన నఱకె నతఁడు శీఘ్రత మెఱయన్. 58

తే. నటికి తోడన హరిమేను నరునియొడలు
నేయ గురువిల్లు విఱుగంగ నేయఁ దలఁచె
నక్కిరీటి యాలోనన యతనిమౌర్వి
వికలముగఁ జేసె నాధనుర్వేదవిదుఁడు. 59

క. రహితగుణచాపుఁ డగున
య్యహితాంతకుఁ బొదివెఁ గేశవాశ్వపతాకా

సహితంబుగ రుచిరస్మిత
మహితుఁ డగుచు నగ్గురుండు మార్గణవితతిన్. 60

వ. ఇవ్విధంబునం గుంభసంభవుండు విజృంభించిన వివ్వచ్చుం డలిగి సజ్యశరా
సనుం డై యాధనురాచార్యుం బటుబాణవిసరవేగంబున నతిక్రమించి
కెలంకుల బలంబుల నాక్రమించిన. 61

సీ. కులిశంబుతాఁకునఁ గూలినకులపర్వ
తంబులకరణి మత్తద్విపములు
బలుగాలిఁ దూలిన జలధరపంక్తుల
చాడ్పున నుద్భటస్యందనములుఁ
బెడితంపువట్టోడిఁ బడిన పేరడవిచం
దంబున బహులపదాతిచయము

తే. వికటముగఁ ద్రెళ్లె నలుగడ విచ్చె నొక్క
పెట వెస డొలె నిలఁ జాపకటు పడియెఁ
జండగాండీవనిర్ముక్తశాతవివిధ
కాండదారుణప్రహతులఁ గౌరవేంద్ర. 62

ఆ. అడ్డపడి గురుండు దొడ్డనారసము వ
ఱుంబు దూఱ నేయ సవ్యసాచి
యొల్లఁ బోయి తెలిసి పెల్లేసె నక్కుంభ
జన్ముమీఁద నిశితసాయకములు. 63

వ. అతండుమ. 64

క. హరి నై దువిశిఖముల న
న్నరు డెబ్బదిమూఁటఁ గేతనము మూఁటను స
త్వరుఁ డై యేయుచు శితశర
పరంపరలు తద్రథంబుపైఁ బరగించెన్. 65

క. కరములు నిగుడఁగ నొప్పెడు
తరణిఁ బొమవువర్షదంబుదముక్రియ నట్లా

స్ఫురితాస్త్రీ ఖార్థ నత్యు
ద్ధురఖాణసమగ్రుఁ డైనద్రోణుఁడు వొదివెన్. 66

వ. పొదివినయగ్గురుప్రాపున భవదీయసైనికులు గొంద ఖాకృష్ణులం జేరి వరాక్రమించుట గుండ్లు దేలి బెండ్లు మునింగిన ట్లయ్యె నిబ్భంగి నక్కి రీటి కుమారుం డయ్యును వృద్ధుం డగు కలశభవునిం గడవం జాలక చిక్కువడి యున్నం జూచి విచారించి యచ్యుతుం డతని కి ట్లనియె. 67

క. రిత్త దడవు గా కుండఁగ
నిత్తటి నాచార్యుతోడి యీ సుడిగి వెసం
జొత్తము శకటవ్యూహము
చిత్తంబున నొండుదలఁపు సేర్పకు మింకన్. 68

:- అర్జునుఁడు ద్రోణాచార్యుల నతిక్రమించి కురుసైన్యాంబు సొచ్చుట :-

సం. 7-66-30

చ. అనవుడుఁ గ్రీడి నీదుహృదయంబున నెయ్యది దోఁచెఁ గృష్ణ దా
నిన తగఁ జేయువాఁడ నని నెమ్మిగఁ బల్కినఁ బ్రీతిఁ గుంభజ
న్మునకుఁ బ్రదక్షిణంబుగ సముద్ధతి నాతఁడు దేరు వోవని
చ్చిన శరజాలముల్ వరగఁ జేయుచుఁ ఖార్థుఁడు వోవుచుండఁగన్. 69

వ. కనుంగొని నవ్వుచు భారద్వాజుండు. 70

క. కలవే యొందును నిట్టివి
బలసూదతనయ పగలఁ బరిమార్పక వి
చ్చలవిడిఁ బ్రతిష్ఠితుఁ డవుగఁ
బలఁచెడు పోలునొకొ యనుచుఁ దగిలెఁ బిఱుందన్. 71

వ. ధనంజయుండును. 72

క. గురుఁడవు గాక పగతుఁడవె
దురమునఁ గుపితుఁ డగుని న్నెదుర్కొన నా కొ

క్కఁరునకు శక్యమె యాపుర
హరున కగుం గాక యనుచు నరుగుచునుండెన్. 73

వ. ఇవ్విధంబున సైన్యంబు సొచ్చునాసవ్యసాచిచక్రరక్షకు లగు పాంచాల కుమారులు యుధామన్యుండును నుత్తమౌజుండును దోడన వచ్చి చొచ్చి రప్పుడు కృతవర్మయుం గాంభోజుండును శ్రుతాయువుఁ దమతమ యున్నచోట్లన యుండి తల లెత్తి చూచి కపిధ్వజవేదికా కేతనంబులకతం బునఁ గవ్వడివెనుకం గలశభవురాకయుం గని యుత్సాహంబు మిగిలి తగులువడ నడ్డపడుటకు నప్పళించుచుండ నప్పు డప్పాండవవీరునిం గేక యప్రభద్రకనారాయణగోపాలప్రభృతులు వొదివి రెవ్వ రెట్లు వొదివినం బ్రతిజ్ఞాతత్పరుం డగునన్నరుండు సామజంబు సరోవరంబు దటీయం బొచ్చు తెఱంగున నబ్బలప్రకరంబు బడలువడం జేయుచుం బోవం బోవ.

క. కదిసి శరాసనగురుఁ డిరు
వదియేనుశరంబు లేయఁ బార్థుఁడు వానిం
గుదియించి విశాలాస్య
ప్రవరము లడరింపఁ గుంభభవుఁ డెడఁ ద్రుంచెన్. 75

క. విజయుం డనుసైలము గల
శజధారాధరము గప్పె శరవృష్టి మహా
ద్విజు నతఁ డేయక కడున
క్కజముగ నయ్యంపసోన గ్రక్కున మాన్పెన్. 76

ఆ. మటీయు నిరువదేను మార్గణంబుల నరు
డెబ్బదింటఁ గృష్ణు నబ్బి యేసి
గురుఁడు నారసములఁ గురియంగ నవి యాఁగ
నలవి గామి నతఁడు నతఁడు నొచ్చి. 77

వ. అమ్మేటివిలుకాని వంచించి కృతవర్మనిసైన్యంబు సొచ్చుటయు నగ్గు రుండు సేయునది లేక సేనాముఖరక్షణంబునకుం జనియె నప్పార్థు మార్కొని కృతవర్మ పదియమ్ము లేసిన నక్కిరీటి యొక్కవాల మ్మురమ్మున నాటించి మటీయును నారాచత్రయంబున నొప్పించె నాభోజపతి

యన్నరనారాయణులం గనుంగొని నవ్వుచు నిరువదేనేసితూపు లేవునం
బరగించిన ధనంజయుం డతనిధనువు దునిమి యేకవింశతివిశిఖంబుల
నొప్పించిన నొండుకోదండంబు గొని హార్దిక్యుండు బాణపంచకయుగంబు
వివ్వచ్చువఱుంబునఁ గ్రుచ్చె నవ్వీరుండును దదీయ స్తనాంతరంబునఁ
దొమ్మిదియంబకంబులు దూర్చె నప్పు డాసవ్యసాచిం జూచి యితండు
దవులు వడియె నిది గా దని తలంచి దామోదరుండు. 78

ఈ. తడ వయ్యె నితఁడు మన కె
క్కడి బంధుం డేల కృప దెగం బాఱుము నా
వుడుఁ గీ లెడపినజంత్రము
వడువునఁ బడ నేసె నతని వాసవి యధిపా. 79

వ. ఇట్లు భోజపతిం గ్రూరనారాచంలుల మూర్ఛితుం జేసి. 80

తే. కడచి కాంభోజసైన్యంబు గలుఁగఁ బెలుచఁ
జొచ్చువివ్వచ్చు వెనుకన చొరక యుండ
ముట్టి యూఁగె నాకృతవర్మ మూర్ఛదేటి
వచ్చి రథచక్రరక్షకద్వయముఁ గడిమి. 81

వ. ఇవ్విధంబున నుత్తమౌజుని యుధామన్యుం బోనీక భోజపతిశరచతుష్టయం
బులసాయకత్రయంబును దనువులం గీలించిన నయ్యీరువురుం బదేసిబాణం
బుల నతని నేసి తత్కోదండంబుదుండంబులు నేసిన నతఁడు. 82

ఉ. వేఱొకవిల్లు పుచ్చుకొని విండులు రెండును ద్రుంచి మేనులం
దూఱఁగ నేసె బెట్టిదపుఁదూపుల వారును వానియమ్ములఁ
గీఱఁగ నొండువిండ్లు గొని కిక్క యెలర్పఁగ నేసి రెమ్మెయిం
దీఱద గండిగాంచి నరుతేరిపథంబునఁ బోవ వారికిన్. 83

–: అర్జునుఁడు శ్రుతాయుధ ప్రముఖమహారథికులం జంపుట:–

సం. 7–67–36

వ. అట్లు చొచ్చువివ్వచ్చుం జూచి శ్రుతాయుధుం డనురాజు రభసంబున
నెదిర్చి మార్గణత్రయంబున నేసి వాసుదేవునిపై సప్తతిప్రదరంబులు నిగి
డించి. 84

తే. వెడఁదతూపునఁ గేతువు వ్రేయఁ గ్రీడి
నవతివిశిఖంబు లేయ నన్నరవరుండు
డెబ్బదేనమ్ము లడరింప నబ్బి విల్లు
ద్రుంచి యుర మేడుశరముల నొంచె నరుఁడు. 85

క. కోపించి యాతఁ డొండొక
చాపము గొని నవనిశాతసాయకములు శా
పోపరితలముల నురమున
నేపున నాఁటుటయుఁ బార్థుఁ డెలన వ్యాలయన్. 86

ఉ. సారథిఁ గూల్చి యశ్వములఁ జంపి తచంగములందు సత్వతి
క్రూరశిలీముఖంబు లతిఘోరముగాఁ దొరఁగింపఁ బ్రస్ఫుర
ద్భూరిగదాభిరాముఁ డయి దుర్దమలీల రథంబు డిగ్గి యా
ధీరగుణోత్తరుం డతనితేరిదెసం గవిసెఁ రయంబునన్. 87

వ. ఆరాజు వరుణతనయుం డనియు నగ్గద వరుణువరంబున వచ్చిన దని
యును వరుణుం డతనికిఁ దాని నిచ్చునప్పుడు దీని ధరించినవాఁడు రిపుల
కజయ్యుం డగుఁ బోఁబొక్కించుకొనిన వానిమీదం బ్రయోగించిన వానిన
మరలి వధియించు నని చెప్పె ననియును బెద్దలవలన విందుము. 88

ఉ. కాలము ప్రాప్తమైన మదిఁ గానఁడ యన్నియమంబు మేదినీ
పాలకుఁ డప్పు డట్లగుటఁ బంకజనాభుని వైచె నాతఁ డా
భీలగదం దదంసమునఁ బెట్టిన సూతనపుష్పమాలయుం
బోలి వెలింగెఁ గాని యది భూవర నొంపద యించుకేనియున్. 89

వ. ఇట్లు గోవిందునకుఁ గుసుమాభరణం బై పొలిచి యాతఁడణంబ. 90

ఆ. అవనికరణి వచ్చి యాక్రుశాయుధునిపై
లమ్మహోజ్జ్వలాయుధమ్ము వడినఁ
బార్థుచేత మున్ను బాహులు దెగిపడ్డ
యతఁడు గొండ గూలినట్ల కూలె. 91

వ. ఇట్లు వరుణతపయుఁడు వడినం గనుంగొని. 92

క. అచ్చటిబలములుఁ బ్రభువులు
నచ్చెరువును భయము మనములం దడరంగా
విచ్చిన నట చనియెడు వి
వ్వచ్చునిఁ గాంభోజవిభుఁడు వడి మార్కొనియెన్. 93

వ. ఇట్లు మార్కొనుటయును. 94

సీ. అర్జునుం డతని నేడమ్మల నేసినఁ
బదియేనుశరములఁ బార్థుఁ కృష్ణు
విశిఖత్రయమున నవ్విభుఁ డేయ నాతని
విజయుఁ డస్త్రద్వయవిహతుఁ జేయ
బాణముల్ మూఁటను బటుశక్తిఁ గ్రీడినొ
ప్పించి కాంభోజుండు వేర్చి యార్చె
నరుఁ డల్గి వెసఁ బదునాలుగుదూపుల
సూతాశ్వకోదండకుతనములఁ

తే. గూల్చి దొడ్డనారసమున గుండెకాయ
వగుల బెట్టేయుటయు నతిప్రబలపవన
భూరిరయమునఁ గూలు మహీరుహంబు
తెఱఁగు దోఁప సుదక్షిణుఁ డొఱలి కెడసె. 95


V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

వ. ఇట్లు కాంభోజపతి వడుటయు శూరసేనశిబివసాత్రిప్రముఖానేకదేశం
బుల బలంబు లబ్బలమర్దననందనుం జుట్టుముట్టిన నతండు దఱచువాలంప
గముల నాఱువేలరథంబుల రూపుమాపినం గనుకనిం దెరలినం గని
శ్రుతాయువు నయుతాయువును గాండీవి రెండుగెలంకుల సాయకసహా
స్రంబులు నిగిడించుచుం గవిసి రప్పుడు శ్రుతాయువు చేతితోమరంబున
నొచ్చినవివ్వచ్చుం బిడుగు వడినవానిం గొఱవిఁ జూఁడిన తెఱంగున నయు
తాయువు నాలోనన శూలంబు వైచి సోలం జేసిన విషాదంబున గరుడ
ధ్వజుండు సొగయ నాకపిధ్వజుండు నిజధ్వజదండం బొక్కింత యూఁత
గొనిన నక్కురుసైన్యంబుల సింహనాదంబులుం దూర్యనినదంబులుం
జెలంగె నంత శౌరి ప్రబోధింపం దేజీ ధనంజయుం డైంద్రాస్త్రంబు
ప్రయోగించుటయు నది వివిధాయుధాకారంబునం గవిసి యయ్యురువుర

హస్తమస్తకశకలంబులు ధరం దొరంగించి తదనుచరులం బంచశతరథిక
వీరయోధుల వధియించి చూపఱకు విస్మయం బాపాదింప నిలింపపతిసు
తుండు దఱిమికొనిపోవుతఱి నయ్యిద్దఱకొడుకులు నియుతాయువు దీర్ఘా
యువును శోకవేగంబున నరవాయి గొనక పయిం బడిన నుద్దవిడిఁ గవ్వడి
వారలం దండ్రులం గూడ ననిచి మహార్ణంబు గలంచుమందరంబుచందం
బున నీబలంబులం దిరుగుడువడం జేయుచు నురవడించు సమయంబున.

ఆ. కురునరేశ్వరుండు పురికొల్పఁ బ్రాచ్యక
శింగదాక్షిణాత్య లంగబలంబు
మ్లేచ్ఛతతియు బెరయ మెయికొని తాఁకిరి
గజఘటాసమృద్ధిఁ గారుకొనుచు. 97

వ. అట్టియెడ గాండీవముక్తమార్గణవర్గంబు వేగంబున. 98

శ. చేతులుఁ దొండములు శిరో
వ్రాతముఁ గుంభస్థలములు వడిఁ దొరఁగె ధరి
త్రీతలమున నంకుశబహు
హేతిశకలసహితముగ మహీవరముఖ్యా. 99

తే. ఇవ్విధంబున నుఱుమాడ నీడఁ బోక
యవనపారదశకబర్బరాదు లైన
మ్లేచ్ఛబలములు ధైర్యంబు మిక్కుటముగఁ
బొదివి పోరెను గ్రీడి యద్భుతము నొంద. 100

క. తుంగమనుడుఁ జొచ్చినమా
తంగమునకు మిగిలి యడవి దరికొను కార్చి
చ్చుం గడచి యబ్బలంబుల
భంగించె నతండు ఘోరబహువిధగతులన్. 101

వ. ఇట్లు నారాయణమారుతప్రేరితం బగునరజ్వలనంబు శరజ్వాలాజాలంబున
భవత్సేనాకాననంబు రూపుమాపె నప్పుడు. 102

తే. అర్జునుం డనుపర్జన్య నస్త్రవృష్టిఁ
బల్లమును మిట్టు నని యేఱుపఱుపరాక

యుండ నెత్తురు వెల్లు లొండొండ పెరిఁగె
నుబ్బి భూతభేతాళంబు లోలలాడ. 103

వ. ఇమ్మెయి నద్భుతవిక్రమంబున నతిక్రమించి కడంగుకవ్వడి నంబష్ఠపతి యగుశ్రుతాయువు మార్కొని నొగ నొగం దాఁక నరదంబు వఱపు టయ్యు. 104

చ. అతనిశరాసనంబును హయంబులఁ ద్రుంచిన నాశ్రుతాయు వు
ద్యతగద నొప్పఁ బట్టి దనుజాంతకు వ్రేసె నరుండు దద్గదా
హతి యొనరించె నొండుగద నాతఁడు వెండియు విక్రమించినఁ
శతమఖనూతి యాతనిభుజంబులుఁ గంఠముఁ ద్రుంచె వ్రేల్మిడిన్ 105

వ. ఇత్తెఱంగున ద్రోణాచార్యుం గడచి కృతవర్మ్మని బెట్టుపఱిచి శ్రుతా యుధునిం గూల్చి కాంభోజపతిం పడవైచి శ్రుతాయుఃప్రభృతుల నులిపి తఱిమి భపదీయసైనంబు సొచ్చి బహువిధయోధప్రాణంబుల బాణ నాళంబులం బీల్చకొనుచుం బెలుచ నడరుఫల్గునుం గనుంగొని నీకొడుకు దేరు దోలఁ కొని యొంటిమై నక్కుంభసంభవుకడకుం జని కటకటం బడుచు నతని కిట్లనియె. 106

-: దుర్యోధనుఁడు ద్రోణుని దూఱినాడుట :-

సం. 7-69-1

చ. నిను నవలీల దాఁటి ప్రజ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నయ
ర్జునుఁ దలయెత్తి యైన నటు సూడవ పాండవపక్షపాతి నీ
మన మటు గాన నెప్పుడును మాదెసఁ గప్ప యెలుంగుఁజాము వై
యునికి యెఱుంగ వచ్చె నటు లూఱట గా వగ మిచ్చినాఁడవో. 107

క. నిన్ను నమ్మి యొండువలనికిఁ
జనక జయద్రథుఁడు నిలిచి సైన్యములో నా
తనిఁ జంపెడు తేనియపూ
సినకత్తివిగాక మానిసివె యూహింపన్. 108

వ. అని పలికి కార్యదాహంబునం జేసి తనరాజసం బడంచుకొని యతండు.

తే. సైంధవున కడ్డ మున్న రాజవ్రజంబు
పార్థరాకకు వెలువెలఁ బాఱఁ జొచ్చె
నా ర్తిఁ బలుకు నామాటల కలుగ కకట
చావకుండంగ నాతనిఁ గావ వయ్య. 110

వ. అనిన విని యాచార్యుం డతని కిట్లనియె. 111

క. నీమాటకు మాయశ్వ
త్థామవచనములకు నేఁ బదరుదునె విను మా
దామోదరుమతి ముంగలి
గా మారుతవేగఘోటకస్ఫురణ మెయిన్. 112

క. చనునప్పు డతనియమ్మ్మలు
వెనుకఁ బ్రజం దాఁకుచుండు విచ్చుచు నే
జన నీక యాఁగువాఁడనె
కని కని యిటు లేల పలుకఁ గౌరవనాథా. 113

వ. అది యట్లుండె నొక్కహితంబు సెప్పెద నాకర్ణింపుము సేనాముఖంబు
విడిచి యే నర్జునువెనుకం బోయినం జాండపబలంబు లురులం దోఁతెంచు
మనయెడ్డు గలంగిన సైంధవుం గాచుటరిది యట్లుంగాక రాజమధ్యంబున
ధర్మరాజుం బట్టెద నని యాడిననాకు నప్పని యేమఱం దగునె యతనిన
వేచి నిలిచెద విశేషించి వృద్ధ నగుటంజేసి శీఘ్రయానం బళక్యం బయి
యుండు గాండీవియు నీవును దుల్యవయోవర్తనులరుశంక లేక వానితో
విరోధంబు గొన్నవాఁడవు తగుసహాయులం గూర్చికొని యడ్డపడుము
చయ్యనం జను మని పలికిన నతండు. 114

చ నినుఁ గృతవర్మ గెల్చి యవనీపవరప్రకరంబు నోర్చి పే
ర్చినసరు సేన కాదు పురసేనయు నింద్రుఁడు నైనఁ దాఁక నే
ర్చునె యది కార్యతంత్రముగఁ జూచిత యేని భవన్ని యోగముఁ
గొనకొని చేసెదఁ యశము గోల్పడ కుండఁగఁ జూడు మెమ్మెయిన్. 115

వ. అనుటయు నగ్గురుం డక్కురుపతిఁ గనుంగొని నీవు నిక్కంబ పలికితి
కిరీటి యట్టివాఁడ నేఁ డొక్క యద్భుతంబు సూపెద నిక్కవచధారణంబు

చేత రక్షితుండ వై యతనిం దలపడుము కృష్ణుండును సమస్తజనంబులు వెఱఁగుపడం దదీయశరంబులు నీతనువు దాఁక కుండం గలయవి యని చెప్పి యొక్కపసిండి కత్తళంబునం దాశక్తి యావహించి యిచ్చినం బుచ్చు కొని ప్రీతుం డగుచు నియతాత్ముం డై దానిం దొడుగునప్పు డాచార్యుం డిది దొల్లి దేవసంరక్షణార్థంబుగా నజుండు దేవేంద్రున కిచ్చె నది యతం డంగిరసునకు నంగిరసుండు బృహస్పతికి యగ్నివైశ్యునకు నగ్ని వైశ్యుండు నాకును దీని నొసంగి రని యెఱింగించి సమంత్రకం బుగాఁ దొడిగి నానావిధవాక్యంబుల దీవన లిచ్చి పొమ్మని యనుజ్ఞ సేసిన నమ్మహీపతి యుబ్బి యరదంబు సేసి యనేకరథకరితురగ నరని కరంబులు దన్నుం బరివేష్టింప వివిధతూర్యనాదంబులు నింగిముట్ట వివ్వచ్చు వెనుకొనియె నట్లియెడ నిక్కడ. 116

చ. సరభసవృత్తిఁ బాండుసుతసైన్యము లొక్కట నేచినం గడుం
దిర మయి నీబలంబులు నుదీర్ణత సూపిన జాహ్నవీసము
ద్ధురయమునాభిఘట్టనముతో నెన వచ్చె నరేంద్ర యప్డు సం
గర మతిఘోర మయ్యె నొకకాలము నట్టివి సూడ మెయ్యెడన్. 117

వ. అయ్యవసరంబున. 118

ఆ. నడుమ భానుఁ దాల్చు నభముఁ గనుంగొని
దాని మిగులు బుద్ధి ధరణి భాను
యుగముఁ దాల్చె ననగఁ నొప్పిరి తీవ్రత
జమున గురుఁడు ద్రుపదసంభవుండు. 119

వ. ఇట్లు ద్రోణధృష్టద్యుమ్నులు మెఱసి పోరి రప్పు డప్పాంచాలవరుండు గురునిశరవర్షంబులు వారించుచు మిగిలి మనవాహినిపై నడరి నేల నెత్తుటం దోఁచిన నతనికోత్తలకుం గాక యొదిఁగి యచ్చటిప్రజ మూఁడు గుంపు లయ్యెనప్పుడు ద్రోణుండు గినిసినం బాంచాలకేకయప్రముఖబలం బులు గలంగం బడిన మగుడ నస్మత్సైన్యంబు పురికొనుటయు ధర్మసూ నుండు సోవరాదియోధవీరసహితంబుగా నురవడించినం గని వికర్ణవివిం శతిచిత్రసేనులు భీమసేనుని బాహ్లికుండు ద్రౌపదేయులను దుశ్శాస

నుండు సాత్యకిని శకుని నకులసహదేవులను సోమదత్తుండు శిఖండిని నలం
బసుండు ఘటోత్కచునిం దలపడిరి శల్యుండు సింధురాజుకడ నుండియు
నగ్గలిక నమ్మొగ్గరంబు మొగఁబునకుం జనుచు మరలుచునికిం జేసి తత్కా
లసన్నిహితుం డయిన యుధిష్ఠిరుం డాఁకె నివ్విధంబునం దార్కొనిన
యద్దొరలు నానాప్రకారదారుణవిచిత్రసంగరంబులు సేసి పల్లవితాశోక
పుష్పితకింశుకవనంబులం బోలి పొలిచి రాసమయంబున దుస్సనేనుండు
శైనేయుని మూర్ఛితుం జేసిన నాలోనన తెలిసి యితండు ప్రచండభంగిం
బెనంగెఁ గవలయమ్ముల కోహటించి గాంధారరాజు ద్రోణు డెసకుం
బాఱ నట్టి యెడ. 120

క. మనమూఁక యొదిఁగి గుంపులు
గొని యెప్పటియట్ల యగుడు గురుఁ డతిరభసం
బున ధృష్టద్యుమ్ను ని భీ
ముని ధర్మజుఁ బొదివి యుగ్రముగ నేసె నృపా 121

వ అయ్యవసరంబున. 122

క. ఉభయబలంబులుఁ బురికొని
యిభతురగస్యందనంబు లిలఁ బ్రోవులుగా
సభయాశ్చర్యాత్మకు లై
నభశ్చరులు వొగడ నీసునం బోరాడెన్. 123

-: ధృష్టద్యుమ్నద్రోణాచార్యులయుద్ధము :-

సం. 7-72-22

వ. అట్టి సంకులసమరంబున సుస్థిరోత్సాహుం డై నిజప్యూహం బభేద్యం
బగునట్లుగా శుంభదవష్టంభంబునం బేర్చి కుంభసంభవుండు ధృష్టద్యుమ్ను
మిగిలి పాండవసైన్యంబు దైన్యంబు వొందించుచున్న నప్పాంచాలకుల
ప్రదీపకుండు గోపోద్దీపితుం డయి పారావతవర్ణంబు లగుతనరథ్యంబుల
నగ్గురునరుణాశ్వంబులఁ బెరయ నరదంబు వఱపించి పలకయు వాలునుం
గొని సాహసికత్వంబున నతని తేరిఁడ నొగఁ ద్రొక్కి యెక్కి కాఁడి
పయిం జిత్రగతులు మెఱసి తఱి చై తొరఁగు తదీయశరంబులు నిజశరీ

రంబుఁ జోఁక నీ కుండెడు నాలోఁ జేయార్పు రాకుండియుఁ దమకం
బునం గృపాణంబు విసరినం దద్రథతురంగంబులయంగంబులు వెడవెడ
దాఁకుకొలఁది నయ్యాచార్యుండు రయంబున. 124

తే. అలుఁగు చెక్కలుగాఁ జేసి హరుల సూతుఁ
దునిమి సిడమును బలకయుఁ ద్రుంచి వైచి
మేను లఱిఁచి కులిశంబుఁ బోనిదొడ్డ
నారసం బేయ సాత్యకి నడుమ నటకె. 125

వ. ఇట్లు శినిపుంగవుండు సింగంబు వో దినికురంగఁబుఁ గాఁచుచందంబున
ధృష్టద్యుమ్ను రఱిఁచి తొలంగం గొనిపోయె ననిన విని యాంబికే
యుండు సంజయున కిట్లనియె. 126

క. పులివాతికండఁ గొనుగతి
నలవునఁ బాంచాలతనయు నయ్యెడరునకుం
దొలఁగించిన సాత్యకిపై
నలుక వొడమకుండు నెట్టు లాచార్యునకున్. 127

వ. అనుటయు నమ్మానవపతికి సూతసూనుం డిట్లను నట్లు సేసినం గినిసి
గురుండు తొక్కలు గల పెనుఁజాముకైవడి సాత్యకిపై గవియుటయు
నతండు నిజసారథి నాలోకించి యివ్విప్రుండు ధర్మతనయభయంకరుం
డితని మార్కొనవలయు ననిపలికి తేరు సమ్ముఖంబు సేయించె నిత్తె
ఱంగున. 128

క. తలపడి చాపరుచులు మెఱుఁ
గులగములుగ గుణనిశాంతఘోషంబులు గ
ర్జలుగా నారథికో త్తమ
జలదయుగము మెఱసి సాంద్రశరవర్షములన్. 129

వ. అంతకంతకుం గదిసి భల్లంబుల నేట్లాడం దొడంగిన. 130

చ. గొడుగులు కేతనంబులును గూలెఁ దనూద్గతరక్తధార లొ
క్కెడుగజదానతోయముల లీల వహించె బలద్వయంబు న

ప్పుడు వెఱఁ గంది నచ్చెరువుఁ బొంది వియచ్చరకోటి యిట్లు పో
రెడునెడ ద్రోణువిల్లు వెస రెండుగ సాత్యకి ద్రుంచెఁ ద్రుంచినన్. 131

క. గురుఁ డొండొకవి ల్లెత్తిన
సరభసముగ నదియుఁ దునిమె సాత్యకి మఱియుం
ద్వరితముగ నెక్కు వెట్టఁగ
శరాసనము లెన్ని యేనిఁ జక్కడిచె వడిన్. 132

వ. ఆట్టి యెడ నాచార్యుం డాత్మగతంబున. 133

తే. రామునందును గార్తవీర్యార్జునీకు
నందు నరుదందు భీష్మునియందు దక్కఁ
గలుగునే యెందు నీయస్త్రబలము వీని
యాఁకువిక్రమ మద్భుతం బయ్యెఁ జూడ. 134

వ. అని యగ్గించెఁ జారణసిద్ధసాధ్యులు సంకీర్తనంబులు సేసిరి వెండియు
నొండుకోదండంబు గొని యగ్గురుండు దొరంగించినశరంబులు నై నే
యుండు దుత్తుమురు సేసిన. 135

క. ఏవీరున కైనను నిది
భావారూఢంబు గానిపనియే యనుచున్
మీవా రెల్లను బెలుచం
గై వారము సేసి రతనిఁ గౌరవనాథా 136

వ. అప్పలుకులు సహింపక. 137

శా. ఆగ్నేయాస్త్రము ద్రోణుఁ డేసిన సముద్యజ్జ్వాలికామాలికో
ద్వగ్నం బయ్యె నభంబు వారుణశరావిర్భావముం జేసెఁ గ్రో
ధాగ్నిస్ఫూర్తి వెలుంగ నాశినివరుం డకాణముల్ ద్రాసని
ర్మగ్నవ్యోమచరంబు లై తొడరి పోరం జొచ్చె నొండొంటితోన్. 138

క. ఘోరంబు గాఁగ వాహా
కారము లెసఁగంగ బలయుగంబును డయ్యం

బోరి పెడఁబాసి శాంతము
లై రెండును నిలిచె నమ్మహాస్త్రము లధిపా. 139

వ. ఆసమయంబున ధర్మజభీమనకులసహదేవులు శైనేయునకు బాసట యై తలిమిన ధృష్టద్యుమ్నప్రముఖరథికవరులుం దలకడచి భారద్వాజుం దాఁకుటయు దుశ్శాసను మున్నిడికొని మనదిక్కు రాజకుమారవర్గంబు వారలతోఁ దలపడిన నుభయబలంబులుం బురికొని యోహరిసాహరిం బెనంగుచుండె నప్పు డక్కడ. 140

క. నరుఁడు దనతేరు వోయెడు
తెరువున శైనంతసేనఁ దీవ్రాస్త్రములఁ
ధరఁ గూల్పఁగ నయ్యెడ న
య్యురదముఁ గృష్ణుండు వలపు టద్భుత మయ్యెన్. 141

వ. ఇవ్విధంబున రౌద్రరసంబు దళుకొత్త దర్పంబున సైంధవుం డున్నది క్కునం బోవంబోవ. 142

-: విందానువిందు లర్జునచేత మృతిఁ బొందుట :-

సం. 7-74-17

క. విందానువిందు లేక
స్యందనగతు లై కడంగి సైన్యంబులుఁ దా
రుం దెప్పదెరల నాసం
క్రందననందనునిమీఁద గవిసిరి గడిమిన్. 143

వ. ఇట్లవంతీశ్వరు లురవడించి. 144

చ. హరులపయిఁ ముఁరారిపయి నాతనిమేనను బాణవర్షముల్
గురిసి రతండు వారి నతిఘోరశరంబుల నొంప ధీరతం
దెరలక వారుఁ దద్రథము తేల్చిరి తూపులవెల్లి నల్గి య
య్యిరువుర విండులుం దునిమి యేపున మూఁకల పెల్లడంచుచున్. 145

శ. తోడన కడువేగంబునఁ
గ్రీడి తురంగముల సూతుఁ గేతనమును దు

న్మాడుచు విందునితల యిల
పై డొల్లఁగ నేసెఁ దీవ్రభల్లప్రహతిన్. 146

వ. ఇట్లు దల దునుముటయు బలుగాలిం గూలుతరువుపోలికం బడినయగ్రజు
నాలోకించి యనువిందుం డలుకయు నుమ్మలికంబు నుల్లంబునం బెనం
గొన గద గొని సంరంభంబున. 147

చ. అరదము డిగ్గి తీవ్రగమతాతిశయంబునఁ గిట్టి బాహువి
స్ఫురణ దలిర్ప దానవనిషూదనుఫాలము వ్రేసి యార్వ ను
ద్ధురరభసం బెలర్ప గదఁ ద్రుంచి పదంబులు బహుశాఖలుఁ
శిరమును ద్రెంచి వాని బలి సేసె ధనంజయుఁ డాజిభూమికిన్. 148

ఆ. దొరలు వడిన సేనదూలక యవ్వీరుఁ
జుట్టుముట్టుటయును బెట్టు గవియు
కాఱుచిచ్చు దఱుచుఁ గానల నీఱుగఁ
జేయుపగిదిఁ దోఁపఁ జేసె నతఁడు. 149

వ. ఇవ్విధంబున. 150

సీ. అచ్చోటు గదలి వివ్వచ్చుండు సనఁ జన
నతని మైవాడును హాయచయంబు
డప్పియు నతనికి నప్పుడు సైంధవుఁ
డున్నెడ దూర మై యుండుటయును
గని సంతసము నొంది కౌరవయోధులు
సింహానాదంబులు నేసి తఱుమ
నారథికో త్తముఁ డచ్యుతుఁ జూచి ర
థ్యమ్ములు మేనుల నలుఁగు లుండ

తే. నురవడింపవు వీరల సరకు గొనక
పీని నిప్పుడ యట్టులు విడిచి తడవు
మనుడు నతఁ డిది వోలున యనుడుఁ దేరు
డిగ్గి సారించెఁ గ్రీడి గాండివగుణంబు. 151

చ. ఎడఁ గని యబ్బలంబు గడునే డ్తెఱఁ గిట్టి మహోస్త్రశస్త్రము
ల్గడువడిఁ గుప్పఁ గూరగఁ జలంబునఁ బై ఁదొరఁగింప నేచి క
వ్వడి వివిధోజ్జ్వలాస్త్రముల వాని వెసఁ మగిడించి తాఁకుపె
ల్లడరఁగఁ జేసె మింటికలయంతయుఁ జిట్టులు గట్టుమంటలన్. 152

వ. ఇత్తె అంగున. 153

క. లావును వెరవును మెఱయఁగ
నీవీరులు పాండుపుత్రునిం బొదివినచో
నావీరునియక్కఁజ మగు
లావు వెరవుఁ గరతలామలక మైతోఁచన్. 154

వ. అట్టియెడఁ జతురంగంబులు 155

క. నొచ్చినఁ జచ్చినఁ దెరలిన
విచ్చిన నయ్యోడరు సూచి విసువక వైవైఁ
జొచ్చినఁ గడుఁ గ్రిక్కిఱిసిన
నచ్చట మనసేనలోన వార్పులు వెడలెన్. 156

వ. ఆఫల్గునుఁడు పాదచారి యై యునికిం దేఁకువ సెడియును గెలుపున
కాసపడియును నిట్లు గ్రమ్మిన కౌరవసైన్యంబు పొంగినసముద్రంబు
పోలికయగుటకుం దగినతదంగంబుల నందంబున నిగుడు ఖరపరంపరలవల
నను ఘోషంబు చాడ్పునం జెలఁగు తూర్యనాదంబులవలనను వివిధ
సత్త్వంబులవధంబున నుల్లసిల్లు మాతంగతురంగసుభటస్యందనసందోహంబు
లవలనను జలియింపఁ జెలియలికట్టయుం బోలె నవి నిలువరించి యవ్వి
క్రమకుతూహలి విజృంభించిన. 157

సీ. పటుభల్లనికరంబు పరగినఁ బటీయ లై
యఱవఱ లయ్యెడు నరదములును
నానార్ధ చంద్రబాణవ్రాత మడరినఁ
దునియ లై మేదినిఁ దొర గుకరులు
శాతనారాచ పుంజంబులు నిగిడినఁ
గుదురు లై కూలెడు ఘోటకములు

వివిధాస్త్రతతులు పర్వినఁ గండ లై వండఁ
దటిగిన ట్లుండుపదాతిచయము

తే. నగుచు బీభత్సరౌద్రమహోద్భుతములు
మూర్తిమంతంబులుగ మనమొనలు రక్త
మాంసమేదోస్థిమస్తిష్కమయతఁ జూడ
ఘోరరూపంబు లై పరిక్షోభ మొందె. 158

వ. ఇవ్విధంబునఁ గురుసేనం గనుపు కొట్టి నవ్వుచున్న కవ్వడిం గనుంగొని కమలనాభుండు. 159

క. పెటికితి నలుఁగులు మేనులు
నెటిఁ బడ నెల్లెడలఁ గలయ నివిరితి హారు లి
త్తటి నీళులు ద్రావక తె
ప్పిఱు వెట్లొకొ శత్రుసైన్యభీకరమూర్తీ 160

క. వెన్ను మునుఁగఁ దివియఁగఁ లే
కున్నను ద్రావఁ దగునీళు లొదవిన హయముల్
నిన్ను గెలిపించు ననవుడుఁ
గన్నుల నగి యర్జునుండు గల వివె యనుచున్. 161

-: అర్జునుఁడు దివ్యాస్త్రము అ ధరఁ బగిల్చి కొల నుత్పాదించుట :-

సం. 7-74-82

మ. ధర దివ్యాస్త్రహతిం బగిల్చి కొల నుత్పాదించి వే దానికిఁ
న్నరజాలంబుల నిల్లు గట్ట మనసైన్యంబుల్ వెఱం బొందె న
చ్చెరు వందెఁ సురసంఘముల్ హరి నుతించెం బొంగి యప్పార్థు భూ
వర ము న్నిట్టివి సూడరుఁ వినరు నెవ్వారుం ద్రిలోకంబులన్.

తే. హర్షమందస్మితముతోడ నమ్మురారి
యపుడ హయముల మెయి వెట్టునట్లు సేసి
తటిమి నీళులు ద్రావించి తడవి మగుడఁ
దెచ్చె మసయోధు లెల్లను బిచ్చలింప. 163

వ. ఇట్లు సేన దేర్చి. 164

క. మును దివ్యాస్త్రబలంబున
జనియించిన నీరితోన సంభూతం బై
యొనరిన భాణము మేపెం
దనివు సనం దురగములకు దర్భ మెలర్పన్. 165

వ. కట్టాయితం బయి మనమూఁ కలనడుమం బడంతులపిండులోనం గ్రాలెడు
విలాసియుం బోలె విలసిల్లుచు నమ్మహనీయరథ్యంబులం బూన్చినఁ
ఖాండవమధ్యముం డారథం బల్లన యెక్కె నాతడవున దుర్యోధనుం
డనతిదూరవ ర్తి యై వారలం గని వేగంబున వచ్చుచుండె వార లక్కడ
చూడ రయ్యవసరంబున నచ్చటిభూవల్లభు లెల్ల వెల్ల నై న మొగంబుల
తోడ వెఱఁగంది డెందంబులు గుందుచుండం దమలో ని ట్లనిరి. 166

మ. చతురంగంబులు నొక్కఁ పెట్ట వివిధాస్త్రజ్వాలలం గప్పఁగా
నతివేగంబున ఘ్రిం గొఁ గ్రోలె ఘనమాయ రూ పడంగించె నా
నితఁ డన్నింటిని ర ిత్త పుచ్చుచు మదం బేపార ని మ్మై రణ
క్షితియుం బీనుఁగు పెంటఁ జేసెఁ జెనయం జిట్టాడఁగా శక్యమే. 167

సీ. కురుసేన పై ఁ బడ్డ సరకు సేయక మంచు
విరియించుభానుని వెరవు మెఱసి
యిది నడుగల నని యించుక గొంకక
తనఘోటకంబులఁ దడవఁ బనిచి
కొల నక్కఁ జంబుగ నలుఁగుల మొన ఘటి
యించి యమ్మల దానికి నిల్లు గట్టి
సారథి లీల నశ్వములకార్యము దీర్చు
నంతకు నవ్వుచు నవుల నిలిచి

ఆ. గారవమునఁ దాను గానివాఁడును బోలె
నరథ మెక్కి నింక నడ్డపడఁగ
నలవియే పురారి కై నను వీనిచేఁ
జచ్చువాఁడు గాక సైంధవుండు. 168

వ. అనుచు నీయోధవీరు లందఱును బెండువడి యుండిరి గాని యందు నొకండేనియు నుక్కున మార్కొనువాఁడు లేఁ డయ్యె నట్లు గోపాలదే వుండును గ్రీడియు బాలక్రీడవిధంబుగా విహరించి యనాయాసగమన విలాసంబు మెఱయం జని చని ప్రొద్దు వాలుట గనుంగొని పాంచజన్య దేవద త్తంబు లొ త్తి రయంబు గైకొని యరిగి రాచక్కటిం గొందఱు నరపతు లొండొరులం బురికొల్పికొని యడ్డపడి తవులు వెట్టి బెట్టు వెనంగి సముద్రంబు సొచ్చినయేఱులుం బోలె నడంగి రట్లు సైన్యంబు గడచి బలితంపువల ప్రచ్చికొని వెలువడినమహామత్స్యంబులును రాహు ముఖంబు వెడలిన చంద్రార్కులుం బోలెఁ బొలిచి యట వోవుచుండ నయ్యెడ సైనికులు సింధురాజుపని సాలించి తొలఁగి రి త్తెఱంగున దు స్త రంబు లగు బహుళబలంబుల ని స్తరించి యయ్యిరువురుం దలలె త్తి చూచి తమలో ని ట్లనిరి. 169

ఆ. వీఁడె సైంధవుండు వీనిచుట్టును గృప
శల్యగురుతనూజసోమద త్తి
కర్ణకర్ణసుతులు గావలి యున్నారు
పోటుమగలు గాన వూఁచి పట్టి. 170

వ. అని పలికి వారలలో నాజయద్రథుం దప్పక చూచి వెండియు. 171

క. వీ రేమి గాచెదరు తా
నేరూపున బ్రదుకు వీర లేల సురలు జం
భారియుఁ గాచినఁ దన్నును
బారిసమరి కాక నింగిఁ బడనిచ్చెదమే 172

క. అనుపలుకులు నీయోధులుఁ
దనయులు వినుచుండ ఘోరతరదుర్గము లె
ల్లను గడచి లాభదేశము
సనఁ జొచ్చినవణిజు లట్ల సమ్మదలీలన్. 173

వ. ఒప్పినయప్పురుషస త్తములం గనుంకొని యారథికజనంబులు విస్మయం బునం దమలో ని ట్లనిరి. 174

తే. పెక్కునదు లీఁది వెడలుట వేర్పుదావ
శిఖలు గడచుట దారుణాశీవిషముల
బారి దప్పుట గాదె కుంభజముఖోగ్ర
శూరయోధుల మిగిలి వచ్చుట దలంప. 175

వ. అనుచు నాకృష్ణుల నుపలక్షించి. 176

క. గురుముఖబహురథికళరో
త్కరములచే నైనక్రొత్తగంట్లను సుమనో
భరితనవకర్ణికార
స్ఫురితాచలయుగముభంగిఁ బొలిచిరి చూడన్. 177

క. అని యగ్గించుచు సింధువి
భునిదెస విగతాశు లైరి భూవల్లభ య
వ్వనజాతు లెల్ల సెర లో
ప్పనతని వీక్షించి యార్చి బరవస మలరన్. 178

-: కవచధారణంబున దుర్యోధనుం డర్జునుతోఁ దలపడుట :-
సం 7-7ఁ-31

వ. కడంగి రంతఁ గురుపతి గూడవచ్చి కుంభసంభవకృతం బగుకవచంబు
కతంబున భయంబు దక్కి బలంబునకుం దలకడచి తనరథంబు జయద్రథుం
డున్నదిక్కున సింహానావంబులు సేయ శంఖభేరీస్వనంబులు సెలంగం
దమ తేరికిం గట్టెదు రై నిలిచినం గని కృష్ణుండు గ్రీడి కి ట్లనియె. 179

క. ఆపద ముట్టినయెడ ని
ట్లేపారఁగ వలదె రథికుఁ డీతఁడు శశ్వ
త్కోపోద్దీప్తుఁడు మాదెసఁ
జూపకళా వేది దర్పసంపన్నుండున్. 180

క. గోమునఁ బెరిఁగినవాఁడు మ
హామానోదగ్రచిత్తుఁ డట్లగుటను సం
గ్రామంబున కలుకం డు
ద్దామభుజావీర్యదుర్మదస్ఫురితుండున్. 181

క. మనకును నితనికి సై ంధవుఁ
డనునొడ్డున నయ్యె జూద మధికౌద్ధత్యం
బున గెలువుము చిరకాలము
మనమున రారాజు నలుక ప్రమందింపు తగన్. 182

ఉ. ఈతఁడు మీకు నాపదల కెల్లను మూలము ధర్మపుత్రుదు
ర్వ్యాతమునం బరాభవము నొందఁగ జేసినపాపనిశ్చయుం
డాతరుణీలలామమున కమ్మైయి భంగ మొనర్చె వీఁడు నీ
చేతులలా వెఱుంగఁడు విశిష్టశుభం బిఁక నీకు ఫల్గునా. 183

క. ఎట్టిగినఁ జేరఁడు చేరుట
యెఱుకువ మై మనకు దైవ మిచ్చినసిరి యి
ట్లట్టిమిన యాలో ప్రక్కున
నలుకు మితఁడు దెగిన మనమనఃపీడ దెగున్. 184

మ వెరవే సంపదఁ గోరి గాండివగుణావిర్భూతబాణాళి కి
ల్లెర మై వచ్చుట యిమ్మహీపతి కితం డేలొక్కొ యత్యంతని
ష్ఠురశౌర్యోన్నతి నిన్నుఁ దాఁకఁ దలఁపం జోద్యంబు వీ డగ్గ మై
దొరకో లర్జున నీకుఁ దొంటి సుకృతస్తోమంబుకల్మిం జుమీ. 185

క. ఇతఁడు వడినఁ బ్రజ విచ్చును
ధృతి సైంధవుఁ డటమెనేనిఁ దెగు నాతం డు
ద్ధతి విడిచి పాటిపోయినఁ
బ్రతిన కదియ చాలుఁ గడఁగు పటుశౌర్యనిధీ. 186

వ. అని వెక్కుభంగులం జెప్పిన విని వివ్వచ్చుం డచ్యుతు నాలోకించి. 187

ఉ. ద్రౌపది వడ్డబన్నము లుదగ్రత మేదినిఁ జెద్దకాల మి
చ్ఛాపరతంత్రుఁ డై తనవళంబుగఁ జేసిన వీనిగర్వముం
గోపము వెంపదే మనము గుందఁగఁ జేయదె యింత సెప్ప నే
లా పొరిగొందు నీతనిఁ జలంబు బలంబును నీవు మెచ్చఁగన్. 188

ఆ. ఒరులదిక్కు సనకయరదంబు నీతని
యున్నయెడకు నడపు మన్న నతఁడు
నట్ల చేయఁ దనకు నభిముఖు లై వచ్చు
వారిఁ జూచి మనుజవల్లభుండు. 189

క. మనమునఁ గొంకక యెదురుగఁ
జనియె నిజోద్ధతికి మెచ్చి జనపాలకు లె
ల్లను బిచ్చలింప సేనా
నినదం బెసఁగంగ ఘోరనిష్ఠురవృత్తిన్. 190

క. తముఁ బిలుచుచు నివ్విధమున
సమదాటోపగతి నడరు జనపతిఁ గని చి
త్తము లలర నార్చి నిజళం
ఖము లొత్తిరి కార్ముకధరుఁడు గాండివధరుఁడున్. 191

చ. ఎలమిఁ జెలంగు కృష్ణుల యహీనసముద్ధతిఁ జూచి శోకవి
హ్వలు లయి మానవేంద్రుదెస నాసలు మాని మృగంబు భ్రాంతి ను
జ్జ్వలదనలంబులో నుఱుకుచందముగాఁ గొని నీదుయోధవీ
రు లకట చచ్చెఁ జచ్చె నని భ్రమోయఁగ నాతఁడు వారి కిట్లనున్. 192

క. భయ మేటికి వినుఁడు ధనం
జయునిం గేశవుని నాదుశరకీలాసం
చయమున నేర్చెదఁ జేర్చెద
నయనానందంబు మీ కొనర్చెదఁ గడిమిన్. 193

వ. అని పలికి పార్థుం గనుంగొని యవష్టంభంబున. 194

-: దుర్యోధనుఁ డర్జునుం దలపడి యధిక్షేపించుట :-

సం. 7-77-35

చ. వినుము కిరీటి దివ్యశరవేదివినాఁ జను దేను లేనిచో
టను మును సెల్లె నీకు నిచటం జన నిత్తునె యిప్డు నీబలం

బును హరినేర్పుఁ జూచుటకుఁ బోరికి వచ్చితి నీవు పాండురా
జునకు జనించితేనిఁ దెగి చూపుము శౌర్యము నస్త్రవీర్యమున్. 195

వ. అనుచుఁ గ్రూరంబు లగుమూఁడునారాచంబుల ననురు నేసి శరచతుష్ట
యంబున హయంబులు నొప్పించి పదిబాణంబులు పద్మనాభునురంబునం
గ్రుచ్చి మునిగోల యొక్కకోలం దునిమినం గినిసి క్రీడి యాతనిపైఁ
జతుర్దశనిశితప్రదరంబులు వరగించిన నవి యమ్మహీపతిమైమఱువు
దాఁకి మిట్టిపడుటయుం జూచి తొమ్మిదితూపులతోడం బంచాశుగంబులు
నిగిడించిన నవియు నిష్ఫలంబు లగుటయు నిరువదెనిమిది బాణంబు లడ
రించె నవ్వాలమ్ములు నమ్మెయిన వ మైమ్మన విషాదంబున వాసుదేవుండు
వాసవి కిట్లనియె. 196

క. మున్నెన్నఁడు నివ్విధ మేఁ
గన్నది గా దమ్మ లెడలె గాండీవము లా
వు న్నీ భుజములశక్తియు
మిన్నక పోఁ జిత్ర మిది యమిత్రధ్వంసీ. 197

ఆ. నీకుఁ జూడ ముష్టినెలవు నాకర్షణ
గాఢతయును బాణగతియుఁ దొంటి
యట్లొ యొండుభంగి యై తోఁచెనో నాకు
నున్న రూపు సెప్ప వన్న పార్థ. 198

చ. పిడుగుల యట్ల తాఁకి రిపుబృందములం దెగటార్చు నాజి నె
ప్పుడు భవదీయదివ్యశరపుంజము లొక్కట నిప్డ పొల్లు వో
యెడు నిది నీవు నిమ్మతివిహీనపు జంతువు నేమి నేట్లకుం
జెడుటకు నొక్కొ విస్మయము సెందెదు డెంద మలంతఁ బొందెదున్. 199

వ. అని యిట్లు దన్ను నిందించుకొనుచు గోవిందుం డడిగిన బురందరనందనుం
డతని కిట్లనియె నిది యొక్కకవచధారణంబు మున్ను ద్రోణుఁ డొక్క
రుండ యెఱుంగుఁ బదంపడి నాకు నెఱింగించె నిప్పుడు సుయోధనుం
డును నెఱుంగు తెఱంగు గావించెం గావలయు నిమ్మెయి మైమఱువు
త్రిలోకంబుల కభేద్యం బగుటయు నీవు నెఱుంగుదు వెఱింగియు న

న్నడఁగ నేల భువనత్రయంబునందును వస్తుప్రకారంబులునీయెఱుంగనియ
వియుంగలవే యది యట్లుండె నితండు దీని నగ్గురుకరుణం బడసినవాఁడై.

క. విను మాఁటదివోలెం దన
తనువున కడ్డంబు గాఁక దగిలిచికొన్నాఁ
డనఘ యిటు లైన నెట్లగు
నని యెఱుఁగడు దీనివిధము లన్నియు దెలియున్. 201

క. నావింటిబలువుఁ జేతుల
లావును జూడు మిదె నీతలం కుడుగఁగ నే
నీవిభునిఁ గవచరఛితుఁ
డై విలసిల్లంగ నీక యలఁచెదఁ గృష్ణా. 202

వ. అంగిరసుం డమరపతికి నొక్కమహాస్త్రం బిచ్చె దాని నతండు నా కొసంగె
నది నిఖిలకవచనిర్భేదనశీలం బై యుండు దాన నిమ్మొయిమఱు వఱు
వుల్లు నేనెద. 203

క. అని వెస నాదివ్యశరం
బనూనమంత్రప్రకాశ మగునట్టులుగా
గొనయమునఁ జేర్చి తిగిచినఁ
గని యశ్వత్థామ బాహుగర్వం బలరన్. 204

తే. అధిప సర్వాస్త్రఘాతి యై యతిశయిల్లు
నమ్మహాస్త్రంబు నట్లది వమ్ము గాఁగ
నస్త్రమునఁ జిత్రముగఁ దెగయంద తునిమె
నెఱిఁగి వెఱఁ గంది హరి కతఁ డిట్టు లనియె. 205

వ. ఆచార్యపుత్రు నస్త్రప్రభావంబున నవ్విశిఖంబు వినిహతం బయ్యెఁ బునఃప్ర
యోగంబు సేసిన నది యెప్పమి సేయు నని వింటి నావింటిబలిమిన
సాధించెదం జూడు మను నవసరంబున నయ్యురువురను దుర్యోధనుండు.

క. తొమ్మిది తొమ్మిది వాలిక
యమ్ముల మున్నేసి పటుశరాసారము వై

గ్రమ్మించిన మనదెసఁ దూ
ర్యమ్ములునుం గీర్తనములు నార్పులుఁ జెలఁగెన్. 207

ఆ. ఆలిగి యవుడు గఱచి యన్నరుఁ డానృపు
తురగములను సూతుఁ దునిమి వే చి
రథము నఱకి యధికరయమునఁ దఱచుగ
నాఁకొఁ గరతలముల నారసములు. 208

వ. ఇట్లు విరథుండును వికలహస్తుండు నై విషణ్ణుం డగునన్నరనాథుండు వెడం గగుటం గటకటం బడి యాకంకటంబు నిష్ఫలం బనుబుద్ధిం బుచ్చి వైచి యొండొకకవచంబు దొడిగెనయ్యెడరు గనుంగొని క్రమ్రుంబునం దత్సైనికోత్తములు చతురంగబహుబలంబులతోఁ గవిసి కవ్వడిం జుట్టి ముట్టి యలుఁగులసోనలు గురిసిన నతండు సంరంభవిజృంభితుం డగుటయు. 209

చ. అటీముటీఁ ద్రెళ్లెఁ దేరులు గజావళి గూలెఁ దురంగమాంగము
ల్గిటికొనియెఁ మహిఁ భటులు లెక్కకు మిక్కిలి సేన పాడుగా
నటు మయి రప్డ కృష్ణుఁడు నినాదము భూగగనాంతరంబునం
దఱచుగ నొత్తె నిర్మథితదానవసైన్యముఁ బాంచజన్యమున్. 210

తే. అట్లు భీషణ మగునర్జునాక్రమంబు
ఘోర మైనముదారికంఠారవంబు
నధికభయసంభ్రమంబుల నావహింప
నధిప నలుగడఁ బఱచె సైన్యంబు గలఁగి. 211

వ ఇత్తెఱంగున. 212

క. మును సంకటపడి మూఁకలు
గనుకని విచ్చుటయుఁ బిదప గాండివి మెఱసెం
బొనుఁగుపడి యుండి తగుగా
డ్పున మండుమహానలంబుపోల్కి మహీశా. 213

వ. అయ్యవసరంబున సింధురాజరథకం బై నబలంబు సంక్షోభసహితం
బగు నుత్సాహంబునం బొదలి శంఖభేరీపణవాది క్వణన మేదురసింహ
నాదభరితరోదసీకుహరం బయ్యె నచ్చిడిముడి పడుట యవలోకించి 214

క. మందస్మితసుందరవద
నేందు లగుచు హరియు నరుఁడు నేడ్తెఱఁ బ్రియముల్
డెందములం బొంద భవ
న్నందనుపై నురనడించినం గని కడఁకన్. 215

-: వృషసేనుండు లోనగు నెనమండ్రురథికు లొక్కపెట్టి
యర్జునుపైఁ గవియుట :-

సం. 7-79-1

క. వారలఁ బొదువ నడరుబలు
తేరులమొత్తముల మిగిలి దీప్తపటురథో
దారు లగుచు నెనమండ్రురు
వీరులు దఱిమిరి నితాంతవేగోజ్జ్వలు లై. 216

వ. వా రెవ్వ రెవ్వ రంచేని. 217

క. దండిమగ లైన వృషసే
నుండు శలుఁడు సైంధవుండునుం గృపుఁడును గ
ర్ణుండును గురునందనుఁడు శ
ల్యుండును భూరిశ్రవుండు నుర్వీనాథా. 218

వ. అందఱు నొక్క మొగం బై. 219

క. తనదైనప్రతిన నెఱపుట
కును ముఖ్యోపాయ మది యగుట నట్లు సుయో
ధనుఁ బరిమార్పఁ గడఁగుఫ
ల్గునుఁ దలపడి రాత్మశంఖఫూపంబులతోన్. 220

క. అట్టియెడ దేవదత్తము
ష్టొత్తి నరుండు వెక్కుపిడుగులభ్రమోఁత

బెట్టు వఱచుతన్నినదము
పుట్టించెను దిగులు నీదుపుత్రకు సేనన్. 221

తే. చెవులు బీటలు వాఱంగఁ బెలఁగునమ్మ
హారవమ్మున కులుకక యతనిమీఁద
విభుఁడుఁ గర్ణాదులను శరవృష్టి గురిసి
రడరి సైంధవుదిక్కున కడ్డపడుచు. 222

వ. ఆసమయంబున నశ్వత్థామ యుబ్బి డెబ్బదిమూఁడుమార్గణంబుల మురవైరిని భల్లత్రయంబునం బార్థుని సైదుశరంబులం దురంగంబులం గేతువు నేసిన నవ్వాసవి యతని నూటయాఱింటను గర్ణునిఁ బదింటను వృషసేనుని మూఁటను నొప్పించి యొక్కక త్తివాతియమ్మున శల్యచాపంబు ముష్టికిం ద్రుంచిన. 223

సీ. వేగంబ వేఱొక్కవిలు గొని మద్రేశుఁ
డతనిపై దొమ్మిదియమ్ము లేయ
ముప్పదిరెంటను మూఁట నేనింటను
బదియింట నఱువదిబాణములను
గర్ణభూరిశ్రవఃకర్ణ నందనకృప
గురుపుత్రు లేసి రన్నరుని మఱియు
నాతనిమీఁద దివ్యాస్త్రంబు లైదుగో
వింను మైసత్తివిశిఖములును

తే. ద్రౌణి నిగిడించె నట్టిసందడి జయద్ర
థుండు వారలమఱువున నుండి పఱపె
సరభసముగఁ ద్రిసత్తిసాయకంబు
లమ్మహాబాహుదెసఁ గౌరవాధినాథ. 224

వ. ఱిట్లు పెక్కుం ద్రొక్కపెట్ట పె ల్లేసినం గినుక నూనిననవ్వు రౌద్ర రసంబు నలంకరింప. 225

క. వడి రాధేయుని నాతని
కొడుకును బంద్రెంట మూఁటఁ గుదియించుచుఁ గ

వ్వడి యొక బలుతూపున నె
క్కుడురయమునఁ దునిమె శల్యకోదండంబున్. 226

ఆ. తునిమి తోన యతనిఁ దొమ్మిదియమ్ములఁ
గ్రుక్కఁ జేసి మూఁటఁ సోమదత్త
తనయు నెనిమిదింట ద్రౌణిని నిరువదే
నింటిఁ గృపుని నొంచి విలువరించె. 227

వ. మఱియు నిరువది మెఱుంగువాలమ్ము లశ్వత్థామయంగంబునం గ్రుచ్చె
ని ట్లందఱతోడను గ్రందుకయ్యంబు సేయుసమయంబున నొక్కొక్క
మరి వారిపిఱుంద నోర వాఱం దోఁచుజయద్రథు నేయం దీఱకున్నం
దమకంబున నెడనెడ నటీముటిం దద్రథంబుదెసకు నతఁడు వాఱ విడిచిన
విశిఖంబులు మూఱు గల వప్పుడు భూరిశ్రవుండు వాసుదేవుని చేతిముని
కోల నొకకోలం దునిమి కదిసి క్రీడిమేనం ద్రిసప్తతిశరంబులు వరగించెం
దక్కటివారును నొక్కమొగిం గ్రూరనారాచంబులు గుప్పించి నొప్పిం
చిన. 228

శా. కోపాటోపమహోగ్రమూర్తి యగుచుం గోదండటంకారళీ
లాపూర్ణంబుగ భూనభోంతర మతం డయ్యోధులఁ బాణజా
లాపాతంబునఁ దూల నేసి చటులవ్యాపారఘోరానిలా
ఘేపఘోషితవారివాహచయభంగిం జూపె నేపారఁగన్. 229

వ. అట్లు విచ్చియుం గూడికొని మూఁకలం గూర్చికొని యొండొరులం
బురికొల్పికొని. 230

క. ఆరథికు లొక్కమొగి న
వ్వీరునిపై గవియుటయును విస్ఫురితశరా
సార మతఁడు నిగిడించిన
వారిబలము లెల్ల రక్తవారిం దేలెన్. 231

వ. ఇత్తెఱంగునం దెరలచుం బొదువుచు భవదీయసైనికలోకంబు వోక
పెనంగె ననిన విని యప్పు డేమేమి యడియాలంబులతో నెవ్వరెవ్వరి
సిడంబులు మెఱసియుండెనని యాంబికేయుం డడిగిన సంజయుం డి
ట్లనియె. 232

సీ. ప్రస్ఫురద్వానరపతియును సింహలాం
గూలంబు నుజ్జ్వలగోవృషంబు
వారణకన్యయ భూరిమయూరంబు
సీతయుఁ గాంచనసింధురంబు
రత్న యూపంబును రజతవరాహంబు
నుద్దీప్యమానమహోరగంబుఁ
గేతనంబుల నొప్పుఁ గ్రీడికి నాచార్య
సుతునకుఁ గృపునకు సూతజునకు

తే. నతనినందనునకును మద్రావనీశ్వ
రునకు శలునకు భూరిశ్రవునకు సైంధ
వునకు రారాజునకు నిట్లు దనరి మెఱయుఁ
బదిసిడంబులు నభమునఁ బ్రభలు నిగుడ. 233

క. మనతొమ్మిదిసిడములకం
చెను నుజ్జ్వల మగుచు నొక్కటియ పెక్కై యెం
దును దాన తోఁచు నయ్యా
ర్జునసిడము మహోగ్రతం గురుక్షితినాథా. 234

తే. ఆనుడు నమ్మేదినీశుఁ డిట్లనియె నట్లు
క్రీడివిస్మయాపహరణక్రీడ సలుప
గురునిశర్పంబుచే నాఁక గొనినధర్మ
సూనుసైన్యంబు లెట్లయ్యె సూతతనయ. 235

వ. అనుటయు సంజయుం డతని కిట్లనియె 236

క. అయ్యెడ భేచరులకు వెఱఁ
గయ్యెడుచందంబున నట్టియవసరమున బ
ల్కయ్యము గురునిబలముతో
నయ్యె యుధిష్ఠిరబలోచ్చయంబున కధిపా. 237

వ. ఆసంకులసమరంబున బృహత్క్షత్త్రుని క్షేమధూర్తియు ధృష్టకేతుని వీర
ధన్వుండును నకులుని వికర్ణుండును సహదేవుని దుర్ముఖుండును సాత్యకిని

వ్యాఘ్రదత్తుండును దలపడిరి శల్యుండు సేనాముఖంబునకు వచ్చుచుం
బోవుచున్నవాఁ డగుట నుచితంబుమెయి నచ్చటియనికిఁ జొచ్చి ద్రౌప
దేయులం దాఁకె భీమసేనుని నలంబుసుండును ధర్మనందను నాచార్యుం
డును మార్కొని రప్పు డయ్యుధిష్ఠిరుండు. 238

-: ధర్మరాజు ద్రోణునితో యుద్ధము సేసి యోడిపోవుట :-

సం. 7-81-18

క. గురుమెయిఁ దొంబదిసునిశిత
శరముల నినుచుటయు నతఁడు సక్రోధుం డై
యిరువదియేనిట నాతని
యురస్థ్సలము నొంచి పొదివె నుగ్రాస్త్రములన్. 239

క. రథమును నశ్వమ్ముల సా
రథిఁ దన్నును గప్పుశరపరంపర లెల్ల
వృథ సేసెం గరలఘుతా
ప్రథితుం డగు ధర్మసుతుఁడు బాణౌఘములన్. 240

చ అలిగి గురుండు ధర్మజుశరాసన మే డ్తెఱఁ ద్రుంచి వెక్కుల
మ్ముల సతురంగసూతముగ ముంచె రథం బదియెల్లఁ జూచి సే
న లతఁడు వేర్చె నిమ్మనుజనాథుఁడు సచ్చునో యోడి పాఱునో
బలిమిఁ దొఱంగి పట్టువడి పాడటిపోవునొ యంచు నున్నెడన్. 241

క. ఒండొకవిలు గొని ధర్మసు
తుం డానిబడాస్త్రసంతతులు రయమునెయిఁ
ఖండించి తీవ్రశమ్ముల
మండెడుఘనశక్తి వైచె మార్తురు దలఁకన్. 242

సీ. శక్తి యాచార్యునిశక్తి మాయించుఁ బొ
మ్మని చూపఱెల్లను నట్టు లెత్తి
రక్కుంభసంభవుఁ డపుడు బ్రహ్మాస్త్ర ప్ర
యోగంబు సేసిన నుగ్రభంగి

నయ్యస్త్ర మాశ్ర నద్భుతంబుగ నేలఁ
గలపి యుధిష్ఠిరుపలను నిగుడ
నమ్మహీవిభుఁడు బ్రహ్మాస్త్రంబునన యది
యడఁగు నట్లుగఁ జేసి యతనిమేన

తే. నైదుదూపులు నాఁటి శరాసనంబు
దునుమ గద గొని వైచె నుద్ధురత నతఁడు
పతియు గద వైవఁ దత్సన్నిపాతజాత
చటులపావకజ్వాలలు చదల నిగుడ. 243

వ. ద్రోణుండు కోపించి. 244

తే. ధర్మతనయురథ్యంబుల ధరణిఁ గూల్చి
ధనువుఁ గేతువుఁ దునుమాడి తనువు సొంప
నాతఁ డరదంబు డిగ్గి నిరాయుధుండు
నూర్ధ్వబాహుండు నై యూరకుండె నధిప. 245

క. కనుఁగొని గురుఁ డవ్విభు నే
యను బొడువను జేతు లాడ కట పార్శ్వములం
దనచూడ్కిఁ బడినహాయరథ
మనుజద్విపసముదయముల మడియించె వెసన్. 246

క. పో నీఁడు పొదువుఁ గుంతీ
సూనుని గురుఁ డనుచు నుండఁ జూపఱుగము ల
మ్మానవపతి యతిరయమునఁ
దా నెక్కెం బాటి పిన్నతమ్మునిరథమున్. 247

వ. ఇట్లు పాండవాగ్రజుండు సహదేవునిరథం బెక్కి తొలంగం దోలుకొని
పోవు నట్టియెడ. 248

తే. జేమధూర్తి బృహత్క్షత్రశితశరనుల
నొంచి విలు ద్రుంప నొండుధనువు రయంబు

వఱలఁ గొని హయసారథిధ్వజయుతముగ
నతనిమస్తక మిలఁ గూల్చి యార్చె నతఁడు. 249

చ. కడువడి వీరధన్వుఁడు ద్రిగర్తులు వొంగఁగ ధృష్టకేతువిల్
నడిమికిఁ ద్రుంచినఁ మొగమునం దళు కొత్తెడు కెంపుసొంపుతోఁ
జిడిముడిపాటు లేక యతిశీఘ్రమునఁ ఘనశక్తి నాతఁ డె
క్కుడు మద మొప్ప నాన్నృపతిఁ గూలఁగ వైచె సురల్ నుతింపఁగన్.

వ. సహదేవుండును మగిడివచ్చి దుర్ముఖునిం దలవడి దోర్విలాసంబు మెఱయం
బోరి పోరి 251

ఉ. కేతువుఁ గూల్చి రథ్యముల గీటడఁగించి శరాసనంబుతో
సూతునికంఠముం దునిమి స్రుక్కఁగ నంగము బాణపంచక
స్యూతము సేయ నీదుతనయుం డరిగెఁ నిరమిత్రు తేరిపై
కాతతసంభ్రముం డయి రయంబునఁ బాండవసైన్య ముబ్బఁగన్. 252

వ. అంత నిలువక. 253

తే. తఱిమి సహదేవుఁ డాత్రిగర్తక్షితీశ
తనయుఁ డగు నిరమిత్రుని దునిమి యొప్పె
ఖరునితలఁ ద్రెవ్వ నేసి రాఘవుఁడు మెఱయు
తెఱఁగు దోఁప నీసేనకు వెఱపు గదుర. 254

క. నకులునిఁ దాఁకి వికర్ణుం
డొకపరి యైనను బెనంగ నోపక తిరిగెఁ
సకలబలముఁ జూడఁగ ఱా
తికిఁ బైకొని యడరి తగరు దెరలిన మాడ్కిన్. 255

తే వ్యాఘ్రదత్తుండు సాత్యకి నస్త్రవృష్టి
ముంచె ముంచిన నతఁడు కోపించి సూతుఁ
జదిపి హయములఁ బొరిగొని చటులవృత్తిఁ
జంపె నమ్మగధక్షితీశ్వరుకుమారు. 256

వ. శల్యుండును ద్రౌపదీపుత్రుల నేవుర నైదైదుబాణంబుల నేసి మఱి యును మార్గణనికరంబులు నిగిడింపం జలింపక వా రాసోమదత్తి నొక్కు మ్మడిం జుట్టుముట్టిన నతం డందఱు కన్నీరూపు లై యేపునం బెనంగు చుండ. 257

చ. హరిసుతసూతి మావుల బకాంతకసూనుఁడు చాపము ర్ధ యుధి
ష్ఠిరతనయుండు గేతువుఁ గడిందిమగంటిమిఁ ద్రుంప సూతునిం
జొరిగొనియెఁ వెస నకులపుత్రకుఁ డిమ్మొయిఁ జిక్కు వడ్డఁ జె
చ్చెత సహదేవనందనుఁడు నేసె శిరంబును మేను వేఱుగన్. 258

సీ. వెస మారుతియు నలంబుసుఁడును బోరుచో
నద్దానసేంద్రుని యంపఁబలువు
చేత నతండు మార్కొల్లి యాలోనన
తెలిసి కాటుకకొండపొలువు గెలుచు
నాతనిమేను పె ల్లలరిన మోదువు
తెఱఁగుగా జేసిన నుఱక వాఁడు
మాయావిలాసోగ్రకాయంబు గైకొని
యఖిలదిక్కులఁ దోఁచి నిఖలబలము

తే. నుటీపి నెత్తురుటేఱులు వఱపి భీమ
సేన మాయన్న బకుని నాలేని చోట
నట్లు సేసితి గాక నీయలవుఁ జలము
నింక మెఱయంగవచ్చునె యేను గలుగ. 259

తే. అనిన విని కెంపు గనుఁగవ నడరఁ గినిసి
యుజ్జ్వలత్వష్ట్ర బాణప్రయోగమునఁ బ్ర
భంజనాత్మజుఁ డమ్మాయ వాయఁ జేసి
తటిమి యేసి యారక్కసుఁ బఱపె నధిప. 260

వ. ఇవ్విధంబున మనదిక్కునఁ జేయం గలదొరలచావును నోటమియుం జూచి మూఁకలు గలంగినం గుంభసంభవుండు రోషసంరక్తలోచనుం డయి తల

కడచి సాత్యకిప్రముఖపాండవపక్షవీరులఁ గ్రూరనారాచనిచయంబుల
నిలువరించి నెఱయంబొలిచి నిలిచి మెఱయుటయును. 261

చ. తటిమి ఘటోత్కచుండు బలదర్పము లేర్పడ ద్రోణుమీఁద నే
డ్తెఱ నడతేరఁ గాంచి చనుదెంచి యలంబుసుఁ డమ్మహాసురుం
గుటిలయుఁగఁ జేసె శాతశరకోటికి నడ్డము సొచ్చుసాత్యకిం
బిటిఁదికి ద్రోచి యద్దనుజు భీమతనూజుఁడు నొంచె నమ్మలన్. 262

-: అలంబుసుండు ఘటోత్కచునితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-84-1

తే. భూరిచక్రంబు వెస నలంబుసుఁడు వైవఁ
బెలుచ గద వైచి పొడి సేసె భీమసుతుఁడు
కడుఁదురులు గవిసి కఱచుకరణి యయ్యె
మూఁక నత్తునియలు వెసఁ దాఁకునపుడు. 263

క. ఆచక్రం బట్లయిన ని
శాచరపతి వివిధశక్తిజాలము వఱపం
జూచి ఘటోత్కచుఁ డది వ
మ్మై చెడ నర్ధేందుశరచయం బడరించెన్. 264

వ. ఇట్లు దొడంగి యయ్యిరువురు దానవేశ్వరులును. 265

మ. బహుపేతిప్రకరంబులన్ బహువిధోపాయంబులన్ విస్ఫుర
ద్బహుమాయాకృతరూపజాలముల శుంభద్వీరసంరూఢియై
మహి యల్లాడఁగఁ బోరఁ బాండుతనయుల్ మాత్సర్యధుర్యాత్ముఁ లై
సహితోద్యోగత నయ్యలంబుసు శరచ్ఛన్నాంగునిం జేసినన్. 266

సీ. అతఁడు మాయాబలోద్ధతి నాశరావలి
మొఱఁగి దావానల ముక్త మైన
శరివిధంబున ప్రమోఁగి యిరువదేనమ్మల
ననిలజు ధర్మనందనుని మూఁటఁ

సహదేవు ద్రౌపదీసంభవులను హిడిం
బాసుతు నైదైదుబాణములను
నకులు డెబ్బదిమూఁట బ్రకటవిక్రమ మొప్ప
నేసి యార్చిన నల్గి యింతవట్టు

తే. రథికవరులును గిట్టి మార్గణచయంబు
లొక్కమొగిఁ దొరఁగింప వాఁడుఱుక యేటు
లాడఁ గదిసి ఘటోత్కచుఁ డతనిసూతుఁ
గ్రుంచి యరదంబు రూ పడఁగించె నధిప. 267

వ. ఇట్లు విరథుం డయి యలంబుసుం డిలకు లంఘించి మాయ గైకొని సాయకాసారంబు ఘోరంబుగాఁ గురిసిన నమ్మారుతిసుతుండును దేరు డిగ్గి యగ్గలం బగు మాయాకృతమార్గణజాలంబున నది దూలించి గద వైచిన నక్కమ్మిరానుజుండు పీడితుం డయి ఖడ్గంబు గొని గగనతలంబున కెగయుటయు హిడింబకొడుకును గృపాణపాణి యై తోడన యెగసె నయ్యిరువురును సుడిగాడ్పునం దొడరి తిరుగుడువడు మొగిళ్లచాడ్పున నొప్పి యెరకుఁ బెనంగుడేగల చందంబునఁ జిత్రగతులం బోరిపోరి భూత లగతు లై యుబ్బునం దలపడినబెబ్బులులకరణి నొండొరులమేనులు నెత్తుట జొత్తిల్లం జేసి పాసి యొక ళ్లొకళ్లకంఠంబులు లక్ష్యంబుగాఁ గరవాలంబులు వైవ నవి యొండొంటిం దాకిఁ మండుచు మహిం బడిన మల్లయుద్ధసన్నద్ధు లై కిట్టుచుం బట్టుచుఁ బాయుచు ద్రోయుచు నొడు చుచుం బొడుచుచు మఱియు ననేకప్రకారంబుల వీరత్వంబును విశారద త్వంబును సేనలకు వెఱఁగు పుట్టింపం బోరాడి రట్టియెడ బకావర జుండు డస్సినం బవమానపౌత్రుండు పడవైచి తాను మీఁదై జానుకూ ర్పరముష్టిఘాతంబులు నిష్ఠాతపాతంబులుం బోలెఁ బ్రయోగించి నొప్పించి యతని తొడలు నెమ్ములు నొక్కమ్మడిం బొడిపొడి సేసి నుటిపిడికిం జొచ్చినప్రబలహాలికునిలీల నేలం బెట్టి కాలం జమరి చంపి పొంపిరి వోపుమగంటిమిం బేర్చి యార్చినం ఖాండవబలంబుల సింహనాదంబులుఁ దూర్యనినదంబులుం జెలంగె నప్పు డాఘటోత్కచుండు ధర్మనందనున కభివందనంబు సేసిన నతండు నంతుష్టాంతరంగుం డై యాలింగనంబును

మూర్ధాఘ్రాణంబును జేసి యగ్గించె ననిన విని యాంబికేయుండు సంజ
యున కి ట్లనియె 268

ఉ. అంతకుమున్ ఘటోత్కచున కడ్డము సాత్యకి సొచ్చె నంటి వాఁ
డంతకసన్నిభుండు గురుఁ డద్భుతవిక్రముఁ డద్దెసఁ సము
ద్దాంతతఁ బేర్చి వార లటు దార్కొని మిన్నక పోవ నేర్తురే
కొంతయినఁ రణంబు గలుగుం గలభంగి యెఱుంగఁ జెప్పుమా. 269

వ. అనవుడు నాసూతనందనుం డతని కి ట్లను సాత్యకి దఱిమి మనమొన
నుఱుము సేయం దొడంగిన ద్రోణుండు మార్కొని యిరువదేనుకుప్పె
కోలల నతనిచేత నేటులు వడి మూఁడునారసంబుల నతని నొప్పించె
నయ్యాదవవీరుండు పంచాశద్బాణంబుల నొంచిన ధనుర్ధరుండు దొమ్మి
దియమ్ము లెమ్ములం గీలించి. 270

క. మఱియును శరశతకము మెయిఁ
గిఱిగొలిపిన వృష్ణివరుఁడు గినియఁగ లే కే
పటియున్నఁ జూచి యార్చుచు
మెఱసిరి నీతనయు లుబ్బు మిగిలి నరేంద్రా. 271

వ. అప్పుడు వినియును గనియును ధర్మతనయుండు ధృష్టద్యుమ్నాదియోధ
వరుల నాలోకించి 272

ఆ. పులిఁగుఁ ద్రాటఁ గట్టి యలయించి యాడెడు
బాలునట్ల పోలె బాణగురుఁడు
గడఁగి కృష్ణుననుజుఁ గారించుచున్నవాఁ డతనిఁ
బొదువు డితని కడ్డపడుఁడు 273

వ. భీమసేనపురస్సరు లై కవియుం డనుచుం దానును దఱుముటయు నా
సైనికో త్తములు సాత్యకిం గడచి యాచార్యుం గదిసిన. 274

క. విందులఁ గనిన ట్లాతఁడు
మందస్మితుఁ డై యెదిర్చి మార్గణజాల

స్పందితులఁ జేసె వారల
నందఱ కవ్విధము రోమహర్షణ మయ్యెన్. 275

వ. అట్టి యెడ. 276

క. ఇరువదియేవురుపాంచా
లురు నూర్వురు కేకయులును లూనాంగకు లై
ధరఁ దొరఁగిరి వెఱమొత్తము
కరినికరము రొంపిఁ బడినగతి నుండె నృపా. 277

వ. ఇట్లు ద్రోణుండు బరవసంబు సేసినం బాండవయోధులు వై బెట్టంజాలక సొలసియున్న సమయంబునం బాంచజన్యధ్వని విని యుధిష్ఠిరుం డక్కడ నాలించి గాండీవగుణఘోషంబు గర్ణగోచరంబు గామికి మనంబు గలంగ నెలుంగు గుత్తుకం దగుల సాత్యకితో ని ట్లనియె. 278

:: ధర్మరాజు సాత్యకి నర్జునునకుఁ దోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట :-

సం. 7-85-41

చ. ఒక్కఁడ చన్నవాఁడు విజయుండు మహీరజ మెక్కు డయ్యె న
ద్దిక్కున పాంచజన్యము యుదీర్ణత ప్రోయఁ దొడంగె నక్కటా
చిక్కనొ కారవాధములచే నతఁ డియ్యెడ నీవ యొక్కఁడుం
దక్క నొరుండు దీర్వఁగ నుదగ్రుఁడు బంధుఁడు లేమి వేఁడెదన్. 279

క. త్వరితముగఁ జనుము సఖుఁడు
న్గురుఁడుఁ గదా నీకు నర్జునుం డుపకృతిత
త్పరు లై నెగడెడు నుత్తమ
పురుషులు వేచుతఱి వచ్చె భుజవీర్యనిధీ. 280

చ. దురమున బంధుమిత్త్రులకుఁ దోడ్పడు తెంపును ధాత్రియెల్ల భూ
సురులకు నర్థి నిచ్చుటయు సూరిజనుల్ సుకృంతబు లెన్నుచో
సరియుఁగఁ జేసి చెప్పుదురు శాశ్వతకీర్తియు నిన్ను నొందు వా
హరి నను నాసుహృజ్జనుల నందఱుఁ గాంచుటఁ గ్రీడిఁ గావవే. 281

క. గురుపుత్రకర్ణమద్రే
శ్వరకృపభూరిశ్రవసులు శత్రుజనభయం
కరులు జయద్రథునకు నై
నరుఁ బొడివిన నతఁడు నొచ్చె నాకుం జూడన్. 282

క. ఆమోము నాథుజంబులు
నామేనుం గలదె కేశవానుజ యెచ్చో
నేమగలకు నమ్మార్తికి
నేమి దలంచునొకో దైవ మెయ్యెది దుదియో. 283

ఉ. దైవ్యతవనంబునందు గుణధన్యుఁడు గాండివి నాకుఁ జెప్పె ని
ర్ధూతవిరోధి సత్యకసుతుండు సహాయుఁడుగా జయింతుఁ బ్ర
ఖ్యాతిగ ధార్తరాష్ట్రబలమంతయు నే నని దానికిం దగం
బ్రీతి యొనర్పవే నరవరేణ్య రయంబునఁ బోయి వానికిన్. 284

క. హరి యొకఁడు వీ వొకండవుఁ
బరమాప్తులు గలిమి నరుఁడు భారపుఁబనికిం
జొర నలుకఁడు నీకూరిమి
పొరపొచ్చెము గాక యుండఁ బోవఁగ వలదే. 285

ఆ. పరమకరుణ నైన బంధుభావంబున
నైన భుజబలంబునతిశయమున
నైన నెల్లభంగి నర్జును రక్షింపఁ
బోవఁ దగు మహానుభావ నీకు. 286

క. అతఁ డొకటియైన నే నే
గతిఁ బోదుం జెపుమ యెల్ల కార్యంబులలో
నతనికిఁ దోడ్పడఁ బోవుట
యతిముఖ్యము దానిఁ జేయు మనఘవిచారా. 287

క. అలఘుబలుఁడు శ్రీ నేయుఁడు
గలుగఁగఁ బాండవుల గెలువఁగా వచ్చునె వా

రల కతఁడు గోట యంద్రు రి
పులు దానికిఁ దగఁగ నెఱపు భుజగర్వంబున్. 288

క. హరి గురుఁడు నీకుఁ గ్రీడియు
గురుఁ డిరువుర యెడరు దీర్పఁ గోరి గురులకున్
గురుఁడ నగునేన చేసెదఁ
బరమప్రార్థనము దీనిఁ బాటింపు తగన్. 289

క. కురుబలము సొచ్చి నీదగు
శరములదర్పంబు సూపి చయ్యన జని య
న్నరు గైకొని నాయుల్లము
పరితాపము దీర్పవే నృపాలురు మెచ్చన్. 290

వ. అనిన విని సాత్యకి ధర్మనందనున కిట్లను నీవచనంబు లుచితంబు లేను
నప్పార్థనకు రణంబునం బ్రాణంబులు దాఁప విశేషించి నీవింత ప్రార్థించి
పనుప నూరకుండుదునే యతండు సైంధవవధార్థంబుగా నట సనుచుండి
కృష్ణుఁడు వినుచుండ నాతోఁ జెప్పిన తెఱంగు విన్నవించెద నవధరిం
పుము. 291

క. మనకు నిమిత్తము లెంతయు
ననుకూలము లయ్యె గెలుతు మాహవమునఁ నే
జనియెదఁ బ్రతిజ్ఞ దీర్పఁగ
ననఘా ధర్మసుతురక్ష కరుగుము నీవున్. 292

క. విను సింధురాజువధమును
మనుజాధిపరక్షణంబు మనకు సరియ కా
వున నే నొకపని నీ వొక
పని మేకొని చేయు టరయఁ బాడియ గాదే. 293

ఆ. ఏను నిలిచినట్ల కా నూఅడిల్లు నీ
వున్న నన్న రేశ్వరోత్తముండు

నిర్భరుండ వగుము నీపు నాదెస నాకు
హరి గలండు గలఁడె యచట నితఁడు. 294

వ. ఎల్లభంగుల రాజరక్షణార్థంబుగా నీకుం బోవవలయుఁ బరాక్రమధు
ర్యుం డగునాచార్యప్రతిన యెఱుంగవె యని చెప్పిన నట్లకాక యని
నిన్నతనిచే నిజోపంబుగాఁ గైకొని యేను నీకడకుం జనుదెంచితి
గురుండు ప్రతిన నెఱపునేని విజయుండు జయద్రథుం జంపుట యప్ర
యోజనంబ కాదే యది యట్లుండనిమ్ము నీచిత్తమ్మున వలవనివెఱపు
గట్టుకొనియెదవు కృష్ణసారథికం బగుజిష్ణురథం బప్రతిహతమనోరథం
బగుట యెఱుంగ వలవదే యనుటయు నమ్మహీపతి యతని కిట్లనియె.

క. అది యగు నైనను నఁబె
పొదవఁగఁ గాచికొని యిచట నుండుటకంటెన్
మది నధికం బై తోఁచిన
యది నీ వర్జునునిపాలి కరుగుట నాకున్. 296

క. కడువడి నీ వరుగఁగ వడ
ముడియుమ నీవెనుక శ్రీఘ్రమున నెయిదుం గ
వ్వడి కుశలి యైన విజయం
బొడఁగూడును మనకు దీని కొడఁబడు మనఘా. 297

చ. ద్రుపదవిరాటకేకయులు దోర్బలధుర్యులు ద్రౌపదేయు లు
గ్రపుబిరుదుల్ ఘటోత్కచుఁ డరాతివిదారి శిఖండి ధైర్యసా
రపరుషమూర్తి సంగరధురంధరు లిద్దెసఁ దక్కఁ గల్గువా
రపరిమితుల్ గొనండు ద్రుపదాత్మజుఁ డగ్గురుఁ బోరఁ జీరికిన్. 298

క. విను మాధృష్టద్యుమ్నుం
డనలంబునఁ గుంభభవవదార్థముగాఁ బు
ట్టినవాఁడు గాఁడె నాదెస
ననుసూనం బేల యోర్చు నాతం డతనిన్. 299

వ. అనవుడు శినిపుంగవుం డొక్కింత చింతించి పార్థపజ్జంబోవుట బంటుతనం
బున కూనంబు గా దితండును బెద్దయుం దజీమి పలికెడుఁ బోదున కాక
యని మనంబున నిశ్చయించి యధిపతియాననం బాలోకించి. 300

సాత్యకి ధర్మరాజు వేఁడినచొప్పున నర్జునుకడకుఁ బోవ సమ్మతించుట

సం. 7-88-1

క. భవదీయరథ యిమ్మ్రోయి
సువిహిత మగునేని మేలు సొచ్చెద భేరీ
రవబృంహితహేషాభై
రవకారవసేనఁ గలఁగి క్రందుకొనంగన్. 301

శా. వైరం బాత్మల నిండి యుండ భుజగర్వంబుల్ దలిర్పంగ దు
ర్వారోత్సాహులు వీరె కొందఱునృపుల్ రారాజుకార్యంబు వి
స్తారోద్యగ్రము సేయఁ బూని విలసత్సంరంభు లై పన్నియు
న్నా రీదట్టపుమూఁక లెట్టు లగునో నాకో ల్తలం జూడుమీ. 302

క. ఈసేనలు భేదించి భు
జాసంపద వెలయఁ బార్థసాహాయ్యం బేఁ
జేసెద నీపం పనియెడు
భాసురదీపమున కన్యబలతమ మెదురే. 303

క. దవ్వని చూడకు మార్తుర
క్రొ వ్వడఁచెద సింధువిభునిఁ గూల్పఁ గడఁగునా
వివ్వచ్చు మెచ్చుతెఱఁగునఁ
నవ్వుచుఁ గవిసెద మరుద్గణంబులు వొగడన్. 304

వ. రథ్యంబుల దగ యుడుపను సారథి దప్పియుం దీర్పను రథంబు సవిశేష
సన్నాహంబు సేయను వలయు ననినం బ్రీతి నొంది యప్పాండవాగ్ర
జుండు పనుపం దజ్జు లై న పరిచాలకు లత్తురంగంబుల నీరికిం దిగిచి స్నానం
బె త్తి తడవి చారుకానుఱుం డగు నాసూతు నుపయుక్తాహారుం జేయు

టయు వాఁడును విశిష్టాయుధసమేతంబుగా నయ్యుదయంబు సుకల్పితంబు సేసి సింహధ్వజంబు గ్రాలం దెచ్చె నంతకుమున్ను సాత్యకియుఁ గృతస్నా నుం డై యాప్యాయనమధుపానంబున నెలమిం బొంది యమ్మహీపతి పాదంబులకుం బ్రణతుం డైనం గౌఁగిలించి కొని యతండు దీవించినం బెండ్లికి బోవులీలం దే రెక్కి యొక్కఁడి విల్లును మెచ్చువచ్చునమ్ములును దొడలవైఁ బెట్టికొని కదలి చనుసమయంబున భీమసేనుండును నగ్రజు నకుం బ్రణామంబు చేసి తనతోడన రాఁగదలినం గని యాశినిపుంగవుం డతని కిట్లనియె. 305

క. అక్కట రావలవదు నా
కెక్కటి యాసేన దటీసి యేఁగుట భరమే
యిక్కడన నిలువు ద్రోణుని
యుక్కునఁ బతి కెడరు పుట్టకుండఁగ వలయున్. 306

వ. అనవుడు నతం డట్లకాక యేను రాజరుణంబునకు నిలిచెద నీ వప్రమ త్తుండ వయి యరుగు మనిన వదనంబు వికసింప నీయట్టి పెనుఁబ్రాపు గలుగ నా కెదు రెవ్వరు సవ్యసాచి సైంధవుం దెగటార్చినం బేర్చిన కౌతుకంబున వచ్చి నిన్నును మీయన్ననుం గౌఁగిలించుకొనియెద నని పలికి యవ్వీరుని నిలిపి లేళ్లగమిఁ గనుంగొనుబెబ్బులియుం బోలె నీసేనం జూచుచు నడచె నని యిట్లు సంజయుండు సాత్యకి సంరంభంబు ధృతరా ష్ట్రునకుం జెప్పె నని చెప్పిన వేడ్క యుల్లంబున నివ్వటిల్లఁ బదంపడి చెల్లినభండనంబు విధంబు వినిపింపు మనుటయు. 307

ఉ. నిర్మలచిత్తభృంగరమణీయవికస్వరపుండరీకతా
ధర్మనిరూఢసంసరణతాపనిరాకరణప్రగాఢస
త్కర్మపలాకృతీ భువనతాపిభవప్రకృతీ తపఃక్రియా
కర్మఠసంయమీశ్వరసభా సమతాసమవేతచిత్తుఁడా. 308

క. పరిధానప్రావరణీ
కరణాకృతపీతవసనగజచర్మ సము

ద్ధురవాహనీకృతోజ్జ్వల
గరుడవృషభపరమమోతుకర దురితహరా. 309

మాలిని. నిరుపమగుణరాశీ నిర్గుణత్వప్రకాశీ
భరితభువనకార్యా భవ్యనైష్కర్మ్యధుర్యా
విరతనిరతిభావ్యా విశ్వలోకైకసేవ్యా
స్ఫురితబహుశరీరా శుద్ధనైరూప్యసారా. 310

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్త్రి బుధారాధన
విరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన శ్రీమహాభారతంబున
ద్రోణపర్వంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రోణపర్వము - చతుర్థాశ్వాసము

—o—

క. శ్రీమత్త్వాయుష్మత్త్వసు
ధీమత్త్వప్రదకటాక్ష దీపితభక్త
స్తోమారామవసంతా
వ్యామోహప్రళమకరణ హరిహరనాథా. 1

-: సాత్యకి మొగ్గరంబు సారందొడంగుట :-

సం. 7-89-38

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. ధర్మపుత్రుండు వనుప సాత్యకి గడంగి
తనబలము దెప నడచుట వినినయాంబి
కేయుఁ డర్జునుఁ గలయ నై నేయుఁ బోవ
విడిచిరే మనవా రని యడుగుటయును. 3

వ. సంజయుం డతని కిట్లను నట్లు మఱఁదిం బనిచి యుధిష్ఠిరుం డాచార్యు
వల నవలోకించి యాళినివరుపిఱుందన తటిమె నప్పుడు ధృష్టద్యుమ్నుం
డవష్టంభంబున నెలుం గెత్తి పురికొల్పఁ బాండవసైనికులు గవిసిన మన
వారును మార్కొనిరి తదనంతరంబ. 4

క. తలలను గరముల వఱ
స్థలములఁ జఘనములఁ దొడలఁ జరణంబుల న
య్యెలఁ గప్పెడు సాత్యకికో
త్తల కోర్వక నీబలము గలంగం బడియెన్. 5

క. విచ్చినమూఁకల కడ్డము
పొచ్చిన నేడ్వురునృపాలకూరోత్తములం
16

బుచ్చె జముం గొలువఁగ వి
వ్వచ్చుమఱఁది పెఱనృపాలవర్గ ము దెరలన్. 6

సీ. ఆసమయంబున నతని మార్కొని కుంభ
భవుఁ డేడుతూపులు వఱపె మేన
నతఁ డస్త్రప్రతీకహతుఁ జేసె నాతని
నగ్గురుఁ డాటింట నశ్వములను
సూతు నాతని నొంచె నాతఁ డయ్యాచార్యు
నేపుమైఁ బదియును నేడునాఱు
నెనిమిదియును బదునెనిమిదియును శాత
శరముల నొప్పించి తురగచయము

అ. నాల్గుసాయకముల నడికించి సారథి
నొక్కమార్గణమున ను బృడంచి
యార్చుటయును ద్రోణుఁ డలిగి వాలమ్ములఁ
బొదివేఁ దద్రథంబు మద మెలర్ప 7

వ. ఇట్లు బాణజాలంబులం గప్పి గురుండు సాత్యకి సుపలఱించి. 8

క. నాచేతిబలువు గని నీ
యాచార్యుం డోడి తొలఁగి యరిగెను నీవే
త్రోచి యట వోవువాఁడవు
సూచెదు గా కెట్లు నిన్ను స్రుక్కించెదనో. 9

క. అనవుడు ధర్మాత్మజుపను
పున నే గాండీవికడకుఁ బోయెద న న్నిం
తన నేటికిఁ దడ వయ్యెడు
ననుగ్రహము నేయు మర్హ మది పెద్దలకున్. 10

క. అని పలికి తొలఁగిపోవుట
మనమున నూహించి దైత్యమర్దనుతమ్ముం
డను సూతుతోడ ద్రోణుఁడు
మనలం బోనీక పెనఁగు మాత్సర్యమునన్. 11

వ. తడసినఁ గర్జంబు దప్పు నితనికి నోసరించి పోవవలయు విను మిదియె
శాస్త్రికబలం బదెయంగసైన్యం బల్లదె దాఁకిణాత్యసేన వీనియం దొక్క
సందున వెడలుద మివి గడంగి యడ్డపడిన నొప్పించి చిక్కువఱచి పోద
మనిన నట్ల కాక యని యద్దారుకానుజుండు ద్రోణునకుం దొలగించి తేరు
దోలం దీవ్రబాణంబులు గురియుచు నగ్గురుండు వెనుతవుల నయ్యాదవ
సింహుండు సింహవిక్రమంబున నంగచమూచ్ఛేదంబు సేసి చనువెడఁ గృత
వర్మ యాతనిఁ దాఁకి. 12

క. ఆఱుమ్ము లతనిమేనం
దూఱంగా నేసి నాల్గుతురగాంగములఁ
గీఱించినఁ గని ద్రోణుం
డూఱడి ధర్మజునిదెసకు నున్ముఖుఁ డయ్యెన్. 13

వ. అక్కడ మొగ మయ్యె నిక్కడ నేమఱక యుండె నప్పుడు. 14

క. కృతవర్మయొడల సాత్యకి
శితసాయకములు పదాఱు సెరివినఁ గోపో
ద్ధతి మెఱయఁగ బలుదూపుల
నతఁ డాతని నుచ్చి పోవునట్లుగ నేసెన్. 15

వ. వెండియు. 16

చ. విలు దునుమాడి వఱుమున వే పదియమ్ములు నాఁట నాతఁ డు
జ్జ్వలఘనశక్తి వైచి కృతవర్మనిశాహువు నొంచి ధైర్యని
శ్చలమతి నొండువిల్లు గొని సారథిఁ జంపిన సూతకృత్యముఁ
వలనుగఁ బూని యారథికవర్యుఁడు నిల్చె నిశాంతధీరతన్. 17

వ. నిలిచియు సాత్యకిదెసం దఱుమక భీమసేనపురస్సరం బైనబలంబున కడ్డ
పడ నరిగె నవ్విధంబున నతని బెట్టు వఱచి యాసై నేయుం డచటు గడచి
చనియె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 18

చ. గురుకృతవర్మముఖ్యు లతిఘోరపరాక్రమశీలు రట్టినా
దొరలను సైన్యసాగరము దోర్బలసంపద గాసి నేసె న

న్నకుఁ డది గాక క్రమ్మఱి వినం గడు విస్మయ మి ట్లజయ్యుఁ డై
వెరవున లావునం బరిభవించుచు సాత్యకి యేపు సూపెనే. 19

మ. హరియుం బార్థుఁడు నట్లు నేర్పు గలబాహాశక్తి మైఁ జొచ్చుచో
దొరలఁ సేనలుఁ బెల్లు గూలుటకు నాదుర్యోధనుం డెంతయా
తురతం బొందెనొ దంతిమోటకపదాతుల్ సాత్యకిస్ఫారదో
ర్స్ఫురణఁ ద్రుగ్గుట కెట్లు దాను ననుజుల్ శోకించెనో యక్కటా. 20

వ. అవుడు సూతసూనుం డమ్మానవపతి కి ట్లనియె. 21

క. నీయవినయంబు వెంపున
నీయాపద సంభవించె నింక వగచినం
బాయునె యితరులక్రియ శో
కాయత్తుఁడ వగుట నీకు నర్హా మె యధిపా. 22

వ. సుస్థిరుండ వై సమరప్రకారంబు వినుము సాత్యకి యత్తెఱంగునం జని
కాంభోజసేనఁ జొచ్చిన నందలి మేటిమగలుదలపడి ఁట్టి యెడం గుంభసం
భవుండు. 23

క. కని కృతవర్మకు సారథి
వొనర్చి తనకృత్యమునకు ననిచి కడఁగి యా
ఖినివరు వెనుకొన ధర్మసు
తునిదొర లయ్యస్త్రగురునిఁ దొడర వడరినన్. 24

క. వారిఁ గృతవర్మ మార్కొని
దారుణశరశిఖల వేర్చి తల్లడపఱుపం
గా రయము గుంది నిలిచిరి
వా రొండొరుఁ జూచుచును వివర్ణాకృతు లై. 25

వ. ఱట్లు హార్దిక్యబలువిడి కోహటించినరథికులం బురికొలిపికొని వృకోద
రుండు సోదరపుత్రమిత్రసహితంబుగా నతనిపైఁ గవిసె నట్టిసమయం
బున నయ్యనిలజుండును దృష్టద్యుమ్నుండును శరత్రయంబులను ధర్మ
నందనద్రుపదులు బాణపంచకంబులను హైడింబుం డేడమ్మలను మత్స్య

పతి పదియేనింటను సహదేవుం డిరువదేనింటను శిఖండి యిరువదింటమ
ద్రౌపదేయులు డెబ్బదితూపులను నకులుండు సాయకశతంబునమ
నొక్కుమ్మడి నమ్మేటివిలుకానిం బొదివిన నతండు. 26

సీ. ఐదై దుశరముల నందఱ స్రుక్కించి
భీమునిఁ నేడింట బెట్టు వఱచి
ధమవుఁ గేతనమును దునిమి దెబ్బదితూపు
లతిరయంబున నుగమూడ నేయ
సోలిన యమ్మారుత్సుతుఁ జూచి యందఱు
నాకృతవర్మపై నడరి రంతఁ
దెలిసి వృకోదరుం డలఘుదారుణ సము
జ్జ్వలశక్తి నాతని వైవ నతఁడు

తే. ముత్తునియఁ జేయ దొడ్డవి ల్లెత్తి యతని
యొడలు నెత్తురు వఱ్ఱు సేయుటయు నాస
మీరనందనుఁ దక్కటివారి నొంచె
మూఁడుమూఁడమ్ము లేసి యవ్వాఁడిమగఁడు. 27

తే. అందఱును జుట్టిముట్టి శీఘ్రాస్త్రజాల
కములఁ గృతవర్మ నొంప శిఖండి గదిసి
యాక్రమించిన విలు ద్రుంచె నాతఁ డప్పు
డతనిచాపంబు దునిమె నుగ్రాసి వైచి. 28

క. ఆలోనన భోజపతి
వాలమ్ములఁ బొదివి రెల్ల వారలు దానం
దూల కతఁడు బలువిలు గొని
క్రాలుచు నాభీమముఖ్యరథికుల నొంచెన్. 29

వ. అప్పుడు 30

ఉ. ఒండొకచాప మెత్తికొని యుగ్రత శాంతనవాంతకుండు వే
దండము వోలెఁ గిట్టిన నుపగ్రత సింహనఖోపమస్ఫుర

తాఁకొండములం దదంగము రథంబుపయిం బడ నేసె భోజనా
థుం డది యాజికిం దొలఁగఁ దోలె రయంబున సూతుఁ డార్తుఁ డై. 31

వ. ఇట్లు శిఖండి గండడంగి పోయినం గని మత్స్యచేదికేకయాదిసైన్యంబులు బరవసంబు సేసి యురవడించిన నాకృతవర్మ మర్మభేదనస్ఫారనారాచ పరంపరాప్రవాహంబున వాని నెల్లం గలంచెఁ దత్కాలకలం బాలించి సాత్యకి యట్లబ్బలంబులు వికలంబు లగుట యాలోకించి విజయునకుం దోడ్పడం బదంపడి పోఁదగు రాజువల నారయవలయు ననియూహించి తనకు నడ్డపడిన భారద్వాజునితోడి సమరంబు సాలించి మరలి యురదంబు దోలుకొని యరుగుదెంచి కృతవర్మునిం దాఁకి యేసిన నతండునుం బొగ లేని మంటచందంబున నుద్దీపించి సాయకజ్వాలలు నిగిడించిన నవి మగి డించి యాసై నేయుండు. 32

శా. భల్లం బొక్కట విల్లు ద్రుంచి రయ మొప్పఁ నాల్గిటన్ వాజులం
ద్రెళ్లన్ బెట్టుగ నేసి సూతుతల సందీప్తైకబాణాహతిన్
డొల్లం జేసి యదల్చి యిట్లతనియాటోపంబు మాన్పించి యు
త్ఫుల్లాస్యం డయి పోవ నడ్డపడినం ద్రుంచెం ద్రిగర్తావళిన్. 33

వ. ఇట్లు కృతవర్మ విరథుం డైన రయంబునం బురికొని యురవడించిన పాండవసైన్యంబులం గని కుంభసంభవుం డాళినివరువిక్రమవిహారంబున కడ్డపడం గడంగక యాసైన్యంబుల సంరంభంబు దనవిజృంభణంబున వారించి నిలిచె నిత్తెఱంగునం ద్రిగర్తసేనఁ జిక్కు పఱచి తటీమి చనున య్యాదవవరత్నంబు ప్రయత్నంబునకు భంగంబు సేయ నుత్తుంగమాతంగం బును గొలిపి జలసంధుండు మదాంధుం డయి మార్కొనుటయు. 34

-: జలసంధుం డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-91-24

క. ప్రదరప్రవాహమున న
మ్మదవద్ద్విరదంబు పటుగమన ముడిపి ముదం
బొదవిన సాత్యకి విలు బె
ట్టు దునిమె నమ్మగధనాథుఁడు మహోగ్రుఁ డై. 35

తే. తునిమి నవ్వుచు నేఁబదితూపు లురము
నందు నాఁటిన శై నేయుఁ డలిగి బెట్టి
దంపువిలు గొని యాతనిధనువు నఱకి
యుఱక యఱువదియమ్ములు వఱపె మేన. 36

వ. దానికిం జలింపక జలసంధుండు. 37

చ. పటుగతి నాళినిప్రవరుబాహువు దోమరకీలితంబు నే
యుటయును గాక త్రుంచె ధను వుగ్రకృపాణము వై చి యాతఁ డు
త్కట మగునల్క నొండువిలు గైకొని వాని నికృత్తహస్తునిం
ద్రుటితశిరస్కునిం బ్రబరధూతమదావళుఁ జేసి యార్చినన్. 38

క. పెలుఁకుటి యచ్చటిమూఁకలు
గలఁగినఁ గని తనముఖంబు కయ్యంబునకుఁ
బలియురఁ గృతవర్మాదుల
నిలిపి గురుఁడు వచ్చి యాళినిప్రభుఁ దాఁకెన్. 39

వ. ఇవ్విధంబునం గడంగిన కుంభసంభవుం జూచి యతనిప్రాపున దుర్మర్షణ
దుస్సహావికర్ణదుర్ముఖ దుశ్శాసనచిత్రసేనప్రముఖు లగు కురుకుమారు
లొక్కపెట్ట కవిసి మిక్కుటం బగుతూర్యరవంబులతోఁ బెక్కమ్ముల
సాత్యకిం బొదువ నత్తములంబునకు దుర్యోధనుం డేతెంచి తమ్ములం గల
సినం గనుంగొని గురుండు వార లతని కోపుదు రనుబుద్ధిఁ బాండవసేనా
ముఖంబునకుం జనుదెంచిన నయ్యచ్యుతానుజుం డారథికు లందఱ కన్ని
రూపు లయి వారలశరాసారంబులు నివారించుచు వారి నొకనినొకని
ననేకబాణజాలంబుల నొప్పించుచుండ నక్కారవేశ్వరుం డుద్దామగతిని
గవిసి వాలమ్ము లాతనితనువునం జొనిపిన నతండు. 40

క. నగుచు విలు దునిమి తీవ్రా
శుగముల నొంచుటయు నీదుసుతు లెల్లను నా
మృగపతివిక్రముపైఁ దఱి
చుగ నిగిడించిరి ప్రశీప్తసునిశితశరముల్. 41

క. చిక్కు వడక సాత్యకి యొ
క్కొక్కని నయిదయిదు దృఢమహోగ్రాస్త్రములన్
గ్రుక్కించి యొనిమిడిటఁ బే
రుక్కున నక్కురున్నృపాలునొడలం గ్రుచ్చెన్. 42

ఉ. అంతటఁ బోక రత్నమయ మైనభుజంగపతాక గూల్చి య
త్యంతరయంబుమై ధనువు నశ్వచయంబును సూతుమేను నిం
తితలు వ్రయ్య లై పడఁగ నేసిన బెగ్గిలి తేరు డిగ్గి భూ
కాంతుఁడు వాఁ బో సేన కలఁగంబడి మ్రోయ నతండు నవ్వఁగన్. 43

వ. ఇట్లు వాఁడి చిత్రసేనునరదం బెక్కి నకోలాహలం బాలించి కృతవర్మ
తనరథంబు రయంబున నద్దెసకుం బఱపం బనిచి యురవడి నరుగుదెం
చినం గని నిపుంగవుండును నిజస్యందనంబు సమ్ముఖంబు సేయించె నయ్యి
రువురుం గొఱవి గొఱవిం దాఁకిన తెఱంగునం దలపడి యొండొరులపై
బ్రచండబాణంబులు వరగించుచుం బోరునెడ జనార్దనానుజుండు హార్దిక్యు
నతిక్రమించి. 44

తే హయములను సూతు నొంచి కరాసనంబుఁ
ద్రుంచి మెఱుఁగులు వెరిఁగిన దొడ్డనార
సంబు మే నుచ్చిపో నేయఁ జచ్చినట్ల
మూర్ఛ వోయి మోఁకాళులు మోపఁ బడియె. 45

వ. ఇత్తెఱంగునం దేరిపయిఁ గూలినకృతవర్మం దెగియొనకాఁ దలంచి ధనం
జయుం గలయం దమకించి సాత్యకి యక్కడఁ బోవ నాభోజపతి దెప్పిటి
సన్నద్ధుం డై మరలి చని యెప్పటినెలవున నిలిచి యనిలతనయప్రము
ఖుల కడ్డపడినం జూచి యాచార్యుం డచ్చోటి కతనిం జాలించి కార్య
ధుర్యుం డగు నాశినివరుం డట సనుట సైరింపం జాలక రయంబున. 46

క. మగుడఁ జని యాఁగి నిశితము
లగునారాచములు మూఁట నతనినుదుట బె
ట్టుగ నాఁటినఁ ద్రిశిఖరయుత
నగముక్రియం బొలిచె నతఁడు నరవరముఖ్యా. 47

వ. ఆరథికవరుండును గురునిపైఁ గ్రూరనారాచంబులు నిగిడించె నిట్లు
దొడంగి యయ్యిరువురు నొండొరుశరజాలంబులు వారించుచుఁ దురంగం
బులయంగంబుల రుధిరంబులు వూరించుచు సారథుల నొప్పించుచు
మేనుల వాలమ్ములు గుప్పించుడు నసదృశంబు లగుకరలాఘవంబులు
సదృశంబులుగాఁ బోరునప్పుడు. 48

ఉ ధనురాచార్యుఁడు కేశవామజుధనుర్ధండంబు ద్రుంచెన్ గదం
గొని వైచెన్ వడి వాతఁ డగ్గురుఁ డెడం గ్రూరంపుఖల్లింబినం
దునుమం గ్రక్కున నొండువిల్లు గొని యాదోర్దర్పదుర్దాంతు మై
ఘనబాణంబుల నొంచె నించె నతఁ డాకాశంబు గర్జాధ్వనిన్. 49

ఆ అలిగి గురుఁడు శక్తి నడరింప నది విధి
ప్రేరణమునఁ జేసి కేరు చాఁకెఁ
గాని యతనిఁ చాఁకఁ గానద యతఁడు త
చ్ఛాహుశాఖ నొంచెఁ బటుశరమున. 50

వ. నొంచినం గోపించి. 51

క. చాపాచార్యుఁడు సాత్యకి
చాపము దునుమాడి సూతుసమ్మార్భితుఁగా
నేపారి యేయ రథ్య
వ్యాపారము చాన నడపి యతఁ డని సేసెన్. 52

వ. అలోన నతనిరథచోదకుండు చెలిసిన నెలమిం బొంది. 53

క. బలువిడి బహుళంగుల ను
జ్జ్వలశరములఁ బోరి పోరి చై నేయుఁడు బె
ట్టిలఁ బడ సారథి నేసినఁ
దొలఁగంగాఁ బఱచె ద్రోణితురగములు వెసన్. 54

ఆ. అచటిరాజలోక మగ్గురునరదంబు
సనినదిక్కు సనుచు సంభ్రమమున

నాఁగికొనుఁడు పట్టుఁ డదలుపుఁ డేయుఁ డ
శ్వముల ననఁగఁ దెరలె సైన్యసమితి. 55

వ ఇవ్విధంబున నిజరథంబు విఫలమనోరథం బై పోయిన నదియ పోకగాఁ
బోయి సన్నద్ధుం డై సముద్ధతం బైనపాంచాలబలంబుచేతం గలంగుతన
మూఁకలం బురికొలిపికొని కుంభసంభవుం డవష్టంభవిజృంభణంబున సేనా
ముఖంబునం బొలిచి నిలిచె నిత్తెఱంగున ద్రోణకృతవర్మదుర్యోధనాదు లగు
జెట్టిజోదుల బెట్టువఱచి చిఱున వ్వాలయ సాత్యకి సారథితో నిట్లనియె.

క. ఇక్కడఁ గృష్ణుల తేజము
నక్కడఁ బవమాననంద నాదిజనులపే
రుక్కును గెలిపించె మనలఁ
జిక్కక వెడలితిమి శత్రు సేనలచేతన్. 57

వ. ఆని పలికి యర్జునుం డున్నదిక్కునకు రథంబు రయంబునం బఱపం బంచిన
వాఁడును నట్లచేయ విమలాశ్వవేగంబునం జారుభీషణం బగువత్తెరు నీవా
రికి దుర్నిరీక్ష్యం బై నభంబున భానురథంబు సనుచందంబున. 58

-: సుదర్శనుఁ డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-94-6

క. అరుగఁగ సుదర్శనుం డను
ధరణీపతి యడ్డపడియె దర్ప మలర న
య్యిరువురుఁ బెనంగుటయు న
చ్చెరువుం గావించె నచటి సేనలకెల్లన్. 59

వ అట్టియెడ నమ్మహీనాథుండు. 60

క. పలుతునియలు సేయుచుఁ దూ
పులు దనదెసఁ జేరనీక పోర శినివరుం
డలిగి తురగముల సారథి
నిలఁ గూల్చి తదుత్తమాంగ మే డ్తెఱ నఱకెన్. 61

వ. నఱకి నిజసారథిం జూచి 62

క. గురుఁ డనుజలనిధిఁ గడచితి
నొరులు దలంపంగ నాకు నులిగాలున లీ
నరపతుల సరకుగొన నీ
వరదము సననిమ్మ్ నేఁటి యని కలయకుమీ. 63

న. అనవుడు వాఁడు నగుచు నీవిక్రమంబునకు నావెరవు సంగడంబు గాదె సంగరంబున నేమి నేయుదు నెవ్వనిపైఁ దేరు నడపుదు ననిన విని భినివరుండు విచ్చుచేతం జచ్చినకరితురగనరనికాయంబులతిట్టలుసూపి యజ్జాడం దేరు వఱపు మదె గాండీవగుణచండనాదంబు వీతెంచుచున్న యది నేఁడు పాండవమధ్యముం డిచ్చిన ధనుర్విద్యావిలాసంబు మెఱయను బాండుసూనుల కేను జేయుభక్తిస్నేహంబులు నెఱపను వలయు నాకడంక గని కురువిభుం డిరువురుఫల్గును లనుబుద్ధి గలంగునట్లు నేసెద నని పలుకునవసరంబున సద్దెసం గాంభోజయవనసైన్యంబు లతవికడ్డపడం గడంగిన నవ్వీరుండు గుణంబు సారించి యబ్బలంబువలనికిఁ దేరు వఱపించి. 64

క. నానాస్త్రంబులు ముందఱ
వే నిగుడ్ప బడలు వడిన వీరభటులపై
నేనుంగుల గుట్టంబుల
పీనుంగులమీఁదఁ దేరు పెలుచం బఱపెన్. 65

వ. ఇవ్విధంబున వెండియుం గిరాతశకబర్బరపారదయవనప్రముఖ్లేచ్ఛ సేనల రూపడంచి నిమూఁకలు గలఁగం దఱిసి చిత్రవర్మఁబు మైచాయగా నారాచంబులు నఖంబులును విల్లు బలుమొగంబును నైన బెబ్బులివోలెం బోవం బోవ దుర్యోధనదుశ్శాసన చిత్రసేనవివింశతి శకునిదుస్సహాదుర్ధర్షణ క్రథ ప్రభృతిరథినికరంబు రభసంబునం బోకుపోకు మను నెలుంగులతోఁ బిఱిందిదెసం దఱిమినం దత్కలకలంబు విని యతండు సూతునాలోకించి. 66

క. మందగతిఁ జనుము నావెను
కం దగిలెడుసైన్యజలధి గ్రక్కున శోషిం

పం దీవ్రశరార్చుల నం
దంద వడిం బఱపి నగుచు నరుగుద మనినన్. 67

క. అతఁ డట్ల చేయ నబ్బల
మతిరయమున నెయిది పొదవ నరిగి కరిచతు
శ్మతియు హయత్రిశతియు వసు
మతిఁ గూల్చెను శినివరుండు మద మెలరారన్. 68

వ. అంత నిలువక చలంబున నాసేన శ్వైనేయువై శెట్టు గిట్టె నట్టి యెడ. 69

శ. నరతురగద్విరదరథో
త్కరములలో నతనిశరము చాఁకనిరూపుం
బరికించియుఁ గానం ద
త్త్వరితత్వంబునకు వేఱ వర్ణన యేలా. 70

శ. నరుబాహోస్ఫురణమునకు
సరి యగు నెక్కు డగుఁగాని సాత్యకిభుజవి
స్ఫురణం బల్పము గా దని
సురనికురంబంబు పొగడుచుం జూచె నృపా. 71

మ. కురుముఖ్యుండును దోడిశ్వైనికులు నెక్కుల్ దూపు లొక్కుమ్మడిం
గురియం బిన్నటినవ్వుతో నతఁడు తత్కోదండసూతాశ్వకే
తురథంబుల్ వికలత్వముం బొరయఁగా దోర్దర్పదుర్దాంతుఁ డై
వెఱవుం జేయము లావునుం దెలిపె నుర్వీనాథ యాసేనకున్. 72

వ. అప్పుడు 73

క. కదిసి నరేంద్రుఁడు సూతుని
మదమును దురగములయుబ్బు మానిచి నిశిత
ద్రదరముల నతనియంగము
పొదివె శకుని దోడుపడగ భుజబల మలరన్. 74

వ. పొదివిన నొదవినకోపంబు నాటోపంబున. 75

మ. ధరణీనాథ మురాంతకానుజుఁడు గాంధారేశుచాపంబునుం
గురువంశాగ్రణిసూతుకంఠము నతిక్రూరాస్త్రపాతంబునం
గర మాశ్చర్యము గాఁగఁ ద్రుంచినఁ దురం స్తోమ మామేఁదినీ
శ్వరుతే రచ్చటు వాయ నీడ్చికొని పెల్చం బాఱె దుర్వార మై. 76

వ. ఇ ట్లెఱుంగువం బాఱిన. 77

క. తమ్ములు దొరలును నేపటి
యమ్మనుజాధిపునిపజ్ఞ కరుగుటయుఁను సై
న్యమ్ము వెఱచఱచి విచ్చిన
వెమ్మదిఁ దనయరుగుదెస శినిప్రభుఁ డరిగెన్. 78

వ. అనిన విని యాంబికేయుండు పంజయున కి ట్లనియె. 79

క. పులికిఁ బసులు వాటిన్రీయ
వలవుఁ జలము సిగ్గు విడిచి య ట్లొక్కనిమో
ల్తల కోర్వక విఱిగినపు
త్రుల వే మని విందు నేను రోయక యింకన్. 80

క. అనుఁడు నతఁ డవ్విభుని కి
ట్లను నివును నగ్రసుతుఁడు వవినయములు నే
సినఁ బాటిల్లినయాపద
వినికుండఁగ వశమె మీఁదు విను తెలియంగన్. 81

వ. అట్లు గాసి యై కోపించి నీకొడుకు పురికొల్ప నంబష్ఠచేంకణపారదప్ర
ముఖదేశంబులబలంబులు దుశ్శాసనపురస్సరంబుగా రయంబునం జని
పాత్యకిం జుట్టుముట్టిన నాజెట్టిమగండు నిజభుజవిక్రమాటోపంబువకుం
బాటవంబు దలకొల్పిన. 82

మ. విఱిగెం బెక్కురథంబు లొక్క మొగి నశ్వం గూలె శుండాలముల్
దఱు చై రాలెఁ దురంగమావయవసంతానంబు లింతింత లై
కుఱుకుల్ గట్టె భటాంగకంబులు రణక్షోణిం ప్రవాహంబు లై
పఱచెన్ నెత్తురు భూతకోటి విహరింపం ప్రస్తుతింపఁ సురల్. 83

-: దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి పాఱిపోవుట :-

సం. 7-97-29

క. రోషమున దుస్ససేనుఁడు
పాషాణప్రథననిపుణపార్వతికతతిఁ
భీషణముగఁ గవియింప జి
గీషం బొందువుటయుఁ జూడ్కిఁ గెం పారంగన్. 84

క. శినివరుఁ డాజూ లెల్లను
దునియలుగా నేయ మగిడి తొరఁగుచు నవి వై
చినవారిన నొప్పింపఁగ
గనుకని నమ్మ్రొక విచ్చెఁ గారవనాథా. 85

తే. విచ్చుటయు నంటఁ దాఁకి యవ్వీరుఁ డంప
వెల్లిఁ దేల్చిన వెగడంది పెల్లగిల్లి
యధిప దుశ్శాసనుఁడు మొదలైన యోధ
గణములెల్లను ద్రోణువికడకుఁ బఱచె. 86

వ. ఇవ్విధంబునఁ దనచేరువకుం జనినయాదుశ్శాసనునిం గనుంగొని మున్ను
వై నేయు చన్నదెసం బుట్టినయకోలాహలం బాకర్ణించుచున్న యగ్గు
రుం డిట్లనియె. 87

క. ఏమి యువరాజవిభునకు
నేమమె సైంధవుని నేమి నేసె నరుఁడు నీ
వేమిటి కిటీరథిక
స్తోమముతో విఱిగి తెందుఁ జొచ్చెద వింకన్. 88

క. అడుకులు దిన్నట్లగునే
కడుపునఁ గుట్టెత్తినపుడు గడుఁ బఱచితి నాఁ
డొడ లెఱుఁగక పాండుసుతుల
నుడిగి మడుఁగ వలసె నిప్పు డొకసాత్యకిచేన్. 89

వ. భీమార్జునులభారిం బడి యేమి గాఁ గలవాఁడ వని పలికి యలుక వొడి
మిన నంత నిలువక. 90

చ మఱచితె యాసభఁ భువనమాన్యగుణోత్తర యాజ్ఞ సేని నీ
పఱచినపాటుఁ బాండవులఁ బల్కినపల్కులు నాఁటి క్రొవ్వు నే
డ్తెఱయును నెందుఁ బోయె రణధీరుల వారల నల్గఁజేసి నీ
గ్గఱి తుది నిట్టు లైతి తగు నక్కట తియ్యన గావె ప్రాణముల్. 91

ఆ బ్రదుకఁ దలఁచి తేనిఁ బాండునందనులకు
నింక నైనఁ బుడమి యిచ్చు నట్లు
గాఁక నన్నతోడఁ గార్యంబుఁ జెప్పు మ
వ్వెడఁగు భీష్మబుద్ధి వినక చెడియె. 92

వ. ఇట్లు సేయఁ జాల వైతేని. 93

క. ఎట వోవవచ్చు నిను ముం
దట నిడుకొని పోర నున్నతగురాజుల నె
క్కట దోలెడి సాత్యకి నీ
వట దఱుముదు గాక యొదుఁగ నగునే నీకున్. 94

క. అనుటయు నతండు వినయును
వినిచెవులు సేసి మగుడ విక్రమమునకున్
గొనకొని యేమియుఁ బలుకక
చనియె నినిప్రవరుపజ్ఞ సమరంబునకున్. 95

వ. తదనంతరంబ యాచార్యుం డవార్యదోర్వీర్యంబు మెరయం దటిమి
మెఱుంగు వాలమ్ములవేఁడిమి సూపిన 96

శా. పాఁడుఙ్మావరసూనుసైన్యములు దర్పం బేదుడుఁ వీరకే
తుం డుగ్రంబునఁ దాఁకి యగ్గురుని సూతుఁ నొంచి యేనమ్ము లు
ద్దండుం డై తను వాడ నేయుటయు నాతం డల్గి దీప్తోజ్జ్వల
చ్చండాస్త్రంబునఁ గూల్చె నాద్రుపదసంజాతున్ మహోదగ్రతన్. 97

వ. ఇట్లు వీరకేతుండు వడినం గినిసి యతని యన్నలుం దమ్ములు నగు చిత్ర కేతుండును సుధన్వుండును జిత్రవర్మయుఁ జిత్రరథుండును ద్రోణుర థంబు బాణమయంబు సేసిన నతండు. 98

క. వారలరథ్యంబులఁ ద
త్సారథులం బొడ వడంచి ధరఁ దొరఁగించెఁ
వారిశిరంబులు పువ్వు ల
వారణమెయి డుల్చుగంధవహుఁడుం బోలెన్. 99

వ. అప్పు డాలోకించి ధృష్టద్యుమ్నుఁడు గెంజాయ రంజిల్లుకన్నులం గన్ని రొలుకం గవిసి కుంభసంభవునురంబునం గ్రూరవారాచంబులు సొనిపిన మనమూఁకలు హాహాకారంబు లెసఁగ నతండు మూర్ఛిల్లిన నప్పాంచాల వరుండు. 100

తే. పలకయును వాలునుం గొని యలసుజవము
మెఱయ నేలకు లంఘించి మెఱుఁగు మెఱచి
నట్లు సని తల గోయుట కప్పళించి
యొగిరె నగ్గురుతేరిపై కేపు మెఱయ. 101

వ. అంతటం దెలిసి యాచార్యుండు ధైర్యధురంధరుం డై యెదురు గదియం బడి నప్పటికి సాధనంబు లగు జేనకొలందితుపుల నతని నొస్పించినం గడుఁ దరులు గఱచిన వెగడుపడునట్లు మొగతిరిగి యాఁదుపదనందమండు నిజ ప్యోదనంబునకు వచ్చి విల్లు గొని పెల్లేసిన. 102

క. గురుఁ డతనిసూతుఁ దునుముడుఁ
దురగములు రథంబు ననికిఁ దొలఁగఁ దిగువ వా
ధరణీసురో తముఁడు బం
ధురపాండవసైన్యసమితిఁ దోలెం బెలుచన్. 103

క. కలశజునితెంపుఁ బెంపుమ
బలిమియునుం జూచి యపుడు పాండున్నృపతనూ
జులదెస సైనికు లెవ్వరు
నలవు మెఱసి కడఁగఁ జాల రైరి నరేంద్రా. 104

వ. అట్టియెడ. 105

ఆ. అవ్విధమునఁ బల్కి యాచార్యుఁ డట పుచ్చ
నరిగి దుస్సహేనుఁ డాశినిప్ర
వీరుఁ డాఁకుటయును గౌరవపతి ద్రిగ
ర్తనిబలంబుఁ బనిచెఁ దోడు వడఁగ. 106

వ. ఆసంశప్తకులలో దండిమగలు మూఁడువేలరథంబులవారు బెట్టు గిట్టిన నావృష్ణివీరుండు పంచశతముఖ్యరథికులం బంచత్వంబు నొందించి పెఱ చతురంగబలంబుల నెత్తుట జొత్తిల్లం జేసిన నాత్రిగర్తసైన్యంబు సైన్యంబు నొంది ద్రోణుదెసకుం బఱచెం బఱచినం బోవక యుజరాజు సైనేయుతోడ నానానిశితశరంబుల దురంబు సేయ నతఁడు.

-: దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడుట :

సం. 7-49-23

క. ధనువు దునిమి నవ్విన నీ
తనయుఁడు పటుశక్తి వైచెఁ దలఁకక యది ప
ల్తునియలుగఁ జేసె సాత్యకి
విను మాతం డతని నొండు విలు గొని నొంచెన్. 108

ఆ. అలిగి కృష్ణుతమ్ముఁ డతనిచాపంబును
సూతుఁ దురగములను గేతనంబు
దునిమి సొగయ సేసియును భీమసేనుప్ర
తిజ్ఞ దలఁచి చంపఁ దెగక చనియె. 109

వ. అట ధర్మజభీమనకులసహదేవులు సాత్యకిసేనం దటీయం జొచ్చుట యెటింగి సైన్యంబులం బురికొల్పికొని ధృష్టద్యుమ్నాదియోధుల మున్ని డికొని తటీమిన మనవారును మార్కొని పెనంగి రాశైనేయుండును నీసేన బడలు వడఁజేయుచు మున్నిటం బెనుఁజోఱు దటీసి పోవు తెఱం గునం బోవుచుండె నంత నక్కడఁ గవ్వడియును యుగాంతకాలరుద్రుని కైవడి రౌద్రరసమయమూర్తి యై తనమనుము మొనల బారిసమరు

చుండె మోహరంబు మొగంబున గురుండును గౌంతేయబలంబులం బొరి
గొనుచుండె నివ్విధంబున నమ్మువ్వురచేతను బ్రజాక్షయం బగుచుండం
గురుపతి భారద్వాజు నాజియరసి పోవవచ్చి యచ్చటం బాండవసై ని
కులసంరంభంబుఁ జూచి యేచి యొక్కరుండును దలకడచి యమ్మొన
వనజవనంబు సొచ్చువారణంబును బోలెఁ దజీయం బొచ్చి భీమసేనుం
బదిబాణంబులను నకులసహదేవద్రుపదవిరాటద్రౌపదేయుల సాయకత్ర
యంబులను గేకయు లేవురను శరద్వయంబులను ధృష్టద్యుమ్ముని నిరువ
దింటను శిఖండిని మూఁటను ధర్మనందనుని సైదుదూపులను నేసి మఱియు
ననేకనరతురగద్విరదరథనికరంబులం బటుప్రదరశతంబుల నొప్పించె
నప్పుడు. 110

తే. అతనిచాపంబుఁ గుంతీసుతాగ్రజుండు
నఱకఁ బెఱవారు వొదివిన నుఱక వారి
వెల్లఁ గుంభజుఁ డమ్ములవెల్లఁ దేల్చి
యురవడించి యాసైన్యంబు ను బృడంచె. 111

వ. కౌరవపతియు మగిడి యాసైంధవుకడకుం జనియుఁ దదనంతరంబ
కేకయమహీనాథుండు మార్కొని. 112

క. గురుఁ డెన్నిశరము లేసిన
వెరపున నన్నింటి నన్నివిశిఖంబులఁ దా
మరలిచి బ్రహ్మాస్త్రపరి
స్ఫురణము సూపినఁ దదస్త్రమునన యడంచెన్. 113

క. మఱియు నతనిమెయి బాణము
లఱువది గిఱిగొలుప నాబృహత్క్షత్రుం డే
డ్తెఱ సూతు నొంప నాతం
డఱిముఱి నారాచతతుల నవ్విభుఁ బొదివెన్. 114

తే. చిక్కువడఁ జేసి చనుమఱి యొక్కదొడ్డ
నారసమ్మున బిట్టేయ నరవరుండు

ద్రెచ్చి శిఖపాలతనయుండు ధృష్ట కేతుఁ
డమ్మహావీరుపై వీఁక నడరి యపుడు. 115

క. పెనుమంట నుఱుకు శలభం
బునుబోలెం గవిసి కోలుపులిఁ గోలన్ ద్రవే
సినమాడ్కి నేసె నఱువది
సనిశితబాణముల నశ్వసూతయుతముగన్. 116

తే. బాణఘట్టనఁ గటగటఁ బడి గురుండు
విల్లు ద్రుంచిన నొండొకవింట నొంచె
నాతఁ డక్కుంభసంభవుఁ డతని విరథుఁ
జేసి యావిలు దునిమినఁ జేవ సెడక. 117

క. గద వైచిన నది ద్రోణుని
ప్రదరంబుల నడఁగఁ దోమరము శక్తి యు బె
ట్టిదముగ నతఁ డడరించిన
మదమున నయ్యోధవరుఁడు మడియించె నెడన్. 118

వ. ఇట్లు విగతసాధనుం జేసి. 119

క. ఆలోచన మెఱుఁగారెడు
వాలికనారసము చేదివరుహృదయమునం
గీలించినఁ బొడ వెగయుచు
నేలం బడి తన్నికొని చనియె జముకడకున్. 120

క. కని యాతనికొడుకు కడలుం
గనలుం బిరికొనఁగఁ దన్ను గవిసినఁ బొదివెన్
ధనురాచార్యుఁడు శీఘ్రుం
బున బెబ్బులికొదమ లేడిఁ బొదివినమాడ్కిన్. 121

తే. పొదివి యవలీల నాతనిఁ బొలియఁ జేయఁ
సమదగతి మాఱుకొని జరాసంధతనయుఁ

డస్త్రగురు నొంచుటయు నతఁ డల్గి యతని
గూల్చెఁ దత్సైనికులు గనుంగొనుచు నుండ. 122

వ. ఆట్టియెడ వడముడి ధృష్టద్యుమ్నుండు విన నవ్విప్రవరుం డప్రతిహత తపస్సిద్ధుండు గాకేమి చూపులన దహించునట్ల తూపులవేఁడిమిం బగలు రూపడంచుచున్నవాఁ డనిన నాద్రుపదనందనుం డతని మార్కొనం గడం గునెడ నాతనిం దలకడచి. 123

ఆ. క్షత్త్రివర్మ గురునిచాపంబు ద్రుంచిన
వేఱ యొక్కదొడ్డవిల్లు రయము
మెఱయఁ గొని యతండు మెఱుఁగులు గిటికొను
నారసమున వానినామ మడఁచె. 124

ఉ. అప్పుడు చేకితానుఁడు శతాశుగముల్ గురుమేనఁ గ్రుచ్చి తే
రొప్పఱ సూతు నొంచి తురగోద్ధతి మాన్ప నతండు గన్నులన్
నిప్పులు రాలఁ దదృభుజము నిష్ఠురబాణహతంబు నేసి వే
కప్పె శరాళి సూతుఁడు దెగన్ హరు లోటఱి గ్రేళ్లు వాఱఁగన్. 125

వ. ఇట్లు విరథుం డై చేకితానుం డోటమి కోర్చి యమ్మొయిన తొలంగె
ని త్తెఱంగున. 126

క. వెక్కుండ్రుదొరలు దనవే
రుక్కున రూపఱఁగ ద్రోణుఁ డుద్ధతిఁ దోడ్తో
నెక్కుఁగ నితఁడు కుమారుం
డొక్కొ యనఁగ ముదుకఁ డయ్యు నుగ్రత మెఱసెన్. 127

వ. అసమయంబునం బాంచాలపతి యాబ్రాహ్మణుండు వృషభంబులుంబోని భూపాలుర నెల్లను సృగాలంబుల కాహారంబు సేయుచున్నవాఁడు వారింపవలదే యని కడంగి మొనలుం బురికొలిపికొనుచు నక్కజం బగు కయ్యంబు సేయుచుండం బాండవాగ్రజుం డాత్మగతంబున. 128

-: ధర్మరాజు భీముని నర్జునునకుఁ దోడ్పడఁ బుమ్మనుట :-

సం. 7-102-4

ఉ. అర్జునుఁ డొంటి వోయె నని యక్కడఁ బుచ్చితి బాహుసారవి
స్ఫూర్జితు సాత్యకిం బెలుచఁ బోవుటయుం గనుఁగొంటి నిద్దఱున్
దుర్జయశత్రుసైన్యముల దొందడి నేమయిరొక్కొ విక్రమా
వర్జితవైరి భీముఁడును వారికిఁ దోడుగ నేఁగు నెట్లొకో. 129

క. తమ్మునిఁ దలంచి కృష్ణుని
తమ్ముఁ బనిచె నాతనిం బదంపడి దనచి
త్తమ్మునఁ దలఁపఁడ ధర్మజుఁ
డెమ్మెయివాఁ డొక్కొ నారె యీయున్నజనుల్. 130

తే. పెక్కుచోటుల నెఱిఁగిన యుక్కులావుఁ
గలుగునీతనిఁ బనుచుట కలుక నేల
యితఁడు గలయ నయ్యురువుర కెలమివచ్చుఁ
బనుతు నే నటు శోకంబు వాయవలయు. 131

వ. అని బహువిధంబుల విచారించి నిశ్చయించి. 132

ఆ. భీముఁ జేర నరిగి భీభత్సు నీతమ్ము
నని యెలుంగు గళమునందుఁ దగుల
నశ్రు లొలుక మాట యట సెప్పలేఁ డతఁ
డార్తి సూచి యిట్టు లనియె నతఁడు. 133

క. ఏము గలంగినయప్పుడు
నీమహిమయ మమ్ముఁ దేర్చు నీకును గలఁగన్
భూమిశ తగునె యివ్విధ
మేమిటఁ జాటిల్లెఁ బనుపు మేపని కైనన్. 134

చ. అనవుడు నాతఁ డిట్లనియె నక్కడ నప్పుడు పాంచజన్యని
స్వనము వినంగ నైన నట సాత్యకిఁ బుచ్చితి నేమి పుట్టెనో
యనువెత నిప్పు డద్దెస భయంబు దిగంబడ నీవు వోయి పా
ర్థునిఁ గని సింహనాదమున రోదసి నింపుము మాకు నింపుగన్. 135

క. నీతమ్ముఁగుఱి రూపసి
నీతివిదుఁడు సకలగుణనిధి మద్భక్తుం
డాతని కెడ రగునో యను
చేతోగతి పల్లటిల్లఁ జేయదె తాల్మిన్. 136

ఆ. అనిన భీముఁ డిట్టు లనియెఁ దద్రథము ర
థ్యముల సారథిని శరాసనంబు
నెఱుఁగు డతనికొలఁది యెఱిఁగినయదియ నీ
కేల వగవ నిపుడ యేను బోదు. 137

వ. దేవరయాజ్ఞఁ దల నిడికొని చని యాకృష్ణులఁ గృష్ణానుజునిం గలసి యిక్కడ కెఱుక సేయుదు నని పలికి పాంచాలనందనుం గనుంగొని కుంభసంభవుబలిమియు నతని ప్రతిజ్ఞ తెఱంగును నెఱుంగును వేమఱు కుండుము నాకుం బోక గర్జంబు గాదు గా కున్న నేలివవానియానతి నడపవలయు ననవుడు నతండు.

క. వినుము భవత్సేనాపతి
తనువునఁ ప్రాణములు గలుగ ధర్మజుఁ దెసకుం
జనుదెంచువాఁడె ద్రోణుం
డనుమానము దక్కి యరుగు మర్జునుకడకున్. 139

వ. అనిన ధృష్టద్యుమ్ను పలుకుల కూఱడిల్లి యనిలతనయుం డన్న చరణం బులకుం ప్రణతుం డై యాలింగనంబును నాశీర్వాదంబునుం బడసియున్న యప్పుడు శారిశంఖవిరావంబు వినెంచిన నవ్విభుం డవ్వీరున కిట్లనియె.

క. విను పాంచజన్యపటుని
స్వన మదె యిది మఱఁది యెడరు సైరింపక కృ
ష్ణునిరణము సేయురభసం
బని తలఁచెద నెద్దు మెద్దు మధికరయమునన్. 141

వ. అనవుడు సవిశేషకల్పితం బగురథంబు రవంబును దూర్యనినదంబును దవ సింహానాదంబునుం జెలంగ విశోకునిసారథ్యసామర్థ్యంబున రథ్యంబులు నెఱయ మెఱయం గదలి గొనయంబు సారించి కురుబలంబు నవలోకించుచు

నడరు నవ్వడముడిం దలపడి నీకొడుకులు దుశ్శలచిత్రసేనకుండభేదివివిం
శతిదుర్ముఖదుస్సహులును వికర్ణశలవిందానువింద సుముఖదీర్ఘ బాహు
సుదర్శనబృందారకులును సుహస్తసుషేణదీర్ఘలోచనాభయరౌద్రకర్మ
సుశర్మదుర్విమోచనులును వివిధవిశిఖంబులు వరగించుటయు లేల్లగమిం
జూచి పొంగుసింగంబుచందంబునం జెలంగి యాశరంబులు వారించుచు
వారిం గదిసి బృందారకుం దెగఁ జూచి యభయరౌద్రకర్మదుర్విమోచను
లనుమువ్వుర మూఁడువెడందదూపులం దునిమిన. 142

క. చలమునఁ బోవక వెనఁగిన
నల వేర్పడ నతఁడు విందు ననువిందసుశ
ర్ములఁ జంపి సుదర్శను బె
ట్టిలపైఁ బడి యపుడు సావ నేసె నరేంద్రా. 143

క. వెఱవారు వెఱచి నలుగడఁ
బఱచిన వాయుసుతుఁ డార్చి పఱవె రథం బా
తెఱపిన యరుగుట గని గురుఁ
డుఱక యతనిఁ దాఁకి కవ్వె నుగ్రాస్త్రములన్. 144

వ. ఇట్లు నిలువరించిన నిటలంబున నారాచంబు నాఁటించి యక్కుంభసంభ
వుండు దనమనంబున వీఁడు విల్వచ్చునట్ల న న్ననుసరింపఁ గలవాఁ డని
తలంచి యప్పవనతనయు నుద్దేశించి. 145

క. నను గెలిచి కాక నీ కి
మ్మొన సొరఁగా నెట్లువచ్చు మును నీతమ్ముం
డనుమతుఁ డై కాదే చొరఁ
గనియె ననుడు నతఁడు గన్నుఁగవఁ గెంపారన్. 146

క. వరుఁ డొకరథికుని యనుమతిఁ
జొరఁ దలఁచునె మనుజసేన సురబల మైనం
దెరలిచికొని విచ్చలవిడి
నరుగుం దనవలయునెడకు నది యట్లుండెన్. 147

చ. ప్రియములు వల్క ని న్ననుసరింపఁగఁ బార్థుఁడు గాఁడు సుమ్ము దు
ర్జయభుజశక్తి నిర్మథితశత్రుఁడు భీముఁడు గాని నీవు దం
డ్రియు గురుఁడుం బ్రియుండు నని ప్రీతి యొనర్చెదఁ బూని వైరికిన్
జయ మొనరింతు గాక యని సైఁతునె దర్పము సూప కుందునే. 148

వ. అని పలికి. 149

మ. గద సారించి చెలంగి వైచిన భుజాగర్వంబు సాలించి య
మ్మొదుగం డుర్వికి దాఁటి పోయె నది రక్కుల్ మింటఁ బర్వంగ బె
ట్టిద మై బ్రోయుచు వచ్చి బల్పిడుగు మాడ్కిం దాఁకుడున్ గుఱ్ఱముల్
సదిసెఁ సారథి బ్రమ్మగ్గెఁ దేరు వొలిసెఁ సైన్యంబు భీతిల్లఁగన్. 150

వ. అప్పు డమ్మేటిమగండు. 151

క. మనమూఁక దటిసి యుద్ధతిఁ
జనఁ జన నీనందనులు వెసం దాఁకియు ను
బ్బినయతనివీఁక కోర్వక
కనుకని సిగ్గు నెడి పాఱఁగా గురుఁ డంతన్. 152

క. ఒండొకతే రెక్కి సము
ద్దండతఁ జని భీమసేనుఁ దాఁకి శరము లొం
డొండ నిగిడించి నొంచిన
గం డడఁగక యతఁడు కనలు గదిరినమదితోన్. 153

చ. అరదము డిగ్గి యప్పటుశరావళి కోర్చి మొగంబు వాంచి స
త్వరుఁ డయి వాన పైఁ గురియ వంచినమస్తక మొప్పఁ బోవుసుం
దరవృషభంబు లీలఁ జని దర్ప మెలర్పఁగ నొక్కచే నొగల్
వెరవునఁ బట్టి తేరు బ్రజ విస్మయ మందఁగ వీచి వైచినన్. 154

-: భీముఁడు ద్రోణాదిరథికుల నతిక్రమించి యర్జునుఁ జేరఁబోవుట :-

సం. 7-102-88

ఆ. నుగ్గునూచ మైన నగ్గురుఁ డొండొక
యరద మెక్కి యల్ల నరిగె నేన

మొగమునకు రయంబు మిగుల విశోకుఁడు
దేర భీముఁ డెక్కెఁ దేరు ప్రీతి. 155

వ. ఇవ్విధంబున ధనురాచార్యు బెట్టు వఱచి బిట్టు సనునాజెట్టిబిరుదున కెదు
ర్పం జాలక భోజబలంబును గాంభోజానీకంబును యవనాదిమ్లేచ్ఛసైన్యం
బులును బసులు పులికిం బాఱు తెఱంగునం గలంగి పఱచె నట్లప్రతి
హతగతిం బోయి సాత్యకిసమరోల్లాసంబు గనుంగొనుచు నట కడచి
యవ్వడముడి దివ్యరథంబు మెఱయఁ గౌరవ్యయోధులతోడం బెనంగు
సవ్యసాచిం జూచి సింహనాదంబు సేసిన నతనిం గనుంగొని ప్రియంబున
నయ్యర్జునుండుమ హరియును గర్జారవంబుల గగనంబు నినిచి రమ్మహా
రవంబు లాకర్ణించి యుధిష్ఠిరుండు భీమసంజ్ఞాపనంబునకు సంతుష్టాంత
రంగుం డై తనలోనన యతని నగ్గించి యన్నరనారాయణుల యెలుం
గులు వినం గనుటకుం బొంగుచు నప్పార్థుండు దనప్రతిజ్ఞ నెఱపి వచ్చి
తన్నుం గాఁగలించికొనుటం గోరుచుం గౌరవపతి యిమ్మొయిం దమ్ములు
బంధులుం దెగం బొలియుట దెలిసి యయినను దీరునకుం జొచ్చి యున్న
వారి నైనం గాంచికొనునొకో యని యూహించుచుఁ గయ్యంబు
సేయుచుండె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 156

అ. ఇట్లు సింహనాద మిచ్చిన భీముని
మార్కొనంగ మగఁడు మనబలమునఁ
గలిగెనే మదాత్మజులఁ గాల్పఁ బుట్టిన
చిచ్చు వాఁడు వానిఁ జెనయు టరిది. 157

చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మనుజేంద్రున కప్డు కర్ణుఁ డ
య్యనిలతనూజు మార్కొని రయంబున వింశతిసాయకంబు లే
సిన నతఁ డేడుతొమ్మిదులు చెచ్చెర నేసి సిడం బొంకట నే
పునఁ గుదియించె నారథికపుంగవు లట్లు దొడంగి యుద్ధతిన్. 158

వ. చెనంగునెడ భీమసేనుండు 159

క. సూతసుతువిల్లు ద్రుంచిన
నాతఁడు బలువింట నొంచె నతని వెస మరు

త్సాతి యనియుఁ ద్రుంచుచుఁ ద
త్సాతునిఁ దురగములఁ ద్రుంచె దుర్దమలీలన్. 160

ఆ. విరథుఁ డై యతండు వృషసేనురథ మెక్కఁ
బాఱుటయును గలఁగఁ బాఱె సేన
లట్టి యెడ న్మపాలుఁ డాచార్యపాలికిఁ
జనియెఁ దేరు దోలికొని రయమున. 161

-: దుర్యోధనుఁడు ద్రోణుని దూఱినాడుట :-

సం. 7-105-1

వ. చని యడిచిపాటు గదుర నతనితో ని ట్లనియె. 162

క. వరుఁడును సాత్యకియు వృకో
దరుఁడును మనసేనఁ గలఁచెదరు సైంధవుఁ జే
రిరి నీకుఁ దగునె వరునిం
జొరనిచ్చితయేని వారిఁ జొర నీ నన్నన్. 163

క. సమరంబున నీ వోడుట
సముద్ర మింకుట జయించె సాత్యకి గురుఁ గ
య్యమున వని యెసఁగుజనవా
దము మేలుగఁ దలఁచితొక్కొ ధనురాచార్యా. 164

క. ఈభంగి నీ వడంగుట
మాభాగ్యము గాక యింక మాటలు వల దీ
క్షోభం బెట్టు లుడుగుఁ జెపు
మా భవదీయులశౌర్యమతులకుఁ దగఁగన్. 165

చ. అనవుడు నాతఁ డిట్టు లను నక్కడ నిక్కడ నొక్కరూపునన్
మనమొన సైనయీయెడరు మాన్పఁగ నోపినయంత మాన్పెద
న్వినుము విశిష్టకార్య మవనీవర సైంధవుఁ గాచికోల య
ర్జునునకు నీకుమం గలిగె జూదము నేఁ డధికంపుటొడ్డుగన్. 166

క. మును శకుని బుద్ధిమై గెలి
చినయది యస్థిరపుగెలుపు సెడ కీజూదం
బున వెడలఁజాటు సూవే
మనవెరవును లావుకలిమి మనుజాధీశా. 167

వ. కావున నీవు సుస్థిరోత్సాహుండ వై సాహాయ్యంబునకు వచ్చిన కర్ణాదులం గొని కవ్వడిమొదలగు నమ్మువ్వురకుం జాలి సింధురాజరక్షణంబు నిర్వహింపు మేను సేనాముఖంబున నిలిచి తక్కినయందఱు నిలువరించుట మేలు నీతో వచ్చుట కర్జంబు గాదు పొ మ్మనుటయు నతండు మరలి తన్నుం దాన పురికొలిపికొనుచు నట సనియె నప్పుడు యుధామన్యుండు నుత్తమౌజుండును మున్ను కృతవర్మచేత నివారితు లై నరుని తోడి నఱుమం జనక కెలని కుటికి యటిముటి మనమొన దెరల్చికొని బయలికి వెడలి కపిధ్వజగాండీవగుణరావంబులకతంబున నితనియున్న యెడ యుపలక్షించి తిరిగివచ్చి బలుపున మనబలంబు వాయఁ బాసికొని చొచ్చి వివ్వచ్చుం జేరవచ్చుచున్నం గని యక్కురువిభుండు వారల వారింపం గడంగిన. 168

క. ఆయిరువురతో నజ్జన
నాయకునకు నయ్యె దారుణం బగురణ మం
దాయతనృపచాపము రో
షాయత్తత నుత్తమౌజుఁ డార్చుచుఁ దునిమెన్. 169

తే. తునిమి తోడన యుర మాడ సునిశితాస్త్ర
చయము నిగిడింప రా జొండుచాప మెత్తి
యతనిహయముల సారథి నవనిఁ గూల్చె
వాతఁ డరిగె యుధామన్యునరదమునకు 170

క. అరిగి తురగముల సూతుం
బొరిగొన విరథుఁ డయి నృపతి పొలి వోవక యు
ద్ధురగతి గద గొని చని త
త్తురగంబుల సారథిని జిదుర్పలు సేసెన్. 171

తే. రథము డిగ్గి తొలంగి రారథికు లమ్మ
హీళుఁ డేతెంచి యెక్కి మద్రేశుతేరు
వారు నీయోధు లిరువుర ఖారిసమరి
యారథము లెక్కి యర్జునుఁ జేరఁ జనిరి. 172

వ. అనుటయు నాంబికేయుండు సంజయున కిట్లను మనవా రెల ం గరుండు
గొంతేయుల గెలుచు నని యాసపడుదు రాధర్మతనయుం డాతనియాటో
పంబు దలంచి రేలెల్లను గన్ను మూయండు. 173

ఆ. అట్టి జెట్టి యనిలుపట్టిచే విరథుఁ డై
పోయి పోయి నట్లు పోయెఁ గాని
మరలి కయ్యమునకుఁ జొరఁ డెట్టు లాతని
తెఱఁగు సెప్పు నాకుఁ దేటపడఁగ. 174

చ. అనవుడు నాతఁ డిట్టు లను నన్నరనాథున కట్లు సూతనం
దనుఁ బొరివుచ్చి భీముఁడు మదంబున నర్జునుదిక్కు వోవఁగా
గని యతఁ డాయితం బయి తగం దనపే రెలుఁగెత్తి పిల్చె నా
ధ్వని విని యావృకోదరుఁ డుదగ్రగతిన్ మరలెన్ మహీశ్వరా. 175

వ. అట్లు దార్కొని యక్కప్రతాపు లగునయ్యిరువురు నొండొరువుల శరం
బులు దూలించుచుఁ దురంగంబులయంగంబులం దూపులఁ గీలించుచు సార
థుల బెట్టు వఱుచుచుఁ జాపంబులు విఱుచుచు మైమఱువు లఱువుళ్లు
సేయుచు మేనులు నెత్తుట జొత్తిల్ల జేయుచు నొండొరులకు వేఁడిమి
సూపి యేపునం బెనంగునెడ నయ్యనిలతనయుండు. 176

క. విలు దుమురు సేసి గుఱం
బుల సూతునిఁ బిలుకుమార్చి భుజగనిభశరం
బులఁ జేడ్పఱిచిన సిగ్గఱి
కలఁగి పఱచి యొండురథముఁ గర్ణుం డెక్కెన్. 177

క. అన విని ధృతరాష్ట్రుం డి
ట్లను నమ్మినబంటు పిఱికి పై యిటు పఱవం

గని మందబుద్ధి దుర్యో
ధనుఁ డే మని తలఁచె నొక్కొ తనచిత్తమునన్. 178

వ. అది యట్లుండె నాకర్ణనిబింకంబు పిదప నెట్లయ్యె ననవుడు సంజయుం
డతని కిట్లనియె. 179

తే. ఆననంబునఁ గ్రోధమహానలంబు
భీషణముగ రాధేయుండు భీముదెసకు
మరలి యురవడిఁ గవియ నయ్యిరువురకు ము
హోద్భుతం బగుసంగ్రామ మయ్యె నధిప. 180

క. బలుడేగలకైవడి బె
బ్బులుల పగిది మత్తకరులపోలిక దర్పో
జ్జ్వలసింహంబులచాడ్పున
నలవుఁ జలము మెఱయఁ బెనఁగి రారథికవరుల్. 181

క. పెనఁగునెడం గర్ణునిది
క్కునఁ జతురంగములు బెట్టుగోల్తల నాభి
మునిమీఁదఁ గవిసి మంత్రిం
చినయట్టులు గూలె నతనిచేతిబలువునన్. 182

వ. అనపుడు నాంబికేయుండు. 183

క. తొడరెడుకోలఁదియె వానికి
వడముడిభుజవిక్రమంబు వారల మన మె
ప్పుడు వినమొ కర్ణు వినమో
యడిబీరపుఁ దులువ గెలుచునటె పాండవులన్. 184

ఉ. సూతసుతుండు పాండునృపసూనులఁ బోర జయించు నంచు గ
ర్వాతిశయంబునన్ మనమదాంధుఁడు కృష్ణుఁ దృణీకరించి సం
ప్రీతిగ సంధి సేయఁడ యపేతకళంకులు వారు వారి కే
లా తగ వేది దైవము దలంచు రణంబునఁ జేటు సంజయా. 185

వ. తానును తమ్ములుం జెడుదు రింతియ కాక యొండు గలదే యది య
ట్లుండె భండనంబు తెఱంగు సెప్పు మనిన నమ్మనుజపతికి నాసూతసం
భవుం డి ట్లనియె. 186

చ. సమసినసేనఁ జూచి రభసంబునఁ గర్ణుఁడు భీముఁ గిట్టి ద
ర్పము సిగురొ త్త ముప్పదిశరంబుల నొంచినఁ గెంపుసొంపు వ
క్త్రమునకు నొప్పు సేయఁగ నతంచు వెసన్ విలు ద్రుంచి సూతుప్రా
ణముఁ గొనినం జలం బెదఁ బెనంగొన వాహనచోదకుండు నై. 187

వ. కర్ణుండు శ క్తి వై చిన. 188

క. ఎనిమిదితునియలుగా నది
దునిమి మరున్నందనుండు తొమ్మిదిశరముల్
తను వాడ నేయ బలువిలు
గొని యన్నియ కర్ణుఁ డేసెఁ గ్రూరాస్త్రంబుల్. 189

క. వాని నెడ నటికి యప్పవ
మానతనూభవుఁడు నిశితమార్గణములు పై
పై నిగిడింపఁగ రాధా
సూనుండును సాయకముల సోనలు గురిసెన్. 190

క. చెలఁగుపటుసింహనాదం
బులు ఱంకెలు గాఁగ వారు పొలిచిరి వృషభం
బులక్రియ నొండొరులకు మా
ర్మలయుచుఁ దాకుచు నుదాత్తరభసోజ్జ్వలు లై. 191

ఉ. అత్తఱిఁ గర్ణువిల్లును హయంబులు నుగ్గుగఁ జేసి నెత్తుటన్
జొ త్తిల మేన బాణములు సొన్పి మరుత్సుతుఁ డార్చె నార్చినం
బి త్తము దల్లడిల్లఁ గురుసింహుఁడు దుర్జయుఁ బన్న నాతఁ డ
త్యు త్తమసాహసప్రకటితోద్ధతి నాజిగఁ జెట్టిఁ దాఁకినన్. 192

తే. బలము లచ్చెరు వంద నట్లలవు మెఱయ
నీసుతుఁ డనిలసుతుఁ దాఁకి నిశితసాయ

కముల నొప్పించి రథతురంగముల నొంచి
సూతు నోనేయఁ గ్రోధవిస్ఫూర్తి నతఁడు. 193

క. తురగములతలలు సూతుని
శిరము నతనిమస్తకంబు శితశరషట్క
స్ఫురణమున ధరణిమీఁదం
దొరఁగించెం గర్ణుఁ డేడ్పుతోఁ గనుఁగొనఁగన్. 194

వ. ఆలోవన సూతసూనుండు రథంబు సన్నద్ధంబు సేసికొనినవాఁ డగుట
నప్పాండుతనయుం దలఁడియె నమ్మేటిమగలు కోపంబులు నాటోపంబులు
బలంబులుఁ జలంబులు శౌర్యంబులు ధైర్యంబులు మెఱయు తెఱంగునం
బెనంగి రట్టియెడ. 195

మ. ఖరనారాచము భీముపఱుమున నాకర్ణుండు శాహాబలా
భరణుం డై నిగిడింప నుచ్చి చని భూభాగంబు నాఁటంగ వా
తురతం బొంద కతండు విష్ణురగదం ద్రుంచెం దురంగంబులన్
ధరణిం గూల్చె ధనుర్విలాస మలరం దత్సూతునిం గేతువున్. 196

మ. విరథుం డయ్యును రాధనందనుఁడు దోర్వీర్యం బవార్యంబుగా
శరజాలంబుల భీముఁ గప్పుట మహాశ్చర్యంబు గావించె భూ
వరుఁ డంతం దనతమ్ము నారథికుఁ గావం బంచె నాదుర్ముఖుం
డు రయం బారఁగఁ జాఁకె భీమునకు నాటోపంబు దీపింపఁగన్. 197

క. అయ్యంగరాజుతోడం
గయ్యము సేయుచును దుర్ముఖప్రాణంబుల్
సయ్యనఁ దొమ్మిదియమ్ముల
గ్రుయ్యక డయ్యక యతండు గొనియె నశేంద్రా. 198

వ. ఇట్లు భవదాత్మజుండు వడుటయు. 199

ఉ. ఆతనిఁ జూచి కన్నుఁగవ నశ్రులు గ్రమ్మఁగ సూతసూతి శో
కాతురుఁ డై తదీయరథ మల్లన యొక్కఁగ భీమసేనుఁ డు

ద్యోతిత హేమభూషిత చతుర్దశమార్గణవిద్ధుఁ జేయుఁడు
న్యాతశరంబు లన్ని వెస నాఁచె నతండును దద్భుజంబులన్. 200

వ. దానం గనలి యనిలతనయుండు. 201

ఆ. వాఁడినారసములు మూఁడు కర్ణునిఱొమ్మ్ము
గాఁడ నేయ నాన గడచి నొవ్వు
భయముఁ గదురఁ జేయ రయమున నరదంబు
దోలికొని యతండు దొలఁగఁ బాఱె. 202

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 203

క. వినుఁ పౌరుషము నిరర్థక
మనుమానము లేదు దైవ మధికంబు మరు
త్తనయునిచే నారాధా
తనయుం డిట్లగుట నెవ్విధంబునఁ దలఁపన్. 204

క. అట్టన నేల మహాబలు
పట్ట సురభచరదనుజపన్నగులును మా
ర్వెట్ట తనినఁ గర్ణాదుల
క్కెట్టు నిలువవచ్చు వాని యెదురం దిర మై. 205

క. పాండవుల గెలుచు నాజి ని
తం డని యగ్గించు సూతతనయుని మత్పు
త్రుం డతఁడు భీమునేపున
గం డడఁగినఁ జూచి మనసు గందక యున్నే. 206

క. వినఁడె జరాసంధాదులఁ
దునుముట మనదుర్జయుండు దుర్ముఖుఁడును భీ
ముని తోడఁ బెనఁగువా రే
మని కర్ణునిఁ గావఁ బనిచె నబ్బాలకులన్. 207

క. పవనజుఁ డొక్కఁడె పెఱపాం
డవులను సాత్యకియు హరియు డాఁతురె యుగ్రా

హవమునఁ ద్రాణము లావున
నవిజయ్యులు వారిఁ దొడర నగునే తనకున్. 208

చ. ఆని పలుమాట లాడుటయు నమ్మనుజేంద్రునితోడ నాతఁ డి
ట్లను విష మెత్తి క్రోలి యది యంగము నారటపెట్ట నన్యులం
గినిసినయట్ల మీఁదు పరికింపక యమ్మొయి నీవు పాండునం
దనులకుఁ జెట్ట వై హృదయతాపము వచ్చినఁ బల్కఁ దొఁడులన్. 209

వ. ఊరక బవరంబు తెఱంగు వినుము నీతనయులు దుర్మర్షణుండును దుర్మ
దుండును దుస్సహుండును విజయుండును విచిత్రుఁడును గర్ణునోటమి
సయిరింపం జాలక వడముడిం దొడరి తూపు లడరించినం జూచి యా
సూతసూనుఁడు దానును నతనిసయిం గవిసి యేసినఁ దద్విశిఖంబుల
వారించుచు మారుతనందనుండు. 210

ఆ. ఏచి కురుకుమారు లేవురఁ దురగసా
రథులతోడఁ గూడ రయము మెఱయ
వసుధఁ గూల్చె మెఱుఁగు వాలారు తూపు లా
ఱాఱు నిగుడఁ జేసి యద్భుతముగ. 211

క. ఆనిఁ బడినరాచకొడుకులఁ
గని గర్ణుం డేటిబ్రదుకుగా బ్రదికెద నే
నని యింక నెన్నఁటికి లా
వని భీనుని నొంపవలదె యని తెం పెసఁగన్. 212

ఆ. కదిసి డెబ్బదేనుకాండంబు లాతని
మేనఁ బఱపి యుబ్బు మిగిలి నవ్వ
నతఁడు నూటయేను శితవిశిఖంబుల
నతని నేసి చాపయష్టిఁ ద్రుంచె. 213

మ. రయమార బలువిల్లు పుచ్చుకొని యారాధాసుతుం డేయ దు
ర్జయుఁ డమ్మారుతి వొంగి సూతుని వెసం జా నేసి విల్ ద్రుంచుచుఁ
హయసందోహముఁ గూల్చి హాస్యమునకుఁ హాసంబు సేయఁ గద
న్నయదాకారత వైచె నాతఁ డది భగ్నం బయ్యె నాభీముచేన్. 214

వ. ఇట్లు గద ద్రుంచి వైవై నేయు పావని బరవసంబునకుం దెరలక యొండుకోదండంబు గొని కర్ణుం డతనితనుత్రాణంబు దునియలు సేసి వెల్లేసిన నతండును దదీయకంకటంబును భుజంబును భేదించె నిప్పరుసునఁ బాదచారి యై వెనంగు నయ్యోధవరుం జూచి భూవరుండు సత్వరుం డై పనుపం జిత్రవిచిత్రచిత్రాశుచారుచిత్రులును జిత్రధ్వజచిత్రాయుధచిత్ర కర్ములును శరాసారంబులు బరగించుచు ధర్మపుత్రానుజుం దాఁకిన నతండు మహావాతపతిత భూరుహప్రతతిభంగి దోఁప నక్కుమారసత్త కంబును రథసప్తిసారథిసహితంబుగాఁ బొడ వడంగఁజేసె నాసందునఁ గల్పితస్యందనుం డై యాసూతనందనుం డప్పాండునందనునిపై నుర వడించిన. 215

క. ఆటీముటి నిరువురశరములు
తటుచుగ నొండొరుల బెట్టు దాఁకిన నయ్యా
ద్దటు నెత్తుటఁ దోఁగి కడుఁ
వటులిరి కల్పాంతనవదివాకరులక్రియన్. 216

క. అరదములు చిత్రగతులుం
జరియింపఁగ ధైర్యములును శౌర్యంబులు ను
ద్ధురబాహావీర్యంబులు
సరి యై మెఱయంగ నధికసంరంభములన్. 217

ఉ. ఒండొరుమీఁద సాయకము లొక్క మొగిం బరఁగింతు రేపు మై
నొండొరుబాణముల్ నఱకి యుర్వియఁ నెఱయింతు రుగ్రు లై
యొండొరుమేనులఁ శరము లుచ్చి చనఁ నిగిడింతు రిట్టు లు
ద్దండతఁ బోరి రాఱనిమదంబుల నొండొరు మీఱునాసలన్. 218

క. మరుదాత్మజుఁ డేచిన న
న్నరుఁడు హరియు సంతసంబునం బొడలుదు రు
ద్ధురతం గర్ణుఁడు మిగిలిన
గర ముబ్బు విభుండు దమ్ముగమియుం దానున్. 219

తే. సూతనందనునకు నెడ సొచ్చి చొచ్చి
సమదుఁ డగుభీమసేనుచేఁ జచ్చి చచ్చి
బలము లఱుగ నాకర్ణుండు దొలఁగిపోవఁ
జూచుఁ దెగిపోఁడు పడిన నీసుతులఁ జూచి. 220

వ. శోకంబునం గోపంబునం గర్ణవిక్రమాటోపంబు దీపించిన. 221

క. గొడుగునను వింటికొమ్మల
సిడమున నరదంబునందు సెల లవిసి కడుఁ
వడి నిగిడెడు చాడ్పున న
వ్వడముడిదెస నమ్మి లడరె వసుధాధీశా. 222

క. దానికి మనమున నించుక
యైనను దలఁకక సమీరణాత్మజుఁ డవి పై
రానీక నిలిపి యతనిం
దా నిరువదినారసములఁ దలరఁగఁ జేసెన్. 223

వ. అప్పుడు. 224

క. మనవారు వారివారలు
ననిలతనయు విక్రమంబు నగ్గింప సుయో
ధనుఁడు దనయొద్ది యోధుల
ననుజులనుం గర్ణుఁ గావుఁ డని పనుచుటయున్. 225

-: భీమసేనుచేత శత్రుంజయాదికురుకుమారులు చచ్చుట :-

సం. 7-122-80

వ. అప్పుడు శత్రుంజయుండును శత్రుసహుండును సుదేహుండును మదనుం
డును ద్రుముండును జిత్రజాహుండును వికర్ణుండును గర్ణరక్షణపరు లై
కడిమివెలయఁ దలకడచి యొక్కట భీమసేనుం దాఁకి ధరాధరంబు
నంబుధారలం గప్పు జలధరంబులచందంబున నతని నతినిబిడశరపరంపరల
బొదవినం బెరిఁగిన దర్పంబునం బొదలి యతండు దృఢైకముష్టినిర్ముక్త

మార్గణస త్తకంబున వారిం బిలుకుమార్చి యార్చిన నాసింహనాదంబు
విని ధర్మతనయుం డది విజయాగ్రజుండు నిజవిజయం బెఱింగించునట్లుగా
నెఱింగి మనంబునం బొంగి ద్రోణుదెసకుం దటీమి కయ్యంబు సేసె నట్లు
పలువురుదమ్ములు వొలిసిన దుర్యోధనుండు దనమనంబున జూదంబున
ప్పుడు విదురుండు సెప్పినట్ల యగుచున్న దని విషాదంబు నొంది యా
సభ నమ్మెయిం బాండవులం బటీచిన పాపఫలం బనుభవించె ననవుడు
వైచిత్రవీర్యుండు. 226

క. గతవృత్తములకు వగవం
గత మేమి యతండు వెట్టి కార్యము నాదు
ర్మతిం దవ్వె నోర్చి కొడుకుల
కత వినియెవఁ జెప్పు చెప్పఁ గలయది యెల్లన్. 227

వ. అనిన నతనికి సంజయుం డిట్లను నట్లనీఁజుం డార్చినం బేర్చి కర్ణుం
డతనివయిం గవిసి ఘోరసంగ్రామంబు సేయుచుండ నీసేన భీమసేనుఁ
జుట్టుముట్టిన నతండు బెట్టిదంబు లగు భల్ల ప్రముఖబాణంబులఁ గేతుచ్ఛత్ర
చామరంబులుఁ దునియ లై తొరఁగి పెరుగు నెత్తురుటేఱుల వెంబడిం
బాఱుం జేయుటయుఁ బతితశేషం బగునబ్బలం బిరుగెలంకులం దొలంగి
యంపవెట్టు నేల కవుల సని చూచుచుండె వెండియు రాధేయుండు రయం
బున నతనిం దాఁకి పోరె నట్టియెడ నమ్మారుతనందనుండు. 228

క. ఆభీలతఁ గర్ణునిక
ర్ణాభరణము చుక్కవడినయట్లు వడఁగ సం
శోభితశరమున నేసి మ
హాభల్ల మురస్థ్సలమ్మ్ము నాఁడగ నేసెన్. 229

క. ఆలోనన యారథికుని
ఫాలస్థలి నోలి నెనయఁ బదినారసముల్
గీలించిన నవి యచ్చట
నీలోత్పలమాల వోలె నెఱయం బొలిచెన్. 230

తే. అలిగి బాణశతంబున నాతఁ డతని
నొంచె నవ్వీరుచాపంబు ద్రుంచె నతఁడు
పఱపె బలువింటఁ గర్ణుండు పటుశరములఁ
బట్ట పవలింటిసూర్యునిప్రభలు వొలయ 231

వ. ఇ ట్లేయు నాసూతనందనువిల్లు విదుర్పు దోఁపక గుడుసువడుటఁ జక్రా
కృతిం బొలుచు ననలశిఖలచెలువు దాల్చె నట్టిశయంబునకు భయంబు
గొనక భీముండు నిగిడించు హేమలిప్తనారాచధారలు గగనలక్ష్మికనకా
భరణంబులచెన్ను చేకొనియె నప్పుడు కోపంబు రూపంబు గైకొన్నకైవడి
నుదీర్ణుం డై యక్కర్ణుండు. 232

చ. పవనజుచాపము హరులపగ్గములం దునుమాడి కాఁడితో
నవి పెనఁగాడఁగా వెడఁదయమ్మునఁ గేతువు గూల్చి సూతుమే
నవియఁగ నేసినం బఱచె నాతఁడు ఫల్గునచక్రరక్షతే
రివెనుక కుగ్రశక్తి యడరించెఁ జలింపక భీముఁ డత్తఱిన్. 233

క. అది సూతనందనుఁడు దొ
మ్మిదిశరములఁ దునుముటయు సమీరసుతుఁడు వె
ట్టిదముగ వాలఁ బలుకయు
న్మదమునఁ గొన నతఁడు పలక నఱకె నఱకినన్. 234

మ. కరవాలంబున వైచె యారథికువిల్ ఖండింప నొండొక్కని
ష్ఠురచాపం బతఁ డెత్తునంతకు జవాటోపంబుఁ గోపంబు మ
చ్చరమున్ దేటపడఁ వియచ్చరులు మెచ్చఁ భీముఁ డాసూతసూ
తిరథం బల్లల నాడ దానిపయికిం దెం పొప్ప లంఘించినన్. 235

వ. అతండు కేతనంబునకుం గుదురుగాఁ బెను పొనరం గావించినపీఠంబు
నడుగున నొదింగినం దేరిపయి నతనిం గానక భీమసేనుండు నలుదిక్కులుం
బరికించి యతని పాఱుటయు లేకున్న నయ్యురదంబు క్రిందఁ దూఱె ననుఁ
తలంపున నతని బట్టికొనువాఁ డై డిగ్గ నుఱుకుటయుం దోడన తోఁచి
రాధేయుండు రథచిత్రగతులు మెఱయ రయంబారఁ బెక్కునారాచంబు
లొక్కమొగిం దనుపునఁ జొనుపుచు నేచిన నయ్యనిలతనయుండు సాధన

వైకల్యంబున వెడంగుపడియును వెన్నీక మున్ను వివ్వచ్చుచేతం జచ్చిన
సామజంబులహాయంబులఁ బుచ్చికొని డాచేత నొడ్డుకొనుచు వలచేత
వైచుచుఁ బెనంగె నవియును వివిధవిశిఖంబులఁ దునియలు సేయుచు నెఱఁ
కులు నోనేయుచుఁ గర్ణుండు గదిసి తఱుమఁ దదీయస్యందనంబునకు దుర్గ
మం బగు నని యతం డర్జునాస్త్రప్రతితంబు లైన చతురంగంబులతిట్టల
మౌలంబు సొచ్చిన. 236

తే. మొనలతోడను దనతోడ మున్ను వెనఁగి
శ్రమము వొందియు న ట్లరదమున కరిగి
వెండియును బోరి కడు డస్సి బెండు వడిన
యన్నిరాయుధుఁ జూచి సూతాత్మజుండు. 237

క. మనమునఁ గుంతీవాక్యం
బును నొలసిన నేయు టుడిగి పోయి కదిసి న
వ్వున మో మొప్ప నతని కి
ట్లను వింటం గడుపు లీల నల్లఁ బొడుచుచున్. 238

-: కర్ణుఁడు భీమసేను నవమానించి నీచోక్తులు పలుకుట :-

సం. 7-114-69

ఆ. తిండిపోత నీకు భండనం బేటికిఁ
గడవఁ బేరి మనసు కాంక్ష దీఱ
నోపు కొలఁది క్రమింగి యూరక నీ వింటి
కడన యుండు మింక నడచిపడక. 239

వ. అని మఱియుమ. 240

క. వనమున ఫలమూలంబులు
దిని మునివై యుందు గాక ధీరోద్ధతివై
నని నేయ నీకు వచ్చునె
చను మచటికి నుడిఁగి మడఁగి శాంతుఁడపోలెన్. 241

వ. అట్లు నీయొడ లుండదేని. 242

క. చేయలఁతిం గని సమరము
సేయుము ననుఁ బోఁటితోఁడఁ జెనయకు నరనా
రాయణులు వారె యచటికిఁ
బోయెదవేఁ బోయి బ్రదుకు పొంక ముడుగుమీ. 243

క. అని పలికె నట్టియెడఁ గృ
ష్ణునిపనుపున నర్జునుండు సునిశితనారా
చనిశాంతపాతముల నా
తనిబిఱుసనఁ జేసి భీముదైన్యము వాపెన్. 244

క. మండెడుబలునారసముల
వెండియు నారజ్జు లాని విల్వచ్చుం డు
ద్దండత నేసినయెడ నవి
ఖండించెను గురుసుతుండు గర్వం బలరన్. 245

వ. అప్పు డశ్వత్థామ యఱువదినాల్గునారసంబుల నొప్పించిన నన్నరుండు నిలునిలు మని యదలించినం దెరలి యతండు కరులగమిఁ జొచ్చె నాలో నన యమ్మారుతిసారథి యగు విశోకుండు తే రాయితంబు సేసి తెచ్చిన వెక్కి యాతండు విన్ననిమొగంబుతోడఁ గవ్వడికడకుఁ జనియె నప్పుడు సాత్యకియు నద్దిక్కునకు సగర్వగమనంబునం బోయె ననిన విని వైచిత్ర వీర్యుండు సంజయునితో ని ట్లనియె. 246

క. బలియురతోఁ బగ గొనినం
గలుగునె మే లెల్లభంగిఁ గాంతేయులకుం
గల పాలిఁ దగుఁ దోడ్తోఁ
గలిమియుఁ గీర్తియును బొలియఁగా విన వశమే. 247

క. విను మడుగులపైఁ బడి యై
నను నెంగిలి గుడిచి యైన నరులకుఁ బగ లోఁ
గొని యరుల కిను వడఁచి బ్రదు
కనవలయు నిహమ్ముఁ బరముఁ గలుగునె చెడినన్. 248

క. తా నెఱుఁగఁ డొరులు సెప్పిన
నైనను విన నేరఁ డట్టియతిశాలికు నిం
కే నే మందుఁ గొడుకు దు
ర్మానిగనునె బ్రదుకుపోకరాకలు దెలియన్. 249

వ. అది యట్లుండె. 250

ఆ. గురునిఁ గడచి నరుఁడు కురుసేన సొచ్చిన
యపుడ తెగియెఁ గార్య మదియుఁగాక
కలసి రట్టి బల్లిదులు భీమసాత్యకు
లకట సైంధవుండు హతుఁడ కాఁడె. 251

వ. సమరవిశేషంబు తెఱం గెఱింగింపు మనిన నమ్మహీపతి కతం డి ట్లను
నట్లు సై నేయుండు గొంతేయులఁ గూడంబోవ నలంబుసుం డనురాజు
బలంబు మెఱయ నతని మార్కొనిన నయ్యిరువురకుఁ బరస్పరశాణభంజ
నంబును వర్మవిదారణంబును మర్మభేదనంబును ధనుర్ధళనంబును భూచర
ఖేచరవిస్మయకరంబును నగు సంగరం బయ్యె నొక్కింతసేపునకు నాళిని
పుంగవుండు. 252

క. తురగములఁ జంపి సారథి
శిరము దునిమి కుండలములఁ జెలు వారెడున
న్నరపతితల యిలఁ బడ ను
ద్ధురభంగి వెడందవాతితుఁపుల నేసెన్. 253

క. ఏసి యెలమి నరుఁగఁగ దు
ర్యాసనుఁడు మొగంబుగా వెసన్ నీకొడుకుల్
డాసిన నవ్వీరుఁ డనా
యాసంబున దుస్సనేనుహాయములఁ జంపెన్. 254

వ. చంపి యతనిరథంబునకు గవియుడుఁ బ్రిగర్తు లనేకు లడ్డంబు సొచ్చిన
నతండు సేయం గలవారిం బంచళతరథికులం బంచత్వంబు నొందించి
బలంబుల బడలు వడంజేయఁ బెఱవారు విఱిగిన నాసత్యకసుతుండును

మెఱసి చన భూనసేనసైనికులు దొరరుటయు దోర్విలాసంబు నెఱపి పఱపి కళింగులు గవిసినన్ గం డడంచి కడచి గాండీవం గనుంగొని జలాశయంబు వెలువడి సింధురంబు సుస్థలంబు నేరిన ట్లాశ్వాసించుచున్న నచ్యుతుం డయ్యోధవరు నాలోకించి నరు నుద్దేశించి. 255

మ. కృతవర్మాదులఁ జెప్ప నేల గురునఖీణప్రభావంబు మున్నితఁ డెబ్బంగి నడంచె నొక్కొ యొకరుం డి ట్లేపుమై రాకకుం గత మాధర్మజుపంపు నీదెస సమగ్రస్నేహముం జూపెఁ జూచితె నీశిష్యుని సాత్యకిం బటుభుజశ్రీగర్వనిర్వాహకున్. 256

వ. మన కింత ప్రియం బగునే యనిన నతనికి నయ్యింద్రనందనుం డి ట్లను నితని రాక నా కప్రియం బై తోఁచె నెట్లంచేని ధర్మరాజరక్షణంబున కితనిం జాలించి వచ్చితి మీరథికుం డచ్చట లేమి నతం డే మగఁనో యొఱుంగ మాభూపతియును భారద్వాజుఁ బారి నున్నవాఁడు సైంధవుండును నేలకు వ్రాలండు ప్రొద్దునుం బెద్దయు వ్రాలె నది యట్లుండె బలసారోదారులై న గురుకృతవర్మాదు లగుననేక యోధవీరులతోడం బోరి రథ్యసారథి సహితంబుగా నిప్పురుషార్థపరుండు డప్పిం బడి తెప్పిఱుం గాననియాలోనన కయ్యంబున డయ్యనివాఁడును సహాయసంపన్నుండును నగుభూరిశ్రవుం డదె తలపడఁ గడంగెడు నక్కురుసింహుండు శక్తిచాతుర్యశౌర్యధైర్యాస్త్రవీర్యసమగ్రుండును గావున నిది సాత్యకికిఁ జాల దెప్పరంబై న తెఱంగు వాటిల్లెఁ బాండవాగ్రజుం డీయన నిక్కడ కేల పుత్తెంచె గురుం డామిషంబునకు వేచుడేగచందంబునఁ దనకు వేచుట దలంప వలవదే యనుచున్నసమయంబున నాసోమదత్తసూనుండు సైనేయున కడ్డంబు వచ్చి నిలు నిలు మని యదల్చి వెండియు. 257

-: భూరిశ్రవుండు సాత్యకితో యుద్ధంబు చేసి మడియుట :-

సం. 7-117-1

సీ. తేఁకువ లేక పుత్తెంచినయప్పాండ
వజ్యేష్ఠునకుఁ దలవంపు గాఁగ

వచ్చుచో మార్కొని చచ్చినవారల
బంధులోకమునకుఁ బ్రమద మెసఁగ
నంతంతఁ జనుదేర నాదటఁ గనుఁగొనుఁ
శారికిఁ బ్రాణంబు జల్లనంగఁ
బెనఁగించి గెలిపింతు నని యాససేయుకి
రీటికి నాలావు దేట పడఁగ

తే. నాయుధంబులఁ దునిమి రథ్యములఁ గూల్చి
సూతుఁ దెగటార్చి తనువున శోణితంబు
వఱపి పఱుపుదు నిలిచిన నుఱకపట్టి
వ్రచ్చి పడవైతు నెందుఁ బోవచ్చు నీకు. 258

క. అనిన విని నవ్వి నాతో
నని నేఁతకు దెంపు సేసి యడరెడురథికుం
గనుట యది నాకుఁ బండువు
వినవే మీకెల్ల వేరువిత్తని నన్నున్. 259

వ. అని పలికి సాత్యకి మఱియును. 260

ఆ. ఎదురు నుండ వెఱచి మద మటి దవ్వుగా
వచ్చి యొదిఁగి తేల పెచ్చు వెటిగి
వ్రేలె దిపుడ పట్టి నాలుక గోసెద
మాను మాను రిత్తమాట లేల. 261

వ. అనియె నట్లయ్యిరువురు నొండొరులఁ బరుసంబులు వలుకుచుఁ దలపడి పలుదెఱంగుల మెఱుంగుటమ్మి లొండొరులపై నిగిడించుచు నొకళ్లొ కళ్ల మార్గణంబులు మగిడించుచు వర్మంబులు వ్రయ్య సేయుచుఁ దనువులు నెత్తుట జొత్తిల్లం జేయుచుఁ దమ్మి సేన లేనిక పోరు సూచునట్లు సూడం బోరిపోరి పరస్పరతురంగవిదారణంబును మిథస్సూతమారణంబును ననోన్యధ్వజపాతనంబును నితరేతరధనుశ్ఛేధనంబునుం జేసి యీసునం గరవాలంబులుఁ బలకలుం గొని పాదచారు లై చేరి వివిధచిత్రగతులం

పెనంగి పాసి యించుక సేపు డప్పి దీర్చికొని క్రమఱం గదిసి పలకలు పటీ
యలు గావించి యలుఁగుల నొడ్డనంబుల నంగవంచనంబులను వ్రేటు
పోటుల సవదరింప కుండం గాచికొనునోజ మెఱయుచుండి విన్నాణంబు
తగులున మేనులు బెరసిన మల్లయుద్ధప్రకారం బగు పెనంకువకుఁ జొచ్చి
రప్పు డాభూరిశ్రవుండు మేలుచే యయి పోరుట గనుంగొని కృష్ణుండు
జిష్ణున కిట్లనియె. 262

చ. పెనుమొనతోడ ముఁ పెనఁగి పెద్దయు డయ్యుటఁ జేసి సోమద
త్తునిసుతుచేతఁ జిక్కి కడుదుర్దశఁ బొందె శినిప్రవీరుఁ డీ
తనిఁ దగుఁ గావ నీకయి కదా యిట రాక మృగేంద్రుజారిఁ జొ
చ్చినకరివోలె నయ్యె వెసఁ జేకొని కావుము పాండవోత్తమా. 263

క. అనునెడ భూరిశ్రవసుం
డనూనబల మొప్ప దానవాంతకు ననుజ
న్మునిఁ బట్టి పుడమిపై వై
చినఁ గ్రిందై యోపినంత సేయుచు నుండెన్. 264

వ. అమ్మురహరుండు మఱియుం దటీమి ధనంజయుతో నీకుం దోడ్పడ వచ్చి
నీశిష్యుం డొరులచేత దురవస్థం బొంద నూరకునికి యుచితం బగునే
యనిన నతం డతని కిట్లనియె. 265

తే. ఒండుదెసఁ జక్కఁ జూడరాకుండునట్లు
గాఁగ రథములు పయిపయిఁ గ్రమ్మె వార
లెక్కచెక్కటి పోరెద రిపుడు నాకు
నేయఁగా దగ దీరెండు నిటు లుండ. 266

వ. నెచ్చెలి చావునుం జూడం జాల నీరథికులను వారించెద నయ్యోధవరునిం
గాచెద ననియె నప్పుడు సాత్యకి చాల డస్సిన సోమదత్తి యతిక్రమించి
యెగసి పడవైచి వానివలచేయు నురంబును నిరుగాలం ద్రొక్కి
యొక్కుడుమదంబున మణికంకణకిరణస్ఫురణసుందరం బగుకరంబు
మెఱయం గృపాణం బెత్తి గళంబు దునియవేయువాఁ డై పూఁచిన నా
భుజం బింద్రధ్వజంబునుంబోలెఁ బొలిచి నిసై నికుల చూడ్కులకు వేడ్కలు

సేయ వాసుదేవుండు వేగిరపడి యేయు మేయు మని పలికినఁ శార్ఙ్గం
డక్కారవోత్తముం జిత్తంబున నగ్గించుచు వెడంద వాతియమ్ము గ్రక్కు
నం దొడగి గాఢాకర్ష ణంబును దీవ్రతేజంబును రయంబునుం బరగం జేసి
యేసినం దునిసిపడి యశ్వాహువు మహాభుజంగంబు చందంబున శోభిల్లె
నిచ్చటిసేన లెల్ల దురపిల్లె నాభూరిశ్రవుండు దన్ను నఫలితప్రయత్నుం
జేసిన వాఁడు గాఁడీవి యగు నెఱిఁగి యాఅనికోపంబున గర్హించు మనం
బుతో నతని దిక్కు సూచి తగునెలుంగున ని ట్లనియె. 267

ఉ. నీదెసఁ జూడ నొండొకరినిం దగ మార్కొని పోరుచుండఁ బెం
పేది వినీచకర్మమున కియ్యకొనం దగునే భవాదృశుం
డీమరుపాయ మగ్గురుఁడో యింద్రుఁడో రుద్రుఁడో నీకుఁ జెప్పె దా
మోదరుఁ డింతపాపమున కోర్వఁగఁ జేయునె నిన్ను నర్జునా. 268

వ. అనిన విని యతం డశ్వాహ్లికపౌత్రు నాలోకించి. 269

చ. నృపతులు సొచ్చి పోరునెడ నెయ్యురు బంధులు దోడుపాటు నీ
చపుఁబనియే నినుం బగఱు సంపఁగఁ గావఁగ లేని మీబలా
ధిపతుల దూఱు సాత్యకి యతిశ్రమ మొందినచోటఁ దాఁకి క
ష్టపఱిచి చంపె దీ వతఁడు సచ్చునె యాఅడి యేను గల్గఁగన్. 270

వ మీరందఱు నట్ల కాదే యధర్మపరు లయి యభిమన్యు ననుచితంపుఁ
జంపు చంపితి రని నిరుత్తరుం జేసి యప్పుడు దన్ను నీకొడుకులుం గొం
దఱు రాజులును నిందించిన నత్తెఱంగునన పలికి వారలపలుకల నుడిపి
యాసౌమదత్తి సుపలక్షించి శోకించి యతనికుందు మాన్పం దలంచి.271

తే. క్షత్రధర్మంబు కీడునఁ గటకటా మ
హాత్మ నీయట్టివాని కిట్లధిఃపీడ
సేయ వలసె నాప్రతిన చర్చింపు మెల్ల
పనులకును మూల మాసుయోధనుఁడ చూవె. 272

వ అన్నరపతి నరకంబునం బడంగలవాఁడు నీవు సద్గతిం బొందు మనవుడు
నతండు శై నేయు విడిచి యపసవ్యకరంబున శరంబులు వఱుచుకొని
ప్రాయోపవేశనమతి నుండి ప్రాణాయామపరాయణుం డై యోగయు

క్తుం డయ్యె నంత నొడలి కుత్సాహంబు వచ్చి లేచి సాత్యకి గరవాలం బమర్చికొని మాధవధనంజయభీమాశ్వత్థామకృపకర్ణులు వలదు వల దని యెలుంగెత్తి వారింపఁ గ్రోధోన్మాదఁబున శిరశ్ఛేదనంబు సేసిన భూరిశ్ర వుండు సిద్ధచారణగణాభినందితుం డగుచుఁ బుణ్యలోకంబున కరిగె నాశినివరుఁడు దన్ను వారించిన వారల నుద్దేశించి యభిమన్యువధ ప్రకారం బుపన్యసించె నప్పుడు మనసైనికు లిట్టు దగునే యనువారును గోపం బేమిసేయింప దనువారును నతనిచేతఁ బడినవాఁ డుడ గునే యను వారను నిదిధిపళఁబు పొమ్మనువారను నై రనిన విని ధృతరాష్ట్రుఁడు సంజయున కిట్లనియె. 273

క. గురుకృతవర్మాదిరథిక
వరులకు నవిజయ్యుఁ డైన నాఁడు శినివరుం
డరయఁగ మహోద్ధతం బ
క్కురువరుచే నాతఁ డిట్లగుట సూతసుతా. 274

-: సంజయుఁడు ధృతరాష్ట్రునకు సాత్యకిపరాభవకారణంబు చెప్పుట :-

సం 7-114-1

వ. అనవుడు నతఁ డమ్మహీపతి కిట్లను దీనిఁ గారణంబు గల దాకర్ణింపుము సోమవంశవరుం డగుయయాతినందనుం డయిన యదునికులంబున జనియిం చిన దేవమీఢునకుఁ బుట్టినశూరునికొడుకు వసుదేవుండు రూపగుణంబు లం బ్రసిద్ధుం డై పెరుఁగుచుండ దేవకుం డనుభూవల్లభుండు దనపుత్రికి దేవకీదేవికి స్వయంవరమహోత్సవం బాచరించిన నవ్వసుదేవునకై యయ్యాదవాన్వయజాతుం డగుశిని యవ్వనితఁ బరాక్రమంబునఁ దేరఁ గూడిన రాజ లోకంబుఁ దొడరి పోరంజాలక నిలిచిన సోమదత్తుం డొక్క రుండును బోక పెనంగె నయ్యిరువురు నొండొరులచేత విరథు లై కృపా ణంబులు గొని ధరణికి లంఘించి పోరునెడ నయ్యదువీరుం డాక్రమించి బాహ్లీకతనయుం గొప్పు వట్టి యొయ్యన దిగిచి యనుకంపపెంపునం జంప నొల్లక తన్ని విడిచినంబోయి సిగ్గు పెంపునఁ దలయెత్తి తిరుగ నేరక వనంబున కరిగి హరు నుద్దేశించి పెద్దకాలంబు దపంబు సేసిన నప్పరమేశ్వ రుండు ప్రత్యక్షుం బై వరంబు వేఁడుమనినఁ దత్కాలంబునకు శినియును

దదీయసుతుండును గడచనుటం జేసి శినిమనుమని ననిం బడ వై చి తన్నం
జాలు తనయు నీవలయు నని యడిగిన నద్దేవుం డట్ల యగుం గాక యని
యాన తిచ్చి యంతర్హితుం డయ్యెఁ దద్వరప్రభావంబున భూరిశ్రవుండు
సాత్యకి నిట్లు నేసె నని చెప్పిన నాంబికేయుండు గయ్యం బటమీఁద నెట్లు
నెల్లె ననుటయు సంజయుం డతని కి ట్లనియె. 275

ఆ. సోమదత్తి యిట్లు సచ్చిన దదనంత
రంబు రథము సింధురాజు దెసకు
నరుఁడు నడపఁ బంచె నారాయణు నపుడు
గురుసుతాదిరథికవరులు నృపుఁడు. 276

వ. బరవసంబు నేసి యడ్డపడి రట్టియెడఁ గర్ణసాత్యకులకుఁ గయ్యం బయ్యె
నత్తె అంగు వివరించెద వినుము కృష్ణుండు త్రికాలవేది యగుటఁ దన
తమ్మునికి భూరిశ్రవునివలనం బుట్టునెడరుతెఱుం గెఱింగి తొలునాఁటి
రాత్రి నిజ సారథి యగుదారుకునితోడఁ బార్థునిప్రతిన నెరపం బూని
పలుకునెపంబున మనయరదం బాయితంబు నేసికొని యెల్లి గయ్యంబున
కుం గొని రమ్మని చెప్పె నప్పు డెట్టియడియాలంబులతోఁ బాంచన్యంబు
పూరింపం గలవాఁడై పలికె నాచందంబున నంతకుమున్న యాసూతునకు
నే తేరవలయు తడవు గనుంగొని శంఖంబు పూరించిన వాఁడును శైబ్య
సుగ్రీవమేఘపుష్పవలాహకంబు లనువాహంబుల వేగంబు నెఱయ మెఱ
యం బొలుచు గరుడకేతనంబు గ్రాలఁ దేరు తత్కాలంబున కొదవ
నాలంబులోనికిం దెచ్చిన నయ్యచ్యుతుండు మెచ్చుచు నాశై నేయున
కిచ్చినం జూచి కాంతేయుం డచ్చెరు వందిన నతనికి నవ్విధంబు గొంత
సూచించె నిట్లు సాత్యకి సన్నద్ధుం డై. 277

తే ఏచి నరునకు సాహాయ్య మాచరించు
కౌతుకంబున నేతేరఁ గర్ణుఁ డతని
నధికనంరంభమునఁ దాఁకె నక్కిరీటి
కని జనార్దనుతోడ ని ట్లనియె నగుచు. 278

క. భూరిశ్రవుండు సచ్చుట
నై రింపక సూతసుతుఁడు సాత్యకితోడం
బోరం దొడంగె మనము వి
చారింపక యెయ్దువలయు సరిగొనకుండన్. 279

ఆ. అనుఁడు నతడు సాలు నతనికి నాచక్ర
రక్షకులు గడంగి రయము మెఱయఁ
గదిసి తోడుపడిరి కాపున నక్కడి
చింత వలవ దని మురాంతకుండు. 280

వ. తేరు సైంధవుని దెసకుం దటిమె నప్పుడు శై నేయరాధేయులపో రెల్ల వారును వెఱఁగుపడి చూచుచుండి రత్తెఱంగుసంగరంబు సురాసుర గంధర్వులయందునుంగలుగదు విను మట్లు పోరిపోరి యస్మారాయణాను జుండు. 281

-: కర్ణుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడిపోవుట :-

సం. 7-120

చ. నిరుపమశక్తిఁ గర్ణుమెయి నెత్తురు వఱ్ఱుగఁ జేసి సూతునిం
దురగములన్ సిడంబు వెసఁ ద్రుంచి రథంబును నాతపత్రముం
దర మిడి నుగ్గు సేసె వసుధావగ తమ్ములు రాజుఁ జూడ న
ప్పురుషత సూచి చేయఁ గలపార్థివు లాతనిఁ జుట్టుముట్టినన్. 282

క. శరవేగము రథగమన
స్ఫురణవిచిత్రతయు మెఱయఁ బోరి యడం డ
య్యరదములగములు సుడివడఁ
దెరల మరలఁ బఱవఁ జేసి దీపించె నృపా. 283

శ. అనుటయు ధృతరాష్ట్రుఁడు గృ
ష్ణునిరథమును రథ్యములును సూతుఁడు నగుటఁ
శినివరునకు నుత్సాహం
బనూన మయి చూవె యంత యధికుం డయ్యెన్. 284

వ. అనిన విని సంజయుం డతని కిట్లనియెఁ మున్ను ధారకుండు దేరు
దెచ్చుసంరంభంబు సూచి యది కృష్ణునిపను పని యెఱుంగనివాఁ డగుటఁ
గయ్యంబు గజిబిజిగాఁ దలంచుచు వానిపిన్నతమ్ముండు మేలిమిరథంబునం
దగు తురంగంబులం బూన్చికొని వివిధాయుధంబు లమర్చికొనికేతనో ద్యోతి
తంబు సేసి యారథంబు వచ్చినజాడ నేతెంచి సన్నిహితుం డగుటయు
సాత్యకి సముచితంబుగా నయ్యురదం బెక్కి విక్రమాటోపంబు సూపు
చుండ రథాంగధరుని సారథిరథసహితంబుగా నతనిఁ డకుఁజనియె సికొడు
కులు కర్ణుం గల్పితరథోదీర్ణుఁ గానించి రనవుడు నాంబికేయుం డట్లు
కిరీటిం గలసి భీముం డేమి సేసెనని యడిగిన. 285

తే. ఆతనికి సంజయుం డిట్టు లనియెఁ గర్ణ
చేత నవమానితుం డయి చిన్నఁ బోయి
పార్థపాలికి నరిగియుఁ బలుక కుండెఁ
గినుక నెరియుమనంబుతో మనుజనాథ. 286

వ. పదంపడి తన్నాసూతపుత్రుండు పలికినపలుకు లాఫల్గునుతో నుగ్గడించి
వానిం దొడరి యే గెల్లభంగులం బరిమార్తు ననిన నాతం డవి నాచెవి
సోఁక నాడుట నన్నుఁ బలుకుట గాక నీకుం ఒని యేమి నీ వటుండు మని
పలికి రాధేయురథంబున కభిముఖుం డై. 287

ఉ. ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టి తతండు దోల సి
గ్గేమియు లేక పాఱునెడ నెవ్వరు దిట్టిరి నిన్ను గెల్పు సం
గ్రామములోనఁ దప్పిదము గల్గిన యంతన యింతగర్వ మే
నా మును నిన్నెఱుంగమె చలంబున సాత్యకి యిప్డు గెల్వఁడే 288

క. గెలుపును నోటమియును ననిఁ
గలుగవె యెడపెట్టి యెట్టిఘనులకు నిమ్మ్రిఁ
బలుకుదురే తగువారిం
దులువా నీకులము గుణముఁ దోఁచెం బ్రజకున్. 289

వ. ఇంతవట్టును వెలారింతు నీమాటలు మఱవకుండు మిదియునుం గాక
వాయసన్నిధి నధర్మంబున నభిమన్యువిల్లు దునిమితివి దానికి నీవు గమం

గనుంగొనుచుండ ధర్మ్మప్రకారంబున వృషసేనుతల దునుముదు మటియు
నీతోడం గూడ నప్పు డప్పాపం బాచరించినవారిని నిన్నును నెట్లు నేనె
దనో యటు చూడు మని పలికి తటిమిన మనసైన్యంబు లటిముటి నత
నిపైఁ గవిసినఁ దత్సమరవిహారంబు దారుణప్రకారం బయ్యె మిహిరుం
డును మందరశ్మి యగుచు వచ్చె నాసమయంబున సుయోధనుండు రాధే
యున కిట్లనియె. 290

సీ. సైనేయుఁడును భీమసేనుండు నిరుదెస
రా నర్జునుఁడు సింధురాజు దెసకు
నేడ్తెఱఁ దటిమెడు నింక నొక్కించుక
ప్రొద్దాఁగి పెనఁగినఁ బ్రొద్దు దాను
నస్తమించెడును నీయట్టిక్రోధునకు శ
ల్యుండును గురునందనుండు గృపుఁడు
దుశ్శాసనుఁడు నేనుఁ దోడ్పడ నతనికిఁ
జేయార్పవచ్చునె చేటుకాల

ఆ. మైనఁ బ్రతిన వట్టె నంతియ తనతోడి
వార సోదరులును వీరు సనిన
నేల యెల్ల మనమ యేలువ మిత్తటి
నలవుఁ జలముఁ జూపవలయు నీవు. 291

వ. అనిన సూతనందనుం డమ్మానవపతి నాలోకించి. 292

చ. అనిలతనూజబాణముల నంగము లెల్లను జాల నొచ్చె నై
నను నను మీఱ వచ్చునె రణంబునఁ గ్రీడికి మేదినీశు మ
న్నన గలమేటిబంటు ప్రథనంబున నింతలు సేయ కున్న నొ
ప్పునె యనిఁ బేర్చువాఁడ నట భూవర దైవమ నేర్చు నావుడున్. 293

వ. ఆతండు ప్రీతుం డయ్యె నయ్యవసరంబున భీమసాత్యకిసహాయుం డగు
నాసవ్యసాచి గాడ్పుతోడు గల యగ్నిదేవుండునుం బోలె దేజరిల్లి
భల్లాదిబాణంబులు నీబలంబులపై నిగిడింపఁ జతురంగంబులయవయవం

బులుఁ జామరచ్ఛత్త్రికేతుశకలంబులుఁ గోదండగదాదండాదిహేతిఖండం
బులుం గీడ్పెరసి పాఱునెత్తురుచేఱులఁ దెట్టువలు గట్టె నట్టియెడ దుర్యో
ధనకర్ణవృషసేనశల్యకృపాశ్వత్థామలు గడంగి తమతోడన తఱుముజయ
ద్రథుం బిఱిందికిఁ ద్రోచికొని ప్రొద్దు లావునం జేవ యెక్కి యక్కరిటిం
దాఁకి తీవ్రశరంబులు వరగించిన నవి యతం డొక్కొక్కటిం బెక్కు
తునియలు సేయం దటిమి యందఱు నొక్కుమ్మడి నొక్కొక్కరుండు
వెక్కమ్ము లమ్మధుసూదనధనంజయులతనువులం బఱపిన నన్నరుం డుఱక
యొక్కొక్కటినిం బెక్కునారాచంబుల ప్రుక్కించి. 294

-: కృష్ణార్జునుల ద్వంద్వయుద్ధము :-

సం. 7- 20

క. సింధుపతి దెసకు మదవ
ద్సింధురగతిఁ గవియఁ జూచి ధీరోద్ధతిఁ గో
పాంధమతి నడపడియై వ
సుంధర ప్రక్కదల సూతసూనుం డధిపా. 295

వ. అప్పుడు. 296

ఆ. పదియు నేనునిశితబాణంబు లర్జునుఁ
డనిలనందనుండు నినివరుండు
మూఁడుమూఁడు మెఱుఁగువాఁడితూపులు
గాఁడ నేయ నొచ్చి కర్ణుఁ డలిగి. 297

క. ఆఱువదియఱువదియమ్ములఁ
నెఱఁకులు నోనాడ నేసి నిలిపి తనరయం
బెఱిఁగించె మువ్వురకు న
త్తెఱఁ గద్భుతరసమువెల్లిఁ దేల్పె జనములన్. 298

ఆ. శరుఁడు నూఱుశీవ్రశరముల నయ్యోధ
వరునితనువు రక్తవారిఁ దోఁప

నాతఁ డట్టినూఁలు లై దడరించె న
వ్వేగమునకు రోషవివశుఁ డగుచు. 299

క. ఆవిజయుఁడు గర్ణునివిలు
వావిరిఁ దునుమాడి విపులవశము నవశా
ణావిద్ధము సేసి యతని
జీవము గొనునట్టిఘనవిశిఖ మేసె వడిన్. 300

వ. అది యర్ధచంద్రసాయకంబున నశ్వత్థామ త్రుంచె నంతం గాంచనభాసి తంబగుశరాసనంబు గొని రాధేయుండు రయంబునఁ దీవ్రశరంబులు వరగింప నర్జునుండు నిలునిలు కర్ణ యర్జును నెఱుంగవే యనుచు ననేకచండ కాండంబులం గప్పినఁ గర్ణుండు నిలునిలు మర్జున కర్ణ నెఱుంగవే యనుచు నతని బహుపటుప్రదరంబులం బొదివె నట్లయ్యిరువురు నొండొరుల కదృశ్యమూర్తు లై సుర లగ్గింపం బోరుచుండం గౌరవపతి తనవారి నెలుంగెత్తి కర్ణునకు తోడ్పడుం డని వనిచె నక్కొలందికిం గిరీటి గోపాటోపంబున. 301

మ. తురగవ్రాతముఁ గూల్చి సూతుతనువుం దున్మాడి విద్వేషిభీ
కరనారాచపరంపరానిహతి నంగం బార్తి నొందింప నా
తురుఁ డై కర్ణుఁడు దర్పహీనుఁ డగుడున్ ద్రోణాత్మజుం డెయ్యి యా
త్మరథస్థుండుగఁ జేసి యేసె విజయున్ మద్రేశుఁడుం దోడ్పడన్. 302

తే. కృపుఁడు వృషసేనుఁడును వారిగెడన కూడి
పార్థతనువునఁ దూపులు వఱపి రట్లు
పొదువునలువురపిఱుఁదను బొంచి సింధు
వరుఁడు నిగిడించె నమ్ములు నరునిమీఁద. 303

క. గురుతనయప్రముఖరథిక
వరులభుజావిక్రమంబు వారించుచు ని
ర్భరరోషమునం బార్థుఁడు
శరంబు లటిముట్టి నిగిడ్చె సైంధవుమీఁదన్. 304

వ. ఆసమయంబున సుయోధనుండు సేనకులకుం జేయి వీచిన నొక్కుమ్మడిం
గవ్వడిఁ గదిసి వివిధ హేతిప్రాతంబులు మేన నించి నొంచినఁ గలంక లేక
కడంగి. 305

కా. గాండీవంబు గుణంబు ఘోరరవ మాకాశంబునం బర్వ వే
దండస్యందనఘోటకంబులు మహాస్త్రక్రూరపాతంబుల
ఖ్ఖండీభూతములుఁ విదారితములు నృగ్నంబులుం గా సము
ద్దండుం డై యడరం గలంగి పఱచెం దత్సైన్యసంతానముల్. 306

వ. ఇట్లు ప్రపంచమూర్తి యై మధ్యందినమార్తాండుండునుం బోలె వెలింగి
విశ్వచ్చుండు వియచ్చరుల కచ్చెరు వందించె వెండియు దొరలందఱు
నొక్కటఁ దఱుమ నతం డదల్చి యమ్ములవెల్లం దేల్చి తెరల్చి నీక్ష్ణ
బాణపాతపూర్వకంబుగా జయద్రథునకుం గవిసిన నమ్మహారథుండు. 307

క. పోవక హయకేతనగాం
డీవములం బార్థుమేఁ గడిందివడిన్ సై
న్యావళియు దేవతలు నా
నావిధములఁ బొగడ నాఁటె నారాచంబుల్. 308

క. విజయుం డతనివరాహ
ధ్వజమును సారథిశిరంబు ధర నొక్కట న
క్కజముగఁ బడ నేసిన నీ
ప్రజ తామరపాకునీటిభంగిం దలఁకెన్. 309

క. ప్రాణములు గలుగునంతకుఁ
ద్రాణపరాయణత నీదురథికోత్తము ల
క్షీణజవమునఁ ప్రసారిత
బాణు లగుచు నతని కడ్డపడిరి నరేంద్రా. 310

వ. ఇవ్విధంబున గృపాశ్వత్థామశల్యవృషసేనులు దెంపు సేసి సైంధవున
కడ్డం బైనం జూచి యాసవ్యసాచి యతనిఁ దెగఁజూడ నెడ గానక
యవుడుగఱచుచుఁ బ్రొద్దుదిక్కు గనుంగొనినఁ గేళవుం డిట్లనియె. 311

ఆ. చక్కఁ జలము వెనఁగఁ జన దింక నినుఁడు ప
శ్చిమధరాధరంబు సేరఁ బోయె
దీని కొకయుపాయ మేను గల్పించెద
దానఁ జేసి కాని దాయ వడఁడు. 312

వ. అది యెయ్యది యంచేని. 313

క. ఘనమండలంబు మఱువడ
నొనరించెదఁ దమము పాండవోత్తమ యది గ్రుం
కినచంద మైన సైంధవుఁ
డును గౌరవయోధులుం గడుం బ్రమదమునన్. 314

వ. ప్రతిజ్ఞాభంగం బయ్యె నని కయ్యంబు కడంగ దక్కి విచ్చలవిడి నొండొ
రులమెచ్చుచుఁ బొంగి చెలంగుదు రప్పుడు నీపూన్కి దీర్చికొ మ్మని పలి
కినం బరాక్రమంబు సవ్యాజం బయ్యె నని మనోవ్యథం జెందుసవ్యసాచిం
గనుంగొనుచు నమ్మాధవుండు మాయాతిమిరంబునఁ దిమిరవైరిం గప్పిన.

క. అది రవి గ్రుంకుటగాఁ గొని
మద మెసకం జెసఁగ నార్చి మనసైన్యంబుల్
వొదలెఁ దల యెత్తి హర్షా
స్పదమతి సింధుపతి యపుడు పడమర సూచెన్. 316.

వ. తదవసరంబున. 317

ఆ. ఎలమిఁ దేరిమీఁద నిలచుండి పడమ ర
శ్మిత్తి చూచుచున్న యిద్ధరాత్మ్మ
ము సకంబు దనుము మసలక యని యరు
నునకుఁ జూపె సైంధవుని మురారి. 318

-: అర్జునుఁడు సైంధవునితల దునుము :-

సం. 7-121-31

క. అతఁడు గని గంధమాల్యా
ర్చిత మై దొన మెఱయుచున్ననితళర ముగ్రో

ద్ధతి నేయ డేగ పులుఁగును
గతిఁ గొనుక్రియ నది హరించె గ్రక్కున శరమున్. 319

వ. అప్పుడు సత్వరుం డై. 320

ఆ. ళారి పార్థ పార్థ సైంధవుతల యిలఁ
బడిన నొప్ప దది నభంబునంద
నిలువఁ జేయు మేను నీ కెఱింగించెద
నత్తెఱంగు దెలియ ననిన నతఁడు. 321

క. పటుశరములమీఁదికి డా
పటికిన్ వలపటికి నపరభాగమునకు ముం
దటికిఁ జదల నడపె సము
త్కటగయమున శిరముఁ గందుక క్రీడగతిన్. 322

వ. అట్టియెడ. 323

క. మాయపుఁజీఁకటి విరియుడుఁ
దోయజమిత్త్రుండు మగుడఁ దోఁచెఁ బ్రజకుఁ గో
పాయత్తు లై బలంబులఁ
జేయంగలవారు గడఁగి శితబాణములన్. 324

క. నరుఁ బొదివి రతఁడు వారల
యురవడి వివిధాస్త్రతతుల నుడుపుచు నింగిం
దిరుగ మును నడుపుచుండెడు
శిరమును నేమరక యుండెఁ జిత్రస్ఫురణన్. 325

వ. ఇ ట్లాశ్చర్యకరణ పరిణతబాహువీర్యుం డై విక్రమవిహారంబు సలుపు
చుండి. 326.

ఆ. దనుజవైరి యెంతదడ వింక నిలుపంగ
వలయు సింధురాజుతల నభమున

నెచట వైచువాఁడ నేమిటి కివ్విధ
మాచరింపవలసె ననిన నతఁడు. 327

వ. వినుము వృద్ధక్షత్త్రుం డనుసింధుదేశాధీశుఁడు సంతానకరతపోవిశేషం
బున నీజయద్రథుం బడసె నితండు కుమారుం డై వర్తిల్లుసమయంబున
నొక్కనాఁ డశరీరవాణి వీఁడు సంగ్రామంబున నేమఱి తల దునుమం
బడు నని యాదేశించినం నతం డెల్ల వారును విని వీనిమస్తకంబు మహిం
బడ నెవ్వఁ డేసె వానిశిరంబు శకలశతం బయ్యెడు మని తనతపంబు బలి
మిం బలికి యతనిఁ బట్టంబు గట్టి వనంబునకు నియతుం డై యరిగె
నట్లు గావున. 328

క. ఈతల పుడిమిం బడనీ
కాతనితొడ మీఁద వైచునది యాపని వి
ఖ్యాతం బగుపాశుపతము
చేతన యగుఁ గాక యొంటఁ జెలునె మనకున్. 329

వ. ఆవృద్ధక్షత్త్రుండు శమంతపంచకసమీపంబున నుండునీ వమ్మహనీయా
స్త్రంబు నాశ్రయింపు మనవుడు నర్జునుం డట్ల కాక యని భక్తియుక్తం
బుగా నియతమతిం దత్ప్రయోగం బాచరించిన నద్ది వ్యసాధనంబుసాయక
పరంపరాకారం బయి యాశిరం బట గొని చని తదాశ్రమద్వారంబు
సొచ్చునప్పు డజ్జనపతి జపయుక్తుం డై యుండ నమ్మహాస్త్రంబు మాహా
త్మ్యంబున నమ్మస్తకం బతనితొడమీఁదఁ బడిననతండు తదీయస్పర్శంబున
నెఱింగి దిగ్గన లేచుచుం ద్రోచిన నది భూతలపతితం బగుటయు. 330

తే. పగిలి యాతనితల నూఱుపఱియ లయ్యె
శౌరి విజయుని నగ్గించె సకలభూత
ములు మహోద్భుతరసమున మునిఁగె నపుడు
సంహరించె నయ్యస్త్ర మాసవ్యసాచి. 331

క. ఇవ్విధమున సైంధవుతలఁ
గవ్వడి యట నడపుశక్తి గనుఁగొని సేనల్

నివ్వెఱఁ గంద మనంబుల
క్రొ వ్వడఁగెను దొరల కెల్ల గురువంశనిధీ. 332

సీ. సైంధవుఘోరకబంధంబుదల యిలఁ
బడునంతకును దేరిపైన నిలచి
మఱి కూలుటయును విస్మయము గావించేఁజూ
పఱ కట్లు పార్థుండు ప్రతిననెఱపె
నీతనూభవులు గన్నీళ్లులు దొరఁగ న
త్యంతశోకముఁ బొంది రచ్యుతుండు
నన్నరుండును బరమానందకందళి
తాత్ము లై రత్తఱి ననిలసుతుఁడు

ఆ. నలిఁ జెలంగి సింహనాదంబు సేసిన
విని యుధిష్ఠిరుండు విజయుపూన్కి
నెఱయు నెఱిఁగి హర్షనిర్భరాకృతి యయ్యె
నుల్లసిల్లి రతనియోధు లెల్ల. 333

వ. అచ్చట నార్పులుఁ దూర్యనినదంబులుఁ జెలంగెఁ దద్బలంబులుఁ బరమ ప్రమోదంబున నొందె నని సంజయుండు సైంధవవధప్రకారంబు ధృతరాష్ట్రున కెఱింగించె నని చెప్పినఁ జిత్తంబు గొతుకాయత్తం బగుచుండ నటమీఁదివృత్తాంతం బెఱిఁగింపు మనుటయు. 334

ఉ బిందుచిదాత్మనాదమయపీఠచతుష్కలసద్విహారని
ష్యందిసుధాకృతీ పగమసౌఖ్యవిధాయక చిత్స్వరూప ని
ష్పందనిరంజనాస్ఖలితశాశ్వతనిర్మలవైభవా మహా
నందరసైకతాత్మలయనక్రమనిష్కల బోధపుష్కలా. 335

క. ఆస్తికచేతస్సహితా
కాస్తుభరత్నాస్థిమాలికాకబలితవ
ఱస్తల సుమహితనిగమ
ప్రస్తవనీయప్రకార పరమోదారా. 336

మాలిని. శ్రుతిఫలరసభావస్తుత్యమూర్తి నతార్తి
ప్రతిహనన నితాంతప్రౌఢహేలావినోదా
యితభువనవితానాహీన నిర్వాహమోహ
వ్యతికరతిమిరప్రధ్వంసనాదీపరూపా. 887

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్త్రి బుధారాధన
విరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన శ్రీమహాభారతంబున
ద్రోణపర్వంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము

ద్రోణపర్వము - పంచమాశ్వాసము

—o—

క. శ్రీధామలసదపాంగ
వ్యాధూతప్రణతదురితవర్గ నిరోహా
ద్భోధాత్మకదేహా జగ
దాధారవిహారనిపుణ హరిహరనాథా. 1

-: కృష్ణార్జునులు సల్లాపంబు లొనరించుచు ధర్మజుకడ కరుగుచుండుట :-

సం 7-122-1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లద్భుతోదారం
బగు నరనారాయణుల విక్రమవిహారంబు విని వెఱఁగంది యూంబికే
యుండు సంజయుదిక్కు మొగం బై. 2

క. ఇవ్విధమున సైంధవుఁ డా
కవ్వడిచేఁ బడిన విభవఁ గౌరవు లెల్లై
రవ్వార్తి నెప్పు మనవుడు
నవ్విభునకు నాతఁ డిట్టు లనియె నరేంద్రా. 3

వ. అట్లు పాండవబలంబులు పొంగి కడంగి కుంభసంభవుమీఁదం గవిసి
కయ్యంబు సేసె నాసమయంబున నిక్కడ 4

చ. కృపుఁడును ద్రౌణియుం గడఁగి క్రీడిపయిఁ శరవర్షముల్ మహో
గ్రపురభసంబునం గురియఁగా నవి మాన్చి యతండు వారలం
గుపితుఁడు గాకయుఁ విశిఖకోటుల నల్లన కప్పు వెల్లునం
గృపనిశరీర మెయ్య నొఱఁగెఁ రుధిరచ్యుతి మూర్ఛ వచ్చినన్. 5

వ. ఇట్లు కృపాచార్యుండు రథంబుమీఁదం బడినఁ దశ్సారథి దేరు దొలంగం
దోలుకొని పోయె నశ్వత్థామయు నోహటించి తొలంగెఁ దక్కటిరథికులు

పై బెట్టం జాలక యంతంత నిలిచి రట్లు శారద్వతుండు దనయమ్ముల
మూర్ఛిల్లుట సూచి సవ్యసాచి వగచె నప్పు డన్నరునిఁ గౌఁగిలించుకొని
వారాయణుం డి ట్లనియె. 6

క. కురుబలముఁ దొడరి గెలువఁగ
సురగణముల కైన నరిది శూరోత్తమ నీ
వురవడి గెలిచితి భాగ్య
స్ఫురణంబును బాహుబలముఁ బొగడం దగదే. 7

క. ఆవృద్ధఋత్తృితపము
వావిరి నోర్వంగ నీకు వచ్చినటుల దు
ర్భావుఁ డగు కర్ణ నోర్వం
గా వచ్చినఁ గాదె వాకుఁ గడుఁ బ్రీతి యగున్. 8

చ. అనవుడు నాతఁ డి ట్లను మహాత్మ భవత్కరుణం బ్రతిజ్ఞ యే
మ నెఱపఁ గంటిఁ బాండవమనోరథసిద్ధి భవద్దయాసమృ
ద్ధి నగుట వింతయే భవదధీనులకున్ విజయంబు బ్రాఁతె నీ
పను పొనరించువార మట భారము నీయదిగాదె యెప్పుడున్. 9

తే. అనుడు నుద్గతమందస్మితాస్యుఁ డగుచు
దనుజమర్దనుఁ డతనితో ధర్మతనయుఁ
గానఁ బోవంగ వలయు భాస్కరుఁడు గ్రుంకు
చున్నవాఁ డని పలికిన నన్నరుండు. 10

వ. అట్లు కాక యనుటయుఁ గదిలి భీమసేనుండును సాత్యకియును యుధా
మన్యుండును నుత్తమౌజుండును సముచిత సల్లాపంబులు సేయుచుఁ దో
నేతేర సాంద్రశోణితపూరసేకంబున ఘోరం బైనసంగ్రామతలంబునం
జనిచని శౌరి సవ్యసాచి నాలోకించి. 11

చ. కరులు రథంబు లశ్వములు గాలుబలంబు చమూపతుల్ మహీ
శ్వరు లఖిలాస్త్రశస్త్రములు చామరముల్ గొడుగుల్ సిడంబు లా
భరణము లి త్తెఱంగునను బార్థ కడుం జెలువొందెఁ జూడ సం
గరమహి చిత్రవస్త్రమునఁ గప్పినచందముఁ దోఁపఁ జేయుచున్. 12

వ భవదీయబాహావిహారంబు నుదారత్వం బిట్లుండునే యని యగ్గించుచు
నరిగి సమయోచితం బగుటయును బ్రతియోధులు లేచ్చవడి యునికిం
జేసియు సమరంబు సాలించి తమరాక కెదురుచూచుచుం గూడికొని
యున్నయుధిష్ఠిరాదుల సమీపం బగుటయుం బాంచజన్యంబు పూరించినం
దాండవాగ్రజుండు 13

సైంధవుని సంహరించి కృష్ణార్జునులు వచ్చి ధర్మజునకు నమస్కరించుట

సం. 7-124-1

తే రథము డిగ్గి హర్షాశ్రులు గ్రమ్ము దేర
నెదురుకొనుటయు సంభ్రమ మెసక మెసఁగఁ
బార్థుఁడును గేశవుండును బాదచారు
లై రయంబునఁ జని మ్రొక్కి రవ్విభునకు 14

వ. ఇట్లు ప్రణమిల్లిన. 15

క. నరపతి యానందాశ్రులు
గరసరసిరుహాముల నొత్తి కను దనియఁగ న
య్యిరువురఁ జూచుచు మేనులు
గరు పాఱఁగ గ్రుచ్చి యొక్క కౌఁగిటఁ జేర్చెన్. 16

వ ఇవ్విధంబున నాలింగనంబు సేసి యర్జునుతో నిట్లనియె. 17

క. చేనెత్తురు గాకుండం
గా నాసైంధవునిఁ జంపి క్రమ్మఱ మీరల్
రా నోచితి నాభాగ్యం
బేన పొగడునట్టి దయ్యె నీతనికరుణన్. 18

క అని వాసుదేవుఁ జూపిన
విని యాతఁడు నీదుకోపవేగంబున దు
ర్జనుఁ డాజయద్రథుఁడు వొలి
సిన నెవ్వరి కెట్లు సేయఁ జెల్లదె యనినన్. 19

వ. అమ్మహీపతి యమ్మహాత్ము నుద్దేశించి. 20

క. దేవాసురసంఘంబులు
నీ వలిగిన రూ పడంగు నీకూరిమి సా
ఖ్యావహ మఖిలజగములకు
దేవ భవద్భక్తు లరులఁ దీర్చుట యరుదే. 21

వ. అని మఱియు ననేక ప్రకారంబులం బ్రస్తుతించి భీష్మాదు లతని కతన మడియుట యుగ్గడించి నీవు కోపించినట్లు వర్తించుటఁ గౌరవులు సెడిర కాఁ దలంచెద ననుటయు నచ్యుతుం డాభూపాలు నాలోకించి ధర్మో త్కృష్టుండ వగునీకు నరిష్టం బాచరించినవారికిఁ జెడకుండ వచ్చునే యనునెడ ననిలసుతుండును సాత్యకియును దనువులఁ గ్రొత్తగంట్లు గొమ రార నద్ధరణీపతిచరణంబులకుఁ బ్రణతు లైన నతం డెత్తి కౌఁగలించు కొని వారలు కుంభసంభవకృతవర్మాదుల సంరంభంబు మర్దించుట వేర్కొని యభినందించె యుధామన్యుండును నుత్తమౌజుండును దగిన తెఱంగునం గాంచినవారి నుచితవచనంబుల సంభావించెఁ దదీయసైన్యం బెల్లను బ్రమోదభరితం బై కయ్యంబునకుం గాలుద్రవ్వుచుండె నాసమ యంబున శోకవిస్మయవివశుం డగుచు దుర్యోధనుం డంతర్గతంబున. 22

ఉ. ద్రోణుఁడు కర్ణుఁడుం గృపుఁడు ద్రోణసుతుండును నేల వాని గీ
ర్వాణులకైనను జెనయవచ్చునె యెవ్వరు నాజిఁ గౌరవ
త్రాణపరాయణత్వమున దర్పము సూపఁగ లేమి దెల్ల మ
క్షీణపరాక్రముం డయిన క్రీడికి నిక్కపుటల్క వచ్చినన్. 23

వ. అనుచు నుత్సాహరహితం బైనచిత్తం బుత్తలపడఁ గుంభసంభవుపాలికిం బోయి పరులజయంబును దమవారు సమయుటయు నుగ్గడించి మఱి యును. 24

సీ. బల్లిదుఁ డగు భీష్ముఁ బడ వైచి సోదర
వర్గంబుఁ దాను ననర్గళముగఁ
గ్రాలెడు నేచి శిఖండి యింతకు మున్న
పొలిసె నేడఁ దౌహిణులు గిరీటి

చేత సైంధపుపాటు సెప్ప జిట్టలు నాకుఁ
బూని యేతెంచి కాంభోజవిభుఁడు
జలసంధుఁడును సుదర్శనుఁడును లోనుగాఁ
గలుగు భూపతులు పెక్కండ్రు నేఁడు

తే. గలనఁ గూలిరి వీరిలోకంబ యైన
నొండెఁ బాంచాలబలమును బాండవులను
దండిసై తెగఁ జూచిన నొండెఁ గాక
యెట్లు వాయు నాకిందఱబుణము సెపుము. 25

ఈ. నరుఁ డనుఁగుబంటు గావునఁ
బొరిగొనఁ జొర వీవు సూతపుత్రుఁ డొకఁడ మా
ర్తుర మార్కొనియెడు నతనికి
వెరవును గఱతలును లేవు వీరుం డగుటన్. 26

వ అతఁడునుం బోరి పోరి చేడ్పడి సైంధవుం గోలుపోయె ననవుడుఁ గట
గటంబడి యాచార్యుం డతని కిట్లనియె. 27

చ ననుఁ మది దూఁటు వోవువచనంబుల నేటికి నిట్లు నొంప న
ర్జునుని జయింపరామి పలుచోటులఁ జెప్పనె దేవకోటికై
ననుఁ నవిజయ్యు భీష్ముఁ బ్రభనంబున నాతఁడు సంపఁ గౌరవుల్
మన రని తోఁచె నాకు నభిమానముఁ గాచుటకై పెనంగెదన్. 28

ఆ. శకునిచేతి యడ్డసాళ్లులు నేఁడు గాం
డీవముక్తబహుపటిష్ఠబాణ
మూర్తిఁ గవిసి నీకు నార్తి యొనర్పంగ
నాఁక గొనఁగ నెట్టు లగుఁ గుమార. 29

క. భూరమణ విదురుఁ డమ్మొయి
వారింపఁగ నతులపుణ్యవతిఁ గృష్ణను మీ
వారెల్లఁ జూడఁ బఱచిన
క్రూరపుఁ బాపంబు ఫలంబు గుడుపక యున్నే. 30

క. ఆసభ నీవును మీదు
శ్వాసనుండును గర్ణుఁడును బ్రళ్తచరిత్రో
ద్భాసితు లగు పాండవులకుఁ
జేసినకీ డెల్లభంగిఁ జెఱుపదె మిమ్మున్. 81

ఉ. అన్నివిధంబులం బటీచి యైనను నక్కటికంబు లేక వా
రి న్నెటి మాలి కానలఁ జరింపఁగఁ బంచినఁ బోయి వచ్చి య
య్యన్నయుఁ దమ్ములుం దమకు నయ్య సగం బిల వేఁడి కాన కి
ట్లున్నను వారి మార్కొనుట కోర్చితి నే నొక బ్రాహ్మణుండనే. 82

క. నీవును నచ్చటఁ బన్నిన
నీవారును సైంధవుని ననిం బడకుండం
గావఁగఁ జాలర యేనును
నీ వాఁడన కాన యేల నిందింపంగన్. 83

వ. అని వీడనాడి వెండియు. 84

క. పాంచాలురుఁ బాండవులు ను
దంచితగర్వమున ననికిఁ దటీమి యొడలు మం
డించుచు నుండఁగ ని ట్లుడి
కించెద వొకవలన నీవుఁ గీడుపలుకులన్. 85

-: ద్రోణుఁడు పాంచాలుర జంపక కవచంబు విడువ నని
ప్రతిజ్ఞ సేయుట :-
సం. 7-128-32

వ. అని పగతురయుత్సాహం బుపన్యసించి. 86

క. పలుకుల బనిలే దిఁక
తలపెట్టక పోరువా రుదగ్రత నేనుం
జలము మెఱయఁ బాంచాలుర
బొలియింపక కత్తళంబు పుచ్చ నరేంద్రా. 87

క. కావున మనసై న్యంబులు
నీవ నెడక సంగరంబు నేయునటులుగా
నీ వుత్సహించి నిజబా
హావిభవము సూపు శక్తి కనురూపముగన్. 38

వ. అని తెంపు నేసి. 39

క. భూసురభక్తియు వృద్ధో
పాసనముం గలిగి ధర్మపథవర్తనని
ర్వ్యాసక్తుఁడ వగు మనఘూ
నాసుతు బోధింపు వగపునకుఁ జొరకుండన్. 40

వ. నాచేతఁ దెగనిపాంచాలురు గలిగి రేనియు వారిం బోనీక పొదివి తెగఁ
జూచునది యని చెప్పుము. 41

క. అని పలికి గాఢనిశ్చయ
మున వదనం బెలమిఁ బొంద మును కలఁగిననీ
మొన లెల్ల నొక్కమొగముగ
నొనరిచి తలకొలిపె భూసురోత్తముఁ డనికిన్. 42

వ. అ ట్లాచార్యుండు పురికొల్పినం గౌరవపతి సమరసముత్సాహరహితం
బగు మనంబుతో సూతనందనుఁ జేర నరిగి యి ట్లనియె. 43

క. అరుల కభేద్యం జగున
ప్పరుసున బలుమోహరంబు వన్నించి తుదిం
జొర విడిచెఁ గాని గురుఁడ
న్నరు నాఁగఁడ యతఁడు గీడు నాకుం జూడన్. 44

క. ఒకఁ డట్లు సొచ్చి భూవ
ప్రకరంబులఁ గూల్చి సింధురాజుఁ దునిమె నె
ట్లొకొ యతనికడిమి కుంభజు
నికి వారింపంగ రామి నిక్కం బరయన్. 45

క. తనమాట నమ్మి సైంధవు
మొనకుం దెచ్చితిమి గాక ము న్నెఱిఁగిన వా
తని నింటఁ బెట్టి వత్తుము
మనసేనయు నివ్విధమున మడియక యుండున్. 46

క. మన మెంత సెట్టలమొ ఫ
ల్గునుపై నాతనికి నంత గూర్మి గలిగె నే
మనఁగల దింక నతనిఁ గొని
యని సేయుద మనుట కార్య మగునే మనకున్. 47

చ. అన విని కర్ణుఁ డి ట్లనియె నగ్గురు దూఱఁగ నేల యాతఁ డో
పినటుల పోరుఁ గాక నరుబీరము లావును నెక్కు డైన వా
ని నుడుప వచ్చునే విధియ నేర్చు విషం బిడి యిల్లు గాల్చి కా
ననమున కేఁగఁ జేసి యొకనాళముఁ గంటిమె గొంతిసంతతిన్. 48

క. కావున మనసైంధవునిఁ
దైవమ తెగటార్చె వంతఁ దలరి మనమునం
జేవ సెడ నేల పోరం
గా విధి పంచినటు లయ్యెఁ గడఁగన వలయున్. 49

క. అనునెడఁ బాండవసేనలు
మొనసి కదియ నడచె నీదుమొనలుం దగ మా
ర్కొనియె నిటు లుభయబలములు
ననిమిషులకు వేడ్క పుట్టునట్లుగఁ బాఁకెన్. 50

క. తురగము తురగముఁ గరి కరి
నరుఁడు నరుఁడు దేరు తేరు నలిఁ బాఁకినయ
ప్పురుసఁదన మేమి సెప్పుదుఁ
బొరి మిడుఁగుఱు లెగసి కైదువులపొడి రాలెన్. 51

వ. అట్టియెడ నీకొడుకు సైంధవునిచావునకు దుఃఖతుం డగుటఁ బ్రాణం బులదెస నిరపేక్షుం డయి కడంగినం గని ద్రోణకృపకర్ణులు వారింపం ద్రోచి తలకడచి దర్పప్రచండగతిం బాండవసైన్యంబు సొచ్చి నిశితవివిధ

శిఖపరంపరలు పర గించినఁ జతురంగంబులయంగంబులు ధరం దొరఁగి చిక్కువడి మదకలమాతంగంబు గలంచినకమలాకరంబుచందం బయ్యె నప్పు డందుఁ జేయంగలబలుమగ లెల్ల నొక్కమొగిం గవిసి యమ్మహీపతిం బొదివిన నతండు భీమసేనుఁ బదిబాణంబులను నకులసహదేవద్రుపద విరాటద్రౌపదేయుల మూఁడుమూఁడుమార్గణంబులను శిఖండిని నూటను ధృష్టద్యుమ్ను డెబ్బదింటను ధర్మపుత్రసాత్యకుల నైదైదమ్ములను ఘటోత్కచు నఱువదినాలుగింటను నొప్పించి కేకయచేదిప్రముఖయోధవరుల ననేకసాయకంబుల బెట్టు వడిచి సింహనాదంబు సేసిన. 52

క. ఆధర్మనందనుఁడు స
క్రోధాత్ముం డగుచు నేసెఁ గోదండము ను
గ్రైధరఁ దొరఁగఁగ నాతఁ డ
బోధంబునఁ దేరిమీఁదఁ బొలుపటి వ్రాలెన్. 53

తే. ఇట్లు మూర్ఛిల్లుటయుఁ గౌరవేశ్వరుండు
సచ్చె ననియెడు నెల్కఁగులు శంఖకాహ
ళారవంబులు సెలఁగఁ బ్రియంబు నొంద
వారిబలములు ద్రోణుఁ డేపారి కదిసె. 54

వ. అంత. 55

క. తెలివొంది యుధిష్ఠిర నిలు
నిలు మని రభసమునఁ దాఁకు నీసుతుఁ గని యా
బల మేచిన నీబలముం
బెలుచ నిగుడ నపుడు రణము భీషణ మయ్యెన్. 56

వ. అనిన విని ధృతరాష్ట్రుం డట్టి యెడ నాచార్యుం డెవ్విధంబున నరివధంబు సేసె నిందలియందలి చేయంగల నైనికోత్తము లెత్తెఱంగునం బెనంగిరి చెప్పు మనవుడు సంజయుం డిట్లను నట్లుభయబలంబులుఁ బురికొని పోరుచు నుద్దండరయంబు మెఱసి యుధిష్ఠిరప్రముఖపాండవులును నైనే యాదియాదవులును ద్రుపదప్రభృతిపాంచాలురును విరాటపురస్సరమా

త్సన్యలును గుమారవర్గంబును మఱియు ననేకదండనాయకులును సాయ
కాసారంబు పరగించుచు భారద్వాజుపై నడరిన నతండత్యుదీర్ణుండయి
కర్ణుండు మొదలుగాఁ గలబలుమగ లిరుగెలంకుల సంరంభంబునం దఱుమ
విజృంభించె నయ్యవసరంబున నెగసినథరణీపరాగంబు జనంబులచూడ్కులు
నిగుడ నీక యుండె నాలోనన భుండాలసుభటఘోటకంబులయంగంబులం
గ్రమ్మ్రెదెంచురుధిరం బది యడంచిన నమ్మ్రొనలకడంక రెట్టించె నప్పుడు
కౌరవులదిక్కున ఘూకసృగాలరవంబులు సెలంగ వారది సరకు సేయక
సమరోన్మత్తులై నెత్తురుడేఱులు వాఱఁ గేలి సలిపి రాసమయంబునఁ
గేకయరథికులును ధృష్టద్యుమ్నతనయులును లోనగువారిం బెక్కండ్ర
నక్కుంభసంభవుండు నుఱిపియుఁ మఱియుఁ బలుపురఁ బఱపియుఁ గడిమి
నెఱపం బ్రతాపశీలుం డగుళిబి సాహసరసికుండై. 57

క. ఉరవడిఁ దాఁకుటయును బది
శరము లతనిమేనఁ గ్రుచ్చె సాయకగురుఁ డ
చ్చెరు వగుమగఁటిమి నతఁడు
ద్ధురుఁ డై తత్సాతుళిరము ద్రుంచెం బెలుచన్. 58

తే. త్రుంచి తోడన ముప్పదితూపు లతని
యొడల నాటుడు హయములమెడలు సూతు
గళము నజ్జనపతికు త్తుకయును దునిమె
ఘోరభల్లషట్కమ్మునఁ గుంభభవుఁడు. 59

వ. అప్పుడు. 60

తే. భానుమంతునిఁ జంపినపగ మనమునఁ
బెట్టికొని యుండి యాతని పట్టి భీమ
సేనుపై వడిఁ గాళింగసేనఁతోడ
గవిసి నారాచధారలఁ గప్పి యొత్తె. 61

క. కినిసి ఖకమర్దనుఁడు వెసఁ
దనయరథము వానితేరు దాఁక ఖఱపి యా

తనమీఁద నుటకి క్రుమ్మెం
గనుకని నెంపపొడి సెదరఁ గాలం గేలన్. 62

-: భీమసేనుఁడు దుర్మదదుష్కర్ణులం జంపుట :-

సం. 7-130-22

వ. అమ్మహోగ్రసముద్ధతిం జూచి పాంచాలసైనికులు సింహనాదంబులు సేసిన సహింపక సూతసుతుండును రథోదరులును వచ్చిరుం బొదివిన నతం డద్భుతంబుగా ధ్రువునరదంబుమీఁదికి లంఘించి వానిఁ బిడికిటిపోటునఁ జావం బొడిచి జయరాతునిపైఁ గవిసి యాతని నతనిసూతునిఁ గాళ్లు లిరుగేలం బట్టి బెట్టిలపై వ్రేసి గతాసులం జేసిన నలిగి కర్ణుండు శక్తి వైవ మలంగి వెరవున నొడిసికొని చానిన యవ్వడముడి యతనిపై వైచినం గని గాంధారమహీవల్లభుండు భల్లంబున నడుమన నఱకె నంత గురుకుమారు లమ్మారుతిం జుట్టుముట్టి విశిఖంబులు నిగిడించిన గోపించి దుర్మదుని తేరి కురవడించి తురంగంబులం బొరివుచ్చి సారథిం జదిపిన నాతండు దుష్కర్ణస్యందనం బెక్కి నయ్యురువురు నప్పాండుతనయు తనువున మెఱుంగుటమ్ములు గిటిగొలుపం గిట్టి యారథంబు గూల నవలీలం దన్ని దుర్యోధనద్రౌణికృపకృతవర్మకర్ణశల్యశాఖ్లాకులు సూచు చుండ నక్కుమారుల నిద్దఱం గాల నొక్కనిం గేల నొక్కనింగా సమయించె నివ్విధంబునం జిత్రవధవిహారంబున విజృంభించు నాభీమసేనుం జూచి రుద్రుండు రభసోద్రేకంబునం జాండవేయులకుఁ దోడ్పడం జను దెంచెం గాక మానవు లిట్టివారునుం గలరే యనుచు నీవారెల్లను వెఱ చఱచి యిద్ద ఱొక్కతెరువునం బోక పఱచిరక్కుమారకంఠీరవుం డుక్కు నం దమసేనదిక్కు సూచి యెట్టివిరిచామరలం దెగడుకన్నులం గాంతే యాగ్రజు నుపలక్షించి కేలుమొగిచి ఫాలంబునం జేర్చునప్పుడు తన్మా ర్తి నతండును నకులసహదేవద్రుపదవిరాటులును దేటిచూడ శంకించి మాఱుమొగంబులతో నగ్గించి రాసమయంబున. 63

క. కడువడి గురుఁ డనిలజుపై
నడరినరాధాతనూభవాదులు దో డై

కడఁగుటయుఁ గనుంగొని నీ
కొడుకుగమియుఁ గదిసె నుదితకోపస్ఫురణన్. 64

తే. వారిఁ దలపడి పోరిరి దారుణముగ
ధర్మసుతుఁడును గవలు నుద్దండవృత్తిఁ
దఱుమ ద్రుపదవిరాటసాత్యకులు మఱియుఁ
జేయఁ గలయట్టి మేదినీనాయకులును. 65

వ. అయ్యవసరంబున సోమదత్తుండు దనకు సాత్యకి సన్నిహితుం డగుటయు నతనితో నిట్లనుఁ ద్రిశాయోపవిష్టుం డగు భూరిశ్రవుం జంపి తది బోయ చందంబు గాక రాజధర్మం బగునే యీరేయి నీవు నాచేత బ్రదికిపోవు వాఁడవే యని పలికి సింహనాదంబు సేసి శంఖంబు పూరించిన నాకై నేయుఁడు భూరిశ్రవుండు సచ్చుట యొప్పదేని నిన్నొప్పెడునట్లు సంవెద నిట్లు రమ్ము శలునిచా వొప్పు నొప్ప దని యుగ్గడింప వది యేమి నీ కెట్లయినం గాని కా దని భంగించె నిత్తెఱంగున నొండొరుల నో నాడి యేటు లాడం దొడంగి రప్పుడు నీకొడుకు ఘోటకస్యందనసందోహస మేతంబుగా నక్కారవునకుం దోడ్పడియె శకునియుఁ దనబలంబునుం దానును నాతనిం గూడుకొనియె నవ్విధంబునం బలువు రొక్కనిపైఁ గవి సినం గని ధృష్టద్యుమ్నుండు భూరిసైన్యసమేతుం డై వారల నెదురొక్క నం బోరు ఘోరం బయ్యె నట్టియెడ. 66

తే. సోమదత్తుఁడు తొమ్మిది సునిశితాస్త్ర
ముల శినిప్రభు నేసిన నలిగి యతఁడు
నతని నన్నియమ్ములన మూర్ఛితునిఁ జేయ
రథము దొలఁగంగఁ దోలె సారథి గలంగి. 67

మ. కని ద్రోణాత్మజుఁ డేచి సాత్యకిభుజాగర్వంబు మాన్పింతుఁ బో
మ్మని పోఁ బో నడుమఁ ఘటోత్కచుఁడు ఘోరాకారదైత్యవ్రజం
బును దానుం బటుభంగిఁ దాఁకుటయు నీపుత్రుండుఁ గర్ణుండుఁ ద
క్కినవారఁ బెఱ వానితోడియనికిం గ్రీడించి రుర్వీశ్వరా. 68

వ. అట్లు సంధ్యాసమయసంవర్ధితబలుం డగు నప్పూర్వగీర్వాణునికో ల్తల
కోర్వక మేటిమగ లెల్లం దొలంగిన. 69

క. గురుసుతుఁ డొక్కరుఁడును సు
స్థిరుఁ డై తద్బాణనిహతిఁ దెరలక యతిని
శరనారాచంబులు పది
యురమున నాటింప దానవోత్తముఁ డలుకన్. 70

క. వడిఁ జక్రంబున వైచిన
నడుమన గురునందనుండు నఱకెం బుణ్యం
బెడలిన నరుసంకల్పము
వడువున నది వమ్మి గాఁగ వసుధాధీశా. 71

-: అంజనపర్వం డశ్వత్థామతో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-131-44

వ. అప్పు డద్దనుజునితనయుం డంజనపర్వం డశ్వత్థామం దలపడి బలుతూపు
లం బొదివిన బెదరక యతం డయ్యసురవీరునివిల్లుద్రుంచి విరథుం జేయు
టయు వాఁడు కరవాలంబు గొనినం దునిమె గద వైచిన దుమురు సేసె
నింగి కెగసి మ్రోఁగుచుం బాషాణవర్షంబు గురియ నదియుసు వారించి
యమ్మాయావిమేన మేఘుంబున గిటీకొను తరణికిరణంబులం గ్రేణిసేయు
పటుబాణంబుల నిగిడించె మగిడి యొండురథంబున నరుదెంచినఁ దల
ద్రెంచె నిట్లు గురుపుత్రుండు వానిం బరిమార్చి పేర్చి పాండవబలంబులఁ
బరిమార్పం దొడంగినం గని కడంగి హిడింబానందనుండు నిలు నిలు నా
బారిం బడి యొందుఁ బోవచ్చు ననవుడు నారథికుం డతని నవలోకించి.72

ఆ. వలదు రన్న పిన్నవాఁడవు దండ్రి నే
నకట నిన్ను జూచి యలుగ రాదు
వెనఁగు మొరులతోడ ననవుడుఁ బుత్రతో
కాంక్షితప్తుఁ డైన యతఁడు గనలి. 73

క. ఎక్కడి తండ్రివి నీ వే
నక్కాంతేయులకుఁ గొడుక వై పగతురవే
రుక్కు సహింతునె తనయుం
గ్రక్కించెద నిపుడ పట్టి కండలు దిందున్. 74

క. అని పలికి యిరుసులంతలు
సునిసితబాణమ్ము లేయుచుం దటిమిన ద్రో
ణునికొడుకు వాని నన్నిటిఁ
దునుమ నసురమాయఁ బెటిగి దుర్దాంతగతిన్. 75

క. గిరి యై పటుతేర నళని
శరమును మేఘత్వ మొంది సాయకవృష్టిం
గురిసినఁ బవనాస్త్రంబును
బరువిడి నిగిడించి గురునిపట్టి దెరల్చెన్. 76

సి. హ్రేడింబుఁ డల్గి యుగ్రాకృతిఁ గవిసిన
దనుజగణంబు మాతంగతురగ
రథనివహంబుతో రారాజు మొన లెల్ల
నొక్కెత్తుగాఁ బ్రేల్చి యురవడింప
నన్నరనాథుండు విన్నఁబోయిన గురు
తనయుండు నీకు నీయనికి నేమి
పని నీవు సంభ్రమింపకుము దానవుల న
క్కడిమానవులను బ్రేల్మిడి నడంతు

ఆ. ననిన సంతసిల్లి యతఁడు సౌబలుఁ జూచి
వీరె ద్రౌణిబాణదారితాంగు
లై రి పాండుసుతులు దేరిగములతోడ
సత్వరముగ నరిగి జయము గొనుము. 77

వ. అని యవ్వలను సూపి కృపకృతవర్మకర్ణవృషసేనులను దుశ్శాసనప్రముఖు
లైన కొందఱు దమ్ములను నిరూపించి వీరును నీవును గూడుకొని కవి

యుం డని పనిచిన నతండును బింకంబుతోడం బోయె నశ్వత్థామభీమనంద
నుల సంగ్రామంబు భీమం బయ్యె నట్టియెడ నాఘటోత్కచుండు. 78

మ. పటుబాణాహతి ద్రౌణియంగము చలింపం జేసి తచ్చాప ము
త్కటవేగంబునఁ ద్రుంచినం గినిసి యాతం డొండువి ల్లెత్తి యు
ద్భటబాహాబలశౌర్యముల్ నెఱపె నాదైత్యుండు సైన్యంబు నొ
చ్చుటయుం జచ్చుటయుఁ మహీపతికి మెచ్చుం బ్రీతియుం జేయఁగన్.

వ. ఇట్లసురబలంబు నశ్వత్థామ సించి చెండాడం బాండవబలంబులు దర్పం
బేది మార్పెట్ట లేక చూచుచుండ నుద్దండపరాక్రముం డగు నాఘటో
త్కచుండు దర్పంబున నెక్కటెక్కటి తలపడి పరిఘంబున వైచినం బట్టు
కొని యతండు దానిన యద్దానపు వై వైచుటయు వాఁడు దొలంగ
నుటికి ద్రుపదనందనస్యందనంబునకుం బోయె నయ్యుగ్రసాధనం బతని
తురంగసారథిరథంబుల రూపడంచిన. 80

ఆ. ఒక్క తేరిమీఁద నుండి ధృష్టద్యుమ్న
భీమసేనసుతులు పెనఁగి రస్త్ర
గురుతనూజువీఁక దెరలక యంత ను
ద్దామసేనతోడ భీము డడరె. 81

వ. అప్పు డశ్వత్థామ నవ్వుచు నమ్మువ్వురం గ్రొవ్వఱి సేసి భాసమాన
మార్గణంబులు నిగిడించిన. 82

మ. భటపాత్రంబుల ఘోటకాంగముల కుంభత్కుంభికాయంబులం
జటులస్యందనఖండసంచయములఁ సంగ్రామరంగంబు గ
ప్పుట చూడఁ వెఱఁగయ్యె నబ్బలములుం బోకేచి క్రమ్మంగ నె
త్తుటఁ దేల్చెం బొరిమార్చె నాతఁ డడరం ద్రుంచెన్ మథించెం గడున్.

వ. ఇట్లేకాక్షౌహిణీబలద్వయం బాపాదించి యాతపత్ర శతపత్త్రింబును జామ
రమరాళంబును గేశపాశవాలంబును నాయుధమీనంబును మాంసమేదో
మస్తిష్కపంకంబును రక్తజలోద్రిక్తంబును నగునదీప్రవాహంబు నుత్పా
దించె నప్పుడు దర్పంబున సురథుండును శత్రుంజయుండును బలానీకుం

డును బృషధ్రుండును జయానీకుండును జయుండును జంద్రసేనుండును
ఖండరయంబున గదిసి బాణంబులు వరగించిన నప్పాంచాలకుమారుల
నమానుషవిక్రమంబున సమయించినం గోపించి కుంతిభోజతనూజు
లొక్కపెట్ట పదుమువ్వు రతనిం బొదివిన బదుమూఁడు మేటితూపులం
గీటడంచి కెరలి జముచందంబున గర్జిల్లి ఘటోత్కచుం గాలదండంబుఁ
బోని కోలం దేరిపైఁ ద్రెళ్లి మూర్ఛిల్లి నేసిన నోసరిల నయ్యురదంబు
దొడన ధృష్టద్యుమ్నుండు గొనిపోవుటయుఁ బొంగి సింగంబుచాడ్పున
గర్జిల్లిన నిర్జరు లగ్గురునందను నగ్గించి రంతయుం గనుంగొని 84

ఆ పాండవాగ్రజుండు పవనాత్మజునిఁ గూడి
తటిమి సాత్యకియును దాను గవిసె
నంత మూర్ఛదేటి పైడింబుఁ డొక్కతే
రనువుగాఁగఁ జేసికొని కడంగె. ఆ

వ. తోడన ధృష్టద్యుమ్నుండును బరవసంబు నేసిన [illegible] న్యంబు లొక్కట
మొగిన మొనయుటయును మనమూఁకలును సోవ [illegible]
రంబుగా నురవడించిన సందడికయ్యం బయ్యె నందు సంజచీ టి చూపు
నకుఁ జొరవ యీాకున్నను సైనికనికరవివిధాభరణకలాపంబులుఁ జర్మ
వర్మాతపత్రకేతుకీలితరత్నరశ్మిజాలంబులు నాలోకనంబు వాపాదించె
న ట్లిరువాఁగును గలయ బెరసి పోరు నప్పుడు. 86

-: భీమసేనునిచేత బాహ్లీకుఁడు సచ్చుట :-
సం. 7-132-8

శ. శినివరుఁడు సోమదత్తుఁడు
బెనఁగఁగ దోడ్పడియె వచ్చి భీముఁడు గడఁకం
దనమఱఁదికి నక్కారవుఁ
డెనయే యని బిరుదు లాడి యే డ్తెఱ నొంచెన్. 87

వ. అట్టియెడ. 88

శ. అనళికులోని నారస
మున సాత్యకి యేయునెడను ముద్గరమున భీ

మునికొడుకు వైచె రెంటం
దనువున నొవ్వడరి సోమదత్తుఁడు సోలన్. 89

చ. తనయుఁడు మూర్ఛవోయిన నుదగ్రత బాహ్లికుఁ డచ్యుతానుజ
న్మునిఁ దలపడ్డ నాతనికి మించి వృకోదరుఁ డన్న రేంద్రు నే
సిన నతఁ డుగ్రశక్తి వయిచెఁ మెయి నాటుడు సోలి యంతలో
నన తెలివొంది ముద్గరమునం బవనాత్మజుఁ డేచి వైచినన్. 90

క. తలద్రవ్వ లైన నిష్ఠుర
కులిశహతిం బగిలి కూలుకులపర్వతముం
దలపించుచుఁ గురువృద్ధుం
డిలఁ గూలెం బ్రతిబలంబు లే పారంగన్. 91

వ. అయ్యవసరంబున దశరథసుతసన్నిభం బగుభవత్కుమారదశకం బా కిమ్మి
రవైరిం బొదువుటయు దశనిశితబాణంబులం బ్రాణంబులు గొనియెఁ
గర్ణానుజుం డగువృకరథుండు గడంగి వచ్చినం బొరివుచ్చె సౌబలసోద
రులు పన్నిరువురు బరవసంబుసేసినం బడ నేసె నిట్లు పటుపరాక్రమం
బునం బేర్చిన భీమసేనుమీఁద శూరసేనవసాతి మాళవత్రిగర్తబాహ్లిక
ప్రముఖంబు లగు దేశంబులబలంబులు బలువిడిం గవిసినం గని కౌంతేయా
గ్రజుండు సైన్యసంతానసమేతంబుగా నురవడించి భుజాటోపంబు సూపిన
నవి మడిసియుఁ జడిసియు జిక్కు వడియు నుక్కుమడిగియు చూచుచుండ
నాచార్యుని దుర్యోధనుండు పురికొల్పిన నతం డుత్సాహదీప్తుం డై
యాధర్మతనయుఁ డాఁకి వాయవ్యయామ్యవారుణాగ్నేయత్వాష్ట్ర
సావిత్రంబు లగు సాయకంబులు వరుస నేయ నయ్యస్త్రంబుల నవ్వి
భుండు ప్రత్యస్త్రంబుల వారించిన నతం డైంద్రాస్త్రంబున నిజప్రతిజ్ఞ
నెఱపం జూచిన నదియు నట్లయడంగుటయుం గోపించి సకలభూతభయం
కరం బగు బ్రహ్మాస్త్రంబు ప్రయోగించిన నమ్మహీపతియు నమ్మహనీ
యాస్త్రంబునన సమయించె నంత ధృష్టద్యుమ్నుం డతని కడ్డపడిన నార
థికుతోడి యనికిం గ్రీడించి కుంభసంభవుండు. 92

చ. ద్రుపదుని సేన పై నడరి తోలినఁ జూచి వృకోదరుండు దే
వపతిసుతుండుఁ దాఁకి యనివారణ నగ్గురు నొంప నేచి యు
గ్రపువడి మాత్స్యకేకయముఖం బగు పాండవసైన్య మొక్కపె
ట్ట పరగి నీబలంబులకడంక యడంచి మదించి వేర్చినన్. 93

వ. కనుగొని కారవేశ్వరుండు కర్ణుని కిట్లనియె. 94

క. పాండవపాచాలాదులు
గండుమిగిలి బెట్టు దఱుమఁ గౌరవబల మెం
డొండ కలంగెడు నీదగు
దండితనము సూపి కావఁదగుతఱి వచ్చెన్. 95

వ. అనవుడు. 96

శా. చంపం జాలుదు నేనొకండన భుజాశక్తిన్ నరుఁ వెండి మ
ర్దింపం జుల్కన భీమముఖ్యుల భవత్తేజంబు రాజ్యంబుఁ జా
లింపం బూనిక యేను గల్గఁగ రిపు ల్జృంభింతురే చూడు నా
తెంపుంబెంపును నంచుఁ గర్ణుఁడు మహోదీర్ణాకృతిం బొల్చినన్. 97

-: కృపాచార్యుండు గర్ణు నుపాలంభించుట :-

సం. 7-113-12

వ. కనుంగొని గృపాచార్యుం డలంతినవ్వుతో నతని కిట్లనియె. 98

చ. అగు నగు మేలుమేలు మనుజాధిపుఁడుఁ మహి యేలుమాటల
న్మగఁటిమి యిమ్మెయిఁ నెఱపినం జెడుఁ బాండుతమూజకోటియుం
దగు మును ఘోషయాత్రను బదంబడి గోగ్రహణంబునందుఁ బే
రుగొనిన నీకు నిట్లనుట క్రొవ్వులు దక్కుము సాలు నిన్నియున్. 99

వ. అని వెండియు. 100

క. నిన్నును బాండుతనూజుల
నెన్నండును బోరఁ జూచి యెఱుఁగని వారిం

గన్నట్లు పలుక నేటికి
నిన్ని సెనఁటిరజ్జు లనికి నివి దోడ్పడునే. 101

క. క్రీడికి మును మన మందఱు
నోడు సెఱుఁగు దన్నలును ఘటోత్కచుఁడుఁ దగం
దోడుపడ బంధునృపతులుఁ
గూడి నడవ మనకు గెలుపుగొన నెట్టు లగున్. 102

చ. అనవుడుఁ గర్ణుఁ డిట్టు లను నాడినయంతయుఁ జేయఁ జాలుబం
టున కెటులన్న నేమగుఁ గడుం బెలుచ న్మును ద్రోసి కాదె దృ
ష్టి నిగుడఁజేయు నంబుదము సెల్లదు నీపలు కింతపట్టు నై
పన తగునింక నేమనినఁ బాఱుఁడ నాలుక గోయుదుం జుమీ. 103

వ. అని పలికి మఱియును. 104

క. నరు నద్దెసఁ గలవారిని
గురుబల ముబ్బు సెడఁ బొగడ కొఱకొఱగాఁగఁ
గురుని గురుతనయు మ్రదే
శ్వరునను నేమిటిఁ గానివారిం జేయన్. 105

క. ఆని మామఁ బలుకుపలుకులు
విని యశ్వత్థామ క్రోధవివశుం డయి గ్ర
క్కున వాలు వెఱికికొని క
ర్ణునిదెసకుం గవియ భూవరుం డెడసొచ్చెన్. 106

ఆ. నృపతితోడఁ గూడి కృపుడును నెడ సొచ్చె
వార లతనిఁ బట్టి వలదు రోష
ముడుగవలయు ననిన నుగ్రత నాతఁడు
వెనఁగఁ గర్ణుఁ డిట్టు లనియెఁ గనలి. 107

క. విడు విడు మాతం డిమ్మొయి
నడిచిపడఁగ నేల పట్టె దవనీశ్వర నీ

వుడిపెడు తెఱఁగున నాబిరు
దుడుగునె నాచేయిదాఁకి యుడిగినభంగిన్. 108

క. అనుడుఁ గృపాచార్యుం డి
జ్జనపతికిం గాఁగ నేను సైరించిన నే
మని పలికితేని నీకుం
జనియెుం బొమ్మింక వలదు సంభ్రమ మనియెున్. 109

వ. అప్పు డక్కురుపతి గురుపుత్రు నుద్దేశించి. 110

క. గురుఁడును నీవును మద్రే
శ్వరుఁడును గర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు ననున్
ధర యేలింపఁగ నున్నా
రరు మీకుం దగునె సంగరములోఁ గలఁగన్. 111

క. తమియింపు మనుడు నతఁ డురు
శమ మొందిన గర్ణుఁడుం బ్రశాంతుం డై వి
క్రమకేలి సలుపఁ బ్రతిసై
న్యము దెస మొగ మయ్యోఁ బటుగుణధ్వని నెలఁగన్. 112

వ. ఇట్లు గడంగినం బ్రత్యర్థి పార్థివు లయ్యోధవరు నాలోకించి పాండవులకుఁ బాటిల్లిన యనర్థంబుల కెల్ల ను మూలంబు వీఁడ కాఁడే వీనిం బొదువుఁడు పోనీకుఁడు పడవై వుం డనుచుఁ దలపడిన నాసూతసూనుఁడు నిజనామాంకితంబు లగునారాచంబుల నన్నరపతులఁ గరుల నరులఁ దురంగంబుల నరదంబులరూపుమాపి యేపునఁ దదీయాంగంబులు రుధిరంబున మునుంగునటు లేసినం జూచి సవ్యసాచి సాయకజాలంబులు నిగిడించుచుం గవిసిన నతండు మూఁడుమార్గణంబులు దన తనువునఁ జొనుపుటయుం గినిసి యక్కఱిటి ముప్పదిశరంబుల నొప్పించి భుజశిఖరంబున బలునారసంబులు నాఁటించినం జేతివిల్లు వడియెుం బడుటకుఁ దలంకక యక్కర్ణుం డాతురణంబ విల్లుపుచ్చుకొని విచ్చుండు వెడంగుపడు నట్టి వేగంబున వివిధవిశిఖంబులు నిగిడించిన. 113

మ. కడక న్నెఱ్ఱనిచెల్వుఁ దాల్ప నతఁ డుగ్రస్ఫూర్తి విల్ ద్రుంచి యె
క్కుడువేగంబున సూతుమస్తకముతోఁ గూడం దురంగాంగముల్
గడికండంబులు సేసి యారథికు మై గాఁడంగ బెక్కమ్ము లే
యుడు నొవ్వారినఁ బాఱి యెక్కెఁ గృపుతే రుర్వీశ నిర్లజ్జుఁ డై. 114

వ. ఇవ్విధంబున రాధేయుం డోడి పాఱిన నీడంబోవు మనసై నికులం గనుం
గొని కురువిభుండు. 115

క. నిలువుఁడు వెఱ పేటికి నేఁ
గలుగఁగ గాండీవిఁ దక్కుఁగలపాండవులక్
గెలిచెద నిదె చూడుఁడు నా
యలువుఁ జలము ననుచు నడచె నన్నరుమీఁదన్. 116

వ. అప్పుడు కృపాచార్యుం డాచార్యనందనున కిట్లనియె. 117

చ. శలభము వహ్నిమీఁదఁ జనుచందము గాదె నృపాలుఁ డర్జునుం
దలపడఁ బోక యాతని శితప్రదరంబులబారి కగ్గ మై
యెలసినఁ గావఁగా వశమె యీతని నీవును నేను నుండి మొ
క్కలమునఁ బోవనీఁ దగదు గ్రమ్మున నెద్దుము నిల్పు మవ్విభున్. 118

క. అనుటయు గురునందనుఁ డ
మ్మనుజాధిపు వెయిది యేను మాన్పెద బీభ
త్సునికడఁక యేమి మూఁడినఁ
జనియెదు తలకడిచి సాహసక్రియ ననుడున్. 119

ఆ. గురుఁడు పాండవులకుఁ గూర్చు నీవును దాని
నెఱిఁగి బవరమున నుపేక్ష సేయు
దిది మదీయభాగ్యహీనత గాక నీ
వేచితేని నెవ్వ రెదురు సెపుము. 120

క. పలువురుబంధులు నాకై
పొలిసిరి మీ రింకఁ బాండుపుత్రుల దెస రా

వలవదు పాంచాలాదుల
వలన నితిచి గెలువుఁ డేను వారల దీర్తున్. 121

వ. అవిన విని యశ్వత్థామ భూమీశ్వరున కిట్లనియె. 122

క. గురునకు నాకును బాండవు
లరయఁగఁ గూరిమికిఁ బాత్ర మగుదుర యైనఁ
దురుమునఁ జుట్టరికం బను
గరు సిడికొను చేల కలుగుఁ గౌరవనాథా. 123

ఉ. పెక్కుఁరణంబులం గనియుఁ బెద్దయు నమ్మవు నన్ను మద్గురుం
దక్కినవారు మేము విను దాఁపము ప్రాణము లోపినట్లు పే
రుక్కునఁ బోర దైవగతి యున్నటు లుండెదుఁ గాక పాండవుల్
మిక్కిలి వారు నీతలఁపు మే గెలువఁ వశమే మహీశ్వరా. 124

వ. మా కిరువురకుం దోడు కృపకర్ణకృతవర్మమద్రపతులు గల రెట్లును
బాండవసైన్యంబు సమయింతు మూఁడు మని వెండియు. 125

తే. మమ్మ్మ కాదు నీ వెవ్వరి నమ్మ వెట్లు
నమ్మకున్నను నే మగు నరవరేణ్య
ప్రతిబలంబులలోనికిఁ బసులనడుము
సొచ్చుపులివోలెఁ జొచ్చెదఁ జూడు నన్ను. 126

వ. నీ చెప్పినపాంచాలురం బటుపెదఁ దక్కినబలంబులం గలంచెదం గాంతే
యులు దార్కొనినను మార్కొని నిలువరించెద నని పలికి తలకడచి
నడచె నప్పుడు గడంగిన కవ్వడికి మించి పాంచాలకేకయప్రభృతిసేన
లొక్కపెట్ట కవియుటయు నా జెట్టిబిరుదు వివిధవిశిఖపరంపరలు వర
గించినఁ బడలు వడియును బలుదెసలం బాటీయు నబ్బలంబులు వికలంబు
లైనఁ బదుంద్రు రాజులు నిలునిలు మనుచు బరవసంబు సేసిన వారల
జమునివశంబు సేసి యేచిన యయ్యాచార్యసుతుం జూచి రోషావిష్టుం
డై ధృష్టద్యుమ్నుండు దాఁకి నీవు గొందఱ నిర్జించితి నని దుర్జ
యత్వం బెక్కించుకొనకు మేను జుమ్ము వచ్చినవాఁడ ననుటయు నిన్న

కాదె వెదకెద మదాణంబులకుఁ బ్రాణంబు లిత్తుగా కనవుడు నప్పాం
చాలవరుం డతని నుపలక్షించి. 127

క. మీతండ్రికి నే మృత్యువ
నై తోఁచినవాఁడ నగుట యట్లుండె నినుం
జూత మట సనక డగ్గఱు
మా తలఁకక వలదు రిత్తమాటలు మనకున్. 128

వ. అనియె న ట్లయ్యిరువురు నొండొరులం బరుసంబులు వలుకుచుం బలు
దెఱంగుల మెఱుంగుటమ్మల నేట్లాడి రట్టియెడ. 129

మ. ధనువుం గేతువుఁ ద్రుంచి సారథిని రథ్యవ్రాతముం గూల్చి యే
పునఁ బాంచాలతనూజు వెల్గొడుగు సొంపున్ వమ్మ గావించి యా
తనిపార్శ్వంబుల యోధవీరశతముం దన్మాన్యులఁ మువ్వురం
దునిమెన్ ద్రోణసుతుండు రాజు వొగడఁ దోర్గర్వదుర్వారుఁ డై. 130

వ. ఇవ్విధంబున వైరివధం బాపాదించి సింహనాదంబు సేసిన యశ్వత్థామ
కట్టెదుర నిలువ లేక పాండవపాంచాలసైనికులు సెల్లాచెద రైనం గని
ధర్మజసమీరసూనులు ససైన్యంబుగా నతనిం బొదివివం గురుపతియును
గురుసమేతుం డయి సేనలతోడ నడరినన్ బలుకయ్యం బయ్యె నప్పుడు
విజయుండును మనప్రజమీఁదఁ గవిసె నాసమయంబున నంబష్ఠశిబివంగాది
దేశంబులబలంబులు భీమసేనుచేత ఘ్రమ్మగ్గె నాసమయంబున మగధమద్ర
వంగాంబష్ఠాదిదేశంబులబలంబుల సవ్యసాచి సమయించినం గని కినిసి
ద్రోణుండు వాయవ్యబాణంబునఁ గౌంతేయుల మొనలఁ బొక్కాకుల
చందంబునం దూలం జేసిన. 131

-. సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-136-12

క. ఆలిగి నరుఁడు భీముఁడు నిరు
గెలఁకుల నయ్యస్త్రగురునిఁ గిట్టి శరౌఘం
బులఁ దేల్చిన మగుడ ననికి
దలకొని వడి నురవడించెఁ దత్సైన్యంబుల్. 132

తే. అధిపతియు నస్త్రగురుఁడు బేరగ్గలికలఁ
దఱుమఁ జతురంగములుఁ బేర్చి యుఱుక వారి
మొనలతోఁ దాఁకి గాఁడీవముక్తశిఖి
శిఖలవేఁడిమి కోటలి చెదరి పఱచె. 133

వ. అట్టియెడ సోమదత్తుండు సమరోల్లాసంబునం బాండవసై నికుల నిలునిలు
మని యదల్చుచు నిల్చినం గనుంగొని సాత్యకి యతనితోడం దలపడినం
దత్సంగ్రామఁబు భీమం బయ్యె నఁదు. 134

సీ. సాత్యకివి ల్లగ్గచంద్రబాణంబున
నటీకి యాబాహ్లికనందనుండు
ముప్పదేఁమ్ముల నొప్పింప నతఁ డొండు
విలు గొని యాతని నలుఁగుటమ్ము
లై దింట నేసి మహారజతధ్వజం
బిలఁ గూల్చి ధనువు సెక్కలుగఁ జేసే
ఁటునవ్వుతో నాతఁ డుఱక వేఱొకవింట
నేట్లాడఁగా భీముఁ డేసె నపుడు

తే. దాఁకి మీతండ్రిపై ఘటోత్కచుఁడు వైచే
బరిఘమును నది దునిమె నక్కురువరేణ్యుఁ
డపుడు హయసారథులఁ జంపి యతనియుసుఱు
గొనియె బలునారసమున నాశినిపరుఁడు. 135

క. మారుతి యిమ్మెయి నక్కురు
వీరునిఁ జంపించి మోము వికసిల్లఁగఁ దాఁ
బోరెడు నెప్పటిమునుము మ
హీరమణులమీఁదఁ దటిమె నిశపురనాథా. 136

ఉ. చచ్చినసోమదత్తుఁ గని సాత్యకిపై మనవారు గ్రమ్మినం
జెచ్చెర ధర్మజుం డతనిఁ జేకొని వారలఁ దూలఁ దోలుడుఁ
వచ్చి గురుండు విల్ నటీకి వైచి సిడంబును డొల్లఁ జేసి మే
నుచ్చి చనంగ వేయ నతఁ డుద్భటరోషమహోగ్రమూర్తి యై. 137

క. వేలొకవిలు గొని యెమ్మెల
గీఱ మెఱుఁగునారసములు గిటికొలిపిన నో
టాటి మెయిం గ్రొన్నెత్తురు
వాఱ నతఁడు దేరిమీఁదఁ బడి మూర్ఛిల్లెన్. 138

వ. కొండొకసేపునకు సేద దేఱి యక్కుంభసంభవుండు విజృంభించి వాయు
వ్యం బగుశరం బేయుటయు నాభూవిభుండు దద్దేవతాకం బగుసా
యకంబున శమియింపం జేసి వెల్లేసినం గని కృష్ణుం డతని కిట్లనియె.

క. నినుఁ బట్టఁ గుంభజుండు ప్ర
తినసేయు నెఱుంగు దతనిఁ దేకువ సెడి మా
ర్కొనఁ దగదు నీకు భీముం
డని సేయుమొగమునఁ బొదువు మక్కురుసేనన్. 140

తే. ఇతని వధియించుటకు జనియించె నెవ్వఁ
డతఁడ యీతనితోడఁ బోరాడుఁ గాక
యనుడు నొక్కింత యూహించి యాన్నృపాలుఁ
డరిగె ద్రోణుండు ద్రుపదుసైన్యమున కడరె. 141

వ. ఇట్లు సని యుధిష్ఠిరుండు దనతమ్మునకుఁ బెనుభ్రా పయ్యె నయ్యనిలసు
తుండను సాత్యకియు ధృష్టద్యుమ్నుండును బరవసంబు సేసిన గృపకర్ణ
కలశభవులు గడంగి రయ్యుభయసైనికోత్తములు సంరంభంబునం బేర్చిన
సైన్యద్వయంబును రయంబునం గలయఁ బెరసినం బెండూళి యెగసి
తటితోఁ గవియు దెంచుతమంబునం దోడుపడి చూడ్కులు నిగుడ నీకు
న్నను దమకంబునం దమతమ పేళ్లు బిరుదులు నుగ్గడించుచు నగ్గలిక సొంపు
నసన్నల నుద్దేశంబుల నద్దెసనిద్దెస వీరులు వోరుచుండ నంధకారం బతి
సాంద్రం బై చిక్కువఱిచె నట్టియెడ విట్టడరి పాండవు లుద్దండబాహా
సంపదలు సూపిన నేపరి కారవబలంబులు గలంగి చీకాకుపడి చీఁకటికతం
బునం గూడుకొనం గానక పలుదెసలఁ దొలంగి పొలుపఱిన నయ్యాచా
ర్యుండు ధైర్యంబు మెఱయ దుర్యోధనుం గూర్చుకొని యుద్దామసామ
ర్థ్యంబున సకలచతురంగంబులం బూఁచున ట్లొనర్చి యొక్కమోహరం

బుగా నమర్చి యం దగ్రభాగంబునం దాను నిలిచి యిరుగెలంకుల నశ్వ
శ్థామసౌబలుల నునిచి నడుకొన శల్యు నిలిపి యన్న రేంద్రుఁడు వెన్ను
దన్ని నిలుచునట్లు సేసె ననుటయు ధృతరాష్ట్రుండు సంజయునితో ని త్తె
అంగునం బన్ని బహులతిమిరంబున సమరం బెట్లు సేసి రని యడిగిన
నతం డతని కి ట్లను నాసమయంబున నక్కురుభూపాలుఁడు దమకాలు
బలంబుల నెల్ల నాయుధంబులు వెట్టి దివియలు పట్ట నియోగించిన. 142

క. ము న్నాపని మానుసులం
గ్రన్నన పతి సంఘటింపఁగా బనిచిన సం
పన్నంబుగ నొడఁ గూర్చిన
నున్నతకరదీపనికర ముజ్జ్వలితముగన్. 143

వ. చేసికొని యప్పదాతివర్గంబులు దివియలు దెచ్చిన నద్ధరణివరుండు రథం
బున కె దును గరికి మూఁడును దురంగంబున కొండును నియతంబుగాఁ
బట్టించి మఱియు వానికెలంకులను గేతనంబులకును దగం బట్టునట్లు సేసి
వెండియు మోహరంబు ముందటను శార్ఙ్గంబులను బిఱుందను బ్రభలు
నిగుడం బొడవుగా నె త్తి పట్టం బనిచిన నవ్వెలుంగు నింగికి నేలకుం జాలి
పోలిచె నట్టియెడ మణిభూషణంబులను రత్నకేతనంబులను వివిధాయుధం
బులను బ్రతిప్రభలు ప్రజ్వరిల్లి శోభిల్లి నిసై న్యం బొప్పె నప్పుడు పాండవ
బలంబునను రథంబునకుం బదియును గరి కేడును గురంగంబునకు రెండును
గాఁ దత్ప్రకారంబునం గరదీపికాలోకం బాలోకనీయం బయ్యె నయ్య
వసరంబున నయ్యస్త్రగురుండు మధ్యందినమార్తాండుపగిదిం బ్రదీ ప్త
మూ ర్తి యై వెలుంగ నమ్మనుజపతి యనుజన్ములతో ని ట్లనియె. 144

తే. శల్యకృతవర్మముఖయోధసమితిఁ గూర్చి
కొని మహోద్యోగమున మీరు కుంభజన్మ
చెంత కాద్రుపదాత్మజుఁ జేరకుండ
నాఁగుఁ డొరు లెల్ల వారల నతఁడు గెలుచు. 145

-: పాండవ కౌరవ వీరుల ద్వంద్వాయుద్ధము :-

సం. 7-132-21

వ. పదంపడి యాధృష్టద్యుమ్నుం బరిమార్చుఁ గిరీటిం కర్ణుండును భీమసేనుని వేనును గెలుతు మని పలికి బలంబులకుఁ జేయి వీచి కడంగిన నెదిరి సేనయు మరవడింప నెన్నండను జూడ వినఁబడనియట్టి బవరం బయ్యెఁ బాండవాగ్రజుండుఁ దనదొరల ద్రోణుమీఁదం గవియుం డని పనిచి తానును దటీమిన నమ్మనుజపతిం గృతవర్మయు సాత్యకిని భూరియు సహదేవు రాధేయుండును వాయుసూను సుయోధనుండును నకులుని శకునియు శిఖండిఁ గృపాచార్యుండును ప్రతివింధ్యుని దుశ్శాసనుండును ఘటోత్కచుని గురుపుత్రుండును బాంచాలవిభుని వృషసేనుండును మత్స్యరాజును మద్రేశ్వరుండును శతానీకునిఁ జిత్రసేనుండును నర్జునుని యలంబసుండు మం దలపడి రిట్లు గురుని నొంపను రఱీంపను బూని మటియు ననేకులనేకులఁ దారొక్కని సోమకసైన్యంబు సమయించు నక్కుంభసంభవుని ధృష్టద్యుమ్నుండు మారొక్కనియె నట్టి యెడ. 146

వి. పాండవాగ్రజునిచాపము ద్రుంచెఁ గృశవర్మ
యతఁ డొండువిలు గొని యతని నొంచె
ధనువును దునిమి హస్తం బుచ్చిపో శక్తి
యడరింప వేఱశరాసనంబు
గొని హయసూతులఁ గోదండమును బొడి
సేసి హార్దిక్యుండు సెలఁగి యేసె
శరవాయకుడుఁ గృపాణము గొన్న నటకేఁ దో
మరముఁ బూనిన రూపుమాపి మఱవుఁ

తే. బటియలుగఁ జేసి తనువునఁ బఱపె నార
పంబు లిట్లమ్మహాబలు చటులవిక్ర
మంబు దుస్సహ మగుడు నమ్మానవేంద్రుఁ
డనికిఁ దొలఁగిన గురుబల మలరె నధిప. 147

క. భూరియు శినివరుఁడు శరా
పారము లొండొరుమీఁద సరిఁ బఱపి వడిం

బోరునెడ భల్లమున నా
కారవువిలు ద్రుంచె సత్యకసుతుం డధిపా. 148

ఆ. త్రుంచి మేను గాఁడఁ దూపులు నిగిడింప
నాతఁ డొండువింట నతని నొంచి
ధనువు దునుమిఁ గోప మినుమడి యై శక్తిఁ
ద్రెళ్ల వైచె శినివరేణ్యుఁ డతని. 149

వ. ఇట్లు సాత్యకిచేతం జచ్చినభూరిం జూచి భారద్వాజపుత్రుం డతనిపయిం గవియుటయు ఘటోత్కచుండు నిలునిలు మని యెలుంగు సూపి దొడ్డ తూపు లడరించిన నతం డవి మగిడించి పెల్లేసిన నేమ వెఱిగి నట్లయ్యసు రవరుండు దళవిళింబులు రయంబున ద్రుచ్చిన మూర్ఛ వచ్చి యమ్మోటి బోదు కేతువండం బరలంబించి. 150

క. ఆలోనన తెలిసి మెఱుఁగు
వాలికనారసము దైత్యువఱుమున వెసం
గీలించిన నరదముపై
సోలి వడుడుఁ దేరు దొలఁగ సూతుఁడు దోలెన్. 151

శ. భీముఁడుఁ గురుపతియు శర
స్తోమము లొండొరుల మీఁదఁ దొరఁగించుచు ను
ద్దామాంభోదపిహితరవి
సోములచందమున నొప్పుచుం బోరునెడన్. 152

చ ధనువు సిడంబుఁ ద్రుంచి సముదగ్రత భీముఁడు మేను నొంప న
మ్మనుజవిభుండు వేఱొకసమగ్రబలం బగుచాప మెత్తి యా
యనమెయిఁ గాఁడ విల్ విఱుగునట్లుగ నేసిన నొండువింట న
య్యనిలజుఁ డేసునారసము లాహృపుగాత్రమునందుఁ గ్రుచ్చుచున్. 153

చ. విలు దునుమాడి వెండియును విండులు నా ల్గతఁ డెత్త నెత్త ను
త్తలముగఁ ద్రుంచి వైచె గదఁ దత్తరగంబుల సూతుఁ జావ న
గ్గల మగుభీతి రాజు దొలఁగఁ వెఁ దాటుముఁ గాన కాతఁడుం
బొలిసెనకాఁ దలంచి మదిఁ బొంగి వృకోదరుఁ డార్చె నార్చినన్. 154

వ. మనమూఁకలు నట్లకాఁ దలంచి హాహాకారంబులతో నాకులతం బొందె నందలిజనంబులు ప్రమదంబునం జెలంగి రక్కొఱవేంద్రుండు వేఱొక్కతే రెక్క తోఁచినం గని యెల్లవారును డిందుపడిరి కర్ణసహాదేవులు సము దీర్ణవిక్రమంబు వెలయం జెనంగునప్పుడు. 155

క. అమ్మాద్రీసుతుఁ డేపునఁ
దొమ్మిదివాలమ్ము లొడలఁ దూర్చిన నతిరో
షమ్మునఁ గర్ణుండు దదం
గమ్ములు నొప్పించెఁ దీవ్రకాండశతమునన్. 156

వ. ఇట్లు సహాదేవుం బొదివి రాధేయుండు. 157

చ. రయమున విల్లు ద్రుంచినఁ బరాక్రమ మొండొకవింటఁ జేయఁగా
హయముల సూతుఁ జంపుటయు నాతఁడు ఖడ్గము ఖేటకంబు ని
ర్భయముగఁ బుచ్చుకొన్న బహుబాణములం దునుమాడె నన్యదు
ర్జయ మగులావునం గడువెస గద వైవ నడంచె నవ్వుచున్. 158

వ. దానం బెండువడక యప్పాండునందనుండు. 159

-: కర్ణుఁడు సహాదేవుని వింటికోపునం బొడుచుచు నవమానించుట :-

సం. 7-141-12

ఆ. శక్తి వైవ నిశితచక్రంబు నిగిడింప
వరుస నదియు నిదియు వ్రయ్య లయ్యుఁ
దునియ లయ్యు నేలఁ దొరగంగఁ జేసి వె
ల్లేసి తెరలుటయును నెద్దె నతఁడు. 160

వ. ఇత్తెఱంగునఁ గర్ణుండు గదిసి నిశ్చేష్టితుం డగుసహాదేవు నాలోకించి కుంతిమాటలు దలంచి యొండు సేయ నొల్లక యల్లన వింటికోపునం గడుపు వొడిచి నవ్వుచు నెక్కు డైనపగఱ నుక్కునం దలపడకు మల్ల వాఁడె నరుండు గురుసేనతోడ బిరుదై పెనంగెడు నతనికడకుం బొమ్మని పలికిపోయె నక్కుమారుండును నట్లు గర్ణునేటులను మాటలను గడునొచ్చి తనబ్రదుకునకు రోయుచుం బోయి వేఱొక్కరథం బెక్కు మత్స్యమద్రే

శ్వరులు జంభవాసవుల చందంబున సమరంబు సేయుసమయంబున నాశ
ల్యుండు. 161

క. హరులను సూతునిఁ జంపిన
విరటుఁడు పొలివోక వివిధవిశిఖచయంబుల్
గురియ శతానీకుఁడు శ
ల్యురథం బస్త్రములఁ బొదివె నుద్ధతభంగిన్. 162

వ. ఇట్లు మత్స్యానుజుండు దాఁకిన. 163

తే. అతనిఁ గూల్చె మదేభ్రుఁ డయ్యురద మెక్కి
విరటుఁ డడలును గినుకయుఁ బిరి గొనంగ
ముట్టె నాతని నాతండు మూర్ఛ వోవ
నేయ సారథి దొలగంగ నెగచె రథము. 164

వ. ఇవ్విధంబున విరటుండు వికలుం డగుటయు నాచక్కటి సైన్యంబులు
శల్య నురవడికిం గాక తెరలినం దటిమి ధనంజయుండు నిలువరించిన
బలాఢ్యుం డగు నలంబుసుం డతనిమేన మార్గణంబులు గ్రుచ్చి వేర్చిన
నప్పాండవమధ్యముండు. 165

ఉ. చాపముఁ గేతువుం దునిమి సారథి నశ్వములన్ వధింప ను
త్కోపవికారుఁ డై యసుర క్రూరకృపాణము గొన్న నేసె ను
గ్రైపృథివీస్థలిం దొరఁగున ట్లలయించి చతుశ్శతిన్ సమా
టోపము సూప నాతఁడు గడుఁ బాఱె భయార్తమూర్తి యై. 166

సీ. నకులనందనుఁడు నీనందనుతోఁ బోరు
నెడ నాశతానీకుఁ డేచి యతని
కంకట మంగంబు గ్రక్కునఁ జాసి పోఁ
బడ నేసి విల్లును సిడముఁ ద్రుంపఁ
దలఁకక యొండుకోదండంబు గొని నీదు
పుత్త్రుండు నొంప నా చిత్రసేను

శరముల కోర్చి తత్తురగంబులను సూతు
ధరం గూల్చె వెస భవత్పోత్రీ డపుడు

తే. గలంక లేక యతండు శీఘ్రమున నిరువ
దేనుదూపుల నొంచిన నెసక మెసంగం
గినుక నాతం డాధనువును దనుమ నక్కు
మారుం డేంగె హార్దిక్యునితేరి పైకి. 167

క. ద్రుపసుండు వృషసేనుండును
నుపమానాతీతఘోర యుద్ధంబునబా
ణపరీతళోణితప్లుత
వపురుజ్జ్వలు లై రి కౌరవక్షితినాథా. 168

వ. అట్టియెడ నాకర్ణపట్టచేయి బెట్టినం బయి వచ్చినం శాంచాలబలంబు నిజ
పతికిం దలకడచి యతనిం బొదివి యాసై నికోత్తము నంపసోన కోటజీ
పఱచినం బ్రదీప్తుం డై యతండు మెఱసె దుశ్శాసనుండు ధర్మనందన
నందనుండును బోరునెడ నప్పాండుపోత్రీం డతనిఫాలంబున వాలికనార
సంబులు మూఁడు నాఁటించినం ద్రిశిఖరయుతశై లంబులీల నయ్యువరా
జొప్పి యవ్వీరుం ద్రూరశరంబులం గప్పి కేతుసారథిరథంబులఁ దిలప్ర
మాణశకలంబులు సేసిన. 169

క. వింధ్యాద్రివోలె నాప్రతి
వింధ్యుఁ డచలితోగ్రమూర్తి వెలయ నిలిచి ద
ర్పాంధ్యమతి నడరి దీప్తా
వంధ్యాస్త్రము లక్కుమారవరుపైఁ బఱపెన్. 170

ఆ. అలిగి వెడఁదవాతియమ్మున నాతని
ధనువుఁ దునియ నేసి తనువునందు
నిశితవిశిఖచయము నిగిడించె నీకొడు
కంతఁ దత్సహోదరాళి గడిసి. 171

వ. కయ్యంబు సేయ నందు భీమసేననందనుం డగుశ్రుతసోము నరదం బయ్యు
ధిష్ఠిరతనయుం డెక్కి యొక్కసముద్దండం బగుకోదండంబు వుచ్చికొని

ఖండనంబు సేసె మనవారు నయ్యుసరాజున కడ్డంబు సొచ్చి వెనంగిరి
నకులుండును శకునియు సమానవిక్రమంబుల సమరంబు సేయునెడ వా
సౌబలుండు. 172

చ. ఒకబలుతూ పురంబు గొని యుచ్చి చనం గర మల్గి యేయుడుఁ
నకులుఁడు మూర్ఛ వోపుటయు నాదము రోదసి నిండ నార్చె నం
తకుఁ దెలి వొంది చాపముఁ బతాకయుఁ ద్రుంచి యతండు నీమఱుం
దికి నరసా వొనర్చె ఘనతీవ్రసముజ్జ్వలమార్గణంబులన్. 173

వ. ఇట్లు గాంధారపతి పడుటయుఁ దత్సారథి దేరు దొలంగఁ దోలుకొని
పోయెఁ గృపాచార్యతోడ రణక్రీడఁ జలుపుచుండ శిఖండికోదండంబు
బిసకాండంబుగా ఖండించి యతండు శక్తి వైవనదియును దునిమిన
ఘనం బగుధనువు గొని తోరంపునారసంబున నెతనిం దేరిపై సాగయ
సేసి యగ్గౌతముఁడు గోపంబునం జంఘ దలం పెత్తి వెండియు నేయ
నిగుడునంతకు నద్దెస యోధులు పలుపు రొక్కట నుక్కున నురువడించిన
మనదిక్కు సైనికులు శారద్వతుం గడచి కడిమి నెఱయఁ బోరిరి మఱియు
ననేకద్వంద్వయుద్ధంబులు సెల్లుచుండ సంకులసమరం బయ్యె నయ్య
వసరంబున. 174

సీ. ఏచి ధృష్టద్యుమ్నుఁ డాచార్యునురమున
వెస నాఁటె నైదునారసము లాతఁ
డాతని నిరువదేనమ్ముల నొంచి విల్
దునిమిన నొండువిల్ గొని యతండు
మంటలు గ్రమ్మెడు మహితాస్త్ర మేయుడుఁ
గాలంబుగా ది కలశజునకు
ననుచు నీవారు భయం బంద నేకాద
శాస్త్రంబు లొకముష్టి నలవరించి

తే. యేసి కర్ణుండు దునియలు సేసె నడుమ
నంతఁ గురురాజు నడర గురుసు
తుండు శకునియు శల్యుండుఁ దోడుపడిరి
వార లేడ్వురతాఁకు నవ్వీరుఁ డొర్చె. 175

క. ద్రుమసేనుఁ డడరి పటుశా
ణము లుద్ధతిఁ బఱపె సూతనందనుపైఁ గో
పము గదిరి యతఁడు వానిశ
రము గుండలదీప్తమై ధరం బడ నేసెన్. 176

వ. ఇట్లు ద్రుమసేనుండు సచ్చినం బేర్చినకోపంబునం గర్ణుకోదండంబు దునిమి ధృష్టద్యుమ్నుండు నటీమిన నొండుబలువింటం బెనంగునతనిం గూడుకొని కురురాజు మొదలగు నేగురురథికులు పెలుచ నేసి రాసమయంబున సాత్యకి సమదగతిం గవిసి నిలు నిలు మని యదల్చి రాధేయుం దలపడియె నయ్యిరువుర యుక్కును నొక్కరూపున నక్కజంబై యుండె నట్టియెడ వృషసేనుండు వచ్చి శైనేయు నేయుటయు నతండు వాలమ్ములు నిగిడించి వానిం దేరిపయిం ద్రెళ్లి మూర్ఛిల్లం జేసినం బుత్రశోకపీడితుం డగుసూతపుత్త్రుఁ డచ్యుతానుజు నానాస్త్రపీడితుం గావించె నంతకుం దెలిసి తనయుండునుం దోడుపడియె నట్లడరు నయ్యిద్దఱ నాశినివరుండు గినుక యెక్కిన యేస్తెఱం జిక్కు వఱిచి నప్పుడు గాండీవగుణ దేవద త్తమహారావంబును హాహాకారంబున వితెంచిన నయ్యంగరాజు రారాజున కిట్లనియె. 177

-: కర్ణదుర్యోధనులు దురాలోచన సేసి సాత్యకిం దలపడుట :-

సం. 7-145-55

క. అదె పార్థుఁడు దనమునుమున
కొదవినసేనలఁ గలంచునలి వడఁ డితనిం
గదియఁగ రాకుండగ మును
పొదువుదమే సాత్యకిం బ్రభూతబలముతోన్. 178

వ. అట్లయిన వీఁ డభిమన్యుపోయినపోకంబోవునది నీకు విజయంబునకుఁ గార ణం బగు వీనిం బలువురు సుట్టుముట్టుట యెఱింగెనేని విచ్చేయుచ్చండు వచ్చు నతం డెఱుంగకుండ నక్కడ నిలువరించి పోరం జూలుబల్లిదుల నటపుచ్చ వలయు ననుటయు నమ్మనుజవిభుం డిది లెస్సకర్జం బని గాంధార పతిం గనుంగొని నీవు పదివేలేనుంగులు నన్ని యరదంబులుం గొని దుశ్శా

సస సుశాహుదుష్ప్రధర్ష ణదుర్విషహులు దోడుగాఁ గ్రీడిపై నడచి
కయ్యంబు సేయు మద్దిక్కునం దక్కిన పాండవులు నున్నవా రయ్యన్న
దమ్ములం బొదివి గెలువు మనిన నతం డమ్మెయికిం జనియెఁ దదనంత
రంబ. 179

క. చేయ గలరథికులను రా
ధేయుండు బలయుతము గాఁగఁ దెప్పదెరల నై
నేయుపయిఁ గవిసి బహువిధ
సాయకములు గురిసి రథికసంరంభమునన్. 180

వ. అతండును గోపాటోపంబున. 181

క. కరులకరంబులు హయముల
శిరములు రథసంచయంబు చెక్కలును సమి
ద్ధరఁ గప్పి క్రమ్మఱఁగ నె
త్తురుచేఱులు వఱపి వానిఁ దొలఁగం ద్రోచెన్. 182

క. శినివరునద్భుతవిక్రమ
మున కోర్వక కలఁగఁబడిన మొనఁ గనుఁగొని నీ
తనయుఁడు దనయరదము నా
తనియరదముమీఁద నత్యుదగ్రతఁ బఱపెన్. 183

వ. అయ్యిరువురు నక్కజం బగుకయ్యంబు సేయునెడ నాకై నేయుండు 184

క. తురగముల సూతుఁ జంపినఁ
గురుపతి పొలివోక యతని గురుసున నేయం
గర మలిగి ధనువు దునుముడు
బరవస మటి యొరుని తేరుపైకిం బోయెన్. 185

వ. ఇవ్విధంబున. 186

తే. పతి గలంగ నై నేయుఁ డబ్బలము బాణ
నివహిఁ దూలించె నక్కడ నీమఱంది

యడరి యర్జునుతో విస్మయావహముగ
నాహవము సేసెఁ దగుసహాయంబు కలిమి. 187

చ. అతనిసుతుం డులూకుఁడు నుగ్రతఁ గృష్ణునిమేనఁ బార్థుపై
శితశరకోటి నించి విలసిల్లఁగ సౌబలుసూతుఁ జంపి యు
ద్ధతిఁ దురగంబులం దునిమి తద్ధనచాపము ద్రుంచె నన్నరుం
డతఁడు దనూజుతేరిపయి కాత్మ చలింపఁగఁ బోయి వెండియున్. 188

తే. వాఁడుఁ దోడ్పడఁ గడఁగి విచ్చు నేసె
నతఁడు వారలు సేడ్పడునట్లు గాఁగ
గడఁక గలయోధవీరులు బడలు వడఁగ
బలము సెడి పాఱఁ దనవింటిబలువు సూపె. 189

వ. ఇట్లు విచ్చుండు వేర్చినయాసమయంబున ధృష్టద్యుమ్నుండు. 190

క తఱిమి గురువింటిగొనయం
బఱిముఱిఁ దునియంగ నేయ నతఁ డాతని వే
ర్తెఱ నొండువింట నేసిన
నుఱక తునిమె నాతఁ డమ్మహోగ్రశరంబుల్. 191

వ. వెండియు నాచార్యుం డేయుసాయకంబులు ద్రుంచుచు నంగంబులు
నొంచుచు మిగిలి మార్గణజాలంబుల సైన్యంబు భైన్యంబు నొందించె
నట్లు సాత్యకి సవ్యసాచిధృష్టద్యుమ్నులచేతం గలయం గలంగి కౌరవానీ
కంబు గాండీశకం బగుటయుఁ బాంచజన్యదేవదత్తాదిశంఖరవంబులు
సెలంగం బాండవబలంబులు గూడికొని వెన్నడిం గవిసినం గని భీషణరో
షాతిరేకవిధేయుం డయి రాధేయుండు. 192

మ. తలలుం జేతులుఁ గాళ్లునుం దనువులుఁ ధాత్రీస్థలిం బెక్కుతి
ట్టలు గావించి రథప్రతానములు ఘోటశ్రేణులుఁ వారణా
వలులుం జేడ్పడ వైపయిం దఱిమి దుర్వారైకదర్పోద్ధతిం
జలముం జేవయుఁ జూపె నుద్భటభుజాసంరంభ రౌద్రంబుగన్. 193

వ. ఇవ్విధంబున విజృంభించి నొంచినం బఱిపఱి యై పఱచునవ్యాహినుల

వెనుకొను వాసూతనందనుం జూచి తలంకి ధర్మతనయుం డర్జునునితో
విట్లనియె. 194

క. వడుచేయి తీవ్రభానుఁడు
పుడమి వెలవె ననుతలంపు వుట్టించుచు ను
గ్గడు వగు తేజంబున వెలిఁ
గెడుఁ గర్ణుఁడు బాణచులు గిటికొన దెసలన్. 195

అ. ఱట్లు దటిమెనేని యిప్పుడ యీతఁ డి
ద్దిక్కువారి నెల్ల నొక్కయెత్తు
గాఁగ బిలుచుమార్చుఁ గావున నెమ్మెయి
నైనఁ బ్రతివిధాన మాచరింపు. 193

వ. అనిన విని యతం డచ్యుతు నాలోకించి రాధేయురభసంబున కిమ్మోహారం
బోహాటించిన భూపతి భీతుం డయ్యె భారద్వాజుండును బైకొని యొక్క
వలన మొనలఁ దెరల్చెడి నే నడల్చి యిక్కర్ణు నుక్కడించి యక్కుంభ
పఁభవు సంరంభంబు వారించెవఁ దేరు నడపు మనుటయు నద్దనుజమర్ద
నుం డతని కిట్లనియె 197

క. వినుము నిశాసమయంబున
దనుజులకుం బేర్చు బాహుదర్పము శౌర్యం
బును గావున హైడింబుం
డనిఁ గర్ణుని నోర్చుఁ బనుత మతని నతనిఁన్. 198

వ. అవి వెండియు. 199

క. మన మంతకు వేఱొకటి
క్కున నడతము భీమసుతునకును మాయలుఁ బెం
పొనరినదివ్యాస్త్రంబులు
వనేకములు గలవు వలవ దనుమానింపన్. 200

వ. అని చెప్పి ఘటోత్కచుం బిలిచిన నతండు సన్నాహసంరంభమూర్తి
స్ఫూర్తి మెఱయం జనుదెంచి పని యేమి యనుటయు. 201

ఉ. పాండవసైన్యముల్ సెదర పాఱెడుఁ గర్ణునిచేత నొచ్చి యు
ద్దండత నీదుశౌర్యమును దర్పము నేర్పడ నిల్వరింపు మీ
తం డని రాత్రి నీకుఁ గడుఁ దక్కువ దంద్రులకుఁ జయంబు పు
త్రుం డొసఁగంగఁ గాన్పు మహి రూఢికి నెక్కొదె గెల్వు మీతనిన్. 202

-: అలంబుసుఁడు ఘటోత్కచునిచేతఁ జచ్చుట :-

సం. 7-149-15

వ. అనియె ధనంజయుండును దదనురూపంబు లై నయాలాపంబుల ననుమతి
సేసినం గడంగి ఘటోత్కచుండు గర్ణుదెసకుం గవిసె నట్టియెడ జటాసుర
సుతుం డగునలంబుసుం డేతెంచి కురుపతిం గాంచి నాకు ఖాండవులదెసం
బూర్వవైరంబు గలదు నీకును ప్రియంబుగా వారిని వారివారిని వధియిం
చెద నని పలికి యతండు ప్రీతుం డై యభినందింప నానూతనందనుం గలసి
తలకడచి హిడింఖానందనుం డాఁకిన దారుణరణం బయ్యె నయ్యిరువు
రును వివిధవిశిఖస్ఫురణంబుల వొండొరులఁ దెరల్పం జాలక రథికు లగుట
యుడిగి మాయలకుం జొచ్చి మహోరగగరుడాకారంబులను వారణకంఠీ
రవరూపంబులను రవిసైంహికేయాకృతులను మేఘమారుతమూర్తులను
మటియు బహువిధవికారాకారంబులను జూపుచుం బోరి యేపునం గదిసి
బాహాబాహిం బెనంగునపుడు మేనులు బెరసిన నాభీమనందనుండు. 203

•

క. పట్టి బలువుగ జటాసుర
పట్టిం బడవైచి యురము పాదమున గడుఁ
బిట్టునఁ ద్రొక్కి యతనితల
యట్టకుఁ బాయంగఁ జేసి యార్చెం బెలుచన్. 204

ఆ. ఆర్చి నెత్తు రుట్ట నమ్మస్తకము వట్టి
కొని యతం డుదాత్తఘోరభంగి
భ్రమరి వాటి కురునృపాలకునరదంబు
నందు వైచి యిట్టు లనియె నధిప. 205

క. కొను మిదె నీమిత్రునితల
విను మిట్టుల నూఱులేని విక్రమమునఁ గ

ర్ణునిఁ ద్రుంచెద వరుసం బొరి
గొనియెద విను భీమసేనుకొడుక నెఱుఁగవే. 206

వ. అని పలికి యసురవరుం డరుణం బగుతనయరదం బెక్కి గృధ్రకేతనంబు గ్రాల నీలోన్నతం బయినతనరూపంబున కనురూపం బై నదంష్ట్రాయుగళం బును బింగళోద్ధ్వజటాకేశకలాపంబును భీషణంబులుగాఁ గనకభూషణం బుల కతంబునఁ దటిల్లతావికటం బగునంబుదంబు కైవడిఁ గర్ణపయిం గవిసి ఘనశరంబు లేయ నతండును జండభంగి నెదుర్కొని నిశితనారాచంబులఁ గప్పె నిప్పరుసునం దలపడి యమ్మనుజదనుజులు మహోద్భుతకరం బగు సంగరంబు సేయునెడ వివిధాయుధవ్యాపారఘోరవిచేష్టితవిగళితరక్తసిక్తంబు లగునంగంబులయచలత్వంబున గైరికగిరిద్వయంబుచందంబున నొప్పి ర ల్లెక్కువతక్కువలు లేక పోరిపోరి రాధేయుం డొక్కదివ్యాస్త్రంబు ప్రయోగించిన నది భైమసేని ప్రత్యస్త్రంబున నడంచి మాయాసైన్యం బడరించిన నమ్మాయాసైన్యంబు సాయకభూలముద్గరాదిపాతి వ్రాతంలులును బలలవర్షంబులును గురియం గురువాహిని గలంగి పాటిన నాసూతసూనుం డొక్కరుండును నవష్టంభవిజృభణంబు మెఱయ నిలిచి మహనీయాస్త్రబలంబున నమ్మాయ మాయించుటయు హైడింబుండు చక్రంబు వైచినం జక్కడిచె గద నిగిడించిన మగిడించె గగనంబున కరిగి తరుపాషాణపటలంబులు వరగించినం దునిమి ధరం దొరగించె మఱియు రథికత్వంబునం గడంగిన నయోధ్యవరుండు తురగసారథిసహితంబుగా రథంబు శకలంబులు సేసి యతనితను వేదు వెఱిగినతెఱంగుగా మెఱుంగు టమ్ములు గిఱిగొల్పినం గెరలి యన్నిశాచరనాథుండు. 207

సీ. మాయాముఖంబున మార్గణజాలంబు
ద్రావఁ గర్ణుం డది ద్రవ్య నేసి
చెలఁగిన గడుబెక్కుశిరములతోడి మ
హాకృతి గైకొన నదియుఁ దునుమఁ
జచ్చె వీఁ డని మనసైన్యంబు లుబ్బంగఁ
బడియుండి వివిధరూపములు దాల్చి
భంగించె నవియును ద్రుంగఁగ నేసిన
శైల మై తద్వ్రజసాయకమున

తే. సమసి రథికుఁ డై తనచుట్టుఁ జాతురంగ
మైనబలి మేచి తఱుమంగ నడరి దీ ప్త
భూరిశరముల నాసూతపుత్త్రి నొంచి
యెక్కు డై త్రుంచె నతనివి ల్లక్కజముగ. 203

వ. ఆసమయంబున బకునితోడంబుట్టు వగునలాయుధుం డనునసురేంద్రుండు వడముడివలనివై రంబు పెద్దకాలం బేయు మనం బెఱయింపం దటి వేచి కొని యుండి యన్నిశాసంగ్రామంబునకు ససై న్యంబుగాఁ జనుదెంచి దుర్యోధనుం గని తన్నెటింగించుకొని యతనితో ని ట్లనియె. 209

-: అలాయుధాసురుండు ఘటోత్కచునితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-151-1

క. భీమునిఁ దత్సోదరులను
భూమీశ్వర యిపుడ పట్టి పాఱవుచ్చెద ను
ద్దామత మ్రింగెవఁ కృష్ణుని
తో మిత్త్రిగణంబుతో సుతులతోఁ గూడన్. 210

వ. నీకును నీవారికిం గయ్యాపుటలజడి గాకుండునట్లుగా నరిసేన సమయించెద ననియె నప్పుడు ద్రోణద్రౌణికృపకృతవర్మమద్రపతిప్రముఖయోధవీరులు వెఱఁగుపడి చూచుచుండం బేర్చి హైడింబుండు గవిసినం గర్ణుడెప నఖిలజనంబులును నిరాళు లై రి సుయోధనుం డలాయుధు నాలోకించి. 211

తే. భీమతనయుండు మాయపుఁబెనఁకువఁ జను
గర్ణు నొప్పించుచున్నాఁడు గడఁగి వానిఁ
దాఁకి గెలువు నీ వనవుడు దైత్యవిభుఁ డు
ద్యగ్రగతిఁ జని తాఁకె నాదైత్యవిభుని. 212

క. అరదము మొదలై న సకల
పరిఁకరముల రూపునేపుఁ ద్రాయంబును న

య్యిరువురు దనుజాధిపులకు
సరి యై యొప్పారఁ జూడ జగతీనాథా. 213

వ. ఇ ట్లేపుమెఱయ నిరువురుం దలపడి పోరువారలం జూచి సూతసూనుండు మరుత్సానుపయిం గవిసిన నతండు దనసుతుం డలాయుధచేత నొచ్చునో యనుతలంపునఁ గర్ణునిం గ్రేడించి యమ్మేటిరక్కసునిమీఁద నాటోపంబున నడరుటయుఁ దదనుచరు లగునిశాచరు లనేకు లొక్కమొగి నతనిం బొది విన నొదవిన కినుక నమ్మ్లేలగములు వఱపి యవ్వీరుండు వారిం బఱపిన.

తే. పోక నిలిచి యమ్మారుతపుత్త్రుఁ డేయు
సాయకంబులఁ గొన్నింటిఁ జంచదస్త్రి
కుంఠితంబులఁ గావించి కొన్ని యురము
నందు డిందంగ మెఱసె నయ్యసురవరుఁడు. 215

క. భీముఁడు గద వైచిన ను
ద్దామగదాప్రహతి నది యతండు సదిపి యు
గ్రామేయవివిధవిశిఖ
స్తోమంబుల నతని నొంచె దుర్జయలీలన్. 216

వ. నిజబలంబులం బురికొల్పిన నవి పాంచాలసైన్యంబుల బడలువఱిచె నప్పుడు శౌరి సవ్యసాచిం జూచి రాత్రియుద్ధంబున రాతుసులు వేర్చిరి వీరి మరల్ప నకులసహదేవసాత్యకిప్రభృతుల నియోగింపుము కర్ణునెసకు శిఖండి ధృష్ట దుమ్నప్రముఖులం బనుపుము గురునిప్రాపున నురవడించునరపతుల నీవు నిలువరింపు మనునెడ నలాయుధుం డనిలతనయుధనువు దునిమి యతండు వేఱొక్కవి ల్లెత్తికొనుసందున సారథిరథ్యంబుల సోల నేసినం బొలివోవక యబ్బలుమగండు గదాహస్తుం డయి గొదకొన వాఁడును గద గొని మార్కొని ఘోరంబుగాఁ బోర గదలు దుము రగుటయు రథావయవం బులుఁ గరిదంతంబులు లోనుగా దొరకొన్నవియ సాధనంబులుగా నొండొ రుల నొప్పింపం దొడంగిన. 217

క. కని హరి గర్ణునితోడం
బెనఁగుఘటోత్కచునిఁ బిలిచి భీముఁడు వలది

ద్దనుజుని మర్దింపుము నీ
వన నాతం డతని విడిచి యతనికిఁ గవిసెన్. 218

క. నకులాదులు నాద్వైత్య
ప్రకరంబుఁ దెరల్చి రేఁచి రాధేయుఁడు నే
లకుఁ గోలకుఁ దెచ్చెను సో
మకుల శిఖండ్యాదిరథికమర్దనుఁ డగుచున్. 219

వ. ఆవిక్రమంబు వీక్షించి సన్నద్ధుం డయి సమీరనందనుం డాసూతనందనుం దలపడినం దోడ్పడి నకులాదులు నానాస్త్రంబులు గురిసిరి కిరీటి పాంచాలురం గూర్చుకొని కుంభసంభవసైన్యంబుఁ బొదివి సమయించుచుండె నలాయుధుండు ఘటోత్కచునిం బరిఘపాతనంబున సోలంజేసిన నాలోనన తెలిసి యతండు. 220

క. గద ద్రిప్పి బెట్టు వైచిన
నది రథ్యంబులను సూతునరదము సిడముం
జిదురుపలు సేయఁ నతఁ డం
బుద మై గర్జిల్లె నభము బూరటిలంగన్. 221

వ. ఇట్లు మాయ గైకొని నెత్తురుసోనతోఁ బిడుగులు వడంజేయ వాయుతనయతనయుండును దివి కెగసి తనమాయ నమ్మాయ మాయించినఁ గ్రమ్మఱ బకభ్రాత భూచారి యయినఁ దోడన హైండింబుండును డిగ్గిన నయ్యిరువురకుం దరువులఁ బాషాణంబుల భీషణం బగురణంబు వాలిసుగ్రీవసమరసమం బై చెల్లె మగుడ వివిధాయుధంబుల నాయోధులాయోధనంబు సేసి రట్టి యెడఁ గరవాలంబు గొని మదంబునఁ గవిసినచో ఘటోత్కచుం డలాయుధుం దలవట్టి బలువిడి నిలంబడఁ దిగిచి మెడ దెగ్రవేసి యార్చినం బేర్చినపాండవబలంబులఁ దూర్యనినదంబులు సింహనాదంబులుం జెలంగె నప్పుడు. 222

క. పటుగతిఁ జని కురుపతిముం
దట వైచెం జేతనున్నతల రౌద్రం బు

దృటముగ ఘటోత్కచుం డు
త్కటశోకము వొంది రతఁడుఁ దత్సైన్యనికులున్. 223

క. మును బకుననుజునివలనం
దనతమ్ములు దాను బ్రదుకఁ దలఁచి యతఁడు స
చ్చిన విభుఁడు భీమసేను ప్ర
తిన పారం బెద్దు నని మదిం దలఁచె నృపా. 224

వ. అట్టి యెడఁ గర్ణుండు కౌంతేయసైన్యసంతానంబు నానాస్త్రఘట్టనంబుల విఘటితంబు సేయుచున్ననవ్వాయునందననందనుండు నిజస్యందనం బెక్కి యుక్కుమెఱయం దలపడియె సయ్యద్దఱుం బెద్దసేపు శరపరంపరల సరి యై సంగరంబు సేసిరి పదంపడి రాధేయుండు రథ్యంబులం జంపిన రథ సమేతంబుగా నాఘటోత్కచుం డదృశ్యం డైన నీసైనికులు దల్లడిల్లి యెక్కడ వచ్చి యెవ్వరి నేమి సేయునో యనుచు మేనులు వడంక నలుగడలుం గనుంగొనుచుండిరి హైడింబుండును మహోంబుదంబుచందం బునఁ జదలం దోఁచి మెఱుముచు నుఱుముచు బాణకృపాణముసలముద్గ రకుంతశూరికాదిహేతి వ్రాతంబులుం బరుషోపలపటలంబులుం దొరఁగింపం దోడిదానవులు మొగిళ్లయి యొక్కమొగి నట్ల చేయ నాసూతసుతునకుం బ్రతివిధానం బాచరింప నలవిగామిఁ గౌరవబలంబున రథంబులు గజం బులుఁ దురగంబులుఁ ద్రెళ్లను గూలను డొల్లను దొడంగె నొండుగడకుం గడంగుతలంపులు దక్కి తలలు గుట్టుకొని యుండి యోధులు భగ్నాపర భాగులై పడం జొచ్చి రప్పు డిద్దెసవా రెల్ల నాఖండలప్రముఖబృందార కులు పాండునందనులకుం దోడ్పడి యిట్లు సేసెద రనువగ వెగడంది కలంగంబడి రయ్యవసరంబున. 225

శా. ధీరత్వం బొకఁడుఁ సహాయముగ రాధేయుండు దివ్యాస్త్రసం
చారోల్లాసము సూపెఁ జూపుటయు రథస్సంచయానేకమా
యారూపావళి భాస్కరాంశుల నదృశ్యాకార మై పోవునీ
హారంబుం దలఁపించుచుఁ విరిసె నే నాశ్చర్యముం బొందితిన్. 226

చ. మగుడఁగ దానవప్రవరుమాయ సమంచితదివ్యబాణశ
క్తి గుదియఁ జేసి తొంటితనతీవ్రత గైకొని నీదుసైన్యముల్

బెగడువడన్ మదించి యతిభీమసముద్ధతి నింక నెమ్మెయిం
దెగఁ డనుభీతి యోధులమదిన్ జనియింపఁగ నాక్రమించినన్. 227

వ. వార లందఱు సూతనందనుం జూచి యాతండు గలంగమికి నచ్చెరువం
దుచు నగ్గించి యతని నుద్దేశించి యిన్నిచారుం డిందఱు సమయింప
కుండం గాచి కొనుము నీవును బ్రదుకు మాఖండలుండు గవచకుండలం
బులు గొనునప్పుడు నీకు నొసంగిన మహాశక్తి యింక నెన్నఁటికి భీమా
ర్జునులు ని న్నేమి సేసెద రిప్పుడు బ్రదికిన మటి చూచికొంద మప్పరమ
సాధనంబు వీని మీఁదం బ్రయోగింపు మనునెడ నారక్కసుం డామేటి
మగని గీటడంచువాఁ డై యాటోపంబునం గదిసి తదీయరథ్యంబులఁ
బట్టుగదాపాతంబునం బొలియించె నట్లవ్వీరుండు విరథుం డగుటయుం
దటిమి యద్దనుజుండు గదాంతరపాతాభితాడితుం జేసిన నోసరిలి యతం
డాసై నికుల యాలాపంబుల నాలించి తనకుఁ జావు దప్పించుకొన నది
దప్ప నొండుపాయంబు లేమిం జేసి. 228

-: కర్ణఁ డింద్రదత్తం బై నశక్తిచేత ఘటోత్కచునిం జంపుట :-

సం. 7-154-5

ఉ. వైరివినాశనక్రియకు వాసవుఁ డిచ్చిన డాఁచి యున్నయా
ఘోరపుశక్తి నాలుకలు గ్రోయ మెఱుంగులు ప్రజ్వరిల్ల ఘుం
టారవ మభ్రవీథి నిగుడం దగఁ గేల నమర్చి పేర్చి య
వ్వైరినిఁ బూఁచినం దలఁకి వాడు మహోన్నతమూర్తి తాకృతిన్. 229

తే. తెరల పాఱఁగఁ దలచుచో దృష్టితోడఁ
గూడికొను ముష్టి మృత్యువు తోడఁబుట్టు
వనఁగఁ జాలునద్దివ్యసాధనము వైచె
గగనతలమున భూతసంఘములు భ్రమోయ. 230

వ. ఇవ్విధంబున రాధేయుండు మహోగ్రంబుగా వైచిన. 231

క. మను మాయ భ్రమింగి దనుజేం
ద్రునియురము వగిల్చికొనుచు దుర్భరగతి వీఁ

పున వెడలి శక్తి యొగసెను
వినువీథికి నుడుగణంబు వెలుకం బాఱన్. 232

వ. అప్పుడు. 233

క. సోలుచు బోరగిలం బడి
నాలుక వెడలంగఁ బెట్టి నడుము గఱచుచున్
లాలలు గ్రమ్మఁగ రభసం
పాలుఁడు వికృతాస్యుఁ డగుచుఁ బ్రాణము విడిచెన్. 234

వ. ఇట్లు ఘటోత్కచుండు వడిన మనసైన్యంబున శంఖభేరీస్వనసహితంబు లగు సింహనాదంబుసెలంగె నీపుత్త్రుండు బంధుమిత్రసమేతంబుఁ బ్రమోదంబు నొంది సూతనందనుం గొఁగిలించి తనయురదం బెక్కించికొని యుల్లసిల్లె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 235

క. బలుమాయాబలభాహా
బలములు గలవాఁడు భీముపట్టి వడిన న
గ్గల మగుళోకముఁ గోపము
నలఁచుం బాండవుల నెట్టు లైరొకో వారల్. 236

వ. అని యడిగిన నమ్మహీపతికి నతం డిట్లను నట్లు మృతుం డైన హిడింబాసుతుం జూచి కౌంతేయు లత్యంతదీనమానసు లై కన్నీరు గడలుకొన నడలునఁ గుందిరి గోవిందుండు ప్రమోదంబు నొంది సింహనాదంబు నేసి శంఖంబు పూరించి పగ్గంబుల నొగల ముడిచి మందమారుతాందోళితంబగు మందారంబుచందంబు దోఁప నత్తించుచు నరదంబునడమి రిగి కిరీటిం గొఁగిలించికొని వీఁ పప్పళించి వెండియు నార్చిన నాతం డయ్యేఁద్రు నుపలఱించి. 237

ఉ. చచ్చె ఘటోత్కచుఁడు మనసైన్యము లెల్లఁ గలంగి నల్గడ
న్వెచ్చటఁ జూచి యేము వగ నెక్కొన వందెద మిప్పు డెమ్మెయిన్
వచ్చెఁ బ్రమోద మెట్లు గరువంపుఁ జరిత్రము దక్కి లాఘవం
బచ్చుపడం జెలంగెదు మహాపురుషా యిది యేమి సెప్పవే. 238

-: కృష్ణుండు ఘటోత్కచుండు పడఁ దాను సంతసించుటకు నిమిత్తం బర్జునుతోఁ జెప్పుట :-

సం. 7-155-11

వ. అనుటయు నయ్యచ్యుతుం డతని కిట్లను నింద్రుండు గుండలంబులు కొనుచుండి కర్ణుని కిచ్చినశక్తి యతనికడ నున్నంతకాలంబును నిన్ను బ్రదికించుట దుష్కరం బని తలంచుచుండుదు నేఁడు హిడింబానందను మీఁద నది వోయినం బ్రమోదంబు నొందితి నాసూతనందనుం డది సేత నుండెనేనిఁ జక్రగాండీవధరులమై మన మిరువురముం గవిసితి మేనియు జయించు నతండు దేవసన్నిభుండు దివిజపతి వేఁడినఁ గవచకుండలంబులు వికృత్తంబులు సేసి యిచ్చుట వైకర్తనుం డనం బరఁగె నీకై మీతండ్రి యిట్లు సేయఁ డయ్యె నేని వాని కెదు రెవ్వరు కవచకుండలవిహీనుండై మానవ సామాన్యంబు నొందుటను శక్రదత్తసాధనంబు లేమిం జేసియు నింక నీకు గెలువ వచ్చు నిట్ల యేకలవ్యశిశుపాలజరాసంధాదుల నీక కా నొక్కొక్క తెఱంగునం బిలుకుమార్చితి నిత్తఱి వారలున్నఁ గౌరవ పతి వారలం దెచ్చుకోను నమ్మువ్వురుఁ గూడిన నెవ్వరికి నోర్వరాకుండు ఘటోత్కచుండును గిమ్మీరబకహిడింబులతోడివాఁడ ధర్మద్వేషంబును రోషంబును గలిమిం జేసి యొక్కప్పు డొప్పమి వచ్చుం గావున నద్దాన వులయట్ల వీని పొలిసిపోకయు నా కభిమతంబు వీఁడు రావణునట్టివాఁ డగుట నిపుడు సావకుండెనేనిఁ బదంపడి నాకుం జంపవలయు నిది సంతోష కాలంబు గాని శోకసమయంబు గాదు మనమొనలు గలంగెఁ గురుబలంబు పైకొనియెడు నీవు దెలిసి యుత్సాహంబు వాటింపు మనియె నని చెప్పిన విని ధృతరాష్ట్రుండు సంజయుదిక్కు మొగం బై. 239

చ. ఒకనిని జంపి యిట్లు సనునుజ్జ్వలశక్తి నెటింగి కర్ణుఁ డే
టికి నరుమీఁద దాని నిగిడింపఁ యిన్నిదినంబు లప్రయో
జకముగఁ జేసెఁ గయ్యము భుజాబలశాలి నరుండు వడ్డఁ బో
రికి మఱి యుత్సహింపఁ గలరే పెఱవారలు సూతనందనా. 240

క. పిలిచికొని యైనఁ బార్థుం
బొలియింపఁడ శక్తి నతఁడు పోరికి నెవ్వా

రలు రమ్మన్నను వ్రత మయి
తలకొని చనుఁ గర్ణుఁ డేల తప్పంజేసెన్. 241

వ. అని వెండియు. 242

తే. నాతనూజులు దుర్బుద్ధు లీతెఱంగు
నీవుఁ దలఁపవ యాశ్ర క్తి నీరజాక్షుఁ
డొడిచికొనియెనె మొఱకుచే నున్నతియ్య
పండు వెస నాఁచికొనిన నేర్పరియుఁ బోలె. 243

వ. అనిన నమ్మహీపతికి సంజయుం డి ట్లనియె. 244

తే. రాత్రు లీపని కర్ణుతో రాజు ననుఁ
సమితియును నేనుఁ దగఁ జెప్పుదుము నరేంద్ర
యతఁడు లెస్సగ విని యెల్లి యక్కరీటి
సచ్చుఁ బటుశ క్తి నని శాస యిచ్చు మాకు. 245

వ. ఏము వెండియు నాకర్ణునితో ని ట్లందుము విశ్వచ్ఛుండు సచ్చినం దక్కటి
పాండవులం దొక్కనిఁ బద్మనాభుండు పట్టంబు గట్టుం గావున ననర్థ
మూలం బగు నమ్మాధవుండు దెగిన జగతీరాజ్యంబు మనకు దక్కు నింద్ర
దత్తం బయినశ క్తి నతని సమయించుట గార్యంబు. 246

క. అని చెప్పినయమ్మాటలు
విని యెల్ల విధముల గృష్ణ విజయులలో నొ
క్కనిఁ బొరివుచ్చెదఁ జూడుం
డనుచుఁ జనుఁ సూతసుతుఁ డహంకారముతోన్. 247

తే. వినుము వేగిన సంగ్రామమునకుఁ బోయి
నప్పు డక్కర్ణునకు మాకు నందఱకును
దోఁప దాబుద్ధి వెండియుఁ దోఁచి మగిడి
వచ్చి శిబిరంబు సొరఁగ దైవంబుకతన. 248

వ. దైవం బన వేఱొకండు గలదె కృష్ణుండ యది యెట్లనిన నట్లర్జును
బోధించునప్పుడు సాత్యకి శౌరితో నాసూతసుతుం డీశ క్తి యిన్నిదింబులు

ధనంజయుమీఁదఁ బ్రయోగింపమికిఁ గారణం బేమి యని యడిగిన నతండు. 249

తే. వానివా రెల్ల నీపని వాని కెపుడుఁ
గఱవుదురు వాఁడుఁ బూన్కిమైఁ గడఁగి వచ్చు
దాఁకుదల నేను వారలందఱును మఱచు
నట్లు సేయుదు నరునకునై కుమార. 250

వ. అని పలికి ధృష్టద్యుమ్నాదులం బేర్కొని యాతనిం గలిపికొని సాత్యకి ముద్దేశించి. 251

క. మీరును ప్రాణములు ద్రిలో
కీరాజ్యము నాదుబుద్ధికిం బార్థక్రియం
గూరిమికిం బాత్రంబులె
యీరేయి గదా సుఖించి యే నిద్రింతున్. 252

వ. అని చెప్పె నట్లు గావున మనకుఁ బళ్ళాత్తాంబు వలన దనుటయు ధృతరాష్ట్రుండు మీరు దైవోపహతుల రమ్మహోత్సాహ దృణీభూతుండగుఘటో త్కచునకుగా వమ్మయ్యె నింక మీవా రెవ్వరు నెప్పరుసున ప్రతికెదరు చేయునది లే దటమీఁదివృత్తాంతంబు సెప్పు మనవుడు నజ్జనపతికి సంజయుం డిట్లనియె. 253

తే భీమనందనుచావునఁ బ్రేముడించి
ధర్మతనయుండు బాష్పాంబుధార లడర
మేను డిల్లంబుగాఁ దేరిమీఁద వివశుఁ
డగుచుఁ జదికిలఁ బడుటయె నచ్యుతుండు. 254

వ. రయంబునం జని కరంబులం బొదివి యతని నాలోకించి. 255

క. ప్రకృతిజనునట్టు లిమ్మెయి
వికృతిం బొందంగఁ దగునె వినుమి ట్లయినం
జకితం బగు నీసైన్యము
సకలము లె మ్మ్మొత్సహింపు సమరంబునకున్. 256

వ. నీవు వహించుగురుభారంబు దలంపక యింతయలంత నొందిన జయంబు
సేకుఱునే యనిన నతండు గన్నీరు కరతలంబున నొత్తికొని మెత్తని
మాటల ఘటోత్కచుగుణంబులు గణుతించి కామ్యకవనంబునను గంధ
మాదనయాత్రను దమకుఁ జేసినసాహాయ్యం బుగ్గడించె వాఁడు నాకు
భక్తుం డేనును సహదేవుకంటెను వానికిం గూర్తునట్టిపట్టి లేకున్న నాకు
శోకంబు గాకుండునే యని తత్ప్రతివీరునిదెసకు నెలసిన యంతరంగంబు
రోషాకాంత్రం బగుటయు నిక్కుమారు నిట్లు సేసిన యీదుర్జాతుండ
కాఁడె మున్ను నభిమన్యువిల్లు నటికి చిక్కువఱచి యబ్భాలునిం బలువుగ
చేతఁ జంపించె నప్పుడు దవ్వుల నున్నసైంధవుని సవ్యసాచి సమయించె
నది దానికి మాఱుగా టీరెండుక్రూరకర్మంబులకుఁ గర్ణునిఁ గడికండలు
సేయక శాంతిం బొంద నేర్తునే యని బిగువుటెలుంగునం బలికి దిగ్గన
లేచి యాద్రోహికి నిన్నయు నేఁడును దోడ్పడినద్రోణుం దెగటార్చ
వలయు నప్పనికిఁ బావని వోవునే సూతసూనుం డున్నెడకుం బోయెద
నని శంఖం బొత్తి చాపంబు పుచ్చికొని రథంబు నడప సూతు నియమించి
చనుచుండె నప్పు డచ్యుతుండు దమ తేరిపైకి వచ్చి విచ్చు నీక్షించి.257

క. తనచేతన సూతనూతుం
దునుముదుఁ గా కనుచు నలుకతోడ రయమునం
జనియెడు ధర్మసుతుం డీ
తని నూరక చూచుచునికి దగునే మనకున్. 258

ఆ. అని రథంబు పెలుచఁ జన నిచ్చె నట్లు క్రో
ధాంధవృత్తి నరుగునవ్విభునకు
సమ్ముఖంబు గాఁగ సత్యవతీసుతు
డరుగుదెంచి కరుణ నాదరించి. 259

వ. అతండు ప్రణతుం డైన దీవించి యిట్లనియె. 260

సీ. అనిమిషనాథుఁ డిచ్చినశక్తి యర్జును
సమయింపఁ గర్ణుండు సంగ్రహించె
నది యున్న దాన నయ్యాపద వాటిల్లె
నేని నయ్యలఁత సహింప వశమె
యీఘటోత్కచునకు నింతియ కాల మై
యానెపంబునఁ దెగటాపఁ జూవె

యిట్లు మే లిది దైవ మిచ్చినదురితవి
స్తారంబు నీ కింత దలఁచి నీవు

అ. సంభ్రమంబు దక్కి సైన్యంబు దోడ్పడ
మనుజపతులఁ దమ్ములను సుహృజ్జ
నములఁ గూర్చికొని రణంబు సేయుము కురు
ప్రతితోడ నీదుబలము మెఱయ. 261

క. కలఁక యుడిపి చిత్తము ని
ర్మలధర్మోదాత్తముగ నమర్చి నెగడు మె
వ్వలనఁ గలుగు ధర్మం బ
వ్వలనికి జయమంగళము లవశ్యముఁ గలుగున్. 262

వ. అని హితోపదేశంబు నేసి. 263

క. నిను మేనగుదివసంబున
నినుఁ బొందు నసూనమేదినీరాజ్యశ్రీ
యనుమాన మేమియును లే
దని గ్రక్కున నమ్మునీంద్రుఁ డరిగె నరేంద్రా. 264

వ. ఇటమ్మహాముని సనుటయు సావధానుం డై పాండవాగ్రజుండు ధృష్ట
ద్యుమ్నుం గనుంగొని గురునిపురోభాగంబునఁ గౌరవసేన భీమసేనుండు
దాఁకి తెరల్చుచున్న వాఁడు నీ వక్కుంభసంభవుసంరంభంబు మాన్పుము
తద్వినాశం బాచరించుట కయి యనలంబువ జనియించినవాఁడవు శిఖండి
ప్రముఖపాంచాలకుమారులం గొని యరవాయి గొనక యడరు మని పలికి
కెలంకుల నున్న నకులసహదేవద్రుపదవిరాట ద్రౌపదేయశ్రై నేయకేకయుల
నాలోకించి మీరును ఫల్గునపురస్సరంబుగా ద్రోణవధంబునకుం గడంగుఁ
డనుటయు. 265

క. వారలు దమతమబలములుఁ
దారును గవియుటయు నత్యుదగ్రత గురుఁ డ
వ్వీరానీకము మార్కొని
పోరికిఁ దనసైన్యసమితిఁ బురికొల్పి తగన్. 266

వ. బరవసంబు వాటించెఁ గురువిభుండును గొత్తల సేసె నప్పు డిరుదెఱంగుల
వాహినులును దగ యెత్తితులంజొచ్చె నీసైనికులుడప్పియు నిదురయుం

గదిరి మేను లలయం గొందలంపడి రెల్ల వారికి నాత్రియామ సహస్రయామ
యయి తోఁచె నట్లైనను నిజధర్మంబు ప్రతిపాలింప నడరి పెనంగుచుండిరి
నిద్రాపరవశత్వంబువ దివియలవారును హీనప్రయత్ను లైనం దమంబు
గవియం దొడంగె నట్టియెడం గునికి కునికి యాయుధంబులు వడ విడుచు
వారును వాహనంబులు వోయినట్ల పోవం దెరలువారును జొక్కు-నం
దమవారిం దామ యెదిరి పొడుచువారును మఱియు ననేకప్రకారంబు
లగువికలసంచారంబుల గాసి యగువారును నగుటయుం గని గాండీవి
యిరువాఁగు నుద్దేశించి యెలుంగె త్తి. 267

క. అడరెడునిద్రాభరమునఁ
గడు డస్సితి రెల్ల వారుఁ గలనను జాడ్యం
బెడలఁగ జొక్కుమడుఁపుఁ డి
ప్పుడు చంద్రుఁడు వొడుచు వెండి పోరుట యొప్పున్. 268

వ. అనిన విని మనవారలందఱు నట్ల మే లని కర్ణదుశ్శాసనుల యనుమతి
వడసి విశ్రమించిరి పాండవసైన్యంబును విశ్రామంబు నొందె గగనంబున
దేవగణంబు ధనంజయు ధర్మజ్ఞత్వంబు ప్రస్తుతించె నయ్యవసరంబున.269

అ. కరుణ గలవు మమ్ము గారవంబున సుఖా
న్వితులఁ జేసి తనఘ నీకు సురలు
వరము లెపుడు నిచ్చువారు గావుత మనో
రథముఁ బొందు మమరరాజతనయ 270

క. అని యక్కారవసైన్యము
జనములు సంప్రీతి సవ్యసాచికిఁ బలుదీ
వన లిచ్చుచు నాతనిఁ గీ
ర్తన సేయుచు నిద్ర వొందె ధరణీనాథా 271

వ. ఆసమయంబున నుభయబలంబులయందును. 272

క. తరుణులకుచములపై ఁతి
పరవశులై చొఱఁగుపతులపగిది సమరసం

భరితశ్రమమున నిద్రిం
చిరి కరికుంభములఁ జెంది చెన్నుగ జోదుల్. 273

క. తురగంబులపై నాళ్వికు
లరదంబులమీఁద రథికు లప్పుడు నిద్రం
బొరసిరి కొందఱు భూస్థలి
నిరవుగ సుఖనిద్ర సేసి రిట్లున్నంతన్. 274

సీ. నలువ చెందొవలఁజేకులకు నన్నువ వెట్టఁ
గోరి కావించినగుళిక యనఁగ
నఖిలద్విజశ్రేష్ఠ మగుచకోరచయ ము
తపమునముల్ల సత్ఫల మనంగఁ
జిగురుజొంపము ననుజిగి యొప్ప నుదయాద్రిఁ
బొలుపారు నవకల్పభూజ మనఁగఁ
బూర్వపయోరాశి పొంతఁ గెంజాయచె
న్నొందవిన పవడంపుఁ బొద యనంగ

తే. నరుణరుచిఁ దనమండల మతిశయిల్లఁ
బొడిచి దివిఁ బ్రాఁకి దీధితు లడరఁ జేసి
యంతకంతకు నెక్కుచు సంతమసముఁ
గాలుకొన నీక చంద్రుఁడు గ్రాలె నధిప. 275

వ. ఇట్లు ప్రౌఢుం డై కామినీగండపాండుచ్ఛవిం దొట్టి కుముదంబులకు జగ
న్నేత్రంబులకు నానందం బాపాదించుచుఁ జంద్రుఁడు మహేంద్రప్రముఖ
దిఙ్ముఖంబు లలంకరింపఁ గౌరవబాండవబలంబులు మేలుకని యాలంబు
నకుఁ దొడఁగె నప్పుడు కురురాజు గురునికడకుం జని యతనియస్త్రవీర్య
శౌర్యంబు లగ్గించి యిట్టివాఁడవు నీకు సరిగానివారిం బాండవులఁ బెద్ద
నేసికొని శిష్యత్వంబు వాటించి పోటునకుం జొరక తిరుగుట నాభాగ్యంబు
చందంబు గాక నే నేమి సేయవచ్చు ననవుడు నతండు గనలి యర్జునుండు
శిష్యుం డని మన్నించియ కాదె బాండవం బాఖండలుండు గోలుపోయె
ఘోషయాత్రఁ జిత్రసేనాదిగంధర్వులు నిన్ను విడిచి వలియం బాటిరి

నివాతకవచకాలకేయాదులు వొలిసి రిది యేల వలననిదురుక్తు లనుటయు నమ్మనుజపతి గోపించి సంరంభంబుగా నక్కుంభసంభవుతో నీవు సవ్య సాచిక్రీ జాలవేనిం జాలవ కాక నిలువుము కొంతసైన్యంబు గొని నీయో పినవారితోడం బెనంగు మేనును దుశ్శాసనశకునికర్ణులు నాకవ్వడిం గూల్చెద మనిన నవ్వి యప్వీరుం డట్ల చేయుం డిది గర్జం బత్తెఱంగునన గెలుతురుగాని పొం డని పలికి వెండియు. 276

క. కుడిచితి కట్టితి పెట్టితి
పుడమి సమస్తంబు నఖలభోగంబుల నె
క్కుడుపేర్మి ననుభవించితి
తొడరుము వెఱ పుడిగి పార్థతోడఁ గుమారా. 277

వ. అని యప్పాంచాలబలంబుదిక్కు పేరుక్కున నడచేఁ గౌరవపతియును పాండవులవలనికి నురవడించె నిట్లు వేకువజామున సంగ్రామంబు సెల్లఁ బదంపడి తూ ర్పెట్టు నగుచు వచ్చె నప్పు డచ్యుతుం డర్జును నాలోకించి రెండుమైల గండు మిగిలి వచ్చి పోరెడు నిమ్మొఁకల నన్నిఁటిని డాపట నిడి తఱుమవలయు నని యతం డొడంబడ నమ్మెయి నరదంబు నడపె భీముండును బరవసంపుమాటల బీభత్సునిం బురికొలిపె నివ్విధంబున గడం గినగాండీవిం బొదివి దుర్యోధనదుశ్శాసనశకునికర్ణులు పె ల్లేసిన నయ్యో ధవరుం డందఱు కన్నిరూపు లై యేట్లాడ నిరువాఁగును బెరసి తలలు వట్టికొని పోట్లాడెఁ దదనంతరంబ 278

క. మొనలో నిలువక యుత్తర
మునకై చని యేకతంబ మొనసినగురునిం
గని పాండవసైన్యము పులిఁ
గనినహరిణకులమునట్లు కంపము నొందెన్. 279

వ. ఇత్తెఱంగున నెటి గలిగి యద్దెసవారిం బిలిచిన నాసైనికు లచ్చెరువడు వారును గోపించువారును గడంకలు దెచ్చుకొనువారును నివ్వెఱఁ గందు వారును నయి రందు విరాటద్రుపదులును ద్రుపదు మనుమలలోన మువ్వు రును గేకయపతులును సబలంబుగా బలువిడిం గవిసి యక్కుంభసంభవుం జుట్టుముట్టిన నతండు. 280

మ. ప్రజ నెల్లం దుమమాడి యుగ్రముఖుఁ డై పాంచాలపౌత్రత్రయం
బు జముం జేరఁగఁ బుచ్చి కేకయుల కేపుం జేవయుం జూపి యం
బుజముల్ గోసినకైవడిం దలలు సంపుల్లాస్యభల్లంబు ల
క్కజ మైయుండ నిగిడ్చి త్రుంచెఁ బటుదోర్గర్వం బఖర్వంబుగన్. 281

282

వ. వెండియు.

-: విరాటద్రుపదులు ద్రోణునిచేతఁ జిక్కుట :-

సం. 7-161-84

శా. చంచద్బాణపరంపరాప్రహతులన్ సైన్యంబుఁ గ్రూరోద్ధతిం
జించెం జించిన నింక నెన్నఁటికి నిస్సి ళూరిభాహాబలం
బంచుం గూడి కడంగి నొంపఁ గుపితుం డై మత్స్యభూవల్లభుం
భాంచాలక్షితినాథునిం దునిమె దర్పస్ఫూర్తి శోభిల్లఁగన్. 283

వ. ఇవ్విధంబున విరాటద్రుపదులు పడినంజూచి ధృష్టద్యుమ్నుండు ద్రోణుం
జంప నయితినేని గులాచారధర్మంబులకుఁ దప్పినవాఁడ నగుదు నని పలు
వురు విన భాస యిచ్చి పాంచాలసేనాసమన్వితుం డై యతనిపయిం
గవిసినం గురుపతి గర్ణాదులుం దానును నడ్డపడి పెనంగెఁ బెనంగినం దవు
లంబడిన యాద్రుపదనందనుం గనుంగొని యనిలతనయుం డదల్చి నన్నుఁ
జూడు మనుచు నడరిన నప్పార్షత్తుండును గూడికొనిన నక్కార్కశవేళ్వరుం
డును బరవసంబు సేయుటయు నుభయబలంబులుం బురికొని తలపడిన
సంకులసమరం బయ్యె నంత. 284

క. విరియించి తామరలలో
నరుణాంశులు సొచ్చి సుభగ మగు సౌందర్య
స్ఫురణము నొందఁగఁ దోఁచెం
దరణి యుదయశిఖరిమీఁద ధరణీనాథా. 285

వ. అప్పుడు రెండుదెఱంగులజనంబులుం గాలోచితకృత్యంబులుసలిపిక్రమ్మఱఁ
గయ్యంబు సేయం దొడంగిరి ప్రొద్దెక్కిన నెండతాఁకును రేయింటియల
జడియు నప్పటియాఁకలియు నొడళ్లు డిల్లపడం జేసినను మొగంబులు

వెడంగువఱపినను బొలివోనిపౌరుషంబుల నయ్యురువాఁగునుం గడంగి కలయఁ బెరసి పెనంగు నారభసంబునం బెల్లెసఁగుధూళికతంబునం బోయినరాత్రి మగుడ వచ్చె ననుబుద్ధి యెల్లవారికిం బుట్టె నట్టియెడ ద్రోణధనంజయులు మిసిమింతులు గాక సేనలం జీకాకుపడ నీక పొదివి పోరించిరి బెట్టిదంబు లగు వివిధాస్త్రశస్త్రపాతంబులం గరితురగపదాతి వ్రాతఁబుల శరీరంబులం దొరంగురుధిరం బారేఱువు నడంచిన కొలఁది నిలువక బహులప్రవాహంబుల నుత్పాదించె నార్పులు బొబ్బలుం బోట్ల నొటులు చప్పుళ్లును జిందంబుల వ్రోఁతయు బెరసి పరఁగి నలుదిక్కులుం బిక్కటిల్లె నాసమయంబున. 286

తే. పతియు యువరాజుఁ గవలను బార్థ గురుఁడు
భీముఁ గర్ణుండుఁ దాఁకి రుద్దామలీల
వారి రథబహుగతులు దుర్వారవిశిఖ
విసరణంబులు నద్భుతవిధము లయ్యె. 287

క. నకులుఁడు నృపతియు నొక్కం
డొకనిం జుట్టుకొని వచ్చునొప్పును బలుపుం
బ్రకటీకృత శౌర్యమ్ములను
సకలజనముఁ బ్రస్తుతించె జగతీనాథా. 288

క. విను సహదేవుఁడు దుశ్శా
సనసూతునిఁ దునుమ నతఁడు సారథికృత్యం
బును జలుపుచు నేయుచుఁ గవి
సిన నాతఁడు నొంపఁ బఱచెఁ జెడి తురగంబుల్. 289

ఉ. భీముఁడుఁ గర్ణుఁడుం గదిసి భీమసముద్ధతి నేటు లాడి రు
ద్దామగదానిపాతనవిధంబులు నప్పుడు గల్గె నయ్యెడ
భీమునివాజులఁ రయముపెంపునఁ గర్ణుఁడు గూల్చె మార్గణ
స్తోమమునం గురుప్రతతి చూడ్కులకుం బ్రమదం బొనర్చుచున్. 290

-: ద్రోణార్జునుల ద్వంద్వాయుద్ధము :-

సం. 7-163-20

వ. పవననందనుండు నకులస్యందనం బెక్కి గురుండును గిరీటియు వివిధ బాణాసారంబుల నంబరంబు గప్పుచు సమరవిహారంబు సలిపి రట్టియెడ.

క. గురుఁ డేయ నరుఁడు ద్రుంపఁగ
నరుఁ డేయఁగ గురుఁడు ద్రుంప నానావిశిఖ
స్ఫురణపరిహరణముల క
చ్చెరు వందుచు నుండి రుభయసేనలజనముల్. 292

చ. దొరకొని దివ్యబాణములు ద్రోణుఁడు బల్విడి నైంద్ర మాదిగా
నరుపయి నేయ నాతఁడు మనంబునఁ గొంకక తత్తదస్త్రము
ల్వెరవున నేసి యేసి యఫలీకరణం బొనరించి వేర్వు ఁద
ద్వరశరజాలముఁ గురునివారిత మై యడఁగుం బొరిందొరిన్. 293

వ. అట్లు సదృశంబు లగుశస్త్రబలశౌహృవీర్యశౌర్యంబు లసదృశంబుగాఁ బోరు నగ్గురుశిష్యుల నుపలక్షించి సురఖచరవిద్యాధరులు దమలోన. 294

క. హరుఁడు విదోదార్థముగా
నిరుమే నయి రణ మొనర్చె నింతియ కా కి
ప్పురుసున నక్కజ మగుసం
గర మొనరింపంగ నొరులఁ గంటిమె యెందున్. 295

వ. అనుచుండి రప్పుడు. 296

మ. క్షితియుం బర్వతకోటియున్ వడఁకె నగ్నిచ్ఛాయ లయ్యెన్ దిశ
ల్చతురంభోనిధులుం గలంగె భయలోలం బయ్యె దేవవ్రజం
బతిసంక్షోభము నొందె నొక్క మొగి సైన్యద్వంద్వముఁ ద్రోణుఁ డు
ద్ధతి బ్రహ్మాస్త్రము మౌర్వితో నియతమంత్రస్ఫూర్తి సంధించినన్. 297

వ. ఇట్లు సువిహితసంధానుం డై యతం డమ్మహాస్త్రంబుఁ బ్రయోగించిన.

తే. అంతరంగంబునం దొక యింతయేని
యలుకు లేక తనర్చి బ్రహ్మాస్త్రమునన
వేడుకకు మరలించినవిధము దోఁప
నద్భుతంబుగ వారించె నర్జునుండు. 299

వ. ఇ త్తెఱంగున గెలుపోటమియు లేక యయ్యిరువురుఁ బోరుటయు న త్తటిం
గెరలిన సందడికయ్యంబుకతంబున మాని యగ్గురుపార్థులు పాంచాల
కౌరవబలంబులపై దటిమి రాసంకులసమరంబున దుశ్శాసనుండు ధృష్ట
ద్యుమ్నుం దాఁకి యోర్వలేక తొలంగె నతండు ద్రోణుమీఁదం గవిసినఁ
గవలును దోడ్పడం గృతవర్మ యడ్డపడి పెనంగె సుయోధనుండును
సాత్యకియుఁ దారొక్కని తమశైశవక్రీడలు దలంచి యుగ్గడించి రాజ
ధర్మం బిట్టిద కాక యని తలంచి పోరంజొచ్చి రట్టియెడ నాశినివరుండు
భూవరువిల్లు ద్రుంచి మేను నొంచిన నోహటించి యోసరించి డప్పి దీర్చి
కొని మగుడ నమ్మాధవానుజుం దలపడి యెప్పటియట్ల పెనంగం జొచ్చి
నం జూచి రాధేయుఁ డయ్యోధవరు దెసకు నడరినం గని వడముడి యతని
మార్కొని తూపులు నిగిడించిన నవి నిలువరించి నవ్వుచు నాతం డవ్వీరు
సారథి సొగయను శరాసనంబు దునియలై తొరఁగను జేసిన నాబల్లి
దుండు బలుగద ద్రిప్పి బిట్టువైచిన సూతుండును రథంబును బొడియైననుం
దెరలక సూతసుతుండు శరవ్రాతంబు నిగిడించె నపు డనేకచతురంగంబు
లెడసొచ్చె ధర్మతనయుండు మాత్స్యాదిలంబులం బురికొల్పుకొని కుంభ
సంభవుదిక్కున కురవడించె నంత మధ్యాహ్నం బగుచు వచ్చె నాసమ
యంబున నకులసహదేవసమీరనందను లర్జును నుద్దేశించి యెలుంగెత్తి.

తే. కోలుమసఁగి గురుండు పాంచాలసేన
నేలకును గోలకును దెచ్చె నీవు గడఁగి
కౌరవులఁ బాయవఱపు మేకతమ యైన
నతనిఁ బరిమార్చుఁ బైకొని యబ్బలంబు. 301

వ. అనుచు నయ్యాచార్యుపైఁ గవిసి రిట్లు పెక్కుబలంబులు గ్రమ్మినఁ బటు
బటు ప్రపరజాలంబులు వఱపి పొడిసేయు నమ్మహాత్ము నాలోకించి ధర్మ
తనయ భీమసేనమాద్రీతనయులు గూడికొని తమలోన. 302

మ. కరులం గూల్చుఁ దేరులఁ నఱుచుఁ గర్జిల్లి ఘోటమ్ములఁ
నరులఁ నెత్తుటఁ దేల్చుఁ దొరల నానారూపఖండంబు లై
తొరఁగం జేయుచుఁ గుంభజుండు విలసద్దోర్దండచండాకృతిం
దెరలం బై ఁ జనుదెంచు నేపు మనలం దీర్పంగ నోపుం దుదిన్. 303

వ. ఎవ్వరికిని నిలువరింప నలవి గాదు నరుండును ధర్మపరుం డై యూర
కున్నవాఁడు దెగువకుఁ దొరం డనుచుఁ దలంకిరి వారి తెఱంగు గనుం
గొని కమలనాభుండు దమతేరు వారలకడకుం గొనిపోయి కిరీటితో ని
ట్లనియె. 304

చ. అనిమొన దేవదానవులకైనను గెల్వ నశక్య మిమ్మహో
త్ముని నొకమందు సెప్పెద సుతుఁ హతుఁ డయ్యె ననంగ విన్నయం
తన యితఁ డాయుధంబు దిగఁ ద్రావి యచేష్టతఁ బొందు నప్పు డీ
తనిఁ బరిమార్ప వచ్చు నిది తప్ప నుపాయము గల్గ దెమ్మెయిన్. 305

వ. కావున నశ్వత్థామ సచ్చె నని యొక్కరుం డతనికిఁ జెప్పుటయ కర్జం
బనిన విని యచ్చటియందఱు నిదియ మే లని రర్జునుండు దాని కొడం
బడకయుండెఁ ద్రాండవాగ్రజుండు విషాదంబుతో విచారించెఁ దదనంత
రంబ. 306

క. భీమునిచే నని నశ్వ
త్థామ యనం బరగుభద్రదంతి వడిన ను
ద్దామగతి నన్నెవమ్ముగ
నామారుతపుత్రుఁ డేఁగి యగ్గురుతోడన్. 307

వ. అశ్వత్థామ సచ్చె నని చెప్పుటయుఁ జిత్తంబు జల్లని చెదర బెదరియు
నతండు దనకొడుకు నస్త్రవీర్యాదిగుణంబులు గణుతించి యప్పలుకులు
పెడచెపులం బెట్టి కలంక లేక ధృష్టద్యుమ్నుఁ బైఁ గవిసి పెల్లేసి యతని
కడ్డపడిన పాంచాలరథికుల నిరువదివేవుర వధియించి మాత్స్యబలంబున
కుఱికి యేనూఱురథంబులఁ బదివేలుమాతంగంబుల నన్నియతురంగంబులం
బొరిగొని తేఱరిల్లి రాజులగములకు వాదిగొనునప్పుడు విశ్వామిత్ర జమ
దగ్ని భరద్వాజగౌతమ కశ్యపవసిష్ఠాత్రిప్రభృతిమునివరప్రకరం బాతని

పాలి కేతెంచి భారద్వాజా నీవు బ్రాహ్మణుండవు వేదవేదాంగవిదుండవు నీకు సంగ్రామంబు సేయ ధర్మం బగునే యింతకు మున్ను చేసితేనియుఁ జేసితి గాని కాలంబు పూర్ణం బయ్యోఁ గాన నింక సమరంబు నుడుగుట మేలు మామాటలు వట్టి యాయుధంబులు వెట్టి శాంతిం బొందు మని చెప్పి యంతర్ధానంబు సేసిన నవ్విప్రవరుండు వారలపలుకు లూహించి భీమసేను వచనంబులం దలచి యగ్రభాగంబునకు వచ్చియున్న ధృష్టద్యుమ్నుం గనుంగొని వికలచిత్తుండును శోకాయత్తుండును నగుచు నిజ పుత్రుండు సచ్చుట బ్రదుకుట యజాతశత్రువలన నున్నరూపు దెలియు వాఁడై యతని నడిగె నయ్యవసరంబున వాసుదేవుం డవ్వసుమతీపతి కిట్లనియె. 308

తే. అడరి యీ దివసము నపరాహ్ణమునను
ద్రోణుఁ డని సేసిన క్లైనఁ ద్రుంగిపోక
యుండ నేర్తురె యిక్కడి యోధు లెవ్వ
రైన వినుమి గాదు సత్యమ్ము సుమ్ము. 309

క. మము నీతని కొప్పించక
సముచితముగఁ గాచికొను మసత్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ
సమయంబున నితనికొడుకు సచ్చెన యసుమీ. 310

వ. అని పనిచె నట్టియెడ నయ్యుధిష్ఠిరునితో భీమసేనుం డే నప్పుడు కృష్ణుండు సెప్ప నయ్యోధవరు వధియించునుసాయంబు విని యదియ మనంబున నుండ మాళవేంద్రుం డగునింద్రవర్మవారణం బశ్వత్థామ యనుపేరిటిది నాచేతఁ జచ్చె నది నెపంబుగ నతనికి నశ్వత్థామ సచ్చె నని చెప్పితిఁ జెప్పిన నొక్కింత విచారించి యమ్మాటదెస ననాదరంబు సేసె వీకు విజయంబు గోరి హితం బుపదేశించు నీగోవిందుని వాక్యం బుల్లంఘింపక నీవు నట్ల చెప్పుము నీవచనమ్ము నమ్ము నమ్మి యతండు గయ్యంబు సేయఁ జేయా డక చెడు నని యొత్తి చెప్పుటయు. 311

-:ధర్మజుఁడు ద్రోణునితో నశ్వత్థామ సచ్చె నని యేనుఁగు నెపంబునఁ జెప్పుట:

సం. 7-124-115

క. మది నయ్యురువురమాటలుఁ
బదిలంబుగఁ బట్టికొనుటఁ బట్టియు నెట్లుం
దుది నది యట్టుల కాఁగల
యది యై యుండుటను దాని కతఁ డొడఁబడియెన్. 312

వ. ఇట్లు సమ్మతించి. 313

క. అనృతభయము నాజి జయముఁ
గొనియెడు తమకంబు పెంపు గుదియింపఁగఁ బాం
డునకేంద్రునగ్రతనయుం
డనుమానము వాయఁ బెట్టి యస్త్రగురునితోన్. 314

తే. వలయుకొలఁది నెలుం గెత్తి వర్ణసమితి
యచ్చుపడఁగ నశ్వత్థామ సచ్చె ననియె
నని పదంపడి యల్లన యతనిచెవికి
వినఁగ రాకుండఁ గుంజర మనియె నధిప. 315

వ. ఇవ్విధంబునం బలుకుటయు. 316

క. నేలకు నల్లెఁడు పొడువునఁ
గ్రాలుచు మును మెఱయు గురునిరథ చక్రము ల
క్కాలంబున సమరజయ
శ్రీలోపము దెలియ నంటసిలఁ బడియె నృపా. 317

ప. అప్పుడు. 318

క. తనుఁ బాండుతనయులకు ద్రో
హునిఁగా నక్కుంభజన్ముఁ డూహించిన న
మ్మును లట్టు సెప్పి రటు గా
వువఁ గాకేమి యిది దగ వవుం బొమ్మనుచున్. 319

శా. ధృష్టద్యుమ్ననిఁ జూచుచున్ రణసముద్రేకంబు బాహాబలా
వష్టంభంబును శౌర్యనిర్వహణగర్వస్ఫూర్తియుం దొంటియు
త్కృష్టత్వంబును దక్కి స్రుక్కి వగ బుద్ధిం బీకుఁవీఁ కాఁడగాఁ
జేష్టాహీనతఁ బొంది యగ్గురుఁడు సంక్షిప్తాంగుఁ డై యున్నెడన్. 320

వ. అతనివధంబునకై పాంచాలవిభుని వేలిమిం బుట్టినవాఁ డగుట నప్పార్ష
తుండు దత్సమయజనితోత్సాహరోషవిశేషాయత్త చిత్తుం డగుచు నమ్మ
హాసురవరుమీఁదం గవిసి యేసిన ననికి నొల్లని యుల్లంబును బరునియుల్లా
సంబు సహింపలేనితేజంబును బురికొనిన యతండు వోరం దొడంగిన
దివ్యాస్త్రంబులు ప్రతిభాసింపక యుండె నట్లయినను మనసుబలిమికలిమిం
బ్రకృతిబాణంబుల నాతనిబాణబాణాసనరథరథ్యసూత కేతనంబులు వొడి
సేసె నాధృష్టద్యుమ్నుండు గద గొనినం దునియలు గావించేఁ బలకయు
వాలునుం గొని వచ్చి యవ్వీరుండు సారథితురంగంబులయంగంబుల
వ్రయ్య నేయఁ దత్కరవాలఖేటపాటనంబు సేసి తనువునం జండకాండం
బులు నించె నట్లు నించి నొంచినం గని శినివరుండు గృపకర్ణకృతవర్మల
తోడం బెనంగుచుండియుఁ గ్రూరనారాచదశకం బయ్యాచార్యుమేన
నిగిడించె నంత నత్యంతరయంబునం జనుదెంచి యనిలనందనుండు ద్రుపద
నందనుఁ గుంభసంభవుంబారికిం దప్పించుకొని పోయినం బో పొమ్మని
పలికి డెందం బెప్పటి చందం బగుటయు నిశ్చలభావం బొందె నివ్విధంబున
నాలుగుదివసంబులు నొక్కరాత్రియు నేనగుదివసంబులో నిరువదిగడి
యిలు నిరువదియొత్కవే లట్ట లాడ భండనంబు సేసి పాండవబలంబుల
నుఱుమాడి వేరడవి గొని కాల్చి పొనుంగువడిన కార్చిచ్చుకై వడిం
గుదిసి యమ్మహాత్ముండు. 321

సీ సంగరంబునఁ దన్వి సని శాంతిఁ బొందిన
చిత్తంబుతోఁ దమసేనదిక్కు
గనుఁగొని పెలుచ నోఁర్ణ యోకృపయోసు
యోధన పోర న న్నొత్తి యెపుడుఁ
జెప్పుము రేను నాచే నయినంతయుఁ
జేసితి నింక నిశ్చింతవృత్తి

సుగతికిఁ జనఁ గోరి తగ నుజ్జగించెద
బాణాసనంబును బాణములును

తే. దెలివి గలిగి మనుం డని పలికి శరశ
రాసనము లూడ్చి తేరపై ననఘమూ ర్తి
యొప్పఁ గూర్చుండి సంభృత యోగనిష్ఠ
నొంది తేజోమయాత్మఁ డై యుండె నధిప. 322

వ. అట్టియెడ ధృష్టద్యుమ్నుండు గృపాణపాణియుఁ బాదచారియు నై ఖార
ద్వాజుదెసకుం గవియుటయు నుభయసైన్యంబుల హాహాకారంబు లెసఁగె
నంత ధనువు విడిచి యప్పుణ్యపురుషుండు ప్రకటజ్యోతీరూపంబున
నెగసి పరమస్థానంబునకుం జనియెఁ ద త్తేజోమూ ర్తి యేను గంటిఁ
గృష్ణార్జున ధర్మనందనకృపాచార్యులునుం గనిరి దక్కటి మానవులు గాన
రు సురలు మూఁచి సంతసంబునం బొదలి ర ట్లడరిన యాద్రుపదనంద
నుండు. 323

-: ధృష్టద్యుమ్నుఁడు మృతుం డై నద్రోణునికంఠంబు దునుముట :-

సం. 7-185-47

చ. అరదము వైకి దాఁటి కుపితాత్మత ద్రోణుశవంబు కేశముల్
గరమున బెట్టమర్చికొని ఖడ్గహతిఁ మెడ ద్రుంచి వైచె స
త్వరముగ మాను మాను మనువాక్యముతో నరుఁ డేఁగఁ దప్పు సు
మ్మీర యని ధర్మజుండు దివి ముట్టునెలుంగున బి ట్టదల్పఁగన్. 324

వ. ఇత్తెఱంగునం దునిమి యతం డయ్యట్టయుం దలయును ధరణీతలగతంబు
సేసె నిట్లు శతవృద్ధుం డగునయ్యస్త్రగురుండు నీదుర్మంత్రంబునఁ
ద్రుంగి పోయినం బొంగి పాండవానీకంబు వైకొని తఱిమిన మనమో
నలు వెఱ చఱచి కనుకనిం బఱచిన మనంబు గలంగి యప్పుడు నీకొడుకు
లేటమొగంబులు పడుదొరలతోడం గూడఁ దిరిగె నట్టియెడ దుర్యోధన
దుశ్శాసనకృపకర్ణకృతవర్మమద్రేశ్వరులు మాతంగంబులం దురంగంబుల
ముందఱ వెట్టికొని కటకటా యనుచు నింత వుట్టునే యనుచు నింక నేమి
గల దనుచు నెట్ల సేయం గలవార మనుచు నేది దుది యనుచు మరలి

మరలి చూచుచుం జనుచుండఁ దక్కినయలంతిమానుసు లెల్లను దలచీర
వాటించుతలంపు లేక యొండొరుల నిలునిలుమని పలుకుచుం గాలు నిలు
వక పలు దిక్కులకుం శాటి రత్తఱి నశ్వత్థామ నొక్కకెలనం గయ్యంబు
సేయుచుండి నీసేన యట్లగుట గనుంగొని యక్కురుపతికడకుం జని
యతని కిట్లనియె. 325

తే. బలము లిది యేమి నలుగడఁ శాఱు జొచ్చె
గర్ణకృపముఖ్యు లేటికిఁ గలఁగి లేట
మెుగము వడి రేల నీవును మున్ను వోలె
నిలువరింపంగఁ దగియెడు నిలుపు లేవ. 326

వ. అని యడిగిన నతం డతనిమొగంబు సూచి యాచార్యుతెగుట నెప్పం
బోయి డగ్గుత్తికవడి యూరకుండె శారద్వతుండు వెలువెలం శాఱుచు
నెట్టకేలకు నెలుంగు దెచ్చికొని. 327

సీ. పాంచాలపాండవప్రముఖసైన్యంబుల
ద్రోణుండు బలువిడిఁ ద్రుంచుటయును
నుక్కటి పాండవు లొక్కచోటికి వచ్చి
నిలువరింపఁగ లేక తలఁకుటయును
వాయుతనూజుఁ డశ్వత్థామ సచ్చెఁ జు
మ్మని కుంభజునితోట నాడుడయును
నమ్మాట గొనక ధర్మాత్మజు నవ్వార్త
యాచార్యుఁ డేర్పడ నడుగుటయును 328

తే. భీముచేత నశ్వత్థామనామగజము
మున్ను చచ్చుటకతమున నన్నరాధి
పతియు నది నెపముగ నట్ల పలుకఁ జాల
నడలి యతఁ డాయుధంబులు విడుచుటయును.

వ. అప్పుడు. 329

క. గురుఁ డమలయోగనిష్ఠం
దిర మై యుండంగ వచ్చి ధృష్టద్యుమ్నుం

డరదము మీఁది కెగసిత
చ్ఛిరోజములు పట్టికొని యసిం దునుముటయున్. 330

వ. చెప్పి యప్పుడు ధర్మనందనధనంజయులు వారింప నతం డుడుగక యట్లు
సేసె ననియు నెఱింగించి యిట్లు భారద్వాజుండు పడిన బలంబులు విఱిగె
నేమును నిరుత్సాహుల మయితి మేనుంగు వేరి నెపంబు వా నట్టిమాట
పుట్టుట కృష్ణకృతం బయినకపటోపాయంబు గానోపు నని యంతయు
నేగ్పడం బలికె ననుటయు ధృతరాష్ట్రుండు సంజయుదిక్కు మొగం బై. 331

మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుఘనుఁ డశ్వత్థామ శ్రీరాముతో
సరిసేయం దగువాఁడు దండ్రితల పాంచాలాత్మజుం డట్లు ని
ష్ఠురుఁ డై పట్టె ననంగఁ ద్రుంచె నన వించున్ వారితోఁ గూడ నా
తురుఁ డై పోయెనొ పోక నిల్చి యలుకన్ దౌర్దర్పముం జూపెనో. 332

క. తను నాధృష్టద్యుమ్నుం
దునుమటకై కోరి కనియె ద్రోణుఁడు పరమా
స్త్రనిరూఢిఁ బరశురాముఁ డ
తని కిచ్చినయంతపట్టు దన కతఁ డిచ్చెన్ 333

వ. అట్టిజనకు నాద్రుపదనందనుం డట్లు సేసిన నక్కొడు కెట్లు సేసెనో విన
వలతుం జెప్పు మనవుడు నమ్మహీపతి కతఁ డి ట్లనియె. 334

తే. కృపునిపలుకులు విని దట్టకెంపు గదురు
గన్నుఁగవ నశ్రుజలములు గ్రమ్మ దేరఁ
బాణితలమున నొత్తి యాద్రోణతనయుఁ
డిట్టు లనుఁ దగఁ గౌరవాధీశుతోడ. 335

ఉ చావులు లేవె యొం దు ననిఁ జచ్చుట యొప్పదె యిట్లు లోకసం
భావితు నమ్మహాత్ముఁ దల వట్టె నొకం డను వాఁడిమాడ య
మ్మై వడిఁ దాఁకి చిత్తమున కార్తి యొనర్ప సహింపరాదు గా
కే విన నున్కి వాఁ డెఱుఁగఁడే నను నిమ్మొయి భంగపెట్టునే. 336

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 361

క. నాదివ్యాస్త్రంబులు బా
హాదర్పము నింకఁ గాల్పనా గురుఁ డాజిం
దా దిక్కుమాలి పగతుని
చే దైన్యముఁ బొందెనటె యిసీ యే మందున్. 337

క. దీనికి మూలము ధర్మ్మజుఁ
డానిక్కము గల్గురాజు నని దండితుఁగా
నే నెట్లు సేసి పుత్తునొ
కో నాచిత్తముకలంకయును నెవ్వగయున్. 338

ఆ. పుత్రుఁ గనుట యెల్ల శత్రునిచేఁదల
వట్టి తాను దునుమఁ బడుట కయ్యె
నస్త్రిగురున కింక నన నేమి గలదు నా
యిచ్చుబాస కారవేంద్ర వినుము. 339

మ. హరియుం బాండవులున్ మదీయపటుబాహాశక్తిదివ్యాస్త్రని
ర్భరసంతాపపరీతులై యొదుఁగ ఘోరస్ఫారసంక్రీడఁ ద
త్తురగస్యందన వారణప్రకరముల్ ద్రుంగన్ విజృంభించెద
న్సురసంఘంబులు వచ్చి యడ్డుపడిన న్దుర్వారదర్పోద్ధతిన్. 340

క. తనుఁ దాన చెప్పికొను టొ
ప్పనిపని యగు నైనఁ దండ్రిపరిభవము
గనలు గదిరి యి ట్లంటిని
విను మే నే మనిన నేమి వృథవో దధిపా. 341

-: అశ్వత్థామపూన్కివలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట :-

సం 7-166-43

వ. అని పలికి మఱియు ని ట్లను మాతండ్రి నారాయణు నారాధించి యొక్కమహాస్త్రంబు వడసె నది నాకు నిచ్చె నద్దివ్యవసాధనంబు వధ్యావధ్య లను విభాగంబు లేక విరోధివిధ్వంసనంబు సేయుఁ దద్ప్రయోగంబున జయంబు సేకొనియెవం జూడు మనుటయు నమ్మహీపతియు నను

జుల సేనాపతులును శంఖంబులు పూరించి సింహానాదంబులు సేసి మరలిన
భేరీమృదంగాది తూర్యధ్వనులు నింగిముట్టఁ దురంగరింభారథనేమిగజపద
ఘట్టనంబుల వేల గ్రక్కదల మనసై న్యంబులు మరలి యురవడించె ననిన
విని ధృతరాష్ట్రుండు 342

ఆ. అట్లు గడఁగు కౌరవానీకములఁ గని
పాండుపుత్రు లేమిభంగివార
లై రెఱుంగఁ జెప్పు మనవుడు నమ్మహీ
శ్వరున కిట్టు లనియె సంజయుండు. 343

వ. ఇత్తెఱంగునం గురుబలంబులు పురికొనం గొంతేయులుం గూడుకొని
సైన్యంబు సుసంగతంబు సేసికొని సంగరక్రీడ కమరి రప్పుడు గ్రీడి
నాలోకించి ధర్మతనయుండు. 344

క. గురుఁడు వడిన నవ్విధమునఁ
బరమభయాకులతఁ బొంది పఱచియు నట వే
తిరిగి కురుబలము పోరికిఁ
గర ముద్ధతి నగ్గలింపఁ గత మెయ్యదియో. 345

క. ఇలయును నింగియు నద్రువం
జెలఁగె మహారవము వారిసేనల గురుచా
వలుక నొనర్చిన నక్కడ
బలరిపుఁ డేతెంచి తోడుపడి నకచెనొకో. 346

వ. అనిన విని యమ్మనుజపతికి నతం డి ట్లనియె. 347

ఆ. న్యస్తశస్త్రుఁ డైనయాచార్యుఁ జంపిన
నెవ్వ రొక్కొ వారి కివ్విధంబు
బలిమి గలుగఁ జేసి రలుక మై ననుచు సం
దియము పడఁగ నేల తెలియ వినుము. 348

చ. జనకు నధర్మవృత్తి మెయిఁ జంపుటకై తల వచ్చి నొక్కరుం
డన విని రిత్త వోవునె మహాద్భుతశౌర్యము నస్త్రవీర్యముఁ

మనము జగంబుఁ గన్నయతిమానుషవిక్రమశాలి వీని నె
వ్వని కెదురంగ శా దనఁగ వ్రాలిన ద్రోణసుతుండు భూవరా. 349

తే. జన్మవేళన యాతఁ డుచ్చైశ్చ్రవంబు
భంగి హేషించెఁ బృథివి గంపంబు నొంద
నప్పు డతని కశ్వత్థామ యని యొనర్చెఁ
బేరు జనములు విన నశరీరవాణి. 350

వ. అతఁడు సూవె కౌరవసైన్యంబు నిప్పటిసంరంభంబునకుం గారణం బని
చెప్పి వెండియు. 351

ఆ. అనఘ నిన్ను శిష్యుఁడును ధార్మికుండు స
త్యవ్రతుండు నని మహోదరమున
నడిగె నీవు ధర్మహానికి నోర్చిన
గురుఁడు నిశ్చయించెఁ గొడుకుచావు. 352

క. చలము గొని యిట్లు వడయఁగ
వలయునె రాజ్యంబు దీన వచ్చినకలిమిం
గలుగునె పెంపుం బేరును
వెలి యైతిమి లోకమునకు వేయును నేలా. 353

వ. అదియునుం గాక. 354

మ. వల దిచ్చే లని యేను బేరెలుఁగునఁ వారించుచుం బాఱఁగాఁ
దల యిచ్చేటికిఁ బట్టి వ్రైవ్వ నడిచెఁ ధర్మప్రణాశం బెదం
దలఁపం డాగ్రహవృత్తిఁ బార్షతుఁడు దద్దైన్యంబునం గ్రోధవి
హ్వలుఁ డై యీతనిపై వడిం బడక యశ్వత్థామ సైరించునే. 355

క. మనసేనల నొక్కొత్తునఁ
గొనఁ దలఁచి కడంగి వచ్చుగురుపుత్రుని మా
ర్కొన ధృష్టద్యుమ్ననిఁ గా
వను శక్యమె నీకు నిచటివారికి నధిపా. 356

వ. అనినం గోపించి యనిలనందనుం డాసంక్రందనసందనున కి ట్లనియె. 357

చ. అడవుల నుండుతాపసులయట్టులు వల్కెదు రాజనీతి యి
ట్టొడఁబడి చేయ వచ్చి వధ కొల్లమి యొప్పునె ధర్మనిష్ఠ యె
క్కడఁ గల దాసభ ద్రువదకన్యకపాటున కిట్టి వెన్ని యుం
గడుకొని చేసిన మనలఁ గల్మష మొందఁగ నేర దర్జునా. 358

తే. అరులు మనమీఁద నురవడి నరుగుదేర
నేము సిడిముడిపడుచుండ నిట్లు లనుట
యొప్ప దురిసినపుండుల నుప్పు పెట్టె
దరయ దీనికి నిన్ను నే మందుఁ బార్థ. 359

క. కురువీరు లెఱుఁగుదురు ననుఁ
గురువీరుల తెఱఁగు నేనుఁ గొంత యెఱుఁగుదు
శరపరిఘప్రహరణములఁ
బొరిగొనియెదఁ గాక వారిఁ బోనిచ్చెదనే. 360

వ. అని పలికె నప్పుడు ధృష్టద్యుమ్నుండు భీభత్సున కి ట్లనియె. 361

చ. వెరవును లావు లేనిప్రజ వేయువిధంబుల దివ్యబాణవి
స్ఫురణము సూపిచూపి పొరివుచ్చె మహోగ్రత ధార్మికుండె య
గ్గురుఁ డది గాక యే నతనిఁ గూల్పన పుట్టినవాఁడ నింతప
ట్టరయక నన్ను నిట్లు సెడనాడుట పాడియె నీకు వాసవీ. 362

క. పితృసఖుఁ డగుభగదత్తునిఁ
బితామహుం డైనవృద్ధు భీష్ముని నీ వు
ద్ధతిఁ జంపుట పుణ్యంబే
ప్రతివీరునిఁ జంపు టేల పాపం బయ్యెన్. 363

క. భూనాథుఁడు బొంకఁడు విను
మేనును ధర్మంబు దప్ప నిది యేటికి మి
థ్యానింద శిష్యవంచకుఁ
డైన గురుఁడు సచ్చె గెలువు మరినై న్యంబున్. 364

అ. అనియె ననుడు సంజయున కాంబికేయుఁ డి
ట్లను మునీంద్రజాతుఁ డైన ద్రోణు
నట్లు సేసి యద్దురాత్ముఁ డమ్మెయిఁ బల్క
వినుచు నచటివారు గనల రెట్లు. 365

-: ద్రోణుపరిభవంబునకుఁ గోపించి సాత్యకి ధృష్టద్యుమ్ను నాక్షేపించుట :-

సం. 7-169-3

సీ. అనుటయు నాసూతతనయుఁ డవ్విభునకు
నిట్లను నతని రూక్షేక్షణముల
నరుఁ డుపలక్షించి తొరఁగుకన్నీరితో
నిట్టూర్పు నిగిడించి యిట్టి రోఁత
మాట లేటికి నన మాఱు వల్కక హరి
ధర్మపుత్రాదులు దలలు వంప
నలిగి సాత్యకి ద్రుపదాత్మజుఁ గనుఁగొని
నీజిహ్వా దునియదు నీళిదంబు

తే. వగుల దమ్మెయి గురునకుఁ బరిభవంబు
సేసి యిమ్మెయిఁ బలుకంగఁ జేయునదియుఁ
గలదె యీరాజుసన్నిధిఁ గాన బ్రదికి
తింకఁ బలికిన నోరు ద్రవేయింతుఁ జుమ్ము 366

క. తనమాఱే యని గంగా
తనయు శిఖండియ వధించెఁ దత్కార్యం బా
తనికిఁ బ్రియ మైనఁ బనిచెం
దన మనుమనిఁ బనువు సేఁత దగదె నరునకున్. 367

వ. అశిఖండియు నీవు నుద్భవించి పాంచాలకులంబు గీర్తికిం బుణ్యలోకంబున
కుంజాపితి రనిన ధృష్టద్యుమ్నుండు నవ్వుచు నతని నవలోకించి. 368

క. నైరించిన నెఱుఁగవు నీ
చారిత్రము దలఁప నన్యశరకృత్తకరున్

భూరిశ్రవుఁ జంపి తదియు
వీరవ్యవహారమే వివేకవిహీనా. 369

తే. అతఁడు నీయొమ్మ్ర్రొక్కిన యపు డొకండుఁ
జేయఁ జాలన యగ్గురుసాయకములఁ
ఖాండవానీకములు విచ్చి పాఱ నెన్ని
యెడల మార్కొంటి వాతని నెఱుఁగ నెట్లు. 370

క. వలవని ప్రేలరిమాటల
నలిగింపకు నమ్ము నేమి యూడిన నింకం
దల ద్రెవ్వ నేయుదుం గురు
బల మదె పురణించె బడలుపఱుతము రమ్మా. 371

వ. అని పలికిన శినివరుండు రోషారుణితలోచనుం డై కోదండంబు రథంబున
నిడి గద పుచ్చికొని మాటల నలిగె దేని ప్రేటున శిక్షించెద ననుచు ధరణికి
లంఘించి కవిసినం గని కేశవుండు పనుపం బవనతనయుండు రథంబు డిగ్గి
రయంబునం జని పట్టి యూఱడుగులకొలఁది నిలువరించె నట్టియెడ సహా
దేవుం డాసై నేయు నుద్దేశించి మిమ్ముమ్మును ఖాంచాలురం గడచిన బంధు
వులు మాకును మమ్ముమ్మును మిమ్ముమ్మును మిగిలినఖాంధవు లాపాంచాలురకును
వారలకంటె మాకంటె నెక్కుడు సుహృజ్జనులు మీకును లేకునికి దెల్లం
బిట్టిమిలో మీరెరవువడం దగునే యలుక దక్కు మనునెడ నాధృష్టద్యు
మ్నుండు వడముడితో నతనిం బట్టక విడువుము నాచేతంగాని నీచేత నిలు
వండు నేనొక్కచేతి భూరిశ్రవుండనే యేల యడిచిపడియెడు ననవుడు
నాభీమసేనుఖాహువులలోనం దిరుగుడుపడుచు నురగంబు చందంబున
సాత్యకి రోజు నున్నం గృష్ణయుధిష్ఠిరు లయ్యు రువుర ప్రయత్నంబున
వారించిరి తదనంతరంబ. 372

క. భేరీమృదంగశంఖమ
హారవములు సెలఁగ ఖాండవానీకంబుం
గౌరవసైన్యముఁ దాకెను
వారిధు లొండొంటిఁ దాఁకువడు వమరంగన్, 373

క. మునుద్రోణునిఁ బొలియించితి
మని పాండవబలము బలియు నశ్వత్థామం
గొని కురుసేనయు నత్తటి
ననూనగర్వమున నుద్భటాటోపమునన్. 374

వ. వెనంగం దొడంగె నప్పుడు ద్రౌణి దుర్యోధనుం గనుంగొని 375

క. అన్యాతంబు పలికి బ్రదికెద
మని చూచినరాజుమూఁక లన్నియు నెచ్చె
యనిఁ బడియెడునొ యెమ్మెయి
గమకనిఁ పఱచెడునొ చూడు కన్నారంగన్. 376

వ. అని పలికి నియతుం డయి యతండు నారాయణాస్త్రంబు ప్రయో
గించిన. 377

మ. ధరణీచక్రము దిర్దరం దిరిగె మార్తాండుండు గుంఠీభవ
త్కిరణుం డయ్యె దిశావితానము వడంకెన్ మి న్నదిర్చెన్ మహీ
ధరసంతానము లోలి గ్రక్కదలె నుద్రాఖాంతంబు లై యంబుధు
ల్వొరలెం గట్టులమీఁద బిట్టపిడుగు ల్మోసెఁ మహోదగ్రతన్. 378

వ. ఇట్లు భీకరప్రాదుర్భావం బైన యద్దివ్యసాధనంబు మండలార్ధచంద్రభల్ల
నారాచశరప్రముఖంబులు ననలమయంబులు నగుననేక దేదీప్యమాన
మార్గణమూర్తులు గైకొని కాంతేయసైన్యసంతానం బంతయు నొక్క
పాయగాఁ గవిసినం గని తెంపుపెంపునం దత్తైనికనికరంబులు వివిధవి
ఖంబులఁ బరపుచు నయ్యాయిముఖంబుల మగిడించుచు బలువునం గడం
గినం బొంగుచు నింగిని నేలను నడుమను నాఖిలజ్వాలాచ్ఛటాజటిలంబు
గాఁ బైపయి నడరి యమ్మహాస్త్రంబు చతురంగంబులం ద్రుంగించుచు
నెదు రెంతెంత వెనంగె నంతంతియ పేర్చి యేర్చుచుం బలువం దొడం
గిన నమ్మొనలు పటువందొడంగె నప్పుడు నరుం డూరకునికి సూచి నారా
యణుండును నతండును వినుచుండ ధర్మసూనుండు సాత్యకిధృష్టద్యు
మ్నుల నాలోకించి యి ట్లనియె. 379

సీ. ఆసభఁ బాంచాలి గాసిసేయఁగ నుపే
ఖకుఁడయి చూచెఁ బెక్కండ్రఁ గూర్చి
కొని బాలు నభిమన్యుఁ గూల్చె నించుకవడి
యూఁగిన నర్జునుఁ డగ్నిఁ జొచ్చు
ననువగ మనల నాతనికిఁ దోడ్పడఁబోవ
నీ కాఁగె నమ్మెయి నిట్టిధర్మ
పరుఁ డైనకలశసంభవుతోడ సరివచ్చు
టుచితంబె యూవచ్చునుజ్జ్వలాగ్ని

తే. వలని కరిగెద మీరు మీవాహనులును
బాటిపొం డెక్కడేని నప్పార్థకోర్కి
యంత సఫలతఁ బొందెదు సచ్యుతుండు
నెట్లు దనకు రుచించెఁ దా నట్లుసేయు 380

వ. అనిన విని జనార్దనుండు సత్వరుం డై పెద్దయెలుంగున నెల్ల వారును
విన సైనికులారా సామజహయరథంబులు డిగ్గి యాయుధంబులు వెట్టి
నిలువుండు భూమిగతు లగునిరాయుధుల నిమ్మహాస్త్రం బేమియుం
జేయ దది యెట్లనిన దీనికిఁ బ్రతివిధానంబుగా దీని నొసంగినమహాత్ముండు
విధియించె ననుటయు సకలజనంబులు నమ్మాట క్రియ్యకొని యట్లు
సేయం బూనినసమయంబున సమీరనందనుండు 381

చ. డిగకుఁడు వాహనంబులు గడిందిమగంటిమి గోలుపోవ మీ
రు గడఁక దక్కి పెట్టకుఁడు రూపఱు నాయుధముల్ మహాస్త్రశ
క్తి గెలుతు గోత్రభిత్కులిశతీవ్రశరంబులవైభవంబు భూ
రిగదవిహారభంగియు నరిప్రకరంబులు పిచ్చలింపఁగన్. 382

వ. అని బరవసంబు సేసి శంఖం బొత్తి మల్ల చఱిచి సింహనాదంబు సెలంగ
నశ్వత్థామకు మార్కొనుటయు నవ్వీరుం డదల్పుతో నన్నారయణా
స్త్రంబు నిగుడం జేసిన. 383

క. అనలశిఖాసదృశము లగు
నానేకబాణములు భీమునరదము వొదువం

గని యమ్మొనయోధులు వా
హనములు వెస డిగ్గి పెట్టి రాయుధము లిలన్. 384

వ. పదాతిజనంబులుం గైదువులు వెట్టి రప్పు డద్దివ్యసాధనం బెవ్వరికి బాధ
కంబు గాక యాభీమసేనుదెసకు మొగం బగుటయు. 385

క. నరుఁడు గని సత్వరంబుగ
వరుణాస్త్రం బేయుటయును వారిధి నది త
త్పురుషత మానెడునట్లుగఁ
బరఁగిన గురుసుతుఁడు పెద్దప్రబలం జేసెన్. 386

-: నారాయణాస్త్రప్రేరితుం డగుభీముఁ గృష్ణార్జునులు
రథంబు డిగ్గఁ జేయుట :-

సం. 7-171-12

వ. ఇవ్విధంబున నశ్వత్థామ యమ్మహాస్త్రంబు దీపింపం జేసిన నది చేర్చి
కార్చిచ్చు వొదువుచందంబున సమీరనందనుం జుట్టుముచ్చె నట్లుసమర
విముఖులై యేమియుం గాకున్న ధర్మనందనాదులను బలిమి వదలని
చలంబున ననలంబుచేతం బొదువంబడినవ్మకోదరునిం గని కృష్ణార్జునులు
దేరు డిగ్గి రిత్తచేతులం బాఱి వారుణాస్త్రంబుకతంబునం బెద్ద గాలక
యున్నయా భీముని రథంబు డిగ్గఁ ద్రోవ డిగక బిగిసిన నచ్యుతుం డతని
కిట్లనియె. 387

తే. ఇమ్మహాస్త్రంబుఁ గడిమిమైఁ గ్రమ్మఱింప
నెవ్వరికి రామిఁ జేసి కా కేము శక్య
మైన నూరక యుండుదు మయ్య వలవ
దుడుగు నాబుద్ధి విని డిగనుఱుకు తేరు. 388

వ. అనుచు నతని నిరాయుధుం జేసి యర్జునుండును దోడ్పడ నరదంబు డిగ్గఁ
ద్రోచె నిత్తెఱంగునఁ బాండవసైన్యం బంతయు దైన్యంబు నొందుటయు
నారాయణాస్త్రంబు ప్రశాంతిం బొందెఁ దదనంతరంబ. 389

క. హరి వనుప వారిబలములు
పురికొని వాహనవితానములు శస్త్రాస్త్రో
ద్ధురభంగి నొప్ప నడరెం
గురుసేనలమీఁదఁ దూర్యఘోషము సెలఁగన్. 390

వ. ఆసంరంభంబు సూచి సుయోధనుం డశ్వత్థామతో నింకను నమ్మహా
స్త్రంబు ప్రయోగింపు మనుటయు నతం డది పునఃప్రయోగంబున
కర్హంబుగా దట్లయినం బ్రయోగించినవారిని వధియించు నిట్లగుట గురు
నకు వరదానకాలంబునం గేశవుం డాన తిచ్చెఁ జావోటములు రెండును
నొక్కరూప కావున నమ్మహానీయాస్త్రంబు పగతుర నోడించి యంతటి
తోడఁ దెగియెఁ గృష్ణుఁ డీయుపాయంబున నప్పరమసాధనంబు గడపి
పుచ్చె మన మేమి సేయుద మనుచు నిటూర్పు నిగిడించె ననవుడు నాంబి
కేయుండు సంజయున కిట్లనియె. 391

క. నారాయణాస్త్రి మిమ్మొయి
వైరిచమూసంచయంబు వధియింపక పో
రారాజును ద్రౌణియుఁ దా
రేరూపున సంచరించి రెఱిఁగింపు తగన్. 392

వ. అని యడిగిన నమ్మనుజపతికి సూతసూనుం డిట్లనియె. 393

క. ఆమనుజపతికి నశ్వ
త్థామ యటులు సెప్పుటయు నతం డన్యాస్త్రి
సోమంబునఁ బాండవసే
నామర్దన మాచరింపు నావుడుఁ గడిమిన్. 394

తే. ద్రౌణి గాంతేయసేనపై బాణవితతిఁ
బరఁగఁ జేయుచు నాచార్యమరణ మంత
రంగసంతాప మొనరింప నక్కజముగఁ
దటిమి పాంచాలతనయునిఁ దాఁకె నధిప. 395

తే. కాఁకి యిరువదేనమ్మ లుదగ్రవృత్తి
నతనితనువునఁ బఱపి రయంబు మెఱయ
మఱియు నిరువదిమూఁ డుగ్రమార్గణములు
నిగుడఁ జేసిన నాతండు వెగడుపడక. 396

వ. నిశితనారాచంబుల వొప్పించినం గోపించి. 397

మ. గురుపుత్రుండు గడంగి సూతుహరులం గోదండమున్ గేతువున్
ధరణిం గూల్చినఁ జూచి సాత్యకి మదౌద్ధత్యంబునం దాఁకుడున్
శర మొక్కింటన మూర్ఛ వుచ్చి వెస ధృష్టద్యుమ్నుఁ పాలంబు ని
ష్ఠురనారాచహతంబు సేయుటయు వాఁడుం దేరిపై సోలినన్. 398

వ. కనుంగొని రోషవిషాదంబులు మనంబునం బెనంగొనం గిరీటియు భీమసేనుం
డునుం గవిసిన బాసట యై శిశుపాలపౌత్రుం డగుయువరాజును మాళ
వుం డగు సుదర్శనుండును బౌరవుం డగు వృద్ధక్షత్త్రుండును గూడుకొని
యయ్యేవురు నయిదయిదుసాయకంబు లేయ నక్కుంభసంభవసంభవుండు
వానిం బంచవింశతి కాండంబుల ఖండించె నిట్లు దొడంగి యందఱకు
నన్నిరూపు లై యేపునం బోరుచుండి ప్రచండభల్లత్రయంబున భుజం
బులు శిరంబునుం దునిమి సుదర్శనుఁ గృతాంతదర్శనంబున కనిచి పౌరవు
తేరునుం దలయును నటికి విశిఖశిఖలం జేదికుమారు ప్రమందించి మదంబున
సింహనాదంబు సేసి శంఖం బొత్తినం జిత్తంబులు గలంగి పాంచాలురుం
కాండవ బలంబులుం జలం బెడలి పాఱినం బోక నిలిచి భీమార్జును
లమ్మొన మరల్చి రప్పుడు పాకశాసనతనయుఁ డతని నిలు నిలు మని
యదల్చి సంరంభవిజృంభితుం డై.

శ. గురుసుత నీదుభుజావి
స్ఫురణము దివ్యాస్త్రవీర్యమును గురుధరణీ
వరుదెస కూర్మియుఁ జూపితి
దెరలకుమీ యనుడు నతఁడు దీప్తాకృతి యై. 400

మ. నియతిం బావకబాణ మేయుడు మహోగ్నిజ్వాలికామాలిక
వ్లా యసందోహరథవ్రజద్విరదమాలాసదృటశ్రేణికా

తయము జేయుచు సర్వభూతభయదాకారంబునం బేర్చి య
త్యయకాలజ్వలనోద్ధతిం గవిసి యేకాక్షౌహిణిం ద్రుంపఁగన్. 401

క. కురుసేన యుబ్బి యార్చుచు
హరియు నరుఁడు మడియుదురు శరానలశిఖల
సరి గలరే త్రిభువనముల
గురుసుతునకు ననఁగఁ దూర్యఘోషము లెసఁగెన్. 402

తే. ఎల్లదివ్యాణంబులుఁ బొల్లవోవఁ
జేయునట్లుగా బ్రహ్మ సృజించినట్టి
కీర్తనీయమహాస్త్రంబు గ్రీడి మంత్ర
నిష్ఠ యొప్పఁ బ్రయోగించె నృపవరేణ్య. 403

వ. ఆబ్రహ్మాస్త్రంబుచేత నద్భుతం బగునశ్వత్థామయాగ్నేయాస్త్రంబు సంహీ
ణం బగుటయుఁ గైటభాంతకుండును గిరీటియుం బాంచజన్యదేవదత్తం
బులు పూరించినఁ బాండవసైన్యంబున సింహనాదశంఖభేరీమహారావం
బులు సెలంగెఁ గౌరవసేన లేటమొగంబు వడియె నప్పు డగ్గురునంద
నుండు. 404

అ. తెల్ల మయ్యె నాకు దివ్యాస్త్రబలము లే
కునికి సిగ్గుమాలి యనికి నింకఁ
గడఁగ నేల దీని నుడిగెదఁ గా కని
యుల్లమునఁ దలంచి విల్లు వైచి. 405

వ. అరదంబు డిగి తొలంగి పోవంబోవ. 406

క. జిగి దొలఁకాడఁగ నేలకు
మొగి లేలోకో డిగ్గె ననఁగ ముందటఁ దోఁచెన్
విగతదురితత్వభాసుం
డగువేదవ్యాసుఁ డమ్మహాపురుషునకున్. 407

-: అశ్వత్థామకు వ్యాసుఁడు కృష్ణార్జునులమహిమ సెప్పుట :-

సం. 7-172-43

వ. తోఁచిన వినయసంభ్రమంబులతోడ వినతుం డై గద్గదకంఠుం డగుచు మువీంద్రా మదీయం బగునాగ్నేయా స్త్రంబు వృథ యయ్యె నిది యేమి మాయయో యెఱుంగ సురాసురగంధర్వాది జాతులకును దుస్సహం బయినయద్ది వ్యసాధనంబు మనుష్య లగు కృష్ణార్జునుల దహింపఁ జాల దయ్యె ననవుడు నాతపోధనవర్యుండు వినుము నీసంశయంబు వాపెద నని యతని కిట్లనియె. 403

ఆ. ఆదిదేవుఁ డైన యవ్విష్ణుఁ డఖిలలో
కాభిరక్షణార్థమై జనించి
మహితతపము సేసె మైనాకశై లంబు 409
నందుఁ బెద్దకాల మభవుగుఱిచి.

సీ. పవనాశనుఁడు నూర్ధ్వబాహుండు నగుచు
నన్నారాయణుం డతిఘోరనిష్ఠఁ
జలుపునాతపమున సంతుష్టుఁ డై బాల
శశిరేఖ నొప్పారుజడముడియును
శూలపినాకాదిసుమహదాయుధముల
వెలిఁగెడుచేతులు విలసదురగ
యజ్ఞోపవీతసమంచితవక్షంబు
శోభిల్లఁగాఁ బొడసూపె శంఖుఁ

తే. డపుడు పద్మాక్షుఁ డవ్వీరుపాక్షునకు ధ
రాతలము జానుపాణిశిరంబు లొంద
ప్రమొక్కి నిలుచుండి నుదుటిపై మోడ్పుఁగేలు
భక్తిఁ గదియించి యిట్లని ప్రస్తుతించె. 410

క. స్థావరములు జంగమములు
నీవలనం గలిగెఁ దద్వినిర్మలరక్షా

ప్రాపీణ్యము దగఁ బ్రభువుల
కేవారల కైన నీవ యిత్తు మహేశా. 411

క. మరలాదిగఁ గలజీవులు
పురుషార్థ చతుష్టయంబుఁ బొంది సుఖత్వ
స్ఫురణము నొందుట నీదగు
కరుణాతిశయంబు వడసి కాదె కపర్దీ. 412

క. వేదములు ధర్మవాచక
వాదంబులుఁ దద్విలాసవంతం బగుధా
త్రీదేవోత్కరము భవ
త్ప్రాదుర్భావములు గావె బాలేందుధరా. 413

క. నినుఁ దనుఁగా నతినిర్మల
మనస్సమాధిప్రకర్ష మగ్నతవలనం
గనుఁగొని తద్రూపభజన
మొనరించు మహాత్ముఁ డమృత మొందుఁ బశుపతీ. 414

వ. అని మఱియు ననేకభంగులం బ్రస్తుతించి దేవా నిన్ను భక్తి భజియించు నాకు ననన్యసులభప్రభావం బొసంగు మని యభ్యర్థించుటయు దేవము ఖ్యుం డగువిష్ణుదేవుం బ్రసన్నదృష్టి నాలోకించి యప్పరమేశ్వరుండు నీవు వరసురగంధర్వకిన్నరగరుడోరగాదిభూతంబుల నవలీల గెలిచి పరమతేజో విరాజమానుండ వై వర్తింపుము నీకు నస్త్రంబులశస్త్రంబుల నగ్నిజలం బుల నశనినార్ద్రంబునను శుష్కంబునను స్థావరంబునను జంగమంబునను జావునొప్పులు లేకుండంగలయవి దొడరిన నన్నైనజయింపు మని వరం బిచ్చెం గావున నన్నారాయణుం డవిజయ్యుం డై నెగడె నతనియంద జని యించిన నరుండును నట్టి వాఁ డై కూడి సంచరించు నరసఖుం డగునద్దే వుండు నిజమాయావిశేషంబుల జగన్మోహనుం డై విహరించు నమ్మ హాత్ము లిరువురును దానవుల వధియించుటకును ధర్మసంస్థాపనంబు సేయు టకు నై వలసిన యప్పుడెల్లను జననాదికృత్యంబులు గైకొని వినోదిం

తురు వారలు గదా యీ కృష్ణార్జును లని చెప్పి కృష్ణద్వైపాయనుండు
వెండియు ని ట్లనియె. 415

క. నీవుఁ దపస్తేజోవి
ద్యావిభవసమగ్రమూ ర్తి వగు దైనను నీ
కే వినిపించెదఁ దెలియం
గా విను వారలకు నీకుఁ గలయంతరముల్. 416

తే. శుభ్ర మగు నుర్వ్యమృ త్తిక సురుచిరంపుఁ
బ్రతిమ గావించికొని యందుఁ బరము నావ
హించి పూజావిశేషంబు లెల్లఁ జేసి
నీవు దొలుమేనఁ గొలిచితి నిష్ఠతోడ. 417

క. వారలు లింగాధిష్ఠా
నారూఢుంగా నొనర్చి యర్చించిరి శ
వ్యారాధనపరు లై మును
గౌరీపతి నతులనియమకల్పన వెలయన్. 418

వ. ఎత్తెఱంగునఁ జేసినను ఖరమేశ్వరారాధనంబు సర్వార్థసాధనం బగు
నందును లింగంబునందుఁ బూజించుట యర్చయం దారాధించుటకంటె
ననేక గుణంబు లెక్కుడు గావున లింగార్చనపరు లగువారల నర్చారాధ
కుండవగు నీకు నెట్లు జయింప వచ్చు మీమీపూర్వజన్మంబులయర్చనంబుల
ఫలంబులు దారతమ్యంబులతో ననుభవింపవలవదే యని తెలియం బలుకు
టయు నశ్వత్థామ పులకితాంగుండును సమాహితాంతరంగుండు నై రుద్రు
నిం దలంచి నమస్కరించి గేశవుం గొనియాడి పరాశరనందనున కభివంద
నంబుసేసిన నమ్మహాముని యంతర్ధానంబు సేయఁ దానును మరలి వచ్చి
నిజరథారూఢుం డై యరుణగభస్తి యస్తగిరిసమీపంబున కరుగుటఁ గనుం
గొనుచుఁ గురుపతిపాలికిం జని యతనికిం గాలోచితం బెఱింగించినవాఁడై
బలంబులఁ దివియ నియమించె నట్లు తిరిగి దీనంబు లగు నాననంబుతోడం
గౌరవులు విడిదలకుం బోయిరి పాండవులు బహుతూర్యనినదంబులు

సింహనాదంబులుం జెలంగం బొంగారినసముద్రంబుచందంబున నుల్లసిల్లు సైన్యంబు మగిడించికొని నిశ్చింతంబు లగునంతఃకరణంబులతోఁ గృష్ణోప లాలితు లగుచు నిజశిబిరంబులకుం జనిరి తదనంతరంబ ధనంజయుండు.

-: వేదవ్యాసమునీంద్రుఁ డర్జునునకుఁ బరమేశ్వరుమహిమ సెప్పుట :-

సం 7-173-2

మ. మహనీయాకృతి సంయమిప్రవరు ధర్మస్ఫూర్తిసంకీర్తనీ
యు హుతాగ్నిప్రతిమాన కేజుఁ గరుణాయుక్తుం బ్రదీప్తాన్వయో
ద్వహు నాశ్చర్యకరప్రబోధనిధి వేదవ్యాసుఁ బుణ్యక్ర జయా
వహుఁ డై వచ్చినవాని నాగమసుధావాసాననాంభోరుహున్, 420

వ. అంతంతం గనుంగొని యత్యంతవినయసంభ్రమంబులతో దండప్రణామంబు సేసి యాసనార్ఘ్యపాద్యాదిపూజనంబుల నారాధించి సమీపభూమిం గూర్చుండి కృతాంజలి యై సుప్రసన్నం బగునమ్మహాముని వదనంబు వీక్షించి. 421

తే. అవధరింపు మహాత్మ కయ్యమున నేను
శాత్రవుల నేయఁ బూనుచో సరభసముగ
నడరి ముందట నొకరుఁడు వుడమి నడుగు
లిడక పావకనిభమూర్తి యొసకమెసఁగ. 422

చ. కిరణము లుల్లసిల్లఁ దనకేల నుపగ్రపుశూల ముండఁగాఁ
బొరిఁబొరి నందు ఘోరముగఁ బుట్టిన శూలపరంపరల్ గరం
బరుదుగ వారినెల్లఁ దెగటార్పఁగ నే వెనుకఁ శరంబులం
గురియుచుఁ జఁపినాఁడ ననికొందు జయంబు సముత్కటంబుగన్. 423

క. అప్పురుషుఁ డెవ్వఁడో యని
యెప్పుడు మదిఁ దలఁతు నతని నేర్పడ నాకుం
జెప్ప వలయు నని యడిగిన
నప్పార్థున కిట్టు లనియె నమ్మునిప్రీతిన్. 424

వ. నీయడిగినయతండు 425

ఉ. ఆదికి నాది లోకముల కన్నిఁటికింబ్రభుఁ డవ్యయుండు వే
దాదిపవిత్రవాచకసహస్రపరిస్ఫుటవాచ్యరూపుఁ డం
భోదళనప్రకారకళుభోదయకారకదివ్యనామముఁ డం
భాదయితుండు దృఙ్మహితఫాలుఁడు లోలుఁడు భక్తియుక్తికిన్. 426

క. యోగీంద్రుచిత్తకమలా
భోగమధుపవిభుఁడు ప్రకృతిపురుషాత్ముఁడు ని
ర్భోగస్వరూపుఁ డవ్య
క్తాగోచరుఁ డధికసులభుఁ డమలాత్ములకున్. 427

ఉ. నీలగళుండు శంకరుఁడు నిత్యుఁడు సత్యసురూపుఁ డుజ్జ్వల
త్కాలమహానలప్రళయకప్రచురామృతవృష్టివిస్ఫుర
ద్బాలమృగాంకశేఖరుఁడు దైత్యకులప్రవిదారణక్రియా
లోలపరశ్వథుండు సకలుం డమలుండు ప్రియుండు శాంతికిన్. 428

వ. అని ప్రశంసించి కవ్వడి గనినవాఁడు రుద్రుం డగుటఁ దేటపఱచి దక్షమఖ
మథనత్రిపురమర్దనాదు లగు నద్దేవునిదివ్యలీల లుపన్యసించి మహాదేవపశు
పతి శివప్రముఖంబు లగు తదీయభవ్యనామంబులకుం బ్రవృత్తినిమిత్తంబు
లగు నర్థంబులు దెలియ నిర్వచనంబు సేసి యట్టిపరమేశ్వరుండు నీకు
వరదుం డయి సన్నిధి సేసె నతనిం గని పెన్నిధిఁ గన్న వేదవోలెం గృతా
ర్థుండ వై తయ్యంధకాసురభంజనుకతంబున గడిందిపగ అడంగుదురయ్యా
దిమ ధనుర్ధరుం డివ్విధంబున వైరివధం బాపాదింప నీకు గెలుపు గొనుట
సుకరంబయ్యె నీతపంబు పెంపునందొల్లి సన్నిహితుం డై నీకుంబ్రియంబుగా
దివ్యాస్త్రంబు లొసంగె నంతటం దనివి సనక యి త్తెఱంగున భక్తపరాధీన
త్వంబు ప్రకటించె నీవు పుణ్యాత్ముండ వప్పరమాత్మ నాత్మ నిలిపి నమస్క
రింపు మాసర్వలోకశరణ్య శరణంబు సొరు మక్కరుణాకరుండు శరణా
గతులకు నాయురారోగ్యైశ్వర్యాదిసకలాభిమతంబులు నిత్యంబులుగాఁ
బ్రసాదించు నని నిర్దేశించిన నయ్యర్జునుండు దండప్రణామపూర్వకంబుగా
భక్తిరసాయత్తం బగుచిత్తంబునం జంద్రధరు నెలకొలిపి సాంద్రానందం
బనుభవించి సాత్యవతేయుచరణంబుల కెఱంగిన నమ్మునీంద్రుం డయ్యింద్ర
నందను నభినందించి సుఖవి గమ్మని దీవించి విజయంచేసె నని యిట్లు సం

జయుండు ధృతరాష్ట్రున కెఱింగించె నని జనమేజయునకు వైశంపాయనుండు సెప్పుటయు. 429

క. మునివర ద్రోణనివృత్తము
విని సంతష్టుండ నై తి విను వేడుక నా
మనమున దోడ్తో నొదవెడు
వినిపింపు దగంగ మీదివృత్తాంతంబున్ 430

వ. అని యడుగుటయు. 431

చ. అమరకిరీటకోటికలితారుణరత్నమరీచివీచికా
సముదయఖేలనోల్లసనచారుపదాంబుజకాంతిపూర దు
ర్ద మదనసూనుసంచయవిదారణ చిత్తవిహారబోధనా
గమహితవాదనిర్వహణకౌతుకవిశ్రుత రక్షితాశ్రితా. 432

క. జనవినుత బాదరాయణ
మునీంద్ర వాగమృతనిధిసముద్భూతాహ్లా
దనకీర్తిసుధాకిరణా
వినతాఖిలభద్రకరణ విశ్రుతచరణా. 433

మాలిని. అమృతమయవిలాసా యోగభాస్వద్విలాసా
విమలహృదయరమ్యా వీతరాగాదిగమ్యా
కమలభవనమస్యా గౌరవాధిక్యశస్యా
శమదమపరివర్తి శాశ్వతానందమూర్తి. 434

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్య పుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన శ్రీమదాంధ్ర మహాభారతంబున ద్రోణపర్వంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతమునందలి ద్రోణపర్వము సంపూర్ణము.

—o—

BCL

AQUA102 B IIJ

BC



మతమ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B115
పుస్తకం పేరు	ఆంధ్రమహాభారతము ద్రౌపర్వము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	395
పెద్ద పైజా పేజీలు	NO
ఖాళీ పేజీలు	1, 365, 40, 42,
లేని పేజీలు	NO
తయారు చేసినది	M. Raji
పేజీలు విడదీసినది	M. Raji
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	ANUSHA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good